కీర్తనలు

అన్నమాచార్యులవారి అధ్యాత్మ శృంగార సంకీర్తనలు-1,2,3



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org

సదాశివ సమారంభాం

గురు దక్షిణామూర్తి

గురు వేదవ్యాస మహర్షి

గురు శుక మహర్షి

గురు నారద మహర్షి

గురు వాల్మీకి మహర్షి

గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ

గురు బాబాజి

గురు గౌతమ బుద్ధ

గురు ఆదిశంకరాచార్య

గురు రామానుజాచార్యులు

గురు జ్ఞానేశ్వర్

గురు రవిదాస్

గురు కబీర్ దాస్

గురు చైతన్య మహా ప్రభువు

గురు నానక్

గురు రాఘవేంద్ర స్వామి

గురు వీరబ్రహ్మేంద్ర స్వామి

యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి

గురు లాహిరి మహాశయ

గురు రామకృష్ణ పరమహంస

అమ్మ శారదా దేవి

గురు వివేకానంద

గురు సాయిబాబా

గురు అరబిందో

గురు రమణ మహర్షి

గురు యోగానంద

గురు భక్తివేదాంత ప్రభుపాద

గురు మళయాళ స్వామి

గురు విద్యాప్రకాశానందగిరి

గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్చంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్థం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని జళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజూ పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అన్నమాచార్యులవారి

అధ్యాత్మ శృంగార సంకీర్తనలు

(స్వరసహితము)

ప్రథమ సంపుటము

స్వరరచన: 'కళాప్రవీణ' మంచాళ జగన్నాథరావు

సంపాదకులు: వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ



SRI PADMAVATHI AMMAVARU

SRI VENKATESWARA SWAMIVARU

Copyrights with
T. T. Devasthanams.

Not for sale
T. T. D. Press, Tirupati

తొలిపలుకు

శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తుడు, పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో ఇదొక సరికొత్త ప్రయత్నం. సంకీర్తనాచార్యులుగా ముప్పది రెండువేలకు పైగా రచనలను రూపొందించి పాడిన వాగ్గేయకారుడు అన్నమయ్య. వారి సంగీతం 'యీ విధంగా వుండి వుంటుంది' అని ఊహించి సాధ్యమైనంతవరకూ వారు ఉదహరించిన రాగములలోనే సంగీతపు వరుసలను కూర్చి, ప్రతికీర్తనకు అవతారికతో పాటుగా రాగలక్షణములను కూడా చేర్చడం ఒక విశిష్టమైన పద్ధతి. ఈ పద్ధతి కష్టసాధ్యమైనది. విద్వాంసులకు, ప్రారంభకులకు, అందుబాటులో ఉండేలాగున, స్వర లిపిని రూపొందించి, ఒక సమగ్రతను ఈ గ్రంథానికి సంతరించారు మంచాళ సోదరులు.

తాళ్ళపాక వారి వంశం సంగీత సాహిత్యాలకు నిలయం. అదొక అమూల్యమైన నిధి. ఒక రత్నభాండారం. ఆ భాండారంలో అమూల్యాలైన రత్నరాసులెన్నో అసంఖ్యాకంగా ఉన్నాయి. వాని నుండి శ్రీ మంచాళవారు ఈ సంపుటిలోనికి కొన్నింటిని మాత్రమే ఎన్నుకొన్నారు. ఈ కీర్తనలకు సంగీతాన్ని సమకూర్చి మన కందించిన 'కళాప్రవీణ' మంచాళ వారు సరస సంగీత సాహిత్యప్రియుల అభినందనలను అందుకొన్నారు.

ముప్పదిరెండువేల కీర్తనలలో 'తన స్వామి' శ్రీ వేంకటేశ్వరుని 'మన స్వామి'గా భావించి, భజించి, అనిర్వచనీయమైన రసానుభూతిని అనుభవించిన అన్నమయ్య ప్రతిపలుకు, మధుర భక్తిభావ భరిత మనడంలో సందేహం లేదు.

తాళ్ళపాక వారి చరిత్ర సమగ్రంగా వ్రాసిన డాక్టర్ వేటూరి ఆనందమూర్తిగారికి, సంగీత ప్రళస్తిని వ్రాసిన సంగీత విద్యాసాగర, గానసాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవ మూర్తిగారికి, 'వాగ్గేయకారులలో అన్నమయ్య స్థానం' అన్న అంశాన్ని గురించి విపులంగా వివరించిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి మా ధన్యవాదాలు.

పరంపరగా వెలువడే ఈ సంగీత కావ్యకుసుమాలను ఎవరెంతగా ఆదరించగలిగితే మా ప్రయత్నాలు అంతగా సఫలీకృత మవుతాయని మనవి. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

తాళ్ళపాకకవుల చరిత్ర - సంప్రదాయము

అన్నమయ్య

పరమ పురుషుని ఆకృతికి ప్రతికృతిగా తాళ్ళపాక కవులు ఎత్తి నిలిపిన సంకీర్తన కళా మందిరమునకు అచ్చమైన మతము పునాది. సంస్కృతాంధ్రములు కట్టడపు శిలలు. శతక వచన సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి యారాధ్య దైవము శ్రీ వేంకటేశ్వర స్వామియే. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ ప్రాకారములు మధుర కవితలు ద్వార వాకిళ్లు. సార్వజనీనము స్వాకాలికమునయిన ఉత్తమ భావసంపద తన్మందిర శ్రీ భండారము. ఆ కవులు తామే అర్చకులు. భక్తియే భగవత్ప్రసాదము. నృత్యగానములే స్వామికంగ రంగ భోగములు రసిక వర్యులే యాత్రికులు. ఇదియే వారి కవితాస్వరూపము.

గత పది వందలేండ్లలో వర్తిల్లిన ఆంధ్ర సాహిత్య చరిత్ర యొక్క గౌరవ భారము నత్యధికముగా తమ భుజస్కంధముల మీదనే మోసిన వారిలో పదునైదవ శతాబ్దిలో ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాక కవి పుంగవులే ప్రముఖులు. ఆనాడు వాఙ్మయ రంగమున వారు సాధించక వదలిన ప్రక్రియలేదు. సాధించని నవ్యత కానరాదు. చేయని ప్రయోగమును లేదు, చెందని ప్రయోజనమును లేదు. మార్గకవితను మన్నించుచునే దేశి కవితను తీర్చిదిద్దినారు. పద రచనా ప్రక్రియకు పరికల్పకులై భక్తికి పట్టాభిషేకము గావించి స్వామివారి కూడిగము చేసినారు. సాహిత్యమును ప్రజల కందుబాటు లోనికి దెచ్చి పరువును బరువును గల ప్రజాకవులై వాసి కెక్కినారు. సాహిత్య నృత్య సంగీత విద్యల కాశ్రయ స్థానముగా సంకీర్తన రచనా ప్రక్రియ నొక సమూహార కళా స్వరూపముగా ఆవిష్కరించినారు. తాము ఆడి, పాడి తరించినారు. కన్నవారిని, విన్నవారిని తరతరాలు తరింప జేసినారు. 'నానాటి బతుకు నాటకమును' అన్ని కోణములందును తమ సంకీర్తన దర్పణమున బట్టి చూపి కానక కన్న కైవల్య శ్రీని ప్రతిఫలింప జేసినారు. తాళ్ళపాక వారు పెక్కురొక కుటుంబముగా మని ఒక్క భావ సూత్రము మీదుగాచని, లోకమునకు మార్గదర్శకు లైనారు. ఆ తాళ్ళపాక కవిపుంగవులలో ఆద్యుడు అన్నమాచార్యుడు. ప్రముఖులు తక్కిన పరివారము వారు.

'చిన్నన్న ద్విపద కెఱగును
పన్నగ పెద తిరుమలయ్య పదమున కెఱగున్
మిన్నంది మొఱసె నరసిం
గన్న కవిత్వంబు పద్యగద్య శ్రేణిన్'

అని యీ పరివారమువారి ప్రతిభను తెనాలి రామకృష్ణ కవి ప్రస్తుతించినాడు. కాని పైయన్నిటి యందును అన్నమాచార్యునిదే అందె వేసిన చేయి. 'ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున నవముగా' ఆయన సంతరించిన రామాయణము, 'సురలకు నరులకు సొరిది విన విన నరుదు తాళ్లపాక న్నమయ పదము లు'అని మన్నన కెక్కిన రీతిగా 'సరసత్వమున చాళసముఖముల్ గాగ పరమ తంత్రములు ముప్పది రెండువేలు' లెక్కకుదేలగా-పలికిన-పదములు ; వినుతికెక్కు-విధమున సకల భాషల యందును ఆయన చేసిన 'ప్రతిలేనినానా ప్రబంధములు' తన పరివారము వారికి ఉద్బోధకములై విఖ్యాతిని చేకూర్చి పెట్టినవి. అందుకే.

"శ్రుతులై శాస్త్రములై పురాణ కథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమ వీధులై విపుల మంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైల వల్లభ రతి క్రీడా రహస్యంబులై
నుతులై తాళమపాక అన్నయవచోనూత్న క్రియల్ చెన్నగున్"

అనిన యలనాటి చిన తిరుమల భావముతో శ్రుతి గలిపి నేటికిని మనమల్లే వాని నారాధించుట !

ఇప్పుడు తాళ్లపాక కవులను గూర్చిన చారిత్రక విషయ మించుక స్మరింతము.

సంగమ రాజుల పాలనమునసే ప్రాభవము నందిన సాళువ నరసింహరాయని కాలము మొదలుకొని, యారవీటి రాజుల పలుకుబడితోనేలుబడి సాగించు కొనిన తుళువ సదాశివరాయల యంతము వరకును గలనడిమి కాలమున తిరుపతి క్షేత్రము మహోచ్చదశ ననుభవించినది. సరిగా ఆ దినములలోనే స్వామియనుగ్రహమున తిరుపతిలో తాళ్లపాక కుటుంబము వారు నెలకొని ఆ క్షేత్ర సౌభాగ్యమును పదివేల జిహ్వాలతో పాడియాడి లోకమునకు జాటినారు. తిరుపతి వేంకటేశ్వరస్వామివారి యనుగ్రహమున తాళ్లపాకవారి పేరు ప్రఖ్యాతు లతిశయించినట్లె తాళ్ళపాకవారి మూలమునను తిరుమలస్వామికి ప్రశస్తి యెక్కువైనది. అవినాభావ సంబధమున వీరికి పరస్పరము కీర్తి హెచ్చినదనియే చెప్పవచ్చును. ఇంతవఱకు నెవ్వరు ఏ క్షేత్రమునకును చేయని సేవను తాళ్లపాకవారు తిరుపతికి చేసినారు. ఇంతవరకు నెచ్చటను నే కవి సంఘమును గాంచని ఖ్యాతిని వారు గాంచినారు. విజయనగరరాజులు వేంకటాచల క్షేత్రమునకు చేసిన సేవయంతయు నొకయెత్తు; తాళ్ళపాకవారు చేసిన దొకయెత్తు. సాళువ నరసింగరాయని సమకాలికుడుగా వర్తిల్లిన తాళ్లపాక అన్నమాచార్యుడు మొదలుకొని సదాశివరాయల తరువాతి కాలమువఱకును విఖ్యాతితో వర్థిల్లిన యీ వంశమువారు ఆంధ్రుల భాషా సాహిత్యములకు, సంగీతమునకును మాత్రమే కాదు మతమునకును, తిరుమల క్షేత్రమునకును గూడ విశేషమగు సేవగావించిరి. వారి సేవ నేటికిని అక్షర రూపమున తిరుపతిలో మనకు దర్శనీయమగుచున్నది.

తాళ్లపాకవారు నందవర వంశీకులు. వైదిక బ్రాహ్మణులు. ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రులు. భారద్వాజసగోత్రులు. పొత్తపినాటి సీమలోని తాళ్లపాక గ్రామమున (తాళ్లపాక నేటి కడపజిల్లా రాజంపేట తాలూకాలోనున్నది) వర్తిల్లినవారు. వీరి జన్మస్థానము తాళ్లపాక గ్రామమే యైనప్పటికిని, ఈ వంశాంబుధికి చంద్రముడైన అన్నమాచార్యుని మొదలుకొని వీరందరును (క్రీ. శ. 15, 16 శతాబ్దులలో) తిరుమల తిరుపతులందే స్వామి సన్నిధిని స్థిరనివాస మేర్పరచుకొని అక్కడే కాలము గడపిరి. దేశమంతయు దిరిగి వైష్ణవమత ప్రచారము గావించిరి. స్మార్త బ్రాహ్మణులయినప్పటికిని ఆదివణ్శతగోపయతుల శిష్యులై మతము పుచ్చుకొని వీరు వైష్ణవులైనారు. వైష్ణవ మతమునకును వేంకటాచల క్షేత్రమునకును ఎనలేని రీతిని కైంకర్య మొనర్చి ధన్యజీవనులయినారు. తాత్త్వికులై, వేంకటాద్రీశునకు పరమభక్తులై, సార్వజనీనమును, తాత్త్విక మతమును నగు విశిష్టాద్వైతమును లోకమున జాటుటకై దీక్షాకంకణులైనారు. తామనుభవించిన తన్మతాను భూతి వైశిష్ట్యమును పదిమందికి పంచిపెట్టుటకై తహతహ లాడినారు. సంగీత సాహిత్యములను సాధనములుగా గొని తత్త్వదృష్టితో మత సాహిత్య సంగీతములకు మేలు కలయికను చేకూర్చి కళాలక్ష్మి కంచాలు దిద్దినారు. ప్రాత నెలిగి క్రొత్తను క్రొంగ్రొత్తగా నావిష్కరించినారు. అనుభవించి భూతమునందలి మాలిమిని తొలగించి లక్ష్యాలోకమున భావియందలి మేలిమిని వర్తమానమున మహనీయముగా సాధింప జాలినారు.

వీరవైష్ణవమత ప్రచారమునకై శక్తి సామర్థ్యముల నంకితము గావించుకొని సాహిత్యమునే సాధనముగా గొని క్రొంగ్రొత్త రీతులను వెలయించిన అలనాటి వైష్ణవకవుల నవ్యతయు, మతమన్నది నేత్రపట్టమై సాహితీ చంద్రాలోకనము గోల్పోయి అంధకారమున తడవులాడుకొనుచుండిన అజ్ఞరాస్యులకు మహోజ్జీవిత్వ దీక్షావిధిబూని రసాలోకనము గల్పించిన తిక్కనగారి మనీషయు, తాళ్లపాకవారిలో అతిరమ్యముగ మేళవించిన వనవచ్చును. ఆంధ్ర సాహిత్య గౌరవ భారమును వారు కలసి మోసినంత ఈకుటుంబము వారొక్కరొక్కరే మోసినారు. అందుకే ఆంధ్ర వాఙ్మయ ప్రపంచమున తాళ్లపాక వారికి విశిష్టమగు స్థానమున్న దనుట. తాళ్లపాక వారొక్కరుకారు పలువురు. వారును భిన్నులుకారు. ఒక్క కుటుంబము వారు. ఆ యొక్క కుటుంబమువారే పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు, పురుషులు, స్త్రీలు అందరు కలసి ఒక్క సంస్థగా చేరి కళారాధనము గావించుచు స్వామిసేవలో తరించినారు. క్రీ. శ. 15–16 శతాబ్దులలో వర్తిల్లి ప్రసిద్ధి కెందిన తాళ్ళపాకవారి వంశమున తాళ్ళపాక అన్నమాచార్యుడు (అన్నమయ్య, అన్నయాచార్యులు, అన్నయార్య మొ॥ నామాంతరములు) ఆయన భార్య తిమ్మక్క, ఇంకను, తాళ్ళపాక నరసింహకవి, తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు, తాళ్ళపాక చిన తిరుమలయ్య, తాళ్ళపాక అన్నయ్య, తాళ్ళపాక పెద తిరువేంగళనాథుడు, తాళ్ళపాక చిన్నన్న, తాళ్ళపాక కోనేటి తిరువేంగళ నాథయ్య, తాళ్ళపాక తిరువేంగళప్ప ముఖ్యులు.

సుప్రసిద్ధులగు నీ తాళ్ళపాక వారిలో వంశఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుడు క్రీ. శ. 1424లో జన్మించినట్లు తెలియుచున్నది. అటుపై నీ తాళ్ళపాక వారిలో సుప్రసిద్ధ రచయితలగు వారి కాలమితిని స్పష్టముగా నెఱుగుటకు దగిన శాసనాధారములు కొన్ని క్రీ శ. 1553, 1559, 1564 సంవత్సరముల వఱకును కాననగుచున్నవి. ఆ మీద కూడ నీ వంశమువారు వర్ధిల్లి నేటికిని ఆంధ్రదేశమున విద్యా వివేకములతో వర్ధిల్లుచున్నారు. కాని రచయితలుగా విద్వాంసులుగా పేరుపొందిన తాళ్ళపాక వారిలో చినతిరుమలాచార్యుని తనయుడగు తిరువేంగళప్పయ, పెదతిరుమలాచార్యుని కుమారుడగు కోనేటి తిరువేంగళ నాథుడును గడపటివారుగా గ్రహింపవచ్చును. క్రీ. శ. 1564 సంవత్సరము వఱకును వీరి శాసనములు కాననగు చుండుటచేత అప్పటికిని మఱి కొంతకాలము తరువాత వఱకును (ఆళ్వార్ల యంతమువఱకు) గూడ స్వామిసేవయు సారస్వతారాధనము గావించుచు సంపదభి వృద్ధులతో వారు వర్ధిల్లియుందు రనదగును.

అనగా దాదాపు ఒకటిన్నర శతాబ్ది కాలము విజయనగరరాజుల పరిపాలనాకాలమున వీరు విఖ్యాతితో వెలసి వైష్ణవ మతమునకును ఆంధ్రభాషకును సంగీతకళకును నిరుపమానమగు సేవ గావించినారన్నమాట! మన దేశచరిత్రలో రాజకీయ మత సాంఘిక, భాషా సారస్వత రంగములలో స్వర్ణయుగమని ఖ్యాతిగాంచిన ఆ కాల ఖండమునసే తాళ్ళపాకవారు వర్ధిల్లి ఆ గౌరవ భారము నెంతగానో తమ భుజస్కంధములపై మోసి యుందురనుట అతిశయోక్తి కాదు.

తాళ్ళపాకవారి సంకీర్తనపు రాగిరేకులలో ప్రారంభమున నీ శాసనాక్షరములు లిఖింప బడియున్నవి.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౩౪౬ అగునేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళ నాథుండు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౪౩౪ అగునేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౩ నిరుధానకు తిరువేంగళ నాథుని మీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనములు"

క్రీ. శ. 1424లో జన్మించిన అన్నమార్యులకు పదునారవయేట, అనగా క్రీ శ 1440లో, స్వామి ప్రత్యక్షమయ్యెను. అది మొదలుగా సంకీర్తన రచన గావించుకొనుచు ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్యగారి మహిమ పిని టంగుటూరి పరిపాలకుడుగా, దండనాథుడుగా నుండిన సాళువ నరసింహరాయడు బహుళ క్రీ.శ 1450-60 ల నడుమ వారి స్నేహమపేక్షించి యుండును. అన్నమాచార్యుని యాశీర్వాద బలమున నాతడు క్రమముగా విజయ పరంపర నంది విజయనగరాధీశుడై యుండును.

అన్నమయ్య క్రీ. శ. 1503లో నిర్యాణమందెను. అంతకు బూర్వమే అతడు, మనుమడగు చిన తిరుమలాచార్యునకు బ్రహ్మోపదేశము గావించెను. ఈ బ్రహ్మోపదేశా నంతరము తాతగారు కొంతకాలము జీవించియుండినట్లు మనుమని సంకీర్తనలను బట్టి తెలియ వచ్చుచున్నది, 1486–98 ప్రాంతముల చిన తిరుమలయ్య యుపనయనము జరిగినదనుకొన్నచో నాతని జన్మము 1488–90 ప్రాంతమగును. అప్పటికి చిన తిరుమలయ్య తండ్రి పెద తిరుమలయ్యకు 30 ఏండ్లనుకొన్నను అతని జన్మము 1458–60 ప్రాంతమగును. అనగా అన్నమయ్యకు 30 ఏండ్ల వయస్సు దాటిన పిదప ద్వితీయ సంతానమగు పెద తిరుమలయ్య కలిగినాడన్నమాట.

అన్నమయ్య నిర్యాణ సంవత్సర మాస దివసములు స్పష్టముగా నెరిగిన మనకు అతని జనన మాస నక్షత్రాదికమును గూర్చిన వివరములా రాగిరేకులందు లేకుండుట కొంత గొఱతయే గొల్పుచున్నది. అయినను ఆ లోపము ఇతర సాధనముల మూలమున తీరుచునేయున్నది. చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్ర మూలమున "చక్కని గ్రహము లుచ్చమున మూడలర, అనుపమ లగ్నంబునందు వైశాఖమున విశాఖను జగంబున నుల్లసిల్ల, జనియించె నన్నమాచార్యుండు–' అని యున్నది. వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్యగారి జన్మ నక్షత్రోత్సవ కైంకర్యము జరుపబడుచుండినట్లు తిరుపతి శాసనము లందున్నది. వీనిని పరిశీలించి క్రీ. శ. 1424 క్రోధి వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్య జన్మించి నాడనవచ్చును. నిర్యాణము క్రీ శ. 1503 దుందుభినామ వత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు. కావున నీతడు 79 ఏండ్లు జీవించినాడు. సాళ్వ నరసింహరాయనియు, తత్పుత్రుడు ఇమ్మడి నరసింహరాయనియు కాలమున వర్తిల్లినవాడు.

ఆలయ సంకీర్తనాచార్యులై పరమపదనివాసుని భక్తి శ్రద్ధలతో నర్చించినయట్టి తాళ్ళపాకవారిలో కొందరి శాసనములు మాత్రమే నేడు మనకు లభ్యములగుచున్నవి. ఈ వంశ విఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుని కుమారుడు పెద తిరుమలచార్యుని యొక్కయు, తద్వంశీకులు చిన తిరుమలాచార్య తిరువేంగళ నాథులయు శాసనములు దాదాపు పాతిక వరకు తిరుపతిలో నున్నవి ఇక తాళ్ళపాకవారి ప్రస్తావన గల శాసనములు విజయనగరరాజుల కాలమునకు చెందినవి మఱికొన్ని యున్నవి. వీనిని బట్టి విజయనగర రాజుల కాలమున తాళ్ళపాక వారెట్టి ప్రాభవమున వర్తిల్లిరో, స్వామివారి కెన్ని విధముల కైంకర్య మొనర్చిరో తెలియనగును.

వీరు కొన్ని కొన్ని గ్రామములను, కొంత సొమ్మును శ్రీభండారమున కనేక సందర్భములలో సమర్పించి, తమ్మాలమున వివిధ కైంకర్యముల కేర్పాటులు గావించిరి కొన్ని నూతన నిర్మాణములను గావించిరి. కొన్నిటిని పునరుద్ధరించిరి. కొన్ని నూతనోత్సవముల నారంభించిరి. సంకీర్తన వాక్పూజలతో స్వామి నర్చించి "సంకీర్తన భండారము" నొకదానిని నెలకొల్పిరి ఆ వ్యవస్థ నిర్విఘ్నముగా సాగుటకై తగిన జాగ్రత్త వహించిరి. ఆత్మశుద్ధితో, భక్తి శ్రద్ధలతో వర్తిల్లి ఆచార్యపురుషులై శిష్యులను, అనుయాయులను గూర్చుకొని సుప్ర సిద్ధులగు వారి సమకాలికుల కెందరికో మార్గదర్శకులై మనిరి.

తాళ్ళపాకవారు తిరుపతి క్షేత్రమునకు చెందిన సంకీర్తనాచార్యులు. ఆంధ్ర దేశమున శాస్త్రీయమగు సంకీర్తన సంప్రదాయ పద్ధతులకు మూల పురుషులు. విజయనగర ప్రభువుల మన్ననలంది సంకీర్తనవాక్కూజలతో స్వామినే అర్చించిన ఆచార్య పురుషులు. వారిలో క్రీ. శ. 1440 నుండి సంకీర్తన రచనకు బూనిన తాళ్ళపాక అన్నమాచార్యుడే ఆది పురుషుడు. ఆతడు జన్మించిన పదునారవ యేట స్వామి ప్రత్యక్షమయితేను అది మొదలుగా క్రీ. శ. 1503 నకు సరియగు దుందుభిపాల్గుణ బహుళ ద్వాదశి వరకును దినమున కొక్క కీర్తనకేని తక్కువ కాకుండ తిరువేంగళనాథుని మీదను అంకితముగా శృంగార వైరాగ్య కీర్తనలను విన్నపము గావించెను. ముప్పది రెండు వేలకు పైగా నాతడు సంకీర్తనలను రచించెనట! తదుపరి తత్పుత్రులునప్లే బహుళ సంఖ్యలో సంకీర్త రచన గావించిరి. తొలుత వీరు తమ రచనలన్నియు తాళపత్రములందే లిఖించుకొని యుండి నప్పటికిని చెక్కుచెదరకుండ వానిని శాశ్వతముగా నుంచి కాపాడుటకై తరువాతి కాలమున వాని నెల్ల రాగి రేకులపై కెక్కించిరి. తిరుమల మీద స్వామివారి బంగారువాకిలికి సమీపమున నొక సంకీర్తన భండారమును నెలకొల్పి యందు వానిని సురక్షితముగా నుంచిరి. ఇట్లు అసంఖ్యాకములుగా నున్న వారి రచనల నెల్ల రాగి రేకులపై కెక్కించి, సంకీర్తన భాండాగార కార్య నిర్వహణమునకు వారొక చక్కని వ్యవస్థను కల్పించిన వివరములు మనకు తాళ్ళపాకవారి శాసనములలో క్రీ. శ. 1580 సం॥ననే తెలియనగుచున్నవి.

దాదాపు ఒకటిన్నర శతాబ్దికి పైగా తిరుపతిలో నెలకొని దీక్షా బద్ధకంకణులై యాంధ్రుల మత సాంస్కృతిక రంగములలో నూతనోత్తేజమును గల్పించిన తాళ్ళపాక వంశీకులందరును విద్వాన్విశారదులే ప్రాయికముగా నందరును కవి పండిత గాయకులే. వారిలో నొక్కొక్క రొకరిని మించి యొకరుగా బహు కృతులను రచించిరి. బహుళములగు సాహితీ ప్రక్రియలను సాధించిరి. తమకు పూర్వమున్న సాహితీ ప్రక్రియలనన్నిటి నాకళించుకొని యనుసరించి కవితారంగమున నూతన ప్రయోగములను గావించిరి. పూర్వ సాహితీ మార్గముల యధేచ్ఛావిహారము గావించి నవ్యమార్గముల నావిష్కరించిరి. అలనాటి సాహిత్యాకాశమున నీ తాళ్ళపాక కవి చంద్రులకు గల స్థానమెట్టిదో తెలిసికొనుటకు బహుసాహితీప్రక్రియలలో రచితములైన వారి కృతి బాహుళ్యమును గూర్చి తెలియుటవసరమే. తెలియవచ్చినంతవరకు చూడగా 15, 16 శతాబ్దులలో వర్తిల్లిన తాళ్ళపాక వారివియు, వారి బందుగులవియు రచనలు, సంకీర్తనములను వదలి, దాదాపు నలువది రెండు వరకు లెక్కకు తేలినవి. వానిలో నేటికి 20 కృతులకు పైగా ప్రకటితములు. మరికొన్ని కృతులలభ్యములు ఇక తాళ్ళపాక వారి రచనలలో ప్రధానములైనవి, వారి సంకీర్తనములు. ఇవి అధ్యాత్మ శృంగార సంకీర్తనములని రెండు తెఱగులు. అన్నమాచార్యుడును, తత్పుత్రుడు పెద తిరుమలాచార్యుడును, తత్పుత్రుడు చిన తిరుమలాచార్యుడును మన మెరిగినంతలో సంకీర్తన రచయితలుగా గుర్తింపనగుచున్నారు. వీరిలో అన్నమాచార్యుడొక్కడే "పరమతంత్రములు ముప్పది రెండువేలు" యోగ వైరాగ్య శృంగార మార్గములనను సరించి వ్రాసినట్లు చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్రమును బట్టి తెలియుచున్నది. అటుపై పెద చిన తిరుమలాచార్యులిక నెన్ని విరచించి యుండిరో ఆ వివరములు

తెలియరావు. కాని నేడు వానిలో కొన్ని మాత్రమే రాగి రేకులపై చెక్కబడి తిరుపతి దేవస్థానమున పదిల పరుపబడి కాననగుచున్నవి. మరి కొన్ని అహోబలము (శ్రీ రంగాదులలో కూడ నున్నట్లు తెలియుచున్నది. వానిని కూడ తిరుపతి దేవస్థానమువారు సేకరించి క్రమముగ ప్రకటించుచున్నారు. ఏమైనను పై మువ్వురు రచయితలవి సంకీర్తనలు చెక్కబడిన రాగిరేకులే తిరుపతిలో నేడు మనకు 2600 వరకున్నవి. అనగా రేకునకారువంతున సంకీర్తనముల మొత్తము సంఖ్య దాదాపు పదునైదు పదునారు వేల నడుమనుండును. వానిలో దాదాపు మూడు వేలు అధ్యాత్మ కీర్తనలు. మిగిలినవి శృంగార కీర్తనలు. వీనిని బట్టి చూడ తాళ్ళపాకవారు సాహితీ ప్రక్రియలలో వైవిధ్యము సాధించుట మాత్రమే కాదు, కృతి బాహుళ్యమునందును అవధులు దాటిపోయినారనవలసి యున్నది.

తాళ్ళపాక వంశ విఖ్యాతికి మూల పురుషుడు అన్నమాచార్యుడు సంగీత సాహిత్యములం దసాధారణ పాండిత్యమును, సంస్కృతాంధ్రములందనితర సాధ్యమగు కవితా శక్తియు గలవాడు. 'హరికీర్తనాచార్యుడు'. 'పదకవితాపితామహుడు' పంచమాగ సార్వభౌముడు. ద్రావిడ వేదమును తెనుగు చేసినవాడు. వైష్ణవకావ్యములను, శతకములను, శ్రేత్రమహాత్మ్యములను మాత్రమే కాక తన్మత ప్రచారమునకై నూతనముగా తెనుగున బదకవితకు దొడగిన వాడును. ముప్పది రెండు వేలకు పైగా నీతడు తిరువేంగళనాథ దేవుని పేర శృంగారాధ్యాత్మ కీర్తనలను రచించినాడు. అవి యెల్ల వైష్ణవ తత్త్వము ముల్లె గట్టిన ముత్యాలమూటలు.

తాళ్ళపాకవారి చరిత్ర – సంప్రదాయము – సమన్వయము

తాళ్ళపాక కవులను గూర్చిన మన యెఱుకకు తిరుపతి శాసనములును రాగిరేకుల లోని వారి సంకీర్తనలును, వారి ఇతర కృతులును, ఇటీవల (1949లో) లభ్యమై ప్రకటింపబడిన అన్నమాచార్య చరిత్ర ద్విపదయు ప్రధాన సాధనములు. ఇక గ్రంథస్థములైన విషయములు కొన్ని అనుస్యూతముగా వినవచ్చుచున్న ఇతిహాసములు మరికొన్ని ఇతర సాధనములు.

సమీక్షించి సత్యమరయు నుద్దేశ్యముతో గొన్నింటినిట నుదాహరించుచున్నాను.

1. సంప్రదాయ కథనము

పుదుకోటలో నుండిన పుణ్యపురుషులు శ్రీగోపాలకృష్ణ భాగవతారుగారి శిష్య కోటిలో నొకరగు శ్రీ పి. ఎల్. కృష్ణమూర్తి (హైదరాబాద్) గారు గురుముఖమున తాము విన్న వార్తలు వివరించుచు చెప్పిన విషయములలోని ముఖ్యాంశము లివి కొన్ని.

1.1. తాము అనుసరించుచున్న భజన సంప్రదాయ పద్ధతి తొలుత రూపు దిద్దుకొన్నది తాళ్ళపాక లోనే-తాళ్ళపాకవారి మూలమునసే.

1.2. తాళ్ళపాకవారిలో అన్నమయ్య చిన్నమయ్య అని ఇరువురు ప్రసిద్ధులు. వీరిలో చిన్నమయ్య అనువారే భజన పద్ధతికి మూలపురుషులు.

1.3. చిన్నమయ్యకు కడుపులో శూలబాధ యుండెడిది. అది యాతనికి తిరుమల మీద యాలయమున గరుడగంభమువద్ద పొర్లు దండము వెట్టుటతో తొలగిపోయినది. అతడు గొప్ప భక్తుడై సంకీర్తన రచన గావించెను.

శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి కుమారులును, తండ్రిగారి వలెనే భక్తిమయ జీవితమును గడుపుచు సంప్రదాయము ననువర్తించి పోషించుచున్నవారును, పుదుక్కోట నివాసియునగు శ్రీ సంజీవి భాగవతారుగారి మూలమున విశదములై న విశేషములివి.

1.4. అన్నమయ్యగారు తన కీర్తనలలో శృంగారము నతిశయించి వర్ణించిన కారణమున అమ్మవారికి ఆగ్రహము కల్గినది. ఆ కారణమున శృంగారపద కవియగు అన్నమయ్యను

అనుగ్రహించుచున్న స్వామివారియెడ నమ్మవారు పరాఙ్ముఖి యాయెను. అప్పుడు స్వామివారు అమ్మవారికి ఆ భక్తుని తన్మయభావము నెరుక పఱచుటకై ఒక ఉపాయము పన్నిరి. అన్నమయ్య తిరుమల నధిరోహించు తరి మార్గమధ్యమున పుఱ్ఱెడడుగుల నిడివిగల పులి యొకటి అడ్డువచ్చి నిలిచినది. ఈ పులి యెవరోకాదు శ్రీనివాసుడే. శ్రీనివాసుని భక్తుడగు అన్నమయ్య తన్మయుడై యున్న కారణమున నాతనికా మూర్తిలో నొక క్రూరజంతువు కాక అనుగ్రహార్థము గైకొన్న దశావతార మూర్తులే దర్శనమైనవి. పరవళమున అన్నమయ్య

"పిడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరిమీద
అడుగో కొలువై యున్నాడు....." అను కీర్తనమును పాడిరి.

ఆ భక్తుని అలౌకిక భావనకు, తన్మయ జీవమునకు నచ్చెరువందిన అమ్మవారు అలుకతీరి, చేరవచ్చి భక్తుని దీవించినది.

1 5. వంశపారంపర్యముగా తామనుసరించుచున్న భజన సంప్రదాయమున డోలోత్సవమున, పవళింపుసేవ సందర్భమున పాడునట్టి పాటలలో నధిక భాగము తాళ్ళపాకవారివే.

'శరణాగత వత్సల'
'గద్దెమీద వేంచేసి'
'ఎంత లేదు వై భవం బిప్పుడు నీకు
చింతదీర పవ్వళించు శ్రీవేంకటాద్రిరాయ'
'చాచుకొన్నాడదిగో కాంతు డేకాంతముగ'

'నా మొఱాలకింపవే వేంకటరమణా' (రాగం-యదుకుల,కాంభోజి)
'వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరి మీద'

మొదలైనవి ప్రచారములోనున్న వీరి కీర్తనలలో కొన్ని.

'దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ' అని నిగూఢార్థముగల కీర్తన మొకటి కలదని కొన్ని పంక్తులుదాహరించిరి. అది వారి ఏల పదమగునని అందలి గతిని బట్టి గుర్తించితిని.

1.6 మే నెల 28-29 తేదులలో పుదుకోట్టలో జరుగు కల్యాణోత్సవ సందర్భమున తాళ్ళపాకవారి పవళింపు పాటలు 30 సంపూర్ణముగ గానము చేయుట జరుగును.

1.7. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు సంప్రదాయము ననుసరించి పాడు నీ పాటలన్నింటిని మధురలోని ఆచార్య యస్, రామనాథన్ అను వారు స్వరసహితముగ లిఖించి యున్నారు. (వానిని సేకరించి ప్రకటించు యత్నము చేయదగును.)

1.8. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు ఉద్దవవారు. ములక నాటి తెలుగు బ్రాహ్మణులు. తల్లి వైపు వారు త్యాగరాజస్వామి వారి వంశము తోడి బాంధవ్యము గల వారు. వీరి మేనమామ వంశమువారు గొప్ప భాగవతులు శ్రీ వేంకటకృష్ణయ్య భాగవతారుగారు శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి మేనభావ (మేన త్తకుమారుడు, అక్కగారి భర్తయు) గొప్ప భజనపరులు. వీరి పూర్వులు దాదాపు 350 సంవత్సరములకు పూర్వము గుంటూరు సీమ నుండి మేలట్టూరు చేరినట్లు వారి వంశ కథనము.

2. గ్రంథస్థ–చారిత్రక విషయము

2.1. శ్రీ సుబ్బరామ దీక్షితులవారు తమ సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో తాళపాకము చిన్నయ్య గూర్చి యిట్లు వ్రాసిరి. "ఇతడు తెలుగు బ్రాహ్మణుడు. వేంకటా చలపతి భక్తుడు. తిరుపతిలో నుండినవాడు. వెంకటరమణ విషయమై భాగవత సంప్రదాయముగా వాడుకలో గల ఉత్సవ పద్ధతి నేర్పరచిన పుణ్యపురుషుడు. దానిలో తోడయము, మంగళము, శరణు, హెచ్చరిక, కీర్తనములు ధూపదీపాలంకారనైవేద్యాద్యుపచారముల కీర్తనములు, పవ్వళింపు దివ్యనామ సంకీర్తనములు, వసంతోత్సవ కీర్తనములు, స్వామిని మేలుకొలుపుటకై కీర్తనములు, ఇవి మొదలైనవి యణగి యున్నవి ఇవి గాక విడి కీర్తనములు గలవు. ఇతని భక్త్యతిశయము వలన మాటి మాటికి వెంకటరమణుడు ఇతనికి సాక్షాద్దర్శన మిచ్చి మాట్లాడినట్లు పెద్దలు చెప్పుచున్నారు. భజన పద్ధతికి యితడే మూల పురుషుడు. రామామాత్యులకు ముందటి వాడని చెప్పుచున్నారు."

2 2. ప్రథమాభ్యాస పుస్తకమున పుట 101లో శంకరాభరణము- ఆటతాళకీర్తన "శ్రీ హరి పాద తీర్థమే చెడని ముందు" అను దానిని, సంగీత సంప్రదాయ ప్రదర్శిని అనుబంధము B పుట 57లో కాంభోజిరాగం ఝంప తాళమున 'నా మొరాలింపవే అయ్య వేంకటరమణ' అను మరియొక కీర్తనమును తాళపాకం చిన్నయ్య రచనలుగా సుబ్బరామ దీక్షితులవారు వివరించిరి

2.3. తాళ్లపాకవారి కీర్తనము లందలి శృంగార మతిమనోజ్ఞమని మురిసి సాళ్వనరసింహరాయడు "కవులు విద్వాంసులు గాయకుల్ భూమిధవులు సామంతులు, దను జుట్టి కొలువనంగజ గురు మీద నభినవంబైన శృంగారయుత పదశ్రేణి పాడించి" దనిసినాడట.

(చూ. అన్నమా. చ. ద్విపద. 36)

2.4. అన్నమాచార్యుని శృంగార భావనకు అమ్మవారు నొచ్చుకొన్నట్లును పిదప నాతని భక్తి తాత్పర్యములు నచ్చి మెచ్చుకొన్నట్లును, సంప్రదాయ కథనము కదా! ఇది యదార్థమే అనదగినట్లును, అమ్మవారి మాట ఎట్లున్నను సమకాలము వారలు కొందరు వీరి శృంగారము నీసడించినట్లు చారిత్రక గ్రంథస్థాధారములున్నవి.

గురురాజు చరిత్ర యందలి కథనమును మా సహాధ్యాయులు శ్రీ మహంతయ్యగారి తోడ్పాటుతో నిట్లెరిగితిని.

"లక్ష్మీ భక్తుడు కంసాలి. ఆ వీరశైవుడు ఒక పర్యాయము శ్రీశైలమున కేగుచు గారలదిన్నెలో కమ్మరులతో వివాదమునకు దిగి, కాల్చిన యినుమును మూట గట్టి భుజాన వేసుకొని మహిమను ప్రదర్శించెను. రాచవట్టిగలోని వణిక్ శ్రేష్ఠులతో చర్చకు దిగి తన శక్తి నెరిగించెను. విల్లూరునందు గవిలింగమునకు నైవేద్యమొసగి శివభక్తులకు తన మహిమను చూపెను శైవుడగు గంగాధరుడను రాజును వీరశైవునిగా మార్చి, వాని శరీరము నుండి ప్రణవనాదమును వినిపింప జేసెను. పిదప నొక తావున తాళ్ళపాక అన్నమయ్యను, మఱి కొందరు వైష్ణవులను చూచుట తటస్థించెను. తన గురువగు యాగంటీశ్వరుడే అత్యధికుడనియు నితరదైవము లనిత్యులనియు లక్ష్మప్ప సుందర గీతములను చెప్పుచుండగా పన్నగాధ్వజాచార్యుడగుతాళ్ళ పాకన్నమయ్య శివుడె దైవతములందు కడు వృద్ధుడని పొగడు లక్ష్మప్ప గీతములలో సన్నతమైన శృంగారరసము కానరాదని పలుకగా మాతాపితరుల విట శృంగారమును రచ్చకెక్కించునాతడు సత్పుత్రుడు కాడని వెల్లడించి, తిరుపతి తిమ్మప్పని చేతనే సత్యము పలికింతునని చెప్పి, అచ్యుతిని గుడి యందట్లు శివుడధికుడని పలికించి, అచట కూడిన వైష్ణవుల కచ్చెరువు గొలిపి వారి మన్నన లందుకొనెను"

శ్రీ సం. శి. భూసనూర మఠ ఎం. ఏ. గారు గురురాజు చరిత్ర (1950) పీఠికలో "ఆఱేపి శివవైష్ణవాచార్య కన్నమయ్యనిగె" అని అన్నమయను కన్నమయ్యగా పేర్కొనుట సరికాదని గురురాజ చరిత్రను బట్టి తెలియుచున్నది.

ఈ లక్ష్మాభక్తుడు శైవ సంకీర్తనములు చెప్పినట్లు తెలియుచున్నది ఏగంటి పదాల కర్తగా ప్రస్తుతుడీతడే యగుచో వీరికి గల స్పర్ధను సూచించు నీ వృత్తాంతమును బట్టి తాళ్ళపాక వారు ఛాయా పవోరుల నీసడించి చెప్పిన పదము వీరికే అన్వయించునేమో !

2.5. అన్నమయ్యయు, వయసున చిన్నవారైన పురందరదాసులును కలసికొని పరస్పరము సంభావించుకొనిన చారిత్రక విషయమును చిన్నన్న అన్నమాచార్య చరిత్ర ద్వీపదలో పేర్కొనెను. భక్తిమత ప్రచారమునకును, కర్నాటక సంగీత పద్ధతి రూపుదిద్దుకొనుటకును తదుపరి దాసదాసరి కూటములవారు గావించిన సమన్వయ కృషినిగూర్చి విజ్ఞులెరిగినదే!

పురందరదాసుల రచనగా ప్రసిద్ధివడసిన "కెరయనీరను కెరగెజల్లి" అను (మలహరి-త్రిపుట) ప్రారంభ గీతమును చదివి తాళ్ళపాకవారి "నీవే నేరవుకాని" అను కీర్తన చదువుడు.

దేశాడి : నీవే నేరవుగాని నిన్ను, బండించేము నేము
దైవమా నీకంటె నీ దాసులే నేర్పరులు ॥
వట్టి భక్తి నీ మీద వళుకువేసి నిన్ను
బట్టి తెచ్చి మదిలోన, బెట్టుకొంటిని
పుట్టెడు తులసి నీ పాదములపై బెట్టి
జట్టికొనిరి మోక్షము జాణలు నీ దాసులు ॥
నీవు నిర్మించినవి నీకె సమర్పణ సేసి
సోవల నీకృపయెల్ల జూరగొంటిమి
భావించొక మ్రొక్కు మ్రొక్కి భారము నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు ॥
చెరువుల నీళ్లుదెచ్చి చేరెడు నీపై జల్లి
వరము వడసితిమి వలసినట్టు
యిరవై శ్రీ వేంకటేశ యిటువంటి విద్యలనే
దరిచేరి మించిరి నీ దాసులే పో ఘనులు ॥

(అన్నమా. సం. 8–49)

మలహరి - త్రిపుట.

కెరయ (సరస్సు యొక్క), నీరను (నీటిని), కెరెగె (సరస్సులోనే), జల్లి (చల్లి), వరవ పడెదవ రంతె (వరములందిన వారివలె), కాణిరో (కానిపించండి), హరియు (శ్రీహరి యొక్క), కరుణదొళ (కరుణవల్ల) ఆదభాగ్యవ (కల్గిన భాగ్యమును), హరి సమర్పణె (ఆ హరికే సమర్పణ) మాడి (చేసి), బదుకిరో (బ్రతుకండి), నోడి బదుకిరో (చూచి బ్రతుకండి)

(పురందర దాసు రచన చూ. గానకళాబోధిని)

సమన్వయ దృక్పథము భజన పద్ధతిలోని జీవముగా దోచుచున్నది. నేటికిని భజన గోష్ఠులలో పలుభాషలలోని కీర్తనలు పలువురి రచనలను కూర్చుకొని ఒక క్రమమున పాడు చుండుట పద్ధతిగా కానవచ్చుచున్నది. ఆనాటి సమన్వయ బీజమే నేటికిట్లు కుదించి విస్తరిల్లినదని తలవ వచ్చును.

2.6. సంకీర్తన లక్షణమును ఆంధ్రీకరించిన వాడు చిన తిరుమలాచార్యుడు.

3. సంప్రదాయ ప్రదర్శనము

3.1. తిరుమల తిరుపతులందు కల్యాణోత్సవములను, జయంతి ఉత్సవము (నరసింహజయంతి ఉట్ల పండుగలు ప్రఖ్యాతములు) లను ఆరంభించి యినుమడింపజేసిన వారు తాళ్ళపాక వారే.

3.2. దక్షిణభారతమున ఇటు తెలుగు నాడు మొదలుకొని అటు తిరువనంత పురము కొనదాకను ప్రచారమున నున్న భజన కూటముల వారి గోష్ఠి కలాపములలో నృసింహ కృష్ణ జయంతులు ఆంజనేయోత్సవములు రాధా కళ్యాణాదులు పలువురు భక్తుల నాకర్షించి నవిగను, మన సంస్కృతిని సంగీత సాహిత్య నృత్య విశేషములను ఆవిష్కరించినవిగను తోచుచున్నవి. ఇచ్చట (హైదరాబాదులో) రాధాకళ్యాణ కథాగాన ప్రదర్శనమును శ్రీ ఏ. ఎల్. కృష్ణమూర్తిగారు నిర్వహింపగను, తిరువనంతపురమున ఆంజనేయోత్స వమును శ్రీ రామస్వామి అయ్యంగారు శ్రీ కళ్యాణకృష్ణన్‌గారలు నిర్వహింపగను దర్శించి యానందించితిని (వీరందరును గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్యులే). అందు వారు జయదేవుని అష్టపదులతో పాటు తాళ్ళపాకవారి కీర్తలములను కూడ నాలపించినారు. భజన గోష్ఠులలో నిట్టి కల్యాణ కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారే ఆద్యులనియు సూచ్యర్థనిచ్చిన వారనియు నాకు తోచినది. తిరుమల తిరుపతులందు తాళ్ళపాకవారే కల్యాణోత్సవము లారంభించి నిర్వహించిన వారనుట శాసనోక్తి. కల్యాణ కథా సంబంధము గల కీర్తనములను, మంజరులను వారెన్నో రచించిరి. అన్నమయ్యగారికి తిరుమల శ్రీనివాసుడు అల్లుని వరుస- నేటి భజన గోష్ఠులందలి సీతాకల్యాణ రాధాకల్యాణ శ్రీనివాస కల్యాణాది కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారి కాలమునసే బీజావాపము జరిగినట్లు తలతును.

4. సమన్వయము

4.1. తాళ్ళపాక పద కవిత్రయమున అన్నమయ్య ఆద్యుడు. సుప్రసిద్ధుడు. అటు పిదప పెద తిరుమలయ్యదే ఆస్థానము. ఆతడు రెండవవాడగుటయు, సంకీర్తన భండారము నెలకొల్పి రేకులను చెక్కించియు, తండ్రిగారి తరువాత బహుళ సంకీర్తన రచన గావించిన వాడీతడే అగుటయు నందుకు హేతువులు. క్రీ శ. 1525-45 సంల నడుమ రేకులను చెక్కించునాటికిని వీరిరువురే ప్రసిద్ధులు అందుకే 'అ. చా' - 'తి. చా' సంకేతములు వారి

రేకులలో కానవచ్చినవి. చిన తిరుమలయ్య రచనలు క్రీ. శ. 1537 ప్రాంతములందు రేకుల కెక్కిన నాటికి ఈ తిరుమలాచార్యు లిరువురి రచనలను వేర్వరిచి చూపుటకు "పె. తి. చా.", "చి. తి. చా." సంకేతము లేర్పడినవి. చిన తిరుమలాచార్యునిది రచనా బాహుళ్యమును బట్టియు, కాలమును బట్టియు తృతీయ స్థానమగును. ఇది యొక దృష్టి.

4.2. మఱియొక దృష్టి-అన్నమయ్య తర్వాత అతని కుమారుడగు పెద తిరుమలయ్యయు, మనుమడగు చిన తిరుమలయ్యయు బహుకాలము జీవించి సంకీర్తన ప్రచారము, మత ప్రచారము గావించినవారే. పెద తిరుమలయ్య (క్రీ. శ. 1454-1534) నిండుగా నూరేళ్లు జీవించి నట్లున్నాడు. చిన తిరుమలయ్యయు (క్రీ.శ. 1488-1562) చాచాపు 75 ఏండ్లు జీవించెను. క్రీ. శ. 1553-54 ప్రాంతములందు పెద, చిన తిరుమలయ్య లిరువురును చిన కంజీవరమున కొన్ని కైంకర్యములు జరపినట్లు తెలియుచున్నది.

4.3. కనుక తాళ్ళపాకవారిలో నానాటి తండ్రి - కుమారులిరువురు (ఏ దృష్టిలోనైనను) ప్రసిద్ధి గాంచిన వారని తెలియనగును. ఒక దృష్టిలో అన్నమయ్య 'పెద్దయ్య' కుమారుడగు పెద తిరుమలయ్య 'చిన్నయ' కానోపును మఱియొక దృష్టిలో తిరుమలయ్య లిరువురిలో తండ్రి 'పెద్దయ్య' కాగా కుమారుడు 'చిన్నయ్య' కానోపు.

4.4. అందుకేనేమో సంప్రదాయమున అన్నమయ్య, చిన్నమయ్య అని వాడుక కలిగి యుండుట. లభించిన రాగిరేకుల మీది మూర్తులందును ఇరువురే కానవచ్చుచున్నారు.

వీరిలో 'చిన్నయ్య' యే, 'చిన్నమయ్య' యే దీక్షితులవారు పేర్కొన్న 'చిన్నయ్య' కాదగును. అనగా తిరుమలాచార్యు లిరువురిలో ఒకరు కాదగునన్నమాట. ఇప్పటి నా తలపు చిన్న తిరుమలయ్యయే 'చిన్నయ్య' అని :

5. చిన్నన్న – చిన్నయ్యలొక రగుదురా ?

పెద తిరుమలాచార్యుని కుమారు లైదుగురిలో ద్విపదకవిగా ప్రసిద్ధివడసిన చిన తిరువేంగళనాథుడు చిన్నన్న నామకుడొకడు కలడుగాని పదకర్తగా నుదహరింపబడిన 'చిన్నయ్య' అతడు కాడేమో అనిపించుచున్నది. శ్రీ ప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాసిరి "చిన్నన్న గాయకుడనుట కిక్కడ రాగిరేకులందుగాని గ్రంథములలోగాని యాధారములు గానరావు. చిన్నన్నకు అన్న, తండ్రి, తాత గొప్ప గాయకులుగాన యిటీవలివారు గ్రంథములనుబట్టి చిన్నన్ననే యెఱిగినవారు గాన వారి యోగ్యత నీతనికి చేర్చి చెప్పియుండవచ్చును. కాక యితడును గాయకుడేమో" (చూ. అ. చ. పీఠిక - పుట 95)

పోతే - శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారిట్లు వ్రాసిరి. "చిన్నన్న సంకీర్తన రచన చేసినాడని నేను భావించుటకు అతనివని గాయక సంప్రదాయమున నిలచి నేటికి లభించు

రెండు కృతులాధారములని వెనుక సూచించితిని. (తాళ్ళపాక పాటలు : సం. పీఠిక, పు. 2) అవి యీ శతాబ్దిలో సుబ్బరామ దీక్షితులు రచించిన సంగీత సంప్రదాయ ప్రదర్శినియం దున్నితములైనవి. శ్రీ వారిపాద తీర్థమే చెడని మందు 2. నా మొఱాలింపవే అయ్య వెంకట రమణా. ఈ సందర్భమున తాళ్ళపాకవారి పదములు మరి రెండు నా దృష్టి కందినవి. కర్త నిర్దేశములేదు. చెన్నపురి వీణ రామానుజయ్య అను పండితుడు 1912వ సంవత్సరమున రచించిన మద్రాసులో ప్రకటించిన సంగీత సర్వార్థసార సంగ్రహమునందు ఇవి కలవు. ఆ పుస్తక మిపుడు దుర్లభము గనుక ఆ పాటలు నశించి పోకుండుటకై యుద్ధరించుచున్నాను యథామూలముగ.

1. గౌళ పంతురాగం అటచాపుతాళం తాళ్ళపాకవారి పదము. "ఏ రీతి బొంకేవురా నా సామి.....వేణంగిరాయా ! రారా ఏటికి సిగ్గులు నా సామి....."

2. కేదారగౌళ రాగము, ఝంపె తాళము
"భామ శృంగారించు భావమే యందము
కామిని రతిపాట కాంత కీలాగు ॥
పూవొకటి వికసించె పున్నమ చంద్రునివలె
పూమీద మరిరెండు పూలు బూసె
రెండు పూవుల నడుమ పూసె నొక పువ్వు
పూవుకింద ముప్పదిరెండు పూ మొగ్గలెత్తె"

3. 'ఎటువంటి రాజీక మే చెలియ నేడు
కటకటా యెంతైన కంటిరా మీరు.....'

(ఈ కృతులలో మొదటిది తాళ్ళపాక వారిది కాదేమో ! వేంకటేశ ముద్ర దానికి లేదు. వేణంగి నిలయుని పేరున్నది. మరి తాళ్ళపాక వారి పాటలలో గౌళిపంతురాగము కానరాదు. తక్కినవి రెండు తాళ్ళపాక వారివి కావచ్చును.)

6. సమాధానము

తాళ్ళపాకవారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములును శిలా కుడ్య చిత్రములును సాక్ష్యమిచ్చుచున్నవి. కాని ద్విపదకవిగా ప్రసిద్ధుడగు 'చిన్నన్న' పదములు చెప్పెననుటకు తిరుపతిలో ఆధారములు లేవు. ఇక దీక్షితులవారు పేర్కొనిన 'చిన్నయ్య' విషయమందుమా- అది 'చిన్నన్న'కు గాక చిన తిరుమలాచార్యునికే అన్వయించునని నేనిపుడు తలంచుచున్నాను

6 1. చిన తిరుమలయ్యయే 'చిన్నయ్య' అనుటకు హేతువులు 1. 2, 4. 4., లలో హేర్కొన్నవే.

6.2. చిన తిరుమలయ్య మంగళగిరిలో సంకీర్తన 'అరుళప్పాడు'న కేర్పాటు చేసినాడు. గుంటూరు మండలములో నాతనికి సంబంధము డినది. ద్రవిడ దేశమునకు వలస వెళ్ళిన నేటి భాగవతులు పూర్వము గుంటూరు సీమకు చెందినవారే. (1. 8.,)

కనుక గాయక సంప్రదాయమున చిన్నయ్య పేర నిలిచిన రెండు కీర్తనములును చిన తిరుమలయ్యవే కాదగునని నా తలంపు. అయితే నేడు లభించిన చిన తిరుమలాచార్యుని కీర్తనల (16వ సంపుటము)లో ఈ రెండు పాటలును కానరావు పోతే 'శ్రీహరి పాదతీర్థ మే' అను కీర్తనము అన్నమయ్య రచనగా అ. చ. పీఠిక (పు. 34) యం దుదాహృతము. పద కవిత్రయము వారి రచనలు పరస్పరము తారుమారుగా రేకులందే కానవచ్చుట మన మెరిగిన విషయమే. కనుక ఆ రెండు కీర్తనలును 16 సంపుటము 'చి. తి' కీర్తనలందు కానరానంత మాత్రమున అవి ఆతనివి కావని తలపనవసరములేదు.

6.3. 'శ్రీహరి పాద తీర్థమే చెడనిమందు' అను కీర్తనను బోలినదే మూళవి రాగమున "నూరవద్దు తాగవద్దు నోరు చేదుగావద్దు చేరువ నొకచోట సంజీవి వున్నదిదివో" (16–1–54) చిన తిరుమలాచార్యుని కీర్తనము గలదు.

6.4. ఇక గాయక సంప్రదాయమున నిలిచినవియు శ్రీ శర్మగారుదహరించినవియునగు కీర్తనలు రెండు కర్త నిర్దేశములేకున్నను చిన తిరుమలయ్య రచనలే అనిపించును. ఏలన రామాయణ భారత భాగవత కథా విషయముల నుపమించి సంకీర్తనలు రచించుటయు, సమస్యా పదములను, పొడుపు కథలను పొడుచుటయు చిన తిరుమలాచార్యుని రచనలలో గానవచ్చు నంశములే. (చూ. 16-1-1.,29, 43)

'కానిలేరా పొడుపుగతలు పొడవమని
ఆనవెట్టి నన్నేల అడ్డగించేపు
పూని నాకతలు నీకు బొందుగా దెలియకుంటే
పాని పట్టి నీవె నా బంట వయ్యేవా' (16-2-117)

చూ. మఱియు (16-2-88)

'భామ శృంగారింప' కీర్తనము కూడ నిట్టిదే. క్షేత్రజ్ఞులిట్టివి కొన్ని తర్వాతి కాలమున రచించినారు.

'ఎటువంటి రాజీకమే' అను కీర్తనము నేను 1958లో కాపి చేయించి తెచ్చుకొన, తంజావూరు తాళపత్రప్రతిలో నానా విధ పదములు (వేంకటేశ్వర పదములు) అను గ్రంథమున తాళ్ళపాకవారి రచనగా కలదు. కాని అది శ్రీరాగము జంపె తాళమున గలదు.

6 5. అన్నమయ్యగారి శృంగార కీర్తనమునందలి శృంగారమును గూర్చిన చర్చ సమకాలమున జరిగినదనుటకు సాంప్రదాయిక చారిత్రకాధారములు సంవందించుచున్నవి.

7. చర్చా సారము

7.1. తాళ్ళపాకం చిన్నయ్య—చిన తిరుమలాచార్యుడే.

7.2. అతడే ఉత్సవ పద్ధతికి జీవము పోసి భజన పద్ధతికి మూలపురుషుడైనాడు.

7.3. మంగళగిరిలో సంకీర్తన అరుళప్పాడునకు ఏర్పాటుచేసి కీర్తనల ప్రచారమునకు పాటుపడిన వాడితడే.

7.4. మంగాపురమున కల్యాణ వేంకటేశ్వరాలయమున జీర్ణోద్ధారణము గావించియు తాతగారి (అన్నమయ్య) విగ్రహమునచట ప్రతిష్ఠించియు జయంత్యుత్సవములను కల్యాణోత్సవములను పర్యవేక్షించి వానికి ప్రచారము గల్పించియు స్వరసహితమైన సంకీర్తన శిలా ఫలకములను చెక్కించియు, సంకీర్తన లక్షణము నాంధ్రీకరించియు ఘనత వహించిన చిన తిరుమలాచార్యుడే గాయక సంప్రదాయమున చిరకీర్తి నార్జించుకొన్న 'తాళ్ళపాక చిన్నయ్య'

7.5. తండ్రి తాతలు పోషించిన సమన్వయ మార్గమునే చిన తిరుమలాచార్యుడును పోషించెను. తాళ్ళపాక వారి దృక్పథము సమన్వయ సామరస్య మార్గముల ననుగమించినది.

* * *

ప్రబుకును పసిడి వీణగా పలికించిన విమల గాంధర్వము నాటి ఆ తాళ్ళపాక కవి శేఖరులది. దానిని భద్రపరచిన యోర్మి తిరుమల తిరుపతి దేవస్థానము వారిది. శిలా కుడ్యము లందును తామ్ర ఫలకములందును దాగి మూగవోయి యుండిన దాని యాకృతిని విస్పష్టముగా కనుల గట్టించి లయకు దెచ్చిన నేర్మి వేటూరి వారిది. ఎడద కరగించి శ్రుతికింపు గూర్చిన వేర్మి రాళ్ళపల్లి వారిది. ఆంతటను భాసించుచున్న కూర్మి ఆ శ్రీనివాసునిది. నేటి కీర్తి శ్రీ వేంకటేశ్వర వరప్రసాద లబ్ధమైన ప్రతిభా విశేషముతో నిట్లు స్వరపూజ కుద్యమించిన కీర్తి మంచాళ వారిది. స్వీకరింతము గాక!

'శ్రీనివాస్'
6/2 RT (New Vijayanagar Colony)
Hyderabad-500457

విధేయుడు
వేటూరి ఆనందమూర్తి
ఎం ఎ. పి హెచ్. డి.
రీడర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయము.
హైదరాబాద్.

వాగ్గేయకారులలో అన్నమాచార్యుని స్థానము

తెలుగులో పద్యకవిత్వమునకు నన్నయభట్టారకుడు ఆద్యుడుగా ప్రశస్తిపొందినట్లే పదకవితకును దానిగానమునకును ఆద్యుడుగా ప్రవర్తిల్లిన అన్నమాచార్యులకు పదకవితా పితామహుడనే ప్రశస్తి లభించినది.

నన్నయభట్టారకునికి ముందు తెలుగులో పద్యకవిత లేదా అనిగాని, అన్నమాచార్యులకు ముందు తెలుగులో పద కవిత లేదా అనిగాని అడిగితే ప్రత్యుత్తరము (కవిసమ్రాట్టు విశ్వనాథవారిశైలిలో) ఉండినదియును లేదనుకూడ అని చెప్పవలెను. లేదంటే వారిద్దరు ఆరీతులను స్వకపోలములనుండి కల్పించి పుట్టించినారా అనీ, ఉన్నదంటే, ముందే ఉండినప్పుడు వీరి కాద్యులనే పొగడ్త ఏవిధముగా సమంజసమూ అనీ ప్రశ్నలు పుట్టుట సహజము. ఈ రెండు పద్ధతుల కవితలయందును ఈ యిద్దరి ఆచార్యత్వసిద్ధికి తోడ్పడిన చారిత్రక సామాజిక సాంస్కృతిక పరిస్థితులలో చాల సామ్యమున్నది. ఈ రెండు పద్ధతులకును నడుమ తమలో తమకు చాల ప్రసిద్ధమైన వైరభావమూ, పద్యకవులకును పద్యకవితాభిమానులకును పద కవిత్వపై కొంత ఈసడింపును కూడ సామాజిక పరిణామముతో సంభవించినవేరు. ఈ పరిణామములో భాషాసాహిత్య పరిణామ పరిశీలకుల పౌర్వాపర్యవిచక్షణలో ఏ భాషలోనైనా పదకవితయే ముందు పుట్టుననియు, పద్యకవిత దానికి తరువాతి తోబుట్టువనియు సిద్ధాంతీకరించిన వాస్తవము.

పదకవిత రాగముతో కూడినపాట. ఇందులో మొదటి దశలో చాలభాషలలో రాగాన్వితమైన గద్యమే తొలిపాట. తల్లి బిడ్డని ముద్దాడేటప్పుడు

నా బంగారు కొండేడీ
నా వరాల పేరేడీ
నా మొహిరీల దండేడీ
నా పచ్చపూసల కుచ్చేడీ
నా అప్పుడుగాచిన వెన్నేదీ—ఇత్యాదిగా ముద్దులొలికే

గద్యఖండాలలో తల్లిరాగంతో కూడిన పాట (పదం) పుట్టుతోంది. ఇందులో లయ పాము మెలికలలాగ సాగును. అస్పష్టంగా ఆత్మీయుల కోసం శోకించేవారు, వారిగుణగణాలను వర్ణిస్తూ రాగాలుతీస్తూ, పద్యగణాలకు దొరకని గద్యఖండాలలో వాపోవడం గ్రామాలలో వినిఉంటాము ఆ వాపోతలలోకూడా పాట (పదం) పుట్టుతోంది. ఇట్టి పదాలలోకూడా లయ అస్పష్టము రాగం ఉత్కటంగా ఉంటుంది.

పదకవితలో తొలిదశ అంతర్లీనమయిన లయతోగాని, లయ లేకుండాగాని పాడుకొనే గద్యప్రబంధం. ఇక్కడ ప్రబంధం అనే పదము తెలుగు సాహిత్య చరిత్రలోని వర్ణనలతోకూడిన పద్యకావ్యమని కాక, సంగీత శాస్త్రజ్ఞులు సంగీత చారిత్రకులు నిర్వచించు పాడుకొనుట కనువయిన సాహిత్యబంధముగా తెలిసికోవలెను. సంగీత ప్రబంధములను గూర్చి చెప్పిన లక్షణ గ్రంథములన్నీ దాదాపు సంస్కృతములోనే ఉండినవి. వాటి అన్నిటిలోను భరతుని నాట్య శాస్త్రము మొట్టమొదటిది. నాట్యశాస్త్రము ప్రధానముగా నాటకములను, (రూపకములను) రంగస్థలమును, నృత్యమును అభినయమును గురించి విపులముగా వివరించి ఒకటి రెండధ్యాయములు సంగీతమునుగూర్చి చెప్పినది. ప్రబంధాధ్యాయములో గద్యప్రబంధ ప్రశంస కలదు. చూర్ణము లేక గద్యము:—

"వృత్తబద్ధము కానిదియు అక్షరసంఖ్యానియమముకాని, గురులఘు నివేశనియమము కాని లేనిదియు అర్థాపేక్షగల (రసములను అభివ్యక్తముచేసెడి) అక్షరములకూర్చు కలిగినదియును చూర్ణపద" మనబడును. అన్నమాచార్యులకు రెండువందలేండ్లకుముందు సింహాచలమున వెలసిన భక్తయోగి కృష్ణమాచార్యుడు ఈ చూర్ణపద లక్షణము ననుసరించే సింహగిరి నరహరి వచనములను సింహాచలస్వామి కంకితముగా రచించినాడు. ఈయన పాల్కురికి సోమనాథునికి సమకాలికుడు.

పదకవితలో మలిదశ లయాత్మకమై రాగబంధముతో కూడిన గేయము. ఇదికూడ పద్యకవితకంటె ముందరిదశయే! ఎందుకంటే పదకవితలోని భాషాబంధమునకు పాండిత్యమూ వ్యుత్పన్నతా ఆవశ్యకముకాదు. సామాన్య మానవుని సహజావేశమున పుట్టినది పదకవిత. సాహిత్య పరిణామములో ఛందఃపరిపక్వము, అక్షరములలెక్క, గణనకువచ్చిన దశలో పద్య కవిత బయలుదేరుతుంది. ద్విపదభారతమునకు తాము వ్రాసిన పీఠికలో శ్రీ పింగళి గురుపాదులేమన్నారో చదవండి :

"ఏ వాఙ్మయములోనైనను ఈ పదకవిత్వమే పద్యకవిత్వము కంటె ముందుపుట్టి పెరుగును. కాని ఛందోవ్యాకరణాదినియమనిష్కర్షతయు, శైలీప్రౌఢియు, ఇతివృత్తో చారతయు, విజ్ఞానాధాయకతయులోనగు నితర కవితా మహాంగముల సంతరించుకొని, నాగరకమై పద్యకవిత్వము ప్రౌఢసాహిత్యమను పేర విద్వల్లోకమున స్థిరప్రతిష్ఠ సంపాదించు కొనును. పదకవిత్వము ఎంత నిసర్గమధుర మయినను నిరాడంబరమయినను, ప్రౌఢవాఙ్మయమున స్థానమాసింపక, గాలిలోనేపుట్టి, గాలిలోనే సంచరించుచు పుట్టుకదార్ఢ్యమువలన కొంతకాలము సజీవమైయుండును. ఇదియే మనలో శుద్ధదేశికవిత్వ మనిపించుకొన్నశాఖ. దీనికిని సారస్వత ప్రతిష్ఠ సంపాదించి స్థిరత్వము నెలకొల్పుటకై పలు విధముల పాటుపడిన సంస్కర్తలే ద్విపద కావ్యకర్తలు.

... ... ఈ వాఙ్మయమునకు మూలపురుషుడు పాల్కురికి సోమనాథుడు. పద్యకావ్య పథము దిద్ది తీర్చుటలో నన్నయ యెట్టి ప్రథమాచార్యుడో ద్విపదకావ్యపథమును దిద్ది తీర్చుటలో సోమనాథుడట్టి యాచార్యుడు."

భాషాసారస్వతములు - దేశియను వ్యాసమున శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు "(సోమనాథాది) శివకవులు.....అవలంబించిన పద్ధతులు, వ్రాసిన వ్రాతలు పూర్వము నుండియు వచ్చుచుండిన ప్రాచీనాంధ్ర కవితారీతులను సంప్రదాయములనే కొంతవరకైన సూచించుచున్న వనక తప్పదు. ..... సోమనాథుని రచనలనుబట్టి..... పురాణ కవితా మార్గమునుగాక సర్వసామాన్యమగు జానుదెనుగున దేశీయమగు ద్విపద కవితారచన ననుసరించిన వాడగుట చేతను నాతనిచే పేర్కొనబడిన కవితారీతులు కావ్యభేదములు మున్నగునవి నన్నయ్య కవితా పద్ధతికంటె ప్రాచీనములును భిన్నములునగు పురాతనాంధ్రదేశ కవితారీతులే యని మనము తలవవచ్చును."

పాల్కురికి సోమన తన పండితారాధ్య చరిత్రమున పండితారాధ్యుడు - పంచగద్దెలు, బసవగీతలు, శంకరగీతభాస్వత్పదావళి, ఆనందగీతములు మున్నగు గీత రచనలతో శివుని స్తుతించెనని వ్రాసెను పాల్కురికి సోముడే బసవేశ్వరునిమీద నాలుగైదు రకములు గద్యలను రచించెను. ఇవి అన్నీ తాళగంధులు. అంటే కృష్ణమాచార్యుని గద్యలవలె చూర్ణములు కావన్నమాట

పండితారాధ్యుడు వెలనాటి చోడు డనురాజు పిలుపున ఒక బౌద్ధగురువుతో వివాదమునకై రాజసభకు పోవునప్పుడతనివెంట శిష్యులూ భక్తులూ

"పదములు తుమ్మెద పదములు ప్రభాత
పదములు, శంకరపదముల్, నివాళి
పదములు, వెన్నెలపదములు, సంజ
వర్ణన, మరిగణవర్ణన పదములు
పాడుచు, నాడుచు" పోయిరట.

అంతేకాక, శ్రీశైలమున శివరాత్రికి మల్లికార్జున భక్తులు అరువత్తుమూవురు నాయన్మారుల (శివభక్తుల) చరితములను 'ఏలలు' వెట్టుచు పాడిరట. ఇంకను యక్షవిద్యాధరాదుల వేషములు ధరించి బహురూపముల నాడేవారు. అట్టి పాటలతో కూడిన ఆటలే యక్షగానములైనవి. "ఇందలి (యక్షగానములందలి) దేశియచ్ఛందో రచనా భేదము లనేకము లిప్పటికిని పామర జనులు, ముసలమ్మలు పాడుకొను పాటలలో నిలిచియుండుటచే నివి ప్రాఙ్నన్నపార్య యుగము నుండియు మనకు సంక్రమించిన దేశీయాంధ్ర కవితావైభవమే యని గ్రహింపవలసియున్నది. ఈ పదములు, పాటలు, గీతములు, మొదలగునవే ఆంధ్రభాషాసారస్వత మహావృక్షమునకు తల్లి వేళ్ళు!" [కోరాడ]

ఇంతేకాక సోమనాథుడు కోలాటపు పాటలు, చాగుభళాలు, చప్పట్లుపెట్టి గునిసియాడు గొబ్బిపాటలు, 'జోసరచు' నప్పుడు పాడు జోలపాటలు ఇటువంటి పాటలను, వీధినాటకములు, బహురూపములు మున్నగు ఆటపాటలను వర్ణించడమే కాక సోమన తన కాలమునాటి ఆంధ్రదేశమున ప్రవర్తిల్లిన సంగీత శాస్త్రమునకు సంబంధించిన రాగములు శ్రుతులు, తాయములు, సాళగతాళగతులు, ఆళతులు మున్నగు దేశిసంగీత రీతులను వివరించినాడు.

సోమనాథున కించుక పూర్వుడైన నన్నిచోడుడు పేర్కొన్న దేశిగేయాలలో అంకమాలికలు, గొడుగీతములు, దంపుడుపాటలు, ఊయలపాటలు, ఆళతులు ముఖ్యమైనవి.

దేవి కవితా మార్గదర్శులైన సోమనాథ నన్నెచోడుల నాటి దేశీయ గేయసంపదను స్మరించిన వెనుక ఆదికవియైె చాళుక్య చక్రవర్తి యానతి చొప్పున ఆంధ్రావళి మోదముం బొరయ భారతామ్నాయమును మన కందించిన నన్నయ భట్టారకునకు ఈ దేశీయగేయ భాండారముపై ఎట్టి యాదరముండెనో తెలిసికోసట అప్రస్తుతముకాదు. నన్నయకు ముందు చాళుక్యరాజుల శాసనములలో లభించిన సాహిత్యమునుబట్టి ౮వ శతాబ్ద శాసనమున ద్విపదయు, తరువోజయు, ఆరవశతాబ్ద శాసనమున ద్విరదగతిరగడ, ౯వ శతాబ్ద శాసనమున సీసపద్యము, ఆ వెంటనే యుద్ధమల్లుని శాసనమున మధ్యాక్కర - ఇవియన్నీ జాతీయములైన దేశి తెలుగు గేయచ్ఛందములే అని స్పష్టపడినది. నన్నయ భట్టారకుడు తనకాలమున రాజాస్థానము లందును పండిత పరిషత్తు లందును గల సంస్కృత భాషాప్రాభవమును బట్టి తన భారతాంధ్రీ కరణమున గల సంస్కృత వృత్తములను శార్దూల మత్తేభ చంపకోత్పల మాలాదికములను తెలుగు పద్యములుగా అవతరింపజేసియు, సీసములను, తేటగీతి, ఆటవెలదులను, తరువోజలను అక్కరలను కందములను సందర్భానుసారముగా సంస్కృతచ్ఛందో రూపాలతోపాటు పడుగు పేకగా ప్రయోగించినాడు. ఈ తెలుగు దేశిచ్ఛందములన్నీ కూడా గేయములుగా పాడదగినవే అవిన్నీ. వాటికి నన్నయ భట్టారకుడు పద్యగౌరమునిచ్చి పండిత పరిషత్తులలో వాటికి స్థానము కల్పించి వాటి గేయత్వములోని సహజలయను కొంతవరకు పరిమితము చేసినాడు. కర్ణాటకదేశమున నేటికిని సాగుచుండు గమక సంప్రదాయ కావ్యగానములు, మన దేశములోని పౌరాణిక సంప్రదాయకావ్య గానములు ఆనాటినుండి అనూచానముగా వస్తూండినవే కావడంచేత తెలుగు పద్యమునకు రాగయుక్తముగా పాడే సంప్రదాయం ఏర్పడింది. అయితే చాళుక్య రాజసభలో మంత్రి పురోహిత పండిత పౌరాణికులతోపాటు ప్రథమ పంక్తిలోగాక, వైణికగాయకులకు నర్తకులకు వంది మాగధులతో పాటును నటవిటాదులతోపాటును ఐదారుశ్రేణుల కవతలనే గౌరవస్థానము. పద్యకవితతో పోల్చినపుడు గేయకవిత గౌరవం కూడా ఆనాడు అంతమాత్రమే. ఈ విషయము నేనొక సభలో చెప్పినపుడు శ్రోతలలోనుండి ఆరుద్రగారు రాజరాజనరేంద్రుడు చెల్లవ్వ అనే గాయక నర్తకీ మణిని గౌరవించి యిచ్చిన దానశాసన మున్నట్లు చెప్పినారు. అయినా ఆమెకు నన్నయాదులతో ముందరి ఏక పంక్తిలేదనీ, నన్నయాదులను దర్శించినప్పటి నుండి వేషముతోకాక రాజామెను వేరు శృంగారవేషముతో కలిసికొనియుండునని చెప్పినాను.

కాకతీయుల పాలనాకాలంలోను, రెడ్డిరాజుల పాలనాకాలంలోను ద్విపదకావ్యముల రూపమున దేశికవితోద్యమముతోపాటు దేశి సంగీత నృత్యరీతుల పునరుజ్జీవమునకు దోహదము జరిగినది. జాయపసేనాని గణపతిదేవుని కొలువులో గజసైన్యాధ్యక్షుడయ్యు నృత్తరత్నావళి, గీత రత్నావళి గ్రంథాలను సంస్కృతములో వ్రాసినను వానిలో దేశినృత్య సంగీతములకే విపులముగ లక్షణము చెప్పినాడు. ఆతరువాత రెడ్డిరాజులలో కుమారగిరి, పెదకోమటి వేముడు, వెలమరాజులలో సర్వజ్ఞ సింగమనీడు ఆ దోహదమును తమలక్షణ గ్రంథములద్వారాను, భరత, శార్ఙదేవుల ప్రాచీన లక్షణ గ్రంథాలకు వ్యాఖ్యానములద్వారాను ఇతోధికము చేసినారు.

క్రీ॥ శ॥ 5, 6 శతాబ్దులవరకు రాజాదరము, ప్రభూదరమును పొందిన జైనబౌద్ధములు, కొన్ని నైతికదౌర్బల్యములకు లోనయి ఆచార్యత్రయము (శంకర రామానుజ మధ్వాచార్యులు) వల్లభాచార్యులు మున్నగువారివల్ల శైవవైష్ణవ (ద్వైతాద్వైత) ప్రాబల్యావరూపేణ వైదికోపనిషద్రూపమైన సనాతనధర్మము తిరిగి పాదుకొన నారంభించినది. ప్రాచీన దేవాలయముల పునరుద్ధరణము, నూతన దేవాలయ నిర్మాణములు కొనసాగినవి. రాజపోషణము, ప్రజల భక్తి శ్రద్ధలను చూరకొన్న ప్రసిద్ధక్షేత్రములలో శ్రీశైలము, దక్షారామము మున్నగు పంచారామ శైవక్షేత్రములు, తిరుపతి, మంగళగిరి, అహోబిలము, సింహాచలము, శ్రీకూర్మము మున్నగు వైష్ణవక్షేత్రములు శివ విష్ణు భక్తితత్వసిద్ధాంతముల ప్రచారమునకు పట్టుగొమ్మలయినవి.

ఈ యుగములో భారతదేశమును ముంచెత్తిన భక్తిప్రవాహపు మొదటితళ్లు ద్రావిడ దేశమందలి ఆళ్వారులను వైష్ణవభక్తులయు, నాయనార్లులను శివభక్తులయు భక్తిగీతములద్వారా ప్రసరించినది. మద్రాసులోని మైలాపురమునందు కపాలీశ్వరుని కోవెలలో ఏటేటా జరుగు ఆరవత్తుమూవరతిరుణాళ్లు పాల్కురికి సోమన బసవపురాణమున చెప్పిన అరుపదిమూవురు శివ భక్తులను గూర్చినదే. నమ్మాళ్వార్, పెరియాళ్వార్, తొండరడిప్పొడియాళ్వారు గోదాదేవి లేక ఆండాళ్ అను పన్నిద్దరాళ్వారుల వైష్ణవభక్తి ప్రవాహము రామానుజాచార్యుల చక్రాంకిత దిగ్విజయ యాత్రతోసహా మన ఆంధ్రదేశమునుకూడ ముంచెత్తినది. సింహగిరి నరహరి వచనములను పాడిన కృష్ణమాచార్యులు యతిరాజ రామానుజులకు ఇంచుమించు సమకాలికుడైన లేదా ఆ ప్రభావమునకు ఒకటి ఇన్నూరేండ్ల లోపున లోనయినవాడిని సూచించు ఐతిహ్యము లుండినవి. ఆచార్యత్రయము తమ భక్తితత్త్వ ప్రచారమును ప్రధానముగా తమ సంస్కృత రచనల ద్వారాను, పైగా ద్రావిడప్రబంధముల (నాలాయిరం) ద్వారాను సాగించిరి.

పశ్చిమ చాళుక్యరాజులలో సోమేశ్వరుడు మున్నగువారు రాజకుమారుల విద్యా పరిణతికొరకు వ్రాసిన సంస్కృతగ్రంథాలలో, ఏలలు, ధవళములు, చర్చరులు (జాజరులు) చిందులు, ఏకతాళములు, శరభలీలలు మొదలగు దేశీరచనలనుగూర్చి చెప్పినారు. అయితే వీర మాహేశ్వరులయిన బసవేశ్వరుడు, అక్కమహాదేవి, లోకసంగ్రహమునకు చెప్పినవీ, భక్తి పారవశ్యముతో భగవంతునియెడల సతిపతిభావముతో చెప్పినవీ అయిన వచనములు శైవ ప్రచారముతోపాటు ఆంధ్రదేశ భక్తకవులనుగూడ ప్రభావితము చేసినవి కన్నడ గేయకారులలో

శివగేయ తత్పరుడైన నిజగుణ శివయోగి, మధ్వయోగియైన శ్రీపాదరాయలు మన అన్నమాచార్యులకు కించిత్పూర్వులు.

రాధాకృష్ణ ప్రేమతత్త్వమును సంగీత నృత్యముల కవలంబనీయమైన సంపూర్ణ గేయకావ్యముగా రచించి, పూరీజగన్నాథ దేవాలయము, శ్రీకూర్మవిష్ణ్వాలయములు కేంద్రములుగా ఉత్కల వంగ మిథిలదేశములనేకాక, దక్షిణమున ఆంధ్రమునుండి కేరళరాజ్యము వరకు ప్రభావితము చేసిన భక్తియోగి, నాయికానాయక భావవిధానుభవముల అతిరమ్య చిత్రణము అత్యంత ప్రామాణికుడుగా అలంకారికులచే మెప్పుగొన్న సంస్కృతకవి జయదేవుడు నన్నయ భట్టారకునకు ఇంచుమించు సమకాలికుడు. భాగవతపురాణమందలి కృష్ణగోపీ ప్రణయతత్త్వ ప్రచారము రామానుజాచార్యులతోగాని, కొంచమటో ఇటోగాని, తొలుత ఆంధ్రదేశీయుడే అయిన వల్లభాచార్యువిద్వారా ఉత్తరభారత దేశమును ప్రభావితముచేసి, మధుర, బృందావన, ద్వారకలకు పుణ్యక్షేత్రములుగా ప్రాముఖ్యమిచ్చినది. వ్రజభాషలో (హిందీ) కృష్ణభక్తి యాలంబనముగా కొన్నివందల కీర్తనములు రచించి, తన గేయములను గానము చేయునపుడు బాలకృష్ణుని దివ్యసుందర విగ్రహముల నర్తించుచుండినట్లు ప్రసిద్ధిని పొందిన మహాభక్తుడు సూర్‌దాసునకు దీక్షనిచ్చిన గురువు వల్లభాచార్యులే! ఈయన ప్రాయశః అన్నమాచార్యులకు అధమము ఏబది ఏండ్లు అధ్యతనుడే! జన్మతః ఆంధ్రదేశీయుడైన వల్లభాచార్యుడు ఉత్తరాదిని అందును గుజరాతులో ఆచార్యపీఠము స్థాపించినాడు. ఈనాటికి ఈ పీఠమునకు చెందిన గురువులు తెలుగుదేశము నుండియే వధువుల నేరికొందురు. వారికి వివాహము వర్జితము కాదు. లీలాశుకుడుగాను బిల్వమంగళుడుగాను (ఆంధ్రదేశమున చింతామణి వేశ్యనుగూర్చిన నాటకములో) ప్రఖ్యాతుడైన భక్తయోగి కూడ ఉత్కల మహారాష్ట్రములను ఆంధ్ర కర్నాటకములను దక్షిణమున కేరళవరకును ఈ భక్తుడు మా దేశీయుడే అనిపించునంతటి మహిమాన్వితుడైనవాడు, ఆయన శ్లోకమొకటి :

యం శైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినో
బౌద్ధాబుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః !
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయం నో విదధాతు వాంఛితఫలం శ్రీదేవకీనందనః ॥

క్రీస్తుశకాదిలోనో కించిత్పూర్వమో ప్రతిష్ఠాపన పొంది, ద్రావిడ దేశపు తొల్యాప్పియం, సంగమకాలకవుల స్తుతులనుపొంది పొయిగైయాళ్వారుచేతను, పేయాళ్వారు చేతను హరిహరమూర్తిగను, కొందరితర భక్తులచేత ఇళంగుమరడిగాను కీర్తితుడై, విశిష్టాద్వైతాచార్యుడైన రామానుజాచార్యులచేత శ్రీమహావిష్ణు ప్రతిమూర్తిగా ప్రకటితుడైన తిరుమల శ్రీనివాసు వేంకటేశ్వరుడు నై బిల్వమంగళసంస్తుతికి నాటినుండి నేటివరకును అక్షరాలా సాక్షీభూతుడు.

నారాయణసూరి అక్కమాంబలకు ఆ దేవుని వరప్రసాదమున జన్మించిన మన అన్నమయ్య కూడా తన పదునాఱవయేట తిరుమలను చేరుకొని స్వామికి సంకీర్తనల ద్వారా కైంకర్యముచేయ నారంభించిన తొలిదశలో చెప్పిన ఒక సంకీర్తనయందు ఇట్టి సంభావనమే కన్పించును.

ఎంతమాత్రమున నెవ్వరుపలిచిన నంతమాత్రమే నీవు
అంతరాంతరములెంచి చూడ పిడంతె నిప్పటియన్నట్లు ॥
కొలుతురు మిమువైష్ణవులు కూరిమితో విష్ణుండని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మమనుచు ॥
తలతురు మిము శైవులు తగిన భక్తులకు శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులాది భైరవుడనుచు ॥
సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిసెనముల మిము నానా విధులరు తలపులకొలదుల భరింతురు
శ్రీ వేంకటాపతి నీవై తే చేకొనిన్నన్న దైవమని
ఈవలనే నీ శరణనియెద నిదియే పరతత్వముకు ॥

అన్నమాచార్యులకు సంస్కృతాంధ్రములలో పండితుడైన తండ్రి నారాయణసూరి నుండి ఉభయభాషలలోను తగినంత వాఙ్మయము లభించెనని ఆయన రచించిన తొలి సంకీర్తనములే చాటగలవు. సంస్కృతములోనను, ఆంధ్రములోనను కావ్యములు ధారాళముగా చెప్పగల శక్తి కూడ ఆ వరప్రసాదికి కలిగినట్లు ఆయన కర్తృత్వమున వెలువడిన శతకములు— ఇత్యాది గ్రంథములనుబట్టి స్పష్టము ఆయన సంకీర్తన రచనములే తన జీవితక్రియాకలాపముగా స్వీకరించుటకు పనిచేసిన కారణములను ఉద్బోధకములను తెలియవలెనంచే అతడు పోడశవర్ష వర్ధమానుడగుచుండునాటి సాహిత్యసంగీత వ్యాసంగములెట్టివో పరిశీలింపవగును.

ఆ నాటికి సంగమరాజులలో ఇమ్మడి దేవరాయల ఆస్థానము సంస్కృతాంధ్ర కర్ణాటక ద్రావిడ కవిపండితులతోడను రాయబయకారులతోడను పాండిత్యస్పర్ధలతోను ప్రఖ్యాతమైయుండెను. రెడ్డిరాజుల విద్యాధికారియైన శ్రీనాథకవిరాజు కవితాపాండిత్య ప్రదర్శనముచేసి, అరుణగిరినాథుండిండిముడను దాక్షిణాత్యసంస్కృత పండితునోడించి, కవిసార్వ భౌమబిరుదమును, దీనారటంకాల కనకాభిషేకమును పొందినది అన్నమయ్య పదునారేండ్ల వయసుననుండగా! అంతకు ఒక దశాబ్దము ముందు జరిగిన గాథగా చెప్పుకొనదగినది. రాయబకారుడును, శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరమునకు కళానిధియను వ్యాఖ్యానము రచించిన చతురకల్లినాథపండితుడు ఇమ్మడి దేవరాయని ఆస్థానవిద్వాంసుడే రాజసభలలో సంగీతవిద్యా ప్రదర్శనములలో రసహీనములు, రాజస్తుతులు అర్థహీనములైన తేరకపాటకములతో (తరానా తిల్లానాలవలె) కూడిన ధ్రువపదగానములలో (సేటి రాగం తానం పల్లవి వంటివి)

స్పర్ధలు జరుగుచుండెడివి. లక్షణగ్రంథములు సంస్కృతములోనే రచించిరి. వాటి లక్ష్యములు సంస్కృతభాషలో ఉండిననే గౌరవబహుమానపాత్రములు. తత్సమకాలికుడైన రాచకొండ వెలమరాజు సర్వజ్ఞసింగమనీడు రసార్ణవసుధాకరమను అలంకారగ్రంథమును శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరమునకు సుధానిధియను వ్యాఖ్యానమును రత్నపాంచాలికయను నాటకమును సంస్కృతములనే రచించెను. శ్రీనాథుడారాజు సన్మానమును కూడ పొందినవాడు. చాటువులలో ద్విపదకవితను ఒకచోట దూషించిన శ్రీనాథుడే రాజపోషణ కోల్పోయిన వెనుక పల్నాటి వీరచరిత ద్విపదలో వ్రాసి దేశినాయకులకు గురువైనాడు. రెడ్డిరాజులుగాని, వెలమరాజులు గాని, విజయనగరరాజులుగాని వసంతోత్సవములు జరుపుచుండినట్లు వారి కంకితములైన ప్రబంధములలో మనకు కనబడును. వాటిలో పేరణి, గొండ్లి, కోలాటము, గొబ్బి, చిందువంటి దేశినృత్యగానములు ప్రదర్శితములయ్యెవి.

దైవక్షేత్రములలో బ్రహ్మోత్సవములు, వసంతోత్సవముల వంటివి, నిత్యోత్సవములు జరుగుట ఆనాడు నిత్యకృత్యముగానుండెను.

రాజాస్థానము లాధారముగా రాజనర్తకులు, దేవాలయములనంటిపెట్టుకొని దేవదాసీనర్తకులు అక్కడా ఇక్కడా ఆయా ఉత్సవాలలో రాజులకు, పండితులకు ఆదరపాత్రములయిన సంస్కృత రచనలతో రాజాస్థానములందును, ఊరును పేరునులేని దేశికవుల గేయ రచనలను దేవోత్సవాలందును, జాతరలందును ప్రదర్శించెడివారు. రాజాస్థానములందలి రచనలలో అందరకు అర్థముకాని సంస్కృతమో లేదా, ఏ ఇతివృత్తమును లేక రాజస్తుతి బిరుదములతోకూడిన సలాము, పరాకుళబ్దములవంటి ధేకీ, ధుంబడ, ప్రబంధములు ప్రదర్శించెడివారు. రాజనర్తకులను దేవదాసీలను వదలివేసి, తమ నటబృందము నిస్త్రీకముగానుండవలెననియు, స్త్రీ పాత్రములనుకూడ పురుషులే ధరింపవలెననియు నిర్దేశించి, యక్షగానముల ద్వారా శృంగార, భక్తిరసముల పోషించు ప్రదర్శనములద్వారా కృష్ణభక్తి ప్రచారము చేసిన వారిలో కూచిపూడివారి గురువైన సిద్ధేంద్రయోగియు, ఆయనకు గురువుకాని, శిష్యుడుగాని లేదా ఆయనతో అనన్యుడుగాని అయి ఉండునని నేను ఊహించిన కృష్ణలీలాతరంగిణీ సంస్కృత యక్షగానకర్త శ్రీ శివనారాయణతీర్థులూ, ఆయన దక్షిణమున తంజావూరుకు వలసపోయిన వెనుక ఆయన మార్గమునే అనుసరించి తెలుగు యక్షగానములు రచించి ప్రదర్శించుచు నేటికిని వారసులమగన్న మేలటూరి భాగవతులును అతి ముఖ్యులని చెప్పవలెను.

అమేయమూ అపూర్వమూ అయిన సర్జనశక్తి, కళాశిల్పదృష్టి, రసభావస్పందన కలిగిన మన అన్నమయ్య తల్లి ఉగ్గుపెట్టిననాడు బాలకునిగా తన్ను అలరించిన దేశిపాటలలోను తాళ్లపాక, ఊరుటూరు, మండెముపల్లి మున్నగు గ్రామములలోని జాతరలలో పల్లెటూరి జనము ప్రదర్శించు బయలాటలలోను యక్షగానములలోను తాను విన్న దేశిగేయరీతులలోను ఎంతయో కొలతలేని తీపి తోచినది. ఆ తీపి అక్షరబద్ధము చేయుటకే తాను వరప్రసాదియై జన్మించినట్లు చిన్ననాడే తనకే తెలియని ఒక ఆవేశము పూనియుండును. ఆ విధముగా తాను తన చుట్టూ

వినబడుచుండెడి రాగములలోని తాళగతులలోని ఆ దేశిగేయరీతులలోని పాటలను కూనిరాగములలోని పాడుకొనుమొదలిడినాడు. తల్లిదండ్రులును, అన్నవదినెలును తనకు ఒత్తాయించిన ఇంటిపనులు పొలముపనులు ఆ కూనిరాగములకు ప్రతిబంధకములుగా ఉండేవి ఎందుకని? అవి వట్టి కూనిరాగములు కావు తమ ఇలవేలుపైన వేంకటేశ్వరునిపై త్యాగయ్యకు పలికే తల్లిపూజా మందిర సన్నిధేశములలోనే తనలో అంకురారోపణ జరిగిన భక్తి బీజములు నానాటికి దోహదము చెందినవి. ఒకనాడు ఇంటివారి పశువులను వదలిపెట్టి తిరుపతి కొండకు ఆయనను అశరీర శక్తివలె లాగుకొనిపోయినది. సెలయేరుగా ప్రారంభించిన సంకీర్తన రచన నదియై, మహా నదియై, పెల్లుపయై విస్తృత జలపాతముగా పర్దిల్లినది ఆయనను సంకీర్తన పితామహునిగా చేసినది.

ఇట్టి సంకీర్తనములు కోవెల తోటలోను, రాజు కొలువులోను ఇదివరకు ఎవ్వరూ పాడలేదు. ఇవి దేశీయులైన ప్రజల మాతృభాషలోనివి. పడవలలోను, తిరునాళ్ళలోను, వినబడే పాటలలో కనబడే శిల్పలోపముగాని, భాషా దౌర్బల్యముగాని చౌకబారుతనముగాని వీనిలో లేదు. ఇవి పల్లీజనమునకును, పట్టణవాసులకునుకూడా, కోవెల వైదికులకూ, రాజసభాసదులకు కూడ పండితపామరుల కిరువురకును తమ సొంత కాణాచియనే భావమును కలిగించి మెప్పు పొందవలెనంటే వీటికొక లక్షణము తయారుచేయవలెను. పండితులొసగని తలల నూపుటకును, తడితరులు ఆ విధమైన కళాసృష్టి నసుసరించుటకును లక్షణమును చేయవలెను. అది భరతుడు మొదలుకొని, మతంగుడు మున్నగు ఆయా యుగముల సంగీతలక్షణ కర్తలు పాట లేక పదము లేక గీతి ఏల అనుదానికి ఏ విధముగా లక్షణము చెప్పిరో అదే విధమున చెప్పవలెను. సంస్కృతమునైన, ప్రాకృతమునైన, దేశభాషనైన పదము రచింపవచ్చునని దానికి రాజాస్థానములలో సాహిత్య గౌరవమూ సంగీత సభామర్యాదా, ఆలయములలో, తిరునాళ్లలో దైవపూజార్హతా సంకీర్తన ప్రశస్తి ఉప్పడుగాని లభించదు - అనితోచి అన్నమాచార్యుడు సంస్కృతమున సంకీర్తన లక్షణము రచించెను. ఇప్పుడు మనకు ఈ గ్రంథము లభింపకపోయినను ఆయన మనుమడు చినతిరుమలయ్య చేసిన ఆంధ్రీకరణముద్వారా ఆయన చెప్పినవంతయు మనకు దొరకుచున్నది.

సాహిత్యపరులయిన ఛందో గ్రంథకర్తలు లక్షణము చెప్పిన రగడలు, ద్విపదలు, షట్పదులువంటి దేశి ఛందోరీతులలోని మాత్రాగణముల లెక్కలతో కూర్పుతో అన్నమయ్య గేయముల ఛందో విశిష్టతను కొలవ యత్నించి లాభములేదు. తన నాటికి ప్రచారములో నుండిన (పామరజన వ్యవహారములోని) గేయ రీతులను, సాహిత్యపరుల ఛందోరీతులను మించి పోయి సాగినది - ఆయన గేయ ఫణితుల సృష్టి. పంక్తియంతయు ఆశురములతో నిండిన రగడల కంటె - అన్నమయ్య గేయములలోని గానానుకూలతయు శబ్దగుచ్ఛముల నడుమ రాగానుకూల విశ్రాంతులు తాళములో ఉసిలో అందుకొను అందములూ అనేకము!

నాట్యశాలలో దేశిపద్ధతిని గానముచేసే 'మొగవరి' అను ఏకధాతు ప్రబంధమును గురించి అన్నమయ్య సంకీర్తన లక్షణమున చెప్పినాడు. పాటలో రెండు పంక్తులో నాలుగో ఎనిమిదో పంక్తుల సాహిత్యముండి, ఆ ఒక్కొక్క పంక్తినీ ఒకే రాగవరుసలో పాడే గేయం ఏకధాతు ప్రబంధం. అటులే ద్విధాతు ప్రబంధం రెండు పంక్తుల సాహిత్యంలో ఒక పంక్తిలో రాగం ఆరోహిగా సాగితే రెండో పంక్తిలో అవరోహిగా పూర్తి అవుతుంది. త్రిధాతు ప్రబంధములోని పల్లవిలోని ఒక విన్యాసముతోసాగి అనుపల్లవికి తద్భిన్నముగాను, చరణము అను మరి రెండు పంక్తుల సాహిత్యమునకు రాగవరుస ఆ రెండు విన్యాసముల కలగలుపుగాసాగి పల్లవితో తిరిగి తిరిగి ముగింప వీలుగానుండును ధాతువులు-రాగవిన్యాస విభాగములు మూడే అయినను మాతు నిర్మాణములో చరణముబుగా సాగురవి రెండు పంక్తుల విభాగములుగా గాని, నాలుగు పంక్తుల విభాగములుగా గాని సాగుట సామాన్యము.

సంకీర్తన లక్షణములో అన్నమయ్య తెలుగు దేశిగేయముల వివిధ రీతులను గూర్చి చెప్పుచు (చినతిరుమలయ్య అనువాదమున)

"సరగున్ వృత్తము జాతియంతయు చతుష్పాద్ద్విపాదాకృతిన్
వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్తిచు మానంబుతో
దరువుల్, జక్కులరేకు, లేలలును, నిర్దంబైన గొబ్బిళ్ళు, భా
సుర వాక్యంబులు, చందమామ పదముల్ శోభిల్లునందంబులై"

అని వ్రాసినాడు.

అంటే ఉత్సాహ, సుగంధి, మత్తకోకిల, పుచ్చామరము, కవిరాజ విరాజితము, క్రొంచపదమువంటి గేయశుద్ధిగల లయాత్మక సంస్కృత వృత్తములును, కందములవంటి జాతి ఛ్ఛందస్సులూ సంకీర్తనముల కుపయోగ్యములనియు, అవికాక దేశితెలుగు గేయరీతులలో దరువులు, జక్కులరేకులు, ఏలలూ, గొబ్బిళ్ళూ, చందమామ పదములు మున్నగువానిని యక్ష గానములలో ప్రయోగింపదగుననియు చెప్పినాడు. వీటికి రెడేసి పాదములుండవలెనని తరువాతి పద్యము చెప్పును ;

దరువు వాక్యంబు, అర్ధచంద్రిక పదంబు
ఏలపాటయు గొబ్బిళ్ళు నింపులైన
చందమామ పదంబులు జగతి పాద
యుగళముగ బహుజన సంప్రయుక్తిబరగు !

ఆ తరువాత ఈ గేయములలో ప్రయోగింపదగిన భాషను గురించి

పురుషోక్తి సంస్కృతంబును
తరుణీవాక్యమున ప్రాకృతము నీచవధూ
పరిభాష నితరభాషలు
పరగినక్రియ నుచితభాష పదముల చెల్లున్.

సంస్కృతనాటకాలలో పురుషులకు సంస్కృతము, స్త్రీలకు ప్రాకృతము, నీచస్త్రీ పాత్రాదులకు అపభ్రంశము మొదలైన ఇతర ప్రాకృతములను వాడియుండినట్లు, యక్షగానముల లోని దరువులలోను శృంగారకీర్తనలలోను పురుషపాత్రలకు గ్రాంథికమును, స్త్రీపాత్రలకు మృదువైన గ్రామ్యభాషను, చెంచులు, ఎరుకలు మొదలయిన ఆటవిక పాత్రలకు వారికి సహజమైన మిశ్రితములయిన యాసభాషను వాడవలెనని శాసించెను. అయన పదాలలో పురుషు డెప్పుడూ శ్రీవేంకటేశ్వరుడే కనుక ఆయనకు గ్రాంథికమే వెంకన్నయినా తిమ్మన్నయినా కృష్ణుడైనా ఆయనయే. ఆయనతో సంవాదముచేసే గోపికలకు, చెంచెతలకు మిశ్రితమాండలికాలు అలమేలుమంగా, లక్ష్మి మున్నగు స్వీయా, సామాన్య, పరకీయా నాయికలకు వారి వారి పాత్రలకుచితమైన యాసతోకూడిన జానుతెలుగు!

ఏలపదము లక్షణమిట్లు నిర్వచించెను :—

"నాయకాహ్వానపూర్వమై నయముగలిగి
మ్లేచ్ఛపరిభాషదగి రాగమిళితమైన
'యేలపాట' పదంబునా నిలజెలంగు
మహిత నాయకసంబుద్ధి మహితమగుచు"

ఇటీవల (మార్చి 78లో) శ్రీశ్రీనివాసులుశెట్టిగారి కూర్పుద్వారా ప్రకటితమయిన అన్నమయ్య సంకీర్తన సంపుటిలోని ఒక ఏల :

మేడలెక్కి నిన్నుచూచి, కూడేననే యాసతోడ
వాడుదేవి ఉన్నారంటిరా (ఓ) వేంకటేశ
యాడనుంటివిందాకానురా!
పిక్కటిల్లు చన్నులపై, చొక్కపు నీ వుంగరము
గక్కననేర్పుకొందురా, (ఓ) వేంకటేశ
లక్కవలె ముద్రలంచెరా!

నే నెరిగిన యాలపాటలందచ్చముగా నిదే ఛందము. నాయక సంబోధనమునకు 'ఓ' చేర్చినా పాటకు అందమే.

అన్నమయ్యకాని, ఆయన కుమారుడు పెదతిరుమలయ్యకాని, మనుమడు చిన తిరుమలయ్యకాని శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములతోపాటు ఇతర గ్రంథములు కూడ—పద్య కావ్యములను ద్విపద కావ్యములను రచించిరి. వీరి అధ్యాత్మపదములకు వైరాగ్య పదములను వ్యవహారముండినను వీరు జీవితమునుండి 'పొయిదొలగిపొయ్యే' వైరాగ్యమునూ సన్యాసమును స్వీకరింపలేదు, బోధింపనూలేదు. వీరి శృంగార సంకీర్తనములు కేవలూహాజనిత ములుగా గాని, అలంకారసూత్రలక్ష్యప్రాయములు మాత్రముగా గాని తీసికొనరాదు. అన్నమా చార్యునే తీసికొని పరిశీలింతము. ఆయనకు పదునారేండ్లు దాటిన వెంటనే భక్తిలోను సంకీర్తన పరతలోను నీతడే తోవపట్టిపోవునో అను భయముచేతనో యేమో అక్కలమ్మ, తిరుమలమ్మ అను ఇద్దరక్కచెల్లెండ్ర నొకేసారి పెండ్లిచేసి ఆయనను తోడ్తోనే దక్షిణనాయకుని చేసి వైచినారు తన తలిదండ్రులు. ఆయన సంకీర్తనపరత మొక్కవోలేదు. ఇతోధికదోహదమే జరిగినది. అధ్యాత్మ సంకీర్తనములకంటె శృంగార సంకీర్తనములే యిసుమిక్కిలిగా ఆయన రచించుట కిది కారణము కాదనడానికి వీలుకనిపించదు. నరపతిస్తుతి చాను చేయుటయందు పరాఙ్ముడేకాని ఆయన తన సంకీర్తనములయెడలను, శ్రీ వేంకటేశ్వరభక్తి ప్రచారము నెడలను భక్తిగౌరవములతో తన్ను గురువుగా కొలచిన సుదర్శనుని నరపతులస్తుతి చాను కైకొనుటయందు పరాఙ్ముఖుడు కాలేదనుటకు మొదట టంగుటూరు పాలకుడయిన సాళ్వ నరసింగరాయని గౌరవమనపాత్రుడయి, ఆయన భక్తిగౌరవములు పొందుటయే చాలుకాణ! ఆ తరువాత పెరుగొండ పాలకుడయిన శ్రీ నరసి గరాయలన్నచూచార్యులను రాజగురుపీఠమే ఇచ్చుటయు, తన్ను నాయకునిగా చేసి కీర్తనల రచింపుమనగా నాయన తిరస్కరించుటయు, శృంఖలాబద్ధుడగుటయు, కారాగారమున అన్నమయ్యగారి సంకీర్తన మహిమచేతనే (సంకెలజెట్టినవేళ) ఆయన శృంఖలా విముక్తుడగుటయు ఈ గాథ అంతయు ఆయన చరిత్రమున ప్రసిద్ధమయినదే కదా! సరే! రాజుగోలు వానికి స్వాధీనము. తానున్నచోటును, తిరిగిన క్షేత్రములందును దేవళముల కొలువులన్నియును ఆయన సంకీర్తనములకు పరవళములే కదా! అనాడు రాజనర్తకులకేమి, దేవదాసినులకేమి కొదువలేదే! ఆయన శృంగారసంకీర్తనలకు, సువాదగీతులకు, ఉత్సవ సంప్రదాయకీర్తనలకు, నిత్యసంకీర్తన సేవలకు, ప్రభాతసేవనుంచి ఏకాంతసేవ వరకు వారి పదములకు సాభినయముగా నర్తనముసేయని శిష్యురాండ్రెవరైనా మిగిలియుందురా అని తోచును. తామరాకుపై నీటిబిందువులై జీవితము నంటిపెట్టుకొని యుండుటలోని ఆయన వైరాగ్యతత్త్వము కాని అధ్యాత్మతత్త్వము కాని ఇదియే! తలిదండ్రుల శృంగారమును వర్ణింతురాయని ఏ లక్ష్మీభక్తుడో విమర్శించిన విమర్శించు గాక! కాళిదాసమహాకవి నాటినుండి ఏ కవిగాని, ఏ శిల్పిగాని, ఏ కళాకోవిగాని, భారతీయుడైనగాని సనాతన శిల్పసంప్రదాయమిదే కదా. దేవాలయ శిల్పముల మాట ఏమి? భారతీయ సనాతన శిల్ప కళాసాహిత్యప్రామాణిక సంప్రదాయముల నసరించి అశ్లీలదుశ్శీలముల నంటని హద్దు ఇదీ అని మా సిద్ధాంతము. (This is what I call the limit of ancient Indian Permissiveness in art and literature).

గార్లపాటి లక్ష్మన్నగారి యాగంటివారి ఏలలనే యాగంటీశ్వరపదములు అన్నమయ్య పదములకు పూర్వపువని శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారును, శ్రీ యల్లంపల్లి శరభయ్యగారును అభిప్రాయపడినారు గాని, భాషాబంధమునుబట్టి అవి సమకాలికములో ఇటీవలివో కావలెనని మా ఆంధ్రవాగ్గేయకార చరిత్రమున మేము చెప్పిన దానినే సమర్థించి, శ్రీ వేటూరి ఆనందమూర్తిగారు ఒక కన్నడ గ్రంథమున నీ యిరువురు సమకాలికులయినట్లును, శివవైష్ణవ పారమ్యమునుగూర్చి వివాదమునకు ఢీకొనినట్లును, అందు లక్ష్మీభక్తుడే (స్వర్ణకారుడైన లక్ష్మయగారే) శివపారమ్యమును స్థాపించినట్లును ఒక వైవగ్రంథమున వ్రాసియున్నట్లు తమ పరిశీలన గ్రంథము ద్వితీయ సంపుటిలో చెప్పినారు. ఈ విధముగ ఏకపక్షనిర్ణయ మెవ్వడును పక్షపాతరహితము కాదు. చివరికి ఆ పాటలను ఈ పాటలను పరిశీలించి చేసిన మా నిర్ణయమునే మా సోదరులు ఆనందులు సమర్థించినారు

ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితామార్గదర్శి, తమ తరువాతి సంగీతసాహిత్యపరులకు నాలుగుత్రోవలు దిద్దినట్లు మేము మా వ్యాసములలో పలుసార్లు చెప్పినాము. ఈయన శృంగార కీర్తనపద్ధతి శ్రేత్రయాది పదకర్తలకు మార్గమును చదునుచేసినాడు. ఈయన అధ్యాత్మసంకీర్తన ధోరణి అధ్యాత్మరామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాస సంకీర్తనలకు, దేశములోని అసంఖ్యాకములైన దేవాలయ మూలవిరాట్టులకు నిత్యకైంకర్యమునకు గాను సంకీర్తన రచయితలగు వాగ్గేయకారులకు దారిచూపినవి. ఈయన చారిచూపిన వెలుకనే, కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు, తంజావూరి కవులు వీధినాటకమాత్రముగా ప్రదర్శితమగుచుండిన యక్షగానములకు సాహిత్యగౌరవము కలుగునట్లు స్వీకరించి రచింపనారభించిరి. నాలుగవదారి లక్షణగ్రంథరచనము స్వరమేళకళానిధికర్త రామామాత్యులూ, సంగీతసుధ రచించిన గోవింద దీక్షితులూ చతుర్దండిప్రకాశికా నిర్మాత వేంకటమఖీ వీరెవ్వరూ ఆ దారిని స్మరింపలేదు. ఆయన వేంకటేశ్వరుడే నాయకుడుగా స్వామికే అంకితముగా కూర్చిన రచనలలో ఎన్ని విధముల ఇతివృత్తములు? అలంకారశాస్త్రములో చెప్పిన నాయికానాయక భేదములన్నియు కలిపినా ఈయన చూపినన్ని నాయికానాయక భేదములను, అవస్థాభేదములను పూర్తిగా కల్పించలేమేనా?

స్త్రీపాత్రములు పాడుకొనేవి, పురుష పాత్రములు పాడుకొనేవి, సంవాదగీతలు, శిశులీలాపదాలు (బాలకృష్ణలీలలు) స్వామివారి వేరు వేరు దైనందిన సేవకులకు బ్రహ్మోత్సవ గరుడోత్సవాదులకు, ఉత్సవానంతరం, విచ్చేసినవేల్పులకు వీడ్కొలుపులు, ఎన్నో తాత్త్విక కీర్తనలు, లౌకిక వ్యవహార చర్చలు, రాజకీయ సాంఘిక విమర్శలు నీతి నియమాలు, ఏలలు, జాజరలు, వెన్నెలపదాలు, లాలిపాటలు, శోభనాలు, మేలుకొలుపులు, దంపుళ్ళు, నలుగులు, కూగూగులు, చాంగుభళాలు, తందానలు, ఉల్లోనేరేళ్లు ఇత్యాదులుగా అన్నమయ్యనోట తెలుగుపాట విశ్వరూపము తాల్చినపుడు ఆయనను మహాకవి అనుటకు వితర్కమెందుకు?

బహమనీ రాజ్యపునుల్తారులు విజయనగర రాజులతో కయ్యములు వియ్యము కూడ చేసిన ఘట్టములు చరిత్రలో నడచుచుండిన రోజులవి. అంధ్రోత్కళ యుద్ధమిమ్మిడిదేవరాయలపై ఒక

సుల్తాను నడిపించిన కారణము కవ్వాలీ పాడే భక్తగాయక బృందమును విజయనగర చక్రవర్తి సరిగా గౌరవించక పోవడమే అంతకుముందు గజనీ ఘోరీల దండయాత్రలో ఉత్తరభారత సంగీతములో కలిగిన మార్పులు దక్షిణభారతము నేమాత్రము కదపలేదని కొందరు సంగీత చరిత్ర కారులు ఊహించుకొనుటకద్దు. అల్లావుద్దీన్ ఖల్జీసేనాని మాలిక్కాఫుర్, మహమ్మద్ బీన్ (పిచ్చి) తుగ్లకూ, ఆ లోపమును తీర్చి, దేవగిరి మొదలయిన దక్కను రాజ్యములను, హోయిసలులను నాశము చేసినారు విజయనగర సామ్రాజ్యోద్భవమే ఆ తళ్లనుండి తేరుకొనుట. ప్రతిష్ఠాపన యశస్సుపొందిన విద్యానాథుడు తన కాలమునాటి సంగీతమును జాతిమతవివక్షలేకుండా పరిశీలించి అప్పటికి ప్రయోగ సంగీతపద్ధతులనుఒట్టియే తన సంగీతసారమను లక్షణ గ్రంథమును రచించెను. హెజ్జజ్జి యను పారశీకరాగము విద్యారణ్యులనాటినుండియు దక్షిణభారతమున ప్రచారముపొంది నట్టిది; అన్నమయ్యగారు వాడిన నూరు నూటయేబది రాగములలోను చేరినది.

పదకవితాపితామహుడైన అన్నమాచార్యులకు కర్నాటక సంగీత పితామహుడైన పురందరదాసులు సమకాలికుడును వయసులో కొంచెము పిన్నయును. వారిరువుర సమావేశమును గూర్చి మనుమడు తిరుమలాచార్యుడు తాను వ్రాసిన (తాతగారి) అన్నమాచార్య చరిత్రమున వర్ణించెను. ఈ తిరుమలాచార్యుడును, పురందరదాసును తోడ్పడగా అచ్యుత దేవరాయలు నేటి కర్నాటక సంగీత ప్రాథమికపాఠ సరళికి అంకురారోపణ చేసినట్లు సంగీత పరిణామ వేత్తలు ఊహింపవచ్చునని సోదరుడు ఆనందమూర్తి వ్రాసినారు.

మన సాహిత్య విమర్శకులు సామాన్యముగా గేయకవిని కవియనుటకే సంకోచింతురు. మహాకవియను పెక్కడిది. రవీంద్రనాథఠాకూరు మౌలికముగా వంగభాషలో గేయకవియే. గాయకుడు కూడను. ఆయన రచనలు కొన్ని మాత్రము ఎంచి ఆంగ్లీకరించి పంపగా వాటినిబట్టి అయనకు నోబెల్ మహుమతియిచ్చి విశ్వకవి పదమిచ్చినారు. ఆయన నేమాత్రము తగ్గించుటకు కాదుగాని, ఆయనకంటె ఎక్కుడుగా తెలుగుదేశపు జీవితమును, తెలుగు జీవితపు ఆట పాటలను సుఖదుఃఖాదికములను తెలుగు పడుచుల ఆశలను స్వప్నములను, వలపు ఒద్దికలను తెలుగు ప్రేమికుని శృంగార వీరత్వమును కూలంకషముగా ప్రదర్శించిన వాగ్గేయకారుడైన మహాకవి మహాగేయకవి అన్నమాచార్యుడు. అన్నమాచార్యుడు నారుపోయని తెలుగు గేయక్షేత్రమున క్షేత్రయ్య పదోద్యానముగాని, త్యాగరాజ కీర్తనా బృందావనముగాని ప్రభవించెడివికావు అంటే ఎంతమాత్రము అతిశయోక్తికాదు.

మా సోదరుడు విఖ్యాత సంగీత విద్వాంసుడు కళాప్రవీణ మంచాళ జగన్నాధరావు గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఆకాశవాణి ప్రసారాలలో భక్తిరంజని, సంగీత రూపకాలు,

సంచికాకార్యక్రమాలు మొదలుకొని అనేక రకాలుగా అన్నమాచార్యులవారి అధ్యాత్మ, శృంగార సంకీర్తనలకు వరుసలు కట్టి ప్రచారంలోనికి తెచ్చిన కీర్తనలతోపాటు అప్పుడప్పుడు వెలువడుతున్న క్రొత్త సంపుటాలనుండి కొన్ని క్రొత్త కీర్తనలను ఏరి స్వరపరచి యివ్వడం యీ సంపుటిలో చేర్చి సర్వాంగ సుందరంగా అచ్చొత్తించగలగడం చేత అతడు అశేష సంగీతాభిమానుల, సంగీత విద్వాంసుల అమేయమైన కృతజ్ఞతకు పాత్రుడు కాగలుగుతున్నాడు. అతనిని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

బాలాంత్రపు రజనీకాంతరావు.

9, J. O. QUARTERS
TIRUPATI

Special Officer,
SRI VENKATESWARA KALAPEETHAM
TIRUMALA TIRUPATHI DEVASTHANAM
TIRUPATHI

ప్రస్తావన

శ్రీ వేంకటేశ్వరునికి ప్రియభక్తులైన తాళ్ళపాక వారిని గురించి సుమారు 30 ఏండ్ల క్రిందట తొలిసారిగా విని, వారి రచనలలో గల విశేషములను తెలుసుకొన ప్రయత్నించితిని. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు, తాళ్ళపాక వారి రచనలను రాగిరేకుల నుండి ఉద్ధరించి గ్రంథములుగా వెలువరించుటకు పూనుకొని రనియు, ఒకటి రెండు భాగములు అచ్చైనవనియు తెలిసినది. అప్పటి నుండి దేవస్థానములవారు ప్రకటించుచున్న గ్రంథముల యందలి గీతములు అనువగు రీతిని స్వరపరచి ఆయా సందర్భములలో ఆకాశవాణి నుండి ప్రసారము చేయుచు అన్నమయ్యవారి ప్రతిభావైభవముల నర్థము చేసుకొనుటకు ప్రయత్నములు చేయుచునే యుంటిని

తొలిసారిగా అన్నమయ్య వారిని గురించి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు చెప్పుకొనుచున్న విశేషములను విన్న తరువాత నాలో ఒక విచిత్రమైన భావము కలిగినది. నేను మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదములు సుమారు 150 వరకు అధ్యయనము చేసి యుండుటచే అన్నమయ్యవారికి కొంచెము తరువాతి వారగు క్షేత్రజ్ఞులపై అన్నమయ్య సంగీత ప్రభావము తప్పక ప్రసరించి యుండునేమో నను భావము నాకు కలిగినది.

లోకపు వ్యవహారమును గమనించినచో విదితమగుచున్న ఒక విషయము యీ భావనకు పునాది యైనది. సంగీతము శ్రవ్య విద్య. ఇప్పటికిని పాతకాలపువారు సంగీతమును చెప్పుకొంటిమనియే యనుచుందురు. గురుముఖత వేదములను వల్లెవేయు విధముగనే సంగీతమును కూడ గురుశిష్య పరంపరలోనే అధ్యయనము చేయుట పరిపాటి. మహానుభావులైన వాగ్గేయకారులు అప్పుడప్పుడు ఉద్భవించుచుండుటయు, కొత్త కొత్త రచనలు రూపొందించుటయు, వాటిని వారి శిష్యులకు చెప్పుచుండుటయు సంప్రదాయముగా మనకు తెలియుచునే యున్నది.

అట్లే క్షేత్రజ్ఞులకు ముందు దేశము నందెంతో ప్రచారములోనున్న తాళ్ళపాక వారి రచనలు క్షేత్రజ్ఞులను అభ్యసించి యుండువచ్చుననియు, వారి సంగీత సాహిత్యముల ప్రభావము వీరిపైనను ప్రసరించి యుండుననియు, భావించుటలో, ఆక్షేపణము కనబడుటలేదు. రాగ స్వరూపములు రచనల యందు సుస్పష్టముగా నుండకు వాటిని పని విధగాయక నరికాదు ఇ, స్వర సందర్భములకు తెలుసుకోకే తరువాతి వాడు ఆ రాగములయందు రచనలు చెప్పుట ఎంత వలెను గదా! వీనికి ఉదాహరణలు కో కొల్లలు. చెప్పుకొనిన కథాంశాలను గలిగిన పాటలు యిన్నియు తెలియుచునే యున్నవి.

సుమారు 800 ఏండ్లకు ముందు విద్వాంసులు సంగీతమును శాస్త్రముగా రూపొందించి, లక్షణములను స్థిరపరచి, రాగముల వ్యవస్థను తీర్చిదిద్దుటకు కొంత గట్టి ప్రయత్నమును చేసి యున్నారు. దాని ఫలితమే 72 మేళకర్తల వ్యవస్థ. ఒక స్థాయి యందు గల 12 స్థూల స్వరములను పూర్వాంగ ఉత్తరాంగములుగా విడదీసి వీనికి శుద్ధ వికృతి నామములను ఏర్పరచి, మేళకర్తలను సృష్టించినారు. ఇందు ఒక విచిత్రమైన, పోకడ వారేల పోవలసివచ్చినది, అను విషయమును గమనించవలసి యున్నది. ఆనాటికి శ్రుతుల వ్యవస్థ కొంత ప్రచారములో నుండి, స్థూల స్వరూపములలోనికి ఒదగని గాంధార, ధైవతములు; రిషభ, నిషాదములు వాడుక యందుండుట వలన, చతుశ్రుతి రిషభమునకు శుద్ధ గాంధార స్థానము; సాధారణ గాంధారమునకు షష్ఠశ్రుతి రిషభస్థానము, అట్లే చతుశ్రుతి ధైవతమునకు శుద్ధ నిషాద స్థానము, కైశికి నిషాదమునకు షష్ఠశ్రుతి ధైవతస్థానము కల్పించి, 12 స్వరములకు పదునాఱు నామములు ఏర్పరచి, మేళకర్తలను రూపొందించి యుండవచ్చునని తోచుచున్నది.

లెక్కలను కట్టి చూచుకొనుటకిది యెంతో సులభముగా కనబడుచున్న పద్ధతియే యైనను, సూక్ష్మగ్రాహ్యములగు కొన్ని స్వరముల రూపములు మాసిపోయి అట్టి స్వరములు గల రాగములు అంతరించక తప్పలేదు. పన్నెండు స్వరముల యందు నిబంధించబడిన శ్రుతి ప్రమాణములు గల కొన్ని స్వరములు వాటి రూపములను నిలుపుకొనజాలక మేళకర్త పద్ధతిలో పాడునపుడు వినుటకు ఇంపుసొంపులు లేక, అట్టి స్వరములు గల రాగములు లుప్తములైనవి. ప్రచార సాహుళ్యమున నిలిచిన కొన్ని రాగములు యిపుడును మనకు వినబడుచునే యున్నవి. ఆహిరి, అసావేరి, తోడి, వరాళి, సైంధవి, హుసేని మొదలగు రాగములిట్టివే! వీనిని గ్రంథముల యందు పొందుపరచిన విజ్ఞులు "ఈ రాగములను గురుముఖతః అభ్యసించి తెలుసుకొనవలెనే గాని, వ్రాసిన దానిని చూచి పాడుకొన గూడదు." అని వ్రాయుచునే యున్నారు. ఇంకను 72 మేళకర్తల పరిధిలోనికి రాని రాగములను భాషాంగములని ఒక తరగతి నేర్పరచి శాస్త్రజ్ఞులు వీటికొక స్థానము కల్పింపక తప్పలేదు. ఇట్టివే భైరవి, ముఖారి, ఆనంద భైరవి, ద్విజావంతి, మంగళకైశిక, దేవగాంధారి, కాంభోజి, బిలహరి, నీలాంబరి, అశావతి మొదలైనవి. వీనిని కూడ గురుముఖతః తెలుసుకొనక తప్పుటలేదు.

మరి కొన్ని రాగములు అతి చిన్న సంచార భేదములు గలిగి యుండుట వలన వాని యందు బలమైనవి నిలిచి సూక్ష్మముగా గ్రహించి పాడుకొనవలసిన రాగములు కాలగర్భమున గలసిపోవుచున్నవి. ఇట్టివే నీలాంబరి, సామంతం. నీలాంబరి యందు కైశికి నిషాదము భాషాంగ స్వరముగా వచ్చును. సామంతము నందదియే షష్ఠశ్రుతి ధైవతముగా వచ్చును గనుక సామంతము మరగునపడి నీలాంబరి మనకు మిగిలినది. అట్లే దేశాక్షి, బిలహరి రాగములు కూడ. దేశాక్షి యందు కాకలి నిషాదము మాత్రమే అవరోహణమున నున్నది. బిలహరి యందు దానికి తోడు 'ద ని ద పా' అన్న కైశికి నిషాదప్రయోగము భాషాంగ రూపమును కనబరచుచున్నది గనుక బిలహరి నిలిచియున్నది, దేశాక్షి లుప్తమైపోయినది. మంగళకైశిక వంటి

మధురాతి మధురములైన రాగములెన్నియో! వాటిని 16వ మేళకర్తయగు మాయామాళవ గౌళకు సంధానించుట వలన స్వస్వరూపములను నిలుపుకొనలేక ఏష్యమగుచున్నవి. నిజమునకు తోడి మనము పాడుచున్నాము, వినుచున్నాము. బలమైన సాంప్రదాయపు వినికి యుండుట వలననే ఈ రాగమును మనము నిలుపుకొన గలిగితిమి. ఆచార్యులిచ్చిన స్వరస్థానములలో తోడి పాడినచో ఎట్లుండును? పాపము, ఇట్లే అనేక రాగముల స్వరూపములు డిప్టిబొమ్మలవలె ఆరోహణావరోహణ మాత్రములుగానే నిలిచిపోయినవి. దీనికి ఇంకొక బలవత్తరమగు కారణము గూడ కలదేమో! ఈ రాగముల యందు స్వరములు, స్వరసందర్భములు తెలుసుకొనదగు రచనాస్వరూపములు గూడ లుప్తములై పోయినవి. అది కూడ వీటి అంతర్ధానమునకు కారణము కావచ్చును.

త్యాగరాజుల కాలము నాటికి ఎంతో చక్కటి స్వరూపములను దిద్దుకొన్న రాగములు భైరవి, శంకరాభరణము, శ్రీ, మధ్యమావతి, ఆనందభైరవి, వరాళి, అఠాణా, నీలాంబరి, బిలహరి, సైంధవి, తోడి, ఆహిరి, సౌరాష్ట్ర, దేవగాంధారి, కవోన, వసంతభైరవి, హిందోళ, కాపి, అసావేరి, సావేరి, మోహన, కల్యాణి, పున్నాగవరాళి ఘంట, ధన్యాసి, కాంభోజి, నాదనామక్రియ, సురటి, కేదారగౌళ, కన్నడ, కానడ, కురంజి, నవరోజు, పంతువరాళి, సారంగ, ఆగడ, యదుకుల కాంభోజి, ద్విజావంతి, బౌళి, ముఖారి మంగళకైశిక, ఫరజు, వంటివి నేటికిని అదే విధముగా పాడబడుచున్నవి. వాటి వాటి స్వరూపములను పోగొట్టుకొనకుండ దినదినము నూతన రచనాలంకారములను సంతరించుకొనుచు నిలిచియున్నవి. త్యాగరాజులు పాడిన సిందూర తిలక, ఖండె, గౌరిపంతు, సామంతం, మారువ మొదలైన కొన్ని రాగములు అచ్చటచ్చట ఉండియు లేనట్లున్నవి. ఇవి గాక మహానుభావులైన త్యాగరాజస్వామివారు పాడి, సృష్టించిన అనేక రాగములు నేడు మనకు వాడుకలోనున్నవి. వీరందరికి పూర్వులైన అన్నమయ్యవారు వాడిన రాగములలో కొన్ని నేటికిని, సుబ్బరామ దీక్షితులవారు లక్షణములను పొందుపరచి, వారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు భద్రపరచుటచే, వీని స్వరూపము లిట్లుండునని మనము తెలుసుకొనుటకు కొంత అవకాశము లభించుచున్నది. త్యాగరాజస్వామి, దీక్షితులవారు ఇట్టి వాటిలో కొన్ని రాగములయందు రచనలు వెలయించి అవి వాడుకనుండి తొలగకుండ కాపాడినారు. నిజమునకు శుద్ధవసంతము, పూర్వగౌళ మొదలగు శంకరాభరణ జన్యరాగములలో యిప్పటి లక్షణకారులు చెప్పిన విధమును పరిశీలించినచో అతి చిన్ని బాటు స్వరసంచార భేదములుతప్ప, ఇవన్నియు శంకరాభరణమువలెనే స్ఫురించుచున్నవి. ఇట్లే మాళవగౌళ జన్యములగు గుండక్రియ, సాళంగనాట, మొదలగునవి ప్రత్యేకములగు స్వరూపములు అంతగా విడమరచుకొనుటకు వలనుగాని స్థితియందున్నవి.

అన్నమయ్యవారు వాడిన తెలుగు కాంభోజి, కొండమలహరి, ద్రావిడభైరవి. దేశాళం, ఆభాలి, అమరసింధు, ముఖారిపంతు, రాయగౌళ, నారణి, శుద్ధరామక్రియ, సౌరాష్ట్ర గుజ్జరివంటి రాగముల స్వరూపములు, ఆరోహణావరోహణ మాత్రములుగానైనను గానవచ్చుట

లేదు. మోహన, కల్యాణి, ఆనందభైరవి, హరికాంభోజి, ఖరహరప్రియ వంటిరాగములు అన్నమయ్య కాలమునందు వాడుకలోలేవా ? ఉండియుండినచో వాటికి యింకేవైన పేర్లుండెడివేమో ? ఇది యొక సమస్యగా నిలచియున్నది. కన్నడగౌళ, గౌళ, రీతిగౌళ, నాట, ఆరభి, లలిత, వసంత, ఫలమంజరి (పళవంజరం) హిందోళ వసంతం మొదలగు కొన్ని రాగములు ఇప్పటికినీ మనకు వాడుకయందు కనబడుచున్నవి. కాని యీ రాగములలో ప్రసిద్ధులగు వాగ్గేయకారుల రచనలు ఒకటి రెండు మాత్రమే అచ్చటచ్చట వినబడుచున్నవి. ఈ స్వరూపములు ఆనాడును ఇట్లే యున్నవా ? ఇది నిర్ధారించుట సులభసాధ్యము కాదు.

ఈనాడు మనము వినుచున్న హిందోళ కొందరు చతుశ్రుతి ధైవతముతో చెప్పియున్నారు. మరికొందరు శుద్ధధైవముతో చెప్పియున్నారు. సుబ్బరామ దీక్షితులవారు సంప్రదాయ ప్రదర్శిని యందు, పొందుపరచిన లక్షణములను ప్రచారములోనున్న కొన్ని రాగములు వాడుకలో మార్పులను సంతరించుకొనుచున్నవి. ఇవి యెప్పుడు, ఎట్లు, యెవరివలన జరిగినవో చెప్పుటకు ఆధారములు కానరావు. రీతిగౌళ నేడు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. దీక్షితులవారి సంప్రదాయమున ఇది 20వ మేళమగు నారీ రీతిగౌళ. ఇట్లే ఖరహరప్రియ, హరికాంభోజి అనురాగముల ప్రసక్తి వారి సంప్రదాయమున లేనేలేదు. వీటికి పూర్వస్వరూపముల నెవ్వరును, ఎచ్చటను చెప్పకుండుటయు, త్యాగరాజస్వామివారే యీ రాగములలో అనేకములగు రచనలు చెప్పి, వీని జన్యములుగా ఎన్నో రాగములను పాడి యుండుటచే ఈ రెండు మేళకర్తలను వారే సృష్టించినారనియు, తరువాత తరములవారు భావించవలసి వచ్చుచున్నది

పన్నెండు స్వరముల యందు అసంఖ్యాకములగు రాగములుద్భవించుటకవకాశము లెట్లున్నవో తెలియని, తెలుసుకొనలేనివారు కాదుగదా మన పూర్వులు! మనము నేడు పాడుకొనుచున్న అనేక రాగములు వారికిని తెలిసియే యుండవలెను. పేర్లు కాలక్రమమున మారిపోయి మనము గుర్తించుటకు వలనుగాకున్నదేమో! ప్రపంచము నందలి సంగీత పద్ధతులలో అతి ప్రాచీనముగా కనబడుచున్న మోహన, తాళ్లపాక వారి రచనలయందు కాన వచ్చుటలేదు. ఇది బహుశః ఆభాలి, అమరసింధులలో ఏదైన కావచ్చునేమో! అట్లే శంకరాభరణము ఎంతో విస్తృతముగా కనబడుచున్న తాళ్లపాకవారి రచనలలో కళ్యాణి కనబడుటలేదు. దీనికిని వేరొక పేరేదైన నుండెడిదేమో! దేశాళమను పేరు గల రాగము దొరకుటలేదు. దీనిని సైంధవిగా ఊహించి అందమైన రచన లెన్నిటినో ఎంచుకొని స్వరపరచుట జరిగినది.

ఇట్లే బౌళిరామక్రియ యనునది ఆరోహణమునందు బౌళియు, అవరోహణమునందు రామక్రియయు జతచేసి ఊహించుకొంటిని. ఆహిరినాట అనురాగమునకు తచ్చూరు సింగరాచార్యులవారు ఆరోహణావరోహణములు, జనకరాగము చెప్పియున్నారు. దానిని అట్లే గ్రహించడమైనది. తెలుగు కాంభోజియే యదుకుల కాంభోజియనియు, ద్రావిడ భైరవియే ఆనందభైరవియనియు ఊహించుటలో తప్పేమియు లేదేమో! ఇక మలహరి, కొండమ్మలహరి

అనునవి భేదములేని ఒకే స్వరూపములాయని యోచింప వలసియున్నది. సోమరాగమునకు తచ్చూరువారు లక్షణములు చెప్పియున్నారు కాని కొన్ని కీర్తనలను మాత్రము నేడు వాడుక యందున్న సామరాగమునందు స్వరపరచడమైనది.

దేశి యను రాగము నేటికిని ఉత్తరదేశము నందు ప్రచారమునందున్నది. ఈ రాగమున గల రచనలను అల్లే స్వరపరచితిని. దేశాక్షి, సామంతము అను రాగములలోని రచనలు అల్లే పొందుపరచితిని. ఆహిరి, సౌరాష్ట్ర, కాంభోజి, ముఖారి, నీలాంబరి మొదలగునవి నాటికీ, నేటికీ ఇంచుమించు ఒకే స్వరూపముతో నున్నట్లు నమ్ముటకు క్షేత్రజ్ఞుల వారి పదములే ఆధారములు. రచనల ఆధారములు అంతగా కనబడక పోయినను పాడి, గుండక్రియ, మలహరి, హెజ్జజ్జి, వేళావళి, సామవరాళి, గుజ్జరి, మంగళకైశిక మొదలగు రాగముల స్వరూపమును చేతనైనంతవరకు ఊహించి అయ్యవారి రచనలను స్వరపరచితిని.

అన్నమయ్య వారి అపఖ్యాకములైన రచనల యందు కొట్టవచ్చినట్లు కనబడుచున్న ఒక విషయమును చెప్పుకొనక తప్పదు. కొన్ని రచనలు జానపద సంగీతపు పోకడలలోను, కొన్ని నేడు మనము వినుచున్న క్షేత్రజ్ఞుల పదములవలె విలంబకాలమునకు అనువైనవిగాను, కొన్ని కేవలము సుగమ, భక్తిసంగీత ఛాయలలో పాడుకొనుటకనువైనవి గాను, యింకను ఎన్నియో రచనా వైవిధ్యములతో కనబడుచున్నవి. వీని యందు ఆయా వర్గములకు సరియైన విధముగా సాహిత్యభావమునెరిగి స్వరపరచుట న్యాయమని నమ్ముచున్నాను, గనుక అల్లే చేయుటకు ప్రయత్నించితిని. రాగిరేకులపై గల యీ రచనలకు రాగములు వారే నిర్ణయించు కొన్నారు. తాళములను మాత్రము సూచించలేదు. కనుక సాహిత్యము నందలి మాటలను లాగుడు, పీకుడు లేకుండునట్లు తాళములనూహించి అమర్చుకున్నాను. రాగములను మాత్రము యథాతథముగ ఉంచుటకే ప్రయత్నములు జరిగినవి. ఏలనగా వాగ్గేయకారులు సూచించిన రాగములయందలి స్వరసుందర్భములను కొన్నిటినైనను మనము పొందగలుగుదుమేమో యనునది నా యత్నాశయే కావచ్చును.

శుద్ధదేశి, నారాయణి, బలహంస, దేవక్రియ, ఫలమంజరి, మాళవి, ఛాయానాట, మాళవశ్రీ, నాగవరాళి, హిందోళ వసంతం, భూపాల, బంగాళ, కురంజి మొదలగు రాగముల లోని రచనలు ఇప్పుడు వాడుకయందున్న రాగలక్షణములను గమనించియు, పూర్వుల గ్రంథముల యందు వారు చెప్పిన లక్షణములు పరిశీలించియు, స్వరసందర్భములనేర్పరచి, వరుసలు కట్టుటకు ప్రయత్నించితిని. ఇందు భూపాలము, నారాయణి, బలహంస అనునవి సకృత్తుగానైనను మనము వినుచున్నాము. దేవక్రియ అను పేరుతో దీక్షితుల వారి సంప్రదాయమున వాడుకయందున్నదియు, శుద్ధ సావేరి యని త్యాగరాజ స్వామివారి సంప్రదాయమునందున్నదియు ఒకే స్వరములు కలిగియుండుట వలన దేవక్రియను యిల్లే గ్రహించితిని. ఇదే దేవక్రియకు ఇతర ఆచార్యులు వేరుగా లక్షణములు చెప్పియున్నారు. కాని, మనకు సుమారు రెండు మూడు వందల ఏండ్ల క్రిందటి సంప్రదాయమును నిర్ధారితముగా తెలియజేసిన దీక్షితులవారి

పద్ధతిని అనుసరించి దేవక్రియను తీసుకొనుట న్యాయమేమో యని తోచినది. భూపాళమనునది బౌళి స్వరములనే పాడి కొందరు చెప్పుచున్నారు. భూపాళము తోడి జన్యము. బౌళి మాయామాళవగౌళ జన్యము. ఇట్లు పాడుటయు సంప్రదాయజ్ఞులు చేయుచున్న పనియే గనుక ఇందలి రచనలను యిదే పద్ధతిన స్వరపరచితిని.

సుమారు 32 వేలకు పైగా రచనలు దొరికిన వని మనము వినుచున్న తాళ్ళపాకవారి రచనలు యిప్పటికే కొన్ని వేలకు పైగా గ్రంథ రూపమున కనబడుచున్నవి. ఈ మహా సముద్రమునందు నాకు దొరికినని అతి స్వల్పములే కావచ్చును. భావనా బలముగలవారు ఇంకను తనుకు దోచినన్ని గేయములను వరుసలు కట్టుకొని పాడుకొనవచ్చును గదా! ఇచ్చట ఒక విషయము చెప్పుట భావ్యమని తోచుచున్నది. సంప్రదాయములను పరికించుకొనుచు మహానుభావుల రచనలను వాని యందే యిముడ్చుకొనుచు, మనవి యనుకొని గర్వింపదగు విషయములను, మన తరువాతి తరముల వారికి అందించవలసిన గురుతర బాధ్యత మన యందే గలదు. అన్నమయ్యవారి రచనల యందు శృంగారము కొంచె మధికముగా నున్నట్లు ఈనాడు మనకు తోచవచ్చును, కనుక నేటి కాలమాన పరిస్థితులకు అనువుగా ఎవరైనను పాడుకొనుటకు, ఎట్టి సంకోచమును పడవలసిన అవసరము కలుగని విధముగా పదములను ఎంచుకొనుట జరిగినది. నేడు మూడు, నాలుగు చరణములు గల పాటలను సాధారణముగా పాడుట లేదు. అట్టి పాటలలో ఒక్క చరణమును మాత్రమే పాడుకొని ముగించుచున్నాము. కనుక యీ స్వరపరచిన రచనల యందును ఒక చరణమును పాడుకొనుటకు ఎట్టి ఇబ్బందియు ఉండదని భావించుచున్నాను.

ఆధ్యాత్మ సంకీర్తనలలోని అన్ని చరణములను పాడుకొనవచ్చును గదా! క్షేత్రజ్ఞుల వారి పదములయందలి సాహిత్యములు గమనించినచో అన్నమయ్యవారి భావ చిత్రములనేకములు యథాతథముగాను, చిన్న చిన్న మార్పులతోను మనకు కనబడుచుండుట గమనార్హము. అట్టి యెడ సంగీతపు పోకడలు మాత్రమేల యుండకూడదు?

నేడు సంగీతమునకు పరమావధిసభ. నాడు సంగీతమునకు పరమావధి ఆలయము. నేడు సంగీతమునందు సాహిత్యమునకు గల స్థానము అతితక్కువ యనియే చెప్పుకొనవలెను. నాడు సంగీతమునకు స్థానము తక్కువ సాహిత్యమునకు విలువలు హెచ్చు. అట్లుండనిచో అన్ని వేల రచనలు వచ్చియుండెడివి కావేమో! నేటి సంగీతమునందు రచనకు ప్రాధాన్యత తక్కువై, అందు సంగతులు, నెరవు, స్వరకల్పన, ఆలాపనలు చేసుకొనుట ఎక్కువగానున్నది. ఇది తప్పు కాదు. ఈనాటి యభిరుచి యిది. ఆనాడు భగవంతుని యెడగల తను మనోభావములను గాని, ఆ స్వామియందు తమకుగల భక్తిని గాని వ్యక్తముచేయుచు గానము చేయుటయే ప్రధానము. నేడు శ్రోతలకు కావలసిన విధముగా ఆట పాటలను చూపి మెప్పించవలసిన బాధ్యత కళాకారులకు సంక్రమించినది. ఇందుకు కారణము, శ్రోతలు రుసుము చెల్లించి తమకు కావలసిన ఆనందమును

కొనుగోలు చేయుచున్నారు. నాడు భగవంతుని మెప్పించుటకు శాయశక్తుల భక్తుడైన కళాకారుడు ప్రయత్నించుట అతని బాధ్యత. అందుకుగాను అతడే రుసుమునూ ఆశించి యెరుగడు. కనుక నాటి సంగీతమును నేటి సంగీతముతో పోల్చుట భావ్యముగాదు. కాని యీ నాటివారి యభిరుచులకు తగిన విధముగా కొంతయైనను మార్పులు, చేర్పులు చేసుకొని ప్రాచీనుల రచనలను ప్రచారము నందుంచుకొనుట న్యాయము. అన్నమయ్యవారి రచనలయందును అక్కడక్కడ నెరవులు, స్వరములు వేసుకొనుటకు చోట్లు దొరకకపోవు. త్యాగరాజస్వామివారి రచనలు నేడు మనకు దొరకినవి సుమారు 650 వరకు నున్నవి. వీటిలో మనకు యీ నాటి కళాకారులు వినిపించుచున్నవి, సుమారు ఒకటి రెండు వందలు మాత్రమే. అయ్యవారి రచనలలో గల దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, నౌకాచరిత్ర, ప్రహ్లాద భక్తవిజయము వంటి సంగీత రూపకముల యందలి కీర్తనలు మనకు అతి తక్కువగానే వినబడుచున్నవి. ఇందుకు కారణము యీ రచనలయందు నెరవులు, స్వరములు మొదలగు సాము, గరిడీలకు అంతగా తావులేక పోవుటయే.

అట్లే భద్రగిరి రామదాసులవారి రచనలు బొత్తిగా నేటి విద్వాంసులకు పనికివచ్చుట లేదు. ఇక నారాయణతీర్థులవారి తరంగములు సంగతియు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణ కీర్తనల సంగతియు వేరుగ చెప్పవలెనా!

ఒకప్పుడు అభినయము, సంగీతము, సాహిత్యము త్రివేణివలె ప్రవహించుచుండెడివి. కనుకనే క్షేత్రజ్ఞుల వంటి వదకర్తలు పదములను వ్రాసి మధుర భక్తి భావముతో ఆడించి పాడించి ఆనందించెడివారు. ఆనాడు శ్రోతలలో కూడ కొంత పరిజ్ఞానము, రసజ్ఞత యుండియుండవలెను. లేనిచో అట్టి రచనలుత్పన్నించుటకును, ప్రచారము నందుండుటకును కొంచెము మాత్రముగానైనను యీనాడు మనకు దొరకుటకును, అవకాశమే లేదు. అట్లే అన్నమయ్య రచనలను పాడి, ఆడి ఆనందించెడివారు నాడు లేకున్నచో వారి యీ రచనా భండారమును రాగిరేకులపై వ్రాసి నిలబెట్టుకొనుటకు ప్రయత్నము జరిగియుండెడిదే కాదేమో! భక్తిభావము మాత్రము శ్రోతల యందు చోటుచేసుకున్న రోజులలో నుద్భవించిన రామదాసు, నారాయణతీర్థులు, త్యాగరాజస్వామి మున్నగువారి రచనలు నేటికిని మనకు కొన్నియైన మిగిలియుండుట మన యదృష్టము! ఇందుకు కారణము సంగీత తపస్వులగువారు శ్రోతల అభిరుచులతో పనిలేక తమకు తాము ఆనందించుమ పూర్వులైన మహానుభావుల రచనలు పాడుకొనుచుండుటయే కావచ్చును.

ఏ మతము నందైనను, ఏ దేశము నందైనను ఏ భాషయందైనను తమ పూర్వులు సృష్టించి యిచ్చిన కళాసంపదల సంప్రదాయములను పోగొట్టుకొనుట జరుగదు. కనుక ఒకప్పుడు కొన్ని వందల సంవత్సరములు తెలుగువారి భాష, సంస్కృతి, సంప్రదాయములు నిలిపి తీర్చిదిద్దిన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు పోయినవి పోను మిగిలిన వాటినైనను కాపాడుకొనుభాధ్యతవారివారి కర్తవ్యమును మన కర్తవ్యము.

అన్నమయ్య, సంకీర్తన లక్షణములను 5, 6 వందల ఏండ్లకు పూర్వము చెప్పి యున్నారు. ఆ లక్షణములలో ఏకధాతుకము, ద్విధాతుకము, త్రిధాతుకము, చతుర్ధాతుకము, పంచధాతుకము అనునవి కనబడుచున్నవి. యతిప్రాసలు భావవిస్తరణములు ఏ నియమములకు లోబడియుండవలెనను విషయములు నేటికిని దక్షిణాదిని గల అన్ని భాషలవారును పాటించు చున్నారు. ఇంకను ఇతర ప్రాంతీయ భాషలలో వెలసి చూచిన అన్నమాచార్యులవారి ప్రభావము మనకు కనబడవచ్చునేమో. అన్నమయ్యవారి సమకాలీనులైన పురందరదాసులవారి రచనలు కొన్నియైనను మనకు వినబడుచున్నవి. అట్లే తమిళ, మళయాళ భాషలయందు అయ్యవారి సమకాలీనులైన వాగ్గేయకారుల రచనలు ఎవరైన పరిశోధించినచో తాళ్ళపాకవారి రాగ రాగిణులు, సంగీతపు పోకడలు మొదలైనవి దొరుకునేమో !

తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు (పెద్దన్న, చిన్నన్న గారలు) వారి కీర్తనలు కొన్ని అక్కడక్కడ అందమైనవి దొరకినప్పుడు స్వరపరచి యుంచుట జరిగినది. వానిని కూడ ఈ సంపుటములలో చేర్చి ప్రచురించడమైనది.

ఇందు పాడుకొనుటకు సులభముగా నుండునని తాళపు గుర్తులు ఏడు మాత్రలు గల త్రిపుట, మిశ్రచాపు వచ్చినప్పుడు విళంబముగా పాడుకొనుటకు వీలగు రచనలకు మూడు, నాలుగు (8 । 4 ॥)గాను, మధ్యమకాలము అంతకు కొంచెము దురితముగాను పాడుకొనదగిన రచనలకు ఏడుమాత్రలకు (7 ॥) ఒక ఆవర్తముగాను చూపడమైనది. ఇట్లే ఐదు క్రియల కురు ఝంపె లేక ఝంపె తాళమునకు కూడ 2 । 3 ॥ లేదా 5 ॥ గాను చూపడమైనది. చతురశ్ర జాతిరూపకమును, తిశ్రజాతి లఘువును చూపించవలసినచోట కాలప్రమాణము ననుసరించి (2 । 4 ॥)గాను (6 ॥)గాను చూపుట జరిగినది. ఆయాకాల ప్రమాణములనను సరించి లెక్కించుకొని అవుసరమైనచోట సద్దుబాటుచేసికొన ప్రార్థన.

తాళ్ళపాకవారి రచనలయందు పల్లవి వంటి దొకటియు, అనుపల్లవి లేక పల్లవినను సరించిన రెండవ ఖండమును కనబడుచున్నవి. సంగతులు కూర్చుకొనుటకును అవకాశములున్న చోట విద్వాంసులు, రాగభావమును సాహిత్యభావమును గుర్తించి సంగతులు వేసుకొనవచ్చును. ఇట్టి యుద్గ్రంథములు ప్రచురించునప్పుడు స్థలాభావమును మనసునందుంచుకొనక తప్పదు. ఐనను కొన్ని రచనలయందు అక్కడక్కడ సంగతులు చూపుటయు, జరిగినది. అట్లే తమ తమ భావనాబలమునకు తగిన రీతిని సంగతులను గాయకులు సృష్టించుకొనుట తప్పుకాదుగదా !

ఈ సంపుటములలో అధ్యాత్మ శృంగార సంకీర్తనములు కలసియేయున్నవి. శృంగార సంకీర్తనముల సంఖ్య అధికముగనే యున్నది. అతి విలంబ కాలమున పాడబడుచున్న క్షేత్రజ్ఞులవారి పదములు నానాటికిని లుప్తములై పోవుచున్నవి. అన్నమయ్యవారి పదములు కొంచెము మధ్యమకాలమునుండి విలంబకాలమువైపు మొగ్గుచూపి యందముగా వుండుట వలన వీనికే యెక్కువగా ఎంచుకొనుట జరిగినది. అధ్యాత్మ సంకీర్తనలు మధ్యమకాలమున నుండి,

కృతులు, కీర్తనలవలె పాడుకొనదగినవియై యున్నవి. వీనిని యథాశక్తిగానిందు కొన్నిటిని పొందుపరచితిని.

తాళ్ళపాకవారి సంకీర్తన భండారమును వివరముగా పరిశీలించుటకు వీలుపడని తొలి రోజులలో కొన్ని రచనలు జనరంజకముగా చేయుటకుగాను బిలాస్ ఖనితోడి, దర్బారీకానడ దేశి మొదలైన రాగములలో పాడించుట జరిగినది. ఇట్టివి యిప్పటికిని ప్రచారమునందు వినబడుచు నా ప్రయత్న సాఫల్యానికి నిదర్శనములుగా నిలచియున్నవి తరువాత అన్నమయ్య సూచించిన రాగములలోనే వారి రచనలు స్వరపరచుట న్యాయమని తోచినది. అప్పటినుండి యట్లే స్వరపరచుట జరిగినది. అన్నమయ్య కాలమునాటికి కర్నాటక సంగీతము, హిందూస్తానీ సంగీతము అని మన మీనాడు చెప్పుకొనుచున్న పద్ధతులింత ప్రస్ఫుటముగా నేర్పడియుండక పోవచ్చునని భావించెడి వారిలో నేనొకడను. అందుచే తొలుత ప్రచారమునందు నిలబడిన రచనలకు మాత్రము ఘణతులు, రాగములు అట్లే యుంచితిని.

కీర్తనల క్రింద, అది ఏ సంపుటములోనిదో, ఎన్నవ సంఖ్యగల కీర్తనయో పునఃపరిశీలనకు అనువుగా గుర్తించుట జరిగినది. ఇట్టి గుర్తులులేని రచనలు డా॥ వేటూరి ఆనంద మూర్తిగారు తంజావూరు సరస్వతీమహల్ లైబ్రరి నుండి సంపాదించినవిగా గుర్తించుకొందురుగాక.

ఇట్టి పనిని చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానములవారు, ప్రభుత్వ సంస్థలు పూనుకొనవలెనే కాని జీవనోపాధికై వేరు వేరు మార్గములలో పాటుపడుచుండెడి వ్యక్తులకు వలను కాదు. విషయమునందు గల భక్తి ప్రపత్తులకు లోనై కొంత కొంత, కొందరు చేసినను అది సమగ్రముగా రూపొందుటకు అవకాశములు తక్కువ

ఇటువంటి ఉద్గ్రంథమును వ్రాయుటకు ఎన్నియో విధములగు సహాయములు చేకూరవలసి యుండును. అదియును నావంటి వానికి, ఇటువంటి సహాయములు అధికముగనే అవసరమగును. వ్రాయుట, చదువుట చేయలేని వాడనగుటచే నాకు గ్రంథములు చదివి వినిపించుట యందు, అవసరమైన విషయములు వేర్వేరుచి వేరొక చోట వ్రాసియుంచుట, నేను పాడి, చెప్పినవి చెప్పినట్లు వ్రాయుట, ఒకరు వ్రాసినవి వేరొకరు చదివి సరియగు పాఠమును రూపొందించుట మొదలగుపనులెన్నియో చేయవలసి వచ్చినది. ఇందుకొరకు అమూల్యమైన తమ సమయమును ఈ మహాకార్యమునకు వినియోగించుటకు సంకోచములేక యీ పనులను సమగ్రమగు దృష్టితో, దీక్షతో తీర్చిదిద్దుటకు పూనుకొనిన చిరంజీవులు అనేకులను పద్మావతీ సహితుడగు శ్రీ వేంకటేశ్వరుడు ఆశీర్వదించి, ఆయురారోగ్య, సౌభాగ్యములను ప్రసాదించుగాక యని దీవించుచున్నాను.

చిరంజీవి సౌభాగ్యవతులు ముప్పవరపు శాంత, నా తమ్ముని కుమార్తె జోగులాంబ, నా కుమార్తె సుబ్బలక్ష్మి యీ గ్రంథమును వ్రాయుటకు నన్ను ప్రోద్బలముచేసి 'మీరు వ్రాయకాలకున్నచో మేమే మీచుచెప్పిన విధముగా వ్రాసెద'మని బలవంతముగా ప్రారంభింపజేసి సుమారు రెండు మూడువందలకు పైగా రచనల వ్రాతపని పూర్తిచేసినారు. కుమారి కోరి శశిరేఖ తక్కిన రచనలు నాకు చదివి వినిపించి, స్వరపరచుటకు ఎంచుకొనిన వానిని వేర్పరచి, స్వర సాహిత్యములు, అవతారికలు రాగలక్షణములను వ్రాసి గ్రంథ సంకలనమునందు తోడ్పడినది.

ప్రస్తావన వ్రాయుటకు తోడ్పడినది కుమారి వల్లూరి వరలక్ష్మి. ఇందలి రచనలు అప్పుడప్పుడు పాడి వినిపించగా వినియు, ప్రచురితములై నాకు అందుబాటులో లేని తాళ్ళపాక వారి గ్రంథములనిచ్చియు, తమ అమూల్యాభిప్రాయములందించియు, కోరినంతనే తాళ్ళపాక కవుల చరిత్ర సమగ్రముగా వ్రాసియిచ్చియు డాక్టరు వేటూరి ఆనంద మూర్తిగారు సహాయపడిరి నేను వ్రాసిన యవతారికలను సరిచూసి వానికి వన్నెలు దిద్దుటలోని తనయనుభవమును సమయమును వెచ్చించి చిరంజీవి 'కళాప్రపూర్ణ' రావూరి భరద్వాజ (శతాధిక గ్రంథకర్త) సహాయపడినారు. కోరినంతనే నాయందవ్యాజకరుణతో సంగీత ప్రశస్తిని వ్రాసి సంగీత విద్యా సాగర గాన సాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవమూర్తి (బెంగుళూరు) గారు నన్ను ఉత్సాహ పరిచినారు, వారికి నా కృతజ్ఞతలు, నా భ్రాతృసమానులు తి. తి. దేవస్థానముల వారి కళాపీఠమునకు ప్రత్యేకాధికారి అయిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు వాగ్గేయకారులలో అన్నమాచార్యులవారి స్థానం అన్న అంశాన్ని గురించి విపులంగా వ్రాసి నన్ను ప్రోత్సహించినారు. వారికి నా హృదయపూర్వక నమస్కారములు

బాల్యము నుండియు అన్ని విధముల నాకు సర్వస్వమై నా వ్యాపకముల యందు నీడవలెనుండి, వ్రాయుట, చదువుట నేర్వని నాకు కన్నులు, చేతులు తానేయై, సర్వాంగ సుందరములుగా నా గ్రంథములు, రచనలు తీర్చిదిద్దుట యందు నిష్ణాతుడై యున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునిపై పద్మావతీ నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని కరుణా కటాక్షములు ఎల్లప్పుడును ప్రసరింప వలెనని ఆశీర్వదించుచున్నాను.

సర్వాంగ సుందరముగ తాళ్ళపాక వారి రచనలు స్వరసహితముగ ముద్రించుటకు పూనుకొనిన నా సంకల్పమును నిజము చేయుటకు అభయహస్తమిచ్చిన తి. తి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. వి ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారికి; తి. తి. దే. సంపాదకులకు, P. R. O. గారికి, ఈ గ్రంథమును ఎంతో ఆకర్షణీయముగ ముద్రించి అందించుట యందు శ్రద్ధాభక్తులు చూపియు, వ్యాపార సరళిలో అడ్డువచ్చెడి ఆలస్యములను రాకుండ అతి తక్కువ సమయములో ముద్రణాకార్యమును పూర్తి చేసిన నాట్యకళ ప్రెస్ వారికి ఇటువంటి మహా కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని, పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక !

నా శక్త్యానుసార మీ గ్రంథమును రూపొందించితిని. అక్కడక్కడ దోసగులు ఉండ వచ్చును. తద్జ్ఞులు వానిని నాకెరింగించినచో, మలిముద్రణమున సవరించుకొన గలనని మనవి చేయుచూ, మీ నుండి సెలవు తీసికొనుచున్నాను.

భవదీయ

మంచాళ జగన్నాధరావు

శాస్త్రీయ సంగీత కార్యక్రమ ప్రయోక్త

ఆకాశవాణి-హైదరాబాదు–4.

సంగీత ప్రశస్తి

పద కవితాపితామహుడని వినుతికెక్కిన తాళ్ళపాక అన్నమాచార్యులవారు 15వ శతాబ్దమున ఆంధ్రదేశమున నుండెడి వారు. వీరు కర్నాటక సంగీత పితామహులు వాగ్గేయ కారులునునైన పురందర దాసుల వారికి సమకాలికులు. అన్నమయ్య గొప్ప సంస్కృత పండితులు. భక్తాగ్రేసరులు. తమ అమేయ మేధా సంపత్తి చేత తిరుమల తిరుపతిలో వేంకటేశ్వరస్వామి వారి ఆలయములో ప్రధాన సంకీర్తనాచార్యులుగా ఆయన జీవించిరి. అప్రతిమాన మేధాసంపత్తి గలిగిన అన్నమయ్య తాళ్ళపాక వాగ్గేయకారులలో గొప్పవాడు.

13, 14 శతాబ్దాలలో నాలుగు వేదాలకు ప్రతీకలుగా శ్రీ వైష్ణవాచార్యులు నాలాయిర ప్రబంధాలను సృష్టించారు. అన్నమాచార్యుల వారు యీ నాలాయిరంప్రబంధాల వంటివిగా 32, 000 పదాలను రచించి, గానం చేశారని ప్రతీతి. ప్రపత్తి సిద్ధాంతంలోని సారాంశాన్ని తెలుపుతూ వై ప్రబంధాలకు ప్రతీకలుగా వీరి పదాలు వెలిశాయి. అన్నమయ్య వారి ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి. వేంకటేశముద్రాంకితములైన వీరి కీర్తనలు, పదాలు, సంకీర్తనలుగా ఆనాడు వ్యవహరింపబడుతూ వుండేవి. కాని కాల క్రమేణా వాటికి ఆ పేరు మాసిపోయింది.

సుప్రభాతం, అర్చన, నిత్యభోగం, కళ్యాణము, శయనము; గరుడోత్సవము, రథోత్సవము, తెప్పోత్సవము, బ్రహ్మోత్సవము మొదలుగా గల అన్ని సందర్భములలోను పాడదగిన కీర్తనలను అన్నమయ్య వారు గానం చేశారు. అన్నమయ్య వారి కీర్తనలన్నీ రాగిరేకుల మీద చెక్కింపబడి తిరుమల తిరుపతి దేవాలయంలో భద్రపరుపబడినవి; యీ నాటికీ చూడవచ్చును అన్నమయ్య వారి కీర్తనలలో పల్లవి చరణములు మాత్రమే యుండును. పల్లవి చరణములకు మధ్య అనుపల్లవి మనకు కనబడదు. శ్రీ పురందరదాసుల వారి రచనలలో పల్లవి, అనుపల్లవి, చరణం మనకు కనబడతాయి. గనుకనే ఇది అన్నమయ్య వారి పద్ధతికి తరువాత వచ్చిన మార్పు అని భావించవచ్చును. అన్నమయ్య వారి కాలమున ఆయా వేళల యందు, ఆయా సందర్భములకు అనువగు కీర్తనలను గానము చేయుట జరిగెడిది. క్రమేపీ ఆ పద్ధతి అంతరించినదనే చెప్పాలి.

ఆంధ్రదేశములోను, తమిళనాడులోను అన్నమయ్య వారి కీర్తనలను భజనకూటములలో పాడు సంప్రదాయం చాలా కాలం వరకూ నిలిచి యుండెడిది, కాని తరువాత ఆ సంప్రదాయము కూడ అరుదై పోయినది.

శిష్యులకు కర్ణ పరంపరగా బోధించే పద్ధతిని పాడబడే యీ కీర్తనలు దురదృష్ట వశాత్తూ స్వరపరచి భద్రపరుపని కారణాన, అక్కడా అక్కడా కర్ణాకర్ణిగా దక్షిణాది ప్రాంతాలలో వినబడే అరుదుగా ఛాయా మాత్రములైన రూపాలు తప్ప, ఆనాటి సంగీత వరుసల యొక్క మూల స్వరూపం ఇల్లా వుండేది అని ఊహించడం కష్ట సాధ్యమే. ఆనాటి వాగ్గేయకారులు తోడి, సామవరాళి, భూపాల, ధన్యాసి, ఆహిరి, నాగవరాళి, హెజ్జజ్జి, మాళవి, గౌళ, గుండక్రియ, మంగళకైశిక మలహరి, పూరబి, వసంత, పాడి, నాదనామక్రియ, గుండక్రియ, సింధురామక్రియ, గుజ్జరి, సావేరి, సాళంగనాట వంటి రాగాలను విస్తృతంగా వాడారు.

చాలా రాగములలో యీనాడు మనము పాడు పద్ధతికి, ఆనాడు పాడియుండెడి పద్ధతికి చాల వ్యత్యాసమున్నది. ఆ మార్పులను, చేర్పులను గుర్తించి పరిశీలించుట అసాధ్యము. కొన్ని నామమాత్రముగానే మిగిలియున్నవి. మరి కొన్నిటి స్వరూపమే మారిపోయినది. అంతే కాక ఆనాడు సంగీతమునకు సంబంధించిన శాస్త్ర విషయములు నిర్దుష్ట రూపమును సంతరించు కొనలేదు, సంగీత పారిభాషిక పదజాలము మితము. 72 మేళకర్తల పద్ధతి ఆవిర్భవించునాటికి అందుబాటులోనున్న అపూర్వ సంగీత శాస్త్రసంపదను, 14, 15 శతాబ్దములలోనే ఆ విధంగా తీర్చిదిద్దడానికి అవకాశములులేవేమో! సూక్ష్మంగా చెప్పాలంటే అన్నమయ్య కాలంలో పాడే సంగీతపు వరుసలు యివి అని నిరూపించడానికి ఆధారాలు స్వరపరుపబడిన కీర్తనల రూపంలో మనకు యిప్పుడు లభ్యం కావు. ఇట్టి పరిస్థితులలో 'అన్నమాచార్యులవారి అధ్యాత్మ శృంగార సంకీర్తనలు' అన్న శీర్షిక క్రింద అన్నమయ్య వారి రచనలకు సంగీతము కూర్చి, స్వరసహితముగా ప్రచురిస్తున్న ఉభయగాయనాచార్య శ్రీ మంచాళజగన్నాధరావు గారి యీ బృహత్ పథకం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆశయసిద్ధికి తోడ్పడమే కాక, ఆనాటి సంగీత రీతులు యీ విధంగా ఉండియుండవచ్చును అని తెలుసుకోవడానికి ఎంతో సహాయపడతాయి.

ఈ గ్రంథాన్ని అభినందిస్తూ మూడు మాటలు వ్రాయడానికి నాకీ అపూర్వ అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావిస్తున్నారు, ఇటీవల కొద్ది సంవత్సరాలుగా శాస్త్రదృష్టి కోల్పోయినా, శ్రీ మంచాళ వారు యిటువంటి అద్భుతమైన గ్రంథాన్ని రూపొందించడానికి వారికి పాతకాలపు గురుకుల పద్ధతిలో మంచి శిక్షణ, అంతరమించిన జ్ఞానోపార్జనాకాంక్ష, అద్వితీయమైన మనోబలము యివన్నీ దోహదం చేశాయి. మౌలికమైన సృజనాశక్తి, ధైర్య స్థైర్యాలతో కూడిన యిటువంటి బృహత్ పథకాన్ని చేపట్టడానికి వారికి ప్రేరణ, గతంలో సంగీత ప్రపంచానికి గ్రంథ రూపంగా వారందించిన భజనలు, తరంగాలు, కీర్తనలు, లలిత గేయాలు, కృతులు, పదాలు మొదలైన వివిధ సంగీత రీతులే కావచ్చును. అన్నమాచార్యుల

వారి అపూర్వ కీర్తనలను సంగీతంతో మేళవించి భావితరాల వారికి యిలాంటి గ్రంధాల ద్వారా అందించడం, వాటిని ప్రచారంలోనికి తేవడం శ్రీ మంచాళవారికి శాశ్వత కీర్తిని ఆర్జించగలవని పూర్తిగా విశ్వసిస్తున్నారు.

'శ్రీవిద్య'
1048, II క్రాస్‌రోడ్డు
శ్రీ పురం, బెంగుళూరు–21

ఆర్. ఆర్. కేశవమూర్తి

విషయ సూచిక

1.	నారాయణతే నమోనమో	తోడి	ఆది	1
2.	మెచ్చితిమి నిన్ను	తోడి	త్రిపుట	4
3.	మరిగిన నీకే గాక	తోడి	రూపకం	7
4.	ఏమని విన్నవించేము	సామవరాళి	రూపకం	10
5.	ఏమని విన్నవించేనే	భూపాళం	త్రిపుట	13
6.	ముద మలర కాలముల	భూపాళం	చాపు	16
7.	భోగి శయనమున	భూపాళం	ఆది	19
8.	నీవు మన్నించగ	ధన్యాసి	రూపకం	21
9.	నేనై తెనేమి నెరగ	ధన్యాసి	రూపకం	24
10.	సామాన్యమా పూర్వ సంగ్రహంబుబగు	ధన్యాసి	ఝంపె	27
11.	సందడి విడువుము	ధన్యాసి	ఆది	29
12.	పారకుమీ ఓ మనసా	ఆహిరి	రూపకం	31
13	మాయల కగపడి	ఆహిరి	ఆది	34
14.	ఎన్నాళ్లదాక దానిట్టె వుండుట	ఆహిరి	ఝంపె	36
15	కొమ్మ దన ముత్యాలకొంగు	ఆహిరి	ఝంపె	38
16.	కలియుగంబునకు గలదిదియే	ఆహిరి	ఆది	41
17.	లోనికిరావయ్యా లోక మెల్ల రట్టాయె	నాగవరాళి	త్రిపుట	43
18.	మఅవకు వయ్య నీవు	నాగవరాళి	రూపకం	46
19.	పొద్దువోక నీవు నాతో	నాగవరాళి	రూపకం	48
20.	ఎచ్చట చూచినాను	హెజ్జజ్జి	రూపకం	50
21.	వెగటాయెనో కాక	హెజ్జజ్జి	ఝంపె	53
22.	నాకు తెలుసుగానీ	హెజ్జజ్జి	రూపకం	55
23.	వింటివా వోయి నీ వీనులు	మాళవిగౌళ	త్రిపుట	57
24.	కోరినిపై దొల్లి నాకు	మాళవిగౌళ	త్రిపుట	60
25.	తన్నుజాసి నే నింత	ఘుంగళక్రైశిక	త్రిపుట	63

26.	తగవైఅగ వద్దా తమకించి	మంగళకైశిక	త్రిపుట	66
27.	భారకు డతడే	మంగళకైశిక	ఆది	69
28.	శరణంబితడే సకలమునాకును	మలహరి	ఆది	71
29.	దేవయీ తగవు దీర్చవయ్యా	మలహరి	ఆది	73
30.	పండియు బండదు చిత్తము	మలహరి	రూపకం	75
31.	వెగ్గళించ జూచితేను	పూరఖి	రూపకం	77
32.	ఇతరమెరగ గతి యిదియె	వసంత	ఆది	80
33.	మఱచితిమంచే మరిలేదు	వసంత	ఆది	82
34.	అందరి బ్రతుకులు నాతనివే	పాడి	ఆది	84
35.	ఇది వో ఇంతటి వరంబీ వయ్యా	పాడి	ఝంపె	86
36.	విభుని వినయములు వినవమ్మా	పాడి	ఆది	88
37.	వెదకిన నిదియే వేదార్థము	బౌళి	ఆది	90
38.	ఏమని చెప్పగ వచ్చు	బౌళి	త్రిపుట	92
39.	ఏది తుద దీని కేది మొదలు	బౌళి	ఝంపె	95
40.	ఏమొకో చిగురు టధరమున	నాదనామక్రియ	చతురశ్రఏక	97
41.	దేవరవైతి విన్నిటా	నాదనామక్రియ	రూపకం	100
42.	నీ తలనే వేగెనా	నాదనామక్రియ	రూపకం	103
43	ఈసుర లీమును లీ చరాచరములు	నాదనామక్రియ	చాపు	106
44.	తెలియని వారికి	గుండక్రియ	ఆది	108
45.	నిశ్చింతంపరమం సుఖమనుమాటే	గుండక్రియ	ఆది	110
46.	పాయమంటా ముది మంటా	గుజ్జరి	చాపు	112
47.	అప్పులేని సంసారమైన	గుజ్జరి	తిశ్రఏక	115
48.	హరి హరి నిను సకలాంతర్యామివి	గుజ్జరి	ఆది	117
49.	ఇతరము లన్నియు	గుజ్జరి	ఆది	120
50.	మేలుగలంతాను మెరసేను	సింధురామక్రియ	త్రిపుట	123
51.	ఇంకనైనారావే ఇదేవచ్చె	సింధురామక్రియ	రూపకం	126
52.	కానివమ్మా యీ పుణ్యము	సావేరి	త్రిపుట	129
53.	వేవేలకు నీకు నీవే విచారించి	సావేరి	రూపకం	132
54.	తన చిత్తము వచ్చితే	సావేరి	రూపకం	135

55.	ఏమేమి మర్మములో	గౌళ	త్రిపుట	138
56.	ఓసరించి యేమిటికి	గౌళ	రూపకం	141
57.	నాకు నీ మొగము చూచి	సాళంగనాట	రూపకం	144
58.	అయ్యయ్యో వెంకటారమణా	సౌరాష్ట్ర	ఝంపె	147
59.	పతి మాత్రమా నా పాలిదైవమతడే	సౌరాష్ట్ర	చాపు	149
60.	వూరులేని పొలిమేర	సౌరాష్ట్ర	త్రిపుట	152
61.	నే నొకటిసేయగాను	సౌరాష్ట్ర	రూపకం	155
62.	కంటిమి నేడిదె గరుడాచలపతి	లలిత	ఆది	158
63.	అన్నిటికినిదె పరమౌషధము	లలిత	ఆది	160
64.	కన్నులెదుటిదే ఘనవైకుంఠము	లలిత	ఆది	162
65.	శరణంటి మాతని సంబంధమునజేసి	లలిత	ఝంపె	164
66.	ఈతని మహిమలు యెంతనిచెప్పెద	లలిత	ఆది	166
67.	ఒక్కటి కొకటి విరోగములు	భైరవి	ఆది	168
68.	చూడు డిందరికి సులభుడు హరి	భైరవి	ఆది	170
69.	ఘడిబెట్టె కట కటా	భైరవి	ఝంపె	172
70.	కోవిల పలుకదు కొమ్మావి లతల	భైరవి	త్రిపుట	174
71.	కాలమెల్లా మోసపోవు	భైరవి	చాపు	177
72.	ఏటిపొందు యేటి గుణము	భైరవి	రూపకం	179
73.	రాజీవ నేత్రాయ	దర్బారీకానడ	ఝంపె	182
74.	అన్నిటికి సెలవుగా	వసంతవరాళి	త్రిపుట	184
75.	పరగనే జేసినట్టి	వసంతవరాళి	రూపకం	187
76.	ఆనలేల పెట్టుకొనే	వసంతవరాళి	రూపకం	190
77.	ఎంత మన్నించెనే	నాగగాంధారి	రూపకం	193
78.	ఎఱుగదు నీ సుద్దులేమి	హిందోళవసంతం	త్రిపుట	196
79.	యేలే నాకు వేగిరము	హిందోళవసంతం	ఝంపె	199
80.	పతిమీది తమకావ	హిందోళవసంతం	రూపకం	202
81.	ఈతడే హరుడు	[illegible]	ఝంపె	205
82.	కనుగొనగ జీవుడు	[illegible]	ఝంపె	208
83.	కట్టకట్టా విరహులెక్కడ	[illegible]	ఝంపె	211

84.	నన్నుబాసి వుండనేల	శ్రీ	రూపకం	214
85.	ఎత్తరే ఆరతు లీపె కింతులాల	శ్రీ	రూపకం	217
86.	వెట్టి వలపు చల్లకు	శ్రీ	తి. ఆది	220
87.	ఈ విశ్వాసంబు	శ్రీ	త్రిపుట	223
88.	మనసు తన పాలింటి	కన్నడగౌళ	త్రిపుట	225
89.	దైవకృతంబట చేతట	కన్నడగౌళ	చాపు	228
90.	ఎడమాట లికనేల	కన్నడగౌళ	ఝంపె	231
91.	ఎఱగమి చేసుకొనే	మనోహరి	త్రిపుట	234
92.	మానుమన్నామానడు	సైంధవి	రూపకం	237
93.	పెనుబండుగలు నేసి	సైంధవి	ఝంపె	240
94.	ఇతడొక్కడే సర్వేశ్వరుడు	సైంధవి	ఆది	243
95.	చెలియరో నీవేల	హిందోళ	త్రిపుట	245
96.	దగ్గర నీ వున్నప్పుడే	రీతిగౌళ	రూపకం	248
97.	వెఱవకు వయ్య నిన్ను	రీతిగౌళ	త్రిపుట	252
98.	కంటిమి కొత్తలు గొన్ని	మాళవశ్రీ	ఆది	254
99.	మేలుమేలు యిదే బుద్ధి	పళవంజరము	త్రిపుట	257
100.	ఇచ్చకురాలను నేను	శుద్ధదేశి	త్రిపుట	260
101.	ఊరకే దూరేవుగాక	దేశి	ఝంపె	263
102.	ఎటువంటి వేడుకలో	మధ్యమావతి	రూపకం	266
103.	ఇదిగాక సౌభాగ్యమిదిగాక	ముఖారి	ఝంపె	270
104.	నగవులు నిజమని నమ్మేదా	ముఖారి	ఆది	272
105.	అనుమానపు బ్రతుకది రోతా	ముఖారి	ఆది	274
106.	ఏమిటికి జలము యెండాక	వేళావళి	ఆది	276
107.	కల్లగాదు నీవు మాకు గలిగితేజాలు	నట్టనారాయణి	రూపకం	278
108.	ఎట్టి వేగిరకాడవు యేమయ్యా నీవు	నారాయణి	త్రిపుట	281
109.	ఎట్టు నేరిచితివయ్య యిన్నివాహనములెక్క	మాళవి	రూపకం	284
110.	ఇందుకొఅకె యిందఱును నిట్లయిరి	మాళవి	ఝంపె	287
111.	ఎటువంటి మోహమో యింతికిదిగో నేడు	కాంభోజి	ఝంపె	290
112.	అందుకేమి దోసమానేమంతేసి కోపముగాక	కాంభోజి	రూపకం	292
113.	చెలియమోహము చూడరమ్మ	కాంభోజి	త్రిపుట	294

114.	ఏల మఱుగున నుంజే విటు రారాదా	కాంభోజి	రూపకం	297
115.	అలుకలు చెల్లవు హరిపురుషోత్తమ	శంకరాభరణం	ఆది	300
116.	ఘనుడు దానే కాక కలరా నాకు దిక్కు	శంకరాభరణం	ఝంపె	302
117.	ఎప్పటి వాడవె కాంతా యెరుగుదుము	కురంజి	రూపకం	304
118.	అతడిదె నీవిదె అన్నిటాను జాణలు	కురంజి	త్రిపుట	307
119.	ఎన్ని మహిమలవాడో యీ దేవుడు	శుద్ధవసంతం	రూపకం	310
120.	ఎదుటి నిధానమ మెటుచూచినా	శుద్ధవసంతం	ఆది	313
121.	ఏమని చెప్పెద నిట మీన హరీ	శుద్ధవసంతం	ఆది	315
122.	తొల్లినే మెరుగుదుము తొడిబడ నీయుద్దులు	ఆరభి	త్రిపుట	317
123.	నలువంక సతులెల్ల నవ్వేరాతని	పూర్వగౌళ	త్రిపుట	320
124.	ఎంత వేడుకో నీకు యీపై మీదను	నీలాంబరి	త్రిపుట	323
125.	ఎంత భ్రమల బెట్టేవే ఇతవి నీవు	నీలాంబరి	త్రిపుట	326
126.	మాతో నేమిచెప్పేవు మాపుదాకాను	సామ	రూపకం	329
127.	చీ ఛీ ఓ బదుకా సిగ్గులేని బదుకా	బిలహరి	తిశ్రఏక	332
128.	కంటి సఖులాండ (తతి) కర్ణనధికుని గంటి	దేశాక్షి	ఝంపె	334
129.	అప్పులవారే అందరును	దేశాక్షి	ఆది	336
130	ఏమని వినెనో యిటునీ చరితలు	దేవ గాంధారి	ఆది	338
131.	ఏమని దూరే మెందాకా నిను	దేవ గాంధారి	చతురశ్రఏక	340
132.	నేరి చెవ్వడు బ్రదికె నేరకయెవ్వడు చెడె	దేవ గాంధారి	ఝంపె	342
133.	పోయె బోయె కాలమెల్ల పూటపూటకు	సామంతం	తిశ్రలఘువు	344
134.	ఇందరికి నభయంబు లిచ్చుజేయి	సామంతం	తిశ్రఏక	346
135.	ఎటువంటి మోహమో యెట్టితమక మొకాని	సామంతం	ఝంపె	348
136.	ఇతరము లన్నియు నేమిటికి	సామ తం	ఆది	351
137.	ఏమనవచ్చునుగొందరికింపౌబులుసులుతీపులు	సామంతం	ఆది	353
138.	రమణుని కడ కిటు రావమ్మా	సామంతం	ఆది	355
139.	ఇటు గరుడుని నీ వెక్కినను	నాట	ఆది	357
140.	అప్పటికప్పుడే కాక ఆసలింతేలే	నాట	రూపకం	359
141.	ఎరిగీ నెర గదుయేమి సేతుమతి	వరాళి	ఆది	362
142.	తరుణి నీతో వీడు తానే మనినే	వరాళి	త్రిపుట	364

143.	నీకు వలచిన సతికి నెగులు గలదా మీద	వరాళి	త్రిపుట	367
144.	ఇందుకు నేనేమి సేతు ఇది నీకే తెలుసు	వరాళి	రూపకం	369
145.	నీ వెఱగవా ఇది నెరజాణవు	వరాళి	రూపకం	371
146.	చాలెద నిదియే సత్యము సుండో	రామక్రియ	ఆది	374
147.	వెలయునిన్నియును వృథా వృథా	రామక్రియ	ఆది	376
148.	అక్కటా లోకోన్నతుడు హరిజేరి	రామక్రియ	రూపకం	378
149.	అందరు నెఱిగినవే అన్నివరులు	దేవ రామక్రియ	చాపు	381
150.	అన్నిటా ఘనుడు దాను అందుకేటిదే	దేవ రామక్రియ	రూపకం	384
151.	మరలి మరలి జయ మంగళము	రామక్రియ	ఆది	387

అవతారిక :

ఇందు శ్రీమన్నారాయణుని ప్రస్తుతించుచు అయ్యవారు, ఆ దేవుని గుణ గణములను చెప్పుకొనుచు 'నారదాది మునుల గాన మాధురులకు చొక్కెడి ఓ దేవా! నీవు కలియుగము నందలి జనులకు కల్పతరువు వలె శేషాచలము నందు నెలకొని యున్నావు. వేదములను ఉద్ధరించినావు. యాదవ కులమునందు పుట్టినావు. నీవు నాద ప్రియుడవు. నీకు నా నమస్సులు'. అని కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

తోడి. ఇప్పుడు యిది బిలాస్ ఖానీ తోడి యని వ్యవహరింపబడుచున్నది. నిజమునకు తోడి రాగమును దేశీయ రాగములలోనిదిగా కర్నాటక సంగీతజ్ఞులు పేర్కొనియున్నారు. కాని తోడి తన దేశీయతను కోల్పోయి కర్నాటక గమక వరికాదులను పూర్తిగా సంతరించుకొని ఇప్పుడు మనము పాడుచున్న రూపమును దాల్చినదేమోయని తోచుచున్నది. ఏలనగా తోడి స్వరములే కలిగి ఇప్పటికీ తన ప్రత్యేకతను నిలుపుకొనుచు ఉత్తర దేశీయుల సంగీత పద్ధతియందు వినవచ్చుచున్న యీ బిలాస్ ఖానీ తోడియే కర్నాటక సంగీతము నందలి తోడి రాగమునకు పూర్వ రూపమైనచో కావచ్చును. ఇప్పటికీని కొందరు ప్రాచీన విద్వాంసులు తోడి రాగమున గాంధార, ధైవత, నిషాదములను నియత స్థానములందు పట్టుచు పాడుచుండుట కలదు. అట్లు పాడినచో అది బిలాస్ ఖానీ తోడికి చాల దగ్గరగనే యున్నట్లు వినబడుచుండును. ఈ రచన యందలి సాహిత్యమును గమనించి దీనిని యీ రాగమునందే స్వరపరచుట జరిగినది. ఇది జన ప్రియమయి, ప్రచారమునకు వచ్చినది గనుకనే అట్లే యుంచుట జరిగినది.

ఆరోహణ : స రి గ ప ద ని సా

అవరోహణ : సా ని ద మ గ రి గ స

బిలాస్ ఖని తోడి – ఆది

ప. నారాయణతే నమో నమో
నారద సన్నుత నమో నమో ॥

చ. మురహార భవహార ముకుంద మాధవ
గరుడ గమన పంకజ నాభా
పరమ పురుష భవ బంధ విమోచన
నరమృగ శరీర నమో నమో ॥ ॥ నారాయణతే ॥

జలధి శయన రవి చంద్ర విలోచన
జలరుహ భవనుత చరణయుగా
బలి బంధన గోప వధూవల్లభ
నలినోదరతే నమో నమో ॥ ॥ నారాయణతే ॥

ఆదిదేవ సకలాగమ పూజిత
యాదవ కుల మోహనరూపా
వేదోద్ధర శ్రీవేంకటనాయక
నాద ప్రియతే నమో నమో ॥ ॥ నారాయణతే ॥

ప. స రి గా | రి స రి ని || న సా రి | మా - - ||
నా - రా | యణ తే - || న మో న | మో - - ||

గ ప ద ని | ద మ గ రి || గ రీ ని | సా - - ||
నా - ర ద | స - న్నుత || న మో న | మో - - || ॥ నారాయణతే ॥

చ. ప ప ద ని | ద మ గ రి || గ రీ ని | స రి మ మ ||
ము ర హా ర | న ర హా ర || ముకుం ద | మా - ధ వ ||

గ ప ద స | స స సా || రిం గరిం ని | సా - - ||
గ రు డ గ | మ న పం || క జ నా - | భా - - ||

ప ద స రిం | గ గ గ గ || రీ ని ని | స రిం మ మ ||
ప ర ము పు | రు ష భ వ || బం ధ వి | మో - చ న ||

గ గ రిం రిం | ని ధా మ || గ గా రి | సా - - ||
న ర మృ గ | ళ రీ ర || న మో న | మో - - ||

॥ నారాయణతే ॥

అవతారిక :

"నీవు నాకు చేసుకొన్న మగడవు, నన్నేలినది గొప్పా? మనసిచ్చి లాలించి మన్నించేది కావలెను గాని నాకు ఆశలు గొలిపి రాకుండ నుందువా? ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని నన్నా నందింపజేయుట పౌరుషముగాని, నీవు నన్ను చేరి కూడినను, నా కై వసమై యుండుట నాకు కావలెను. నీ చనవు లిచ్చిన అంతే చాలును." అని నాయిక తన నాథుడగు శ్రీ వేంకటేశ్వరునితో విన్నవించు కొనుచున్నది.

రాగ లక్షణము :

తోడి ప్రాచీన రక్తి రాగములలో నొకటి. కొందరు లక్షణకారులు దీనిని దేశీయ రాగమని చెప్పియున్నారు. కాని ఇది కొన్నివందల యేండ్లనుండి కర్నాటక సంప్రదాయములలో ఇమిడిపోయి తన దేశీయ లక్షణములను పూర్తిగా వదలుకొని నట్లున్నది. మహా సముద్రమువంటి గంభీర సంచార సందర్భములుగల ఈ రాగమునందు త్యాగరాజ వారినుండి నేటివరకు ఎందరో వాగ్గేయకారులు రచనలు చేసియున్నారు. ఇందలి గమక వరికాదులు, స్వరలిపి విధానములకు అతీతములై ఆహిరి, సైంధవి, హుస్సేని, నీలాంబరి వంటి రాగములవలె గురుముఖత అభ్యసింప వలసి యున్నవి. ఇందు ముఖ్యముగా క్షేత్రజ్ఞులవారి పదములయందుగల రాగభావములు ప్రాచీనములై త్యాగరాజ వారి రచనలయందలి ఛాయలు ఇంకను కానవచ్చునని తోచుచున్నది. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 72 మేళకర్తలలో ఎనిమిదవదిగా గుర్తింపబడుచున్నది. సంపూర్ణ సంపూర్ణము. దీనిని హనుమత్తోడియని వ్యవహరించుటయు కలదు.

తోడి — త్రిపుట

ప. మెచ్చితిమి నిన్నును మేలు వాడవౌదువు
నిచ్చలు మా కన్నిటాను నీవే గురిగాక ||

చ. చేసుకొన్న మగడవు చేకొనక మానేవా
వాసితోడ రతించేదే వైపు గాక
ఆస గొలిపినవాడ వట్టే రాక మానేవా
ఖాస దప్పకుండేదే పంతముగాక || ॥ మెచ్చి ॥

ప్రియమైనవిభుడవు బెరయక మానేవా
క్రియతో మన్నించుచే కీరితిగాక
నియతమై నవాడవు నెట్టుకొనక మానేవా
జయముగా నేలుచే సంగతి గాక ॥ ॥ మెచ్చి ॥

శ్రీవేంకటేశుడవు చేరి కూడక మానేవా
కైవసమై వుండినదే ఘనత గాక
యీవల నన్నేలితివి ఇచ్చగించక మానేవా
యేవల్లా జనవిచ్చుచే యెక్కుడుగాక ॥ ॥ మెచ్చి ॥

శృం : 19-54

ప. -- ప | ద ప ప మ గా || గ రి రీ స | రి స నీ సా ||
-- మె | చ్చి - - - తి || మి - - - | ని - - న్ను ||

-- ద నీ | సా సా - రి || గా - | మ గ మా పా ||
-- మే - | లు వా - - || డ - | వౌ - - దు ||

ద ప ప మ గ మ | ప ద ని ద మ || ద పా దా - | నీ సా ||
వు - - - ని - | చ్చు - - లు - || మా - క - | న్ని టా ||

సా గ మ | ప ద ని ద మ || ప మ గ రి స రి | గా మా ||
ను నీ - | వే - - గు రి || గా - - - - - | కా - || - - - -

ద ప ప మ ప | ద ప ప మ గా || గ రి రీ స | రి స నీ సా ||
- - - - మె | చ్చి - - - తి || మి - - - | ని - - - న్ను ||

చ. -- మ | మా ద ప ప మ || గా - | గ రి రీ సా - నీ ||
-- చే | సు కొ - - - || న్న - | మ - గ డ - - ||

సా ధ ని̇ | స స సా || స రి గా | మా మా ||
వు చే - | కొ న క || మా - - | నే వా ||

- - గ మ | సి ని ద || ద ని సా రి̇ స ని ద | పా ద ప మా ప మ గ రి ||
- - వా - | సి తో - || ఉ - ర - - - - | ఱిం - - - - - చే - ||

సా స రి | గ మ ప ద ని ద || మ పా | పా - - ||
దే వై - | పు - - - - || గా - | క - - ||

- - స | సా రి̇ స ని ద || పా మ పా - | ప గ మా ద ప ||
- - ఆ | ప గొ - లి - || పి - న - | వా - - డ - ||

చా ద ని | సా స రి̇ గా || రి̇ సా | స ని పా ద ని ||
వు అ - | ట్లే రా - - || క - | మా - - నే - ||

సా ద ని | సా స రి̇ గా || రి̇ సా | స ని పా ద ని ||
వా ళా - | స త - - || ప్ప క | యు ం - డే ||

సా గ మ | ప ద ని స సా రి̇ స ని ద || పా ద ప మా ప మ గ రి | స రి గ మా ||
దే వం - | త - - - ము - - - - || గా - - - - - - - | కా - - - ||

ద ప ప మ ప | ద ప ప మ గా || గ రి రి̇ స | రి స ని̇ సా ||
- - - మె | చ్చి - - - తి || మి - - - | ని - - న్ను ||

అవతారిక :

ఇందు నాయిక ఖండిత. తన కోపమును వ్యంగ్యముగా వ్యక్తము చేయక స్పష్టమగు మాటలలో "నీకు ఆపెయందు మమతలున్నచో నీ వద్దనే యుంచుకొనుము. మాకేల చెప్పెదవు? ఆపె నీకు కంచము పొత్తు సొంతమైనచో అగుగాక. నాకేల? నీ కిష్టమైనచో ఆపె పుట్టములే కట్టుకొనుము. గోడ గడిగినచో కుప్ప పడినట్లున్నది నీచేతలు. దప్పికలిగినచో నీరు త్రాగుదురు గాని నేయి త్రాగుదురా?" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు తనయందు ఇష్టము కలిగి రాగా వచ్చియు ఇంకొకతెను మెచ్చుటలు సహించక దెప్పి పొడుచుచున్నది.

తోడి—రూపకం

మరిగిన నీకేకాక మాకేలరా
తెరమఱగింతే నీవు తీసివేయనేలరా || పల్లవి ||

ఆడకురా నాముందర ఆకెగుణములు సారె
గోడ గడుగ నసలే కుప్పవడీని
వోడక నీ కితవై తే వుట్టి గట్టు కుందు గాని
సూడు బాటుతో బలాలు చూపి చెప్పనేలరా || మరి ||

ఎంచకురా ఆకెపొందు యెక్కుడుగా నాయెదుట
యెంచబోతే మంచము కిందింతా నయ్యే
కంచముపొత్తు గలిగితే కలవెల్లా నితవుగా —
నించుకా జలిలేకున్నా నెడగాయనేలరా || మరి ||

కప్పకురా ఆకె చీర గట్టుకొంటి వదె నీవు
వుప్పాలికి యినుమడొ నొద్దికై తేను
యిప్పుడె శ్రీవేంకటేశ యిటునన్ను గూడితివి
దప్పికి నీరే కాక తగనీ నెయ్యేలరా || మరి ||

ప. - ప ప ద ప మా || ద ప ప మ గ గ రీ సా ||
- మ రి గి న నీ || కే - - - కా - - క ||

సా - ని ధ ని ధ ని || సా - - - - ||
మా - - కే - - ల || రా - - - - ||

- గ మా ద మ - ద ని || సా రీ స నీ సా ||
- తె ర మ ఱ గిం - || తే నీ - - వు ||

- ప ద సీ ద ని స ని ద మ || గ మ ద మ గ రి సా స రి ||
- తీ - సి వే - - - య - || నే - - - ల - రా - - ||

గ మ ప ప ద ప మా || ద ప ప మ గ గ రీ సా ||
- - మ ర గి న నీ || కే - - - కా - - క ||

చ. - ద ద ద ప ద నీ || ద ని స ని ద మ గ మ ||
- ఆ ధ కు రా - - || నా - - - ము - ద ర ||

- స రి గ మ పా ద ప ప మ || గా గ రి రీ సా ||
- ఆ - కె గు ణ - - ము - || లు సా - - రె ||

- స రి గ మ ప ద ప || మ మ గ మా మా ||
- గో - డ గ డు గ - || న స - లే - ||

- మ ప ద ని స ని ద మా || పా - - - - ||
- కు ప్ప - వ - డి - - || ని - - - - ||

- గ మ ద మ ద || ని ద నీ సా ||
- వో డ క నీ - || కి త వై లే ||

- స రి గ రి ని స రి స ద ని || స ని ద ప ద ని సా స ||
- వు - ట్టి - గ - - - ట్టు - || కుం - - - దు - గా ని ||

- స రి గా మ || గా ప మ గ గ రి స ||
- సూ డు బం టు || తో బ - లా - - లు ||

- ద ని సా స రి స ని ద ప || ద ప ప మ గ గ రి స స రి ||
- చూ - - పి - చె - - ప్ప || నే - - - - - - ల ర - - ||

గ మ ప ప ద ప మా || ద ప ప మ గ గ రి సా ||
- - మ ర గి న నీ || కే - - - కా - - క ||

అవతారిక :

ఇందు నాయిక ముగ్ధ. ఆమెను గురించి 'నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు నెలత మనసులో నిండు వలపున్నది. కన్నులలో తరి తీపులున్నవి. పెదవులపై చిరునవ్వులున్నవి. ఆమె మాటలయందు అసలెన్నో యున్నవి. ఆమె సిసొత్తై యున్నది. ఈమెను గురించి నీకేమి చెప్పరుము? మా అలమేలుమంగను అనుగ్రహించి ఏలుకొనవయ్యా !' అని చెలులు స్వామికి నివేదించుచున్నారు.

రాగ లక్షణము :

సామవరాళి ప్రాచీన రాగము. ఇది ఇప్పటి వాడుక ప్రకారము శివ మేళకర్తయగు గానమూర్తి జన్యము. స రి మ ప ద ని స | స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే ఎంతో ప్రచారమునందున్న యీ రాగము తన పేరునందే ఇముడ్చుకొన్నవరాళి స్వరూపమును 'ప మ గా' అనునప్పుడు 'స రి గా' అనునప్పుడు చూపించుకొను చున్నది. ఇంత అందమైన రాగమునందు ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకకుండుట చిత్రముగనే యున్నది.

సామవరాళి—రూపకం

ఏమని విన్నవించేము యిట్టె కనుగొనవయ్యా
మోమున జేతులలోన మొక్కులున్నవి || పల్లవి ||

నెలత మనసులోన నిండువలపులున్నవి
నెలవి నవ్వులలోన సిగ్గు లున్నవి
తలిదు మోవి మీద తరి తీపులున్నవి
కలువ కన్నులలోన కాంక్షలున్నవి || ఏమని ||

అంగన మాటలలోన నడియాస లున్నవి
రంగగు చన్నులపై కరగు లున్నవి
అంగపు సేవలలో ప్రియములెల్లా నున్నవి
సింగారంపు గొప్పమీద సేసలున్నవి || ఏమని ||

కప్పి యలమేలుమంగ కొగిట నీ మేనున్నది
చిప్పిల నెక్కులమీద చిహ్నాలున్నవి
యిప్పుడె శ్రీ వేంకటేశ యిద్దరును గూడితిరి
నెప్పున నీకె వేల నీవుంగర మున్నది || ఏమని ||

కృం : 25-93

ప. పా ద ప మ మ || ప మ గా గ రి రీ సా ||
ఏ మ ని వి న్న || విం - - చే - - ము ||

స రి రి స స ని స ఁ || మ మ పా ద ప ప మ ||
ఇ - ట్టే - - - క ను || గొ న వ య్యా - - - ||

ప ద స స నీ || ద ప ద ప ప మ పా ||
మో - ము న చే || తు ల లో - - - నా ||

ప ద ప మ మ మ గ గ || గ రి రీ సా - రి మా ||
మొ - - క్కు లు - - న్న || వి - - - - - - - || || ఏమని ||

చ. రి మ ప ప ద ద || ద ప పా ప మ గా రి స ||
నె ల త మ న సు || లో - - న - నిం దు - ||

స ని ధ ఫ ధ సా రి || మా - - - - ||
వ - ల - పు లు న్న || వి - - - - ||

స రి మా పా || ద ప ప మ పా - ద సా ||
సె ల వి న || వ్వు - ల - లో - - న ||

స ని ప ద ద ప ప మ ప ద || పా - - - - ||
ని - - గ్గు లు - - - న్న - || వి - - - - ||

ప ద స స రి మ మ || మ గ గా రి స ||
త లి రు మో - - వి || మీ - ద త రి ||

స ని ప ద ద ప ప మ ప ద || సా - - - - ||
తీ - - పు లు - - - న్న - || వి - - - - ||

స రి గా గ రి రీ || స ని ద ప దా ||
క లు వా క - - || న్ను ల లో - నా ||

ద ప మ మ ప మ గ గ || గ రి రీ ప రి స రి మా ||
కాం - - ఈ లు - - న్న || వి - - - - - - - || || ఏమని ||

అవతారిక :

ఇందలి నాయిక విరహోత్కంఠిత. శ్రీవేంకటేశ్వరునకు, తన విరహమును చెప్పుమని చెలిక త్తెను వేడుకొనుచున్నది. చెక్కిట చేయిచేర్చి నాథుని మక్కువలు తలచి తలచి నిట్టూర్చుచు సాత్విక భావములతో నిద్దుర లేక తానెట్లు పతిరాకకై వేచియున్నదో చెప్పుకొను చున్నది.

రాగ లక్షణము :

భూపాళ రాగము ప్రాచీనర క్తి రాగములలో నొకటి. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 8వమేళమగు వానుమత్తోడి జన్యము. స రి గ ప ద స | స ద వ గ రి స అనునవి ఆరోహణావ రోహణములు. దీనిని కొందరు మాయామాళవగౌళ జన్యముగా పాడుచుండుటయు కలదు. కాని రేవగు ప్తి, బౌళి మున్నగు రాగములు 15వ మేళ జన్యములుగా వాడుకయందుండుటవలన అట్లే పాడినచో భూపాళకు ప్రత్యేకించబడిన రాగస్వరూపము ఏర్పడదు. దీనిని లక్షణకారు లందరూ 8వ మేళజన్యమనియే చెప్పియున్నారు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు అచ్చటచ్చట కానవచ్చుచున్నవి. సంప్రదాయము నెరిగిన విద్వాంసులు తోడి జన్యముగానే పాడుచున్నారు.

భూపాళం—త్రిపుట

ఏమని విన్నవించేనే యిక దనతో నేను
నేమాన వచ్చెగా నన్ను జిత్తగింపు మనవే || పల్లవి ||

మక్కువ దనపై నా మతి తలపోతలకు
చెక్కుపై నిడుకొన్న నాచెయ్యే సాక్షి
అక్కరతో విరహపు టసు రుసురులకును
ముక్కున బెట్టిన నా ముత్తెమే సాక్షి || ఏమని||

తన్ను బాసి నిద్రలేక తగవేగించి నందుకు
కన్నుల నుండిన యట్టి కాటుకే సాక్షి
వున్నతపు గోరికల నుమ్మగిలినందుకు
పన్నిటి చెమటల పయ్యదే సాక్షి || ఏమని ||

నిబ్బరపు బరపుపై నే బొరలాడినందుకు
గుబ్బల గంధపు బేంట్లగురు (తు) లే సాక్షి
పబ్బి యలమేల్మంగపతి (శ్రీ) వేంకటేశుడు
అబ్బురాన నన్నుగూడే యానందమే సాక్షి || ఏమని ||

శృం: 24-277

ప. - - స రి | గా పా ద ప || గ ప ద ప | గా గ రి రీ ||
- - ఏ - | మ ని - - || విన్న - - | విం చే - - ||

సా ఫ ధ | స స రి గా || గ రి రి గ | గ రి రీ సా ||
నే ఇక | త - - న || తో - - - | నే - - ను ||

సా స రి | గా పా || గ పా - ద | సా దా ||
- నే - | మా న || వ చ్చె - - | గా న ||

పా గ | పా ద ప గ ప దా || ద ప పా - గ | గ రి రీ సా ||
న్ను చి | త్త - - - - గిం || పు - - - - | మ - న వే ||

సా స రి | గా పా ద ప ||
- ఏ - | మ ని ల - ||

చ. - - గ | గా గ రి రీ || స రి గా - ప | గా గ రి రీ ||
- - మ | క్కు వ - - || త న - - - | పై నా ల - ||

సా ఫ ధ | సా స రి గా || పా ద ప గా | గ రి రీ సా ||
- మ ది | త - - ల || పో - - - | త - ల కు ||

సా గ | పా - ద సా || రిం సం రిం గాం - | గ రిం రీం సా ||
- చె క్కు - - పై || ని - - డు - | కో - - న్న ||

దా గ | పా - ద సా || పా ద ప గా | గ రి రీ సా ||
నా చె | య్యే - - - || సా - - - | - - - శీ ||

- - ప | పా ద ప గ పా - ద || సా - | రి గ గ రి రీ ||
- - అ | క్ష - - - ర - - || తో - | వి ర హా - - ||

సా స రి | గా - ప గా - రి || రి రి గా - ప | గా - రి రి స ||
పు టు సు | రు - - సు - - || రు - ల - - | కు - - ను - ||

సా ప ద | స రిం గం గ రిం రీ || సా - | సా రిం స ద ప దా ||
- ము - | క్కు - - న - - || బె - | ట్టి - - - - న ||

దా గ | పా - ద సా || పా ద ప గా | గ రి రీ సా ||
నా ము | త్తె - - మే || సా - - - | - - - శీ ||

అవతారిక :

శ్రీ వైష్ణవులు ధనుర్మాసమునందు వేకువజామునే మేల్కొని, నిత్యవిధులను ముగించుకొని, భగవన్నామమును కీర్తనలుగా పాడుకొని, నగర సంకీర్తనమును చేయుట, తదుపరి ఆలయమునకు వేంచేసి స్వామి సన్నిధిని పూజా విధులు నిర్వర్తించుకొని, ప్రసాదములు స్వీకరించి నిష్ఠతో ధనుర్మాసములు గడుపుచుండుట వాడుక. ఇట్టి వాడుకను పాటించి, స్వామి సేవలను చేసుకొని తరించుడని హరిభక్తులను అయ్యవారు హెచ్చరించుచున్నారు.

భూపాళం—చాపు

ముదమలర కాలముల మీరిటు మోసపోక
హృదయ మలర భజింపరో మీ
రిటు ధనుర్మాసముల విధులన్ || పల్లవి ||

వేగ నాలుగు ఘడియ లనగా
వేద వేద్యులు లేచి సరగున
నాగమో క్త విధులను తమ దేహాను గుణములుగా
వేగమున సంధ్యాదులొగి గా
వించి విమలాంభోధి శయనుని
కాగుగా బూజించరో యెడ
పక ధనుర్మాసముల విధులనె ఘనులు || ముద మలర ||

పరగు చీనాంబరములను నతి
పరిమళమ్ముల బుష్పముల కడు
వెరవుగా వేంకటపతి (కినై) వేద్య సంగతుల
అరుదుగా ధూపముల బరు దీ
పాదులను తాంబూల విధులను
పరగ బూజింపుడు సమస్త
ప్రభు ధనుర్మాసమున విధులన్ ఘనులు || ముద మలర ||

ప. స రి గ | గ ప పా || ప ప ద | ప ద ద ద || ప గ ప | ప ద దా ||
ము ద మ | ల ర కా || ల ము ల | మీ - రి టు || మో - స | పో - క ||

స స రి | గ గ రి రి || సా స | స ద దా ||
హృ ద య | మ ల ర భ || జిం ప | రో - మి ||

ప ప ద | ద ప ప గ || గ గ రి | గ రి సా ||
రి టు ధ | ను - ర్మా - || స ము ల | వి ధు లన్ || || ముదమలర ||

చ. పా ద | ద ప ప గ || గ ప ప | ప ద దా ||
వే గ | నా - లు గు || ఘ డి య | ల న గా ||

పా ద | ద ప ప గ || గా రి | రి స స స ||
వే ద | వే - ద్యు లు || లే చి | స ర గు న ||

స ధ ధ | ధ స స స || సా రి | గా గా ||
ఆ - గ | మో - క్ష వి || ధు ల ను | త మ దే ||

రి స రి | రి గ గ గ || గా గ | పా ప ప ||
మో - ను | గు ణ ము లు || గా - | వే గ ము ||

ప ద ప | ప గ గ రి || గా గ | పా - - ||
న సం - | ధ్యా - దు లో || గి - | గా - - ||

ద ప ప | ద ప ప ద || ద స స | స స స రి ||
విం - చి | వి మ లాం - || భో - ధి | శ య ను ని ||

సా రి | రి గ గ రి || గ రి గ | రి స స స ||
భా గు | గా - పూ - || జిం - చ | రో - యె డ ||

స ద ద | ద ప ప గ || గ గ రి | రి రి గ రి ||
ప క్ష ధ | ను - ర్మా - || స ము ల | వి ధు ల నె ||

రి సా | - - - - ||
ఘ నుల్ | - - - - ||

|| ముదమలర ||

అవతారిక :

'అజ్ఞానము వంటి తిమిరము అలము కొనియున్నది. భోగిశయనమున యోగనిద్ర బోవుచున్నట్లున్న ఓ స్వామీ! కన్నులు తెరచి సూర్యచంద్రాదులను వెలయింప జేయుము. నీ శుభదృష్టి సోకినచో అజ్ఞాన తిమిరములు తొలగి, జ్ఞానభాస్కరుని తేజస్సులు భక్తుల హృదయముల యందు విరియగలవు,' అని అయ్యవారు స్వామిని మేల్కొలుపుచున్నారు.

భూపాళం—ఆది

భోగి శయనమున బుసకొట్టెడిని
యోగనిద్ర పాయును మేల్కొనవే || పల్లవి ||

కన్నులు దెఱవక కమల బాంధవుడు
వెన్నెల రేడును వెలయరిదే
అన్నువ మలసే నరుణోదయ మిదే
మిన్నక నీ విటు మేలుకొనవే || భోగి ||

తెల్లని కన్నులు దెరవక విరియగ
నొల్లక జలజము లున్నవివే
కల్లనిదుర నిను గవియగ నియ్యక
మెల్లనాయ నిటు మేలుకొనవే || భోగి ||

తెరవగు రెప్పల దెల్ల వాఅవలె
తెఱవక చీకటి దీరదిదే
తెఱగు వేంకటాధిప నీవెఱుగుదు
మెఱుగులు చల్లుచు మేలుకొనవే || భోగి ||

ఫ : 6-81

ప. సా రి గ గ రి రి స | స ధ ధ ధ | స స సా ||
భో గి శ య న ము న | ము స కో - | ల్పె డి నీ ||

స రి గ ప ప ప దా | ద ద పా | గ రి గా ||
యో - గ ని - ద్ర పా | యు ను మే | ల్కొ న వే || భోగి ||

చ. ప ప ద ద ద ప ప గ | గ ప ప ప | ద ద ద ద ||
క - న్ను ల దె అ వ క | క ము ల ఖాం | - ధ వు డు ||

గ ప ప ద ద స ద ద | ప గ ప ద | పా - - ||
వె - న్నె ల రే - డు ను | వె ల య రి | దే - - ||

పా ద ద స స రిం రిం | స స రిం రిం | గ గ రిం రిం ||
అ న్ను వ ము ల సే - | న రు ణో - | ద య మి దె ||

స స రిం రిం స స ద ద | ప గ ప ప | దా - - ||
మి - న్న క నీ - వి టు | మే - ల్కొ న | వే - - ||

పా గా రి గ రి రి | పా రి | గా - - ||
- - - - - - | మే ల్కొ న | వే - - ||

రి స స ధా రి | సా - - | - - - - ||
మే ల్కొ న వే - | - - - | - - - - || భోగి ||

అవతారిక :

ఇందలి నాయిక ముగ్ధ. నాయకుని వలపు చేతలకు కరగుచు, ఆనందించుచు "నీకు సతినౌటకు తగిన దాననా, నావద్దకు నీవు వచ్చి నన్ను లాలించి, విడెమిచ్చి సరసము లాడినచో కాదనగలనా ? కాని నా అంతస్థు నాకు తెలిసినదే. నాతో సరసనుండి నీవు రాకున్న నిన్ను రప్పించుకొని ఆనందించగలంతటి దాననా ? నాకు చనవిచ్చి ఏలితివి. అంతేచాలు" అని గోముగా తన నాయకుని తనయందు ప్రేమ రెట్టింపగునట్లు తన తక్కువతనమును చెప్పుకొను చున్నది.

రాగ లక్షణము :

ధన్యాసి ప్రాచీన రాగము. ఇప్పటి పద్ధతి ప్రకారము ఇది 8వ మేళకర్తయగు తోడి జన్యము. స గ మ ప ని స | స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు పూర్వుల రచనలు, భక్తిరస ప్రధానములగు కీర్తనలు ఈ రాగమునందెక్కువ కలవు.

ధన్యాసి—రూపకం

నీవు మన్నించగా నే నింతయితి గాక
కావరించి నీతో నవ్వగలనా నేను || పల్లవి ||

ఘనుడ వీడె మియ్యగా కాదన రాదు గాని
చెనకి నీ సొమ్ములంట చెల్లునా నాకు
చనవిచ్చి మాటాడగా జాలు ననరాదు గాని
తనర నీతో నేకతాల దాననా || నీవు ||

వరుస నీవు రాగా వద్దనగా రాదు గాని
తర మెరిగి రప్పించ దగునా నాకు
వారసి చేయి వేయగా నోప ననరాదు గాని
సరి నింత దీనసపు సతినా నేను || నీవు ||

నీవు కొంగిట గూడగా నేమనరాదుగాని
యీవేళ మందెమేళా వెమ్మెలా నాకు
శ్రీ వేంకటేశ నీవు సేసినట్టే సేయుగాని
చేవదేర మెచ్చి సంతసించకుండగలనా || నీవు ||

శృం : 28 109

ప స గ మా పా || పని సస సని ద పా || గ మ ప ని ద ప ||
నీవు మ న్ని || చ - - గా - - - నే || - - ని - త యి ||

ప మ గా ప మ గ రి సా || స స మా మా || మ ప ప ప మ గ మా ||
తి - - గా - - - క || కా వ రిం చి || నీ - తో - - - - ||

గ మ ప ప ని స ని ద || పా - మ పా - - ||
న వ్వ గ ల నా - - - || నే - - ను - - || నీవు ||

చ. ప ని నీ ని ని || నిరిం స ని ద పా || మ గ ప మ ని ప ||
ఘ ను డ వి డె || మి - య్య గా - - || కా - ద న రా - ||

ప మ గా ప మ గ రి సా || ప ని సా నీ || స మ మా ప మ గ గా ||
దు - - గా - - - ని || చె న కి నీ || సొ మ్ము లం - - - ట ||

గ మ పా ని స ని ద || పా - - - - || ప ని నీ నీ ||
చె ల్లు నా నా - - - || కు - - - - || చ న వి చ్చి ||

నీ రిం స ని ద ప మ || ప ని సా సా || సా రిం ని సా సా ||
మా - - టా - డ గా || జా లు న న || రా దు - గా ని ||

ప ని స మ గ గ రి ‖ రి స రి ని సా ‖ ప ని సా రి స స ని స ని ‖
త న ర ని - ని - ‖ తో - నే - క ‖ శా - ల - - డా - - - ‖

ని ప ని వ వ మ ప మ గా ‖
న - - - నా - - - - ‖ నీవు ‖

అవతారిక :

ఇందలి నాయిక ఖండిత, జాణ. ఈమె నాయకుని చేష్టలకు వెరగు పడుచున్నట్లు నటించుచు వ్యంగ్యముగా ఎకసెక్కెము లాడుచున్నది. "నీవు వెరగుపడుచున్నావు, బెదరు చున్నావు, తలవంచుకొను చున్నావు, తడబడు చున్నావు, కూటములయందు గొంకుచున్నావు. నిన్ను నేనై తే ఏమియు నన లేదు. నీ గుట్టు మట్టులు తెలుసుకొనుటకు రాలేదు. నీ మేనియందలి గురుతులను గమనించనూ లేదు. నిన్ను పల్లెత్తుమాట అనలేదు. ఏల యిట్లుంటివి? నిజమునకు నీ చేతలు ఒకనాటికి తమంతతాముగానే వెల్లడికాగలవు సుమీ! అని అనుచున్నది.

ధన్యాసి—రూపకం

నేనై తే నేమీ నెరగ నీకు నీవే బెరరేవు
తానే బయట బడేని తగని నీ చేతలు ॥ పల్లవి ॥

కొండవంటి దొర నిన్ను గోరి వెంగె మాడుదునా
దుండగము నీకు నీకే తోచీ గాకా
అండకువచ్చి నీ గుట్టు అరయగ వచ్చితినా
వుండుండి నీకు నీవే వులికేవు గాక ॥ నేనై తే ॥

నడుమను నిన్నుజూచి నవ్వులు నవ్వితినా
వడి నీకు నీవే తలవంచేవు గాక
వెడ నీమేని చేతలు వెదకి చూచితినా
తడవి కప్పుక నీవే దాచేవు గాక ॥ నేనై తే ॥

నీవు గాగిలించుకోగా నేరము లెంచితినా
భావించ నీవే సిగ్గువడేవు గాక
యీవేళ శ్రీ వేంకటేశ యిట్టె నన్ను గూడితివి
కోవిదుడవై రతిగొంకేవు గాకా ॥ నేనై తే ॥

కృం : 17—193

ప. - గ మ పా పా || ని స ని ద ప ప మ గ రి స ||
- నే - నై తే || నే - మీ - - నె - ర - గ ||

- స గ రి స రి ని స || ని ధ ఫ నీ సా ||
- ని - కు నీ - - వే || బె - ద రే వు ||

- గ మ ప ప ని ద ప || ప ని స గ రీ స గ రి స ||
- ఆ - నె బై - - ట || బ - డీ - ని - - - - ||

ప ని స రి ని స ప ని మ ప గ మ || ప ని స ని ద ప మ గ రి స ||
త - గ - ని - నీ - - - - - || చే - - - - - త - లు - || నేనై తే ||

చ. - ప ద ప మా మ || గ మా - గ మ ||
- కొం - డ వం - టి || దొ ర - ని న్ను ||

- స గ మా ప ని ద ప మ గ || రి స స రి నీ సా ||
- కో - రి వెం - - - గె - || మా - డు - దు నా ||

- ఫ నీ స స మా || మా ప ప మ గా ||
- దుం - డ గ ము || నీ కు నీ - కే ||

- గ మ పా ని స ని ద || పా - - - - ||
- తో - చి గా - - - || కా - - - - ||

- ప రి సా ని రి స || ని ద పా ప మ గ మ మ ||
- అం - డ కు వ - || చ్చి - - ని - - గు ట్టు ||

గ మ ప ని స రి ని స || ని ద పా ని సా ||
అ ర య గ - వ - - - || చ్చి - - తి నా ||

- ప ని సా గా || ప మ గ రి సా రి ని సా ॥
- వుం - డుం డి || నీ - కు ను నీ వ - వే ॥

- ప ని స గ రి స ని ద పా ॥ పా ని ప ప మ మా ప మ మ గ గ రి సా ॥
- వు లి కే - - - వు - - ॥ గా - - - - - - - - - క - - ॥

- గ మ పా పా || ని స ని ద ప ప మ గ రి స ||
- నే - నై తే || నే - మీ - - నె - ర - గ ||

T. T. D. GIFT BOOK

అవతారిక :

ఏక క్రమ పద్ధతిలో వారు వీరను విచక్షణలేనిదై, పూర్వకర్మ సంగ్రహమైన ఫలము సుఖ దుఃఖములను కలిగించుచున్నది. ఇందుకు నీవే యుదాహరణమవు. ప్రాణులను సంసార బంధములయందు బంధించి త్రిప్పటలు పెట్టుచు, నాటకమాడించుచున్న నీకు, ఒక భామను యురముపై పెట్టి కట్టి, దేవుడవని కూడ తలపక, మారుకు మారు తీర్చుకున్నా రెవరో! సృష్టి యందలి జీవులను సంసార సాగరమున ముంచి ముంచి అలయించు చున్న నీపై పగ దీర్చుకొనుట కెవరో, ఆది దేవుడవనియైన తలపక, నిన్నే సముద్రమునందు పండుకొనబెట్టిరి. జీవనోపాయములకు కొండలు కోనలు త్రిప్పి జీవులను కష్టపెట్టుచున్న నిన్ను ఏడు కొండలపై నిలుపుకొన్నారు. "నేనుండను" అని నీవనుటకు వీలులేదు కదా! ఓ కొండలరాయా! "చేసుకున్న వారికి చేసుకున్నంత" అనునది యెప్పటికిని సత్యము సుమా అనుచున్నారు అయ్యవారు.

ధన్యాసి—రుంపె

సామాన్యమా పూర్వ సంగ్రహంబగు ఫలము
నేమమున బెనగొనియె నేడు నీవకక ॥పల్లవి॥

జగతి ప్రాణులకెల్ల సంసార బంధంబు
తగుల బంధించు దురితంపు గర్మమున
మగుడ మారుకుమారు మగువ నీ వురముపై
తెగి కట్టి రెవ్వరో దేవుండ వనక ॥ సామాన్యమా ॥

పనిలేక జీవులను భవసాగరంబులో
మునుగ లేవగ జేయు మోహ దోషమున
పనిపూని జలధిలో బండబెట్టిరి నిన్ను
వెన కెవ్వరో మొదలి వేలుపనక ॥ సామాన్యమా ॥

ఉండనీయక జీవనోపాయమున మమ్మి
కొండలను గొబలతిగొని త్రిప్పు ఫలము
కొండలను నెలకొన్న కోనేటి పతివనగ
నుండవలనెను నీకు నోపలే ననక ॥ సామాన్యమా ॥

ప. సా గా మ । పా పా మ ॥ ప ని స సా । స ని స ని ద ప మ ॥
సా మా న్య । మా పూ ర్వ ॥ సం - గ్ర హం । బ - గు - ఫ ల ము ॥

1. ప ని స స స । స ని స ని ద ప మ ॥ గ మ ప ప మ । గ రి సా - ॥
నే - మ ము న । బె - న - గొ ని యె ॥ నే - డు నీ - । వ న క - ॥

2. ప ని స గ రి స ని । ద ప గ మ ప ని స ॥ ప ని స రి స ని ద ప ప మ । గ గ రి సా - ॥
నే - - - మ ము న । బె న గొ - ని - యె ॥ నే - - - డు - నీ - - - । వ - న క - ॥

॥ సామాన్యమా ॥

చ. స గ మ పా । ప ప పా మ ॥ గ మ పా మ । గా రి స స ॥
జ గ తి ప్రా । ణు ల కె ల్ల ॥ సం - సా ర । బం ధం - బు ॥

స గ మ మా । మా ప మ గ ॥ స గ మ పా । ని స ని ద పా - ॥
త గు ల బం । ధిం చు దు రి ॥ తం - పు క । ర్మ - ము - న - ॥

మ గ మ పా । ని ని ని ద ప ॥ ప ని స సా । స రి ని సా ॥
మ గు డ మా । రు కు మా - రు ॥ మ గు వ నీ । పు ర ము పై ॥

వ ని స సా । స ని స ని ద ప మ ॥ మ ప మ గ రి । సా - - - ॥
తె గి క ట్టి । రె - - - వ్వ రో - ॥ దే వు డ వ న । క - - - ॥

॥ సామాన్యమా ॥

అవతారిక :

శ్రీ వేంకటేశ్వరునకు జరిపెడి సేవలు, నిత్యోత్సవములు అలంకారములు మొదలగు వైభవములను ఇందు అయ్యవారు వర్ణించుచున్నారు.

ధన్యాసి — ఆది

సందడి విడువుము సాసముఖా
మందర ధరునకు మజ్జనవేళా || పల్లవి ||

అమరాధిపులిడు డాలపట్టముల
కమలజ పట్టుము కాళాంజి
జమళి చామరలు చంద్రుడ సూర్యుడ
అమర నిడుడు పరమాత్మునకు || సందడి ||

అణిమాది సిరుల నలరెడు శేషుడ
మణిపాదుక లిడుమతి చెలగా
ప్రణతింపు కడసి భారతిరమణ
గుణాధిపు మరుగురు బలుమరును || సందడి ||

వేదఘోషణము విడువక సేయుడు
ఆదిమునులు నిత్యాధికులు
శ్రీదేవు డగు శ్రీవేంకటపతి
ఆదరమున సిరులందీ వాడె || సందడి ||

అ : 5—12

ప. గా మ మ ప ప ని ని । సా రిం ని । సా - - ॥
సం ద డి వి డు వు ము । సా స ము । ఖా - - ॥
నీ స స రిం స స ని । ద ప ప మ । గ రి సా ॥
మం ద ర ధ రు న కు । మ - జ్జ న । వే - ళా ॥ ॥ సందడి ॥

చ. ప ని సా స స రిం స । నీ స ని । ద ప ప మ ॥
అ మ రా ధి పు లి డు । డా ల ప । - ట్ట ము ల ॥

ప ని స స సా రీ స । ని ద ప ని । సా - - ॥
క మ ల జ ప ట్టు ము । కా - శిం - । జి - - ॥

ప ని స స మ గ రీ స । స గ రీ స । రీ ని స స ॥
జ మ ళి చా - మ ర లు । చ - ద్రు డ । సూ - ర్యు డ ॥

ప ని స ని స ని స ని ద ప । ప మ గ రి । సా సా ॥
అ మ ర ని డు - డు - ప ర । మా - త్మ న । కు ను ॥ ॥ సంధడి ॥

అవతారిక :

"ఇందు పరిపరి విధముల పరుగిడుపోవు మనసు నుద్దేశించి, "నీవు చంచలమగు స్వభావమును విడిచి, మన్మథుని మాయలయందు చిక్కక, కావడికుండలవంటి వయసు, యౌవనము మొదలగువాని యనుభవములకు పరుగులిడినచో పడి చెడెదవు. సమయముండగనే మేలేదో కీడేదో తెలుసుకొని పున్నమి అమావాస్యల వంటి బ్రతుకులు చూచి సుఖదుఃఖముల అంతస్తుల యందు బడి కొట్టు మిట్టాడకుమీ! పంచేంద్రియములలో బలవత్తరములగు కనులు, చెవులు నిన్ను మోసగించును. సమస్త దేవతాధీశుడైన శ్రీవేంకటేశ్వరుని చింతనజేసి ముక్తి సాధనకు ప్రయత్నించుటయే నీకుచితము సుమీ!" అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

ఆహిరిరాగము అతి ప్రాచీనము. వెంకటమఖి సంప్రదాయమున నారీ రీతిగౌళ జన్యముగాను, భాషాంగముగాను, ప్రతిమధ్యమము తప్ప తక్కిన స్వరములన్నియు పలుకునదిగాను వివరించి యున్నారు. కాని ఇప్పటి బాడుక ప్రకారము వకుళాభరణము జన్యముగా నుండి 'ని ద ని స' అను సందర్భమున చతుశ్రుతి ధైవతమును, 'స గ స' అనునప్పుడు సాధారణ గాంధారమును పలుకుచు భాషాంగముగా యీ రాగము ఒప్పుచున్నది. దీనిని పూర్వాచార్యులు రివ మేళముగా చెప్పి యున్నారు. ఇందలి గమక వరికాదులు గురుముఖమున అభ్యసించి పాడుకొనవలెను. ఇందుగల స్వరములయందు నొక్కు, జారు, కంపితము పలుకు విధము కొంత కష్టసాధ్యము. 'ని ద ని స' అనునప్పుడు మాత్రమే చతుశ్రుతి ధైవతము పలుకును. 'ద ని ద ప' అనునప్పుడు శుద్ధధైవతమే పలుకును. 'స గ మ ప' అను ప్రయోగము తరచు వచ్చును. స గ స ని' అను నప్పుడు సాధారణ గాంధారము ఛాయా మాత్రముగా తోచును.

ఆహిరి — రూపకం

పారకు మీ వో మనసా పంతము విడువకుమీ మనసా
పారిన నీవే బడగయ్యెదవు చేరువ నాడే చెప్పనె మనసా ॥ పల్లవి ॥

చింతించకుమీ శివునివైరిచే చిక్కువడకుమీ వో మనసా
కంతు వారకము వయసు భ్రాయములు కావటికుండలు వో మనసా
యెంతోమేలూ గీడేకాలము ఎప్పుడు నుండదు వో మనసా
సంతరించుకో వానిని మపసున సంతోషముగా వో మనసా ॥ పారకుమీ ॥

ఎన్నికలే తలపోయకుమీ యేమరకుండుమి వో మనసా
కన్న విన్న వారిలో నెప్పుడూ కాకుపడకుమీ వో మనసా
పున్నమ మాసము పుడమిలో బదుకులు పోయివచ్చేవి వో మనసా
మిన్నో నేలని మన్న దినములో మీదు చూడకుమి వో మనసా ॥ పారకుమీ ॥

కన్నుల సంగాతము పేయకుమీ కళవళించకుమి వో మనసా
వన్నెలమాటల చెవుల బెట్టక వాసి విడువకు మి వో మనసా
మున్నిటి సురలు బ్రహ్మాదులకైనను ముక్తిసాధనము వోమనసా
వెన్నుని వేంకటగిరిపతి దలచుము వేసారకుమీ వో మనసా ॥ పారకుమీ ॥

అ : 11–59

ప. పా ద ని సా ।। స ని ద ప ప మ ।। మ గ మ ప ద ని ।।
పా ర కు మీ ।। ఓ - మ న సా - ।। పం - త ము వి డు ।।

ద ప ప మ గ స ।। రి స్ సా - - ।। స గ మ మ మ గ ।।
వ కు మీ - - - ।। మ న సా - - ।। పా - రి న నీ - ।।

గ మ ప ప పా ।। ద ని ద ప పా ।। ని ద ని ని సా ।।
వే - ప డ గ ।। య్యె ద వు - - ।। చే - రు వ నా ।।

రీ స స ని ని ప ।। ద ప పా - - ।।
డే - వె - ప్ప నె ।। మ న సా - - ।। ॥ పారకుమీ ॥

చ. మా మా మ మ ।। మ గ మ గ స రి ।। సా ని సా - ।।
చిం తిం చ కు ।। మీ - - శి వు ని ।। వై రి చే - ।।

సా మ మ గ మ ।। పా ద ని ద ప ।। పా - - - - ।।
చి క్కు వ డ కు ।। ఓ మ న సా - ।। - - - - - ।।

ద ని స సా స ।। స స రీ స స ని ।। ద ని స స స ని ॥
కం - తు వా ర ।। క ము వ య్య సు - ।। బ్రా - య ము ల్లు - ॥

స మ గ స రి స ॥ స ని ద ని స స ॥ సా - - - - ॥
కా - వ డి కుం - ॥ డ లు ఓ - మ న ॥ సా - - - - ॥

సా రి సా ని ॥ ని ద ని ద ప మ ॥ ప ద ని సా స ॥
ఎం త మే లు ॥ గీ - డే - కా - ॥ ల - - ము - ॥

ని ని ద ద ని ॥ స రి స ని ద ప ॥ పా - - - - ॥
యె ప్పు డు నుం - ॥ డ దు ఓ - మ న ॥ సా - - - - ॥

ప ద ని సా స ॥ స ని ద ప ప మ ॥ గ మ ప ప ద ని ॥
సం - త రిం చు ॥ కో - వా - ని ని ॥ మ న సు న సం - ॥

ద వ ప మ గ మ ॥ గ స రి స గ మ ॥ పా - - - - ॥
తో - ష ము గా - ॥ ఓ - - - మ న ॥ సా - - - - ॥ ॥ పారకుమీ ॥

అవతారిక :

సంసారము నందలి ఆకర్షణలు ముసిడిపండు వంటివని తెలుసుకొనలేక ప్రాణులు వ్యామోహమున పడి పడి వదలలేక, వదిలించుకొనలేక బాధపడుచుండును. పాములవంటివగు భావములతో బంధింపబడి వానితో చెలగాటము లాడుచు నిట్టూర్చు చుండును. తేనె పూసిన కత్తులను నాకుచు, జనులు వెత నొందుదురేగాని, వేంకటపతిని ఆశ్రయించి ఆ దేవుని కృపా కటాక్షములను పొందలేరు గదా!' అని అయ్యవారు ఈ కీర్తనమున చెప్పుచున్నారు.

ఆహిరి—ఆది

మాయలకగపడి మతి చెడి ప్రాణులు
రోయదలచియును రోయగలేరు ॥ పల్లవి ॥

మిస మిస మెరువగ మెల్లన చేరిరి
ముసిడి మాని ఫలములు చూచి
రసమని సంసారపు బాలకు లిదె
విసిగి చేదుగని విరుగగ లేరు ॥ మాయల ॥

బలువిష మొలికెడి పాము బట్టుకొని
అలరుచు నలుగడ నాడేరు
పొలసి యాస లూర్పులు నిగుడించగ
తెనిసియు నింకా దెలియగ లేరు ॥ మాయల ॥

తేనెదెచ్చి కత్తికి దార బెట్టి (న)
నానావిధముల నాకేరు
దీనత లణపెడి తిరు వేంకటపతి
చేని పంటలకు జెయి చాచలేరు ॥ మాయల ॥

ప. పా ద ని స స స ని | ద ని స ని | ని ప ద వ ||
మా య ల క గ ప డి | మ తి చె డి | ప్రా - ణు లు ||

మ గ మ ప ద ని ద ప | ప మ గ మ | గ స రి స ||
రో - య ద ల చి యు ను | రో - య గ | లే - రు - || || మాయల ||

చ. ప ప ద ప ప మ మ గ | మ గ మ గ | గ స రి స ||
మి స మి స మె రు వ గ | మె - ల్ల న | చే - రి రి ||

స గ మ పా ప ప ద | ని ప ద ప | పా - - ||
ము ని డి మా ని ఫ ల | ము లు చూ - | చి - - ||

ద ప ద ని సా సా | ద ని స రీ | స స స ని ||
ర స మ ని సం సా | ర పు బా - | ల కు ల్లి దె ||

ని ని స ని ప ద ప మ | మ గ మ ప | ద ని ద ప ||
వి సి గి చే - దు గ ని | వి రు గ గ | లే - రు - || || మాయల ||

అవతారిక :

బుద్ధి చంచలమైన దైనను భగవంతుడగు (శ్రీ) వేంకటేశ్వరునియందు లగ్నముజేసి యుంచుట వలన కర్మములు తొలగి, ముక్తిని సాధింపవచ్చును. ఇట్లు సాధించుట పరమ సుఖమగు బంధమోక్షమని పెద్దలవాక్కు. ఇట్లని తెలిసియు పాపముల పొంతకు పరుగులిడి కష్టములను కొని తెచ్చుకొని కడకు మంట గలసి పోయెడి కాయమును నమ్మి వారి దలంపక గాలికి పోయెడి పాటును పూర్వకర్మఫలమని పొందుచుండెడి జీవుల నుద్దేశించి, తరించుటకు మార్గమును తలంచి చరించు డని అయ్యవారు చెప్పుచున్నారు.

ఆహిరి—రుంపె

ఎన్నాళ్ళదాక దానిట్టె వుండుట బుద్ధి
కన్నపోవుట పూర్వకర్మ శేషం ॥ పల్లవి ॥

కలకాలమెల్ల దుఃఖమె కాగ ప్రాణికిని
వలదా సుఖము కొంత వడియైనను
కలుష బుద్ధుల బ్రజ్ఞగలదింతయును మంట
గలసి పోవుచె పూర్వకర్మశేషం ॥ ఎన్నాళ్ళ ॥

జాలి తొల్లియు బడ్డ జాలె నేడును గాక
మేలు వద్దా యేమిపై నను
తాలిమిలో వారి దలచక యెఱుకెల్ల
గాలి బోవుట పూర్వకర్మశేషం ॥ ఎన్నాళ్ళ ॥

తరగని నరక బాధయు నేడును గాక
దరిచేరవలదా యింతటనై నను
తిరువేంకటాద్రిపై దేవుని గొలువక
గరివడే భవమెల్ల కర్మశేషం ॥ ఎన్నాళ్ళ ॥

ప. పా చా ప | పా ప ప మ || గా మ గ స | రి స సా ని ||
ఎ న్నా ళ్ల | దా క దా - || ని క్షే నుం - | డు ట బు ద్ధి ||

స స గ గ మ | ప ప పా మ || పా ద ని ప | ద ప పా - ||
క - న్న పో - | వు ట పూ ర్వ || క ర్మ శే - | షం - - - || || ఎ న్నా ళ్ల ||

చ. ద ని సా స | సా రీ స ని || ద ని సా స | సా రీ స ని ||
క ల కా ల | మె ల్ల దుఃఖ - || మె కా గ | ప్రా ణి కి ని ||

ద ని సా స | స ని ద ప మ || ప మ గా మ | పా - - - ||
వ ల దా సు | ఖ ము కొం - త || వ డి యై న | ను - - - ||

మ గ మ పా | ద ని ద ప మ || మ గ మా ప | ద ని ద ప మ ||
క లు ష బు | ద్ధు ల ప్ర - జ్ఞ || గ ల దిం త | యు ను మం - ట ||

గ మ ప ప మ | గ మ గ స రి || సా గ మా | పా - - - ||
గ ల సి పో - | వు చె పూ - ర్వ || క ర్మ శే | షం - - - || || ఎ న్నా ళ్ల ||

అవతారిక :

ఇందలి నాయిక రూపగర్వితయై నాయకునితో కలహాములు పెంచుకొని వలపునకు లోనైనది. చెలులు మందలించినను వినక, కొయ్యతనమున తెచ్చుకొన్న విరహమునకు వగచుచున్నది. నాయకునితో మేలముల హద్దు మీరకుమని వారుచెప్పినను వినక, వలపులు తెచ్చుకొన్నదీమె' అని అయ్యవారు చెప్పుచున్నారు.

ఆహిరి—రుంపె

కొమ్మ దన ముత్యాలకొంగు జారంగం బగటు
కుమ్మరింపుచుం దెచ్చు కొన్నది వలపు ॥ పల్లవి ॥

ఒయ్యారమున విభుని వోరపుగనుంగొని రెప్ప
ముయ్యనేరక మహాముదిపెమునను
కయ్యపుం గూటమికి కాలుద్రవ్వుచు నెంత
కొయ్యతనమునం దెచ్చుకొన్నది వలపు ॥ కొమ్మ ॥

పై పై నె ఆరగింపకుము పన్నీరు గడు
తాపమవునని చెలులు దలంక గానె
తొప్పలియుచుం గెంపు తొలంకు గన్నులకొనల
కోపగింపుచుం దెచ్చుకొన్నది వలపు ॥ కొమ్మ ॥

యెప్పుడునుం బతితోడ నింతేసి మేలములు
వొప్పరని చెలిగోర నొత్తంగానె
యెవ్వుడో తిరువేంకటేశు కౌగిటం గూడి
వొకొప్ప గులుకుచుం దెచ్చుకొన్నది వలపు ॥ కొమ్మ ॥

కృం : శి—459

ప. - ప ద ని ద ప ప మే | గ మ గ స రి స ని స ||
- కొ మ్మ - త - న - | ము - - - త్యా - - - ల ||

- స ప పా పమ గా | మ ప ద ని ద ప ||
-కొం - గు జా - - | ర గ బ - గ టు ||

- ప ద ని సా - ని | ని స ని స ని ప ప ద ప ని ద ప మ ||
- కు - మ్మ రిం - - | పు - - - చు - తె - - - చ్చు - - ||

గ మ ప ద ప మ గ మ గ రి | స గ మా పా ద ప ప మ || గ మ ||
కొ - - - న్న - ది - - - | వ - ల పు - - - - || - - || కొమ్మ||

చ. - స రి స స ని ని ప | ద ని ద పా ప మ ||
- ఎ ప్పు - డు - నుం - | బ - తి తో డ - ||

- గ మ ప ద ప మ గ మ | మ గ సా రి స స ||
- నిం - తే - - - సి - | మే - - ల ము లు ||

- స గ మా ప ప | ప ప ద ప ప మ పా ||
- ఓ - ప్ప వ ని | చె లి గో - - - ర ||

పా - ద ని స రి స రి | సా సా - ||
నో - - త్త గా - - - | నే - - ||

- స రి గ మ గ రి | స రి సా స ని ||
- ఎ ప్పు డో - - - | తి రు వేం క - ||

ద ని స రి స ని ద ని స రి | స ని ద ని ద ప ప మ ||
లే - - - ళు ఉ కో - - - | గి - ట - గూ - డి - ||

గ మ ప ద ని స ని | ని స ని స ని ప ప ద ప ని చా ప మ ||
- - కొ - ప్ప కు లు | కు - - - చు - తె - - - చ్చు - - ||

గ మ ప ద ప మ గ మ గ రి | స గ మా పా ద ప ప మ || గ మ
కొ - - - న్న - ది - - - | వ - ల పు - - - - - || - - ||కొమ్మ||

అవతారిక :

పంచమ వేదము వంటిదగు సంకీర్తనము చేయుచు, రాధా మాధవులను భజించి తరించుట కలియుగమున ముక్తిమార్గమనియు, కలిదోషంబులను బాపి భవమును నశింపజేసి జీవులకు తరుణోపాయమును తెలియజేయు దివ్యౌషధము యీ సంకీర్తనమే అనియు అయ్యవారు యీ కీర్తనమున నొక్కి వక్కాణించుచున్నారు.

భారతీయ భాషలన్నిటియందును ప్రాచీనకాలము నుండియు సంకీర్తన పద్ధతి వైష్ణవ సంప్రదాయములయందు కనబడుచున్నది. ఇట్టి సంకీర్తన పద్ధతికి రూపురేఖలుదిద్ది లక్షణములు చెప్పి అన్నమయ్యవారు సంకీర్తనాచార్యులు, పదకవితాపితామహులు అని అనిపించుకున్నారు. రాధామాధవులు జీవాత్మ పరమాత్మ స్వరూపములనియు, పరమాత్ముడగు పరమ పురుషుని పొందుటకు జీవాత్మలగు స్త్రీలు రాధా మహాదేవివలె ఆ స్వామిని ఉపాసించ వలెననియు బోధించెడి తత్త్వమును 'మధురభక్తి' యందురు. తెనుగున యిట్టి రచనలకు ప్రారంభకులెవరో యెరుగముగాని, ఈ కోవకు చెందిన అన్నమయ్యవారి రచనలు మాత్రము అసంఖ్యాకములుగా గలవు.

ఆహిరి — ఆది

కలియుగంబునకు గలదిదియే
వెలసిన పంచమవేదమె కలిగె ॥ పల్లవి ॥

బోధల సారపు పొడమెరు భూదసాధని కలిదోషము పాపవిరాధామాధవ రచన సకలజనసాధువేదమే జగమున గలిగె ॥ కలి ॥

పరమగు వేదము బహుళము చదివియువారినెరిగిన వా రరుదనుచుతిరువాముడియై దివ్యమంత్రమైవెలసిన (?) పంచమ వేదమె కలిగె ॥ కలి ॥

వింకపు మనుజులు పెక్కులు చదివియుసంకెదీరదెచ్చట ననుచుసంకీర్తనమే సకలలోకముల
వేంకటేశ్వరుని వేదమె కలిగె ॥ కలి ॥

ప. స గ మ పా ప ప మ | ప ద ని ద | పా - - ||
క లి యు గం బు న కు | గ ల ది ది | యే - - ||

ప ద ని స ని ద ప మ | గ మ ప మ | గ స రి స ||
వె ల సి న పం - చ మ | వే - ద మె | క లి గి - || || కలి ||

చ. స గ మ ప ప ప ప మ | ప ద ని ప | ద ప ప మ ||
బో - ధ ల హా రి మ తి | పొ డ మె ను | కూ - ద్ర - ||

ప ద ని స స స స స ని | ద ని స రి | సా - - ||
స్నా - ధ ని క లి దో - | ష ము మా - | న్ప - - ||

స గ మ గ స రి స ని | ద ని స స | ని ద ప మ |
రా - ధా - మా - ధ వ | ర చ న స | క ల జ న |

మ గ మ ప ద ని ద వ | ప మ గ మ | గ రి సా |
సా - ధు వే - ద మే - | జ గ ము న | గ లి గె | || కలి ||

అవతారిక :

నీవు మా చెలిని యేలియు, ఆమె నిన్ను ఆరట పెట్టినదని లోకమునకు చాటుటకా నీవు లోనికి రాక వాకిలివద్దనే యుంటివి. నీవు చేసిన చేతలకు సిగ్గుపడి చెలులనై నను చూచుటకు మోమాటమితో మాచెలి తెరవదలి రాకున్నది. నీవై నను లోనికివచ్చి ఆమెను లాలింపవయ్యా అని వేంకట రమణుని నాయిక దూతికలు వేడుకొను చున్నారు.

రాగ లక్షణము :

నాగవరాళి 8 వ మేళమగు హనుమతోడి జన్యమని లక్షణకారులు చెప్పియున్నారు. ఇది మంద్రధైవతమునుండి, మధ్యస్థాయి నిషాదమువరకు సంచారములు కలిగి యుండెడి రాగమని కొందరి మతము. తారస్థాయి సంచారములు ఉండినట్లు కొందరి మతము గనుక తారస్థాయి సంచారములు సందర్భానుసారముగ అన్నమయ్యవారి పదముల స్వరపరచుటలో చేర్చడమైనది. విళంబకాలమున స్వరములను నియతస్థానముల యందు తగు మాత్రపు గమక వరికాదులతో పట్టునప్పుడు రాగస్వరూపము కనబడుచున్నది.

స రి గ మ ప మ ద ని స | స ని ద మ ప గ మ గ రి స అనునవి ఆరోహణావ రోహణములు.

నాగవరాళి — త్రిపుట

లోనికి రావయ్యా లోకమెల్లా రట్టాయ
దీనికి గానే యింతి తెరలోనే వున్నది ॥ పల్లవి ॥

మగువ నీతో నిట్టే మాటలెన్నో ఆడగాను
చిగురుమోవి యెల్ల జిల్లులాయను
అగడునేతురా నీపు ఆట దాని నింతలో
తెగువలు చూపలేక తెరలోనే వున్నది ॥ లోనికి ॥

నలినాక్షి సారెసారె నవ్వునీతో నవ్వగాను
తొలకి చెక్కులను చంద్రుడు నిండెను
పెలుచు సిగ్గు రేతురా ప్రియురాలి కింతలోనే
తెలిసెనంటా దాను తెరలోనే వున్నది ॥ లోనికి ॥

కామిని యేపొద్దు నిన్ను గాగిటనే కూడగాను
కామించి మేనెల్లా తీగె (గ) లు వారెను
దోమటి శ్రీ వేంకటేశ తొయ్యలినింత సేతురా
దీమసాన రతి బొక్కి తెరలోనే వున్నది ॥ లోనికి ॥

కృం : 19–123

ప. - - స రి | గా మా || ప గ మా - గ | గ రి రీ సా ||
- - లో- | ని కి || రా - - - - | వ - - య్యా ||

- స ని ద ని | ద మా || గ మ పా - గ | మా - గ గ రి రీ ||
- లో - క - | - మె || ల్లి - - - - | ర - - ట్టా - - ||

సా ధ ని | సా సా || సా రి స నీ | స రి స రి గా ||
య ది - | ని కి || గా - - - | నే - - - యి ||

మా ద ని | సా - ని ద మ || పా గ మా గ | గ రి రీ సా ||
తి తెర | లో - - నె - || వు - - - | న్న - - ది || ॥ లోనికి ॥

చ. - - మ | మ మ మా || మ ప గ | మా గా ||
- - మ | గు వ నీ || తో - - | ని ట్లే ||

రి స ని | నీ స రి గా || గ రి రీ స | స ని ధ నీ ||
- - మ - | ట లె - - || నొ - - - | ఆ - - డ ||

సా స రి | సా రి స స ని || సా స రి | గా మా ||
గ చిగు | రు మో - - - || వి - - | యె ల్లి ||

- - గ మ | పా - గ మా - గ || గ రి రీ | సా - - ||
- - చి - | ల్లు - - లా - - || యె - - | ను - - ||

- - స రి | గా మా || ప మా | ద ని దా ||
- - అ గ | డు నే || తు రా | నీ - వు ||

- - ద ని | సా - ని ని ద దా || ద ని ద | మా మ గ మ ||
- - ఆ - | ట - - దా - - || ని నిం - | త లో - - ||

పా గ మ | ద ని ని ద || ద ని సా స ని | ద మ పా ||
నే తె గు | వ - లు - || చూ - - ప - | లే - - ||

పా ద ని | ద మ పా || పా గ మా గ | గ రి రీ సా ||
క తె ర | ల్లో - నే || వు - - - | న్న - - ది || || లోనికి ||

అవతారిక :

ఒందు నాయిక ముగ్ధ. 'నీవు నన్ను వేరు చానిగా భావింపకుము. నేను ఇతరులవలె సింగారములు చేసుకొని నటనలతో నిన్ను భ్రమియింపను. నీకొగిట నన్నదిమి పట్టితివి. నీకు మొక్కెదమన్నను చేతులు స్వాధీనముకావు. నేను నీయందలి ప్రేమచే నీకు వశమైన అలమేలు మంగను, మఱువకువయ్యా స్వామి' అని తన నాథుడగు శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించుకొనుచున్నది.

నాగవరాళి — రూపకం

మఱువకువయ్య నీవు మాట లెన్నైనా గలవు
తఱువాత జేసేటి తగవు నీ చేతిది ॥ పల్లవి ॥

మందలించి నీవు నన్ను మన్నించకున్నాడవు
యెందుకా విన్నపాలు నీకేమి సేసేది
యిందరి వలెనే నేను యెరవుల చానగాను
పొందినట్టి నా పాలిటి పుణ్యము నీ చేతిది ॥ మఱువకు ॥

నిచ్చలు నామతిలోన నీవెనాకు గలవు
యెచ్చరించ సారెసారె నేటికి మాకు
బచ్చెన చేతల నిన్ను భ్రమియించే చానగాను
పచ్చిదీర నా కిచ్చిన భాసలు నీ చేతివి ॥ మఱువకు ॥

కొత్తకా గొగిట నన్ను గూడితి విప్పుడే నీవు
యెత్తిన చేతులు నీకు నేడ మొక్కేది
అత్తిన శ్రీ వేంకటేశ అలమేలు మంగనేను
పొత్తులనుండిన నా భోగము నీ చేతిది ॥ మఱువకు ॥

కృం : 18–10

ప. స రి గ గ మా ॥ ప గ మా మా ॥ ప ద నీ ద మ పా ॥
మ ఱు వ కు వ ॥ య్యా - నీ వు ॥ మా - ట లె న్నై ॥

ప ద మా ప గ మా || ప మ ద ని సా || ని స ని ద ని దా మా ||
నా - - గ ల వు || త ఱు వా - త || చే - - సే - - టి ||

మ ప ప ని ని దా మ || ప గ మ గ రి స ||
త గ వు నీ - - - || చే - - తి ది - || || మఱువకు ||

చ. ప రి గా మా || గ మ గా గ గ రి రీ స || స రి స్రీ స రి గా ||
మం ద లిం చి || నీ - - వు న - - న్ను || మ ు - - న్నిం - చు ||

మా ప గ మ మ || - గ మ పా పా || ప మ ని ని ద ద ద ||
కు న్నా - డ వు || - ఎం - దా క || వి - న్న పా - - లు ||

ద మ పా పా || - గ మ ప మ ద ని || సా స ని ద ని సా ||
సే - సే ది || - ఇం - ద రి వ లె || నే నే - - - ను ||

స రీ గ మ గ గ రీ సా || రీ స ని ద నీ సా || - స స ని స ని ని ||
యె - ర - వు - ల దా || న - ను - గా ను || - పొం ది న - - ట్టి ||

ద ని ద ద మ ప ప || మ ని ని ద దా ద మ || ప గ మ గ రి స ||
నా - - పా - లి టి || పు - ణ్య - ము నీ || చే - - తి ది - ||

స రి గ గ మా || ప గ
మ రు వ కు వ || య్యా -

ఇందు అమాయకురాలగు నాయికను నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు మెప్పులు బలికి మనసు నుబ్బించి, గడ్డము బట్టుకొని ప్రతిమాలుచు తన దానిని చేసికొని ఏలుకొనరాగా ఆమె ప్రేమోత్కంఠితమై 'నీవు ప్రొద్దుపోనివేళ నేను కావలసి వచ్చితిని, పోనిమ్ము, నీవెట్లుండినను, ఏమి చేసినను, చాటుగానైన యెవరికేని నీపై ఏమేని చెప్పుకొందునా, నిన్ను కసరుకొందునా, నేను నీదానను, యీ వినయపు చేతలు చాలులే' అని వేడుకొనుచున్నది.

నాగవరాళి—రూపకం

పొద్దువోక నీవు నాతో బొంకవచ్చే వింతేకాక
గద్దించి నీవెట్టుండిన గాదు గూడదనేనా ॥ పల్లవి ॥

ననొండ బరచకుర నమ్మికలు సేయకుర
నిన్నేమయిన నంటినా నీవు గొంకేవు
అన్నిట లోకమువారు ఆడుకొందు రింతేకాక
విన్న నీ సుద్దులు నేను వెల్ల విరిసేనేనా ॥ పొద్దువోక ॥

యింత ననుబ్బించకుర యిచ్చకాలు సేయకుర
జంతనై నిన్నిక నే సాదించేనా
కాంతుడ నీ చుట్టాలు పక్కాలు నమ్మరింతేకాక
మంతనాన నీపైనింద మరివేసేనా ॥ పొద్దువోక ॥

గడ్డము పట్టకురా కొగిట నించకురా
యెడ్డనై నీ మాటకు నే నెదురాడేనా
వెడ్డువెట్టి యిట్లు శ్రీ వేంకటేశ కూడితివి
దొడ్డదొరవైన నిన్ను దూరు కెక్కించేనా ॥ పొద్దువోక ॥

ప. - స రి గా మ || పా ప మ ద దా || ద ని సా స ని స నీ ని ||
- పొ ద్దు వో క || నీ వు - నా తో || బొం - - క వ - చ్చే - ||

ద మ పా గ మ ప మ || - మ ద ని సా || స ని ద నీ స స ||
విం - తే గా - - క || - గ ద్దిం చి నీ || వె - ట్టుం - డి న ||

స రి స ని ద ని ద మ || ప ప గ మ పా - ||
కా - - దు కూ - - డ || ద నే - - నా - || ॥ పొద్దు ॥

చ. - స రి గా మ మ || ప గ మ మ పా || - మ ద ని స ని ద మ ||
- న - న్నొ డ - || బ ర చ కు రా || - న మ్మి క - లు - - ||

ప గ మ మ పా || - ద ని సా స ని ద మ || ప గ మా ప గ మ మ ||
చే - య కు రా || - ని - న్నే మై - - - || నా - - యం - టి నా ||

- ప ద మ ప గ మ ప గ || గ రి రి సా - - || - గ మ ని ని ద దా ||
- నీ - - వు గొం - - - || కే - - వు - - || - అ న్ని ట లో - - ||

ద మ దా నీ సా || - స రి గా గ || గ మ పా గ గ రి రీ స ||
క - ము వా రు || - ఆ డు కొం దు || రిం - తే - - గా - - క ||

- ని ని స రి గ రి స || ని స రి స ద ని స ని దా || స రి స ని ద ని ద మ ||
- ఎ న్న నీ - - - సు || ద్దు - లు - నే - - - ను || వె - ల్ల వి రి - సే - ||

ప ప గ మ పా - ||
సే - - - నా - || ॥ పొద్దు ॥

అవతారిక :

'లోకమునందెచ్చట గాంచినను నీ మహిమాతిశయములే వినబడుచున్నవి, కనబడుచున్నవి. లోకేశుని నీ సుతులట. నీ సుతుల సిరులు ఎన్నటకు వశముగాదట. నీ కూతురు లోకపావనియట. నీ ఆయుధములు అతి ప్రభావము గలవియట. నీ చేతియందలి శంఖు వేదములనే పలుకునట. నీ పానుపుయగు శేషుడు భూమి యునికికే ఆధారమట. నీవు ఎచటనుండిన నదియే పరమపదమందురు. అలమేలుమంగకు నాథుడవైన ఓ శ్రీ వేంకటేశ్వరా నీ దాసులకు దాసుడగు నన్నుకాపాడుమయ్యా" అని అన్నమయ్యవారు యీకీర్తనమున స్వామి మహిమాతిశయములను కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

హెజ్జజ్జి ప్రాచీన రాగములలో నొకటి. స రి గ మ ప ద స్ | స ని ద ప మ గ రి స అను షాడవ సంపూర్ణములగు ఆరోహణావరోహణములు కలిగియున్నను క్రింది పంచమము నుండి పై స్థాయి షడ్జమము వరకు మాత్రమే వాడుట సంప్రదాయమని తెలియుచున్నది. దీనిని గేయహెజ్జజ్జి అనియు చెప్పుట కద్దు. సంపూర్ణ సంపూర్ణముగ నుండినచో ఇది 18 వ మేళ మగును. రాగములకు జన్యజనకముల ఏర్పాట్లు రాకపూర్వము ఎన్నో అందమైన స్వర సుందర్భములుగల రాగములుండెడి వనియు, వీనిని జన్యజనకము లను పరిధులలోనికి తెచ్చి బిగించి నప్పుడు వాని అందములు స్వర స్వరూపములు మార్పుచెంది పాడుటకును, వినుటకును అనువు గాని కటువరితనము వచ్చి ఎన్నియో రాగములు అంతరించినవని కొందరు లక్షణకారుల అభిప్రాయము. పరిశీలనతో గమనించినచో వారి అభిప్రాయముతో ఏకీభవించక తప్పదు. హెజ్జజ్జి యందలి నిషాదము శుద్ధనిషాదము కన్న హెచ్చు పలికి రాగస్వరూపమును వ్యక్తము చేయుచున్నది. దీనిని శుద్ధనిషాదముగ పట్టినచో అపస్వరమువలె తోచును. శుద్ధనిషాదమును ఎంత హెచ్చుగా పట్టవలెను అనునది సంప్రదాయమెరిగిన గురువులవల్లనే ఎరుగవలసి యున్నది ఇట్లే గుమ్మ కాంభోజి, ఆహిరి, సామంతము మొదలగు రాగములలో వచ్చు స్వరములు షడ్శ్రుతులు, చతుశ్శ్రుతులు, శుద్ధములు అని చెప్పుటవలన, వ్రాయుటవలన ప్రయోజనముండదు. అవి సూచనమాత్రమే యనుకొని గురుముఖత అభ్యసించినచో శ్రవ్యవిద్యయగు సంగీతము నందలి మాధుర్యములు తెలియును. సంప్రదాయములు నిలుచును.

NR44·I24
35M80·1;1

T. T. D. GIFT BOOK

హెజ్జజ్జి — రూపకం

ఎచ్చట చూచినాను యివిగో నీ సుద్దులే
అచ్చుగ నీదాసులే భాగ్యవంతు లందరు ॥ పల్లవి ॥

అన్నిటా జక్కని వాడవని నిన్ను నందరు —
నెన్న నీ దేవుల సిరు లెక్కడందురు
సన్నుతి నీ సుతుల సెంచగ లోకెలందురు
పన్ని నీ కూతురు లోక పావని యందురు ॥ ఎచ్చట ॥

అట్టె నీచేతి చక్రము అతి ప్రతాపి యందురు
పట్టిన సంకు వేదాల పాఠ మందురు
జట్టిగ నీపానువు సర్వాదా (ధా)ర మందురు
వొట్టి నీ వాహనము దేవోపకారియందురు ॥ ఎచ్చట ॥

పరగ నీవున్నచోటే పరమపద మందురు
యిరవై (శ్రీ) వేంకటాద్రి యిక్కువందురు
మరిగి యలమేలుమంగ మగడవు నీవందురు
ధరనన్ను నీదాసాన(ను) దాసుడందురు ॥ ఎచ్చట ॥

అ : 24—246

ప. ప ప ద పా ప మ ॥ గ మ ప ద ప మ గ మ గ రి సా ॥
ఎ చ్చ ట చూ చి - ॥ న - - - - - - - - - ను ॥

ధ ఫ ధా స స రి గ రి ॥ స రి గ మ ప మ గ మా ॥
ఇ - వి గొ ని - - - ॥ సు - - - - - ద్దు లే ॥

ప స స ని ని ధ ధా ॥ ఫ ధ స స రి గ రి ॥
అ చ్చు గ - నీ - - ॥ దా - సు లే - - - ॥

S. V. Central Library, T. T. D. TIRUPATI
Acc. No. 1881
Date 1-6-82

గ మ పా ప మ ద ద ప మ గ మ || ప మ గ రి స రి గ మ ||
భా - - గ్య - వం - - - తు - || లం - - ద రు - - - || ॥ఎచ్చట॥

చ. - ప ద ప ద సా || ని ని ద పా ప || మ మ గ గ రి గ మా ||
- అన్ని ట - - || చక్క ని వా డ || వ ని - - - ని న్ను ||

పా ద ప మ గ మ పా - || - మ మ ప ద ని || ని ద దా ద ప పా ప మ మా ||
నం - - - - ద రు - || - నె న్న నీ - - || దే - - వు - ల సి - రు ||

గ మ ప ద ని ద ప మ గ రి గ మ || ప మ గా - - - ||
లె - - - క్క - డం - - - దు - || రు - - - - - ||

- ప ప ద ద వ ప మ || ప ద స ని ని దా ప ||
- స న్ను తి ని - - - || సు తు ల నెం - చ గ ||

- ప ద సా స || స రి గ రి రి సా ||
- లో - కే శు || లం - - - దు రు ||

స రి సా - - || ప ద సా స ని ని ద దా ప ||
ప న్ని నీ - - || కూ - - తు - రు - లో క ||

మ ప ద ని ద ప ప మ గ మ || ప మ గ రి స రి గ మ ప మ గ మ ||
పా - - - వ - - - ని - || యం - - - దు - - - రు - - - ||

ప. ప ప ద పా ప మ || గ మ ప ద ప మ గ మ గ రి సా ||
ఎ చ్చ ట చూ చి - || న - - - - - - - - - ను ||

అవతారిక :

ఇందు నాయకుని అనుగ్రహము పొంది పరవశయైయున్న నాయికను చెలిక తెలు ఎకసెక్కము చేయుచున్నారు. అందమగు నుపమానములతో అయ్యవారు అలమేలుమంగ పారవశ్యమును మధురముగా వర్ణించినారు. వెన్నెలలు గ్రోలెడి చకోరాలు వెన్నెలలు ఉమియు చున్నవట. జలజములను వెదకుకొనుచుపోవు తుమ్మెదలు తమలో తాము సన్నలు చేసికొనుచు జలజమునుండి దూరముగా జారుకొనుచున్నవట. ఇవి అన్నియు వేంకటేశ్వరుడు అలమేలుమంగను కలసినప్పుడు మరల మొదట స్థితికి వచ్చుచున్నవట. ఇందు కవి సమయములను హృద్యంగ ముగా చమత్కరించుట గమనార్హము. ఇది పెద తిరుమలాచార్యులవారి రచన.

పాజ్జజ్జి—ఝంపె

వెగటాయనో కాక విరసమో తమలోన
చిగురు గైదువ వాడు చేసినట్టి మాయలో ॥ పల్లవి ॥

వెన్నెలలు గోలుగాక వేడుక జకోరాలు
వెన్నెల లుమియ జొచ్చే విధ మేటిదే
పన్నపు దుమ్మెదలెల్లా జలజమే చేరుగాక
సన్నల నొకటొకటి జారిన దేటిదే ॥ వెగటాయె ॥

జలజమును లతలెల్లా సరిదా జేకొనుగాక
జలముతా గుమ్మరించే జాడలేటికే
మెలుపు సంపెంగ పూవు మీద గాలిమించు గాక
పొలసి సంపెంగలోన బొడము నాగాలి ॥ వెగటాయె ॥

జక్కవలు జంటగూడి సమ్మతించుగాక నేడు
జక్కవ లొండొకటితో జరసీ నేమే
యెక్కువ శ్రీ వేంకటేశు డింతితో గూడగనేడు
వక్కణించు దొల్లింటివలె నాయ గాలమూ ॥ వెగటాయె ॥

కృం : 28—589

ప. స రి గా రి | గా మా మ || గ మ ప ధా | ప మ పా ప ||
వెగటాయ | నో గా క || వి ర స మో | త మ లో న ||

ప ద స సా | ని ని ద వ ప || మ మ ప ద ప | మ గ రి సా ||
చి గు రు కై | దు వ వా - డు || చే సి న - ట్టి | మా - య లో ||

॥వెగటాయ॥

చ. - ప ప ప మ | గ మ గ గ రి || - స రి గ రి | గా మా మ ||
- వె న్నె ల లు | గో లు గా - క || - వే డు క చ | కో రా లు ||

- గ మ ప ద | ని ద పా ప || మ గ రి గ మ | ప మ | పా - - - ||
- వె న్నె ల లు | మి య జో చ్చే || వి - ధ మే - - టి | దే - - - ||

- ప ద స స | స రి గా రి || స రి మ గ మ ప మ | గ రి సా స ||
- ప న్న పు తు | మ్మె ద లె ల్ల || జ ల జ మే - - - | జే రు గా క ||

- స రి స స | ని ని ద పా || - మ మ ప ద ప మ | గ మ ప మ గ రి సా ||
- స న్న ల నో | క టో క టి || - జా రి న - - - | దే - - - టి - కి ||

॥వెగటాయ॥

అవతారిక :

ప్రథమ నాయిక చతుర- నాయకుని మనోభావములను చక్కగా గుర్తెరిగి అతనిని మందలించి వశపరచుకొను నేర్పుగలది, గనుకనే "నీ మాయలు నాకు దెలుసు. నీవు యెవతెనో మనసునందు తలచుకొనుచు దూరముగా నున్నప్పుడు నీకు కోపము వచ్చినదేమో అనుకొనుట, పిలిచినప్పుడు నీవు రాకుండిన దానికి అర్థము. ఇంట నెవ్వతెయో కాచుకొని యున్నదేమో నాపై కోపముతో రాలేదని అనుకొందునా! తెలియని వారట్లు భావించినను భావింతురుగాని నాకు నీ వగవెల్ల దెలుసులే. అలమేలుమంగనగు నేను నీకు అలినై యుండగా నిన్నెవ్వరు దక్కించుకొనగలరు. వేషాలుమాని రావయ్యా" అని ప్రణయ కోపమును వ్యక్తపరచుచు పిలుచుచున్నది.

హెజ్జజ్జి — రూపకం

నాకు తెలుసుగా నీ నాటకాలెల్లా
యీ కడ నేమి సేసేవు యింటికి రావయ్యా ॥ పల్లవి ॥

తలపోత లొకతెపై దగిలి నీకు డగాను
పిలిచితే బలికేవా ప్రియముతోను
యెలమి నీ మాయలు యెరగని సతులెల్లా
అలిగి వున్నాడవంటా నటు వేడుకొందురు ॥ నాకు ॥

యెడయ కెవ్వతో యిటికేగ గాచుకుండగాను
వోడి వట్టితే వచ్చేవా వూరకేనీవు
అడరి నీ వోజ దెలియని వనితలెల్లాను
కడు బంతగాడవంటా కాళ్ళకు మొక్కుదురు ॥ నాకు ॥

అక్కున నలమేల్ మంగ ఆలై నీకు నుండగాను
దక్కేవా శ్రీవేంకటేశ తరుణులకు
యిక్కడ నన్నెలితివి యేడనై నా పిగత వారు
చొక్కి తగరివంటా సుద్దులు చెప్పుదురు ॥ నాకు ॥

కృం : 20—522

ప. ప రి గ మ ప మ || పా - - ద మ ప మ || గ మ ప ద ప మ గ మ ప మ గ రి ||
నా - కు తె లు సు || గా - - నీ - - - || నా - ట - - - కా - - - - - ||

ప మ గ రి సా - - || - ప ద స స సా || స రి గ రి సా స ||
లె - - - ల్లా - - || - ఈ - క డ నే || మి - నే - నే వు ||

- ప ద స ని ని ద ప || మ ప ద ప ప మ గ రి సా ||
- ఇం - టి కి - - రా || వ - - - - - - - య్యా || ||నాకు తెలుసు||

చ. - స రి మా మ గ || స రి గా - - || - గ మ ప ద ని ద ప ||
- త ల పో త లో || క తె పై - - || - త గి లి - నీ - - ||

ద ప మ ప గా - || - స రి మ గ గ రి || స రి గ రి గా ||
కుం - - డ గా - || - పి లి చి తే - - || ప లి కే - వా ||

- రి గ మ ప ద ప ద || ప మ ప పా - - || - ప ద స స రి గ రి ||
- ప్రి య ము తో - - - || ను - - - - - || - యె ల మి నీ - - - ||

స రి మా గ రీ || - స రి గ మా ప మ గ మ | గ మ ప మ గ రి సా ||
మా - - య లు || - యె రు గ ని - - - - | స తు లె - - - ల్ల ||

- ప ద సా సా రి గ రి స || సా స ని ని ద ద ప ||
- అ ల గి వు - - - - || న్నా డ - వం - - ట ||

మ మ పా ద ని ద ప || మ ప ద ప ప మ గ రి సా ||
న ట నే - - - డు || కొం - - - - - దు - రు || ||నాకు తెలుసు||

అవతారిక :

ఇందలి నాయక ముగ్ధ. తన నాయకునితో "నీవు నాతో నాడినది, నాకడ చేసినవి సవతు లందరకును ఎట్లు తెలిసినది, నన్ను చూచి వారందరును నవ్వుచున్నారు. ఇట్లు మన విధముల నెల్ల వెల్లడి పరచుట నీకు భాగున్నదా" అని శ్రీ వేంకటేశ్వరుని ఎత్తిపొడుచుచున్నది.

రాగ లక్షణము :

మాళవిగౌళ ప్రాచీన రాగము. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళగా వ్యవహరింప బడుచున్నది. సంపూర్ణ సంపూర్ణము. ఇందు ఇతర వాగ్గేయకారుల రచన లక్కడక్కడ కనబడుచున్నవి. సంగీత విద్యా ప్రారంభకులకు యీ రాగమునందు సరళి, జంట, అలంకారములు మొదలగు ప్రారంభిక రచనలు చెప్పుట పరిపాటి. ఇట్లు చెప్పెడి పద్ధతి ఎప్పటి నుండి ప్రారంభమైనదో ఇదమిత్థముగా చెప్పుటకు వలనుకాకున్నది. కాని అన్నమాచార్యుల వారికి సమకాలీనులగు పురందరదాసులవారు ఈ బోధనా పద్ధతిని ప్రవేశపెట్టిరని కర్ణ పరంపరగా వినవచ్చుచున్నది.

మాళవిగౌళ—త్రిపుట

వింటివా వోయి నీ వీనులు చల్లగాను
నంటున మోములు చూచి నవ్వులు నవ్వేరు ॥ పల్లవి ॥

మచ్చికతో నీవు నన్ను మన్నించిన సుద్దులెల్ల
అచ్చపు సవతులెల్ల నాడు కొనేరు
పచ్చిగా నీవు నాతో బలికిన పలుకులు
రచ్చల నందరిలోన రాపు సేసేరు ॥ వింటివా ॥

గోరి కొననంటి నీవు కొసరి వేడుకొనగ
చేరి తమలో సన్నలు సేసుకొనేరు
సారెకు నీవు నాతో పరసములాడినవి
కోరి వెల్లా విరులుగా గురులు సేసేరు ॥ వింటివా ॥

ప. స రి గ మ ప మ || పా - - ద మ ప మ || గ మ ప ద ప మ గ మ ప మ గ రి ||
నా - కు తె లు సు || గా - - నీ - - - || నా - టు - - - కా - - - - - ||

ప మ గ రి సా - - || - ప ద స స సా || స రి గ రి సా స ||
లె - - - ల్లా - - || - ఈ - క డ నే || మి - నే - నే వు ||

- ప ద స ని ని ద ప || మ ప ద ప ప మ గ రి సా ||
- ఇం - టి కి - - రా || వ - - - - - - - య్యా || ||నాకు తెలుసు||

చ. - స రి మా మ గ || స రి గా - - || - గ మ ప ద ని ద ప ||
- త ల పో త లో || క తె వై - - || - త గి లి - నీ - - ||

ద ప మ ప గా - || - స రి మ గ గ రి || స రి గ రి గా ||
కుం - - డ గా - || - పి లి చి తే - - || ప లి కే - వా ||

- రి గ మ ప ద ప ద || ప మ ప పా - - || - ప ద స స రి గ రి ||
- ప్రి య ము తో - - - || ను - - - - - || - యె ల మి నీ - - - ||

స రి మా గ రీ || - స రి గ మా ప మ గ మ | గ మ ప మ గ రి సా ||
మా - - య లు || - యె రు గ ని - - - - | స తు లె - - - ల్ల ||

- ప ద సా సా రి గ రి స || సా స ని ని ద ద ప ||
- అ ల గి వు - - - - || న్నా డ - వం - - ట ||

మ మ పా ద ని ద ప || మ ప ద ప ప మ గ రి సా ||
న ట వే - - - డు || కొం - - - - - డు - రు || ||నాకు తెలుసు||

అవతారిక :

ఇందలి నాయక ముగ్ధ. తన నాయకునితో "నీవు నాతో నాడినది, నాకడ చేసినవి సవతు లందరకును ఎట్లు తెలిసినది, నన్ను చూచి వారందరును నవ్వుచున్నారు. ఇట్లు మన విధముల నెల్ల వెల్లడి పరచుట నీకు బాగున్నదా" అని శ్రీ వేంకటేశ్వరుని ఎత్తిపొడుచుచున్నది.

రాగ లక్షణము :

మాళవిగౌళ ప్రాచీన రాగము. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళగా వ్యవహరింప బడుచున్నది. సంపూర్ణ సంపూర్ణము. ఇందు ఇతర వాగ్గేయకారుల రచన లక్కడక్కడ కనబడుచున్నవి. సంగీత విద్యా ప్రారంభకులకు యీ రాగమునందు సరళి, జంట, అలంకారములు మొదలగు ప్రారంభిక రచనలు చెప్పుట పరిపాటి. ఇట్లు చెప్పెడి పద్ధతి ఎప్పటి నుండి ప్రారంభమైనదో ఇదమిత్థముగా చెప్పుటకు వలనుకాకున్నది. కాని అన్నమాచార్యుల వారికి సమకాలీనులగు పురందరదాసులవారు ఈ బోధనా పద్ధతిని ప్రవేశపెట్టిరని కర్ణ పరంపరగా వినవచ్చుచున్నది.

మాళవిగౌళ—త్రిపుట

వింటివా వోయి నీ వీనులు చల్లగాను
నంటున మోములు చూచి నవ్వులు నవ్వేరు ॥ పల్లవి ॥

మచ్చికతో నీవు నన్ను మన్నించిన సుద్దులెల్ల
అచ్చపు సవతులెల్ల నాడు కొనేరు
పచ్చిగా నీవు నాతో బలికిన పలుకులు
రచ్చల నందరిలోన రాపు సేసేరు ॥ వింటివా ॥

గోరి కొననంటి నీవు కొసరి వేడుకొనగ
చేరి తమలో నన్నలు సేసుకొనేరు
సారెకు నీవు నాతో పరసములాడినవి
కోరి వెల్లా విరులుగా గురులు సేసేరు ॥ వింటివా ॥

కందువ నీవు నన్ను గాగిట గూడినట్టి
పొందులు యెలుగులె త్తి పొగడేరు
అందరి (శ్రీ) వెంకటేశ అంకెలు నీ వేలినది
విందుల వేడుకలతో వెలయించేరు ॥ వింటివా ॥

శృం : 19–86

వ. - - స | స ని ద పా || మా ద ప మా - గ | మా పా ||
- - మి | టి - - వా || వో - - - - - | యి నీ ||

- - గ మ | ప ద ప మ గ మ గ రి || సా రి స నీ | స రి గ రి గ మ ప ద ||
- - వీ - | ను - - - లు - - - || చ - - - | ల్ల - - - గా - - - ||

నీ సా | స ని సా రి స ని సా ని || ద ప ద | ప మ ప ప గ ||
ను నం | టు - - - - నా - - || మో - ము | లు - చూ - - ||

మా గ మ | ప ద ని స ని ద ప మ || గ మ ప మ గ రి | స రి గ రి గ మ ప ద ||
చి న - | వ్వు - - - లు - - - || న - - - - - - | వ్వే - - - - - - - ||

నీ స | స ని ద పా ||
రు విం | టి - - వా ||

చ. - - మ | మ మ మా || ద ద ప మ గ మ | ప మ గ రి సా రి స ||
- - మ | చ్చి క తో || నీ - - - వు - | న - - - న్ను - - ||

రీ స రి | గా మా ప మ || గా రి | సా రి ని సా ||
- మ - | న్నిం చి న - || సు ద్దు | లె - - ల్ల ||

- - స | ప ప మ గ మా || గ మ ప ద ని | ద వ ప మ ||
- - అ | చ్చు - - - పు || స - వ - - | తు - లె - ||

గా గమ | పదపమ గరిసరి || గా మ | పా - - ||
ల్లి ఆ - | డు - - - కొ - - - || నే - | రు - - ||

- - మ | పపమగ మా || దప దా | ద ని సా ||
- - ప | చ్చి - - - గా || నీ - వు | నా - తో ||

- - సరి | గమగరి సా || సనిప దా - | నీ సా ||
- - ప లి | కి - - - న || ప - - లు - | కు లు ||

- - సరి | గమగరి సా || సా సనిప | దమ పగ ||
- - ర - | చ్చ - - - ల || నం ద - - | రి - లో - ||

మా గమ | పదనిస నిదపమ || గమపమగరి | సరిగరి గమపద ||
న రా - | వు - - - జే - - - || - - - - - - | రు - - - - - - - ||

నిస | సనిదపా ||
- వం | టి - - వా ||

అవతారిక :

ఇందలి నాయిక జాణ, స్వీయ. నాయకునికి తనయందు గల మక్కువను మెచ్చుకొనుచు, అతని దక్షిణ నాయకత్వమును ఖండించుచు, "నీకు నాయందు మక్కువ చూపుచునే వేరొకతె ఇచ్చిన కానుక అందుకొనుచున్నావు. కొప్పుదువ్వి నన్ను మచ్చిక చేసుకొని, నాతో నుండి మరి యొకతె చేసెడి మట్టెల చప్పుడు నాలకించుచున్నావు. ఓ శ్రీ వేంకటేశ్వరుడా! అనలు బెట్టుకొని ఆప్యాయతలు చూపి నన్ను లాలించుచు వేరొకతెను మోము అటు త్రిప్పి చూచుచున్నావు. నీ యీ చేతలకు మనసు నొచ్చి గసడు కొన్నానే గాని నీ యందు నాకు కోపమున్నదా" అని నాయకుని లాలించుచున్నది

మాళవిగౌళ — త్రిపుట.

కోరి నిపై దొల్లి నాకు గోప మున్నదా
ఆ రీతి అట్టు సేయగా నంటి నింతే కాక ॥ పల్లవి ॥

ఆన లేల పెట్టేవు అంత వేడు కొన నేల
కాని వయ్యా నీ మాటకు గాదనేమా
నే నిట్టె మాటాడగాను నేరుపుతో నాపెచేతి-
కాను కందు కొన గాను కసరితిగాక ॥ కోరి ॥

కొప్పు దువ్వి యెంత నన్ను కొస రొడ బరచేవు
చెప్పి నట్లల్లా నీకు జేయ కుండేనా
యిప్పుడు నా వద్ద నుండి యెలమి నాపె మట్టెల
చప్పుడాల కించ గాను జరసితి గాక ॥ కోరి ॥

వీడెమిచ్చి చేయి నాపై వేసేవు శ్రీవేంకటేశ
కూడితి విందులకు వియ్యకొన వలదా
జాడ తోడ నన్నేలి సంగడి నున్నాపె మోము
చూడగా నందుకు నిట్టె సొలసితి గాక ॥ కోరి ॥

కృం : 25—180

ప. సా రి । గా మా ॥ గ మా పా - । ద ప ప మ పా ॥
కో రి । నీ పై ॥ దొ - ల్లి - । నా - - - కు ॥

గ మ ప మ । మ గ రి ప మ గ రి ॥ సా - । రి స ని ధ ని ॥
కో - - ప । ము - - న్న - - - ॥ దా - । - - - - - ॥

సా గ మ । పా దా ॥ ని సా । స ని దా ప మ ॥
- ఆ - । రి తి ॥ అ ట్టు । నే - - య - ॥

గా గ మ । ప ద ని ద ద ప ప మ ॥ ద ప వ మ మ గ । ప మ గ రి సా ॥
గా నం - । టి - - - నిం - - - ॥ తే - - - - - । గా - - - ని ॥

సా రి । గా మా ॥
కో రి । నీ పై ॥

చ. - - ప । ప ప మ గ మా ॥ ప పా । ద ప ప మ ప ద ప మ ॥
- - ఆ । స - - - లే ॥ ల - । బె - - - ట్టే - - - ॥

పా గ మ । ప ద ని దా ॥ ద ని సా స ని । దా పా ॥
వు అం - । త - - వే ॥ డు - కొ న - । నే ల ॥

- - గ మ । ప ద ని ద ప ॥ ప ప మ గ మ । గ రి గ మ ॥
- - కా - । నీ - - వ య్యే ॥ నీ - - - - । మా - ట - ॥

పా గ మ । ప ద ప మ గ మ గ రి ॥ స రి గా । మా పా ॥
కు కా - । ద - - - నే - - - ॥ మా - - । - - ॥

- - గ మ । పా ద ప ॥ ప వ ద । ని సా ॥
- - నే - । ని ట్టే - ॥ మ్రా ట్లా - । ధ గా ॥

సా స రీ । గ గ మా ॥ గ రీ । ప మ గ రీ సా ॥
ను నే - । రు పు తో ॥ నా పె । చే - - - తి ॥

- - ప ద । నీ స స ॥ స ని రీ స ని స । స ని ధా పా ॥
- - కా - । ను కం దు ॥ కో - న - - - । గా - - ను ॥

పా గ మ । ప ద ని ద ప ॥ ప మ గ మ గ రి । ప మ గ రి సా ॥
- క సి । రి - - తి - ॥ గా - - - - । - - - క ॥

॥ కోరి నీవై ॥

అవతారిక :

ఇందలి నాయిక స్వీయ, ముగ్ధ, చతుర, తన చేష్టలకు నాయకుడు 'కోపించుకొనె నేమో' అని చెలిక తెతో చెప్పుకొని బాధపడుచున్నట్లు నటించుచున్నది సిగ్గుల భరిణయగు యీమె నాయకునికై వెన్నెల బయట వేగించు చున్నదట. అతనిని యింటికి రావ ద్దనెనట, చిప్పల రెప్పల జంకించినదట. దగ్గర చేరక అతడాడిన మాటలకు బదులీయక పరవశాన నుండిన యీమెను అతడు లాలించి యేలించిన విధమును తలచుకొని చెప్పుకొని ఆనందించుచున్నదని'' అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

మంగళకైశిక రాగము భాషాంగము. రెండు మధ్యమములు సందర్భానుసారముగ నిందువచ్చును. వెంకటమఖి సంప్రదాయమున చ్యుత మధ్యమము యీ రాగమున చెప్పినను ఏలనో దీనిని భాషాంగ మనలేదు. మాయామాళవ గౌళ జన్యముగా ఇప్పుడు దీనిని పరిగణింప వలసియున్నది. అతి ప్రాచీన రాగమగు ఈ మంగళకైశిక 72 మేళకర్తల పద్ధతి రాకమునుపే ఎంతో ప్రచారమునన్నది.

స రి గ మ ప మ ద ని స - స ని ద ప మ గ రి స అను ఆరోహణావరోహణములు కలిగియున్నను 'గ మ మ² మా మ² గ రి సా - స ని రి గ మా'- 'మ గ ద ప స ని రి స' అనునవి విశేష ప్రయోగములుగా గుర్తించుకొన వలయును. ఇచ్చట ఒక విషయమును మనము చెప్పుకొనవలసియున్నది. మేళకర్తల పద్ధతికి పూర్వముండిన రాగములు చాల వరకు ఆరోహణావరోహణములపై గాక కొన్ని ముఖ్యమైన స్వర సందర్భములుగల రాగపు ఛాయలతోనే ఎక్కువగా గుర్తింప బడుచుండెడివేమోనని అనుకొనవలసి యున్నది. ఇందుకు మంగళకైశిక, ఆహిరి, ఘంటాసైంధవి, నవరోజు, మారువ, ద్విజావంతి, గౌరిపంతు మొదలగు రాగముల స్వరూపములే ఉదాహరణములు.

మంగళకైశిక — త్రిపుట

తన్ను జూసి నేనింత దంటనట యీ
వెన్నెల ఛాయిట రేయి వేగుటింత చాలదా ॥ పల్లవి ॥

ఇంటికి రాకు మని నే నంటినట చూడవే
అంటగాక వున్నదాన నంటినో యేమో
కంటికి నిద్దుర రాక కాకలనే పొద్దువోక
వొంటి నే శానుపున రేయుంటి నింత చాలదా ॥ తన్ను ॥

అప్పటి దగ్గరి నే రానైతినట చూడవే
కొప్పు జారి సిగ్గుతోడ గొంకితి నేమో
చిప్పల రెప్పల జంకించితినట చూడవే
చెప్పరాని మాట నీతో జెప్పుటింత చాలదా ॥ తన్ను ॥

ఊరకే మాటాడక నే నుంటినట చూడవే
ఆరడి పరవశాన నైతినో యేమో
గోరి కొన దను దక్క గొంటినట చూడవే
యేర వేంకటేశ నాతో నింత నీకు జాలదా ॥ తన్ను ॥

కృం : 12—88

ప. - - గ । మా దా ॥ ని దా । ద మ పా ॥
- - త । న్ను శా ॥ సి నే । నిం - త ॥

- - గ । మా గ మ మ మ ॥ మా మ గా - । రీ సా ॥
- - దం । ట స - - - ॥ ట - - - । యీ - - ॥

సా స ని । ధా రీ ॥ రి గ రి । రీ రీ ॥
- వె - । న్నె ల ॥ శా యి - । ట రే ॥

రీ గ మ । దా ద మ ॥ గ మ మ మ । మా - మ గా ॥ రీ
య్యి వే - । గు టిం - ॥ త - - - । చా - - ళ ॥ ధా ॥తన్ను॥

చ. - - మ గ | మా ద ప దా || ద మ పా | ప ప మ గ మా ||
- - ఊ - | ర - - కే || మా - - | టా - - - - ||

మా రి గ | మా - మ గ రి || స ని ధ ధా - | ని స రి గ ||
క నే - | నుం - - - టి || న - - ట - | చూ - డ - ||

మా గ మ | దా ని ని దా || ద ద మ | పా ప ప మ గ ||
వే ఆ - | ర డి - - || ప ర - | వ శా - - - ||

మా గ | రి గ రీ సా || మ గ మా | దా ద మ పా ||
న నై | - - - తి || నో - - | ఏ - - మో ||

- - గ మ | దా ని ని దా || స స ని రీ | సా సా ||
- - గో - | రి కొ - న || ద ను - - | ద క్క ||

- - స రి | గ మ గ రి స స || స ని దా | సా - - ||
- - గొం - | టి - - - న ట || చూ - డ | వే - - ||

- - స రి | గ మ గ రి స స || స ని దా | రీ రీ ||
- - ఏ - | ర - - - వెం క || టే - శ | నా తో ||

| |
సా - | స ని దా ద మ || పా - | మ గ మా మ మ గా || రి స
నిం - | త - - నీ - || కు - | చా - - ల - - || దా - ||తన్ను||

అవతారిక :

తన నాథునితో తాను సంతోషముగా నుండిన వేళ తొంగి చూచి, తమ చర్యలను గమనించి, తాము చెప్పుకొను ముద్దులను విని, ఈర్ష్యను పెంచుకొను సవతితో 'నాథుడు నన్ననురాగముతో ఆదరించుచున్నాడు. నాపై ప్రేమను వ్యక్తము జేసి లాలించుచున్నాడు. దంపతుల మధ్య జరుగు నిట్టి తెరలేని పనులు చూడ వచ్చునా? ఇట్టి సమయములలో ప్రేమికు లాడుకొను పలుకులు వినవచ్చునా? మా యిరువురి అనురాగమును, మందమిరియాలు చల్లియు, ఉప్పు పొంగించియు, పసుపునూరియు విరుపులు పెట్టుటకు ప్రయత్నించినచో నీ కేమి వచ్చునే!' అని నాయిక యగు అలమేలు మంగ చెలిని ప్రశ్నించుచున్నది.

మంగళాశాసనము—త్రిపుట

తగ వెఱగ వద్దా తమకించి చెనకేవు
మగువల తలనేల మహి బూరి గట్టేవే ॥ పల్లవి ॥

కందువ నాతడు నాతో గతలు చెప్పగాను
సందుసుడి నీ మాటలు చవులౌనటే
యెందును మా వలపులు యేకములై యుండగాను
మంద మిరియాలు చల్ల మరియేటికే ॥ తగ ॥

ఇంగితాన నిద్దరము నే కతములాడగాను
తొంగి చూచి యెవ్వతెకు దొరలనేలే
చెంగటనే మా పొందు చెట్టు కట్టి వుండగాను
పొంగి పొంగి వుప్పువేసి పొత్తు గలయనేలే ॥ తగ ॥

చేరి శ్రీ వేంకటేశుడు కోరి నాకు విడె మీగా
పోరచి వారు చెయి చాచ బోసగు నటే
మేరతో నన్నెలె నలమేలు మంగ నైన చాన
సారె నడుమ బసపు నూర నీ కేటికే ॥ తగ ॥

కృం : 24-247

T. T. D. GIFT BOOK

ప. - - స రి | గ గ మా || మా - | గ మ మ మ మా మ గ ||
- - త గ | వె అ గ || వ - | ద్దా - - - - - - ||

గా మ గ | మా ద ప పా ద మ || మ మ గ ప మ మ గ | రి సా ||
- త మ | కిం - - చి - - || చె - - న - - - | కే వు ||

సా స ని | ధా రీ || గ గ రి గ | మ మ మా ||
- మ గు | వ ల || త ల - - | నే - ల ||

- - మ గ | రి గ మ మ మా మ గ || గ రి రీ | గా ధ మ గ రి రీ || సా
- - మ హిం | బూ - - - రి - - || గ - - | ట్టే - - - - వే || -

చ. - - గ మ | దా ని ని దా || దా ద మ | పా ప ప మ గ ||
- - కం - | దు వ - - || నా త - | డు నా - - - ||

మా గ మ | దా ని ని దా || ద ద మ | పా పా ||
తో క త | లు చె - - || ప్ప - - | గా ను ||

- - మా | మ గ మ గ ప మ గ రి || సా - | స ని ధా రి స ||
- - సం | దు - - - సు - డి - || నీ - | మా - - ట - ||

రి స రి | గ మ ద మ దా || ద మా | పా - - ||
లు చ - | వు - - - లౌ || న - | లే - - ||

- - గ మ | ద మ ద ని || సా - | స ని ద రి స ||
- - ఎం - | దు - ను - || మా - | వ - ల పు - ||

రీ స రి | గ గ మా || మ గ రి రి గ రి | స ని ద ని సా ||
ల్లు ఏ - | క ము లై || యుం - ఢ - - - | గా - - - ను ||

సా ద | రీ స స || స ని ద ద | మ పా - ||
- మం | దీ మి రి || యా - - లు | చ - - ||

పా మ గ | మా - మ ద మ గ || గ రి రీ | గా ప మ గ రి సా ||
ల్ల మ - | రి - - - - - || యే - - | టి - - కి - - ||

ని స రి గ స రి | గ గ మా ||
- - - - తగ | వె అ గ ||

అవతారిక :

జీవుల భారమును భరించు వాడును, శత్రువులు మిత్రులు అను భేదమును పాటించక సర్వ జీవులకును పరమ బాంధవుడై యుండెడి వాడును, అగు పరమాత్ముని గురించి చెప్పుచు 'ఆయుధములు చేత గలిగినచో నిర్భయముగ నుండ వచ్చును. అట్లే అనంతుడగు ఆతనిని నమ్మినచో ఇంక భయమేల? సామాన్య మానవుడగు ఒక రాజుని కొలిచి, పొగిడి ఇహము నందు మానవులు సుఖజీవనమును సాధించుచున్నారు. భువనరక్షకుడగు ఆతనిని వేడినచో ఏమి కొదువ యుండును? శ్రీ వేంకటపతిని సేవించి, మనలను ఆతనికి అర్పించుకొనినచో నిశ్చింతగా మోక్షమును పొందవచ్చును గదా' అని అయ్యవారు చెప్పుచున్నారు.

మంగళత్రైశిక—ఆది

భారకు డతడే బంధువు డతడే
చేరితి మతనినె చెంచెలమేలా ॥ పల్లవి ॥

చెనకు నాయుధము చేతగలిగితే
ఘన నిర్భయుడై కడగీనట్ల (ట)
అనంతాయుధు డాతుమ నుండగ
వెనుకొని యెందుకు వెఱవగ నేలా ॥ భార ॥

భువినొక రాజును బొందుగ గొలిచిన
యివల నచ్చికం బెరగడట
భువన రక్షకుడె పొదిగొని యేలగ
వివరించి యెరుల వేడగ నేలా ॥ భార ॥

లోక నిధానము దొరకిన యప్పుడె
యే విధములు మరి యెంచడట
శ్రీ వేంకటపతి చేకొని కావగ
భావన నితరోపాయము లేలా ॥ భార ॥

ప. స రి మ మ మ మ మ గా | మ గ మ ద | ద ప పా ||
భా - ర కు డ త త డే | బం - ధు వు | డ త డే ||

దా స ని ద ద మ మ | గ మ మ మ | గా రి స ||
చే రి తి మ ప ని ని | చెం - చె ల | మే లా - || ||భారకు||

చ. ప ప ద ద పా ప మ | గ మ మ మ | గ రి రి స ||
భు వి నొ క రా జు ను | పొం - దు గ | నొ లి చి న ||

స ని ధ రి రి సా | స రి మ మ | గా రి స ||
యి వ ల నచ్చి కం | బెరు గ డ | ట - - ||

స మ గ మ ద ద మ మ | ద ద ని ని | దా ద ప ||
భు వ న ర - క్ష కు డు | పొ ది గొ ని | యే ల గ ||

స స ని ద ద ప ప | మ గ మ మ | గా రి స ||
వి వ రిం చి యొ రు ల | వె ర వ గ | నే లా - || ||భారకు||

అవతారిక :

'శరణని శ్రీ వేంకట నాథుని వేడుకొనుచు' తొల్లి యితడే గజ రాజును రక్షించెను. వేదమయుడును ఇతడే! దశ దిశల యందును నిండియున్న పరిపూర్ణుడిడే! జీవులకు ఇహ పరములయందు అధిపతి ఇతడే ! దుష్ట దైత్యులను సంహరించి, శిష్టులను రక్షించి సుఖ శాంతులతో భక్తులకు సర్వ సంపదలనిచ్చెడి శ్రీకాంతుడగు దాత ఇతడే ! ఈతనినే శరణు వేడుచుంటిమి' అని తన మనసునకు అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణము :

మలహరి రాగము ప్రాచీనము. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళ జన్యము - స రి మ ప ద స - స ద ప మ గ రి స అనునవి ఆరోహణా వరోహణములు. మత భేదములు లేక లక్షణకారులందరును ఒకే విధముగా చెప్పిన రాగములలో నిది యొకటి. మహానుభావులైన పురందర దాసుల వారి పిల్లెయారి గీతములు ఇప్పటికిని వాడుక యందున్నవి. ఇటీవలి వాగ్గేయకారులు యీ రాగమునందు రచనలు చేసినట్లు కాన వచ్చుట లేదు. ఈ రాగమునందు త్యాగరాజ వారి రచనలు అనేకములు కనబడుచున్నవి. ముద్దుస్వామి దీక్షితులవారి రచన మాత్రము ఒకటి ఇప్పుడు పాడుచున్నారు.

మలహరి — ఆది

శరణం నితడే సకలము నాకును
వెరవున మనసా వెతకవో యితని ॥ పల్లవి ॥

అభయం బొసగెటి యతడెవ్వడు మును
ఇభ రక్షకు డతడెవ్వడు
ఉభయ విభూతుల కొడయం డెవ్వడు
ప్రభువతడే నా పాలి దేవుడు ॥ శరణం ॥

శరణాగతులకు సరిదా పెవ్వడు
యిరవుగ శ్రీపతి యెవ్వడు
అరి దుష్ట దైత్య హంతకు డెవ్వడు
వరమును నతడె నా పాలి దేవుడు ॥ శరణం ॥

ఆది శంఖ చక్రాయుధు డెవ్వడు
యే దెస బూర్ణుడెవ్వడు
వేదమయుడు శ్రీ వేంకటపతియై
పాదాయ నిదె నా పాలిదేవుడు ॥ శరణం ॥

అ : 11–108

ప. స రి మా మ ప ప మ | ప ద ప మ | గా రి స ||
శ ర ణం బి త డే - | స క ల ము | నా కు ను ||

స రి మ మ మ ప ప మ | ప ద ప మ | గా రి స ||
వె ర వు న మ న సా - | వె త క వొ | యి త ని || ||శరణం||

చ. మ మ పా ద ద ప ప | మ మ పా | ద ద స స ||
అ భ యం బొ స గె టి | య త డె | వ్వ డు ము ను ||

రి స రీ గ గ రి రి | స రి మా గ రి | సా - - ||
ఇ భ ర ఘ కు డ త | డె - - - వ్వ | డు - - ||

స స రి రి సా ద ద | ప ప దా | పా మ ము ||
పు భ య వి భూ తు ల | కొ డ యం | డె వ్వ డు ||

రి మ ప ప ద మ పా | మా ప మ గ రి | రి గ రీ రి స ||
ప్ర భు వ త డే - నా | పా - - ల దే | - - వు డు - || ||శరణం||

అవతారిక :

ఇందు అయ్యవారు శ్రీ వేంకటేశ్వరుని కొన్ని విచిత్రములగు సందేహములను తీర్చుమని అడుగుచున్నారు. "పంచేంద్రియములతో పాటు పుట్టిన ఈ శరీరమును, ఇంద్రియముల నుండి వేరు చేయుట యెట్లు? ఒక దాని వెనుక ఒకటి పెనవొందించుచు, పోషించుకొనుచు వచ్చిన ఆశలను మనసు నుండి ఎట్లు దూరము చేయుట? నీటియందు నివసించు చేపలను నీరు వదలి పొమ్మనుట యెట్లు? తల్లి నుండి బిడ్డలను వేరు చేయుట యెట్లు? నాకు తెలియకున్న దయ్యా! నా మనసునందే పరమాత్మవై నీవు వెలుగుచు నుండగా నాకు పాపములెట్లు తగులును? ఇదంతయు విచిత్రముగా నున్న" దని చెప్పుకొనుచున్నారు.

మలహరి—ఆది

దేవ యీ తగవు దీర్చవయ్యా
వేవేలకు నిది విన్నపమయ్యా ॥ పల్లవి ॥

తనువున బొడమిన తతి నింద్రియములు
పొనిగి యొక్కడికి బోవునయా
పెనగి తల్లికడ బిడ్డలు భువిలో
యెనగొని యొక్కడి కేగుదురయ్యా ॥ దేవ ॥

పొదుగుచు మనమున బొడమిన యాసలు
అదన నెక్కడికి నరుగునయా
వొదుగుచు జలముల నుండు మత్స్యములు
పదపడి యేగతి జూసీనయ్యా ॥ దేవ ॥

లలి నొకటొకటికి లంకెలునివే
అలరుచు నేమని యందు నయా
బలు శ్రీ వేంకటపతి నా యాత్మను
గలిగితి వెక్కడి కలుషములయ్యా ॥ దేవ ॥

వ. మా వీ ద సా ద ద | ప మ గ రి | మా పా ||
దే వా - యీ తగ | వు దీ - ర్చ | వ య్యా ||

మా పా ద ద ప ప | మా ప ప | ద ద పా ||
వే వే ల కు ని ది | వి న్న ప | మ - య్యా ||

||దేవా||

చ. స రి మ ము గ గ రి రి | స రి గా | రి రి రి స ||
త ను వు న బొ డ మిన | త ఫి నిం | ద్రి య ము లు ||

స రి మ మా ప వ మ | మ ప ద ద | పా - - ||
పొ ప గి యొ క్క డి కి | పో - వు న | యా - - ||

ద స స స రీ రీ రీ స | స ద ద స | స రీ రీ ||
వె న గి త - ల్లి క డ | బి - డ్డ లు | ళు వి లో ||

స స రీ గ రీ రీ స స | ద ద ప మ | పా పా ||
యె న గొ ని యె - క్క డ | కే - గు దు | ర య్యా ||

||దేవా||

అవతారిక :

"పక్వమునకు వచ్చీరాని స్థితియందున్న మనసునకు నిలకడ లేకున్నది. పదికోట్ల జన్మముల యందు చేసిన పాపములైనను తుణములో పోగొట్టగల శక్తిగల శ్రీ వేంకటనాథుని చేరినను నిశ్చలుడను కాలేకున్నాను. సంసారకూపముల యందు పడి పొరలెడి జీవులు శరణనిన తృటిలో ముక్తిని ప్రసాదించగల వాడగు వేంకట విభుని చేయు, కొలువ లేకున్నాను" అని అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

మలహరి — రూపకం

పండియు బండదు చిత్తము పరిభవమెడయదు కాంక్షల
యెండలనే కాగితి మిక నేలాగో కానీ ॥ పల్లవి ॥

పదిగోట్లు జన్మంబుల బాయని కర్మపు బాట్లు
వదలక వొక విషయములో వడి దీరుచు నితడు
చెదరని నిజదాసులకును శ్రీహరి మాకిపు డ తక
వ్యాదయము నిలువదు చంచల మేలాగోకాని ॥ పండియు ॥

కూపపు బహు నరకంబుల కోట్ల సంఖ్యల బొరలేటి
పాపములొక నిముషములో బాపగ గలడితడు
కాపాడగ దలచిన యా కమలాపతినే మీతని
యేపున గని మనలేమిక నేలాగో కాని ॥ పండియు ॥

జడిగొని యెన్నడు బాయని సంసారపు బంధంబుల
విడుమని వొక నిముషములో విడిపించును యితడు
కడు గొలిచిన వారికి వేంకటపతి నే మీతని
నెడయక కొలువగ లేమిక నేలాగో కాని ॥ పండియు ॥

ప. పా ద ద పా || ప మ గా రి స || స రి ప మ గ గ ||
పం డి యు పం || డ దు చి త్తము || ప రి భ వ మె డ ||

రి రి సా స స || స ధ స స రీ || గా రి రి స రి ||
య దు కాం తు ల || యెం - డ ల నే || కా గి తి మి క ||

మా గా రీ || మా పా - - ||
నే లా గో || కా నీ - - || ||పండియు||

చ. ప ధ పా ప మ || గా రీ స స || స రి మ మ పా ||
ప ది కో టు ల || జ న్మాం బు ల || బా - య ని క ||

మ ప దా పా || మ ప ద స స స || స స రీ రీ సా ||
ర్మ పు బా ట్లు || వ ద ల క వో క || ని మి ష ము లో ||

స స రీ స ద ప || మ మ పా - - || ప ద స స స రీ ||
వ డి దీ - రు చు || ని త డు - - || చె ద ర ని ని జ ||

రీ మ గ గ రీ రీ || స రీ మ మ గా || రీ రీ సా స స ||
దా - సు ల కు ను || శ్రీ - హ రి మా || కి పు డం త క ||

మ ప ద స ద ద || మ ప ద ద ప ప || మ గ రి మ పా ||
హృ ద య ము ని లు || వ దు చం - చ ల || మే - లా - గో ||

దా పా - - ||
కా నీ - - || ||పండియు||

అవతారిక :

"నాధుని యందు నీకు ప్రేమ యుండితే అన్నియు నీకే ఇష్టములగును. నీవు ఆ ప్రేమను కనబరచునప్పుడు కొసరి కొసరి మాటాడుట, అతని భావములను చెప్పించుకొనుట, నీవు కొంచెము చేవిడుట, అతనిచే తక్కినది చేయించుట, మొదలగునవి నేర్చుకొని, అతని వలన ఆనందమును పొందవే. నా మాట మన్నించితివి గనుక నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు నిన్నేలినాడు," అని చెలిమిక త్తె నాయికను మెచ్చుకొనుచున్నది.

రాగ లక్షణం :

పూరభి అని తాళ్ళపాక వారి రచనలయందు కనబడుచున్న రాగమే పూర్వియై యుండునని తోచుచున్నది. పూర్వి భాషాంగముగా కొందరు చెప్పియున్నారు. పూర్వి యిప్పుడు ఉత్తర హిందుస్తానమున ప్రచారములోనున్నది. ఇందు రెండు మధ్యమములు వచ్చుచుండుట వలన ఇది భాషాంగము. స రి గ మ ద ప ద ని స । స ని ద ప మ గ మ గ రి స । అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు ప్రచారమునందు కనబడుటలేదు. దీనిని ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా కొందరు చెప్పియున్నారు. కర్నాటక సంగీత గమక వరికాదులతో పాడి చూచినచో రాజ స్వరూపము కొంత వరకు అవగాహన మగుటకు వీలన్నది. ఇందు 'ప మ గా' అనునప్పుడు ప్రతి మధ్యమమును విడిగా 'మ గ రి స' అనునప్పుడు శుద్ధ మధ్యమము పలుకు చున్నవి.

పూరభి—రూపకం

వెగ్గళించ జూచితేను వేసటలౌను అందు
వెగ్గళ మైతే వలవు వెల్లి విరిసీని ॥ పల్లవి ॥

సగము మాటాడవే వో సతి నీ వాతనిచేత
సగముదెలిసి కొనే జాడ యెట్టిదో
తగులు గొంత చూపవే తరవాత నాతనికి
దగులు గలిగితేను తమకించినిపుడు ॥ వెగ్గళించ ॥

మొదల గొంత నవ్వవే మోహానకు నీ కతడు
మొదలు దుదా గలితే ముంచి నవ్వీని
యెదురు చూడవే మొక మెదురుకట్ల దాను
యెదురు చూచి రతికి నితవు గలితేను ॥ వెగ్గళించ ॥

చేయి చాచవే నీవు (శ్రీ) వేంకటేశుడు రెండో
చేయి వట్టి తీసి నీ సిగ్గు వాసీని
యీ యడనుండి కూడితి విన్నిటా నా మాట విని
యీ యెడనే ఆతడు నిన్నిదివో మన్నించె ॥ వెగ్గళించ ॥

కృం : 19–586

ప. - స రి గా మ ॥ ద ని సా స ని ధా పా ప మ ॥ గ మ ని ని ధా పా ప మ ॥
- వె గ్గ ళిం చి ॥ చూ - - చి - తే - ను - ॥ వే - స - ట లౌ - - ॥

గ మ గా రి స ॥ - సా స ని ధ నీ ॥ స రి స రి గా - - ॥
- - ను అం దు ॥ - వె గ్గ - ళ మై ॥ తే - - - - - - ॥

గ మ ద ని స ని ద ని ద ప ॥ ప మ గ మ గా రి స ॥
వ - ల - పు - వె - - ల్లి ॥ వి - రి - సీ ని - ॥ ॥వెగ్గళించి॥

చ. ప ద ప పా పమ ॥ గా మ గ రి స ॥ స రి గా మా ॥
స గ ము మా - - ॥ టా డ వే వో - ॥ స తి నీ వా ॥

ద ప ధా ని ని ధా పా ॥ - ప మ గా మ గ రి ॥ గ రి స రి గా మ ॥
త - ని చెం - - త ॥ - స గ ము తె లి సి ॥ కొ - నే - జా డ ॥

ని ని ధా పా ప మ పా ॥ - - - - - - ॥
ఎ - - - ట్టి - ద్దో ॥ - - - - - - ॥

- ప మ గ మ దా ని ॥ సా స ని సా - ॥ స రి గా మ గ ॥
- త గు లు - కొం త ॥ చూ ప - మే - ॥ త రు వా - త ॥

రి స ని ద ని ని సా ॥ - స స సా స ని స రి స ని ॥
నా - - - త ని కి ॥ - త గు లు క - లి - గి - ॥

ద ని స రి స ని ద పా ॥ పా ప మ గ మ గా ॥
తే ని - - - - - ను ॥ త మ - కిం - చి ॥

ని ని ద ప మ గ మ గ రి స ॥
ని - ప్పు - - - డు - - - ॥ ॥వెగ్గళించి॥

అవతారిక :

శ్రీ వేంకటనాథుని సర్వేశ్వరత్వమును, భూ నభోంత రాళముల నిండియున్న విశ్వరూపమును తలంచుకొనుచు అయ్యవారు ఆ మహానుభావునకు శరణని చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణం :

వసంతరాగము ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళజన్యము. రి స గ మ ద ని స । సా ని ద ని ద మ గ మ ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. సంగీత సంప్రదాయ ప్రదర్శినియందును, పూర్వాచార్యులును చెప్పియున్నారు. సర్వకళాకోవిదుడును, మహానుభావుడును యగు రామరాజ భూషణుడు పంచమ ప్రయోగమును చెప్పియున్నారు. ఐనను వాడుకయందు 'గ మ ద మ' అను ప్రయోగమే తప్ప, పంచమ ప్రయోగము వినబడుట లేదు. 'పూర్వ వసంత' అను నొక రాగము ఉత్తర హిందుస్థానమున వాడుకయందున్నట్లు తెలియుచున్నది. ఇది నేడు మనము పాడుకొనుచున్న వసంత వలె నున్నది. అన్నమయ్య వారి రచనలు యిందే స్వర పరుపబడినవి.

వసంత—ఆది

ఇతర మెరగ గతి యిదియె శరణ్యము
సతత పూర్ణునికి శరణ్యము ॥ పల్లవి ॥

సర్వ లోకముల సాక్షి కాచిన
సర్వేశ్వరునకు శరణ్యము
ఉర్వికి మింటికి నొక్కట పెరిగిన
సార్వభౌమునకు శరణ్యము ॥ ఇతర ॥

శ్రీకాంత నురము చెంగట నిలిపిన
సాకారునకును శరణ్యము
పైకొని వెలిగెటి పరం జ్యోతియై (యా)
సౌకుమారునకును శరణ్యము ॥ ఇతర ॥

తగ నివాపరములు దాసుల కొసగెటి
జగదీశ్వరునకు శరణ్యము
నగు (శ్రీ) వేంకట నాథుడ నీకు
సగుణ మూర్తి యిదె శరణ్యము ॥ ఇతర ॥

అ : 11–81

ప. స మ గ మ ద ద ద మ | గ గ మ గ | రీ స ని ||
ఇ త ర మె ర గ గ తి | యి ది యొ శ | ర ణ్య ము ||

స రి స ని స ని ధ ధ | ని సా ని | సా - - ||
స త త పూ - ర్ణు ని కి | శ ర ణ్య | ము - - || ||ఇతర||

చ. దా ద ద ద మ గ మ | దా ద మ | మ గ మ మ ||
స్వ ర్గ లో - క ము ల | సా మ్రొ - | కా - చి న ||

స మ మ గ మ ద ద మ | గ మ గ మ | దా - - ||
స - ర్వే - శ్వ రు న కు | శ ర - ణ్య | ము - - ||

ద మ ద ద ని ద ద | ని స స | రీ రీ స స ||
ఉ - ర్వి కి మిం టి కి | నొ క్క ట | చె రి గి న ||

సా ని దా ద ద మ | గ మ గ రి | సా - - ||
సా ర్వ భౌ ము న కు | శ - ర ణ్య | ము - - || ||ఇతర||

అవతారిక :

"పుట్టిన మరణముల సందడి యందు తిరుగు లాడుచుండెడి జీవులు హరి స్మరణమును పట్టుకొమ్మను మరచి యేమరినచో ఇంకేమి గలదు ? సూర్య చంద్రులకు ఉదయాస్తమయములు నిర్ణీతములై నడుచుచునే యున్నవి. అద్దమునందలి నీడల వంటివగు జగద్వ్యాపారములలో తగిలి యేమరవద్దు సుమీ ! లోపల, బయట నిండియున్న ఆ శ్రీహరి, వేంకటపతి, ఆతనిని మరువక కడతేరు మార్గమును వదలక సాధించు" మని తన మనసునకు, చెప్పుకొనుచున్నట్లు అయ్యవారందరికీ బోధించుచున్నారు.

వసంత — ఆది

మఱచితి మంచే మరి లేదు
తటితో దలచవో దైవపు (ము) మనసా ॥ పల్లవి ॥

పుట్టుచు నున్నది పోవుచు నున్నది
పట్టపు జీవుల ప్రపంచము
నట్టనడుమనే నరహరి నామము
గుట్టున దలచవో గొనకొని మనసా ॥ మఱచితి ॥

పొద్దు వొడుచునదె పొద్దు గుంకునదె
తిద్దిన జగముల దిన దినము
అద్దపు నీడల యంతర్యామిని
వొద్దనె తలచెనో నరవో (తలచవో వొనరగ) మనసా ॥ మఱచితి ॥

లోపల వెలుపల లోగొని వున్నది
శ్రీపతి మహిమల సృష్టి యిదే
యేపున శ్రీ వేంకటేశ్వరు డితడే
చాపని నమ్మిచు దలచవో మనసా ॥ మఱచితి ॥

ప. స గ మ గ మా దా | మ గ మా | దా - - ||
మ అ చి తి మం చే | మ రి లే | దు - - ||

ద ని స ని స రి స ని | దా మ మ | గ రి సా ||
త ఱి తో - ద ల చ వో | దై వ ము | మ న సా ||

॥మఅచితి॥

చ. మా మ గ గ రి రి స | స ఽ ని స గ | మా మ మ ||
పు ట్టు చు ను - న్న ది | పో - వు చు | ను న్న ది ||

మ గ మ మ దా మ మ | గ మ ద ద | దా - - ||
ప - ట్ట పు జీ వు ల | ప్ర పం - చ | ము - - ||

దా మ ద ద ని దా | ద మ ద ని | సా ని స ||
న ట్ట న డు మ నే | శ్రీ - వా రి | నా మ ము ||

స ని స గ రి స ని ద | మ ద మ గ | రి రి సా ||
గు - ట్టు న ద ల చ వో | గొ న కో ని | మ న సా ||

॥మఅచితి॥

అవతారిక :

"శ్రీకాంతుడగు వేంకటనాథుడు కలియుగమునందు జీవులకు కొంగు బంగారమై శేషగిరి యందున్నాడు. ఈతని వైభవములే ముజ్జగముల యందలి ముదములు, ఆమోదములు. ఈతని ఆనందములే లోకముల యునికి, మనికి, వేదములను రక్షించుటకు మత్స్యమై, అమృతమును దేవతలకు ఇచ్చుటకు కూర్మమై, దైత్యులను సంహరించుటకు వరాహమై, ప్రహ్లాదుని రక్షించుటకు నారసింహుడై, బలి నణచుటకు వామనుడై, గర్వోద్ధతులైన దుష్ట క్షత్రియుల బారి నుండి శిష్టులను కాపాడుటకు పరశురాముడై, అనాథులను కాచుటకు సీతారాముడై, భూమి భారమును తొలగించుటకు శ్రీ కృష్ణుడై, లోకములయందు సుఖ శాంతులను నెలకొల్పుటకును, ధర్మమును కాపాడుటకును, ఆయా సమయముల యందు అవతరించి ఆనందించెడి ఆ పరమాత్ముని విభవమే యిది" యని అయ్యవారు శ్రీనివాసుని వైభవములను కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

పాడి ప్రాచీన రాగము. స రి మ ప ద ప ని స । స ని ప ద ప మ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 15వ మేళమగు మాయామాళవ గౌళ జన్యము. ఇందు ఆధునికుల రచనలు కానవచ్చుటలేదు. తాళ్ళపాకవారి రచన లనేకములు గలవు. ఒకప్పుడిది బహుళ ప్రచారమున గల రక్తి రాగములలో నొకటియేమో!

పాడి — ఆది

అందరి బ్రదుకులు నాతనివే
కందువెల్ల శ్రీకాంతు నిదే ॥ పల్లవి ॥

వేమరు జదివెడి విప్రుల వేదము
సోము (మ) కవైరి యఖో విభవం
శ్రీమించు నమరుల జీవనమెల్ల సు
ధామ ధనుని సంతత కరుణే ॥ అందరి ॥

హితవగు నిలలో సీసుఖమెల్లను, దితి సుత దమనుడు దెచ్చినదే
తతి తల్లి దండ్రి తానై కాచిన, రతి ప్రహ్లాద వరదుని కృపే ॥ అందరి ॥

అలరిన యమరేంద్రాదుల బ్రదుకులు, బలి బంధను కృప బరగినవే
బలసి మునుల యాపదలు వాపుటకు, బలునృప భంజను పరిణతలే ॥ అందరి ॥

పూని యనాథుల పొందుగ గాచిన, జానకీ విభుని సరసతలే
నానా భూ భరణంబులు నందుని, సూనుడు చేసిన సుకృతములే ॥ అందరి ॥

తలకొని ధర్మము తానై నిలుపుట, కలుష విదూరుని గర్వములే
నిలిచి లోకములు నిలిపిన ఘనుడగు, కలి యుగమున వేంకటపతివే ! ॥ అందరి ॥

అ : 11–123(ii)

ప. ప మ ప ప ద ద ప ప | ప మ ప మ | మ రి రీ ||
అం - ద రి బ్రతు కు లు | నా - త ని | వే - - ||
రి స రి మ మ ప ప మ | పా ద ద | పా - - ||
కం - దు వె - ల్ల శ్రీ - | కాం తు ని | దే - - || ॥అందరి॥

చ. ప మ ప ప ద ద ప ప | ప మ ప ప | ద ద ప ప ||
వే - మరు చ ది వెడి | వి - ప్రు ల | వే - దము ||

ప ద ప ని స స స ని | స స రీ రీ | సా - - ||
సో - ము క వై - రి య | శో - వి భ | వం - - ||

స రీ మ మ రీ రీ స స | స ని స రీ | రీ స స ని ||
శ్రీ - మిం చు న మరు ల | జీ - వ న | మె - ల్ల సు ||

ప స స ని ప ద ప మ | ప ద ప మ | రి మ పా ||
ధా - మ ధ ను ని సం - | త త క రు | ణే - - || ॥అందరి॥

ఆవతారిక :

విరహోత్కంఠిత యగు నాయికను వర్ణించుచు 'నీవు ప్రత్యక్షమై ఆమెకు వరమీవయ్యా. నీ యందలి విరహముచే తాప మధికమై నిట్టూర్పులు విడచుచు, నీ కూటముల తలపులు మనసు నిండి, కన్ను లరమోడ్చి, నులి వెచ్చని విరహమున, జడలు కట్టిన కురులతో అదనెరుగక, నిరాహారియై నీ తలపుల పులకరింతలో వనవాసమును చేయుచు నివ్వెరపాటున మౌనియై తపము చేయుచున్నది. ఈమెను కరుణించవయ్యా" అని చెలి నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించుచున్నది.

పాడి—రుంపె

ఇదివో యింతట వరంబీవయ్యా
కదిసి ప్రత్యక్షంబు గావయ్యా చెలికి ॥ పల్లవి ॥

తరుణి నిను బెడబాసి తపము శాయగ దొడగె
విరహంపు నులిగరుల విరి జడలతో
అరమోడ్పు కనుగొనల ఆనందముల తోడ
బరువైన నిట్టూర్పు పవనము తోడ ॥ ఇదివో ॥

ముదిత నిను దలపోసి మునిమార్గమున జెలగె
మొదల నివ్వెరపాటు మౌనంబుతో
వదలని పులగముల వనవాసములతోడ
అదనెరగని నిరాహారంబుతోడ ॥ ఇదివో ॥

ఉవిద నీతో గూడి యోగంబు సాధించె
వివరంబు తోడ శ్రీ వేంకటేశ
నవకమగు రతుల నానా విధంబులతోడ
కవగూడి యున్న చిరకాలంబుతోడ ॥ ఇదివో ॥

శ్యం : 13—290

ప. స రి మ పా | ద ప ని సా || రిం రిం స ని ప ద ప మ ప ద | పా ప మ రి స ||
ఇ ది వో ఇం | త టి వ రం || బీ - - - వ - - - - - | య్యా - - - - ||

స ని ప ద ప | నీ సా రిం || మా ప ద ప మ ప | స ని ప ద ప మ రి స ||
క రి సి ప్ర - | త్య క్షుం బు || గా వ - - - య్య | చె - లి - కి - - - ||
॥ఇదివో॥

చ. ప ద ప ద ద | ప ద ద ప ప మ మ ||
త రు ణి ని ను | బె డ బా - - - సి ||

రి మ ప పా ద ప ప మ | రి రి స ని స ||
త ప ము సే - - - - | య గ దొ డ గె ||

ఫ ధ ఫ ని స | రి స స ని స రి ||
వి ర హాం - బు | ను లి కు - రు ల ||

స రి మ మ మ | పా ద ప ప మ పా - ||
వి రి జ డ ల | తో - - - - - - ||

వ ద పా ప మ | వ ద ప ని స ||
అ ర మో డ్పు - | క ను గొ న ల ||

స రిం మా మా ప మ రిం రిం | స స ని సా స ||
ఆ - - నం - - - ద | ము ల - తో డ ||

- ప ని స రిం రిం | రిం రిం రీ రిం ||
- బ రు వై - న | ని - ట్టూ ర్పు ||

స ని ప ద ప మ | పా ప మ రి స ||
ప - వ న ము ల | తో డ - - - ||
॥ఇదివో॥

అవతారిక :

వేంకటపతి సన్నిధి నుండి వచ్చిన చెలులు పద్మావతీదేవికి విభుని వినయములు వర్ణించుచు "దేవి ! స్వామి నీకు దాసుడట. నీ పసుపులను చేయు కింకరుడట, నీవు తన కడ లేకుండుటచే అహిపతి శయనంబు బహు తాపంబగుచు, తాను బహు వేదనలకు పట్టుపడుచున్నాడట. ఇవిగోనమ్మా, అతని రహస్యపు లేఖలు" అని చెప్పుచున్నారని అయ్యవారు శ్రీనివాసుని విరహమును వివరించుచున్నారు.

పాడి—ఆది

విభుని వినయములు వినవమ్మా నిను
నభయం బడిగే నయ్యో తాను ॥ పల్లవి ॥

రహస్యమున శ్రీరమణుడు పంపిన
విహరణ లేఖలు వినవమ్మా
అహిపతి శయనంబతి తాపంబై
బహు వేదన కగపడెనట తాను ॥ విభుని ॥

ఆదిమ పతి నీయడుగుల కెరగిన
వేదాంత రచన వినవమ్మా
నీ దయ గానక నిమిషమె యుగమై
ఛేదంబున నలగేనట తాను ॥ విభుని ॥

కింకరుడట నీ కినుక సేతలకు
వేంకట పతి గతి వినవమ్మా
సంకె లేక నీ చనవున జగములు
కొంక కిపుడె చేకొనెనట తాను ॥ విభుని ॥

ప. - మ పా ద ద ద ప మ రి రి స | స ని ఫ ధ ఫ ని | సా - రి మ మ ||
- వి భు ని వి - న - య ము లు | వి - న - వ - | మ్మా - - ని ను ||

- ప దా ప నీ స ని సా | స ని ప ద ప మ రి స | స రి మ ప దా ||
- అ భ యం - బు డి గీ | న - - - యో - - - | తా - - - ను ||

॥విభుని॥

చ. ప దా ద ద ద దా | - ప దా వ మా | రీ రి స ||
ర మా స్య ము న శ్రీ | - ర మ ణు డు | పం పి న ||

- స రీ మ మా పా ద ద ప మ | మ ప ద ద ప మ | రి స రి మ పా ||
- వి హా ర ణ లే ఖ - లు - | వి న వ - - - | మ్మా - - - - ||

- ప దా ప నీ సా స ని సా | స రీ మా రీ | రీ స నీ సా ||
- అ హి ప తి శ య - నం | బ - తి తా | వం - - బై ||

- ప దా ప నీ స ని స స | స ని ప ద ప మ రి స | స రి మ ప దా ||
- బ వు వే - ద న క గ | ప - డె - న - ట - | తా - - - ను ||

॥విభుని॥

అవతారిక :

శ్రీహరిని ఆదిదేవునిగా చెప్పుచు అవయవములయందు శిరస్సు, ఇంద్రియములయందు మనస్సు, గుణము లన్నిటియందు పరమజ్ఞానము యెట్లు ముఖ్యములగుచున్నవో, అట్లే మంత్రములన్నిటి యందలి సారమును శ్రీ వేంకటేశ్వరుని నామమునందే యున్నదని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

ఈ బౌళి రాగము ప్రాచీన రక్తి రాగములలో నొకటి. దీనిని పూర్వాచార్యులు ఘనరాగ ఉత్తర పంచకమున చేర్చియున్నారు. ఇది మాయా మాళవగౌళజన్యముగా యివ్వటి గ్రంథకర్తలు వ్రాసియున్నారు. ఆరోహణ- స రి గ ప ద స్, అవరోహణ- స్ ని ద ప గ రి స అని యుండుటచే ఇది 51వ మేళమయిన కామవర్ధని జన్యమనిననూ అనవచ్చును ఉత్తర దేశస్థులు ఇదే ఆరోహణావరోహణములు గల రాగమును 'త్రివేణి' యందురు. తాళ్లపాక వారి రచనల యందు యీ రాగము కొంచెమధికముగనే కనబడుచున్నది. దీనికి సన్నిహితములగు మాయామాళవగౌళ జన్యములును అగు రాగములు ఇప్పుడు వాడుక యందు లేనివి ఎన్నో యీ వీరి రచనలయందు కనబడుచున్నవి:

బౌళి—ఆది

వెదకిన నిదియే వేదార్థము
మొదలు తుదలు హరిమూలంబు ॥ పల్లవి ॥

మునుకొని అవయవములు యెన్నైనా
పనివడి శిరసే ప్రధానము
యెనలేని సురలు యెందరు గలిగిన
మునుపటి హరియే మూలంబు ॥ వెదకిన ॥

మోవని యింద్రియములు యెన్నైనా
భావపు మనసే ప్రధానము
యీవల మతములు యెన్ని కలిగినా
మూవురలో హరి మూలంబు ॥ వెదకిన ॥

యెరవగు గుణములు యెన్ని కలిగినా
పరమ జ్ఞానము ప్రధానము
యిరవుగ శ్రీ వేంకటేశ్వరు నామమె
సరవి మంత్రముల సారంబు ॥ వెదకిన ॥

అ : 11–141(i)

ప. గ ప ప ద ద స స ని | ని ద ద ప | ప ద పా ||
వె ద కి న ని ది యే - | వే - దా - | - ర్థ ము ||

గ ప ప ద ప ప గ రి | గ ప గ రి | సా - - ||
మొ ద లు తు దలు హా రి | మూ - లం - | బు - - ||

॥ వెదకిన ॥

చ. గ ప ప ప ప ద ద ప | ప గ గ ప | పా ద ప ||
ము ను కొ ని అ వ య వ | ము లు ఎ - | నై నా - ||

ప ప ద ప ప ప గ రి | గ రి రి | సా - - ||
ప ని వ డి శి ర సే - | ప్ర ధా న | ము - - ||

ప గ వ ప ప ద ద ప | ద స స రి | రి స స స ||
ఎ న లే - ని సు ర లు | ఎం - ద రు | క లి గి న ||

స రి గ ప గ రి సా | స ని ప ద | స ని ద ప ||
ము ను ప టి హా రి యే | మూ - లం - | బు - - - ||

॥ వెదకిన ॥

అవతారిక :

నాయిక శ్రీ వేంకటేశ్వరుడగు తన నాయకునితో సల్లాపములాడుచు "సృష్టి యందలి వైచిత్ర్యము నేమనవచ్చునో! కొందరికి కొన్ని హితవులై ఆనందము కలిగించునవియై యుండగా, కొందరికి బాధలను కలిగించునవిగా నున్నవి. కర్పూరము విరహులకు బాధ కలిగించును. పుష్పములలో కెల్ల రాజువంటిదగు చంపకమునకు భ్రమరములు తొలగిపోవును. చందమామను చూచి కమలములు తలలు వంచుకొనును. ఇట్లే కామినుల నవ్వులు, జంకెనలు, సిగ్గు పడుటలు వంటివి నాయకులకు ఆనందముతో కూడిన తియ్యని బాధను కలిగించును. నీవు గనుక నేనంగీకరించి పొందితిని సుమా!" అని గోముగా చెప్పుకొనుచున్నది.

ఇందు అన్నమయ్యవారు చమత్కారములగు నుపమానములతో రాత్రి యంతయు తన ప్రియునితో నాయిక గడిపినట్లు సూచించుటకో యనునట్లు ప్రాతఃకాలోచితమగు బౌళి రాగమున ఈ పదమును పాడుకొన్నారు.

బౌళి—త్రిపుట

ఏమని చెప్పగవచ్చు యింతా నీ భాగ్యమే
వేమారునెంచి చూచితే వింతలై నిలుచును ॥ పల్లవి ॥

ధరలో కప్పుర మందరికి జల్లనై యుండు
విరహులకై తేను వేడై యుండును.
తరుణులకు నవ్వులు తగ వినోదమైయుండు
కెరలించి నీకవే వెంగములై పరగును ॥ ఏమని ॥

ఇమ్ములి సంపంగి పూవులిందరి కితవై యుండు
తుమ్మిదల కై తేనే దొరయకుండు
కొమ్మలకు జంకెనలు కోరి సింగారాలై యుండు
వుమ్మడి నీకై తే మర్మా లొరయుచుండును ॥ ఏమని ॥

భూమికెల్లా ఇందమామ పొసగించు వేడుకలు
తామరల కై తేవే తలవంపులు
కామించి (శ్రీ) వేంకటేశ గక్కన నన్నేలితివి
యీమేలు నీ కై తేను యియ్యకోలై యుండను (?,) ॥ ఏమని ॥

కృం : 13–150

ప. - - స రి | గా పా || గ పా ద ని ద | పా గ రి ||
- - ఏ - | మ ని || చె ప్ప - - - | గ వ - ||

సా గ | పా - ద సా || స ని ద ని దా | పా గ రి || సా
చ్చు యిం | తా - - నీ || భా - - - - | గ్య మే - || -

- - ప ద | సా సా || రి స రి గా స | రీ రీ ||
- - వే - | మా రు || ఎం - - చి - | చూ చి ||

రీ స | స ని పా ద ప || ప గ ద ప ద ప | గ వ గ రి సా ||
తే విం | త - - లై - || ని - లు - - - | చు - - - ను || ॥ఏమని॥

చ. - - స రి | గా గా || గ ప ద ప గ ప | గ రి రీ సా ||
- - భూ మి | కె ల్లా || చం - ద - - - | మా - - మ ||

- - స రి | సా స ని ధా || ప ధ సా | స రి స రి గా గా ||
- - పొ స | గించు - - || వే - డు | క - - - - లు ||

- - గ ప | దా సా || స ని ద ని దా | పా పా ||
- - తా మ | ర ల || కై - - - - | తే నే ||

గ రి స రి గా | ప గ దా పా || - - ప గ | పా దా ||
త ల వం _ - | పు - - ఱు || - - కా - | మిం చి ||

ప ద సా | స గ రీ రి || రీ గ ప | గ రి స రి గా గ రి రీ ||
శ్రీ - వేం | క - - టే || శ గ - | క్ష - - - - న - - ||

స సా | స ని ద ప చా || - - ప ద | సా సా ||
న న్నే | లి - లి - వి || - - యీ - | మే లు ||

రి స రి గా స | రీ రీ || రీ స | స ని పా ద ప ||
నీ - - కై - | తే ను || - యి | య్య - - కో - ||

ప గ ద ప ద ప | గ ప గ రి సా ||
లై - యుం - - - | డు - - - ను ||

॥పమని॥

అవతారిక :

జీవికి కలుగు సుఖ దుఃఖములు, తుది మొదలు లేని పుట్టుట, గిట్టుటలు మొదలగు వాటికి తాను బాధ్యుడ ననుకొనుట తక్క, నిజమునకు ఇవి యన్నియు శ్రీ వేంకటేశ్వరుని లీలలేయని తెలుసుకొను జ్ఞానము పొందుటకు ప్రయత్నించుటయే సార్థకత యగునని అన్నమయ్య వారు చెప్పుచున్నారు

బౌళి — రూపకం

ఏది తుద దీని కేది మొదలు
పాదు కొను హరి మాయ బరగు జీవునికి ॥ పల్లవి ॥

ఎన్ని బాధలు తనకు నెన్ని లంపటములు
యెన్ని వేదనలు మరి యెన్ని దుఃఖములు
ఎన్ని పరితాపంబు లెన్ని తలపోతలు
ఎన్ని చూచిన మరియు నెన్నైన గలవు ॥ ఏది తుద ॥

ఎన్ని కొలువులు దనకు నెన్ని యగుచరణములు
ఎన్ని యాసలు మరియు నెన్ని మోహములు
ఎన్ని గర్వములు దనకెన్ని దైన్యంబులివి
ఇన్నియును దలప మరి యెన్నైన గలవు ॥ ఏది తుద ॥

ఎన్నిటికి జింతించు నెన్నిటికి హర్షించు
నెన్నిటికి సాశించు నెన్నిటికి దిరుగు
ఇన్నియును దిరువేంకటేశులీలలు గాగ
నెన్ని చూచినను చానెవ్వడును గాడు ॥ ఏది తుద ॥

అ : 11—(ii) 86

ప. ప ద స స రీ ॥ సా స సా ॥ రీ గ రీ సా ॥
ఏ - ది తు ద ॥ దీ ని కే ॥ ది మొ ద లు ॥

సా రీ గ రీ ॥ స స స ని ద ॥ ప ప ద ప గ ॥
పా దు కొ ను ॥ వా రి మా - య ॥ ల ర గు జీ - ॥

ప ద పా - ॥
వు ని కి - ॥ ॥ ఏదితుద ॥

చ. పా ద పా ॥ ద ప ద ప ద ॥ పా ద పా ॥
ఎ న్ని కా ॥ ధలు త నకు ॥ నె న్ని లం ॥

ద ప ప గా ॥ గా ప ప ద ॥ ద ని ద ద ప ॥
పటము లు ॥ ఎ న్ని వే - ॥ ద న లు మ రి ॥

పా ద పా ॥ ప గ పా - ॥ పా ద ద సీ ॥
ఎ న్ని దుఃఖ ము లు - ॥ ఎ న్ని ప రి ॥

రీ స సా రీ ॥ సా రీ గ పీ ॥ గా రీ సా ॥
తా - పం బు ॥ లె న్ని త ల ॥ పో త లు ॥

సా రీ సీ ని ॥ ద ద ప ప గ ॥ గా పా ప ॥
ఎ న్ని చూ - ॥ చి న మ రి యు ॥ నె న్నై న ॥

ద ని ద పా ॥ గా ప ద ప ॥ గ రి స రి గా ॥
గ ల వు - ॥ ఎ న్నై - న ॥ గ ల వు - - ॥ ॥ ఏదితుద ॥

అవతారిక :

"పద్మావతీదేవి పెదవులపై గల కస్తూరి గురుతులు, కనుకొలనుల యందలి కెంపుల తళుకులు, చెక్కులపై జారెడు చిరు చెమటలు మొదలగునవి గమనించిన చెలులు ఎకసక్కెము లాడుచు గద్దరి తిరువేంకట పతికి, ఆమె వ్రాసిన లేఖలా! ఆతని హృదయమున ఆమె నాటిన చూపులు వెనుకకు తీసుకొనగా అంటిన నెత్తుటి మరకలా! అతని కరుణా కటాక్షము తనపై ప్రసరింపగా పారవశ్యమున ప్రవహించిన ఆనందామృత ప్రవాహములా అని వేడుకగా మాటలాడుకొనుచున్నా" రని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

నాదనామక్రియరాగము ప్రాచీనము. ని స రి గ మ ప దా - ద ప మ గ రి స ని ఆరోహణావరోహణములు కలిగియున్నను మధ్యస్థాయి యందలి నిషాదమును కొంచెముగా సోకించెడి సంగతులను కలిగియున్నది. 'ప ని ద పా' అను ప్రమోగమున కించిత్ కైశికి నిషాదము కూడ వేయుట వైణికుల సంప్రదాయము గనుక దీనిని భాషాంగమనియే చెప్పుకొన వలెను. ఇది యిప్పటి మాయామాళవగౌళ మేళజన్యము. వెంకటముఖి సంప్రదాయమున ఈ రాగమును సంపూర్ణ సంపూర్ణముగా యెంచి మాయామాళవగౌళ మేళమునకును దీనికిని అంతగా భేదము లేదేమోనని తోచుచున్నట్లుగా చెప్పియున్నారు. క్షేత్రజ్ఞుని పదమునందు కనబరచిన రాగస్వరూపమే ఇప్పుడును వాడుకలోనున్నది. ఇందు పదములయందుగల రాగ స్వరూపము నిషాదాంత్యముగనే కనబడుచున్నది.

నాదనామక్రియ - చతురశ్రఏక

ఏమొకో చిగురు టధరమున యెడచెడ గస్తురినిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదు గదా ॥ పల్లవి ॥

కలికి చకోరాక్షికి గడ కన్నులు గెంపై తోచిన
చెలువం బిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువున ప్రాణేశ్వరుపై నాటిన యాకొన చూపులు
నిల్లువున భెరుకగ నంటిన నెత్తురు గాదుగదా ॥ ఏమొకో ॥

పడతికి చనుగవ మెఱుగులు పై పై బయ్యెద వెలుపల
కడుమించిన విధమేమో కనుగొనరే చెలులు
ఉడుగని వేడుకతో ప్రియుడొ త్తిన నఖశిరేఖలు
వెడలగ వేసవికాలపు వెన్నెల గాదు గదా ॥ ఏమొకో ॥

ముద్దియ చెక్కుల కెలకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగు లివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపు జెమటల అందము గాదు గదా ॥ ఏమొకో ॥

కృం : 12–82

ప. - స స స స రి స ని̇ | ని̇ స స రి | రి స స స ||
- ఏ మొ కో చి గు రు ట | ధ ర మున | యొ డ సె డ ||

- రి ప మ గా రి స | - ని̇ ని̇ ని̇ | స స రి రి ||
- క స్తు రి నిం డె ను | - భా మి ని | వి భు న కు ||

సా రి ప ప మ గ రి | గ మ గా రి రి | సా - - ||
వ్రా సి న ప - త్రి క | కా - - దు గ | దా - - ||

సా స రి గ మ గా రి రి | సా - - | - - - - ||
ఓ హో - కా - - దు గ | దా - - | - - - - || ॥ఏమొకో॥

చ. - మ మ మ మ మా మా | గ మ ప ద | పా ప మ ||
- క లి కి చ కో రా | ఱి కి క డ | క న్నె లు ||

పా దా పా ప మ | ప ప దా | పా ప మ ||
క్రొం వై ళ్ళో చి న | చె లు వం | బి ప్పు డు ||

గా రీ సా స రి | స ని స రి | గా - - ||
దే మో చిం తిం - | ప రె చె లు | లు - - ||

- మ మ మ మ మా మా | గ గ మా ప మ | గా మ గ రి రి ||
- న లు పు న ప్రా ణే | శ్వ రు పై - - | నా - - టి న ||

గా మా ప మ గా మ గ రి రి | - ప ప స ప | స రి స ని ||
యా లో న - చూ - - పు లు | - ని లు పు న | పె రు క గ ||

సా రి ప ప మ గ రి | గా మ గ రి రి | సా - - ||
నం - టి న నె త్తు రు | కా - - దు గ | దా - - ||

ని స రి గా మ గ రి రి | సా - - | - - - - ||
ఓ హో - కా - - దు గ | దా - - | - - - - ||

॥ఏమొకో॥

అవతారిక :

శ్రీందు లక్ష్మీ నారాయణులగు నాయికా నాయకులను చూచి ఆనంద పరవశులై చెలులు "పున్నమి వెన్నెల, పూవుల వాసన వలెనున్నది మీ జోడు, పాలజలనిధిపై తేట బంగారు లోపల వన్నె వలె నున్నది మీ కలయిక, మన్మథుని పుట్టినిల్లు ఆపె నీ యురమునపై నున్న సోయగమును చూచి ఏమని మెచ్చగలము! అందరిని కన్నతల్లి, ఆది మూలము అగు మీరు యిందు (శ్రీ) వేంకటేశ్వరుడు అలమేలు మంగలై అవతరించి మమ్మేలు చున్నారు" అని అయ్యవారు అనుచున్నారు.

నాదనామక్రియ — రూపకం

దేవర వైభవ మిన్నిటా దేవులాయె నాపె నీకు
ఆవల మిమ్మిద్దరి నేమని పొగడేమయ్యా ॥ పల్లవి ॥

పున్నమ వెన్నెల జోడు పూవులలోని వాసన
ఉన్నతమీరి నీ వురమెక్కెను.
మన్నన సంపదరాశి మదనుని పుట్టినిల్లు
వన్నెతో నీకు రాణివాసమాయను ॥ దేవర ॥

పాలజలనిధి తేట బంగారు లోపలికళ
కీలితముగా నీ కెంగేలు వట్టెను.
మేలుకో సాకారము మించులోకము భాగ్యము
తాలిమితో నీకు మూలధనమాయను ॥ దేవర ॥

అందరిని గన్నతల్లి ఆది మూలమైన లక్ష్మి
కందువ నీ ముంజేతి కంకణమాయెను
యిందునె (శ్రీ) వేంకటేశ యీపె సర్వమోహనము
కందువాయ నిన్ను గూడె (డి) కలిమెల్లా మెచ్చె ॥ దేవర ॥

కళం : 13–8

ప. సా - రి | గ రి సా || రి స | స స ని సా ||
దే - - | వ ర వై || తి వి | - న్ని - టా ||

- స రి | మ మా మ || గ మ ప ద | ప మ గ మ ప మ గ రి ||
- దే - | వు లా యె || నీ - - - | పె - నీ - - - కు - ||

మ గ | మ పా ప మ || ద ప | ద ని ద ప ||
ఆ - | వ లా - - || మి - | మ్మ - ద్ద రి ||

మా | మ గ మ పా ప మ || ద ద ప మ | గ మ ప మ గ రి సా ||
నే | మ - ని బొ గ - || డే - - - | మ - - - - - య్యో || ||దేవర||

చ. - మ | మ మా ద ప ప || ప ప మ గ | గ రి గా మా ||
- పు | న్న మ - - వె || న్నె - ల - | తో - - డు ||

- మ | మ మ గ ప మ గ రి || స ని సా | - రి గ రి గా ||
- పు | వ్వు ల - లో - - - || ని - వా | - - స - నా ||

- స | రి స రి స ని || సా - రి | గ రి గా ||
- ఉ | న్న తి మీ - - || రి - - | నీ - - ||

మ ప | ప ప మ గ మా ప ద || పా | - - - - ||
యు ర | మె - - - - కె - || ను | - - - - ||

- గ | మ ప దా || ప ద | ని ప దా ||
- మ | న్న న సం || ప ద | రా - సి ||

మ ద | ప ద ని ప || ద మ | ప గ మా ||
మ ద | ను ని వు - || ట్టి ని | - - ట్లు ||

- మ | మ మా మ || గ మ ప | మ మ ప ద ద ||
- వ | న్నె తో - || నీ - - | కు రా - - ణి ||

మ ప | మ గా మ || ద ద ప మ | గ మ ప మ గ రి సా ||
వా - | స మా య || ను - - - | - - - - - - - - ||

సా - రి | గ రి సా || రి స | స ప ని సా ||
దే - - | వర వై || తి వి | న్ని - - టా ||

॥దేవర॥

అవతారిక :

ఇందు నాయకుని చేతలను దెప్పిపొడుచుచు 'చెలి నీ తలనే పొద్దు పొడిచెనా. నీవంటి వారు లోకమునం దెందరో కలరు. ఈల కూరలో వుప్పు చాలదని ఇల్లాలిని వేధించువారు లేరా! అట్లే యున్నవి నీ చేతలు' అని శ్రీ వేంకటేశ్వరునకు ఎక సక్కెముగా హెచ్చరించుచున్నది. ఇందు ఆనాటి సామెతలు కొన్ని అయ్యవారు చెప్పియున్నారు.

నాదనామక్రియ—రూపకం

నీ తలనే వేగెనా నిన్ను దూర బనిలేదు
జాతి బుల్ల దీగెలకు సారెనలుగుదురు ॥ పల్లవి ॥

తియ్యని మాటలెపో తెఱువ మోవినాడేది
కయ్యమడిచి వూరకే కారమనేవు
అయ్యారో నీవే కాదు ఆలి నొల్లనివారు
వొయ్యనె యీలకూరకు వుప్పు చాలదందురు ॥ నీ తలనే ॥

చల్లని చూపులెపో సతి కన్నుల జల్లేవి
వొల్లని వాడవై అవే వుడుకనేవు
మెల్లనె నీవు కాదు మేలు మేలు అంటే నీళ్ళు
బల్లిదులైన వారు పాటి గంప దెత్తురు ॥ నీ తలనే ॥

కూరిమి కొగిలేనా కొమ్మ నిన్ను గూడినది
వీరాల నీ వేమిటికో బిగువనేవు
యీ రీతి శ్రీ వేంకటేశ యేకమైతి వితరులు
మేర మీరే వారి గంటే మిక్కిలి లోనౌదురు ॥నీ తలనే ॥

కృం : 18—50

ప. స రి | ప మ గా || రి స | రి గా - ||
నీ - | త ల నే || వే - | గె సా - ||

మ గ | మ పా మ || ద ప | ద మ పా ||
ని - | న్ను దూ ర || ప ని | లే - దు ||

మా | మ మా మ || గ మ | ద ప దా ||
జా | తి పు ల్ల || తీ - | గె ల కు ||

మ ప | మ గ రి గ || ప మ గ రి | సా - - ||
సా - | రె న లు గు || దు - - - | రు - - ||

|| నీ తలనే ||

చ. - ప | ప పా - || ప మ ప | ద ప మా ||
- తి | య్యా ని - || మా - - | ట లె పో ||

గ మ | ప ప మ గ రి || స రి | గ రి గా ||
తె రు | వ మో - - బి || నా - | డే - ది ||

సా | రి స స ని || సా | రి గా - ||
క | య్య మ డి చి || వూ | ర కే - ||

గ మ | ద ద ప మ గ రి || ప మ గ రి | సా - - ||
కా - | ర - మ - నే - || - - - - | వు - - ||

- గ | మ పా ప మ || ప ద ని | - ప ద ప ||
- అ | య్యా రో ని - || వే - - | - కా - దు ||

పా | ద ప మా ప మ || గ రి | గా మా ||
ఆ | లి - నో ల్ల - || ని - | వా రు ||

- మ | మ మ మా || మ మ గ | మ ద ప దా ||
- వో | య్యె నె యీ || ల కూ - | - ర - కు ||

- ప | ద పా ప మ || గ మ ప ద | ప మ గ మ ప మ గ రి ||
- వు | వ్వు చా ల - || దం - - - | దు - రు - - - - - ||

స రి | ప మ గా || రి స | రి గా - ||
ని - | త ల నే || వే - | గె నా - ||

॥ నీ తలనే ॥

అవతారిక :

"చరాచరమయమగు సృష్టియంతయును నిండియున్న దెవరు? వేరు వేరు నామములతో వెలసియున్న యీ దేవతలందరును ఎవరు? అవాఙ్మానస గోచరుడవైన నీ వొక్కచోటనే యుందువనుకొన్నాను. సర్వజ్ఞుడై సంచరించు వాడెవ్వడు? జీవాత్మల వెంట పరమాత్ముడవై నీవున్నావనుకొనినచో జగన్నాటక సూత్రమును త్రిప్పుచున్నవారెవ్వరు? విశ్వపరిపూర్ణులము, దైవములము అని చెప్పుకొనుచున్న వీరందరును యెవరు? శ్రీ వేంకటాద్రి యందు స్థిరమై నీ వుండగా యిది యంతయు యెట్లు జరుగుచున్నది?- ఈ మాయారహస్యమును విశదీకరింపుమయ్యా!" అని అయ్యవారు వేంకటాధీశ్వరుని ప్రార్థించుచున్నారు.

నాదనామక్రియ — చాపు

ఈ సుర లీమును లీచరాచరములు
ఈ సకలమంతయు నిదియెవ్వరు ॥ పల్లవి ॥

ఎన్నిక నామములిటు నీవై యుండగ
ఇన్ని నామముల వారిది యెవ్వరు
ఉన్న చోటనే నీ వుండు చుండగ మరి
యిన్నిటా దిరుగు వారిది యెవ్వరు ॥ ఈ సుర ॥

ఒక్క రూపై నీవు వుండుచుండుగ మరి
తక్కిన యీ రూపములు తామెవ్వరు
ఇక్కడ నక్కడ నీవు యిటు ఆత్మలలో నుండ
మక్కువ నుండు వారు మరి యెవ్వరు! ॥ ఈ సుర ॥

శ్రీ వేంకటాద్రిపై చెలగి నీ వుండగా
దైవంబులను వారు తామెవ్వరు
కావలసిన చోట కలిగి నీ వుండగా
ఈ విశ్వపరిపూర్ణు లిది యెవ్వరూ ॥ ఈ సుర ॥

ప. నీ - | స స స రి || గ గా | రి సా ||
యీ - | సు ర లీ - || ము ను | లీ చ ||

నీ స | స స స రి || రి మా | మ మ ప మ ||
రా చ | ర ము లు - || యీ - | స క ల - ||

గా మ | గా రి రి || గా రి | సా - - ||
మం త | యు ని ది || యె వ్వ | రు - - || ॥ యీ సురలీ ॥

చ. రి మ మ | మా మా || గ మా | ప ద పా ||
ఎ - న్ని | క నా || మ ము | లి టు నీ ||

మా ప | పా ప మ || మ ద ద | దా ద ప ||
వై - | యుం డ గ || యి - న్ని | నా మ ము ||

పా మ | గా మ మ || పా ద | పా - - ||
ల - | వా రి ది || యె వ్వ | రు - - ||

మ ద ద | దా ద ప || పా మ | గా రీ ||
వు - న్న | చో ట నె || నీ - | వుం డ ||

గా మ | పా మ గ || రీ రి | సా ని ని ||
గా - | మ రి - || యి న్ని | టా తి రు ||

సా రి | గా రి రి || గా రి | సా - - ||
గు - | వా రి ది || యె వ్వ | రు - - || ॥ యీ సురలీ ॥

అవతారిక :

"ఇరువదియైదు తత్త్వములు గల యీ దేహమున నుండెడి జీవాత్మ తన చెంతనే గల పరమాత్మను గుర్తింపనేరక అణువు మొదలు బ్రహ్మపర్యంతము నిండియున్న ఆతని యునికిని తెలుసుకొనలేక వెదకులాడుచు, దేవదేవుడగు వేంకటనాథుని సేవకులకు ఇది యంతయు జగన్నాటక సూత్రధారి యాడెడి నాటక మేనని తెలియును. ఈ తెరమరుగు తెలియనివారికే" నని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

గుండక్రియ ప్రాచీనరాగములలో నొకటి. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళజన్యము. అవరోహణమునందు స ద ని ప ద మ ప మ గ రి స- ఆరోహణమునందు సంపూర్ణము కలిగిన యీ రాగమును పూర్వాచార్యులు ప్రథమ యామమున గానము చేయదగినదని చెప్పియున్నారు. అన్నమయ్యవారి తరువాత, మేళకర్తలు పుట్టి సంపూర్ణ సంపూర్ణమగు మాయామాళవగౌళ ప్రచారమునకు వచ్చి, వక్ర సంపూర్ణమగు యీ రాగము మరుగున పడిన దేమోనని తోచుచున్నది. ఇందు ఇటీవలి వారివి ఒకటి రెండు రచనలు తప్ప కానవచ్చుట లేదు. ఇది అయ్యవారి కాలమున ఎక్కువగా ప్రచారమునందున్నట్లున్నది. ఇందు తాళ్ళపాకవారి రచనలెన్నియో గలవు.

గుండక్రియ — ఆది

తెలియని వారికి దెరమరుగు
తెలిసిన వారి కి దిష్టం బిదియే ॥ పల్లవి ॥

కన్నుల యెదుటను గాంచిన జగమిది
పన్నిన ప్రకృతియు బ్రహ్మమునే
యిన్నిట నుండగ నిదిగాదని వారి
గన్నచోట వెదకగ బోనేలా ॥ తెలియని ॥

అగపడి యిరువదియైదై జీవుని
దగిలిన వెల్లా దత్వములే
నగవుల నిదియును నమ్మగజాలక
పగటున దమలో భ్రమయగ నేలా ॥ తెలియని ॥

అంతరంగుడును నర్చావతారము
నింతయు శ్రీ వేంకటేశ్వరుడే
చెంతల నీతని సేవకులకు మరి
ద్రోహతి కర్మముల తొడసిన నేలా ॥ తెలియని ॥

అ : 11(i)–28

ప. స రి మ మ గ గ రి రి | స రి గ స | రీ - - ||
తె లి య ని వా - రి కి | తె ర మ రు | గు - - ||

ప మ ప ని స ని స రి | స ని ప ద | ప మ పా ||
తె లి సి న వా - రి కి | ది - ష్టం - | బ ది యే ||

॥ తెలియని ॥

చ. ప మ ప ప ని ని స స | స ని స స | రీ రీ స స ||
క - న్ను లె యె దు ట కు | కా - చి న | జ గ మి ది ||

స రీ మ మ గ గ రీ రీ | గ గ రీ రీ | సా - - ||
ప - న్ని న ప్ర కృ తి యు | బ్ర - హ్మ ము | నే - - ||

స ని స రీ రీ స స స | స ని స రీ | రీ స స ని ||
యి - న్ని టి నుం - డ గ | న ది గా - | ద ని వా రి ||

ప ని స స రీ స స ని | ప ద ప మ | గ రి సా ||
గ - న్న చో - ట వె ద | క గ బో - | నే - ల ||

॥ తెలియని ॥

అవతారిక :

"మనసును నిశ్చలముగా నుంచుకొనుట యను యోగమును సాధించిన వారు యోగులు. ఈ యనుభవమునందలి ఆనందము వారికే తెలియును. నిద్రయందు అవయవము లన్నియు తమ పరులను వదలి ఎట్లు నిశ్చలముగా నుండునో అట్లే పరమాత్మునిపై భారమునుంచి, చింతలను త్యజించిన వారికి భవ బంధములు తొలగిన ఆనందము కలుగుచున్నది. గతమునందు తాను పొందిన యనుభవములను తలచుకొని మానవులు సుఖదుఃఖములను మానసికముగా యెట్లు పొందుచున్నారో అట్లే పరమాత్మని సాన్నిధ్యమును భావించుకొని, ఆ శ్రీహరి సన్నిధియందలి ఆనందమును పొందవచ్చును కదా! ఇట్లే జీవులు భావనా ప్రపంచమునందు ప్రయత్నించి తాము యెత్తిన అసంఖ్యాకములగు జన్మల లయందలి యనుభవములను యెట్లు పొందుచున్నారో యట్లే పరమాత్మునియందు లగ్నమనస్కులై, శ్రీ వేంకటనాథుని సేవించుట యందు గల ఆనందమును గ్రహించుకొని చింతలను దూరము చేసుకొని నిశ్చలత్వములోని పరమానందమును పొందుటకు ప్రయత్నించ వచ్చును కదా?" అని అయ్యవారు చెప్పుచున్నారు.

గుండక్రియ—ఆది

నిశ్చింతము పరమం సుఖమను మాటే నిజము నిజము తెలియరుగాని
ఆశ్చర్యంబిది పరమయోగులకు ననుభవులకు దృష్టాంతము సుండీ ॥ పల్లవి ॥

కర చరణాదులు గల చైతన్యము గక్కున భానువుపై నుండి
సరుగన సడిలిన నిద్రామందము సమకూడీ నరుల కటువలెనే
పరమాత్మునిపై సకలోద్యోగవు (గో) పాయంబులు దాటిగవిడిచి
ధరదానుండిన బ్రహ్మానందము తను దానే పైకొను జుండీ ॥ నిశ్చింతము ॥

ఉన్నతి దానొక దేశము లోపల నుండి క్రితము చూచిన నవియెల్లా
అన్నిదేశములు నటుదల పోసిన యంతకు గోచరమైనట్లు
ఎన్నగ బూర్వజ్ఞానంబున సర్వేశ్వరుడగు హరి దలచినను
సన్నిధియగు సుజ్ఞానానందము సత్యము సత్యంబదిసుండీ ॥ నిశ్చింతము ॥

ననిచిన ప్రపంచ కల్పములలో నానావిధముల జంతువులు
తనదా జూడగ రాని రూపులద్దములోపల గన్నట్లు
ఘనుడగు శ్రీ వేంకటపతి రూపము గక్కున నెదుటనె సేవించి
అనయము తనుదా సంతసించుటే యాత్మానందంబిది సుండీ ॥ నిశ్చింతము ॥

ప. మా - మా - ప ద ద ప మ | మ గ మా ప మ | గ స రీ ||
ని - శ్చిం - తం ప ర మం - | సు ఖ మ ను - | మా - ఱే ||

- స నీ ఫ ఫా స ని స రి | గ రి గా | మ - - ||
- ని జ ము ని జ ము తె లి | య రు గా | నీ - - ||

ప ద నీ స రీ స ని | స స రీ గ | మ గ రీ స ||
ఆ - శ్చ ర్యం - బి ది | ప ర మ యో | - గు ల కు ||

ని ని స స ని ని పా | ద ప ప మ | గ రి గ మ ||
న ను భ వు ల కు దృ | ష్టాం - త ము | సుం - డీ - || ॥నిశ్చింతము॥

చ. మ మ మ మ గ మ గ రి | స రి స ని | స రి గ గ ||
క ర చ ర ణా - దు లు | గ ల చై - | త - న్య ము ||

మా మ మ గా రి రి | స ని స రి | సా సా ||
గ్ర క్కు న పా ను పు | వై - నుం - | డి - ||

ని ని స స రి రి స ని | స రి గా | మా మ మ ||
స ర గు న స డ లి న | ని - ద్రా | మం ద ము ||

స రి గా మా మ గ | మ ప ప ద | పా - - ||
స మ కూ డి న రు | ల కు టు ల | నే - - ||

మ మ పా ద ద పా | మ మ పా | దా ని ని ||
ప ర మా త్ము ని వై | స క లో | ద్యో గ వు ||

సా రీ గ గ రీ | స ని స రీ | సా - - ||
పా యం బు లు దా | ది గ వి డి | చీ - - ||

ని ని సా రీ స ని | స రీ స ని | ప ద ప మ ||
ధ ర దా నుం డి న | బ్ర - హ్మ - | నం - ద ము ||

ప ద ప ని స ని ప ద | ప మ గ రి | గా - - ||
క్ష ణ ధా - నే - వై - | కొ ను ఱు - | డీ - - || ॥నిశ్చింతము॥

అవతారిక :

'మాకు ప్రాయములు, కాయములు యిచ్చి, అన్నలు, తమ్ములు, భార్యాబిడ్డలు మొదలగు రూపములలో బంధములు పన్నియుంచితివి. కాని నిజమునకు నీ వొక్కడివే నా వాడవు. ఈ చుట్టములు పక్కములు, సుఖములు, దుఃఖములు నాకు వలదు ఇందిరా రమణా! ఇది యంతయు నీ మాయ! తల్లి దండ్రులు, అన్నదమ్ములు మొదలగు వేషములు వేయించితివి. నా చేతను తప్పులను చేయించితివి. ఏది యేమైనను ఇవి యన్నియు నీ చేతలని నమ్మిన నాకు నీవు దక్క వేరేమియు వలదు.' అని అయ్యవారు లోక వ్యాపారమంతయు శ్రీ వేంకటేశ్వరుని మాయా విలాసములతో కూడిన ఒక నాటకమని వర్ణించుచున్నారు.

రాగ లక్షణం :

గుజ్జరి ప్రాచీన రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళజన్యముగా చెప్పుకొనవలెను. కాని యీ రాగ స్వరూపమును గమనించినచో మాళవగౌళకు పూర్వమే ఇది అత్యంత ప్రధానమగు రాగములలో నొకటిగా నున్నట్లు తోచుచున్నది. సంపూర్ణ సంపూర్ణములుగా నుండినను కొన్ని వక్ర సంచార ప్రయోగముల వలన రాగములు వేరు వేరు పేర్లతో గుర్తింపబడుచున్నట్లు ప్రాచీనుల వ్రాతల వలన తెలియుచున్నది. స రి గ మ ప ద ని స - స ద ని ప మ గ రి స అని ఒకరును, స ని స ద ని ప ద మ ప మ గ రి స అని ఒకరును చెప్పి ఇందు గల గీతకీర్తనాదులను గమనించి ఆరోహణావరోహణములు తెలుసుకొనవలెనని చెప్పియుండుటచే, ఈ రాగమును అధ్యయనము చేయుటకు కొంత ఇబ్బంది కలుగును. ఐనను ఇందు మనకు దగ్గరి వారగు త్యాగరాజస్వామివారి కీర్తనలు గమనించినచో రాగస్వరూపము కొంత విశదమగును.

గుజ్జరి — చాపు

పాయ మంటా ముది మంటా బహురూపము యిక
నే యెడ గాచెదు మము నిందిరారమణ ॥ పల్లవి ॥

అన్నలంటా తమ్ములంటా అండ్లంటా బిడ్డలంటా
పన్నుకొని తిరిగేరు బహురూపాలు
ఎన్నిక దినములలో నెవ్వరికి నేనేమి గల
రిన్నిటికి నీవే నాకు నిందిరా రమణ ॥ పాయము ॥

చుట్టమంటా పక్కమంటా సుఖమంటా దుఃఖమంటా
పట్టులేక తెచ్చుకొన్న బహురూపము
వట్టి వెతల బడి వాడు దేరేము
ఎట్టు సేసినను జేయు మిందిరా రమణ ॥ పాయము ॥

తల్లులంటా దండ్రులంటా తప్పులంటా నొప్పులంటా
బల్లిదుల జేయలేని బహురూపాలు
వెల్లి గొన్న కృపతోడి వేంకటేశుడ నాకు
నెల్ల నాడు నీవే కల విందిరా రమణ ॥ పాయము ॥

అ : 11(2)55

ప. పా ద | దా ప మ || గ మా | గా రీ ||
పా య | మం టా - || ము ది | మం టా ||

మ గ మ | పా ప మ || గ రీ | సా సా ||
బ హు - | రూ - - || ప ము | యిం కా ||

నీ ని | సా స రి || గ మా | గా రీ || గా మ | గా రి రి || సా - | - - - - ||
ఏ యె | డ గా - || చె దు | మ మ్మ || యిం ది | రా ర మ || ణా - | - - - - ||
॥ పాయ ॥

చ. మా మ | మా మ గ || మా ప | పా ప మ ||
అ న్న | లం టా - || త మ్మ | లం టా - ||

మ దా | దా ద ప || ప మ ప | పా పా ||
ఆం - | డ్లం టా - || బి - డ్డ | లం టా ||

మా ప | ప ద ద ప || దా ని | స స స రీ ||
ప న్ను | కొ ని తి రు || గే రు | బ హు రూ - ||

రీ సా | సా సా || సా రీ | గా రీ రీ || స సా | స ని సా ||
ప్రా - | లు - || ఎ న్ని | క ది న || ము ల | లో - - ||

స రీ ని | సీ ద ని ప || ద మ ప | గ మ ప ప ||
నె - వ్వ | రి కి నే - || నే - - | మి - గ ల ||

మ ద ద | ద వ ప మ || మ ప మ | గా రీ ||
ది - న్ని | టి కి నీ - || వే - - | నా కు ||

గా మ | గా రి రి || సా - | - - - - ||
యిం ది | కా ర మ || ణా - | - - - - ||

॥ పాయ ॥

అవతారిక :

ఇందు 'ఋణాను బంధ రూపమున మానవులు బంధితులు కాకుండునట్లు చేసుకొను'డని చెప్పుటకు అయ్యవారు కొన్ని యుదాహరణలు యిచ్చియున్నారు. "అప్పులేని సంసారము, తప్పులెన్నుచు, తగ్గింపబడని జీతము, కంతలు లేకుండ నుండెడి గుడిశె, చింతలు లేని మనసుతో త్యాగుటకు అంబలి, తిరుగుబోతు కాని తరుణి, వింత వింత అడ్డంకులతో నుండెడి సంపద, ఇతరులచే తిట్లు తినకుండెడి బ్రతుకు, అవసరము లేని వారిచే తాకబడక శుచిగా నుండెడి కూడు, రట్టు కాకుండ నుండెడి గుట్టు గల జీవితము, శుష్కప్రియములకన్న ఇచ్చినంత దానము, 'ఈతకాయ యిచ్చి తాటికాయ పుచ్చుకొను' సామెత వంటి మేలు, రంపపు కోతల వంటి కోరిక- ఇటువంటి వాటియందు చిక్కుకొనక తృప్తి గలిగి వేంకటాచలపతియందు లగ్నమైన మనసుతో జీవించుట మానవులకు సుఖమనుచున్నారు.

ఇందు అయ్యవారు వాడిన వాక్యము లొక్కొక్కటియు సామెతల రూపమున వారి కాలమునందు వాడుక యందుండి యుండవచ్చును. ఇందలి సామెతలు ఇప్పటికిని మనకు వినబడుచునేయున్నవి.

గుజ్జరి—త్రిశ్రఏక

అప్పులేని సంసారమైన పాటే చాలును
తప్పు లేని జీతమొక్క తారమైన జాలు ॥ పల్లవి ॥

కంత లేని గుడి సొక్క గంపంతయిన జాలు
చింతలేని యంబలొక్క చేరెడే చాలు
జంతగాని తరుణి యే జాతైన నదె చాలు
వింత లేని సంపదొక్క వీసమే చాలు ॥ అప్పు ॥

తిట్టు లేని బ్రదు కొక్క దిన మైన నది చాలు
ముట్టు లేని కూడొక్క ముద్దెడే చాలు
గుట్టు చెడి మను కంటె కొంచెపు మేలైన జాలు
వట్టి జాలి బడుకంటె వచ్చినంతే చాల్చు ॥ అప్పు ॥

లంపట పడని మేలు లవలేశమే చాలు
రొంపి కంబమౌకంచె రోయుచే చాలు
రంపపు గోరికకంచె రతి వేంకట పతి
పంపున నాతని జేరే భవమే చాలు ॥ అప్పు ॥

అ : 11(2)–48

ప. గా మ పా ద | పా పా ప మ || గా మ పా ద | పా - పా - ||
అ ప్పు లే ని | సం సా ర - || మై న పా చే | చా - లు - ||

పా ద పా మ | గా మ గా రి || గా మ గా రి | సా - సా - ||
త ప్పు లే ని | జీ త మొక్క || ఠా ర మై న | చా - లు - || ॥అప్పు॥

చ. మా మ మా మ | గ మ పా పా || మ ద చా చా | ద ప పా పా ||
కం త లే ని | గు డి సొక్క || గం - పం తై | నా - చా లు ||

మా ప చా ని | సా స సా ని || సా రిం రిం గా | రీ - సా - ||
చిం త లే ని | అం ఖ లొక్క || చే రె డే - | చా - లు - ||

సా రిం గా రిం | స స రిం సా ని || సా రిం గ రీ | స స సా సా ||
జిం త గా ని | త రుణి యే - || జా తై - న | న దె చా లు ||

సా రిం సా ని | సా ద నీ ప || చా మ పా గ | మా ద పా - ||
విం త లే ని | సం పదొ క్క || పి న మే - | చా - లు - || ॥అప్పు॥

అవతారిక :

మానవులు సాధించవలసిన పరమావధి నిన్ను శరణు వేడుటయే! వారు పొందదగిన యోగము, నీ యందు మనసును లగ్నము చేయుటే! చరాచర మయమగు సృష్టి యందంతటను నీవే యనియు, నీ యందే సృష్టియున్నదనియు, జీవులను వారి శరీరములును నీ యధీనమునందే యున్నవనియు నీవే మాయను సృష్టించినను, మాయ యందు జారవని, అణువుకన్న చిన్నయై బ్రహ్మముకన్న యెక్కువై పూసలలో దారము వలె నున్న నీవే తన యందు గల పరమాత్మవని జీవాత్మ తెలుసుకొనుటయే వేదాంతమనియు, ఆత్మకు లోపల, బయట ఉండెడి నీ యునికియే వైకుంఠమనియు, యీ ఆనందమును తెలిసి నిన్ను భజించెడి వారమగు మమ్ము కాపాడుమని పరమ సత్యమును, వేదసారమును అగు పరమాత్మ తత్త్వమును ఇందు అయ్యవారు చెప్పుచున్నారు.

గుజ్జరి — ఆది

ప. ద ప ద మ ప గ మ గ | పా మ గ | రీ స స ||
హరిహరి నిను స క | లాం త - | ర్యామివి ||

సా రి గ గ మ ప మ | మ ద దా | పా - - ||
ఆ త్మ ద ల చు చే - | యో - గం | బు - - ||

మ మ మా మ మ మా | గ మ ప ద | ప మ గా ||
శ ర ణా గ త ర | క్షా - మ ణి | ని - న్నే ||

మ గ మ ద ప మ గా | గ గ రి రి | సా - - ||
శ ర ణ ని యె డి దే | తు ది ప ద | ము - - || ॥ హరి ॥

చ. స రి రీ రి రీ | స రి గ మ | గ రి రి స ||
నీ - యం దే యీ | స చ రా - | చ ర మును ||

స్నీ స స రీ స రి | గా మ గ | - రి రి స ||
నీ వె చ రా చ ర | మం దు ని | - త్య మును ||

సా రి గ గా గ రి | రి మ మ ప | గా మ మ ||
పా య క వుం డు ట | గ ని త ల | పో యు ట ||

గ గ మా పా ప మ | మ ద దా | పా - - ||
ప ర మా ర్థం బు ల | సా - రం | బు - - ||

మా ప ప దా ని ని | స ని స ద | ని ప ద ప ||
కా యము జీ వుడు | నీ - య ధీ | - న మై - ||

మ మ ప ప ద ద ని ని | ప ప ద ద | నీ స స ||
క లు గ గ ప్రకృ తి యు | బు రు షు డా | - ని టు ||

స రిగ మ గా రిరి | స రిగ గ | రి రి స స ||
మా - య ల ముం తు వు | మా - య కు | జో ర వ ని ||

సని సద ని ప ద మ | పా మ గ | రి రి సా ||
మ తి ద ల పో - యు ట | సు జ్ఞా - | నం - బు ||

॥ హరి ॥

అవతారిక :

ఎచట నుండియో ఇచటికి వచ్చి తిరిగి యెచటికో పోయెడి ఈ జీవునకు అశాశ్వతమగు ఇందును అందును పరమాత్మయొక్కడే శాశ్వతముగా పొందదగినవాడు అని చెప్పుచు 'భవకూపములో పడి బాధ పడుచున్నప్పుడు నన్నిహితుడగు బంధువు యితడే! స్వర్గనరకముల యందు ఈతని చేతనే త్రిప్పబడుచుండుము గనుక ఇతనినే దిక్కని నమ్మినచో యిక కష్టములుండవని, పశు పక్షి, మృగాదులయందు జన్మించి నోరెత్తి బాధలను చెప్పుకొనలేక తనకు తాను తన కంటె బలవంతుల బారి నుండి రక్షించుకొనలేక, దుఃఖములు బాధలు పొందుచుండెడి వేళ దిక్కై, మనలను కాపాడెడి వాడితడేయని, మానవ జన్మమెత్తినను శిశువుగా వృద్ధుడుగా ఇతరుల దయాధర్మములకు తలయొగ్గి యుండవలసిన నాడును, కామ సుఖములలో చొక్కి మై మరచిన సమయముల యందును, యీవల నావల సర్వమునకును దిక్కని నమ్మిన ఇతడు నన్ను చేరదీసి కాపాడుచున్నాడు. మరువక (శ్రీ) వేంకటేశ్వరుని సేవించుట మంచిది— అని తన మనసునకు చెప్పుకొనుచున్నట్లు అయ్యవారు లోకులకు విశదీకరించుచున్నారు.

గుజ్జరి—ఆది

ఇతరము లన్నియు నడు మంత్రములే యొంచి చూచినను యింతాను
హితవగు బందుగు డీశ్వరుడొకడే యీతని మరవకు మీ జీవాత్మ ॥ పల్లవి ॥

భవ కూపంబుల బడలెడి నాడు పాయని బంధువు డితడొకడే
దివి స్వర్గంబును దేలెడినాడు తిరుగబాయకె (డె) పుడితడొకడే
నవ నరకంబుల నలగెడినాడు నటనల బాయ డితడొకడే
యివల నవల హృదయేశుడు విష్ణుడు యీతని మరవకు మీ జీవాత్మ ॥ ఇతర ॥

పశు మృగాదుల వొడలెత్తినప్పుడు పాయని బందుగు డితడొకడే
విశదపు దుఃఖపు వేళలనైనా విడువని బంధుగు డితడొకడే
శిశువైనప్పుడు వృద్ధినపుదు చిత్తపు బందుగు డితడొకడే
దశావతారపు విష్ణుడొకడె యీతడని తలచు మీ జీవాత్మా ॥ ఇతర ॥

భావజ కేలిని జొక్కినప్పుడు ప్రాణబంధువు దితడొకడే
యీవల నావల నిహపరములలో నిన్నిటి బంధువు దితడొకడే
దైవము దానని శరణనియెడు నను దగ్గరికాచెను యితడొకడే
(శ్రీ) వేంకటగిరి నాయకు డితడే చేరి భజించుము జీవాత్మా ॥ఇతర॥

అ : 11(1)–104

ప. స ని స ద ని ప ద మ । ప ప మ గ । మ మ పా ॥
ఇ త ర ము ల - న్ని యు । న డు మం - । ప్ర తి మే ॥

మా గ మా ప ద మ । మ ప ద ని । సా - - ॥
యెం చి చూ చి న ను । యిం - తా - । ను - - ॥

స రి గ మ గా రి రి । స రి గ గ । రి రి సా ॥
హి త వ గు బం దు గు । డీ - శ్వ రు । డొ క డే ॥

స ని స ద ని ప ద మ । పా మ ప । ద ని సా ॥
యీ - త ని మ ర వ కు । మీ జీ - । వా - త్మ ॥ ॥ ఇతర ॥

చ. ద ద దా పా ప మ । మ ప ప మ । గా మా ॥
భ వ కూ పం బు ల । బ డ వె డి । వా డూ ॥

గా మ మ పా ప మ । మ ప ద ద । పా - - ॥
పా య ని బం ధు వు । డి త డొ క । డే - - ॥

మ ము మా మా మ మ । మ గ మ ద । పా ప మ ॥
ది వి స్వ ర్గం బు ను । దే - లె డి । నా డు - ॥

మ గ మ మ ద ప ప మ । గ గ రి రి । సా - - ॥
తి రు గ బా - య డె పు । డి త డొ క । డే - - ॥

ప రి గ మ పా ప మ । ప ద ని ని । సా సా ।।
న వ న ర కం బు ల । న ల గె డి । నా డూ ।।

స ని స ద ని వ ద మ । ప ప ద ని । సా - - ।।
న ట న ల ఖా - య డు । ఇ త డొ క । డే - - ।।

స రి గ మ గ గ రి రి । సా రి స । ని స స ।।
యి వ ల న వ ల మ్మా ద । యే శు డు । వి ష్ణు డు ।।

స రి స ద ని ప ద ప । పా మ ప । ద ని సా ।।
యీ - త ని మ ర వ కు । మీ జీ - । వా - త్మ ।। ॥ ఇతర ॥

అవతారిక :

"మాపై దయ పుట్టి మమ్మేలితివి. మేలిమి గల దెల్ల మెరిసెను. అందము, జాణ తనము గలిగిన మా చేయి పై నాయెను. మాకు చనవులిచ్చితివి. ఓ వేంకటేశ్వరుడా రావయ్యా మావద్దకు." అని రూప గర్వితులగు సుందరీమణులు స్వామిని ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణం :

సింధు రామక్రియ ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా వినబడుచున్నది. ప్రాచీన లక్షణకారులు దీనిని 45వ మేళమగు శివ పంతువరాళి జన్యమని చెప్పుచున్నారు. కాని యిందు రచనలు మాత్రము కానవచ్చుటలేదు. 15వ మేళ జన్యముగా నున్న సింధురామక్రియ యందు త్యాగరాజస్వామి వారి కీర్తనలు ఒకటి రెండు కనబడుచున్నవి గనుక యిట్లే తాళ్ళపాక వారి రచనలు స్వరపరుచుట జరిగినది.

స గ మ ప ద ని స ఆరోహణ
స ని ప ద ప మ గ రి గ స అవరోహణ

సింధురామక్రియ — త్రిపుట

మేలు గలంతాను మెరసేను
తాలిమితో నిట్టే మా దండకు రావయ్యా ॥ పల్లవి ॥

మన సొక్కటాయ నింక మామాట వింటివి
ననుపై నా సెలవికి నవ్వు వచ్చెను
చెనక గానే నాకు చేయి మీదాయ నేడు
తనిసితిమింకాను మా దండకు రావయ్యా ॥ మేలు ॥

చలమెల్ల నీడేరె చనవు మాకిచ్చితివి
కళలు నా మోమున గడునిండెను
కొలువులో నుండగానే కూటములు దైవారె
తలకొని యిపుడు మా దండకు రావయ్యా ॥ మేలు ॥

నిండెను సంతోసము నెమ్మది నన్నేలితివి
మెండుగ శ్రీ వేంకటేశ మెచ్చితి నిన్ను
పండు మోవి తేనె తోనె ఫలమొందె రతులెల్లా
దండియై యున్నాడవు మా దండకు రావయ్యా ! ॥ మేలు ॥

కృం : 19–128

ప. - - స ని | సా గా || మ ప మా - గ | మా పా ||
- - మే - | లు గ || లం - - - - | తా ను ||

- - ద ద | పా - మ గ మ ప ద || ప మ గ మ ప మ | గా రి గ ||
- - మె - | ర - - నే - - - || - - - - - - | ను - - ||

సా గ మ | ప ద ని సా || స ని సా రి స ని స | స ని ప ద పా ||
- తా - | లి - - మి || తో - - - - - - | ని - - - ట్టే ||

పా స ని | ప ద ప మ పా || గ మ ప ద ప మ | గ రి గా || సా
మా దు - | డ - - - కు || రా - - - - - | వ - య్యా || - ॥ మేలు ॥

చ. - - ప ద | పా పా || ప మ గ మ ప ద | ప మ గ రి గా ||
- - మ న | సా క్క || టా - - - య - | ని - - - కా ||

మా గ మ | పా ద ప ప మ గా || స ని ఫ ధ ప | ధ ని సా ||
- మా - | కూ - - - - ట || విం - - - - | టి - వి ||

- - స గ | మా పా || ప ద ని ప ద మ | ప ప మ గ మా ||
- - న ను | పై నా || నె - - ల - - | వి - - - కి ||

- - గ మ | పా ని ద ని సా స ని || ప ద మ ప గ మ | పా పా ||
- - న - | వ్వి - - - - - - - || వ - - - - - | చ్చె ను ||

- - గ మ | పా ద ని || సా - | సా రి స ని సా ||
- - చె న | క గా - || నే - | నా - - - కు ||

సా స గ | మా గ రి గా || స సా రి స ని | సా సా ||
- చే - | యి మీ - - || దా - - - యె | నే డు ||

- - స గ | మ గ స రి సా || స ని స ప ద వ | ద ని సా ||
- - త ని | సి - - - తి || మిం - - కా - - | ను - మా ||

- - స ని | ప ద ప మ పా || గ మ ప ద ప మ | గ రి సా ||
- - దం - | డ - - - కు || రా - - - - - | వ - య్యా ||

సా స ని | సా గా ||
- మే లు | గ లం ||

అవతారిక :

నాయిక ముగ్ధ, స్వాధీనపతిక, ఆమె చిలిపి చేతలను మందలించుచు 'నీవు జాణవు, తెలివైనదానవు నీ కన్న అనుభవము గల దాననైన నా మాటలు వింటివా నీ నాథుడు ఇంకను నీకు పరవశుడై యుండును నీవు చిలిపి చేతలు మాని ఆతని కిష్టములు, అనుకూలములునగు పనులను జేసి ఆనందింప జేయుము.' అని చెలిక తెబుద్ధులు గరపుచున్నది. ఇందు ఓర్పు, నేర్పు, సిగ్గు యెగ్గు లెన్నని తనము, మొదలగు మంచి గుణములు గల నాయిక నాయకుని యెట్లు వశపరుచుకొనగలదో అయ్యవారు హృద్యంగముగా చెప్పియున్నారు.

సింధురామక్రియ — రూపకం

యింకనైన రావే యిదే వచ్చె రమణుడు
మంకు లేకుండితేను నీ మగడిట్టె మెచ్చును ॥ పల్లవి ॥

సిగ్గు గల దానికి చెల్లును పంతము లెల్లా
యెగ్గు పట్టని దానికి నెనయు బొందు
వొగ్గి వినయపు దాని కొన గూడు వేడుకలు
వెగ్గళించక నా బుద్ధి వించె బతి మెచ్చునే ॥ యింక ॥

వోరిచి వున్న దానికి వొద్దికొ జుట్టరికము
నేరిచిన దానికి నిండు సిరులు
మేరతో నవ్వేదానికి మిక్కుటమౌ రాజసము
యీ రీతి నా బుద్ధి వించె నీ విభుడు మెచ్చునే ॥ యింక ॥

గుట్టున నున్న దానికి గుణము లోజకువచ్చు
దిట్టయైన దానికి తేకువ గల్గు
నెట్టన శ్రీ వేంకటేశ నిలయుడు నిన్ను నేలె
యిట్టినా బుద్ధి వించె నీతడింకా మెచ్చునే ॥ యింక ॥

ప. - ప । గ మా ప ॥ ద ప మా । పా - - ॥
- ఱం । క నై న ॥ రా - - । వే - - ॥

స స ని । ప ద పా - మ ॥ గ మ ప ద । ప మ గ మ గ రి గా ॥
ఇ దె - । వ - చ్చె - - ॥ ర - మ - । - - ణు - - - డు ॥

- మ । ప పా ద ప మ గ మ ॥ ప ద । ప ని సా ॥
- మం । కు లే - - - కుం ॥ డి లే । - ను నీ ॥

సా స ని । ప ద పా ॥ గ మ ప ద । ప మ గ మ గ రి గా ॥
మ గ - । డి - ప్పె ॥ మె - - - । - - చ్చు - - - ను ॥ ॥ ఇంక ॥

చ. - మ గ । మ ప పా ॥ ప ద ని । ప ద మ ప ॥
- గు - । ట్టు న ను ॥ న్న - - । దా - ని కి ॥

- గ మ । గ సా స ని ॥ ఫ ధ । ఫ ధ ని సా ॥
- గు ణ । ము లో జ - ॥ కు - । న చ్చు - ను ॥

- గ । మ పా ద ॥ ప ద ని ద । ప మ ప ప మ గ మా ॥
- ది । ట్ట యై న ॥ దా - - ని । - - కి - - - - ॥

గ మ ప మ । గ రి గా - ॥ స గ । మ పా - ॥
జే - - - । కు - వ - ॥ క - । ల్గు ను - ॥

- ప । ద ప ని ॥ సా । స ని స గ గ ॥
- నె । ట్ట న ట్లి ॥ వేం । క - టే - శ ॥

- గ మ । - గ రీ గా ॥ ప మ గ । మ గ స స ॥
- ని ల । - య్యు - డు ॥ ని - - । న్ను నే - రె ॥

- స । స సా స ని ॥ ప ద । ప ద ని సా ॥
- ఇ । ట్టి నా - - ॥ ఉ - । ద్ధి విం - చే ॥

- స ని । ప ద ప మ ॥ గ మ ప ద । ప మ గ మ గ రి గా ॥
- నీ - । త డిం కా - ॥ మె - - - । - - చ్చు - - - నే ॥ ॥ ఇంక ॥

అవతారిక :

"నేను ఆతని చిన్నెలు చేతలు చూచి మేల మాడుకొనగా, నీవు ఇవన్నియు నాతనికి చెప్పి, నాపై కోపము తెప్పించి, పుణ్యము కట్టు కొనుచున్నావు ఇంకను ఆతనికి బుద్దులు చెప్పి నాపై మనసు విరచుటకు చూచుచున్నావు." అని చెలిమిక త్తెను దెప్పి నాయిక కోపగించుకొనుచున్నది.

రాగ లక్షణము :

సావేరి పూర్వ ప్రసిద్ధములగు రక్తి రాగములలో నొకటి. ఇది మేళకర్తల ఆవిర్భావమునకు ముందు నుండియు వాడుకయందున్న రక్తిరాగము. ఐనను ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా చెప్పుకొనుచున్నాము. స రి మ ప ద స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. తారస్థాయి యందు స రి ప మ గ రి సా అను ప్రయోగము గలదా అనియు, 'స ని స' మ గ మ అను ప్రయోగములు కలవా అనియు, విద్వాంసుల మధ్య వాదోపవాదములు గలవు. కాని ఇప్పుడు లభ్యమగుచున్న రచనలలో ప్రాచీనములగు క్షేత్రజ్ఞులవారి పదములలో ఇట్టి ప్రయోగములు గలవు. కనుక వాటిని పాటించినచో తప్పేమియు లేదు. ఆరోహణావరోహణములపై ఆధారపడక రాగచ్ఛాయలను గమక వికారులను తెలిసి పాడుకొన దగిన అఠాణా, ఆహిరి, సైంధవి, వరుస్సేని వంటి రాగములలో నిదియొకటి అని తెలిసికొనినచో ఇట్టి వాదోపవాదములకు తావుండదు.

సావేరి—త్రిపుట

కానివమ్మా యీ పుణ్యము గట్టుకోవమ్మా
పూని యాతని కెంతేసి బుద్దులు చెప్పేవు ॥ పల్లవి ॥

నే నాతడు రాకుండగా నేరము లెంచిన వెల్లా
కానుకగా బట్టితివి కాంతునికి
మేనిపై మచ్చము చూచి మెల్లనే నే నవ్వితేను
నిక్కిగా నాతని పంతము రేపేవు ॥ కాని ॥

తక్కి వుండిన యాతని దప్పులు వట్టినవెల్లా
దక్కున మోసి చూపితి వాతనికి
వెక్కసపు జెమటకు వెంగెము నేనాడితేను
వక్కణ చెప్పె (ప్పియ) తనికి వాసి పుట్టించేవు ॥ కాని ॥

దిమ్మలై రై తిరుగగా నేదిట్లు దిట్టినవెల్లా
అమ్మరో పూసగుచ్చి నట్లప్పగించితి
వుమ్మడి శ్రీ వేంకటేశు డొనగూడి నన్ను నంజె
ఇమ్మలనిది చెప్పుమనె (నిదె) మ్మెలు సేసేవు ॥ కాని ॥

కృం : 19–581

ప. -- స రి । పా - మ గ స ॥ రీ - । సా స ని ఫా ॥
-- కా - । సి - - వ - ॥ మ్మా - । యీ పు - - ॥

ధ్ర స స రి । పా - మ ద ప ॥ మ ప ద సా - । సి ద ప మ గ రి ॥
ణ్య ము క - । ట్టు - - కో - ॥ వ - - - - । మ్మా - - - - - ॥

సా మ ప । దా సా ॥ సా రి గా స । రీ సా ॥
- పూ - । ని యా ॥ త - ని - । కేం తే ॥

సా ప ద । స ని ద పా ॥ మ ప ద ద మ మ । గ రి సా ॥
సి బు - । ద్దు - - లు ॥ చె - - - - - । ప్పే - వు ॥ ॥కాని॥

చ. - - ద । పా ప ప ॥ ద ద పా - మ । గ స రీ ॥
- - నే । నా తడు ॥ రా - - - - । కుం - డ ॥

సా స రి । ప మ గా రీ ॥ సా స । స ని పా ధా ॥
గా నే - । ర్ర - - ము ॥ లెం చి । న - - ధె ॥

సా స రి । మ మ మా ॥ మ ప మ గ స । రీ మా ॥
ల్లా కా - । ను క గా ॥ బ ట్టి - - - । తి వీ ॥

- - స రి । మ ప ద ని ని ప ద ॥ పా ప మ । పా దా ॥
- - కాం - । తు - - - - - ని ॥ కి మే - । నీ పై ॥

స సా । సా రీ స ని ప దా ॥ సా ప ద । స రీ గ రీ స ॥
మ చ్చ । ము - - - - చూ ॥ చి మె - । - - ల్లి - నే ॥

రీ సా । స ని పా దా ॥ సా స రీ । ప మ గా రీ ॥
నే న । వ్వి - - తే ॥ ను దా - । ని - - కి ॥

సా స । స ని పా దా ॥ పా మ । ప ద స ని ద ప ॥
గా నా । త - - ని ॥ పం త । ము - - - రే - ॥

మ ప ద సా - । ని ద ప మ గ రి ॥ సా స రి । పా - మ గ స ॥
చే - - - - । వు - - - - - - ॥ - కా - । నీ - - వ - ॥

అవతారిక :

"నీ యం దనురాగము గలిగి నీవే నా ప్రాణపతివని నమ్మియున్నదానను. పెదవులపై యిచ్చకములు పలికి నవ్వుతాల మాటలాడి నన్ను మై మరపింపకు. చనవరివై ఊడిగాలు చేసి ముచ్చట లాడి నన్ను మభ్యపెట్టకు. ఓ శ్రీ వేంకటేశ్వరుడా! నీకు ఏలిన అలమేలు మంగనై యున్నదానను. నీవే యోచించి తగవులు బెట్టక నీ తరుణినగు నన్ను ఏలుకొనుము," అని అమ్మవారు స్వామివారికి విన్నవించుకొనుచున్నారు.

సావేరి—రూపకం

వేవేలకు నీకు నీవే విచారించి మన్నించు
భావించె యెన్నడును బాయకుమీ నన్నును ॥ పల్లవి ॥

చిగురుమోవి మాటలు చిత్తాన బట్టీనా
నగు తానాడిన వల్లా నమ్మికయ్యీనా
మొగివిచ్చని నా లోని మోహము చూతువు గాని
తగవుల బెట్టకు మీ తరుణి నే నీకు ॥ వే వేలకు ॥

మునుకొన్న వినయాలు ముచ్చటలు దెలిపీనా
చనవరి వూడిగాలు చవి లేచీనా
అనువైన నా తగులాయము లెంతువు గాని
పెనగించు కొనకు మీ ప్రియురాల నేను ॥ వే వేలకు ॥

జవ్వనపు మదములు నందిమాటలాడీనా
కువ్వలైన గుణములు కొంగు వట్టీనా
యివ్వల శ్రీ వేంకటేశ ఇటు నన్ను గూడితివి
మవ్వమైన అలమేలు మంగ ఔమీ నేను ॥ వే వేలకు ॥

కృం : 19—941

ప. - స రి | మా మ మ || ప దా ద | ప మ గా - రి సా ||
- వే - | వే ల కు || ని - కు | - - నీ - వే - ||

ఫ ధ | - సా రి || మా | - ప మ గ రి స రి ||
వి చా | - రిం చి || మ | - న్నిం - - - చు - ||

స రి | మ ప ద ప దా || ప ద మా | ప ద సా ||
ఖా - | విం - - - చి || ఎ - - | న్న డు ను ||

ప ద సా | స ని దా ప మ || ప ద మా | గ రి సా ||
ఖా - - | య - కు మీ - || న - - | - న్ను ను || ||వే వేలకు||

చ. - మ మ | మ మా మ || ప ద ప మ | గ గ రీ సా ||
- చి గు | రు మో వి || మా - - - | ట - - లు ||

- స రి | పా - మ ద ద || మ ప ద స | ని ద ప ద మ పా - ||
- చి - | త్తా - - - న || ఒ - - - | - - ట్టీ - - నా - ||

- మ మ | మా మ మ || ప ద ప మ | గా రి స ||
- న గు | ఖా నా - || డి - న - | వ ల్లా - ||

- స రి | మా ప మ దా || మ ప ద స | ని ద ప ద మ పా - ||
- న - | మ్మి క - య్యా || - - - - | - - నా - - - - ||

- ప మ | ప ద స స || స రి గ | రి స రీ ||
- మొ గి | వి - చ్చు ని || నా - - | లో - ని ||

- స రి | ప మ గా || రి రి | సా సా ||
- మో - | హ ము చూ || తు వు | గా నీ ||

- ప ద | - గ రీ సా || స ని పా | చా మ ప చా ||
- త గ | - వు ల బె || ట్ట - కు | మీ - - - ||

ప ద | సా స ని చా || ప మ ప ద | - ప మ గ స రీ ||
త రు | ణి నే - - || నీ - - - | - కు - - - - ||

||వే వేలకు||

అవతారిక :

ఇందు నాయిక జాణ, నాయకుని యందు గల తన యనురాగమును తలచునో యనుచు తనయందు ప్రేమ గలిగి వచ్చిన అతనిని దండింపనేలయని చెలులకు చెప్పుచున్నది. ఊహగల వారికి ఉపమానములు తోచును. ఇష్టమైన వారి పొందు ఇంపేయగును. మనసు కలిసిన మాటలన్నియు చవులే యగును. ఇట్లు నా యందు కరుణ గలిగి వచ్చిన స్వామిని వెగటులాడి వంచించి నొప్పింపనేల అని వక్కాణించు చున్నది.

సావేరి – రూపకం

తన చిత్తము వచ్చితే తానే కరుణించీ గాక
ఘనుడైన రమణుని గక్కసించ నేటికి ॥ పల్లవి ॥

వూహ గల వారికి నుపములు దోచును
దాహమణచే వారికి దప్పి(దే) దీరును
మోహము గల వారికి మునుకొను సంతోసము
వోహో రిత్తవారికి నొడబాటు లేటికి ॥ తన ॥

మనసు వచ్చినప్పుడు మాట లెల్లా జవులౌను
తనిసి వున్నయప్పుడు తాలిమినిండు
ననిచిన యప్పుడు నవ్వులు తానే వచ్చు
పనిలేని యప్పుడు పచారించ నేటికి ॥ తన ॥

కూటములు గలిగితే గుణములు చక్కనౌను
పాటించి పొంద గలిగితే బంత మిడేరు
యీటున (శ్రీ) వేంకటేశు డిదివో నన్ను నేలె
మేటా మేటి రతులలో మెఱయగ నేటికి ॥ తన ॥

కృం : 18–168

ప. - ప ద | పా పా పమ || గా | రి స రీ ||
- త న | చి త్తము - || వ | చ్చి తే - ||

- మ ప | ద సా - స ని దా || పా | ప మ ద ద ప మ గ రి ||
- తా - | నే - - శ - రు || ణిం | చీ - గా - - - - - ||

మ ప ద | సా సా || స స రీ | గ స రీ ||
శ ఘు ను | డై న || ర ము - | ణు - ని ||

గ గ రీ స | ని ద రీ స ని ద ప మ || ప ద స | - ని ద ప మ గ రి ||
గ - - - | క్క - సిం - - - చ - || నే - - | - టి - - - కి - || ||తన||

చ. - ప | ద ప పా - మ || ద ప | ద ప దా ||
- వూ | హా గ ల - - || వా - | రి - కి ||

- మ మ | మా ప ద ప మ గ స || రి స | రి మా - ||
- వు ప | మ లు - - - - - || తో - | చు ను - ||

- స రి | మ మ మా || ప ద ప మ | గా రి స ||
- దా - | వా మ ణ || చే - - | వా రి కి ||

- స రి | మా పా ప మ || దా | పా - - ||
- ద - | ప్పి దే - - || రు | ను - - ||

- ప ద | స సా స || స రీ గ | స రీ స స ||
- మో - | హా ము గ || ల - - | వా - రి కి ||

స రీ ప మ | గ రీ సా || స ని దా | మ ద సా ||
ము - ను - | కొ ను సం || తో - - | - స ము ||

ప ద | స రి గ రి || స స | స ని పా ద ద ||
వో - | వో - రి త్త || వా - | - - - రి కి ||

గ గ రి స | ని ద రి స ని ద ప మ || ద ద ప మ | గ రి స రి మా ||
నో - డ - | - - బా - - - టు - || లే - - - | టి - కే - - || ||తన||

అవతారిక :

"ఒకరినొకరు విడువరాని తమకముతో చూచుకొనుచు ముచ్చటల నాడుకొనుచు నుండెడి ఓ వేంకటేశ్వరుడా! నీకును అలమేలు మంగమ్మకును గల అనురాగపు సంపదలు ఎవరికిని తెలుసుకొనుటకు వలనుపడదు" అని చెలిమిక త్తెలు అమ్మవారికిని స్వామికిని సేవలు చేయుచు ఆడుకొనుచున్నారు.

రాగ లక్షణం :

గౌళ ఘనరాగ పూర్వపంచకమునందు రెండవది. ఇది ప్రాచీనరాగములలో నొకటి. ఇందలి స్వర సముదాయము శృంగార పదములకు ఒదుగునట్లు నప్పించుట అతి కష్టము, మధ్యకాల, దురిత కాలములలో తప్ప ఈ రాగమును నేడు మనము వినుచుండుట లేదు. అభినయ ప్రధానములగు పదములు ఇందు విళంబకాలమున పాడినచో ఎట్లుండునో ! ఇట్టి రస సృష్టి చేసిన తాళ్ళపాక వారికి జేజేలు !

స రి గ మ రి మ ప ని స ।

స ని ప మ రి గ మ రి స । అనునవి ఆరోహణావరోహణములు.

ఇది ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యము.

గౌళ—త్రిపుట

ఏమేమి మర్మములో ఇద్దరికే తెలుసును
వేమారు ముల్లోకములతో విట్టివీగేరు ॥ పల్లవి ॥

నిలువు గొప్పల తోడ నీవు నాకె మాటలాడి
సెలవుల నవ్వులతో చిమ్మి రేగేరు
కొలదికి గలువలు కొప్పుల నుండి జారగ
మెలుపున మిమ్ము మీరే మెచ్చుకొనేరు ॥ ఏమేమి ॥

సందడించే సొమ్ములతో సరసము లాడుకొంటా
కందువ సిగ్గులతోడ గడుమించేరు
గందపు లప్పలు మేన గల గల పై రాలగ
విందులుగ నొండొరులు వేడుకల మించేరు ॥ ఏమేమి ॥

T. T. D. GIFT BOOK

ముమ్మొలతో శ్రీ వేంకటేశ యలమేల్మంగతో
వుమ్మడి రతుల నసురుసు రనేరు
దొమ్మి చెమట మేనుల దొట తొట వడియగా
చిమ్మిచును ముత్తేల సేసలు చల్లేరు ॥ ఏమేమి ॥

కృం : 19–108

ప. - - ప | పమగమరీ ॥ సనిపా | నినిసా ॥
- - ఏ | మే - - - మి ॥ మ - - | ర్మ ము లో ॥

- - ఫనీ | సరిరీ ॥ సానిసరిస | రీ రి ॥
- - ఇ - | ద్దరికీ ॥ తె లు - - - | సు ను ॥

- - రిమ | పానీ ॥ స సనిప | నిసరిసరీ ॥
- - వే - | మారు ॥ పు ల - - | క - ల - తో ॥

రీ స | సనిపప మ ॥ రిగమరీ - | సనిఫనిసరి ॥
- వి | ట్టి - - వీ - ॥ గే - - - - | - - - రు - - ॥

సా - | - - - - ॥
- - | - - - - ॥ ॥ ఏ మేమి ॥

చ. - - పప | పాపా ॥ పమగమ | రిరిసా ॥
- - నిలు | వు గొ ॥ప్పు - ల - | తో - డ ॥

- - ప | నీసా ॥ రిమ | పానీ ॥
- - నీ | పు నా ॥ కే మా | ట లా ॥

పా సని | పావమ ॥ పని సారిస నిస | రీ రీ ॥
డి నె ల | వు ల - ॥ న - వ్వు - - - - | ల తో ॥

- - స రి | ప మ గ మ రి || స ని ప ని స రి | సా సా ||
- - చి - | మ్మ - - - రే || గే - - - - - | రు - ||

- - ప ని | సా సా || రి రి సా స ని | స స ని ప ని ని ప మ ||
- - కో ల | ది కి || క - లు - - | వ - - - లు - - - ||

పా రి మ | పా ని సా || సా రి స ని స రి | సా సా ||
- కొ - | ప్ప - ల || నుం - - డి - - | జా ర ||

సా ప ని | సా సా || స ని పా | ప మ పా ||
గా మె లు | పు న || మి - మ్మ్మ | మీ - రే ||

- - రి మ | ప ని స రి స ని ప మ || రి గ మ రి - | స ని ఫా ని స రి ||
- - మె - | చ్చు - - - కో - - - || నే - - - - | - - - - - - - ||

సా ప | ప మ గ మ రి ||
రు ఏ | మే - - - మి ||

అవతారిక :

ముందటి నాయిక బాల ముగ్ధ. తన భావములను చనువు గల నాయకునితో చెప్పుకొనును "పమియు నెరుగని నన్ను తెచ్చి ఒకటొకటియే నెరిపి నాకు ఆశలు కల్పించితివి. మా యింటికి వచ్చి నన్ను కూడితివి. చిన్నతనము నుండి నాచే సేవలు చేయించుకొంటివి. ఇప్పుడు నన్ను దూరముచేసితి వేని అపకీర్తిని నేను భరింపలేను. నా యాశలు రఱించుటయే నీకు పుణ్యము సుమీ" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో చెప్పుకొనుచున్నది.

గౌళ—రూపకం

ఓరించి యేమిటికి నోపినట్టి దాన గాను
ఆసల రఱించు పుణ్యమదే సుమ్మీ యికను ॥ పల్లవి ॥

ఊరకున్న నన్ను దెచ్చి వొకటొకటే నేగిపి
యీ రీతినె చనవిచ్చి యింత సేసితి
నేరుపు నేరా లెంచవు నీవు గాచే వాడవే
గోరచెట్టి విరహాన గుమ్మికుమీ నన్నును ॥ ఓస ॥

చిన్ననాడే నన్ను దెచ్చి సేవలు సేయించుకొని
యిన్నిటా బెడ్డరికాన యింత సేసితి
వన్నెలు యెప్పుడు సేసేవే వలపు నే నెరుగుదు
వున్న మాయలకు నన్ను వొడ్డకుమీ యికను ॥ ఓస ॥

మా యింటికి విచ్చేసి మంతనాన నమ్మికిచ్చి
యీ యెడనే నన్ను గూడి యింతసేసితి
పాయపు శ్రీ వేంకటేశ బదికించే దెఱగనా
చాయల అపకీర్తికి చాల సుమ్మీ యికను ॥ ఓస ॥

ప. - స | రి సా స ని || స ని ఫా | ని స రి స రీ ||
- ఓ | స రిం చి - || ఏ - - | మి - టి - కి ||

- రి | గ మా రి || ప మ గ | మ రి స ||
- ట | పి న ట్టి || దా - - | న గా ను ||

- రి | మ పా మ || పా | స ని సా రీ ||
- ఆ | స ల ర || ఱిం | చు - పు ణ్య ||

స ని ప | - మ రి గ మా || రి రి | సా - - ||
ము - దే | - సు మ్మి - - || ఇక | ను - - ||

|| ఓసరించి ||

చ. - రి | రి రీ రి || ప మ గ | మ రి స ||
- ఊ | రకు న్న || న - - | న్ను తె చ్చి ||

- స | రి స ని ఫ || ని | సా రి స రి రి ||
- ఒ | క్క టో - క్క || చే | నే - - రి పి ||

- స రి | మా ప మ || ప స ని | పా మా ||
- ఈ - | రీ తి నె || చన - | ఐ చ్చి ||

- రి | మ ప ని ప మ రి గ || మ రి | సా - - ||
- ఱిం | త జే - - - - - || - సి | తి - - ||

- స రి | మ పా మ || పా | ప ని స స ||
- నే - | రు పు నే || రా | వెం - చ వు ||

- రిం | రిం రీ - || రిం గ మా | రిం రిం స స ||
- నీ | వు గా - || చే - - | వా - డ వే ||

- స | రిం సా ని || ప ని | స రిం స ని సా ||
- గో | ర వె ట్టి || వి ర | హా - - - న ||

స రిం స ని | ప ని స రి స ని పా || ప మ రి గ | మ రి సా ||
ళు - - - | మ్మ్రి - కు - మీ - - || న - - - | న్ను ను - || ||ఓసరించి||

అవతారిక :

నీవు బొంకదలచినచో యెన్నియైనను చెప్పవచ్చును. కాని నీ మొగము చూచినచో నాకు నీవు అబద్ధము లాడుచుంటివనియు, వానిని నిజములవలె ఒప్పించుటకు ప్రయత్నించు చుంటివనియు తెలిసిపోయి నవ్వు వచ్చుచున్నది, ఇంక యీ నటనలు చాలించి మా యింటికి రావయ్యా, నేను నీయు ఉపచారములు గైకొనవయ్యా, ఇప్పటికే అలసిపోయితివి, ఆకు మడుపులందుకొని పవళించవయ్యా" అని ప్రౌఢ, జాణయగు నాయిక నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో ముచ్చటలాడుచున్నది.

రాగ లక్షణం :

సాళంగ నాట ప్రాచీనరాగములలో నొకటి. ఇందు శృంగార రస ప్రధానములగు పదములు చెప్పిన ఘనత తాళ్ళపాక వారిదే. ఘనరాగములు, గంభీరములగు నడకలతో నుండి స్వర సంచారములయందు మహావేగముగా పరుగులిడు నెలయేళ్ళ వలె నుండుట సహజము. అట్లే పెద్దలును చెప్పియున్నారు. ఇందు లలితములగు మనో భావములను వ్యక్త పరుచుట కొంత కష్టసాధ్యమగు పనియే. సాళంగనాట 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యము. స రి మ ప ద స । స ని ప ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. సావేరి మొదలగు సన్నిహితరాగముల నుండి దీనిని వేరు పరుచుకొను గమక వరికాదుల ప్రయోగములు అధ్యయనము చేయవలసి యుండుటవలననేమో, ఇందు తరువాతి వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడదు.

సాళంగనాట — రూపకం

నాకు నీ మొగము చూచి నవ్వు వచ్చీని
కాకు సేయ కిక నైన గతి గూడవయ్యా ॥ పల్లవి ॥

పలుకులెన్ని గలవు పాటించి బొంకకపో బో తే
అలరీనా నీ వంటి అందగానికి
చలము సాధించితివి చక్కనాయ ఒనువెల్ల
వెలయ మా యింటి కిక విచ్చేయవయ్యా ॥ నాకు ॥

ఆనలెనై్నన గలవు అటమటించే నంచే
యీనె పాన నీ వంటి యెమ్మెకానికి
నీ నేర్పు లీడేరె నిన్ను నిందరు మెచ్చిరి
వీనుల చల్ల నాయను వీడె మిందవయ్యా ॥ నాకు ॥

వొడ బాలైన గద్దు వోపిక గలిగితేను
విడువక నీ వంటి వేసచారికి
తొడ బడ గూడితివి దొమ్మితో శ్రీ వేంకటేశ
బడలితివి రతుల బవ్వళించవయ్యా ॥ నాకు ॥

కృం : 17–428

ప. - స । రి మ ప ద ప ద ॥ స ని । ప ద ష మ ॥
- నా । కు నీ - - - - ॥ మొ గ । ము చూ - చి ॥

- ప । ద ప పా - మ ॥ ప మ గ రి । ప మ గ రి సా ॥
- న । వ్వు వ చ్చి - - ॥ ని - - - । - - - - - ॥

- స । స రి స ని ఫ ధ ॥ ప స ని । స రి సా ॥
- కా । కు - నే - - య ॥ కి క - । నై - నా ॥

రి మ । ప ద ప మ ప ద ॥ స ని ప ద । ప మ గ రి సా ॥
గ తి । గూ - - - - డ ॥ వ - - - । - - - - - య్యా ॥ ॥నాకు॥

చ. - మ మ । మ మ మా ॥ ప ద ప మ । ప మ గ రి సా ॥
- ప లు । కు లె న్ని ॥ గ - ల - । - - - - వు ॥

- స । స ని ఫ ధ ఫ ॥ స స ని । స రి సా ॥
- పా । టిం - - చి బొం ॥ క క - । బో - తే ॥

- స రి । మా ప మ గ రి ॥ స రి మ । - పా ద ॥
- అల । రి నా - - - ॥ నీ - - । - వం టి ॥

స ని ప । ద ప మ గ రి మ ॥ పా । - - - - ॥
యం - - । దగా - - - ని ॥ కి । - - - - ॥

- ద మ । ప ద సా ॥ స రిం మ గ । రిం స రిం గా ॥
- చ ల । ము సా - ॥ ధిం - - - । చి - ఠి వి ॥

- స రిం । ప మ గ రిం స రిం గా ॥ రిం రిం । సా సా ॥
- చ - । క్కు - నా - - - య ॥ ప ను । లె ల్ల ॥

- ప ద । సా సా ॥ స రిం స ని । ప ద ప ప ॥
- వె ల । య మా ॥ యిం - - - । - టి కి ని ॥

- మ । ప ద సా ॥ స ని ప ద । ప మ గ రి సా ॥
- వి । చ్చే - య ॥ వ - - - । - - - య్యా ॥ ॥నాకు॥

అవతారిక :

నాయికా నాయకుల భావముల నెరిగిన నెరజాణలగు సఖులు వెంకటరమణునితో "మా సఖి నిన్ను తిట్టినదని పాదములతో తన్నినదని జడతో కొట్టినదని, నీ యెదనెక్కినదని యేమేమో సిగ్గువిడిచి చెప్పుచున్నావు. ఆమెను గయ్యాళియనుచున్నావు. సర్వజ్ఞుడవు సరసుడవునగు నీకు అగ్గలపు మోహమున చెలి చేయు ఇట్టి చేతలయందలి భావములు దెలియవా ? ఆమె నిన్నేలుటకే కదా ఇట్టిపనులు చేయుటయని స్వామికి విన్నవించుచున్నారు." అని అయ్యవారు చెప్పుచున్నారు

రాగ లక్షణం :

సౌరాష్ట్ర రాగము ప్రాచీనము. ఇందు రెండు నిషాదములు వచ్చుచుండుట వలన ఇది భాషాంగము 'ని సా ని' అనునప్పుడు కాకలి నిషాదమును 'ద నీ ద పా' అనునప్పుడు కైశిక నిషాదమును పలికించుట సంప్రదాయము ఇందలి ధైవతములన్నియు చతుశ్శ్రుతి ధైవతములే. గనుక దీనిని వాడుకలో చక్రవాకజన్యమని చెప్పుట యుచితము.

వెంకటముఖి సంప్రదాయమున దీనిని మాయా మాళవగౌళ జన్యముగానే చెప్పియున్నారు. సరిగమపమదనిస , సనిదనిదపమగరిస అనునవి ఆరోహణావరోహణములు. ఇది రక్తిరాగము. నిజమునకు సూర్యకాంతము (17) జన్యమా, చక్రవాకం (18) జన్యమా అనునది వివాదాస్పదమగు విషయము. మాయామాళవగౌళ జన్యమనుటకు అవకాశమే యిప్పుడు కనబడకున్నది. ఏలననగా ఇందు చతుశ్శ్రుతి ధైవతము మాత్రమే పలుకుచున్నది. కైశికి, కాకలి నిషాదములు రెండును సమముగానే వచ్చుచున్నవి. గనుక దీనిని 18–17 మేళకర్తలలో దేని జన్యమన్నను అనవచ్చును.

సౌరాష్ట్ర—రూపక

అయ్యయో వెంకటారమణా ఆడుకొందురా చెలిని
గయ్యాళి యని సారె కాకు సేతు రటరా ॥ పల్లవి ॥

సిగ్గు పడక చెప్పేవు చెలి నిన్ను దిట్టే ననీ
దిగ్గున వలపుల తిట్టు దీవెనే గాదా
యెగ్గులెన్న వచ్చేవు యింతి జెడ గొట్టె ననీ
అగ్గలంపు మోహమున కది గుర్తు కాదా ॥ అయ్యయో ॥

పలుమారు దూరేవు పాదమున తన్నెనని
పొలతినను గూడుటకు అదె పొత్తు గాదా
కొలదెరుగ కాడేవు కొనగోర జీరెనని
వలపు నిలుపుటకదే వారకము గాదా ॥ అయ్యయ్యో ॥

పట్టి పట్టి పెనగేవు పంటికొద్ది కొక్కెనని
వెట్ట తీర మోవి తేనె విందు అది గాదా
యిట్టె అలమేల్మంగ యెదనెక్కెనంటాపు
యిట్టైన వేంకటరమణ యేలుటకె కాదా ॥ అయ్యయ్యో ॥

వ. సా రి గ మ । పా ద స ద ప ॥ మ గ రీ - । సా రి స ని ॥
అ య్య యో - । వెం క - టా - ॥ ర మ ణా - । ఆ డు కొం - ॥

ధా ధ స ని । స రి సా - ॥ ద ని సా రీ । స ని దా ప ॥
దు రా - - । చె లి ని - ॥ గ - య్యా లి । య ని సా రె ॥

ద స ద పా । మ గ రి సా ॥
కా - కు సే । తు ర ట రా ॥ ॥అయ్యయ్యో॥

చ. గ మ ప ద ని । దా పా మ ॥ గ మ పా మ । గా రి స ని ॥
సి గ్గు ప డ క । చె ప్పే వు ॥ చె లి ని న్ను । ది ట్టె న ని ॥

స రి స ని ధ । స ని రీ రి ॥ గా మ ప మ । దా దా ప ॥
ది గ్గు న వ ల । పు ల తి ట్టు ॥ దే వె నే - । కా దా - ॥

ద ని సా ని । సా రీ స రీ ॥ సా రి మ గ । రీ స స ని ॥
యె గ్గు లె న్న । వ చ్చే - వు ॥ యిం తి బె డ । గొ ట్టె న ని ॥

ద ని సా రీ । స ని ద ప మ ॥ గ మ పా మ । మ గ రీ సా - ॥
అ గ్గ లం పు । మో - హ్నా మున ॥ క ధి గు ర్తు । కా - - ధా - ॥ ॥అయ్యయ్యో॥

అవతారిక :

"ముందలి నాయిక రూప గర్విత, ప్రౌఢ, స్వాధీన పతిక, తాను వలిని దైవము వలె చూచుకొనునట. ఆతని మనసునకు నచ్చిన రీతిని మాటలాడునట తనకు కోపము వచ్చినను, బాణ తనమున ఆతనిని మందలించి యదుపులోనుంచుకొనునట. నాయకుడేదైనను తనకు ఇష్టములేని పనిచేసి పట్టుబడినను యీమె తేట చూపులనే చూసి తెలుసుకొనునట. తన మీద వలపున నాతడే రావలెనట. బలవంతమున రప్పించుకొనదట ఈమె సరసురాలు గనుక కోపాలు తాపాలు మాని తళుకు నవ్వులతో తన నాథుని వలపించుకొనగల సమర్థురాలు అని అయ్యవారు చెప్పుచున్నారు.

సౌరాష్ట్ర—చాపు

పతి మాత్రమా నా పాలి దైవమతడే
అతనికి యిచ్చకములే ఆడే నింతే గాక ॥ పల్లవి ॥

నీటున తానే అన్నియు నేరవలే నింతే
మాటలాడ వచ్చునా మగవానినీ
తేలు చూపులనే తెలుసుకో వలె గాక
తాటించి జంకించ తగునా యిల్లాలికీ ॥ పతి ॥

వలపులనే నా వద్దికి రావలెగాక
యెల యించ వచ్చునా యేలిన వానిని
తళుకు నవ్వులనె దయ రేచ వలె గాక
చల పట్టి దగునా సరసురాలికి నీ ॥ పతి ॥

ప -- గ మ | పా - ప మ || దా - | ద సా ని స రి స రి ||
-- ప తి | మా - త్ర - || మా - | నా - - పా - - - ||

సా - | స ని ద ప || మ గ గ | ప మ గ రి సా ||
లి - | దై - వ - || మ త - | డే - - - - ||

- - స రి | సా సా || స స ని ధ | స ని రి ||
- - అ త | ని కి || యి చ్చు - - | క ము లే ||

- - గ మ | ద ప ప మ || మ గ ప మ గ మ | మ గ రి సా ||
- - ఆ - | డే - నిం - || తే - - - - - - | గా - - క || ||పతి||

చ. - - గ మ | ద వ ప మ || మా ప ధా ప | మా మ గ ||
- - నీ - | టు - న - || తా - - - | నే - - ||

మా గ | ప మ గ రి రి || - - రి | సా స ని ధా ||
అ - | న్ని - - - యు || - - నే | ర వ - - ||

ధ స ని | సా రి స రి || - - స | రి గా ||
లే - - | నిం - - తే || - - మా | ట లా ||

- మా | గా మా || పా - | ద ప మ గ రి స ||
- డ | వ చ్చు || నా - | మ - - - గ - ||

మ గ మ గ మ | పా - - ||
వా - - - ని | నీ - - || ||పతి||

- - ద | ద స ని సా || రిం సా | సా రిం స రిం స రిం స ||
- - తే | ట - - చూ || పు ల | నే - - - - - - ||

రిం స రిం | రిం మ గ రిం స || సా ని ధా ప | మా - గ రి ||
- తె లు | సు - - కో - || వ - లె - | గా - - క ||

- - స రి | సా స ని ధా || ధ స ని | సా రి స రి స రి స ||
- - తా - | టిం చీ - - || జం - - | కిం - - చ - - - ||

రీ గ మ | ద ప ప మ || మ గ ప మ గ మ | మ గ రీ సా ||
- త గు | నా - యి - || ల్లా - - - - - | లి - - కీ ||

||పతి||

అవతారిక :

ఇందు ద్వంద్వములగు విషయములను తీర్చినట్లు చెప్పుచు "ఊరు లేని పొలిమేర, పేరులేని బ్రతుకు, గారవింపబడని ప్రేమ, విరహవేదనలేని పొందు, యెండలేని నీడ, తమకము లేని తాలిమి, అర్ధభావములు ఒక్కటిగా నుండని రచన, మెప్పులేని చోట మేలు, చనవులేని చోట మంచి మాటలు, పొచ్చించుకొనలేని ప్రియము, కలియుటకు కోరిక లేని నాటి అందములు, తనను మురిపించని వానితో చెలిమి, అడ్డు ఆపులు లేక కలుసుకొనగల కూటమిని ప్రసాదించిన వేంకటాద్రివిభుని వంటి నాయకుడు లేని వేడుకలు యేలనే" అని ప్రౌఢ, రూపగర్విత యగు నాయిక చెలిక తెతో పలుకుచున్నట్లు అయ్యవారు చెప్పుచున్నారు.

ఇట్టి యుదాహరణలను యేర్చికూర్చిన యందము, చమత్కారము తాళ్ళపాకవారికే చెల్లినట్లు తోచుచున్నది,

సౌరాష్ట్రి — త్రిపుట

పూరు లేని పొలిమేర పేరు పెంపు లేని బ్రదుకు
గారవంబు లేని ప్రియము కడియనేటికె ॥ పల్లవి ॥

ఉండరాని విరహవేదన వుండని సురత సుఖమేల
యెండ లేని నాటి నీడ యేమి సేయనే
దండి గలుగు తమక మనేటి దండలేని తాలిమేల
రెండు నొకటి గాని రచన ప్రియము లేటికే ॥ పూరు ॥

మెచ్చులేని చోట నెంత మేలు గలిగి నేమి కొలవు
మచ్చిక లేని చోట మంచి మాట లేటికి
పెచ్చు పెరుగ లేని చోట ప్రియము గలిగి యేమి ఫలము
ఇచ్చలేని నాటి సొబగు లేమి సేయనే ॥ పూరు ॥

బొంకు లేని చెలిమి గాని బొంకులేల మనసులోన
శంక లేక కడియలేని చనవులేటికె
కొంకు గొసరులేని మంచి కూట మలరనిట్ల గూడి
వేంకటాద్రి విభుడు లేని వేడుకేటికే ॥ పూరు ॥

అ : 8—55

ప. - - రి | సా - రి గా || మా - | పా - మ మ గ మా ||
- - ఊ | రు - - లే || ని - | పొ - - లి - - ||

ద పా | దా ద ని || సా రిం | సా స ని దా ||
మే - | ర పే - || రు వెం | పు లే - - ||

ద ని ద పా - | ప మ గ మ రీ ||
ని - - - - | ల్ల - తు - కు ||

- - రి | సా స ని ధా || ధ ని ధ ఫా | ధా - ని సా ||
- - గా | ర వం - - || బు - - - | లే - - ని ||

రీ గ మ | ప ద ని ద ప మ గ రి || ప మ గ రి - | సా - ని ధ ని || సా
- ప్రి య | ము - - - క - - - || ది - య - - | నే - - - టి || నే

||ఊరు||

చ. - - ప | పా - మ మ గ మా || మ గ రి స | స స ని ధా ||
. - - బోం | కు - - లే - - || ని - - - | చె లి - మి ||

ద సా - ని | సా - - || - - గ మ | ద ప ప మ ||
గా - - - | ని - - || - - బోం - | కు - లే - ||

మ గ మ గ | రి రి సా - ని || ద సా - ని | సా - - ||
ల - - - | మ న సు - - || లో - - - | న - - ||

- - రి | స రి గ మ || పా ప మ | ద ప దా ||
- - శం | క - లే - || క - - | క ది య ||

- - రి | సా - ని ధ ప || పా మ గా ప | ప మ గ రి సా ||
- - లే | ని - - చ న || వు - లే - | టి - - - కే ||

- - ద | ప మ గ మ ద ప || చా - | రీ సా ||
- - కొం | కు - - - కొ న || రు - | లే ని ||

సా రిం గ | రిం స సా సా || స ని చా | రిం స రీ ||
మం - - | చి - - - || కూ - ట | మ ల ర ||

సా రిం గ | రిం స సా సా || - - స రిం | గ మ గ స రి ||
ని ట్ల - | గూ - - డి || - - వెం క | టా - - - ద్రి ||

రిం స ని ద | రిం స రీ || స ని చా | ని ద పా ద ప మా ||
వి భు - డు | లే - ని || వే - - | డు - - కే - - ||

ప మ గ మ గ రి | సా - - ||
టి - - - - - | కే - - ||

||ఊరు||

అవతారిక :

ఇందలి నాయిక రూపగర్విత స్వాధీన పతిక ఈమె. చేతలకు పరవశుడైన నాయకుడు 'కాటుక కన్నులతో నన్ను బెదరించకు. ఆ వేడికి తాళలేక నా వెన్నెలమోము నవ్వులను విసరుదును. నీవు కిన్నెర మీటులవంటి చేతితో నన్ను గిలిగింతలు పెట్టకు. నా ధైర్యమును వెదజల్లుదును. నీవు సగము సగము మాటలాడి నాకు మత్తెక్కించకుము. మోవి తెనెలతో నీ పెదవుల కదలిక లాపివైతును. నీవు సరసాలు విరసాలు వెదజల్లినచో నా వినయాలు పలికించి మెప్పించెదను' అని పొలయలుకలు పోయిన నాయికను సరసోక్తులతో మెప్పించి నాయకుడగు శ్రీ వేంకటనాథుడు అనునయించుచున్నాడు.

ఇందలి 'చెరుసగము మాటలాడి' అను వాక్యము తెలుసుకొనియే 'అరసొంపు మాటలాడే వానికి' అని క్షేత్రజ్ఞులవారు చెప్పుకున్నారో యెమో !

సౌరాష్ట్ర—రూపకం

నేనొకటి నేయగాను నీ వొకటి నేయకువే
మానిని నీ చేతలకు మారు మలసెను ॥ పల్లవి ॥

కన్నుల కాటుక తోడ కసరకువే నా
వెన్నెల మోము నవ్వుల విసిరేను
కిన్నెర మీటుల గిలిగించకు వేనా
సన్నపు ధైర్యము వెదజల్లేను ॥ నేనొకటి ॥

చెరుసగము మాటలు పై జిమ్మకువే నీకు
యిరవైన మోవితేనె లిచ్చేను
సరసాల విరసాల సాధించకువే నా
మెరవడి వినయాల మెప్పించేను ॥ నే నొకటి ॥

పానుపుపై నన్ను గూడి భ్రమయించుకువే కాన
గానే గోర దారుకాణించేను
అని శ్రీ వేంకటేశుడ నలయించకువే
పూని పట్టి నిన్ను నిట్టె బుజ్జగించేను ॥ నే నొకటి ॥

కృం : 28—89

ప. మ గ ‌ | ద ప దా || ప మ | మ గ రీ సా ||
నే - - | నొ క టి || నే య | గా - - ను ||

మ గ మ | ద ప దా || ద ని స రీ | స ని ద ని ద ప ||
నీ - - | వొ క టి || నే - - - | య - కు - వే - ||

మ గ మ | ద ప ప మ గ రి || స ని ధా | ని స రీ సా ||
మా - - | ని న నీ - - - || చే - - | త - ల కు ||

స రి గ మ | ప మ గ మ దా || ద ని స రీ | స ని ద ని ద ప ||
మా - - - | రు - మ - ల || నే - - - | - - ను - - - ||

||నే నొ క టి||

చ. స ద | ప దా - || ప మ | ప మ గ రి సా ||
క న్ను | ల కా - || టి కి | తో - - - డ ||

స ని ధా | సా స ని సా || - - - | - - ప మ గ రి ||
క - స | ర కు - వే || - - - | - - నా - - - ||

- స | ద ప దా || పా ప మ | గ మ మ గ రీ ||
- వె | న్నె ల మో || ము న - | - వ్వు ల - - ||

స రి | గ మ ప ద ని ద ప మ || పా - | - - - - ||
బి సి | రే - - - - - - - || ను - | - - - - ||

- ద | ని స సా || ని స రీ స | ని స రీ స రీ ||
- కి | న్నె ర మి || - - - - | - - టు - ల ||

గ మ | మ గ రీ స ని || ద ప | ద ని స రీ సా ||
గి లి | గిం - - చ కు || వే - | - - - - నా ||

- ద | ని స సా || స రి స ని | ద స ద ప ద ద ప మ ||
- ప | న్న పు ధై || ర్య - ము - | వె - ద - చ - - - ||

గ మ గ రి | స రి స ని ధ ని స రి || గ మ ప మ | గా - - ||
లే - - - | - - - - - - - - || - - - - | ను - - | ॥నే నొకటి॥

రాగ క్షలణం :

శ్రీ వేంకటాచలపతి యగు శ్రీనివాసుని యందు ఆ స్వామి మున్ను గైకొన్న యవతారములను కూడ దర్శించి, స్తుతించి ఆయా అవతారముల యందు స్వామి కాపాడిన భక్తులను, హరిదాసులను తలచుకొని ఆనందించుట జరుగుచునే యుండును. ప్రహ్లాద వరదుడగు నరశింహస్వామిని శ్రీ వేంకటేశ్వరుని యందు దర్శించి అయ్యవారు పాడుకొన్నటువంటి రచనయేయిది. ఇందు స్వామిని కీర్తించి అయ్యవారు ఆనందించుచున్నారు.

రాగ లక్షణం :

లలిత ప్రాచీనరాగములలో నొకటి. దీనిని 17వ మేళమగు సూర్యకాంతమునకు జన్యముగా పాడుకొనుట వాడుకలోనున్న పద్ధతి. ఒకే విధమగు ఆరోహణావరోహణములు కలిగియుండుటవలన వసంత రాగమును కూడ ఈ 17వ మేళజన్యముగానే చెప్పెడి వారును కలరు. కాని శుద్ధ ధైవతముతో స్వతంత్రముగా ఒప్పుచుండెడి వసంత, చతుశ్రుతి ధైవతముతో ప్రత్యేకముగా కనబడుచున్న లలిత రాగమును వేరు వేరుగా పాడుకొని ఆనందించెడు అవకాశమును పోగొట్టుకొనవలసిన యవుసరము కానరాదు. ఈ రెంటికినీ ప్రాచీన సంప్రదాయములుండనేయున్నవి (లక్షణ సగమదనిస, సనిదమగరిస అనునవి ఆరోహణావరోహణములు. ఇప్పుడు వాడుక యందుగల 72 మేళములలో 17వది యగు సూర్యకాంతమునకు ఇది జన్యము. ఇట్లే సగమదనిస, సనిదమగరిస అను ఆరోహణావరోహణములు గలిగి 15వ మేళమగు సూర్యామాళవ గౌళ జన్యముగా వసంతమును నేడు వాడుచున్నారు.

అన్నమయ్యవారి రచనలు 17వ మేళమగు సూర్యకాంత జన్యముగా నుండెడి **లలిత** యందే స్వరపరుప బడినవి.

లలిత — ఆది

కంటి మినే డిదె గరుడా చలపతి
యింటి వేలుపగు యీశ్వరుడితడు ॥ పల్లవి ॥

శ్రీ నరశింహుడు చిన్మయకాంతుడు
దానవాంతకుడు దయానిధి
నానా మహిమల నమ్మిన వారిని
పూనుక కాచే పోషకుడితడు ॥ కంటి ॥

దేవాదిదేవుడు దినకర తేజుడు
జీవాంత రంగుడు శ్రీవిభుడు
దైవశిఖామణి తలచిన వారిని
సేవలు గొని కాచే విభుడితడు ॥ కంటి ॥

పరమమూర్తి వారి ప్రహ్లాద వరదుడు
కరుణానిధి బుధ కల్పకము
పరగు శ్రీ వేంకటపతి తన దాసుల
నరుదుగ గాచేయనఘుండితడు ॥ కంటి ॥

అ : 11–209

ప. - గ మా ద దా నీ ద మ । - గ గా మా - । మ గ సా రి స ॥
- కం - టి మి నే డి దె । - గ రు డా - । చ - ల పతి ॥

- పా ని ధా - ధ ని స స । - స గా మ దా । మ మ మా ॥
- యిం టి వే - - లు పగు । - ఈ - శ్వ రు । డి త డు ॥ ॥కంటిమి॥

చ. - మ మా గ గా రి రి స స । - ని ని ధ ధా । ని ని స స ॥
- శ్రీ - న ర సిం - హుడు । - చి - న్మ య । కాం - తుడు ॥

- ధ ని స సా గ రి స ని । స ద మ మ । గా - - ॥
- దా - న వాం - తకు డు । ద యా - ని । ధి - - ॥

- గ గా మ మా ద ద ని ని । - స సా రి రీ । స స ని ని ॥
- నా - నా - మ హి మ ల । - న - మ్మి న । వా - రి ని ॥

- ద దా ని ని ద ద మ మ । - ద దా మ మా । మ గ రీ సా ॥
- పూ - ను క కా - చే - । - పో - ష కు । డి - త డే ॥ ॥కంటిమి॥

అవతారిక :

నానా విధములగు సంసార బంధములలో పడి తిరుగుడు పడువారికి చిత్తజగురుడగు వేంకటనాథుని నామమే దివ్యౌషధము. పరి పరి విధములగు బాధలు దేహ ధారులకు కలుగు చుండుటయు కలగు గదా! 'నీవే తప్ప నితఃపరం బెరుగ'నని హరి పాద తీర్థమును సేవించుట వలన సుఖము లభించును. పశ్చాత్తాపముతో భగవన్నామము చేయుచు, స్వామిని నమ్మికొన్న వారికి పాపముల బంధములు, పుట్టుట గిట్టుటుల వంటి కష్టములన్నియు దూరమగునని అయ్యవారు ఇందు శ్రీనివాసుని భక్తపరాధీనతను కొనియాడుచున్నారు.

లలిత—ఆది

అన్నిటికి నిదె పరమౌషధము
వెన్నుని నామము విమలౌషధము ॥ పల్లవి ॥

చిత్త శాంతికిని శ్రీపతి నామమె
హత్తిన నిజ దివ్యౌషధము
మొత్తపు బంధ విమోచనంబునకు
చిత్త జ గురుడే సిద్ధౌషధము ॥ అన్నిటి ॥

పరి పరి విధముల భవరోగములకు
హరి పాద జలమె యౌషధము
దురిత కర్మముల దొలగించుటకును
మురహరు పూజే ముఖ్యౌషధము ॥ అన్నిటి ॥

యిల నివా పరముల నందిరా విభుని
నలరి భజింపుమె యౌషధము
కలిగిన శ్రీ వేంకటపతి శరణమె
నిలిచిన మాకిది నిత్యౌషధము ॥ అన్నిటి ॥

ప. సా స ని ద ద ద మ | గ మ గ రి | సా - - ||
అ న్ని టి కి దె ప ర | మా - ష ధ | ము - - ||

సా స ని స మ మ గ | గ మ ద మ | ద ద ని ||
వె న్ను నా - మ మె | వి మ లా - | ష ధ ము || ||అన్ని టి||

చ. ద ద ద : మ మ మ మ | గ గ మ మ | గ గ రి రి ||
యి ల ని వా ప ర ము ల | యిం - ది రా | - వి భు ని ||

స స మ గ మ మ ద మ | ద ద ని ని | సా - - ||
న ల రి భ జిం - పు చె | యా - ష ధ | ము - - ||

స స స మ గ గ రి రి | స స రి స | స ని ద ద ||
క లి గి న శ్రీ - వేం - | క ట ప తి | శ ర ణ మె ||

ద ద స ని ద ని ద మ | గ రి స స | గ మ ద ని ||
ని లి చి న మా - కి ది | ని - ధ్యా - | ష ధ ము - || ||అన్ని టి||

అవతారిక :

సృష్టి యందు జరుగుచుండెడి వ్యాపారములన్నిటియందును, మనోవాక్, కాయ. కర్మలతో శ్రీహరిని తలచి ఆ జగన్నాటక సూత్రధారుని లీలలే ఇవి యన్నియు అని తెలుసు కొనిన వారికి ఇహ పరములను గెలుచుట యొక లెక్కా! వారే యోగులు, సిద్ధులు, మహానుభావులు అగుదురు— అని సర్వాత్మకుడగు శ్రీహరిని కొలిచెడి భక్తుల మహిమలను అయ్యవారు ఇందు గానము చేయుచున్నారు.

లలిత—ఆది

కన్నులెదుటిదే ఘన వైకుంఠము
వెన్నుని గొలిచిన విజ్ఞానికిని ॥ పల్లవి ॥

తలచిన దెల్లా తత్వ రహస్యమె
తెలిసిన యోగికి తిన దిన్నము
పలికిన దెల్లా పరమ మంత్రములె
ఫలియించిన వారి భక్తునికి ॥ కన్ను ॥

పట్టిన దెల్లా బ్రహ్మాత్మకమే
పుట్టును గెలిచిన పుణ్యునికి
మెట్టిన దెల్లా మిన్నేటి నిధులె
అట్టడి తెగువ మెఱయు వానికిని ॥ కన్ను ॥

వినినవి యెల్లా వేదాంతములే
ఘనుడగు శరణాగతునికిని
యెనసిన శ్రీ వేంకటేశుడె యింతా
కొనకెక్కిన నిజకోవిదునికిని ॥ కన్ను ॥

ప. సా స మ మ మ మా | గ మ దా | ద మ మ మ ||
క న్ను లె దు టి దే | ఘ న వై | కుం - ఠ ము ||

దా స ని ద ద మ మ | గా మా | గ రి స ని ||
వె న్ను ని గో లి చి న | వి జ్ఞా | ని కి ని - ||

|| క న్ను ||

చ. ద ని స ని ద ద మా | గా మ మ | గ గ రి స ||
ప ని న వి యె - ల్లా | వే దాం - | త ము లే - ||

ధ ని స స మ గ మ మ | గ మ ద మ | దా - - ||
ఘ ను డ గు ళ ర ణా - | గ తు ని కి | నీ - - ||

ద ని స ని స గ రి స | ని ని స ని | ద ద మ ద ||
యె న సి న శ్రీ - వేం క | టే - శు డె | యిం - తా - ||

ద ని స రి స ని ద మ | గ మ గ రి | సా సా ||
కో న కె - క్కి న ని జ | కో - వి దు | ని కీ ||

|| క న్ను ||

అవతారిక :

అన్నమయ్య వారిని నారదాది మునులవలె మహా భక్తునిగను, వేదాంత విషయములను వెన్ననిపై పాడుకొనిన కోవిదునిగను గాన కళా విశారదుడగు సంకీర్తనాచార్యునిగను యీ రచనయందు పెదతిరుమలయ్య వారో, చిన తిరుమలయ్య వారో, కీర్తించుకొన్నారు !

లలిత—రుంపె

శరణంటి మాతని సంబంధమున జేసి
మరిగించి మమునేలి మన్నించవే ॥ పల్లవి ॥

సకల వేదములు సంకీర్తనలు చేసి
ప్రకటించి నిను బాడి పావనుడైన
అకలంకుడు తాళ్ళపాకన్నమాచార్యుల
వెకలియై యేలిన శ్రీ వేంకటనిలయ ॥ శరణంటి ॥

నారదాది సనకస నంద నాదులవలె
వేరుపడి నిన్ను బాడి పెద్దలై నట్టి
ఆ రీతి చాళ్ళపాకన్నమాచార్యుల
చేరి యేలిన యట్టి శ్రీ వెంకటనిలయ ॥ శరణంటి ॥

సామవేద సామగాన సప్తస్వరములను
ప్రేమతో నీ సతి నిన్ను బాడిన యట్టి
ఆము కొన్న తాళ్ళపాకన్న మాచార్యుల
వేమరు మెచ్చిన శ్రీ వెంకటనిలయ ॥ శరణంటి ॥

కృం : 8—24

ప. మ మ మ గ రి రి | సా రి సా || స ని ధా సా ని | స రి సా స ||
శ ర ణం - - టి | మా త ని || సం - - బం ధ | మున జేసి ||

గ మ దా మ | ద ని సా సం ని || ద ని దా మ | గా రి సా ||
మ ర గిం చి | మము నే లి - || మ - న్నిం చ | వే - - || ||శరణంటి||

చ. మ మ మ మ గ | రి స స స ని || ధ ధ ని స రి | స స స స స ||
సా మ వే - ద | సా మ గా - న || స - ప్త - స్వ | ర ము ల ను - ||

స స మ గ మ | ద ద ద మ మ || మ గ మ ద ద | స ని స స స ||
ఖా - ము తో - | నీ - స తి ని || ని - న్ను ఖా - | డి న య - ట్టి ||

స ని స మ గ | రి స స స ని || ద ద మ ద ద | ని స రి స స ||
ఆ - ము కొ న్న | ఖా - ళ్ల పా - || క - న్న మా - | చా - ర్యు ల - || 1

ద ని స స ని | ద ద మ మ గ || గ మ ద ద మ | గ రి సా స ||
వే - మ రు - | మె చ్చి న శ్రీ - || వెం - క టా - | ని ల యా - ||

||శరణంటి||

అవతారిక :

శ్రీ వేంకటేశ్వరునిలో అహోబిలమునందు వెలసిన శ్రీ నారసింహుని దర్శించి నరసింహస్వామిగా భక్తజనులను రక్షించుటకు స్వామి చేసిన లీలలను పొగడుచు భక్తజన మందారుడని అయ్యవారు కొనియాడుచున్నారు.

లలిత—ఆది

ఈతని మహిమలు యెంతని చెప్పెద
చేతుల మొక్కెద జెలగుచు నేను ॥ పల్లవి ॥

శ్రీ నరసింహుడు చిన్మయ మూరితి
నానా విధకర నఖరుడు
దారుణ దైత్య విదారుడు విష్ణువు
తానకమగు మా దైవంబితడు ॥ ఈతని ॥

అహో బలేశుడు ఆదిమ పురుషుడు
బహు దేవతా సార్వభౌముడు
సహజానందుడు సర్వ రక్షకుడు
యిహ పరములొసగు యేలిక యితడు ॥ ఈతని ॥

కేవలుడగు సుగ్రీవ నృసింహుడు
భావించ సుజనపాలకుడు
శ్రీ వేంకటేశుడు చిత్తజ జనకుడు
వే వేలకు నిలువేలుపు యితడు ॥ ఈతని ॥

అ : 11—282

ప. గ మ ద ద ని ని ద ద | మా గ గ | రి రి స స ||
యీ - త ని మ హి మ లు | యెం త ని | చె - ప్పె ద ||

గ మ ద ద ద ని ద మ | గ మ గ రి | సా సా ||
చే - తు ల మ్రొ - క్కె ద | చె ల గు చు | నే ను || ||ఈతని||

చ. నీ స ని దా ద మ | గా మ మ | గ రి రి స ||
శ్రీ న ర సిం హు డు | చి న్మ య | మూ - రి తి ||

ని ని స స గ గ మ మ | గ మ ద మ | దా - - ||
నా - నా - వి ధ క ర | న ఖ రు - | డు - - ||

గ గ మ మ ద ద మ మ | ద ద ని వి | సీ స స స ||
దా - రు ణ దై - త్య వి | దా - రు డు | వి - ష్ణు వు ||

స ని స మ గ రీ స స | ని స ని ద | ద మ గ గ ||
ఆ - న క మ గు మా - | దై - వం - | బి త డు - || ||ఈతని||

అవతారిక :

"మానవునకు మనసు ముఖ్యమైనది. ఇదియే సంయోగ వియోగములకు సంసార బంధములకును కారణమగుచున్నది. ప్రేమలు, కోపతాపములు, పరితాపములు, మొదలగు గుణములతో సతమతమగుచున్న మాకు మీ కొలుపులు జేయుటకు బుద్ధులు కలుగునా ? నీ మాయలలో పడి మోక్ష సాధనకు నిన్ను కొలుచుటకు తెలివి కలుగక యున్నది కదా !" యని అయ్యవారు ఈ కీర్తనము నందు శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించుకొనుచున్నారు.

రాగ లక్షణం :

భైరవి రాగము అతి ప్రాచీనము. భాషాంగము. రక్తిరాగము. 'ప ద ని సా' అనునప్పుడు చతుశ్శ్రుతిధైవతము 'స ని ద పా' అనునప్పుడు శుద్ధధైవతము పలుకును. ఇది సంపూర్ణ సంపూర్ణము. వెంకట ముఖి సంప్రదాయమున గల భైరవికిని, శ్యామశాస్త్రుల వారి పదములలో గల భైరవికిని పెద్ద తేడాలు లేవు. గంభీర ప్రకృతి గల యీ రాగము, ప్రాచీనుల కాలము నుండి నేటి వరకు ఇంచు మించు ఒకే విధముగా కనబడుచున్న రాగములలో నొకటి.

భైరవి—ఆది

ఒక్కటి కొకటి వియోగములు
యిక్కడ మా బుద్ధు లెక్కడ గొలుపు ॥ పల్లవి ॥

పాయపు (వు) మతిలో బలువగు నాసలు
కాయము భువిలో గలదాకా
ఆయము సంసారమందుకు మూలము
యే యుపా (య) ములు యెక్కడ గొలుపు ॥ ఒక్కటి ॥

మానవు కోపము మతి చంచలమును
కాని కర్మమిది గల దాకా
ఆనిన మనసే యందుకు మూలము
యే నేరుపులిక నెక్కడ గొలుపు ॥ ఒక్కటి ॥

అందదు మోహం బవ్వల నివ్వల
గందువ నిను మతి గను చాకా
అందితి శ్రీ వేంకటాధిప నీ కృప
యెందలి మాయలు యెక్కడ గొలుపు ॥ ఒక్కటి ॥

అ : 11–154

ప. పా ద ప మ గ రి స్ని । సా రి గ । మా - - ॥
ఒ క్క టి కో క టి వి । యో గ ము । లు - - ॥

సా రి గ మా - పా - మా । గ రి స స్ని । స రి గ మ ॥
యి క్క డ మా - బు - ద్ధు । లె - క్క డ । గొ లు పు లు ॥ ॥ఒక్కటి॥

చ. మా ప ప ద ప మా । గ రి గ స । రి గ మ మ ॥
పా య పు మ తి లో । బ లు వ గు । నా - స లు ॥

రీ గ మ ప ప ద ప । ద మ ప ద । పా - - ॥
కా య ము భు వి లో - । గ ల దా - । కా - - ॥

ప ద ని ద నీ - సా - సా । రీ గ రీ । స ని ద ప ॥
ఆ - య ము సం - సా - ర । మం దు కు । మూ - ల ము ॥

ప గ రీ స స ని ద ప । పా మ గ । రి రి స స ॥
ఏ - యు పా - య ము లు । ఎ క్క డ । కొ లు పు లు ॥ ॥ఒక్కటి॥

అవతారిక :

వైష్ణవ మతాచార్యులలో నొకరగు శఠ గోప మునింద్రులను కీర్తించుచు "వీరు నిరతము శ్రీ రంగనాథులను, కంచి వరదరాజస్వాములను, అహోబిల నృసింహులను, శ్రీ వేంకటనాథులను సేవించుచు మోక్ష మార్గమును శిష్యుల కుపదేశించుచు, భక్తజనులకు మార్గదర్శకులుగా నుండి వైష్ణవ సంప్రదాయములను స్థిరముగా శ్రీరంగపుర, కంచి, అహోబిలము, వెంకటాద్రి క్షేత్రములందు ప్రచారముచేసి నెలకొల్పిరి" అని అయ్యవారు ఈ రచన యందు చెప్పుచున్నారు.

భైరవి–ఆది

చూడుడిందరికి సులభుడు హరి
తోడు నీడయగు దొరమని యితడు ॥ పల్లవి ॥

కైవల్యమునకు గనకపు తాపల
త్రోవై శ్రుతులకు దుది పదమై
పావన మొక రూపంబై విరజకు
నావై యున్నాడిదె యితడు ॥ చూడు ॥

కాపాడగ లోకములకు సుజ్ఞాన
దీపమై జగతికి దేజమై
పాపా లడపగ భయ పయోధులకు
దేవై యున్నాడదె యితడు ॥ చూడు ॥

కరుణానిధి రంగపతి గాంచీ
నరునకు వేంకటగిరి పతికి
నిరతి నహోబల నృకే సరికి ద
త్పరుడగు శఠగోప (ం) ముని యితడు ॥ చూడు ॥

ప. సా - స రీ గ రి | సా రి రి | గ మ ప ప ||
చూ - డు డిం ద రి | కి సు ల | భు డు హా రి ||

ప ద ప మ ప మ గ రి | గ మ ప మ | గ రి స ని ||
తో - డు నీ - డ య గు | దొ ర ము ని | యి త డు - || ||చూడు||

చ. మా మా గ రి గ స | రి రి గ గ | మా మ మ ||
కై వ ల్య మున కు | క న క పు | తా ప ల ||

పా ద ప ప మ ప మ | గ రి గ మ | పా - - ||
శ్రీ వై - శ్రు తు ల కు | తు ది ప ద | మై - - ||

ద ని స రీ స స స ని | ని ద ద ప | ప మ ప ప ||
పా - వ న మొ క రూ - | పం - బై - | వి ర జ కు ||

పా స ని ద ప మ గ | రి రి స ని | సా - - ||
నా వై - యు - న్నా - | డి దె యి త | డూ - - || ||చూడు||

అవతారిక :

"సంసారము సముద్రము వంటిది, యమునినోరు వంటిది. చమురు దీసిన దివ్వె వంటిది. యుద్ధము నందలి భయునికి వంటిది. సమయించు బెనుదెవులు వంటిది. సందు గొందులు తిరుగుట వంటిది. చలువ లోపల వేడి వంటిది. బంగారు నీరు పూత పూసిన వస్తువు వంటిది. చందురుని వృద్ధి క్షయములవలె నుండెడిది. ఐనను యీ సంసారము తిరు వేంకటనాథుని దాసులైనవారికి అతి సుకరము ఆనందకరముగా పరిణమించుచున్నదని త్రికరణ శుద్ధిగా స్వామిని నమ్మినవాడికి సంసార భయముండ" దని అయ్యవారు చెప్పుచున్నారు.

భైరవి—రుంపె

సడి బెట్టై గటకటా సంసారము చూడ
జడధిలోపలి యీత సంసారము ॥ పల్లవి ॥

జమునోరిలో బ్రదుకు సంసారము చూడ
చమురు దీసిన దివ్వె సంసారము
సమయించు బెనుదెవులు సంసారము చూడ
సమరంబులో నునికి సంసారము ॥ సడి ॥

సంది గట్టిన తాడు సంసారము చూడ
సంది కంతల త్రోవ సంసారము
చందురుని జీవనము సంసారము చూడ
చంద మేవలె నుండు సంసారము ॥ సడి ॥

చలువ లోపలి వేడి సంసారము చూడ
జల పూత బంగారు సంసారము
ఇలలోన దిరువేంకటేశ నీ దాసులకు
చలువలకు గడు జలువ సంసారము ॥ సడి ॥

ప. రి గ మా మ | ప ప ద ప మ || నీ చా ద | పా ప ద మ ప ||
స డి బె ల్పె | క ట క టా - || సం సా ర | ము చూ - - డ ||

1 ద ని స స ని | ని ద ప మ ప || మ గ రీ రి | సా - - - ||
జ డ ధి లో - | ప లి యీ - త || సం - సా ర | మ - - - ||

2 ద ని స గ రీ రి స | ని ని ద ప మ ప ద ని సా || స ని ద ప మ గ రి రి | సా - - - ||
జ డ ధి లో - - - | ప - లి - యీ - - - త || సం - - - సా - - ర | ము - - - ||
|| సడి ||

చ. వ ప పా ద | పా ద మ మ || పా ద ద ని | సా సా స ||
జ ము నో రి | లో ల్ల తు కు || సం సా - ర | ము చూ డ ||

రీ గ రీ సా | స ని ద ప ప || పా ద ద మ | పా - - - ||
చ ము రు దీ | సి న ది - వ్వె || సం సా - ర | ము - - - ||

ద ని సా స | స ని ని ద వ || పా ప ద మ | పా పా ప ||
స మ యిం చు | బె ను దె వు లు || సం సా - ర | ము చూ డ ||

ప ప ద ని స | స ని ద ప ప || మ గ రీ ని | సా - - - ||
స మ రం - బు | లో - ను ని కి || సం - సా ర | ము - - - || || సడి ||

అవతారిక :

విరహోత్కంఠిత యగు నాయిక పలుకక, శ్రీ వేంకటనాథుని తలపులయందు నిలుపుకొని వసంత శోభవలె నుండిన తన యందమునకు తగిన రీతిని యుండని విధముగని చెలులాడు కొనుచున్న చందమును అయ్యవారు హృద్యంగముగా ఇందు వర్ణించి యున్నారు.

భైరవి—త్రిపుట

కోవిల పలుకుదు కొమ్మావి లతల
దైవిక మిదివో తలక్రిందాయె ॥ పల్లవి ॥

యిటువంటి యిసుండిదె యెండలు గాశి
పటుగతి గిరుల సభము లందు
అటువలెం గప్పిన యంధకారమిదె
నిటల పుటలుకల నికములాయె ॥ కోవిల ॥

వెగటునం దోటల వెన్నెలు గాని
వొగింగలువ కొలంకు లుబ్బంగను
అగపడి అటువలెనై నం జెలిని
మొగమునం గోరుము ముచ్చటలాయె ॥ కోవిల ॥

గొరిది నలుగడలం జుక్కలుగాని
నరుదుగ నే నిట్లయినను
తిరువేంకటగిరి దేవుని కౌగిట
కరుణమన్మథ గ్రహణంబాయె ॥ కోవిల ॥

ప. - - స | ప గ రీ || రీ గ మ ప ద | పా ప మ పా ||
- - కో | వి - ల || వ లు - - - | క - - దు ||

- - ద ని | సా రీ స ని ని ద ప || మ గ మా ని ప మ గ | రీ సా ||
- - క్రో - | మ్మో - - - - - వి || ల - త - - - - | ల - ||

- - స రి | సా - ధ ని ధ || ధ స ని సా - | రీ - గ గ రి రి స ||
- - దై - | వి - - క - || మి - - ది - | వో - - - - - - ||

రీ రి గ | మ ప ద ప ని ని ద ప || ప మ పా | ద ప మ గ రీ || సా
- త ల | కిం - - - దా - - - || యే - - | - - - - - || - ||కోవిల||

చ. - - ప ద | ని ద ద ప || ప మ పా | ప ప మ గ రీ ||
- - గొ రి | ది - న లు || గ - డ | లం - - - - ||

సా స | స ని ని ధ నీ || సా - | రీ గ మ గ రి రి స ||
- జ | క్కు - - - లు || గా - | సి - - - - - - ||

రీ రి గ | మా పా || పా మ దా - | దా రీ స నీ ని ద దా ||
- అ రు | దు గ || నే - ని - | వ్వై - - - న - - ||

పా ప ద | ని ద ద ప || పా ద ని | ద ప ప మ పా ||
ను తి రు | వెం - క - || ట - - | గి - - - రి ||

ప ద ప ద నీ | సా - ని సా || సా రీ స స ని దా | నీ సా ||
దే - - - - | వు - - ని || కా - - - - - | గి టి ||

- - ప ప | గ రి రి స రీ || సా ని రీ స | గ రి రి స ని ని ద ప ||
- - క రు | ణ - - - మ || న్మ - - - | ధ - - - గ్ర - - - ||

ద ని సా - ప | ద ప ప మ పా || మ గ ప మ ద ప | ప మ గా రీ || సా
హా - - - - | ణం - - - - || ఖా - - - - - | యె - - - - || -

||కోవిల||

అవతారిక :

ఖండిత నాయిక తన నాయకుని చేష్టలను తెలుసుకొన్నదియై ఆతనిని దండించుచు "నీవు నన్ను కలకాలము మోసగింపలేవు. ఇప్పుడు నీ ప్రాభవము వెలుగుచున్నది గనుక వేరు వేరు యింతులను వెంటనిడుకొని ఆనందించుచున్నావు. నీ చేతలకు సంతసించితిని" అని అయ్యవారు గేయరూపమున నాయిక వాక్కులను చెప్పుచున్నారు.

భైరవి—చాపు

కాలమెల్లా మోసపోవు (ము) కానియ్య రాకల
కాలమెల్లా జరపేవు కానియ్యరా ॥ పల్లవి ॥

ఎడపుల జవ్వనపు టింతి నొకతె గూడి
కడలనే తిరిగేవు కానియ్యరా
మెడగట్టు కొకతెకు మేలువాడవై నీవు
కడవ బొంకేవు నాతో కానియ్యరా ॥ కాల ॥

బంగారు మెరుగుచాయ పడతి నొకతెగూడి
కంగనాడేవు నాతో కానియ్యరా
అంగన నొకతె వెన కమర చాచుకొని చొ
క్కంగ జేసి ముద్దాడేవు కానియ్యరా ॥ కాల ॥

సంపద గలాపె గూడి సరసము లాడుచు
కంపులే పూసేవు కానియ్యరా
వెంవర లాడుచు నీవెంట నొకతె రాగా
కంపించకు వేంకటేశ కానియ్యరా ॥ కాల ॥

కృం : 12–51

ప. పా మ । పా దా ॥ దా ని । సా సా ॥
కా ల । మె ల్లా ॥ మో స । పో వు ॥

సా ని । ని ద దా ॥ పా - । పా పా ॥
కా - । ని - య్య ॥ రా - । క ల ॥

దా ని । సా స ని ॥ ని దా । పా పా ॥
కా ల । మె ల్ల - ॥ జ రి । వే వు ॥

మ ద రి । గ రి రీ ॥ సా - । సా - - ॥
కా - - । ని - య్య ॥ రా - । - - - ॥ ॥కాలమెల్లా॥

చ. ప పా । పా పా ॥ పా ద । ద ప ప మ ॥
ఎ డ । పు ల ॥ జ - । వ్వ న పు - ॥

పా ప । పా పా ॥ ద ని । సా సా ॥
టిం - । తి నో ॥ క్క తె । గూ డి ॥

రీ గ రీ । సా సా ॥ స స ని । ని ద ద ప ॥
క డ - । ల నే ॥ తి రి - । గే - వు - ॥

ప ద ప । దా ని ॥ సా - । - - - - ॥
కా - - । ని య్య ॥ రా - । - - - - ॥

రీ రీ । గ రీ సా ॥ స రీ స । ని ద ని ॥
మె డ । గ - ట్టు ॥ కొ క - । తె - కు ॥

సా ని । ని ద ద ప ॥ ప మా । పా పా ॥
మే లు । వా - డ - ॥ వై - । ని వు ॥

ప పా । దా ని ॥ సా ని । ని ద ద ప ॥
క డ । వ బో ం ॥ కే వు । నా - తో - ॥

పా - । మ గ రీ ॥ సా - । - - - - ॥
కా - । ని - య్య ॥ రా - । - - - - ॥ ॥కాలమెల్లా॥

అవతారిక :

నాయకునితో ప్రణయ కలహములాడి కోపగించుకొనియున్న చెలిని జూచి "నీకెంత గుణము కలిగినను, ఎంత సౌందర్యము కలిగినను ఏమి లాభమ్ము? తిరు వేంకటేశ్వరుడగు నాథుని మనసు కరగించి మురిపెములు చూపి ప్రేమక్కచేసుకొని ఆతని కౌగిలియందు అణగి మణిగి సుఖమనుభవించవలెనే గాని ఎన్ని యున్నను ఆడదానికి ఆనందము ఎట్లు కల్గునే" అని నాయికను చెలికత్తె మందలించ, నాథుని వశపరచుకొను విధానములను బోధించుచున్నది.

భైరవి—రూపకం

ఏటిపొందు యేటిగుణము యేటి సొరుపతికి మనసు
నాటుకొనగ జేయలేని నటన లేటికే ॥ వల్లవి ॥

చూపు చూపు తారుకాణ చూపులోని నగవులెల్ల
చూపి పులకరించలేని సొబగు లేటికే
యేపుచేగి కోరికలకు యెత్తుసేసి మీద మీద
తాపమంద జేయలేని తనువు లేటికే ॥ ఏటి ॥

కదిసినపుడె మేను మఱచి కౌగిలించినట్టి చేయి
వదలి కన్ను ముయ్యలేని వలపులేటికే
తుదలనైన చెమట గముల తొప్పదోగి మోహరతుల
సదమదముగ దనుపలేని చనవు లేటికే ॥ ఏటి ॥

దేహధారి యైన ఫలము తెలిసి వేంకటాద్రి విభుని
మోహ మంద జేయలేని మురిప మేటికే
ఊహదలచి తమకమంది వొకరి కొకరు యిట్ల నేడు
సాహసించి కలయకున్న జన్మ మేటికే ॥ ఏటి ॥

ప. స గ | రి గా మ || పా | ద ప ప మ ||
ఏ - | టి పొం దు || ఏ | టి గు ణ ము ||

ప ద | ప ధా ని || సం సం | ని ని ద ప ||
ఏ - | టి సౌ రు || ప తి | కి మ న సు ||

ప గ | రి సం ని సం || ప ద | ప ప మ ప ||
నా - | టు కో న గ || జే - | య లే - ని ||

ప ద | ధ ద ని సం || సా రి సం ని | ద ని సా ||
న ట | న లే - టి || కే - - - | - ఆ హో ||

వ ప | సం ని ద మ మ గ రి || సా | ని సా - ||
న ట | న - లే - - - టి || కే | - - - || ॥ఏటి॥

చ. ప ద | ప మా గ || ప మ గ | రి గ రి స ||
దే - | వా ధా రి || యై - - | న ఫ లి ము ||

స గ రి | ని సా స || స గ రి | గ మ మ ప ||
శ్రీ - లి | సి వేం క || టా - - | ద్రి వి భు ని ||

ప గ | రి స ని స || ప ద | ప ప మ ప ||
మో - | హా మం - ద || జే - | య లే - ని ||

ప ద | ప ధా ని || సా | - సా రి సం ని ద ||
ము రి | ప మే టి || కే | - - - - - - ||

సం సం | - ప ద ప || ధా | ని సా - ||
ఆ హో | - మ్ము రి ప || మే | టి కే - ||

ద ని | స స రిం స || రిం గ | మ గా రిం ||
ఊ - | హా ద ల చి || త ము | క మం ది ||

ప సం | ని రిం స సం || నీ | ద పా ప ||
ఒ క | రి కో క రు || యి | ట్లు నే డు ||

పా | ప స ని స || ప ద | ప మ గ రి ||
సా | హా సిం - చి || క ల | య కు - న్న ||

రి గ | మ పా ద ప మ గ || రీ | - స సా ||
జ - | న్మ మే - - - టి || కే | - ఆ హా ||

సా రిం స ని | ధ నీ రి || సా | - - - - ||
జ - - - | న్మ మే టి || కే | - - - - || ||పటి||

అవతారిక :

శ్రీరామచంద్రుని కొనియాడుచున్న అన్నమాచార్యులవారు ఎన్నియో కీర్తనలు చెప్పియున్నారు. ఇందు తాటక, రావణ సంహారముల వృత్తాంతము చెప్పుచు 'నీవు శ్రీ వేంకటేశ్వరుడవై వెలసి యున్నను రామావతారమందు భార్గవ రాముని ఓడించి శివ ధనుర్భంగమును గావించి అయోధ్యాపురమున రాజువై ప్రజలను పాలించి విలసిల్లినావు సుమా' అని కొనియాడుచున్నారు.

రాగ లక్షణం :

రాగములు ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క పేరుతో వ్యవహరింపబడుచుండెడివేమో అని భావింపవలసియున్నది. ఏలనగా కొన్ని రాగముల స్వరూపములు నేడు కర్నాటక సంగీత వాఙ్మయమునందు కానవచ్చుటలేదు. వీటికి పేర్లు మారినవో లేక ఇతర వాగ్గేయకారులు రచనలు చేయక విడిచినందువలన మనకు వాడుకయందు వినబడుటలేదో తెలియదు. ఇప్పుడీ దర్బారీకానడ అనుపేరుతో వ్యవహరింపబడుచున్న యీ రాగము స రి గా మ ప ద ా ని స | స ని ప మ గ మ రి స అను ఆరోహణావరోహణములు గలిగి, నట భైరవి జన్యముగా చెప్పుకొనవలసి యున్నది. ఈ రాగముయొక్క ఇప్పటి పేరు దర్బారీ కానడ. ఇట్లే అయ్యవారు వాడిన తెలుగు కాంబోది, ద్రావిడ భైరవి, కొండమలహరి, నారణి, దేశాళము మొదలగు రాగముల స్వరూపములుగాని, ఆరోహణావరోహణములుగాని కానవచ్చుట లేదు. ఆ యా రాగములయందలి సాహిత్యములలో అందమైనవి ఏరుకొని వేరు వేరు రాగములలో సంగీత రచనలు చేసుకొనక తప్పటలేదు.

దర్బారీ కానడ—ఝంపె

రాజీవ నేత్రాయ రాఘవాయ నమో
సౌజన్య నిలయాయ జానకీశాయ ॥ ॥ పల్లవి ॥

దశరథ తనూజాయ తాటక దమనాయ
కుశిక సంభవ యజ్ఞ గోపనాయ
పశుపతి మహా ధనుర్భంజనాయ నమో
విశద భార్గవ రామ విజయ కరణాయ । ॥ రాజీవ ॥

భరిత ధర్మాయ శూర్పణ ఖాంగ హరణాయ
ఖర దూషణాది రిపు ఖండనాయ
తరణి సంభవ సైన్య దళకాయ నమో
నిరుపమ మహా వారినిధి బంధనాయ ॥ రాజీవ ॥

హత రావణాయ సంయమి నాథ వరదాయ
అతులిత అయోధ్యపురాధి పాయ
హితకర శ్రీ వేంకటేశ్వరాయ నమో
విత వావిలి పాటి వీర రామాయ ॥ రాజీవ ॥

అ : 7–89

ప. రి ని సా స | రి స రీ రి || రి ప ప మ గ మ | రి రి సా - ||
రా - జీ వ | నే - త్రా య || రా - ఘు వా - - | య న మో - ||

మ ప దా ద | ని ని సా ప || మ ప ని ప మ గ మ | రీ సా - ||
సౌ - జ న్య | ని ల యా య || ా - న - కీ - - | ా య - || ||రాజీవ||

చ. రి రి రి రి రి | గ మ రీ స || పా - మ గ | గ మ రీ స ||
ద శ ర ధ త | నూ - జా య || తా - ట క | ద మ నా య ||

మ మ మ పా | ద ద ని ప ప || సా ని ప మ గ గ మ | రీ - - - ||
కు శి క సం | భ వ య - జ్ఞ || గో ప - నా - - - | య - - - ||

మ మ ప ప ప | దా ని సా || సా స సా | రీ ని సా ||
ప ఋ ప తి మ | మో ద ను || ర్భం జ నా | య న మో ||

రీ రీ రీ గ మ | రీ రీ సా స || మ ప ని ప మ్ర గ గ మ | రీ సా - ||
వి శ ద భా - | ర్గ వ రా మ || వి జ య - క - ర - | ణా య - ||
||రాజీవ||

అవతారిక :

"నీ యందు నాకు గల చనవు చేత నీపై నాకు గల అనురాగము చేత నీతో పెనగులాడుచు వాగ్వాదములు చేయుచు చిలిపి చేష్టలతో నిన్ను విసిగించియుందును. వాద్దులు దాటిన దాననినియు హెచ్చు తగ్గులు తెలియని దాననినియు, మంకుతనము గల దాననినియు భావించక నన్ను మన్నింపవయ్యా, నీకు మ్రొక్కుచున్నాను." అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని వేడుకొనుచున్నది.

రాగ లక్షణం :

వసంతవరాళి ప్రాచీనరాగములలో నొకటి. ఇందు తాళ్ళపాకవారి రచనలు తరువాత తిరిగి ఇతర వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడదు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు-నట భైరవి జన్యము గనుక ఆరోహణము నందు చతుశ్రుతి ధైవతము, అవరోహణము నందు శుద్ధ ధైవతములు కలిగి యిది భాషాంగరాగముగా రూపొందుచున్నది. స రి మ ప ద స । స ని ద ప గ రి స అనునవి ఆరోహణా వరోహణములు ఇందు కొన్ని తాళ్ళపాకవారి రచనలు పాటి చూచి రాగ స్వరూప స్వభావములను గుర్తెరుగ వలసియుండును.

వసంత వరాళి—త్రిపుట

అన్నిటికి నెలవుగా నిధివో మెక్కే నేను
మన్నించు మింతట నన్ను మంకు నే నెరుగను ॥ పల్లవి ॥

చనవు గలదు గాన సరివెనగితి నీతో
యెనసి చన్నులొత్తుట యెరగనై తి
నను మన్నింతువు గాన నవ్వులెల్ల నవ్వితిని
మనసుకు వెంగమౌత మరి నే నెఱుగను ॥ అన్నిటికి ॥

మచ్చిక గలదు గాన మాటలెల్లా నాడితిని
యెచ్చు కుందులగుట నే నెఱగనై తి
యిచ్చగింతువు గనక యిట్టే పాదము దొక్కితి
ని (న) చ్చలాన మితిమీఱుటని యెంచనై తిని ॥ అన్నిటికి ॥

నేన వెట్టితివి గాన చేతులు చాచితి నీపై
యీ సిగ్గులు రేగుట నే నెఱగనైతి
రాసి కెక్కించితి గాన రతుల జొక్కించితిని
ఆసల శ్రీ వేంకటేశ అలయిక చూడను ॥ అన్నిటికి ॥

కృం : 19–899

ప. - - రి । మ మ పా ॥ ప ద సా । స ని నీ ద ప ॥
- - అ । న్ని టి కి ॥ నె - ల । వు - - గా - ॥

పా స రి । మా గ రి ॥ స రి మా గ రి । స రి గ రి రీ గ స ॥
- ని ది । వో మ్రొ - ॥ క్కే - - - - । నే - - - ను - - ॥

సా ఫ ధ । స రి మ గ రి ॥ సా రి । మా ప ని ద ॥
- మ - । న్నిం - - చు - ॥ మిం త । టా న - - ॥

పా స । స ని స ని ద ప ॥ గ రి మా । గ రి గ రి సా ॥
న్ను మం । కు - - - నే - ॥ నె - రు । గ - - - ను ॥ ॥అన్నిటికి॥

చ. - - మ । మా వ ద పా ॥ గ రి గ రి మా । గ రి సా ॥
- - మ । చ్చి క - - ॥ గ - ల - దు । గా - న ॥

- - ని ధ । ఫ ధ ఫ ధ సా ॥ స రి స రి మా । మ గ రీ రి స ॥
- - మా - । ట - - - లె ॥ ల్ల - - - - । నా - - డి తి ॥

సా ఫ ధ । స రి మా గ రి ॥ స రీ । మా పా ॥
ని యె - । చ్చు - - కుం - ॥ దు ల । గు ట ॥

ని ద ప మ ప ద । సా సా రిం సం నీ ॥ ద ప ద మ । పా - - ॥
నే - - - నె అ । గ నై - - - ॥ తి - - - । - - - ॥

- - మ । మా పా ప ద ॥ స సా । సా రీ స నీ ద ప దా ॥
- - ఇ । చ్చ గిం - - ॥ తు వు । గ - - - న - - ॥

సా ప । ప రీ మా గ రీ ॥ సా గ రీ రీ స । స ని ని ద ద ప దా ॥
ఓ ఇ । ట్టే - - పా - ॥ ద ము - - - । త్రో - - - క్కి - - ॥

సా ప ద । సా రీ రీ స ని ॥ సా - । స ని స ని ద వ ॥
తి ని - । చ్చ లా - - - ॥ న - । మి - - - తి - ॥

పా రి మ । ప ద స ని ని ॥ ద ప ని ద పా । గ రి మా గ రి ॥
- మీ - । ఱు - - టని ॥ యెం - చ - - । - - - నై - ॥

వ ప రి । మ మ పా ॥
తి ని ఆ । న్ని టి కి ॥

అవతారిక :

ఇందు నాయిక నాయకుని యందు గల దక్షిణ నాయకత్వమును తెలియజెప్పుచు "నీవు గొల్లె తలను ఏలిన వాడవు, పదునారువేల కన్నియలను పాలించిన వాడవు. నీకు యెందరో దేవేరులు గలరు. వారికి వారి యందమునకు యెందును సరిరాని నన్ను సరస నుంచుకొని లాలించితివి. ఇది నీ అనురాగమునకు తగి యున్నను మనసునందు నాకు మాత్రము నేను నీకు తగిన దాననా యను భావము కలుగజేయుచున్నది." అని గోముగా నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో చెప్పుకొనుచున్నది.

వసంత వరాళి — రూపకం

పరగ నే జేసినట్టి భాగ్యము గాక
సరస నీ దేవుళ్ళలో చక్కని దాననా ॥ పల్లవి ॥

మన్నించి నీవు నను మాటలాడించేవు గాక
యెన్నిక నీ సతులలో నేమి బాతి
అన్నిటా నేరుపరివై యాదరించేవు గాక
కన్నెలు పదారు వేలకంటె దొడ్డదాననా ॥ పరగ ॥

యెల్లగా నాచే విడె మిప్పించుకొనేవు గాక
తొల్లిటి కాంతలకంటె దొరనా నేను
మెల్లనె నా చన్నుల మీద జేయి వేసేవు గాక
గొల్లెతలకంటె నే నెక్కుడు దాననా ॥ పరగ ॥

ననుపున గూడి నన్ను నవ్వు నవ్వించేవు గాక
చనవరి కాంతల సరి వత్తునా
యెనసితివి శ్రీ వేంకటేశ నన్ను నింతలోనె
నునెడి వారికంటె మలసేటి దాననా ॥ పరగ ॥

ప. రి మ | పా ద ప ప మ పా || గ రి | మ మ గ రి సా ||
ప ర | గ - - నే - - || జే సి | న - - - ట్టి ||

స రి గ రి | రి స ని ధ ఫ ధ || సా | - - - - ||
ఖా - - - | గ్య - ము - గా - || క | - - - - ||

స గ మ ద స । స ని ద ప మ గ మ రి స అనునవి ఆరోహణావరోహణములు. దీనికి దగ్గరగా కానడరాగము కలదు. ఇందుగల సంచారములు తెలుసుకొనుటకు త్యాగరాజ స్వామివారివి రెండు కీర్తనలు మాత్రమే వినబడుచున్నవి. ఒకప్పుడిదియు మంచి ప్రచారమున నున్న రాగమే కాని ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకుటలేదు. దీనిని పళవంజరము అనుటయు కలదు.

పళవంజరము—త్రిపుట

మేలుమేలు యిదే బుద్ధి మెలతల కెల్లాను
నీ లీల లన్నియు మాకు నేరుపగదే ॥ పల్లవి ॥

పతికి నిచ్చకమాడి భావము గరగించేవు
కతకారి వవుదువే కలికి
అతి వినయాలు చూపి అల్లే సేవలు సేసేవు
చతురతలెల్లా నేర్చి జాణ వైతివే ॥ మేలు ॥

నెలవి నవ్వులు నవ్వి చేతికి వీడెమిచ్చేవు
వలపించ నోపుదువే వనిత
నిలువు గొలువు సేసి నెట్టన దమి రేచేవు
పలుకు బంతములకు బంతక త్తె వవుదుల్లే ॥ మేలు ॥

యిచ్చట శ్రీ వేంకటేశు నెదపై నెలకొంటివి
మెచ్చులాడితే అలమేలుమంగా
అచ్చముగ మమ్ము నేలుమని యప్పగించితివి
కచ్చుపెట్టి నీవు దయగల దాన వవుదువే ॥ మేలు ॥

కృం : 18-184

ప. - - ద స ని ద ప మా ॥ ప ప మ గ మ రి సా ॥
- - మే లు - - - మే ॥ లు యి - దే - బు ట్టి ॥

- - ధ స గా మా ॥ ద స ని ద ప మ గ మా రి స ॥
- - మె ల త ల ॥ కె - - - - ల్ల - - - - ॥

గ మ ద సా గా ॥ మా మ గ మా రీ ॥
ను - నీ లీ ల ॥ ల న్ని - యు మా ॥

సా ద స ని ద ప మా ॥ ప గ మ ప గ మ రి స గా ॥ మా
కు నే రు - - - ప ॥ గ - - - - - దే - - ॥ - ॥ మేలు ॥

చ. - - గ మ దా ని ద ప మ ॥ ప మ గ మ రి సా ॥
- - ప తి కి ని - - - ॥ చ్చ - క - మా డి ॥

- - ధ స గా మా ॥ మ మా ప మ గ మ రి సా ॥
- - భా - వ ము ॥ గ ర - - - - గిం చే ॥

సా గ స గా మ గ మా ॥ ద స ని ద ప మా - గ మా ॥
పు క త కా రి - - ॥ వౌ - - - - దు - - వు ॥

- - ప మ గ మా రి ॥ - - గ మ ద స స ని ద ప ॥
శ్రే - క ళి - - - కి ॥ - - అ తి వి న య్యా - - - ॥

మ గ మా దా సా ।। - - ద స గా మా ।।
లు - - చూ పి ।। - - - అ ల్లే సే ।।

మా మ గ మా రీ సా ।। - - మ ద స మ గ గ రి రి స ।।
వ లు - సే సే పు ।। - - చ తు ర త - - - లె - ।।

స ని ద ప మా దా సా ।। - - ద స ని ద ప మా ।।
- - - - ల్లా నే ర్చి ।। - - జా ణ - - - వై ।।

ప మ గ మ రి స గా ।।
- - - - తి - మే ।।

॥ మేలు ॥

అవతారిక :

ఇందు తన వంటి సతులను అనేకులను యేలుచు ఆనందించుచున్న దక్షిణ నాయకుని యందు మోహమును విడువలేక నాయిక తన నాయకుని చేతలను తలచుకొనుచు అతనిని 'యేల నీవిట్టు చేసితి'వని అడిగెడి వారెవ్వరమ్మా ? అని చెలిమిక తెతో చెప్పుచున్నది.

రాగ లక్షణం :

శుద్ధదేశి ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. ఇందు త్యాగరాజస్వామి వారి కీర్తన ఒకటి మాత్రము కనబడుచున్నది.

స గ రి గ స రి గ మ ప మ ని ద ప ని స ; స ని ద ప మ రి మ గ రి స ; అను వక్ర సంపూర్ణముగ ఈ రాగము మా గురువులు చెప్పియున్నారు. రాగసంచారములు రచన యందు గమనించి గుర్తించుకొనవలసి యున్నది. ఇందు శ్యామశాస్త్రి వారి రచనలు కనబడుచుండుటచే ఒకప్పుడు ప్రచారము నందుండి క్రమముగా లుప్తమైపోయిన రాగములలో నిదియు నొకటియై యుండును.

శుద్ధదేశి — త్రిపుట

ఇచ్చకు రాలను నేను యిన్నిటా దన పట్టుకు
వచ్చి వచ్చి తనతోను వాదించే వారెవ్వరే ॥ పల్లవి ॥

మొదల సిగ్గు విడిచి మోహించిన వారికి
యెదుట నెవ్వరున్నా నే మాయనే
పొదిగి యాపెకు చాను పూవులు ముడిచి నిట్టే
వదలక వొద్దనేటి వారెవ్వరే ॥ఇచ్చ ॥

వెరవు తోడుత రతి వేడుకనున్న వారికి
యెరవును మొఱగును యేడదే మరి
అరుదుగ నాపెకు నాకు మడిచిచ్చి చాను
వసన నిందుకు నవ్వేవారెవ్వరే ॥ ఇచ్చ ॥

చింతలన్నియు విడిచి సేసవెట్టే వారికి
యింతులలో నొగాములు యికనేడవే
చెంతనుండి తానే కూడె శ్రీ వేంకటేశుడు నన్ను
వంతువిందు కడిగేటి వారెవ్వరే ॥ ఇచ్చ ॥

కృం : 19–20

వ. సా స । రి గ మా ॥ ప మా । గ రి రి స ॥
ఇ చ్చ । కు - రా ॥ ల ను । నే - ను - ॥

స ని ధ ని । సా రి గ ॥ మా గ । రి గ రి రి స ॥
ఇ - - న్ని । ట చ ల ॥ ప ట్ట । కు - - - - ॥

సా ప । పా మా ॥ పా ని ద ద ప । మ రి గ రి ॥
వ చ్చి । వ చ్చి ॥ త న - - - । తో - ను - ॥

ధ ని సా । రి గ మా ॥ గ రి । సా - - ॥
వా - దిం । చే - వా ॥ రె వ్వ । రే - - ॥ ॥ ఇచ్చకు ॥

చ. ప ప ప । పా పా ॥ మ మ రి । గ రి రి స ॥
మొ ద ల । సి గ్గు ॥ వి డి - । చి - - - ॥

ధ ని సా । గ రి సా ॥ స గ రి గ మా । పా - - ॥
మో - హిం । చి - న ॥ వా - - - రి । కి - - ॥

మ మా । ని ద ని ప ॥ ప ద మ । పా పా ॥
యె దు । ట - నె వ్వ ॥ రు - - । న్నా - ॥

ప ని ద ని । సా సా ॥ ని ని స । రి గ మా ॥
నే - మా - । య నే ॥ పొ ది గి । యా - పె ॥

గ రీ । సా సా ॥ సా స । గ రిం రిం స ని ధ ॥
కు - । శా ను ॥ పూ పు । లు - - - ము డి ॥

ప ని ద ని । సా సా ॥ ప ని ద । నీ సా ॥
చీ - - - । ని ట్లే ॥ వ ద ల । క వో ॥

గ రిం రిం స స ని । ని ద ద ప మా ॥ రి గ మా గ । రీ గ రి రి స ॥
ద్ద - నే - టి - । వా - - - - ॥ రె - - వ్వ । శే - - - - ॥ ॥ఇచ్చకు॥

అవతారిక :

ఇందు నాయికా నాయకులు ఏకాంతపు చేతలను, పలుకులను వర్ణించుచు 'నీవేల కోపించుకొనెదవయ్యా, మీ చేతలు చెలులే చూచి చెప్పవలెనా? ఏకాంతమునందు నీతో ఆపె చెప్పిన సరసోక్తులు చిలుకలు విని వల్లె వేయుచున్నవి. మీరిరువురు మోవి యానుకొనుటలు చూచి పావురములు పట్టుదలతో అభ్యాసము చేయుచున్నవి మీ కూటముల యందు అలివేలు మంగ ఆనందముతో పాడిన పాటలు కోవెలలు పాడుకొనుచు పరవశించుచున్నవి. చిలుకలు, పావురములు, కోవెలలు నేర్చిన విద్యలు ప్రదర్శించుచుండగా యెవరైనను చూడవచ్చును, వినవచ్చును గదా. నీ చెలులందరును అట్లు చేసినచో నీ కేలనయ్యా అలుక?' అని చెలిమి కత్తెలు నాయకుని మందలించుచున్నారు.

రాగ లక్షణం :

దేశి ఉత్తర భారతీయ సంగీతమునందు ఇప్పటికిని వాడుకయందు కలదు. ఇది దక్షిణ భారతీయ సంగీతమునందు లుప్తమై పోయినట్లు కనబడుచున్నది. హిందూస్తానీ పద్ధతి యందు దేశి, దేష్ అను రెండు రాగములు విభిన్న ప్రకృతులతో నేటికిని వాడుకయందున్నవి. ఇందు దేశి అనునది 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా చెప్పుకొనవలసియున్నది.

స రి మ ప ని మ ప స ; స ని స మ ప గా రి స ; అనునవి ఆరోహణావరోహణ ములు. ఇందు స్వరములను జారుప్తో స్వాభావికములైన స్థానములయందే పలికించుచు పాడినచో రాగస్వరూపము స్పష్టమగును. గమకములు కర్నాటక సంగీత పద్ధతియందువలె ప్రయోగించి నచో రాగస్వరూపము ఏర్పడదు. ఇందు ఆరోహణావరోహణములు నామమాత్రమే గాని రాగ సందర్భములయందు స్వరముల కూర్పులు గమనించి పాడుకొనవలసి యుండును. ఇట్టి రాగములు కర్నాటక సంగీతమునందు అఠాణా, ఆహిరి వంటివి ప్రాచీన స్వరూపములతో మనకు కనబడుచునే యున్నవి.

దేశి — ఝంపె

ఊరకే దూరేవుగాక వొద్దనున్న వారిని
సారె సారె నీ వేల జంకించేవయ్యా ॥ పల్లవి ॥

మరగించి మరగును (న) మాటలాకె యాడగాను
గరిమ బంజరాల చిలుకలు నేర్చెను
సొరిది నీ కామినులు సుద్దులెల్లాను వినిరి
ఇరవై నీ చెలికత్తె లేమిసేయరయ్య ॥ ఊరకే ॥

మోవితేనె చెలియ నీ మోవికి నందియ్యగాను
పావురాలు నేరుచుక పచ్చి సేసెను
యీవ లావలానున్న ఇంతులెల్లా దెరిసిరి
వావిరి నూడిగముల వారేల చెప్పేరయ్యా ॥ ఊరకే ॥

అలమేలు మంగ నీపై నటు పాటలు వాడగా
యెలమి గోవిల నేర్చె నీ పాటలు
కలసిన మీకూటమి కాంతలెల్లా నెరిగిరి
మెలగి శ్రీ వేంకటేశ మేమేమి నేతుమయ్యా ॥ ఊరకే ॥

కృం : 24–819

ప. - మ ప సా ।। స రి ని స ప ।। ద మ పా - । - ప ద మ ప ।।
- ఊ ర కే ।। దూ - రే - వు ।। గా - నీ నీ । - వ ద్ద ను - ।।

గా రి మ । పా - - - ।। - స రి పా ప । ప ద మ ప ప ।।
న్న వా రి । నీ - - - ।। - సా రె సా రె । నీ - వే - ల ।।

గ గ రీ రి । సా - - - ।।
జం కిం చే వ । య్యా - - - ।। ।। ఊరకే ।।

చ. - రి మ పా ప । ప ని మ పా ।। ప ద మ ప ప । గ గ రీ స ।।
- మ ర గిం చి । మ గు రు న ।। మా ట లా - కె । యా డ గా ను ।।

- స స రి ని స । ఫ ధ మ ఫా ।। - స స రి పా । గా గ రీ ।।
- గ రి మ పం - । జ రా - ల ।। - చి లు క లు । నే ర్చె ను ।।

- ప ప ద మ ప । సా రీ ని స ॥ - ని స రీ ప । గా రీ రీ స ॥
- సా రి ది నీ - । కా మి ను లు ॥ - సు ద్దు లె - । ల్లా వి ని రి ॥

- మ ప సా స । స రీ ని స స ॥ ప ద మ పా । గా రీ స ॥
- ఇ ర వై నీ । చె లి క - తై ॥ లే - మి సే । య ర య్యా ॥ ॥ఊరకే॥

అవతారిక :

ఇందు అలమేలు మంగ విభుడు తమెతో బువ్వలాడుచున్నాడని అయ్యవారు ద్రష్ట గనుక దర్శించి ఆనందముతో లక్ష్మీనారాయణుల అన్యోన్యతలను, ఆనంద పారవశ్యములను, అప్పటి వారి చేతలను చెలుల వాక్కులుగా గేయరూపమున వర్ణించుచున్నారు. బువ్వంబంతి పాటలని తెలుగువారి యిండ్లలో ఈనాటికిని వివాహముల యందు వధూవరులను ఒకే కంచమున భుజియింపచేయుచు పాడుకొనుట కలదు. ఈ పాటలు సాధారణముగా మధ్యమావతి రాగము నందుండుటయు పెద్దలైనవారికి తెలిసి యుండవచ్చును.

రాగ లక్షణం :

మధ్యమావతి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. దీనిని భాషాంగమని కొందరు లక్షణకారులు చెప్పుకొన్నారు. కాని భాషాంగ లక్షణము లిప్పుడీ రాగమున కానవచ్చుటలేదు. ఇది 22వ మేళ జన్యముగా కనబడుచున్నది. స రి మ ప ని స । స ని ప మ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలనేకములు గలవు. సుమారు మూడునాలుగు వందల యేండ్ల క్రిందటివగు రచనల యందును, ఈ రాగస్వరూపము ఇప్పుడున్నట్లే కనబడుచున్నది. దీనిని మధుమతి సారంగ్ అని ఉత్తరాది సంగీతము నందు చెప్పుదురు,

మధ్యమావతి—రూపకం

ఎటువంటి నేడుకలో ఇద్దరికి మీద మీద
ఘటన వెన్నెలపులుగము లాడేరదివో ॥ పల్లవి ॥

చిత్తజుని గన్నతల్లి సిగ్గుపడు తానే పతి—
పొత్తున గూచుండె బెద్ద బువ్వానను
యిత్తల నాయకుడును యెడమిచ్చి తొడదొడ—
నొత్తుక కూచుండి మేను లొరసీ నదివో ॥ ఎటు ॥

శిరసువంచుకొని చిమ్మి జూపుతో నింతి
పురుషుడిచ్చే కడి పుచ్చు కొనీ
సరసములాడుకొంటా చవిచెప్పుతా నతడు
సరిగజ్జాయపు మోవి సారె నిచ్చీ నది వో ॥ ఎటు ॥

కప్పిన కుచగిరులు కానరాగా మూసుకొంటా
నప్పటి దవ్వుల కూర లందీ జెలి
అప్పుడె శ్రీ వేంకటేశు డాయాలకే చేచాచె
దెప్పరపు గందువల దేలించెనదివో ॥ ఎటు ॥

శృం : 26-21

ప. రి మ | పా ని ప ప మ || మా ప మ | రి రి సా ||
ఎ టు | పం - - టి - || వే - - | డు క లో ||

ని స | రీ మ రి రి స || స ని ఫా | ని సా ||
యి - | ద్ద రి - కి - || మీ - ద | మీ ద ||

ని స | రీ రి స || రీ ప మ | రి రి స స ||
ఘ ట | న వె - || న్నె ల - | పు లు గ మ ||

రి మ | ప ని ప మ ప ని || సా - ని | ప ని ప మ రి మ రి స ||
లా - | డే - - - ర ది || గో - - | - - - - - - - - || ॥ఎటు॥

చ. వ ప | ప ని స ని పా || మ మ | ప ని ప మ రీ ||
చి త్త | జు - - - ని || గ న్న | త - - - ల్లి ||

ని స | రి స రీ || ప మ రీ | రి స సా ||
సి గ్గు | వ - డు || తా - నె | ప - తి ||

ని స | ని ఫ ని స || రి ప | రీ - - ||
పొ త్తు | న - గూ - || చుం - | డే - - ||

ని స | రి స రి మ || ప మ | పా - - ||
బె ద్ద | బు వ్వ - - || - న | ను - - ||

మ ప | ని ప నీ || స స | రిం స రీ ||
యి త్త | ల - నా || య కు | డు - ను ||

ని స | రిం మ ప మ రీ || రిం స ని ప | నీ సా ||
ఎ డ | మి - - - చ్చి || తొ - డ - | తో డ ||

ప రిం | సా రిం మ రిం స || రిం స ని ప | ని సా స ||
నో త్తు | క - - కూ - || ర్చం - - - | డె మే ను ||

ప ని స ని | ప మ ప ని || సా - ని | ప ని ప మ రి మ రి స ||
లో - ర - | సి - న ది || వో - - | - - - - - రి - - || ॥ఎటు॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వీయ, దివ్య, విరహోత్కంఠిత. నాయకుడగు శ్రీనివాసుని యందు పద్మావతీ దేవికి గల అనురాగమును వర్ణించుచు ఈమె పరమ యోగివలె ఏకాగ్ర చిత్తయై స్వామిని ధ్యానించు చున్నట్లున్నది. ఈమెకు మోహాపేక్షలుగాని, ఇతర చింతలుగాని యున్నట్లులేవు. నిశ్చలమనస్కురాలై స్వామిని ధ్యానించుటయందు పరవశతను పొంది పరతత్వ భావముతో పరమయోగినివలె నున్నది. 'ఆహా! ఇదిగాక సౌభాగ్యము, ఇదిగాక తపము యిక నొకటి కలదా ఏమి వైభవము' అని అయ్యవారు కొనియాడుచున్నారు. జీవాత్మలు పరమాత్మునికై చేయు ఇట్టి తపమే మధుర భక్తియని ఆచార్యులు చెప్పియున్నారు.

రాగ లక్షణం :

ఈ ముఖారి రాగము అతి ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా చెప్పుకొనవచ్చును. ఆరోహణమున చతుశ్శృతి ధైవతమును, అవరోహణమున శుద్ధధైవతము వచ్చుట పరిపాటి. 'స ని ద మా' 'ప ని ద మా – ప ద మా' అను సందర్భములలో అవరోహణమేయైనను చతుశ్శృతి ధైవతమే వలుకును. వెంకటమఖి సంప్రదాయమున చెప్పిన ముఖారియు, క్షేత్రజ్ఞుని పదములలోని ముఖారియు ఇంచుమించుగా ఒకటిగానేయున్నవి భాషాంగస్వరము శుద్ధధైవతమైనచో ఖరహరప్రియ జన్యముగను చెప్పుకొనుటకు అవకాశము కలుగుచున్నది. వెంకటమఖి సంప్రదాయమున ఈ రాగము నారీ రీతి గౌళ జన్యము. ఇటువంటి రాగములకు జనకరాగములు నిర్ణయించుటకు పాటింపదగిన ఒక నియమమున్నది. సకృత్తుగావచ్చి, భాషాంగ స్వరూపమును నిర్ణయించుటకు మాత్రము తోడ్పడు స్వరమును వదలి అన్యస్వరములను గమనించి జనకరాగమును నిర్ణయించవలెను. ఈ నియమము చెప్పుటకు సులభముగానే యున్నది. కాని నిర్ణయము చేయుటకు దిగినప్పుడు మాత్రము కష్టముగానున్నది. కారణము ముఖారి రాగము నందలి రెండు ధైవతములును, ప్రత్యేకములయిన ఒదుగులు, బరువులు మొదలగు వాటితో రాగస్వరూపమును నిర్ణయించునవిగాను, ఇది ఎక్కువగావచ్చును, ఇది తక్కువగావచ్చును అని చెప్పుటకు వీలులేకుండగను వుండుట వలన వెంకటమఖియు, ఆధునికులును కూడా సరిగానే చెప్పినారని అనక తప్పదు, కాని ఇంకొక్క సంప్రదాయమున్నది. ఇటువంటివే గాక ఔడవ, పాడవములైన కొన్ని రాగములకు జనక నిర్ణయము చేయునప్పుడు 72 మేళకర్తలలో ఒకటి నుండి ప్రారంభించి ముందుగా ఏ మేళకర్తకు యీ రాగము అన్వయించుటకు వీలుగలదో ఆ మేళకర్త జన్యమని చెప్పవచ్చునను మతము కూడ ఒకటి యున్నది. ఏదియెట్లున్నను ముఖారి చతుశ్శృతి ధైవతముతో ఎక్కువగా రాగ స్వరూపమును వ్యక్తము చేయునధిగా ఒప్పుచున్నది.

ముఖారి — రుంపె

ఇది గాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిది గాక వైభవం బిక నొకటి కలదా ॥ పల్లవి ॥

అతివ జన్మము సఫలమై పరమ యోగి వలె
నితర మోహాపేక్ష లిన్నియును విడిచె
సతి కోరికలు మహా శాంతమై యిదె చూడ
సతత విజ్ఞాన వాసన వోలె నుండె ॥ ఇది ॥

తరుణి హృదయము కృతార్థత బొంది విభుమీది
పరవశానంద సంపదకు నిరవాయ
సరసి జానన మనోజయమంది యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయ ॥ ఇది ॥

శ్రీ వేంకటేశ్వరుని జింతించి పరతత్వ
భావంబు నిజము గాబట్టే జెలి యాత్మ
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లం బిరమాయ ॥ ఇది ॥

కృం : 12–17

ప. ప ద సా స | స ని దా ద ప ప || ప మ ప మ ప ద ప ||
యి ది గా క | సౌ - - భా - గ్య || మి - ది - గా - క ||

ప మ మ గ రి రి స || స ని ధ సా స | రీ మ ప మ గ రి ||
త - ప - ము మ రి || యి - ది గా క | వై భ - వ - ం ||

రి స రి మ ప | ప స ని ని ద ద మ ||
బి క నొ క టి | క ల - దా - - - || ॥ఇదిగా క్ష॥

2. ప ద స రి గ రి ప మ | గ రి స రి స ని ద ప ||
యి ది గా - - - క - | సౌ - - - భా - - గ్య ||

మ ప ద ప స ని ద ప | ప ప మ గ రి రి స ||
మి - ది - గా - - క | త - ప - ము మ రి ||

3. ప ద స రి గ రి ప మ | గ రి స రి స ని ద ప ||
యి ది గా - - - క - | సౌ - - - భా - - గ్య ||

మ ప ద ప స ని ద ప మ గ | రి మా ప మ గ రి స ||
మి - ది - గా - - - క - | త ప - - ము మ రి ||

చ. రి మ ప ప ద ప | ప మ గ రి స || రి ప మ గ రి స | రి గ స స స స ||
అ తి వ జ - - | న్మ ము స ఫ ల || మై ప - ర - మ | యో - - గి వ లె ||

స ని ధ స రి | మా గ రి స || రి మ ప స ని | ని ద దా పా - ||
ని - త ర మో | హా పే - శ || ల న్ని యు ను - | వి - డ చి - ||

ప ద స రి గ రి ప మ | గ రి స సా ||
స తి కో - - - రి - | క లు మ వో ||

స రి గ రి రి స స ని దా | ద ప ప ద మ మ ||
శాం - - - త - మై - - | యి దె చూ - - డ ||

రి ను ప ద ప | ప మ గ రి ||
స త త వి - | జ్ఞా - న వా ||

రి స రి మ | ప స ని ని ద ద మ || ప ద సా స | స ని దా ద ప ప ||
స న వో లె | ను - - డే - - - || ఇ ది గా క | సౌ - - భా - గ్య ||

అవతారిక :

అనేక జన్మములనుండి చేయుచున్న పాపపుణ్యముల ఫలితములిప్పు డనుభవించు చున్నాను. ఆదియంతయు వేయినామముల వెన్నుని మాయయే అని తెలిసి యింకను పాపముల పొంతకేల పోవలెను. అతనిని మదిలో నుంచుకొని వాని నామము నాలుక పైనుంచుకొని హరిదాసుడనై ఒలుకులు కులుకులు గల చంచలమగు సుఖములనొల్లక నుండెదనని అయ్యవారు ఈ రచన యందు చెప్పియున్నారు

ముఖారి — ఆది

నగవులు నిజమని నమ్మేదా
వొగినడియాసలు వొద్దనవే ॥పల్లవి॥

తొల్లిటి కర్మము దొంతుల నుండగ
చెల్లబోయిక జేసేదా
యెల్ల లోకములు యేలేటి చేవుడ
వొల్ల నొల్లనిక నొద్దనవే ॥ నగవులు ॥

పోయిన జన్మము పొరుగులనుండగ
చీయనక యిందు జెలగేదా
వేయినామముల వెన్నుడమాయలు
ఓ యయ్య యింక నొద్దనవే ॥ నగవులు ॥

నలి నీనామము నాలికమండగ
తలకొని యితరము దడవేదా
బలు (శ్రీ) వేంకటపతి నిన్నుగొలిచి
వొలుకు జంచలము లొద్దనవే ॥ నగవులు ॥

ప. రి మ ప ప ప ప ద ప | ప మ ప మ | గ రి గ స ||
న గ వు లు ని జ మ ని | న - మ్మే - | చా - వొ గి ||

స రి గ రి ప మ గ రి | రి స సా | - - స స ||
అ డి యా - స లు ఒ - | ద్ద న వే | - - వొ గి ||

స రి గ రి | ప మ గ రి | రి స సా | - - - - ||
న డి యా - | స లు ఒ - | ద్ద న వే | - - - - || ॥నగవులు॥

చ. ప ప ద ప ప మ గ రి | రి స రి రి | ప మ గ రి రి స ||
న లి నీ - నా - ము ము | నా - లి క | నుం - - - డ గ ||

మ రి మ ప ప ని ద మ | ప స ని ని ద ద | సా - - ||
త ల కొ ని యి త ర ము | ద డ - వే - - | చా - - ||

ప ని ద స రీ గ రీ | రీ స రీ ప మ | గ రీ రీ స ||
బ లు శ్రీ - వేం క ట | ప తి ని ను - | గొ లి చి - ||

ప ద స స ని ద ప ప | ప మ గ రి | రి స సా ||
ఒ లు కు చం - చ ల ము | లో - ద్ద న | వే - - || ॥నగవులు॥

అవతారిక :

వనితల ముందు వదరుబోతై తిరుగుట, తన లోతుపాతు లెరిగిన వారికడ గొప్పలు చెప్పుకొనుట, వాదములకొరకై ఇతరుల మంచిని పాడుచేసి సంతసించెడి బుద్ధి కలుగుట, దేనినీ ఎవ్వరినీ నమ్మని అనుమానపు బ్రతుకు కలుగుట భగవంతుడగు (శ్రీ) వేంకటేశ్వరుని అర్చించి నమ్మి, కొలువ కుండుట, మొదలగువన్నియు రోతకలిగించెడి పాతకపు బ్రతుకులని చెప్పుచూ మనసులు కలియని స్త్రీ పురుషుల కలయిక వంటి ఇట్టి రోతలు కలుగ కుండునట్లు, భవసంహారుడైన వేంకటనాథుని వేడుకొనుటయే శరణ్యమని అయ్యవారు ఈ రచన యందు చెప్పుచున్నారు.

ముఖారి — ఆది

అనుమానపు బ్రదుకది రోతా తన
మన సెనయని కూటమి మటి రోతా ॥ పల్లవి ॥

అపకీర్తుల బడి ఆడికె లోనై
అపవాది యౌట అది రోతా
ఉపమ గెలిచెనని యొరు లెఱుచుటలు
విపరీతపు గుణ విధమొక రోతా ॥ అను ॥

తన గుట్టెల్లా నెఱిగిన వారి ముందట
తన యెమ్మెలు చెప్పుకొనుట రోతా
వనితల ముందట వదరుచు వదరుచు
కనుగవ గానని గర్వము రోతా ॥ అను ॥

భువి వారి గతియని బుద్ధి దలంచని
యవమానపు మనసది రోతా
భవసంహరుడై పరగు వెంకటపతి
నవిరళముగ గొలువని దదిరోతా ॥ అను ॥

ప. ప ద ని ద స స స స | స రి గ రి | సా ని ద ||
అ ను మా - న పు ర్ర్ర్

అవతారిక :

ఇందు నాయిక ముగ్ధ, స్వాధీనపతిక. ఈమె తన ముద్దరాలితనముతో నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు కోపము తెప్పించునో యేమోనను భయమున ఆమె చెలి "చలముమాని నాథుని మనసు రంజింపజేసి ఆనందించవలెనుగాని, ఓ అలమేలు మంగా! నీవు కోపించుకొని యుండుట తగదు. వెనుకటి విషయములను ప్రస్తావించి నాథుని మనసు నొప్పింపరాదు. వీడెములందుకొని ఆతనిని అలరించి కూడుట నీకు మేలగునమ్మా! అని చెప్పుచున్నది.

రాగ లక్షణం :

వేళావళి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. ఇప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు గౌరీమనోహరి జన్యము. స రి గ మ ప ద స ; స ని ద ప మ గ రి స ; అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు అచ్చటచ్చట కనబడుచున్నవి. దీక్షితులవారి సంప్రదాయమున 28వ మేళకర్తకు గౌరి వేళావళి అనుటయు కలదు.

వేళావళి—ఆది

ఏమిటికి జలము యెందాక
నాముల తోడుత నగవే యికను ॥ పల్లవి ॥

బలుము లేమిటికి బచరించేవే
వలచిన దానవు వనితవు
సొలయుచు రమణుని సోదింతురకే
అలరి ఇచ్చకములాడుట గాక ॥ ఏమిటికి ॥

తగవులబెట్టగ తగునటవే యిక
మగనితోడ పలుమరు నిపుడు
అగడుసేతురా అతని నింతేసి
చిగురు మోవొసగి చెలగుట గాక ॥ ఏమిటికి ॥

కూడిన వేళను గుట్టు సేతురా
యీడనె శ్రీ వేంకటేశునెడ
ఆడకు వెంగెము లలమేల్మంగవు
వీడెములందుక వెలయుట గాక ॥ ఏమిటికి ॥

ప. - రి గా మ పా మ గ రి స | స ని ధా సా | రి గ మ గ గ రి రి స ||
- ప - మి టి కి చ ల ము | యెం - - దా | క - - - - - - - - ||

- రి గా మ పా పా ద ప | స ని ద ప మ రి | గ రి రి స ||
- నా - ము ల తో డు త | న - గ - వే - | యి క ను - || ॥పమిటికిని॥

చ. - రి గ మ మ గ రి రి స | స ని ధా సా | రి గ రీ ||
- బ లు ము లే - మి టి కి | ప - చ రిం | చే - వే ||

- స గా రి గా మ రి గ రి | స రి రి గ మా | పా - - ||
- వ ల చి న దా - న వు | వ ని త - - | వు - - ||

- ద పా మ పా దా స ని ద ద | స గ రి గ మ రి | గ రి సా ||
- సా ల ము చు ర మ - ణు ని | సో - - - దిం - | చు ర లే ||

- గ రి స స సా స ని ద ప | స ని ద ప మ రి | గ రి రి స ||
- అ ల రి ఇ - చ్చ - క ము | లా - - - డు ట | గా - క - || ॥పమిటికి॥

అవతారిక :

ఇందు నాయకుని అన్యాయత్త చిత్తమును గుర్తించిన నాయిక "మనసెందున్నదో చెప్పుము ? నీవెవతెకై ఎదురు చూచుచుంటివో చెప్పుము ? ఇప్పుడే ఆమెను నీదరికి తెచ్చి పొందున గూర్తును" అని నాయకునకు చెప్పుచు, యథాలాపముగ తన్నుగలసిన ఆతని మనసు నకు ఆనందము కలిగింతునని చెప్పుచున్నది.

రాగ లక్షణం :

నట్ట నారాయణి ప్రాచీనరాగము ఇప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. అయినను దీనికి వెంకటమఖి సంప్రదాయమున గల ఆరోహణావరోహణ ములు ఇతర గ్రంథకర్తలు చెప్పిన వాటికి వేరువేరుగా నుండి భిన్న ప్రకృతులు గల రెండు రాగ స్వరూపములు కనబడుచున్నవి. వెంకటమఖి సంప్రదాయమున స రి గ స రి మ ద స ; స ద ప మ గ రి స అనియు, ఇతరుల సంప్రదాయమున స రి గ మ ద ని ద స ; స ని ద ప మ గ మ రి స అనియు ఉండుట వలన, ఇందు రెండవ సంప్రదాయమునే స్వీకరించి స్వరపరచడ మైనది. మొదటి రాగస్వరూపము చాలవరకు సామ మొదలగు కొన్ని రాగముల ఛాయ లెక్కువగా నుండి యీ రాగము యొక్క ప్రత్యేకత ప్పష్టముగా నేర్పడదను భావమున విడువబడినది.

నట్టనారాయణి—రూపకం

కల్లగాదు నీవు మాకు గలిగితే జాలు
తొల్లిటి ఇంతినే యింకా దోడుక వచ్చేను ॥ పల్లవి ॥

తగిలి నీ పెదుటను తలవంచకుండగాను
నగితేను మొగమెత్తి నన్ను జూచేవు
మగువ నెవ్వతె నీవు మనసున దలచేవో
బెగడ కానతీవయ్య పిలిచి తెచ్చేను ॥ కల్ల ॥

యెక్కడికో నీ విప్పుడెదురులు చూడగాను
మొక్కితే వేడుకొని నా చెక్కు నొక్కేవు
అక్కడ నెవ్వతె మీది ఆస నీకు నున్నదో
తక్క కానతీవయ్య దండకు దెచ్చేను ॥ కల్ల ॥

యెందుకో నీపాయము మీదెత్తుకొని వుండగాను
అంది నిన్నుగూడితే నన్నాదరించేవు
ముందు శ్రీ వేంకటేశ నీ మోహామెందు నుండునో
యిందే ఆనతీవయ్యా యింటికి దెచ్చేను ॥ కల్ల ॥

కృం: 19–165

ప. - మ చ ని ద స ॥ స ద ని ప ప ప ప మ గ మ ॥
- క ల్లగా - దు ॥ నీ - - - వు మా - - - కు ॥

- గ మా రి సా స రి ॥ స ని ని ధ సా - - ॥
- గ లి గి తే ను - ॥ చా - - - లు - - ॥

- స రి గ మ ప ప మ ॥ ని ద ని ద సా ॥
- త్రో - ల్లి టి ఇం - - ॥ తి నే ఇం - కా ॥

ని ద ప మ గ మ రి గ మ పా ॥ గ మ రీ సా - - ॥
తో - - - డు గా - - వ - - ॥ చ్చే - - ను - - ॥ ॥కల్ల॥

చ. - ప ప పా మ గ మ రి ॥ గ మ పా - మ పా ॥
- త గి లి నీ - - - ॥ వె దు ట - - ను ॥

- గ మ ద ని ద స ॥ - స ని దా పా ॥
- త ల వం - చు కుం ॥ - డ - గా ను ॥

- ని ద పా - మ గ మ ॥ స రి గ గ మ రి రి స ॥
- న గి తే - - ం ను ॥ మొ - గ - - మె - త్తి ॥

స ని ధ స రి గ మ ప గ మ ॥ రి రి సా - - ॥
న - - న్ను జూ - - - చే - ॥ - - వు - - ॥

- ప̄ప̄ వ పమ̄ గ మ || రి గ మా పా ||
- మ గు వ నె - వ్య తె || నీ - - వు ||

- గ̄మ̄ ద సం̄ని̄ని̄ ద స || ద స సం̄ రిం̇ మ గ రీ ||
- మ న సు న - - - - || ద ల చే - - - వో ||

- సం̄ రిం̇ గ మ̄ రీ సా || సా̄ రిం̇ స ని̄ ద సా సా ||
- చె గ డ - కా న || తీ - - - - వ య్య ||

గ̄మ̄ ద ని̄ చా̄ సం̄ని̄ని̄ ద పమ̄ || ని̄ ద ప మ గ మ రి రి స ||
పి - లి - చి తె - - - - - || చ్చే - - - - - ను - - || ||కల్ల||

అవతారిక :

చెలిక త్తెలు నాయకుని మందలించుచు, చనపులిచ్చి, విడనాడుటయు తగునా ని కిష్టములేనిచో మొదటనే వలదనరాదా, నీ చేతలు ద్రోవమైనను మెచ్చవలదా, ఇట్లు చేసినచో నిన్నెవరు నమ్మరుదురు అని యనుచున్నారు.

నారాయణీ—త్రిపుట

ఎట్టి వేగిరకాడవు యేమయ్యా నీవు
మిట్టిపడి దయ్యమైనా మెచ్చవద్దా నిన్నును ॥ పల్లవి ॥

చలమరివాడవు చనవేల యిచ్చితివి
వలవగనాడే నీవు వద్దనరాదా
యెలయించి పూరివారి నింతసేయ వ్రతమా
నలువంక నింకా నిన్ను నమ్మవద్దా చెలులు ॥ ఎట్టి ॥

కడు బంతగాడవు కదిసేల నవ్వితివి
తడవకుమని దయదలచరాదా
పడచుల దెచ్చియింత పచ్చిసేయ దగవా
తొడిబడి నిన్నైతే దోసమైనా ముట్టదా ॥ ఎట్టి ॥

బిగిసేటి వాడవు ప్రియము చెప్పగనేల
పగటున నాకె నొడ బరచరాదా
నిగిడి శ్రీ వేంకటేశ నీవే యీపె నేలితివి
మొగచాటు వలెనా నీ మోహమునకు గడమా ॥ ఎట్టి ॥

ప - - రి | మా పా || ద సా | ని ద ప మ రీ ||
- - ఎ | ట్టి వే || గి ర | కా - - - డ ||

సా రి మ | రి సా || రి స ని ధ సా | రి మ ప ద ని ద ప మ ||
వు యే - | మ య్యా || - - నీ - - | వు - - - - - - - ||

రి స రి మ | పా ద స || ద స రిం మ | రిం స ని ద ||
- - మి - | ట్టి ప డి || ద - య్య - | మై - నా - ||

పా ప ద | సా రిం స ని ద || ప మ ప ద ని ద | ప ద ప మ రీ ||
- మె - | చ్చ వ - - - || ద్దా - - - - - | ని - న్ను - ను || ॥ఎట్టి॥

చ. - - రి రి | మా మా || రి మ రి స ని ధ | సా సా ||
- - చ ల | మ రి || వా - - - - - | డ వు ||

- - రి మ | పా పా || ని ద ప మ రి స | రి మ పా ||
- - చ న | వే ల || యి - - చ్చి - - | తి - వి ||

- - రి స | ని ధ ఫ ధ సా || రీ - మా - | ప మ రి స రీ ||
- - వ ల | వ - - - గ || నా - డే - | నీ - - - వు ||

- - రి మ | ప ద సా ని ద పా || ని ద ప మ రి స | రి మ పా ||
- - వ - | ద్ద - - న - - || రా - - - - - | - - దా ||

- - ప ద | సా సా || రీ - మా - | రీ సా ||
- - యె ల | యిం చి || వూ - రి - | వా రి ||

సా ప ద | స రి మా రి స || ద సా | ని ద పా ||
నిం - - | త - - నే - || య - | వ్ర త మా ||

- - ప ద | సా సా || ని ద ప ద | పా పా ||
- - న లు | వం క || నిం - కా - | ని న్ను ||

పా రి మ | ప ద సా ని ద పా || ని ద ప మ ప మ | రి రి సా ||
- న - | మ్మ - - వ - - || ద్దా - - - - - | చె లు లు || "ఎట్టి"

అవతారిక :

ఇందు శ్రీ వేంకటేశ్వరుని మహిమాతిశయములను వర్ణింపుచు, ఆతడు ఎన్నియో వాహనములపై సవారి చేసి ఎందరెందరినో సంరక్షించి వేంకటాద్రిపై భక్తులను రక్షించుటకు వెలసి, పల్లకినెక్కి ఇందిరను పెండ్లాడి ఊరేగుచున్నాడని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

మాళవి ప్రసిద్ధములగు ప్రాచీన రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. ఇందు త్యాగరాజస్వామివారి రచన యొక్కటి తప్ప ప్రాచీనుల రచనలు కానవచ్చుట లేదు, శృంగార పదములు అసలున్నట్టు తెలియవచ్చుట లేదు.

ఆరోహణ : స రి గ మ ప మ ద ని స

అవరోహణ : స ని ద ని ప మ గ మ రి స

మాళవి—రూపకం

ఎట్టు నేరిచితివయ్య యిన్ని వాహనములెక్క
గట్టిగా నిందుకే హరి మెచ్చే మయ్యా ॥ పల్లవి ॥

గరుడుని మీద నెక్కి గమనించితివి నాడు
అరుదైన పారిజాత హరణానకు
గరిమతో రథమెక్కి కదలితి వల్లనాడు
సొరిది బ్రహ్మాణ పడుచుల నుద్ధరించను ॥ ఎట్టు ॥

చక్కగా గుబేరుని పుష్పక మెక్కి కదలితివి
మక్కువ సీతాదేవి మరలించను
తక్కక వాయుజు నెక్కి దాడి వెడలితివి నాడు
చొక్కపు వానరుల పౌజులు చూడను ॥ ఎట్టు ॥

కొట్టగొన నీవు రాతి గుట్టమునెక్కి తోలితి—
వట్టియెడ నధర్మము నడచగను
మెట్టుక శ్రీ వేంకటాద్రి మీద బల్లి కియెక్కితి—
పట్టె యిందిర గూడి యేగు బెడ్డి యేగను ॥ ఎట్టు ॥

కృం : 26—105

ప. స స స ని ద ని పా ॥ ప మ గ మ రి సా ॥
ఎట్టు నే - - - రి ॥ చి - తి - వ య్య ॥

రి గ మ ప పా ॥ ప మ గ మ రి రి సా ॥
యిన్ని వా - వా ॥ న - ము - లె - క్క ॥

రి గ మ ప పా ॥ ప మ ద ద దా ॥
గట్టి గా - నిం ॥ దు కే వా - రి ॥

మ ద ద ని స సా ॥ స ని ద ని పా - - ॥
క డు మె - - చ్చే ॥ మ - - - య్యా - - ॥ ॥ఎట్టు॥

చ. రి గ మ ప పా ॥ ప మ గ మ రి రి సా ॥
గరు డు - ని ॥ మి - ద - - నెక్కి ॥

స స స ని ధ ని ఫా ॥ ధ ని సా సా ॥
గ మ నిం - - - చి ॥ తి వి నా డు ॥

రి గ మ ప పా ॥ ప మ దా దా ॥
అరు దై - న ॥ పారి జా త ॥

ద స స ని ద ని పా ॥ పా ప మ పా - - ॥
హా రణా - - - - ॥ - - న కు - - ॥

ప మ ద ని సా || స ని దా నీ సా ||
గ రి మ - తో || ర - ధ మె క్క ||

రీ గ మా రీ రీ స స || స ని ద ని పా - - ||
క - ద లి తి వ ల్లి || నా - - - డు - - ||

మ ద ద ని సా స || స ని ద ని ప ప ప ప ||
సౌ రి ది - బ్రా హ్మ || ణ - - - పడు చు ల ||

ప మ గ మ రి రి || స రి గ మ ప మ ద ని సా ||
ను ద్ధరిం - చ - || ను - - - - - - - - || ॥ఎట్టు॥

అవతారిక :

ఇందు విచిత్రములగు ప్రాపంచిక విషయములను భగవంతుని లీలలతో ఉపమించుచు అయ్యవారు సాధారణమగు జ్ఞానము గల వారికిని సులభముగా అర్థమగునట్లు "ఎండలో కష్ట పడిన వారికి నీడ, చేదు త్రిమింగిన వారికి తీపి. కష్టమనుభవించిన వారికి సుఖము, యిల్లే చెడు నెరిగిన వారికి మంచి తెలుసుకొను జ్ఞానము ఆనందము తెలియు"నని ఇతర దైవములను త్రొక్కి తమయాసలు తీరక జీవులు అటమటించి నప్పుడే శ్రీ వేంకటేశ్వరుడు తన సన్నిధికి వారిని చేర్చుకొని వారికి ముక్తిని ప్రసాదించునని చెప్పుచున్నారు.

మాళవి—ఝంపె

ఇందుకొఅకె యిందఱును నిట్లయిరి
కిందుపడి మఱికాని గెలుపెఱుగ రాదు ॥పల్లవి॥

అటమటపు వేడుకల నలయించి మఱిక దా
ఘటియించు బరము తటుకన దైవము
ఇటుసేయ నీశ్వరుని కీసుగలదా లేదు
కుటిల మతి గని కాని గుణి గానరాదు ॥ఇందు॥

బెండుపడ నవగతుల బెనగించి మఱిక దా
కొండనుచు బర మొసంగును దైవము
బండుసేయగ వారికి బంతమా యటుగాదు
యెండ దాకక నీడ హిత మెఱుగరాదు ॥ఇందు॥

మునుప వేల్పుల కెల్ల త్రొక్కించి మఱిక దా
తన భక్తి యొసగు నంతట దైవము
ఘన వేంకటేశునకు గపటమా అటుగాదు
తినక చేదును దీపు తెలియనే రాదు ॥ఇందు॥

ప రి గ మ ప మ | చా - - - || మ ద ని స ని | ద ని ప ప ప ||
ఇం - దు కొ అ | కే - - - || యిం - ద ఱు ను | ని - ట్ల యి రి ||

మ ద ని స ని | ద ని పా మ || రి గ మ ప మ | గ మ రి సా ||
కిం - దు ప డి | మ టీ కా ని || గె లు పె రు గ | రా - దు - || ॥ఇందు॥

చ. ద ని ప ప మ | గ మ రి రి రి || స స ని ధ ని | స స ని సా ||
అ ట మ ట పు | వే - డు క ల || న ల యిం - చి | మ టీ క దా ||

రి రి గా మ | ప ప మ గ మ || రి రి గా మ | పా - - - ||
ఘ టి యిం చు | ప ర ము త టు || క న దై వ | ము - - - ||

ప మ దా ని | సా స స స || రిం గ మ రిం రిం | సా ని ద ని ||
ఇ టు నే య | ని శ్వ రు ని || కీ - సు గ ల | చా - లే దు ||

మ ద నీ స స | ని ద ని ప మ || రి గ మ ప మ | గ మ రి సా ||
కు టి ల మ తి | గ ని కా - ని || గు ణి గా - న | రా - దు - || ॥ఇందు॥

అవతారిక :

ఇందలి నాయక ముగ్ధ, ఈమె విరహ తాపమును చెలులు స్వామికి నివేదించు చున్నారు. ఈమెకు శ్రీ వేంకటేశ్వరుడగు తన నాయకుని పేరు తలంచినంతనే సిగ్గులు పొడమునట అతని రూపమును చిత్రించుకొని కనుల కద్దుకొని, తలయూచుచు ముద్దిడి, విరహార్తయై కన్నీరు నించునట! ఈమెకు స్వామి నామాంకిత ములగు ముద్రలు కనబడి నంతనే కండ్ల కద్దుకొని భక్తి తత్పరతతో తన్మయురాలగునట. అలమేలు మంగాదేవి ఆనంద పార వశ్యమును అయ్యవారు ఎంతో హృద్యంగా ఈ రచన యందు వర్ణించియున్నారు.

రాగ లక్షణం :

కాంభోజి అతి ప్రాచీనమైన రక్తి రాగములలో నొకటి. ఇది భాషాంగము. 'సనిపదసా' అను సుందర క్రమున పలుకు కాకలినిషాద స్వరమే ఇందలి భాషాంగ స్వరము. ఈ రాగము ఇప్పటి 28వ మేళమగు హరి కాంభోజి జన్యము. నిజమునకు హరికాంభోజి కన్న ఎంతో ప్రాచీనమైనది కాంభోజి. వెంకటముఖి సంప్రదాయమున చెప్పిన కాంభోజియు క్షేత్రజ్ఞుని పదముల యందలి కాంభోజియు ఒకే విధముగ నున్నవి. తెనుగున గల కొన్ని కావ్యములలో ఈ రాగ ప్రస్తి గలదు.

16వ శతాబ్దపు, సంగీత సాహిత్య భరత శాస్త్రకోవిదుడును, మహాకవియు, శ్రీకృష్ణదేవరాయల వారి అష్టదిగ్గజములలో నొకడును నగు రామరాజ భూషణుడు తన వసు చరిత్రయను మహాప్రబంధము నందలి ఒక పద్యమున—

"ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక రాకానిశా
రాజశ్రీ నఖమైన మోమున పటాగ్రంబెత్తి, యెల్లెత్తియా
రాజీవానన యేడ్చె, కిన్నర వధూ రాజత్ కరాంభోజ కాం
భోజీమేళ విపంచికారవ సుధాపూరంబు తోరంబుగన్"

అని కాంభోజి రాగమును, కరుణ, విరహ భావములను వ్యక్తము చేయుటకు చక్కగా ఉపయోగించునని తన యభిప్రాయమును చెప్పినాడు.

కాంభోజి — రుంపె

ఎటు వంటి మోహమో యింతి కిదిగో నేడు
తటుకున నిను వేరొక్కని తనకు తనె సిగ్గు పడు ॥పల్లవి॥

అప్పటి కప్పటికి నీ ముద్రికలు అట్టెకన్నుల నొత్తుకొనును
తప్పకను నీ మాటలే మదిని తలచి తలయూచును
చొప్పడెడు నీ రూపమే వ్రాసుకా చూచి మ్రొక్కి ముద్దాడును
కప్పిన తమిని తానె కన్నీరు లోలోన నించును ॥ఎటు॥

గ్రక్కున నిన్ను కనుగొంటె కడుతానె పైకొనును
అక్కరతో నిన్ను దగ్గరున్నప్పుడట్టెతా వరగును
చక్కని అలమేలు మంగ సరగున శ్రీ వేంకటేశ్వర
చిక్కని కౌగిటిలోన చిత్రమే పరవశమౌను ॥ఎటు॥

ప. స రి గా మ | పా ద ని ద || ప ద స ని ద | ప మ గ రి స ||
ఎటు వం టి | మో హ మో - || యిం తి - కి ది | గో - నే - డు ||

స రి గ మ రి | గ సా స స || స ని ఫ ధ ధ | పా స స స ||
తటు కు న ని | ను వే రొ క్కా ని || త న కు త నె | సి గ్గు ప డు || ॥ఎటు॥

చ. పా ద ని ద | ప ద ప మ గ || గా మ గ మ ప మ | పా ద సా ||
అ ప్ప ట - | ప్ప టి కి నీ - || ము - - ద్రి క లు | అ ట్టె క ||

ని ద పా ద | ని ద పా - || పా ద ప ద | సా స ని ద ప ||
న్ను ల నొ త్తు | కొ ను చు - || త ప్ప క ను | నీ మా - - ట ||

మ ప ద ని ద | ప మ గ స రి || గా మ పా | పా ద ప ద ||
లే - మ ది ని | త ల చి త ల || యూ చు ను | చొ ప్ప డె డు ||

సా రి స రి | రి గ మ గ స రి గ రి మ గ || సా ని ద ప | పా ద మ గ ||
ని రూ - ప | మే - - - వ్రా - - - సు - || క చూ - చి | మ్రొక్కి చు - ||

పా ద సా | - - - - - || ప ద స రి స | ని ద పా మ ||
ద్దా డు ను | - - - - - || క - ప్పి న త | మి ని తా నె ||

ప ద సా ని ద | మ ప చా ని ద ప ప || ప మ గా గ రి సా | - - - - ||
క - న్నీ రు - | లో - లో - - - న || నిం - - చు - ను | - - - - || ఎటు ||

అవతారిక :

ఇందలి నాయిక మానవతి, ఖండిత, చతుర. నాయకునితో "నీ కిష్టమైనను లేకున్నను మన పొందులు తప్పవాయెను. శ్రీ వేంకటేశ్వరుడా నీ ఎబ్బెట్టు చేష్టలను ఇంకనైనా మానరాదా? నీ దేహమెల్ల చెమటలతో నిండినది. నన్నుచూచిన నీ సంతసపు పులకలు వెల్లడిగా తెలియవచ్చు చున్నవి. నటనలు చాలించి నాతో సుఖముండరాదా?" అని స్పష్టమగు మాటలతో నాతనిని పెచ్చరించు చున్నది.

కాంభోజి—రూపకం

అందుకేమి దోసమా నే మంతేసి కోపముగాక
నింద వేసుకోనేల నిన్ను జూడరాదా ? ॥పల్లవి॥

చిక్కని నవ్వులు నవ్వి చెక్కులెల్లా జెమరించె
చక్కనివాడ వౌదువు చాలించరాదా
మొక్కలపు మాట లాడి మోవియెల్లా బొక్కెనిదె
మిక్కిలి జాణ వౌదువు మేర నుండరాదా ? ॥అందు

తేరకొన నన్ను జూచి దేహమెల్లా బులకించె
తారుకాణలాయ నిక దలగ రాదా
గారవించ జెయివేసి కరగె నీ చిత్తమెల్లా
తేరెదేర నీ మోహము తెలుసుకోరాదా ? ॥అందు॥

పానుపు మీదికి వచ్చి పక్కన నీ కొప్పు వీడె
మానవింకా బంతములు మన్నించరాదా ?
కోనేటి శ్రీ వేంకటేశ కూడితివి నన్ను నిట్టె
మానరాని పొందులాయ మమ్మ మెచ్చరాదా ? ॥అందు॥

కృం : 26—186

ప. స రి గ మ రి గ సా || స ని ఫా ధా సా ||
అం దు కే - - - మి || దో - స మా నే ||

స ని ఫా ధ స రీ || గ స రీ రీ ||
మం - - తే సి కో || ప ము గా క ||

గ మ పా ద ప || ద స ద సా ని దా ||
నిం ద పే సు - || కో - నే - - ల ||

గ మ ప ద ని ద మ ప ద ప || ప మ గా మ గ రీ సా ||
ని న్ను జూ - - - డ - - - || రా - - - - - - దా || ॥అందు॥

మ ప దా ని ద ద ప || ద స ద సా ని దా ||
చి క్క ని న - - - || వ్వు లు న - - వ్వి ||

మ ప దా ని ద పా || మ ప ప ప మ గ మా ||
చె క్కు లె - - ల్లా || జె ము ళ్ళు - - - చె ||

మ గ పా దా || సా ని ద ప మ ||
చ క్కు ని వా || డ వౌ - దు వు ||

గ స రీ గా || మా పా - - ||
చా - లిం చ || రా దా - - ||

మ గ ప ద సా || స రీ గ స రీ రీ ||
మొ క్క ల - పు || మా - ట లా - డీ||

స రీ గ మ గ రీ సా || స ద రీ స గ రీ స ని ద ప ||
మి క్కి లి - - - జా || ణ - - - వౌ - - - దు వు ||

గ మ ప ద సా || స ని దా ని ద పా ప మ గ రి ||
మే ర నుం - డ || రా - - - - - - చా - - - || ॥అందు॥

అవతారిక :

నాయిక ప్రౌఢ. పలుకకనే తన భావములను చెలులకు ఎరిగింపగలజాణ. అనుకూలుడగు యీమె పతి వేంకటనాథుని రాకకు తడబాయ ననితత్తర పడుచు తన చేష్టలయందు బింకమును చూపుచు చెలులను అదలించు చున్న స్వామి యేలు కొనుటయు, వారి సంతోషమును, అయ్యవారు యీ పదము నందు వర్ణించుచున్నారు.

కాంభోజి—త్రిపుట

చెలియ మోహము చూడ రమ్మా
చెలియ మోహము నేడు చెలుల కగ్గలమాయ ॥పల్లవి॥

చిత్త మాతనిమీద చేయి చెలియ మీద
కొత్తెన గమనంబు కొనవేళ్ల మీద
తత్తరపు దాపు తను వల్లి మీద
చిత్తరపు గోపంబు ప్రియ సతుల మీద ॥చెలియ॥

అలపులును సొలపులును అంగజుని మీద
తలపంత యెడలేక దైవంబు మీద
పలుకులును బంతములు ప్రాణంబుమీద
తెలుపులును తెగువలును దీమసము మీద ॥చెలియ॥

ఇంపు సొంపులు వేంకటేశ్వరుని మీద
గుంపైన చందురుబు కుచయుగము మీద
కెంపు గనుగవ చూపు గిలిగింత మీద
దంపతుల పరిణతులు తమకంబు మీద ॥చెలియ॥

కృం: 4-181

ప. - - ని ద | పా - ద ప ప మ గ || మ పా | దా ని ద ద ప ||
- - చె లి | య - - మో - - - || హా ము | చూ డ - - - ||

ద ప - దా - | సా - - || - - ప ద | సా ఁ ద రీ స ని ద ||
ర - - - - | మ్మా - - || - - ఓ - | - - - య - - - ||

ద ప ద ప | దా సా || స రీ స | స రీ గ మ గ రీ గ్రా ||
మ్మా - చె లి | య మో || హా ము - | నే - - - డు - - ||

స స స ద | రీ స నీ ద ప || మ ప దా ని ద పా | ప ప మ గ మా ||
చె లు - - | ల - - క - || గ్గ - ల - - - | మా - - - - ||

పా ని ద | పా - ద ప ప మ గ || మ పా | దా ని ద ద ప ||
య చె లి | య - - మో - - - || హా ము | చూ డ - - - ||

చ. - - ప | ప ప మ గ మా || ప పా | దా ని ద ద ప ||
- - చి | త్త - - - మా || తి ని | మీ ద - - - ||

ద ప ద | సా స స ని ద || ద పా దా - | ని ద దా పా ||
- - చే - | యి చె - - - || లి - య - | మీ - - దా ||

- - ప | ప ప మ గ మా || మ ద ప ప మ గ | మ గ రీ సా ||
- - కొ | త్తె - - - న || గ - మ - - - | నం - - బు ||

- - స ప | ప ప మ గ మా || ద ప మ ప దా | పా - - ||
- - కొ న | గో - - - ళ్ల || మీ - - - - | ద - - ||

- - ప | ప ప మ గ మా || పా - | దా ని ద ద ప ||
- - త | త్త - - - ర || పు - | తా పు - - - ||

చా ప ద । సా సా ॥ స ని ప చా - । సా - - ॥
ఋ తను । వ ల్లి ॥ మీ - - - - । ద - - ॥

- - ద ప । చా సా ॥ స రి స । స రి గ మ గ రి గా ॥
- - చి - । త్త ర ॥ పు - - । కో - - - వం - - ॥

సా స ద । రి స నీ ద ప ॥ మ ప చా ని ద పా । ప ప మ గ మా ॥ పా
ఋ - - । ప్రి - - య - ॥ స తు ల - - - । మీ - - - - ॥ ద ॥చెలియ।

అవతారిక :

ప్రౌఢ నాయిక ప్రౌఢ. చమత్కారముగా నాయకుని యందు కనబడుచున్న దోషము లను ఎత్తి చూపుచు వాని నెరుగనట్లు మన్నించెదనని మెప్పులు పలుకుచు తన యింటికి వచ్చినదే గొప్పయని భావించి అవకాశమును జార విడిపించుకొనక అతనిని లాలించి, మెప్పించి, ఆనందించుచు చేసెదనని పలుకుచున్నది.

కాంభోజి — రూపకం

పల మఱగున నుండే విటు రా రాదా
మేలిమి విభుడవని మెత్తు నిన్నును ॥పల్లవి॥

జిగి నీ మోవి మీదటి చిల్లర చేతులు చూచి
నగుదుగాని నిన్నెన్నడు దూరను
నిగిడిన నీ మేని నిండు జెమటలు చూచి
తగునందుగాని మరి తమకించను ॥పల॥

చెక్కులపై నిండుకొన్న చిన్ని పులకలు చూచి
మొక్కుదుగాని కోపమున దిట్టను
అక్కడనుండి వచ్చిన అసురుసురులు చూచి
చొక్కుదుగాని నిన్ను సొలశాడను ॥పల॥

గుట్టుతో నాకె గూడిన గురుతులన్నియు జూచి
యిట్టే పొగడుదుగాని యేమీ ననను
అట్టై శ్రీ వేంకటేశ మీఱగ నన్ను నేలితివి
పట్టి పాలారుతుగాని వచ్చిసేయను ॥పల॥

కృం : 19-183

ప. ప ద సా - - ।। స ని దా ని ద పా ।।
ఏ - ల - - ।। మ - అ గు న నుం ।।

ని ద ద ప మ గ పా ।। దా సా ని ద ప మ ।।
డే - - - వి టు రా ।। రా దా - - - - ।।

ప ద స రీ - ।। స రి గ మ రి గ ।।
మే - లి మి - ।। వి భు డ వ ని - ।।

స రి గ సా స ద ।। రి స ని ద పా ని ద ద ప మ గ ।।
మె - త్తు ని న్ను - ।। ను - - - - - - - - - - ।। ॥పల॥

చ. - ద ని దా ని ద ద ప ।। ద దా రి స ని ద పా ।।
- జి గి నీ మో - - - ।। వి మీ - - - ద టి ।।

- మ ప ని ద ప ప మ గ ।। మ ప ద ప దా ।।
- చి - ల్లి - ర - చే - ।। త లు చూ - చి ।।

- గ మ ప ప ద స స ।। స ని దా ని ద పా ప మ గా ।।
- న గు దు గా - - ని ।। ని - - న్నె - - న్న - డు ।।

మ గ రి ప మ గ రి సా ।। స ఫ ధా సా - - ।।
దూ - - - - - - - ।। - - ర ను - - ।।

- గ మ ప ద ద ప ।। దా ని ని ద పా వ ।।
- ని గి డి న నీ - ।। మే ని నిం - - డు ।।

ప మ గా ప ద స ద ।। సా - - - - ।।
చె - మ ట లు చూ - ।। చి - - - - ।।

- స రిం గ స రీ ॥ ప మ గ రిం సా స స ॥
- త గు నం - దు ॥ గా - - - ని మ రి ॥

స రిం గ మ రిం గ సా స ద ॥ రిం స ని ద పా ని ద ద ప మ గ ॥
త - మ - కిం - - చ - ॥ - - - - - ను - - - - - ॥

ప ద సా - - ॥
ఏ - ల - - ॥

అవతారిక :

ఇందు "వేదమాతయైన పరాశక్తి నీకు శ్రీ మహాలక్ష్మి. జలధి కన్యయగు అమ్మ వారిని ప్రసాదించి ఆమె హృదయ కమలంబునందు నిన్ను నిలిపినది. ఆ సిరి తన కన్నుల చింతామణులు నీపై కురిపించి నిన్నలరింప చేసి తన అభయ హస్తమున నీ చేయి పట్టుకొన్నది. నిన్ను తన సర్వాంగములతోను ముంచి ఆనందపరచి నీయుర మెక్కినది" అని అయ్యవారు చెప్పు చున్నారు. దేవి ప్రసాదమును చెప్పుచు ఆదిశక్తియే సర్వమునకు మూలమని ఈ రచన యందు అన్నమయ్య సూచించు చున్నట్లున్నది.

రాగ లక్షణం :

శంకరాభరణము ప్రాచీన మేళము. సర్వగమక వరికాదులతోనొప్పుచు అత్యంత మనో హరముగా నుండెడి రక్తి రాగములలో నొకటి. సంపూర్ణ సంపూర్ణము. వెంకటముఖి సంప్ర దాయమునను యిదే విధముగ చెప్పియున్నారు. మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వము నుండియే ప్రసిద్ధములగు రాగములలోనిది యొకటి. ప్రస్తుతము వాడుక ప్రకారము 29వ మేళకర్త.

శంకరాభరణం — ఆది

అలుకలు చెల్లవు హరి పురుషోత్తమ
నలి నిందిర నీతో నవ్వినది ॥పల్లవి॥

ఆదిలక్ష్మి మోహన కమలంబున
వేద మాత నిన్ను వేసినది
ఆదెస నీపై నభయహస్తమును
సాదరమున గడు జూచినది ॥అలుకలు॥

సిరి దన కన్నుల చింతామణులను
పారి నీపై దిగ బోసినది
వరద హస్తమున వలచెయి పట్టుక
అరుదుగ నిను మాటాడించినది ॥అలుకలు॥

జలధి కన్య తన సర్వాంగంబుల
బిలిచి నిన్ను నిటు పెనగినది
అలమక (శ్రీ) వేంకటాధిప నిను రతి-
నెలమి నీ పుర (రం) బెక్కినది ॥అలుకలు॥

శృం : 26-6

ప. - గ మా ప మా గ రి స స । - స రీ స నీ । స ధ నీ స స ॥
- అ లు క లు చె - ల్లవు । - హా రి పు రు । షో - - త్తమ ॥

- స పా మ గా మ రి గ స । స రి గ మ । పా గ రి సా ॥
- న లి నిం - ది ర నీ తో । న - వ్వి న । ది - - - ॥ ॥అలుకలు॥

చ. - ప ప పా ప మ గ । మ రి గ స । రీ గ గ ॥
- ఆ ది ల క్ష్మి మో - । హా న క మ । లం బు న ॥

- మ గ మా పా ప ద ప । గ మ పా ప ద నీ । సా - - ॥
- వే - ద మా త ని ను । వే - - సి - న । దీ - - ॥

- స రీ గ సా రీ గా । మ గ రీ స । ద ని సీ సీ ॥
- ఆ - చె స నీ పై । అ భ య హా । - స్తము ను ॥

- మ పా ద నీ స రీ గ మ గ రీ స ని । ద రీ స ని ద ప । ప మ గ రి గ రి సా ॥
- సా - ద ర ము - న - గ - డు - । చా - - - చి న । ది - - - - - - ॥

॥అలుకలు॥

అవతారిక :

స్త్రీందలి నాయిక విరహోత్కంఠిత, ముగ్ధ, దివ్య. ఈమె చెలులతో "ఘనుడైన అతడే నానాయకుడు. వేరెవ్వరు నాకు దిక్కు? ఏలనన్ను కలసి నాడోనమ్మా, నాపైన వలపు లేకున్నదా, కన్నులు వానలాయ, దేహమువత్తియాయ. చిత్తము అలసెను. చెక్కులు చెమరించెను. ప్రాయము బైకొనెను. పోయిన పోనీయని మీరందరు ఊరకున్నారు. ఎవరైన ఆతనికి బోధించరాదా?" అని చెప్పుకొను చున్నది.

శంకరాభరణం—రుంపె

ఘనుడు దానేకాక కలరా నాకు దిక్కు
అనరమ్మ చెలులార ఆతనితో మీరు ॥పల్లవి॥

చిత్తము నలసెను చెక్కు చెమరించెను
కొత్తగాగ దనరాక కోరి కోరి
వత్తియాయ దేహము వానలాయ గన్నీళ్లు
తత్తరపు బతికేల దయ పుట్టదో ॥ఘనుడు॥

తాలిమెదో దాగెను తలపోత రేగెను
ఆలకించి తన అడియాసల జిక్కి
తీలుపడె నూరుపులు దిష్టమాయ వెరగులు
యీలాగు నన్ను మన్నించే దిక నెన్నడో ॥ఘనుడు॥

పాయము బైకొనెను భావము దాకొనెను
ఆయముతో నన్నుగూడి అంటగాను
యీ యెడ శ్రీవేంకటేశు డింత సేసి నన్నుగూడె
పోయిన బోనీ కెవ్వరు బోధించరో ॥ఘనుడు॥

కృం ; 26-108

ప. గ మ ద పా మ । గా - రి సా - ని స ॥ ధ ని స రి స । రి మ గా రి ॥
ఘ నుడు తా - । నే - - కా - - క ॥ క లరా - - । నా కు దిక్కు ॥

గ మ ప ద ప । ప ద ని సా స ని ॥ ద ప మ గ రి । ప మ గ రి సా - ॥
అ న ర - మ్మ । చె - లు లా ర - ॥ ఆ త ని తో - । మీ - - - రు - ॥ఘనుడు॥

చ. గ మ ప ద ని ప । ద ప మ గా ॥
చి త్తము - - - । న ల సె ను ॥

మ ద ప పా - మ । గ మ రి రి సా ॥
చె క్కు చె మ - - । రిం - - చె ను ॥

స స ని ధ ని సా స ని । స రి గ మ గ మ ॥
కొ త్త - గా - - గ - । ద - న రా - క ॥

గ రి గ మ పా - మ । పా - - - ॥
కో - - రి కో - - । రి - - - ॥

స స ని ద ని పా । ద ప మ గ మ పా ॥
వ త్తి - యా - య । దే - - - వా ము ॥

స స ని స రి గ మ గ రి । స ని ద ని సా ॥
వా న - లా - - - యె - । క - - న్ని ళ్లు ॥

ప ప ప గ రి స ని । స ద ని సా స ॥
త త్త ర పు - - - । బ - తి కే ల ॥

గ మ ప ద మ ప గ మ రి గ । స రి ప మ గ రి సా ॥
ధ యపు - - - ట్ట - దో - । - - - - - - - - ॥ ॥ఘనుడు॥

అవతారిక :

మొదటి నాయిక ముగ్ధ, ప్రేమోత్కంఠిత. ఈమెకు నాథుని యందు గల మక్కువ చెప్పుకొనుచు, "నిన్ను తప్పుపట్ట తగదు నీ గుణములు తెలిసియు అలమేలుమంగ నగునేను నీ ప్రేమ దాక్షిణ్యమును అర్థించి నీకు ఊడిగములు చేసి సంతోషపరచుటకు ప్రయత్నించు చుంటిని. ఏది యెట్లైనను నీ దయవచ్చి నీవేలవలెగా దా" అని దక్షిణ నాయకుడగు నాతని గుణము లను చెప్పుచు శ్రీ వేంకటేశ్వరుని కృపకు పాత్రురాలగు చున్నది.

రాగ లక్షణం :

కురంజి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. ఇది ధైవతాంత్యములగు రాగముల యందలిది. ఇ దు 'ని స రి గ మ ప', 'ద ప మ గ రి స ని' అనునవి ఆరోహణావరోహణములుగా చెప్పబడి యున్నను క్రింది పంచమమును, 'స ని నీ ఫ' అని పట్టుట వాడుక యందుగలదు. దీనిని నవరోజు రాగముతో వేరు పరచుట లక్ష్య జ్ఞానము గలవారి నుండి తెలుసు కొనవలసి యుండును. ఇది యిప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము. ప్రయోగ ములు, స్వర సందర్భములు, గమక వరికాదులు మాత్రమే రాగములను గుర్తించుటకు ఆధారము లుగా నుండెడి రోజులలో, జనించినవియైన కొన్ని రక్తిరాగములకు ఆధారములు అందలి ప్రాచీన రచనలు మాత్రమే!

కురంజి — రూపకం

ఎప్పటి వాడవె కావా యెరుగుదుము
తప్పులు పట్టగ నిన్ను దగదయ్యమాకును ॥పల్లవి॥

చనవు సేసుక నే నిసరి నిలుచుందుగాక
మనసిచ్చి నీవు నాతో మాటలాడేవా
వనిత లిదెరగరు వడి వేగె కోనఁదురు
అనుమానమెల్ల బాసె నంపవయ్య మమ్మును ॥ఎప్పటి॥

వూరకైనా నేనే వట్టి వూడిగాలు సేతు గాక
మేరతో నీవు గొంతైన మెచ్చ బొయ్యేవా
నేరమెల్ల దీర నేడునిన్ను ముదలకించితి
ఘోర కోప నీతోను ఘోషయ్య చాలును ॥ఎప్పటి॥

నంటున నీతో నేనే నవ్వులు నవ్వుదు గాక
జంటయై వీ వట్టై సరసము లాడేవా
అంటిని శ్రీ వేంక టేశ అలమేలుమంగ నేను
యింటికి వచ్చి కూడితి వేల నయ్యనన్ను నూ ॥ఎప్పటి॥

ప. రీ రి మ గా సా || ని స గ రి స ని నీ ని ఫ ||
ఎ ప్ప - టి వా || డ - పు - కా - - వా - ||

ఫా స ని స రి రి స || గ మ ప ప ద పా మ ||
యె రు - గు దు ము - || త - ప్పు లు ప - - ||

ప మ మ గ మ గా రి గ రి రి స || స ని సా మ గ గ రి ||
ట్ట - గ - ని - - న్ను - - - || త గ ద - - య్య - ||

స ని సా సా || - - - - - - ||
మా - కు ను || - - - - - - ||

॥ఎప్పటి॥

చ. స స స ని స గ రి || రి స స ని నీ ని ఫ ||
నం టు న నీ - - - || తో - నే - - నే - ||

ఫా - ని సా స రి స రి గ స || రి రి మ గ గ రి సా ||
న - - వ్వు లు - న - - - || వ్వు దు గా - - - క ||

సా పా - మ గా మ ప || గా మ రి గ మ ప ప ||
జం పై - - నీ - - || వ ట్టై - స ద సము ||

మా ప ద పా || మా మ మ మా ||
ళా డే - వా || అం టి ని శ్రీ ||

మ ద పా ప ప మ గ మా || రి రి మ గ గ రి ||
వె - క లే - - - ళ || అ ల మే - లు మం ||

స ని స రి గ స రీ || సా సా స ని స ఫ ||
గ ను జే - - - ను || యిం టి కి - వ చ్చి ||

ప మ గా మ ప మ గ ప మ || గ ప మ గ రి మ గ రి సా ||
కూ - డి తి వి ఏ - ల - || న - య్య - న - న్ను - ను || ॥ఎప్పటి॥

అవతారిక :

ఈ పదము నందలి నాయికా నాయకులను చూచి ఆనందించుచున్న చెలిక తెలు "మీ యిరువురికి సరి తూగుచున్నది. మీ జాణతనములు చాలించి యెడ మాటలు కట్టిపెట్టుడు. మంకు తనములు మానితే విరహమునందలి మన్మథుని నుసుకులు విసులుగానే మారును. మనసులు కలసియున్నప్పుడు చిలుకల పలుకులును ఇంపగును. సరసములు చెల్లితే జంకించుటలు కూడ ఆనందమునే యిచ్చును. ఇంక అలుకలు మాని మీరిద్దరు సంతోషమున నుండరే" యని చెప్పుచు ఆనంద నిలయ వాసుడగు శ్రీ వేంకటేశ్వరుని, అమ్మవారిని కొనియాడుచున్నారు.

కురంజి — త్రిపుట

అతడిదె నీవిదె అన్నిటాను జాణలు
యేతుల నింకానేలే యెడ మాటలు ॥పల్లవి॥

అంకెకు రా నేరిచితే అలుక లైనా సుఖమే
మంకుదనా లుడిగిన మానినులకు
సంకె దీరితే మరుని శరములెల్లా విరులే
యికనైనా మామాట లియ్య కొనరే ॥అతడిదె॥

విన నేరిచిన జాలు విరహమైనా సుఖమే
మనసు దెలిసినట్టి మగువలకు
చెనకి లాలించితేను చిలుకలు మాటలాడు
చలములు మాని యిక సమ్మతించరే ॥అతడిదె॥

సరసము నేరిచితే జంకెనలైనా సుఖమే
తరి తీపు లెరిగిన తరుణులకు
యిరవై శ్రీ వేంకటేశుడిదివో నిన్నిటగూడె
యెరపులు మరి యేల యెనశుండరే ॥అతడిదె॥

ప. - - మ గ | సా - ని సా - ని || సా రి గ సా | రి రి ||
- - అ త | డి - - దే - - || నీ - - - | వి దే ||

- - మ గ | మా పా - మ || గా - | గ మ గా రి గ రి ||
- - అ - | న్ని టా - - || ను - | జా - - ణ - - ||

సా స | సా సా || స ని ని ఫ | ని సా ||
లు యే | తు ల || నిం - కా - | నే లే ||

- - స | పా ప ప మ గ || గ రి రి మ రి | సా సా ||
- - యె | డ మా - - - || ట - - - - | లు - || ॥అతడిదే॥

చ. - - ని | సా సా || - - ని స | రి గ రి స ని సా ||
- - అం | కె కు || - - రా - | నే - - - - ర్చి ||

రి ఫ ని | స రి గ స || స రి రి | మ గ సా ||
లే అలు | క - లై - || నా - - | సు ఖ మే ||

సా మ గ | సా - ని సా - రి || గ సా | రి రి గా ||
- మం - | కు - - ద - - || నా - | లు డి గి ||

మా గ మ | పా ప ప మ గ || గా మ గ మ రి | రి రి ||
న మా గ | ని ను - - - || ల - - - - | - - ||

- - స | సా సా || ని స రి స | రి రి గ స ||
- - సం | కె ది || రి - తే - | మ ర్చు ని - ||

రీ స ప | ప ప మ గ గా మ రి || గ రి ప మ గ రి | స స సా ||
- శ ర | ము - - - లె - - || ల్లా - - - - - | వి రు లే ||

- - స | పా ప ప మ గ || గ ప మ గ మ రి | గా మా ||
- - యిం | క నై - - - || నా - - - - - | మా మా ||

పా గ | మా మ ద పా || ప ప మ గ మ | పా గ రి || సా
టు లి | య్య కో - - || న - - - - | లే - - || - ॥అతడిదే॥

అవతారిక ;

ఇందు అలమేలు మంగతో అలరియున్న వేంకటనాథుని సన్నిహిత వర్తులైన చెలులు "ఈతనికి కప్పురపు కాపు పెట్టిన సొగసు. పాలకడలి యందు పవ్వళింపగా నంటిన మేలి మీగడ తరకలవలె కానవచ్చు చున్నది. పుణుగు జవ్వాదులు 'ప్రేపల్లె యందు రాసక్రీడలలో ఈతడు గడపిన రాత్రుల చీకటులా? అనునట్లున్నవి. అలమేలు మంగనురమున నందు ధరించిన ఈతడు నిలువెల్ల సిరులతో కనబడు చున్నాడు. వీరి సొగసులిట్లుండక వేరెట్లుండును?,, అని తమలో తాము ఆనందించుచున్నారు. ఇది పెద తిరుమలాచార్యుల వారి రచన.

రాగ లక్షణం :

ప్రాచీన రాగములకు ఆరోహణావరోహణములు అంత నిర్దుష్టముగా కనబడవు. అట్టి రాగములలో శుద్ధవసంత మొకటి. దీనిని ఇప్పటి వాడుక యందు గల మేళ కర్తలలో 51వ దగు శంకరాభరణ జన్యముగా చెప్పియున్నారు. కాని శంకరాభరణము నుండి దీనిని వేరు చేయుట కొంచెము కష్టసాధ్యమే! ఇతరుల రచనలు యీ రాగము నందు కాన వచ్చుటలేదు. బహుళ శంకరాభరణము నుండి దీనిని విడదీయుట అనావశ్యము, అసాధ్యము అని యితర వాగ్గేయకారులు తలచి వుండవచ్చునని తోచుచున్నది, వక్రములగు కొన్ని దాటు స్వర ప్రయోగములను గమనించి రాగ భావమును పోషించు కొనవలెను. స రి గ మ ప ద ని స | స ని ద మ ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

శుద్ధ వసంతం—రూపకం

ఎన్నిమహిమల వాడే యీ దేవుడు
కన్నుల పండువ లెల్లా గదిసి నట్లుండెను ॥పల్లవి॥

పోలింప కప్పుర కాపు పురుషోత్తమునికి
యేలీలనుండునని యెంచి చూచితే
పాల జలనిధిలోన బవ్వళింపగా మేన
మేలిమి మీగడంటిన మెలుపుతో నుండెను ॥ఎన్ని॥

తట్టు పుణుగు కాపుదై వ శిఖామణికి
యెట్టుండెనని మది యెంచి చూచితే
చిట్టకాన రేపల్లెలో జేసిన రాస క్రీడల
నట్టే రాత్రులు మేన నంటి నట్టుండెను ॥ఎన్ని॥

అలమేల్మంగతోడనట్టె సొమ్మ్మి ధరించగా
యెలమి (శ్రీ) వేంకటేశు నెంచి చూచితే
కలిమిగల యీ కాంత కౌగిట బెనగగాను
నిలువెల్లా సిరులలు నిండినయట్టుండెనూ ॥ఎన్ని॥

కృం : 23–507

ప. - స । ని ద ద మ ।। ద ప । మ గ గ రి ।।
- ఎ । న్ని మ హి మ ।। లు - । గ ల వా - ।।

సా । - - సా ।। ధ ని । స ని సా ।।
డే । - - ఈ ।। దే - । - వు డు ।।

- స । రి గ మ గ ।। రి రి । గ మ పా ।।
- క । న్ను ల పం - ।। డు వ । లె - ల్ల ।।

- గ । మ ప ద ని సా ।। స రి ని స । ద ని ప ద మ ప ద ని ।।
- క । ద సి న - - ।। ట్టుం - - - । డె - - - ను - - - ।। ।।ఎన్ని।।

చ. - గ । గా మ గ ।। రి గ । రి సా స ।।
- పో । లిం ప - ।। క ప్పు । ర కా పు ।।

ధ ని । సా - రి గ స ।। రి గ । మా - - ।।
వు రు । షో - - త్త - ।। ము ని । కి - - ।।

- గ । మపా ప ।। ద మ । ప గ మా ।।
- ఏ । - లీ ల ।। నుం - । డు న ని ।।

ప గ । మ రి గ స ।। రీ । గ మ పా ।।
ఎం చి । చి చూ - చి ।। తే । - - - ।।

- $\overline{\text{ప ద}}$ । ని స రీ స ।। రీ । గ మ గా ।।
- ఫా - । ల జ ల - ।। ధి । లో - - ।।

$\overline{\text{గ మ}}$ గ । $\overline{\text{రీ గ}}$ రీ సా ।। $\overline{\text{స ద}}$ ని । సా - - ।।
ప - వ్వ । ళిం - - ప ।। మే - - । న - - ।।

- స । స $\overline{\text{ని స రీ గ}}$ మ ।। $\overline{\text{గ రీ స ని}}$ । ద మ పా ।।
- మే । లి మి - - మీ - ।। గ - డం - । - టి న ।।

$\overline{\text{మ ప ద ని}}$ । స $\overline{\text{ని ద మ}}$ పా ।। $\overline{\text{ప మ మ గ}}$ । $\overline{\text{గ రి స రి గ మ ప ద}}$ ।। ని
మె - - - । లు - పు - తో ।। నుం - - - । డె - ను - - - - - ।। - ।।ఎన్ని।।

అవతారిక :

వేంకటగిరినాథుడు తొల్లి రక్షించిన భక్తుల చరిత్రలను కొన్నిటిని చెప్పుకొనుచు, ఆ స్వామిని అనంతుడవని కీర్తించుచు, నీవు ఎదుటి నిధానమవై యున్నను తెలిసికొని జీవులు కొలువ వలెనుగదా యను భావమును, అన్నమయ్యవారు వ్యక్తపరచు చున్నారు. ఇందు అయ్య వారు ఉదహరించిన భక్తుల చరిత్రలు యిప్పుడు ప్రచారమునందు ఉన్నట్లు తోచదు.

శుద్ధ వసంతం—ఆది

ఎదుటి నిధానమవెటు చూచిన నీ
వదె వేంకటగిరి యనంతుడా ॥పల్లవి॥

సొగసి భాద్రపద శుద్ధ చతుర్దశి
తగువేడుక నిందరు గొలువ
పగటు సంపదలు బహుళ మొసగు నీ
వగు వేంకగగిరి యనంతుడా ॥ఎదుటి॥

తొలుత సుశీలకు దుశ్శీలవలన
వెలయ సంపదల విముఖుడవై
వలెనిన కొలిచిన వడిగాచిన మా
యల వేంకటగిరి యనంతుడా ॥ఎదుటి॥

కరుణ గాచితివి కౌండిన్యునిమును
పరగిన వృద్ధ బ్రాహ్మణుడవై
దొరవులు మావులు ధృవముగ గాచిన
హరి వేంకటగిరి యనంతుడా ॥ఎదుటి॥

ప. స స ని ని సా రి స | రి గ మ గ | రి రి స ని ||
ఎ దు టి ని ధా న ము | వె టు చూ - | చి న నీ - ||

స రి రి స రి గ గ రి | మ గా రి | సా - - ||
వ దె వే - క టి గి రి | య నం తు | డా - - ||

రీ గా మ ప ద ద | మ గా రి | సా - - ||
ఓ వేం క ట గి రి | య నం తు | డా - - || ॥ఎదుటి॥

చ. మ గ మ ప ప ద ద ద | ప ద ని స | చా ద మ ||
సౌ గి సి భా - ద్ర ప ద | ళు - ద్ధ చ | తు ర్ద శి ||

మ ప ప ద మ మ గ గ | రి స రి మ | గా - - ||
త గు వే - డు క నిం - | ద రు గొ లు | వ - - ||

గ మ ప ప ద ద ద ద | ప ద ని స | స ని స స ||
ప గ టు సం - ప ద లు | బ హు ళ మొ | స గు ని ధి ||

రీ గ మ గ రీ రీ స ని | ద ద ని ని | సా - - ||
వ గు వే - క ట గి రి | య నం - తు | డా - - ||

రీ గా మ ప ద ద | మ గా రి | సా - - ||
ఓ వేం క ట గి రి | య నం తు | డా - - || ॥ఎదుటి॥

అవతారిక :

"ఎన్ని చదివినను, ఇతరుల అనుభవములు చూచినను, పుట్టుట గిట్టుటల యందు గల సుఖదుఃఖములను తెలుసుకొనినను వైరాగ్యము మనసునందు నాటదు. ఆసలుడుగవు, భ్రమలు తొలగవు. తనలో గల దైవమునే తెలియరు, నీ కొరకై వెదకు చుందుము. నీవే యెదుటి నిధానమవై యున్నావు. ఇకనైన నీ యందు లగ్నమనస్కులమై యుండగలమేమో లేదో!" అను భావమును అన్నమాచ్య్య వారు యీ రచన యందు చెప్పుకొన్నారు.

శుద్ధ వసంతం — ఆది

ఏమని చెప్పెద నిటమీద హరీ
శ్రీమంతుడ నిను జేరితి మిది వో పల్లవి॥

వినుచున్నారము వెనుకటి పాట్లు
కనుచున్నారము కలగేటి వారల
దినదిన భావము తెలిసీ దెలియదు
మనసున భయ మిను మంతయు లేదు ॥ఏమని॥

భువి నెరుగుడుమిదె పుట్టెడిదెసలను
తవిలి మరణములు దలచెడమట్లనె
వివరపు టాసలు విడిచీ విడువవు
నవమగు విరక్తి నాటదు వోయె ॥ఏమని॥

చదివెదమిదివో సకల శాస్త్రములు
వెదకెద మిదె శ్రీ వేంకటేశనిను
మదిలో నుండగ మరచి వుంటి మిదె
యెదుట గంటిమిక యేలావనులు ॥ఏమని॥

ప. గ మ ప మ గా గ రి | గ రి స ని | ధ ని సా ||
ఏ - మ ని చె ప్పె ద | ని ట మీ - | ద హా రీ ||

స రి గ మ ప ద ని స | స ని ద మ | ప మ గ రి ||
శ్రీ - మం - తు డ ని ను | జే - రి తి | మి ది వో - || ॥ఏమని॥

చ. స రి గ గ గ మ ప ప | గ మ ప ప | ద ని సా ||
వి ను చు - న్నా - ర ము | వె ను క టి | పా - ట్లు ||

ని ని స స రీ రీ స | రీ గ మ గ | రీ రీ స స ||
క ను చు - న్నా ర ము | క ల గె టి | వా - ర ల ||

ని ని స స స గ రీ స స | ని ని స ద | ని ని స స ||
ది న ది న భా - - వ ము | తె లి సీ - | తె లి య దు ||

స రి గ మ ప ద ని స | స ని ద మ | ప మ గ రి ||
మ న సు న భ య మి సు | మం - త ము | లే - దు - || ॥ఏమని॥

అవతారిక :

ఇందునాయకుని గుణములను స్వభావమును తెలిసినదగు నాయిక స్వామి "మీ గుణములు మాకిదివరకే తెలుసును. అన్నియు తెలిసే నిన్ను వలచి యున్నాము. నీ నవ్వులు నీ పలుకులు నీ చేతలు నీ చూపులకు ముందు; మేము చేయుపనులు మా మాటలు మా కోపములు ఎక్కునా? ఎందరు యెట్టి బుద్ధి చెప్పినా చనవిచ్చి సండిట నుంచుకొన్న నీ కౌగిటి వీలుబడిని మరువ కలమా? నీతో పొందులు తప్ప నిందలు వేయగలమా?" అని నాయకుని అనురాగమునకు మురియుచు ఆతని దక్షిణ నాయకత్వమును నాయిక కొనియాడు చున్నది.

రాగ లక్షణం :

ఆరభి ప్రాచీన ఘనరాగములలో నొకటి. ఇందు శృంగార రసమునకు తావున్నదా అనిపించు రాగ స్వరూపము నేడు మనకు కనబడుచున్నది. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 28వ మేళమగు శంకరాభరణ జన్యము. స రి మ ప ద స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇందు పూర్వాచార్యుల రచనలు అనేకము కనబడుచున్నవి. మతభేదములు లేక ఒకే విధమగు స్వరూపము కలిగియున్న ప్రాచీనరాగములలో నిది యొకటి.

ఆరభి — త్రిపుట

తొల్లి నేమెరుగుదుము తొడి బడ నీ సుద్దులు
కల్లగాదు నిన్నప్పటి గరిసించ నేటికి ॥పల్లవి॥

యేతున నీవాడే మాటలిన్నియును దెల్లవచ్చె
యీతల మాకోపమిక నెందుకెక్కును
జాతితో నీ నవ్వేనవ్వు సరివచ్చె మామీదను
నీతి చెప్పి పెనగగ నీతో నేల ఇకను ॥తొల్లి॥

పట్టిన నీ చలములు పంతములకెల్లా నెక్కె
ఇట్టే నే వేడుకొనిన నేడకెక్కును
రట్టు నేనే నీవుద్దండాలిట్టే ఇంతటానిండె
నెట్టుకొని భాసడుగ నీతోనేల ఇకను ॥తొల్లి॥

కందువ నీకూటమి కొగిటికి గురుతాయ
యిందరు జెప్పే బుద్ధులేడ కెక్కును
సందిట శ్రీవేంకటేశ చనవిచ్చి కూడితివి
నిందలు వేయును నాడ నీతోనేల ఇకను ॥తొల్లి॥

శ్లం : 19-535

ప. - - రి | సా సా || స స ని ధ | రి స రీ ||
- - తొ | ల్లి నే || మె రు - - | గు దు ము ||

- - రి మ | ప ప పా || ద ప మా - గ | రి రి సా ||
- - తొ డి | బ డ నీ || సు - - - - | ద్దు - లు ||

- - ద | పా ద ప మ గ || రి ద ప | చా స స ||
- - క | ల్లా గా - - - || దు ని - | న్న ప్పటి ||

స ని ద రీ | స ని ద ద ప || మ ప ద స ద ప | మ గ రీ రీ ||
గ - రి - | సిం - చ - - || నే - - - - - | టి - - కీ || ॥తొల్లి॥

చ - - ద | పా పా || పా - | ద ప మ గ రీ ||
- - కం | దు వ || నీ - | కూ - - - ట ||

సా రి | స ప సా || స స ని ధ | రి స రీ ||
మి కొ | గి టి కీ || గు రు - - | తా - య ||

- - రి | మ గ రి స రీ || రి మ పా | ప ద పా ||
- - యిం | ద - - - రు || చె - ప్పే | బు - ద్ధు ||

మ ప ద రిం స ని | ద ద పా || ద ప మ గ రి మ | పా - - ||
లే - డ - - - | కె - - || కు - - - - - | ను - - ||

- - స | స ని ద రిం స || రిం రిం మ గ | రిం స రీ ||
- - సం | ది - ట శ్రీ - || మే క - - | టే - శ ||

- - స రిం | మ గ రిం సా || స ని ద ద | సా సా ||
- - చ న | వి - - చ్చి || కూ - డి - | తి వి ||

- - ద | పా ద ప మ గ || రి ద ప | దా సా ||
- - నిం | ద లు - - - || వే యు దు | నా డ ||

స ని ద రిం | స ని ద ద ప || మ ప ద స ద ప | మ గ రీ రి ||
నీ - తో - | నే - - ల - || ఇ - క - - - | ను - - - ||

సా రి | సా సా ||
- తో | ల్లి నే ||

అవతారిక :

"నీవుయెంత వలచినను ఆతనిని రట్టుసేయదగునా? దొరతనపుమగవాడు దొడ్డతనమును అలుసుగా భావించి సిగ్గులు విడిచి పైకొని పరవళమును చూపదగునా? నీ చేతలగు ఆతనిని చూచి అందరునవ్వు చున్నారు." అని చెలి నాయికను మందలించుచున్నది.

రాగ లక్షణం :

పూర్వగౌళ ప్రాచీన రాగములలో నొకటి. కాని శంకరాభరణ జన్యమైనను, సంచార సందర్భములలో ఇతర రాగములలో కలసి పోవుచుండుట వలననేమో ఇది ప్రచారము నుండి జరిగిపోయినదని తోచుచున్నది. ఇట్లే కొన్ని ప్రాచీన రాగముల యందు రసవంతములగు రచనలు రాగస్వరూపమును కనబరచుటకు లేకుండుట వలన ఆరాగము లిప్పుడు వాడుకయందు లేకుండ పోయినవి. ఇది యిప్పటి వాడుకప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స గ రి గ స రి మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

పూర్వగౌళ—త్రిపుట

నలువంక సతులెల్ల నవ్వేరాతని
యెలమి నించేసి జాయిట వేయదగునా ॥పల్లవి॥

ఘనుడైన మగవాని గాంత లెంతవలచిన
చెనకి కడు బచ్చిగ జేయదగునా
పెనగుచు నాతడు తప్పించుకొనగానే నీవు
కనుపట్ట మోవిమీద గంటి సేయదగునా ॥నలు॥

దొరతనపు విభుని దొయ్యలులెంత మీటిన
సిరుల గొల్వున గాకు సేయదగునా
పొరసియాతడు నిన్ను బొమ్మల జంకించ గానే
తొరలించి సంగడి పొందులు చూపదగునా ॥నలు॥

(శ్రీ) వేంకటేశ్వరుని జెలులెంతా సోదమైన
సేవసేసి సిగ్గువడ చేయదగునా
యీవల నాతడు నిన్ను నెనసి మెప్పించగానే
ఆవటపు రతులను అలయించదగునా ॥నలు॥

శృం: 19–141

ప. - - స రి | గ స రీ || స సా - ధ | సా సా ||
- - న లు | మ - క || స తు - - | లె ల్ల ||

- - స రి | మ ప ద పా || ప ద ని స రి స | స ని ద ప ప మ గ రి ||
- - న - | వ్వే - - - || రా - - - - - | త - - - ని - - - ||

- గ స | రి మ పా పా ద ప మా || ప ద ప | ప ద ని సా ||
- - - | యె ల మి నిం - - - || తే - - | సి - - భా ||

స స రీ గ | స రి సా || ప ద ని స రీ స | స ని ద ప ప మ గ రి ||
యి ట - - | వే - య || త - గు - - - | నా - - - - - - - ||

గ స స రి | గ స రీ ||
- - న లు | మ - క ||

- గ మ | పా ద ప || దా | ని స సా ||
- కా - | వం చ క || ల్ప | వృ ఱు ము ||

స రి | గా గ రి || గ మ ప మ | గ రి గా గ ||
కా డె | గు జ - || గా - - - | - - బా తి ||

- స | స సా స ని || స గ రీ | సా - ని ద ప ||
- ఆ | వ ల దు - || ర్మ - ద | దే - - హి - ||

- ప మ | గ మ ప ద స ని చా || ప మ గ మ | గ రి సా ||
- అ - | జ్ఞా - - - - - ని || య - వు - | - - టా ||

స రి | గా గా ప మ || గా | గ రి సా ||
అ క్క | టా లో - - || కో | న్న తు డు ||

॥అక్కటా॥

అవతారిక :

నాయకుని చేష్టలను సిగ్గుగా భావించిన చెలి, చెంతకు రాగా ఆమెను లాలించి మన్నించవలెను గాని నీ విట్లుండుట తగునా? అని మెత్తని మాటలతో మందలించుచున్నది.

రాగ లక్షణం :

బౌళి రామక్రియ అనునది ప్రాచీన రాగములలో నొకటి కావచ్చును. ఇందు యితర వాగ్గేయకారుల రచనలు కానరాకుండుటవలన ఇప్పుడు లుప్తమై పోయినట్లే భావించబడుచున్నది. కాని బౌళి రామక్రియ అను పేరు నందు సూచించబడినట్లు ఆరోహణమున బౌళి, అవరోహణ మున రామక్రియ యుంచి ప్రయత్నించినచో ఇది యొక కొత్త, అందమైన రెండు రాగముల మేళవింపువలె స్ఫురింపజేయుచున్నది. స రి గ ప ద స । స ని స ద ప మ గ రి స రి గ అను నవి ఆరోహణావరోహణములు. ఇందు సంచారములు ప్రయోగములు పాడి అనుభవ పూర్వ కముగా తెలుసుకొనవలసి యుండును. ఇది యిప్పటి 51వ మేళమగు కామవర్ధని లేక కాశీరామ క్రియ జన్యము.

బౌళిరామక్రియ — చాపు

అందరు నెఱిగినవే అన్ని పనులు
అందియ్యరాదా వీడె మంత సిగ్గులేటికి ? ॥పల్లవి॥

చిప్పిలి చెమట నీరు చెక్కుల వెంటాగారగా
చెప్పరాని వూడిగాలు సేసేనాపె
దప్పిదేరే మోవితోడ దగదొట్టి మాటలాడి
గప్పరమై నా నీరాదా కడుసిగ్గులేటికి? ॥అందరు॥

పెనుదురు మట్లే వీడి పిక్కలవెంటా జారగా
పెనగి నిన్ను కిలచీ ప్రియురాలు
నినుపు నిట్టూర్పులతో నిలుచుండి నవ్వు నవ్వి
యెనసి విసరరాదా యింకా సిగ్గులేటికి ? ॥అందరు॥

పూసిన కస్తూరి పూత పొడి పొడి యైరాలగ
ఆసల నలమేల్మంగ అలమీ నిన్ను
యీసులేక శ్రీ వేంకటేశ యేలితివి మమ్మె
జేసుకొన్న పతి వింతే సిగ్గుపడనేటికి ? ॥అందరు॥

కృం : 19—513

ప - - ప | పమ గ గ రి || స సా | నిసరిసరీ ||
- - అం | ద - - రు - || నె టి | గి - న - వే ||

- - సరి | గ రి గ గ || పా - | - - పమ గ రి ||
- - అ - | న్ని - ప ను || లు - | - - - - - - ||

సరిగా ప | పమ గ గ ద ప || దా - సా - | సా సా ||
- - - అం | దీ - - య - - || రా - చా - | వి డే ||

సా సరీ | గ రీ సా || సనిదని ద | పా పమగరి ||
ము అం - | త - సి || గ్గు - - - - | లే టి - - - ||

సరిగా ప | పమ గ గ రి ||
కి - - అం | ద - - రు - ||

చ. - - ప | పా పా || పమగమ గ | రీ సా ||
- - చి | ప్పి లి || చె - మ - - | ట నీ ||

సనిధాపధ | సా సా || సరిగాగరి | గా దా ||
రు - - చె - | క్కు ల || వెం - - ట - | జా రా ||

పా సరి | గా పా || ప పా | పాదపమగదప ||
గా చె - | ప్ప రా || నియూ | డి - - - -గా - ||

దా పద | సా - - || సనిదని ద | పా - - ||
లు చే - | సీ - - || నా - - - - | వే - - ||

- - పద | సా సరీగరీ || గా సరీ | గాపమగరీరీ ||
- - ధ - | ప్పి దే - - - || రే మో - | వి - - తో - - ||

సా సరిం | గాపమ గరిరిం || సా - సా - | నిసరిం సరిం ||
డ దగ | దొ - - ట్టి - - || మా - టా - | లా - - - డ ||

సా స | సనిదదని దా || పా పమ | గ ప దా ||
- గ | ప్పు - - ర - - || మై - - | నీ - రా ||

సా సని | దనిద పా || పాదప మగదా | పా పమగరి ||
దా కడు | సి - - గ్గు || లే - - - - - | టి కి - - - ||

సరిగా ||
- - - ||

||అందరు||

అవతారిక :

ఇందు ఆమె నాయకుడగు శ్రీవేంకటేశ్వరునిపై అలగి ముంగోపమున ఒట్టు పెట్టుకొన్నదట. అందుచే తానే యాతని కడకు పోజాలదట. నాయకుడు చెలులచే లేకల నంపి "నాకు తాను మొక్కితినని కబురంపినాడు తానే యిటకు రావచ్చు కదా! నిజముగ వలపులు కలిగినచో ఏది చేసినను చెల్లునుగదా!" అని స్వామియందలి మోహమును తనవారితో చెప్పుకొనుచున్నది.

బౌళిరామక్రియ — రూపకం

అన్నిటా ఘనుడు దాను అందుకేటిదే
వున్నచ్చె చెప్పగదరే వూరకుండ నేలా ? ॥పల్లవి॥

చెలుల దా నంపినాడు చెంత నే రాకుండగాను
అలిగి వుందాన దొల్లె అందుకేటిదే ?
కలగి ముంగోపమున కాని వొట్టు వెట్టుకొంటి
పిలిపించ రాదు నాకు పిన్న దాననేను ॥అన్నిటా॥

ముంచి లేక లంపినాడు మొక్కితి నే నన్నాడు
యెంచితే నెంతయిన గద్దు యే మందునే ?
పంచుక యిందరిలోన బంత మెల్ల నాడుకొంటి
అంచలనాకు రారాదు ఆట దాన నేను ॥అన్నిటా॥

సంగడి గూడు చున్నాడు చనవెల్ల నిచ్చినాడు
యెంగిలి మో వడిగీని యేమందునే
సంగతై శ్రీవేంకటేశ్వరు డిట్టె నన్ను గూడె
చెంగట మెచ్చగ రాదు సిగ్గు తోడినేను ॥అన్నిటా॥

ప. - గ । పా దా ॥ ప మ । గ రి స రి ॥
- అ । న్ని టా ॥ ఘ ను । డు తా - ను ॥

- గ । ప ద సా స ని దా ॥ ద ని దా । పా - - ॥
- అం । దు - - కే - - ॥ - - టి । దే - - ॥

- ప ద । సా సా ॥ స ని ప । ద ప ప మ ॥
- వు - । న్న ట్లై ॥ చె - - । ప్ప గ ద రే ॥

గా । ప ద స ని ద ॥ ప మ గ ప । గ రి సా ॥
వూ । ర కుం - - డ ॥ నే - - - । - - ల ॥ ॥అన్నిటా॥

చ. - ప ద । పా ద ప ద ప ద ప ॥ ప మ గా । ప మ గ రి రి స ॥
- చె లు । ల తా - - - - - ॥ నం - - । పి - నా - - డు ॥

- స । రి స ని ఫ ధ ॥ స రి । గ రి గా గ ॥
- చెం । త నే - రా - ॥ కుం - । డ - గా ను ॥

- గ ప । పా దా ॥ ప ద । స స స ని దా ॥
- అ లి । గి వుం ॥ దా - । న దొ - - ల్లై ॥

- గ । ప ద ని ద ద ॥ పా । - - - - ॥
- అం । దు కే - - టి ॥ దే । - - - - ॥

- ప ద । సా స రి ॥ గ రి । స రి గా ॥
- క ళి । గి మ్ము - ॥ గో - । ప ము న ॥

- గ్ । ప మ గ రి రి స ॥ స ని ప । ద సా స ॥
- కా । ని - వో - - ట్టు ॥ జె - - । ట్టు కొం టి ॥

- స రి । సా సా ॥ స ని ప । ద పా మ ॥
- పి లి । పిం చ ॥ రా - దు । - నా కు ॥

- గ । ప ద స ని ద ॥ ప మ గ ప । గ రి సా ॥
- పి । న్న దా - - న ॥ నే - - - । - - ను ॥ ॥అన్నిటా॥

అవతారిక :

ముందు "చిత్తజ జనని, కలిమికాంత, జలధికన్య, కమలా రమణీయగు అలమేలు మంటను, శ్రీ వేంకటనాథుడు, జలధిశాయి, కమలాతుడు" అని స్వామివారిని అందమగు మాటలతో పిలుచుకొనుచు అయ్యవారు మంగళమును పాడుకొను చున్నారు.

రామక్రియ — ఆది

మరలి మరలి జయ మంగళము
సారిడి నిచ్చలును శుభమంగళము ॥పల్లవి॥

కమలా రమణికి గమలాతునకును
మమతల జయ జయ మంగళము
అమర జనని కిని అమరవంద్యునకు
సుముహూర్తముతో శుభమంగళము ॥మరలి॥

జలధి కన్యకును జలధి శాయికిని
మలయుచును శుభ మంగళము
కలిమి కాంత కాకలికి విభునికిని
సుళువుల యారతి శుభ మంగళము ॥మరలి॥

చిత్తజు తల్లికి శ్రీ వేంకటపతికి
మత్తిల్లిన జయం మంగళము
యిత్తల నత్తల యిరువుర కొగిటి
బొత్తుల రతులకు శుభ మంగళము ॥మరలి॥

ఆ : 5—278

ప. – ద సా ని దా ప మ గ రి । గా – మ । పా ద ప ॥
– మ ర లి మ ర లి జ య । ము – గ । ళం – – ॥

– ప దా ప ద ని స స రీ । స ని ద ని స రీ । సా ని ద పా ॥
– సా రి ది ని – చ్చలు ను । శుభమం – – – । గ – – ళం ॥

చ. - గ మా పా - ద ప మ ప । ద ని సా స ని ధా । పా ని ద పా ప మ ॥
- క మ లా - ర మ ణి కి । క - మ లా - - । ఱు న - కు ను - ॥

- గ మా ప మా గ రి స రి । గా - మ । పా - - ॥
- మ మ త ల జ య జ య । మం - గ । ళం - - ॥

- ప ధా ప ద ని స రి స । స రి గ ప । గ రి స స ॥
- అ మ ర జ న ని కి ని । అ మ ర వం । - ద్యు న కు ॥

- ద నీ సా - ని ద ప మ । గ రి గా । - మ పా ॥
- సు ము హూ - ర్త ము తో - । శు భ మం । - గ ళం ॥ ॥మరలి॥

— సమాప్తము —

అనుబంధము

రాగముల పట్టిక

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
1.	సామవరాళి	8	స రి మ ప ద ని స	స ని ద ప మ గ రి స
2.	బిలాస్‌ఖనీ తోడి	8	స రి గ ప ద ని స	స ని ద మ గ రి గ స
3.	తోడి	8	స రి గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
4.	భూపాళం	8	స రి గ ప ద స	స ద ప గ రి స
5.	ధన్యాసి	8	స గ మ ప ని స	స ని ద ప మ గ రి స
6.	ఆహిరి	8	స రి స గ మ ప ద ని స	స ని ద్రా ప మ గ రి స
7.	నాగవరాళి	8	స రి గ మ ప మ ద ని స	స ని ద మ ప గ మ గ రి స
8.	హెజ్జజ్జి	18	స రి గ మ ప ద స	స ని ద ప మ గ రి స
9.	మాళవిగౌళ	15	స రి గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
10.	మంగళకైశిక	15	స రి గ మ ప మ ద ని స	స ని ద ప మ గ రి స
11.	మలహరి	15	స రి మ ప ద స	స ద ప మ గ రి స
12.	పూరవి	15	స రి గ మ ద ప ద ని స	స ని ద ప మ గ మ గ రి స
13.	వసంత	15	రి స గ మ ద ని స	సా ని ద ని ద మ గ మ ప మ గ రి స
14.	పాడి	15	స రి మ ప ద ప ని స	స ని ప ద ప మ రి స
15.	బౌళి	15	స రి గ ప ద స	స ని ద ప గ రి స
16.	నాదనామక్రియ	15	ని స రి గ మ ప ద్రా	ద ప మ గ రి స ని
17.	గుండక్రియ	15	స రి గ మ ప ద ని స	స ద ని ప ద మ ప మ గ రి స
18.	గుజ్జరి	15	స రి గ మ ప ద ని స	స ద ని ప మ గ రి స
19.	సింధురామక్రియ	15	స గ మ ప ద ని స	స ని ప ద ప మ గ రి గ స
20.	సావేరి	15	స రి మ ప ద స	స ని ద ప మ గ రి స
21.	గౌళ	15	స రి గ మ రి మ ప ని స	స ని ప మ రి గ మ రి స

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
22.	సాళంగ నాట	15	స రి మ ప ద స	స ని ప ద ప మ గ రి స
23.	సౌరాష్ట్ర	17	స రి గ మ ప ద ని స	స ని ధా ప మ గ రి స
24.	లలిత	17	స గ మ ద ని స	స ని ద మ గ రి స
25.	భైరవి	20	స గ రి గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
26.	దర్బారీ కానడ	20	స రి గా మ ప ధా ని స	స ని ప మ గ మ రి స
27.	వసంత వరాళి	20	స రి మ ప ద స	స ని ద ప గ రి స
28.	నాగ గాంధారి	20	స రి మ గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
29.	హిందోళ వసంతం	20	స గ మ ప ద ని స	స ని ద మ ప మ గ స
30.	శ్రీ	22	స రి మ ఫ ని స	స ని ప ద ని ప మ రి గ రి స
31.	కన్నడ గౌళ	22	స రి గ మ ప ని స	స ని ద ప మ గ స
32.	మనోహరి	22	స గ రి గ మ ప ద స	స ద ప మ గ రి స
33.	సైంధవి	22	ని స రి గ మ ప ద ని	ని ద ప మ గ రి స ని ధ
34.	హిందోళ	22	స గ మ ద ని స	స ని ద మ గ స
35.	రీతిగౌళ	22	స గ రి గ మ ని ని స	స ని ద ప ద ని ద మ గ రి స
36.	మాళవశ్రీ	22	స గ గ మ ప ని ని స	స ని ద ప మ ప ని మ మ గ ప
37.	ఫల మంజరం (ఫలమంజరి)	22	స గ మ ద స	స ని ద ప మ గ మ రి స
38.	శుద్ధ దేశి	22	స గ రి గ స రి గ మ ప మ ని ద ప ని స	స ని ద ప మ రి మ గ రి స
39.	దేశి	22	స రి మ ప ని మ ప స	స ని స మ ప గా రి స
40.	మధ్యమావతి	22	స రి మ ప ని స	స ని ప మ రి స
41.	ముఖారి	22	స రి మ ప ద ని ద స	స ని ద ప మ గ రి స
42.	వేళావళి	28	స రి గ మ ప ద స	స ని ద ప మ గ రి స
43.	నట్ట నారాయణి	28	స రి గ మ ద ని ద స	స ని ద ప మ గ మ రి స
44.	నారాయణి	28	స రి మ ప ద స	స ని ద మ రి స
45.	మాళవి	28	స రి గ మ ప మ ద ని స	స ని ద ని ప మ గ మ రి స
46.	కాంభోజి	28	స రి గ మ ప ద స	స ని ద ప మ గ రి స
47.	శంకరాభరణం	29	స రి గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
48.	కరంజి	29	స్ని స రి గ మ ప	ద ప మ గ రి స స్ని
49.	శుద్ధ వసంతం	29	స రి గ మ ప ద ని స	స ని ద మ ప మ గ రి స
50.	ఆరభి	29	స రి మ ప ద స	స ని ద ప మ గ రి స
51.	పూర్వగౌళ	29	స గ రి గ స రి మ ప ద ని స	స ని ద ప మ గ రి స
52.	నీలాంబరి	29	స రి గ మ ప ద ప ని స	స ని ద ని ప గ రి గ స
53.	సామ	29	స రి మ ప ద స	స ద ప మ గ రి స
54.	బిలవారి	29	స రి గ ప ద స	స ని ద ని ద ప మ గ రి స
55.	దేశాఖి	29	స రి గ ప ద స	స ని ద ప మ గ రి స
56	దేవ గాంధారి	29	స రి గ రి మ ప ద ని స	స ని ద నీ ద ప మ గ రి స
57.	సామంతం	30	స రి గ మ ప ని స	స ని ద ని ప మ గ రి స
58.	నాట	36	స రి గ మ ప ద ని స	స ని ప మ రి స
59.	వరాళి	39	స గ రి గ మ ప ద ని స	స ని ద ప మ గా రి స
60.	రామక్రియ	51	స గ రి గ మ ప ద ని స	స ని ద ని ద ప మ గ రి గ రి స
61.	దౌళి రామక్రియ	51	స రి గ ప ద స	స ని స ద ఫ మ గ రి స రి గ

అన్నమాచార్యులవారి

అధ్యాత్మ శృంగార సంకీర్తనలు

(స్వరసహితము)

ద్వితీయ సంపుటము

స్వరరచన : 'కళాప్రవీణ' మంచాళ జగన్నాథరావు

సంపాదకులు : వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ



SRI PADMAVATHI AMMAVARU

SRI VENKATESWARA SWAMIVARU

Copyrights with
T. T. Devasthanams,

Not for sale

తొలిపలుకు

శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తుడు, పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో ఇదొక సరికొత్త ప్రయత్నం. సంకీర్తనాచార్యులుగా ముప్పది రెండువేలకు పైగా రచనలను రూపొందించి పాడిన వాగ్గేయకారుడు అన్నమయ్య. వారి సంగీతం 'యీ విధంగా వుండి వుంటుంది' అని ఊహించి సాధ్యమైనంతవరకూ వారు ఉదహరించిన రాగములలోనే సంగీతపు వరుసలను కూర్చి. ప్రతికీర్తనకు అవతారికతో బాటుగా రాగలక్షణములను కూడా చేర్చడం ఒక విశిష్టమైన పద్ధతి. ఈ పద్ధతి కష్టసాధ్యమైనది. విద్వాంసులకు, ప్రారంభకులకు, అందుబాటులో ఉండేలాగున, స్వర లిపిని రూపొందించి, ఒక సమగ్రతను ఈ గ్రంథానికి సంతరించారు మంచాళ సోదరులు.

తాళ్ళపాక వారి వంశం సంగీత సాహిత్యాలకు నిలయం. అదొక అమూల్యమైన నిధి. ఒక రత్నభాండారం. ఆ భాండారంలో అమూల్యాలైన రత్నరాసులెన్నో అసంఖ్యాకంగా ఉన్నాయి. వాని నుండి శ్రీ మంచాళవారు ఈ సంపుటిలోనికి కొన్నింటిని మాత్రమే ఎన్ను కొన్నారు. ఈ కీర్తనలకు సంగీతాన్ని సమకూర్చి మన కందించిన 'కళాప్రవీణ' మంచాళ వారు సరస సంగీత సాహిత్యప్రియుల అభినందనలను అందుకొన్నారు.

ముప్పదిరెండువేల కీర్తనలలో 'తన స్వామి' శ్రీ వేంకటేశ్వరుని 'మన స్వామి'గా భావించి, భజించి, అనిర్వచనీయమైన రసానుభూతిని అనుభవించిన అన్నమయ్య ప్రతిపలుకు, మధుర భక్తిభావ భరిత మనడంలో సందేహం లేదు.

తాళ్ళపాక వారి చరిత్ర సమగ్రంగా వ్రాసిన డాక్టర్ వేటూరి ఆనందమూర్తిగారికి, సంగీత ప్రశస్తిని వ్రాసిన సంగీత విద్వాసాగర, గానసాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవ మూర్తిగారికి, 'వాగ్గేయకారులలో అన్నమయ్య స్థానం' అన్న అంశాన్ని గురించి విపులంగా వివరించిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి మా ధన్యవాదాలు.

పరంపరగా వెలువడే ఈ సంగీత కావ్యకుసుమాలను ఎవరెంతగా ఆదరించగలిగితే మా ప్రయత్నాలు అంతగా సఫలీకృత మవుతాయని మనవి. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

తాళ్ళపాకకవుల చరిత్ర - సంప్రదాయము

అన్నమయ్య

పరమ పురుషుని ఆకృతికి ప్రకృతిగా తాళ్ళపాక కవులు ఎత్తి నిలిపిన సంకీర్తన కళా మందిరమునకు అచ్చమైన మతము పునాది. సంస్కృతాంధ్రములు కట్టడపు శిలలు శతక వచన సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి యారాధ్య దైవము శ్రీ వేంకటేశ్వర స్వామియే. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ ప్రాకారములు మధుర కవితలు ద్వార వాకిళ్లు సార్వజనీనము స్వాకాలికమునయిన ఉత్తమ భావసంపద తన్మందిర శ్రీ భండారము ఆ కవులు తామే అర్చకులు. భక్తియే భగవత్ప్రసాదము. నృత్యగానములే స్వామికంగ రంగ భోగములు రసిక వర్యులే యాత్రికులు ఇదియే వారి కవితాస్వరూపము.

గత పది వందలేండ్లలో వర్తిల్లిన ఆంధ్ర సాహిత్య చరిత్ర యొక్క గౌరవ భారము నత్యధికముగా తమ భుజస్కంధముల మీదనే మోసిన వారిలో పదునైదవ శతాబ్దిలో ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాక కవి పుంగవులే ప్రముఖులు. ఆనాడు వాఙ్మయ రంగమున వారు సాధించక వదలిన ప్రక్రియలేదు. సాధించని నవ్యత కానరాదు. చేయని ప్రయోగమును లేదు, చెందని ప్రయోజనమును లేదు. మార్గకవితను మన్నించుచునే దేశి కవితను తీర్చిదిద్దినారు. పద రచనా ప్రక్రియకు పరికల్పకులై భక్తికి పట్టాభిషేకము గావించి స్వామివారి కూడిగము చేసినారు. సాహిత్యమును ప్రజల కందుబాటు లోనికి దెచ్చి పరువును బరువును గల ప్రజాకవులై వాసి కెక్కినారు. సాహిత్య నృత్య సంగీత విద్యల కాశ్రయ స్థానముగా సంకీర్తన రచనా ప్రక్రియ నొక సమాహార కళా స్వరూపముగా ఆవిష్కరించినారు. తాము ఆడి, పాడి తరించినారు. కన్నవారిని, విన్నవారిని తరతరాలు తరింప జేసినారు 'నానాటి బతుకు నాటకమును' అన్ని కోణములందును తమ సంకీర్తన దర్పణమున బట్టి చూపి కానక కన్న కైవల్య శ్రీని ప్రతిఫలింప జేసినారు. తాళ్ళపాక వారు పెక్కురొక కుటుంబముగా మని ఒక్క భావసూత్రము మీదుగాచని, లోకమునకు మార్గదర్శకులైనారు. ఆ తాళ్ళపాక కవిపుంగవులలో ఆద్యుడు అన్నమాచార్యుడు. ప్రముఖులు తక్కిన పరివారము వారు.

'చిన్నన్న ద్విపద కెఱగును
పన్నుగ పెద తిరుమలయ్య పదమున కెఱగున్
మిన్నంది మొఱసె నరసిం
గన్న కవిత్వంబు పద్యగద్య శ్రేణిన్'

తాళ్ళపాకవారు నందవర వంశీకులు. వైదిక బ్రహ్మణులు, ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రులు. భారద్వాజసగోత్రులు. పొత్తపినాటి సీమలోని తాళ్ళపాక గ్రామమున (తాళ్ళపాక నేటి కడపజిల్లా రాజంపేట తాలూకాలోనున్నది) వర్తిల్లినవారు. వీరి జన్మస్థానము తాళ్ళపాక గ్రామమే యైనప్పటికిని, ఈ వంశాంబుధికి చంద్రముడైన అన్నమాచార్యుని మొదలుకొని వీరందరును (క్రీ. శ 15, 16 శతాబ్దులలో) తిరుమల తిరుపతులందే స్వామి సన్నిధి స్థిరనివాస మేర్పరచుకొని అక్కడే కాలము గడపిరి. దేశమంతయు దిరిగి వైష్ణవమత ప్రచారము గావించిరి. స్మార్త బ్రాహ్మణులయినప్పటికిని అదివణ్ శఠగోపయతుల శిష్యులై మతము పుచ్చుకొని వీరు వైష్ణవులైనారు. వైష్ణవ మతమునకును వేంకటాచలం క్షేత్రమునకును ఎనలేని రీతిని కైంకర్య మొనర్చి ధన్యజీవనులయినారు. తాత్త్వికులై, వేంకటాద్రీశునకు పరమభక్తులై, సార్వజనీనమును, తాత్త్విక మతమును నగు విశిష్టాద్వైతమును లోకమును జాటుటకై దీక్షా కంకణులైనారు. తామనుభవించిన తన్మతాను భూతి వైశిష్ట్యమును పదిమందికి పంచిపెట్టుటకై తహతహా లాడినారు. సంగీత సాహిత్యములను సాధనములుగా గొని తత్త్వదృష్టితో మత సాహిత్య సంగీతములకు మేలు కలయికను చేకూర్చి కళాలక్ష్మి కందాలు దిద్దినారు. ప్రాత నెలిగి క్రొత్తను క్రొంగ్రొత్తగా నావిష్కరించినారు. అనుభవించి భూతమునందలి మాలిమిని తొలగించి లక్ష్యాలోకమున భావియందలి మేలిమిని వర్తమానమున మహనీయముగా సాధింప జాలినారు.

వీరశైవమత ప్రచారమునకై శక్తి సామర్థ్యముల నంకితము గావించుకొని సాహిత్యమునే సాధనముగా గొని క్రొంగ్రొత్త రీతులను వెలయించిన అలనాటి శైవకవుల నవ్యతయు, మతమన్నది నేత్రపట్టమై సాహితీ చంద్రాలోకనము గోల్పోయి అంధకారమున తడవులాడుకొనుచుండిన అజ్ఞరాస్యులకు మహాకవిత్వ దీక్షావిధిబూని రసాలోకనము గల్పించిన తిక్కనగారి మనీషయు, తాళ్ళపాకవారిలో అతిరమ్యముగ మేళవించిన వనవచ్చును. ఆంధ్ర సాహిత్య గౌరవ భారమును వారు కలసి మోసినంత ఈ కుటుంబము వారొక్కరొక్కరే మోసినారు. అందుకే ఆంధ్ర వాఙ్మయ ప్రపంచమున తాళ్ళపాక వారికి విశిష్టమగు స్థానమున్న దనుట. తాళ్ళపాక వారొక్కరుకారు పలువురు. వారును భిన్నులుకారు. ఒక్క కుటుంబము వారు ఆ యొక్క కుటుంబమువారే పుత్రులు, పౌత్రులు. దౌహిత్రులు, పురుషులు, స్త్రీలు అందరు కలసి ఒక్క సంస్థగా చేరి కళారాధనము గావించుచు స్వామిసేవలో తరించినారు. క్రీ. శ. 15–16 శతాబ్దులలో వర్తిల్లి ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాకవారి వంశమున తాళ్ళపాక అన్నమాచార్యుడు (అన్నమయ్య. అన్నయాచార్యులు, అన్నయార్య మొ॥ నామాంతరములు) ఆయన భార్య తిమ్మక్క, ఇంకను, తాళ్ళపాక నరసింహకవి, తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు, తాళ్ళపాక చిన తిరుమలయ్య, తాళ్ళపాక అన్నయ్య, తాళ్ళపాక పెదతిరువేంగళనాథుడు, తాళ్ళపాక చిన్నన్న, తాళ్ళపాక కోనేటి తిరువేంగళ నాథయ్య, తాళ్ళపాక తిరువేంగళప్ప ముఖ్యులు,

సుప్రసిద్ధులగు నీ తాళ్ళపాక వారిలో వంశఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుడు క్రీ. శ. 1424లో జన్మించినట్లు తెలియుచున్నది. అటుపై నీ తాళ్ళపాక వారిలో సుప్రసిద్ధ రచయితలగు వారి కాలమితిని స్పష్టముగా నెఱుగుటకు దగిన శాసనాధారములు కొన్ని క్రీ. శ. 1553, 1559, 1564 సంవత్సరముల వఱకును కాననగుచున్నవి. ఆ మీద కూడ నీ వంశమువారు వర్ధిల్లి నేటికిని ఆంధ్రదేశమున విద్యా వివేకములతో వర్ధిల్లుచున్నారు. కాని రచయితలుగా విద్వాంసులుగా పేరుపొందిన తాళ్ళపాక వారిలో చినతిరుమలాచార్యుని తనయుడగు తిరువేంగళప్పయు, పెదతిరుమలాచార్యుని కుమారుడగు కోనేటి తిరువేంగళనాథుడును గడపటివారుగా గ్రహింపవచ్చును. క్రీ. శ. 1564 సంవత్సరము వఱకును వీరి శాసనములు కాననగు చుండుటచేత అప్పటికిని మఱి కొంతకాలము తరువాత వఱకును (ఆళతాబ్ది యంతమువఱకు) గూడ స్వామిసేవయు సారస్వతారాధనము గావించుచు సంపదభివృద్ధులతో వారు వర్ధిల్లియుందు రనదగును.

అనగా దాదాపు ఒకటిన్నర శతాబ్ది కాలము విజయనగరరాజుల పరిపాలనాకాలమున వీరు విఖ్యాతితో వెలసి వైష్ణవ మతమునకు ఆంధ్రభాషకును సంగీతకళకును నిరుపమానమగు సేవ గావించినారన్నమాట! మన దేశ చరిత్రలో రాజకీయ మత సాంఘిక, భాషా సారస్వత రంగములలో స్వర్ణయుగమని ఖ్యాతిగాంచిన ఆ కాల ఖండముననే తాళ్ళపాకవారు వర్ధిల్లి ఆ గౌరవ భారము నెంతగానో తమ భుజస్కంధములపై మోసి యుదురనుట అతిశయోక్తి కాదు.

తాళ్ళపాకవారి సంకీర్తనపు రాగిరేకులలో ప్రారంభమున నీ శాసనాక్షరములు లిఖింపబడియున్నవి.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౭౪౬ అగునేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను ఆది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగునేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు తిరువేంగళనాథుని మీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనములు"

క్రీ శ. 1424లో జన్మించిన అన్నమాచార్యులకు పదునారవయేట, అనగా క్రీ.శ. 1440లో, స్వామి ప్రత్యక్షమాయెను. అది మొదలుగా సంకీర్తన రచన గావించుకొనుచు ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్యగారి మహిమ విని టుంగుటూరి పరిపాలకుడుగా, దండనాథుడుగా నుండిన సాళువ నరసింహరాయడు బహుళ క్రీ.శ. 1450-60ల నడుమ వారి స్నేహమేర్పఱించి యుండును. అన్నమాచార్యుని యాశీర్వాద బలమున నాతడు క్రమముగా విజయ పరంపర నంది విజయనగరాధీశుడై యుండును.

అన్నమయ్య క్రీ.శ. 1503తో నిర్యాణమందెను. అంతకు బూర్వమే అతడు, మనుమడగు చిన తిరుమలాచార్యునకు బ్రహ్మోపదేశము కావించెను. ఈ బ్రహ్మోపదేశా నంతరము తాతగారు కొంతకాలము జీవించియుండినట్లు మనుమని సంకీర్తనలను బట్టి తెలియ వచ్చుచున్నది. 1496-98 ప్రాంతములలో చిన తిరుమలయ్య యుపనయనము జరిగినదనుకొన్నచో నాతని జన్మము 1488-90 ప్రాంతమగును. అప్పటికి చిన తిరుమలయ్య తండ్రి పెద తిరుమలయ్యకు 30 ఏండ్లనుకొన్నను అతని జన్మము 1458-60 ప్రాంతమగును. అనగా అన్నమయ్యకు 30 ఏండ్ల వయస్సు దాటిన పిదప ద్వితీయ సంతానమగు పెద తిరుమలయ్య కలిగినాడన్నమాట.

అన్నమయ్య నిర్యాణ సంవత్సర మాస దినములు స్పష్టముగా నెరిగిన మనకు అతని జనన మాస నక్షత్రాదికమును గూర్చిన వివరములలో రాగిరేకులందు లేకుండుట కొంత గొఱతయే గొల్పుచున్నది. అయినను ఆ లోపము ఇతర సాధనముల మూలమున తీరుచునేయున్నది. చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్ర మూలమున "చక్కని గ్రహము లుచ్చమున మూడలర. అనుపమ లగ్నంబునందు వైశాఖమున విశాఖను జగంబున నుల్లసిల్ల, జనియించె నన్నమాచార్యుండు–' అని యున్నది. వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్యగారి జన్మ నక్షత్రోత్సవ కైంకర్యము జరుపబడుచుండినట్లు తిరుపతి శాసనము లందున్నది. వీనిని పరిశీలించి క్రీ శ. 1424 క్రోధి వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్య జన్మించి నాడనవచ్చును. నిర్యాణము క్రీ శ. 1503 దుర్ముఖినామ వత్సర ఫాల్గున బహుళ ద్వాదశినాడు. కావున నీతడు 79 ఏండ్లు జీవించినాడు. సాళ్వ నరసింహరాయనియు, తత్పుత్రుడు ఇమ్మడి నరసింహరాయనియు కాలమున వర్తిల్లినవాడు.

ఆలయ సంకీర్తనాచార్యులై పరమపదనివాసుని భక్తి శ్రద్ధలతో నర్చించినయట్టి తాళ్ళపాకవారిలో కొందరి శాసనములు మాత్రమే నేడు మనకు లభ్యములగుచున్నవి. ఈ వంశ విఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుని కుమారుడు పెద తిరుమలచార్యుని యొక్కయు, తద్వంశీకులు చిన తిరుమలాచార్య తిరువేంగళ నాథులయు శాసనములు దాదాపు పాతిక వరకు తిరుపతిలో నున్నవి. ఇక తాళ్ళపాకవారి ప్రస్తావన గల శాసనములు విజయనగర రాజుల కాలమునకు చెందినవి మఱికొన్ని యున్నవి. వీనిని బట్టి విజయనగర రాజుల కాలమున తాళ్ళపాక వారెట్టి ప్రాభవమున వర్తిల్లిరో, స్వామివారి కెన్ని విధముల కైంకర్య మొనర్చిరో తెలియనగును

వీరు కొన్ని కొన్ని గ్రామములను, కొంత సొమ్మును శ్రీభండారమున కనేక సందర్భములలో సమర్పించి, తమ్మాలమున వివిధ కైంకర్యముల కేర్పాటులు గావించిరి కొన్ని నూతన నిర్మాణములను గావించిరి. కొన్నిటిని పునరుద్ధరించిరి. కొన్ని నూతనోత్సవముల నారంభించిరి. సంకీర్తన పాకూపజులతో స్వామి నర్చించి "సంకీర్తన భండారము" నొకదానిని నెలకొల్పిరి. ఆ వ్యవస్థ నిర్విఘ్నముగా సాగుటకై తగిన జాగ్రత్త వహించిరి. ఆత్మశుద్ధితో, భక్తిశ్రద్ధలతో వర్తిల్లి ఆచార్యపురుషులై శిష్యులను, అనుయాయులను గూర్చుకొని సుప్ర సిద్ధులగు వారి సమకాలికుల కెందరికో మార్గదర్శకులై మనిరి.

1.2. తాళ్ళపాకవారిలో అన్నమయ్య చిన్నమయ్య అని ఇరువురు ప్రసిద్ధులు వీరిలో చిన్నమయ్య అనువారే భజన పద్ధతికి మూలపురుషులు.

1.3. చిన్నమయ్యకు కడుపులో శూలబాధ యుండెడిది. అది యాతనికి తిరుమల మీద యాలయమున గరుడగంభమువద్ద పొర్లు దండము వెట్టుటతో తొలగిపోయినది. అతడు గొప్ప భక్తుడై సంకీర్తన రచన గావించెను.

శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి కుమారులను, తండ్రిగారి వలెనే భక్తిమయ జీవితమును గడుపుచు సంప్రదాయము ననువర్తించి పోషించుచున్నవారును, పుదుక్కోట నివాసియునగు శ్రీ సంజీవి భాగవతారుగారి మూలమున విశదములైన విశేషములివి.

1.4. అన్నమయ్యగారు తన కీర్తనలలో శృంగారము సతిశయించి వర్ణించిన కారణమున అమ్మవారికి ఆగ్రహము కల్గినది. ఆ కారణమున శృంగారపద కవియగు అన్నమయ్యను

అనుగ్రహించుచున్న స్వామివారియెడ నమ్మవారు పరాఙ్ముఖ యాయెను. అప్పుడు స్వామివారు అమ్మవారికి ఆ భక్తుని తన్మయభావము నెరుక పఱచుటకై ఒక ఉపాయము పన్నిరి. అన్నమయ్య తిరుమల సన్నిధిలోహించు తరి మార్గమధ్యమున పంజెడడుగుల నిడివిగల పులి యొకటి అడ్డువచ్చి నిలిచినది. ఈ పులి యెవరోకాదు శ్రీనివాసుడే. శ్రీనివాసుని భక్తుడగు అన్నమయ్య తన్మయుడై యున్న కారణమున నాతనికా మూర్తిలో నొక క్రూరజంతువు కాక అనుగ్రహార్థము గైకొన్న దశావతార మూర్తులే దర్శనమైనవి. పరవళమున అన్నమయ్య.

"పీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరిమీద
అడుగో కొలువై యున్నాడు....." అను కీర్తనమును పాడిరి.

ఆ భక్తుని అలౌకిక భావనకు, తన్మయ జీవమునకు నచ్చెరువందిన అమ్మవారు అలుకతీరి' చేరవచ్చి భక్తుని దీవించినది

1 ౫. వంశపారంపర్యముగా తామనుసరించుచున్న భజన సంప్రదాయమున డోలోత్సవమున, పవళింపు సేవ సందర్భమున పాడునట్టి పాటలలో నధిక భాగము తాళ్ళపాకవారివే.

'శరణాగత వత్సల'
'గద్దెమీద వేంచేసి'
'ఎంత లేదు వైభవం బిప్పుడు నీకు
చింతదీర పవ్వళించు శ్రీ వేంకటాద్రిరాయ'
'దాచుకొన్నాడదిగో కాంతు డేకాంతముగ'

'నా మొఱాలకింపవే వేంకటరమణా' (రాగం—యదుకుల కాంభోజి)

'వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరి మీద'
మొదలైనవి ప్రచారములోనున్న వీరి కీర్తనలలో కొన్ని.

'దీని భావము నీకే తెలుసురా — ఓ వేంకటేశ' అని నిగూఢార్థముగర కీర్తన మొకటి కలదని కొన్ని పంక్తులుదాహరించిరి. అది వారి ఏల పదమగునని అందలి గతిని బట్టి గుర్తించితిని.

1.6. మే నెల 28—29 తేదులలో పుదుకోట్టలో జరుగు కల్యాణోత్సవ సందర్భమున తాళ్ళపాకవారి పవళింపు పాటలు 30 సంపూర్ణముగ గానము చేయుట జరుగును.

1.7. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు సంప్రదాయము ననుసరించి పాడు నీ పాటలన్నింటిని మధురలోని ఆచార్య యస్, రామనాథన్ అను వారు స్వరసహితముగ లిఖించి యున్నారు. (వానిని సేకరించి ప్రకటించు యత్నము చేయదగును)

1.8. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు ఉద్దవవారు. ములక నాటి తెలుగు బ్రాహ్మణులు. తల్లి వైపు వారు త్యాగరాజస్వామి వారి వంశము తోడి బాంధవ్యము గలవారు. వీరి మేనమామ వంశమువారు గొప్ప భాగవతులు శ్రీ వేంకటకృష్ణయ్య భాగవతారుగారు శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి మేనబావ (మేనత్తకుమారుడు, అక్కగారి భర్తయు) గొప్ప భజనపరులు. వీరి పూర్వులు దాదాపు 250 సంవత్సరములకు పూర్వము గుంటూరు సీమ నుండి మేలట్టూరు చేరినట్లు వారి వంశ కథనము.

2. గ్రంథస్థ—చారిత్రక విషయము

2.1. శ్రీ సుబ్బరామ దీక్షితులవారు తమ సంగీత సంప్రదాయ ప్రదర్శనిలో తాళపాకము చిన్నయ్య గూర్చి యిట్లు వ్రాసిరి "ఇతడు తెలుగు బ్రాహ్మణుడు. వేంకటా చలపతి భక్తుడు, తిరుపతిలో నుండినవాడు. వెంకటరమణ విషయమై భాగవత సంప్రదాయముగా వాడుకలో గల ఉత్సవ పద్ధతి నేర్పరచిన పుణ్యపురుషుడు. దానిలో తోడయము, మంగళము, శరణు, పొచ్చరిక, కీర్తనములు ధూపదీపాలంకార నైవేద్యాద్యుపచారముల కీర్తనములు, పవ్వళింపు దివ్యనామ సంకీర్తనములు, వసంతోత్సవ కీర్తనములు, స్వామిని మేలుకొలుపుటకై కీర్తనములు, ఇవి మొదలైనవి యణగి యున్నవి ఇవి గాక విడి కీర్తనములు గలవు. ఇతని భక్త్యతిశయము వలన మాటి మాటికి వెంకటరమణుడు ఇతనికి సాక్షాద్దర్శన మిచ్చి మాట్లాడినట్లు పెద్దలు చెప్పుచున్నారు. భజన పద్ధతికి యితడే మూల పురుషుడు. రామామాత్యులకు ముందటి వాడని చెప్పుచున్నారు॥"

2.2. ప్రథమాభ్యాస పుస్తకమున పుట 101లో శంకరాభరణము— అటతాళకీర్తన "శ్రీహరి పాద తీర్థమై చెడని ముందు" అను దానిని, సంగీత సంప్రదాయ ప్రదర్శిని అనుబంధము B పుట 57లో కాంభోజిరాగం ఝంప తాళమున 'నా మొరాలింపవే అయ్య వేంకటరమణ' అను మరియొక కీర్తనమును తాళపాకం చిన్నయ్య రచనలుగా నుబ్బరామ దీక్షితులవారు వివరించిరి.

2.3. తాళ్లపాకవారి కీర్తనము లందలి శృంగార మతిమనోజ్ఞమని మురిసి సాళ్వనరసింహరాయడు "కవులు విద్వాంసులు గాయకుల్ భూమిధవులు సామంతులు, దను జుట్టి కొలువనగ గురు మీద నభినవమైన శృంగారయుత పదశ్రేణి పాడించి" దనిసినాడట.

(చూ. అన్నమా. చ. ద్విపద. 58)

2.4. అన్నమాచార్యుని శృంగార భావనకు అమ్మవారు నొచ్చుకొన్నట్లును పిదప నాతని భక్తి తాత్పర్యములు నచ్చి మెచ్చుకొన్నట్లును, సంప్రదాయ కథనము కదా! ఇది యదార్థమే అనదగినట్లును, అమ్మవారి మాట ఎట్లున్నను సమకాలము వారలు కొందరు వీరి శృంగారము నీసడించినట్లు చారిత్రక గ్రంథస్థాధారములున్నవి.

గురురాజు చరిత్ర యందలి కథనమును మా సహాధ్యాయులు శ్రీ మహాదేవయ్యగారి తోడ్పాటుతో నిక్షేపరిగితిని.

"లక్ష్మీ భక్తుడు కంసాలి. ఆ వీరశైవుడు ఒక పర్యాయము శ్రీశైలమున కేగుచు గారలదిన్నెలో కమ్మరులతో వివాదమునకు దిగి, కాల్చిన యినుమును మూటగట్టి భుజాన వేసుకొని మహిమను ప్రదర్శించెను. రాచవట్టిగలోని వణిక్ శ్రేష్ఠులతో చర్చకు దిగి తన శక్తి నెరిగించెను. విల్లూరునందు గవిలింగమునకు నైవేద్యమొసగి శివభక్తులకు తన మహిమను చూపెను. శైవుడగు గంగాధరు డను రాజును వీరశైవునిగామార్చి, వాని శరీరము నుండి ప్రణవనాదమును వినిపింపజేసెను. పిదప నొక తావున తాళ్ళపాక అన్నమయ్యను, మఱి కొందరు వైష్ణవులను చూచుట తటస్థించెను. తన గురువగు యాగంటీశ్వరుడే అత్యధికుడనియు నితరదైవము లనిత్యులనియు లక్ష్మప్ప సుందర గీతములను చెప్పుచుండగా పన్నగారిధ్వజాచార్యుడగు తాళ్ళ పాకన్నమయ్య శివుడె దైవతములందు కడు వృద్ధుడని పొగడు లక్ష్మప్ప గీతములలో సన్నుతమైన శృంగారరసము కానరాదని పలుకగా మాతాపితరుల విట శృంగారమును రచ్చకెక్కించునాతడు సత్పుత్రుడు కాడని వెల్లడించి, తిరుపతి తిమ్మప్పని చేతనే సత్యము పలికింతునని చెప్పి, అచ్యుతిని గుడి యందట్లు శివుడధికుడని పలికించి, అచట కూడిన వైష్ణవుల రచ్చెరువు గొలిపి వారి మన్నన లందుకొనెను"

శ్రీ సం. శి. భూసనూర మఠ ఎం. ఏ. గారు గురురాజు చరిత్ర (1960) పీఠికలో "ఆకేపి శిదవైష్ణవాచార్య కన్నమయ్యనిగె" అని అన్నమయను కన్నమయ్యగా పేర్కొనుట సరికాదని గురురాజ చరిత్రను బట్టి తెలియుచున్నది.

ఈ లక్ష్మాభక్తుడు శైవ సంకీర్తనములు చెప్పినట్లు తెలియుచున్నది. ఏగంటి పదాల కర్తగా ప్రస్తుతుడీతడే యగుచో వీరికి గల స్పర్ధను సూచించు నీ వృత్తాంతమును బట్టి తాళ్ళపాక వారు ఛాయా పహారుల నిసడించి చెప్పిన పదము వీరికే అన్వయించునేమో !

2.5. అన్నమయ్యయు, వయసున చిన్నవాడైన పురందరదాసుని కలుసుకొని పరస్పరము సంభావించుకొనిన చారిత్రక విషయమును చిన్నన్న అన్నమాచార్య చరిత్ర ద్విపదలో వేర్కొనెను. భక్తిమత ప్రచారమునకును, కర్ణాటక సంగీత పద్ధతి రూపుదిద్దుకొనుటకున తదుపరి దాసదాసరి కూటములవారు గావించిన సమన్వయ కృషినిగూర్చి విజ్ఞులెరిగినదే

పురందరదాసుల రచనగా ప్రసిద్ధివడసిన "కెరయనీరను కెరగెజల్లి" అను (మలహరి-త్రిపుట) ప్రారంభ గీతమును చదివి తాళ్ళపాకవారి "నీవే నేరపుకాని" అను కీర్తన చదువుడు.

దేశాడి : నీవే నేరవుగాని నిన్ను, బండించేము నేము
దైవమా నీ కంకెు నీ దాసులే నేర్పరులు ॥
వట్టి భక్తి నీ మీద వళుకు వేసి నిన్ను
బట్టి తెచ్చి మదిలోన, బెట్టుకొంటిని
పుట్టెడు తులసి నీ పాదములపై బెట్టి
జట్టికొనిరి మోక్షము జాణలు నీ దాసులు ॥
నీవు నిర్మించినవి నీకె సమర్పణ నేసి
సోవల నీ కృపయెల్ల జూరగొంటిమి
భావించొక మ్రొక్కు మ్రొక్కి భారము నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు ॥
చెరువుల నీళ్లుదెచ్చి చేరెడు నీపై జల్లి
వరము వడసితిమి వలసినట్టు
యిరవై శ్రీ వేంకటేశ యిటువంటి విద్యలనే
దరిచేరి మించేరి నీ దాసులే పో ఘనులు ॥
(అన్నమా. సం. 8-49)

మలహరి – త్రిపుట.

కెరయ (సరస్సు యొక్క). నీరను (నీటిని). కెరెగె (సరస్సులోనే), జల్లి (చల్లి) వరవ పడెదవ రంకె (వరములందిన వారివలె), కాణిరో (కానిపించండి), హరియు (శ్రీహరి యొక్క), కరుణదొళ (కరుణవల్ల) ఆదభాగ్యవ (కల్గిన భాగ్యమును), హరి సమర్పణె (ఆ హరి సమర్పణ) మాడి (చేసి), బదుకిరో (బ్రతుకండి), నోడి బదుకిరో (చూచి బ్రతుకండి)

(పురందర దాసు రచన చూ. గానకళాబోధిని

సమన్వయ దృక్పథము భజన పద్ధతిలోని జీవనముగా దోచుచున్నది. నేటికిని భజన గోష్ఠులలో పలుభాషలలోని కీర్తనలు పలువురి రచనలను కూర్చుకొని ఒక క్రమమున పాడు చుండుట పద్ధతిగా కానవచ్చుచున్నది. ఆనాటి సమన్వయ బీజమే నేటికిట్లంకురించి విస్తరిల్లినదని తలవ వచ్చును.

2.6. సంకీర్తన లక్షణమును ఆంధ్రీకరించిన వాడు చిన తిరుమలాచార్యుడు.

3. సంప్రదాయ ప్రదర్శనము

3.1. తిరుమల తిరుపతులందు కల్యాణోత్సవములను, జయంతి ఉత్సవము (నరసింహజయంతి ఉట్ల పండుగలు ప్రఖ్యాతములు) లను ఆరంభించి యినుమడింపజేసిన వారు తాళ్ళపాకవారే.

3.2. దక్షిణభారతమున ఇటు తెలుగునాడు మొదలుకొని అటు తిరువనంత పురము కొనదాకను ప్రచారమున నున్న భజన కూటముల వారి గోష్టి కలాపములలో నృసింహ కృష్ణ జయంతులు అంజనేయోత్సవములు రాధా కళ్యాణాదులు పలువురు భక్తుల నాకర్షించి నవిగను, మన సంస్కృతిని సంగీత సాహిత్య నృత్య విశేషములను అవిష్కరించినవిగను తోచుచున్నవి. ఇచ్చట (హైదరాబాదులో) రాధాకళ్యాణ కథాగాన ప్రదర్శనమును శ్రీ ఏ. ఎల్. కృష్ణమూర్తిగారు నిర్వహింపగను, తిరువనంతపురమున ఆంజనేయోత్స వమును శ్రీ రామస్వామి అయ్యంగారు శ్రీ కళ్యాణకృష్ణన్‌గారలు నిర్వహింపగను దర్శించి యానందించితిని (వీరందరును గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్యులే). అందు వారు జయదేవుని అష్టపదులతో పాటు తాళ్ళపాకవారి కీర్తలములను కూడ నాలపించినారు. భజన గోష్ఠులలో నిట్టి కల్యాణ కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారే ఆద్యులనియు సూచ్యర్థనిచ్చిన వారనియు నాకు తోచినది. తిరుమల తిరుపతులందు తాళ్ళపాకవారే కల్యాణోత్సవము లారంభించి నిర్వహించిన వారనుట శాసనోక్తి, కల్యాణ కథా సంబంధము గల కీర్తనములను, మంజరులను వారెన్నో రచించిరి. అన్నమయ్యగారికి తిరుమల శ్రీనివాసుడు అల్లుని వరుస– నేటి భజన గోష్ఠులందలి సీతాకల్యాణ రాధాకల్యాణ శ్రీనివాస కల్యాణాది కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారి కాలమునసే బీజావాపము జరిగినట్లు తలతును.

4. సమన్వయము

4.1. తాళ్ళపాక పద కవిత్రయమున అన్నమయ్య ఆద్యుడు. సుప్రసిద్ధుడు. అటు పిదప పెద తిరుమలయ్యదే ఆస్థానము. అతడు రెండవవాడగుటయు. సంకీర్తన భండారము నెలకొల్పి రేకులను చెక్కించియు, తండ్రిగారి తరువాత బహుళ సంకీర్తన రచన గావించిన వాడీతడే అగుటయు నందుకు హేతువులు. క్రీ. శ. 1525–45 సం॥ల నడుమ రేకులను చెక్కించునాటికిని వీరిరువురే ప్రసిద్ధులు అందుకే 'అ. చా' – 'తి. చా' సంకేతములు వారి

రేకులలో కానవచ్చినవి. చిన తిరుమలయ్య రచనలు క్రీ. శ. 1597 ప్రాంతములందు రేకుల కెక్కిన నాటికి ఈ తిరుమలాచార్యు లిరువురి రచనలను నేర్పరచి చూపుటకు "పె. తి. చా.," "చి. తి. చా." సంకేతము లేర్పడినవి చిన తిరుమలాచార్యునిది రచనా కౌశల్యమును బట్టియు, కాలమును బట్టియు తృతీయ స్థానమగును. ఇది యొక దృష్టి.

4.2. మఱియొక దృష్టి-అన్నమయ్య తర్వాత అతని కుమారుడగు పెద తిరుమలయ్యయు. మనుమడగు చిన తిరుమలయ్యయు బహుకాలము జీడించి సంకీర్తన ప్రచారము, మత ప్రచారము గావించినవారే. పెద తిరుమలయ్య (క్రీ. శ. 1454–1554) నిండుగా నూఱేళ్లు జీవించి నట్లున్నాడు. చిన తిరుమలయ్యయు (క్రీ.శ. 1488–1562) దాదాపు 75 ఏండ్లు జీవించెను. క్రీ. శ. 1553–54 ప్రాంతములందు పెద, చిన తిరుమలయ్య లిరువురును చిన కంజీవరమున కొన్ని కైంకర్యములు జరిపినట్లు తెలియుచున్నది.

4.3 కనుక తాళ్ళపాకవారిలో నానాటి తండ్రి–కుమారులిరువురు (ఏదృష్టిలోనైనను) ప్రసిద్ధి గాంచిన వారని తెలియనగును. ఒక దృష్టిలో అన్నమయ్య 'పెద్దయ్య' కుమారుడగు పెద తిరుమలయ్య 'చిన్నయ' కానోపును మఱియొక దృష్టిలో తిరుమలయ్య లిరువురిలో తండ్రి 'పెద్దయ్య' కాగా కుమారుడు 'చిన్నయ్య' కానోపు.

4.4 అందుకేనేమో సంప్రదాయమున అన్నమయ్య, చిన్నమయ్య అని వాడుక కలిగి యుండుట లభించిన రాగిరేకుల మీది మూర్తులందును ఇరువురే కానవచ్చుచున్నారు.

వీరిలో 'చిన్నయ్య' యే, 'చిన్నమయ్య' యే దీఱితులవారు పేర్కొన్న 'చిన్నయ్య' కాదగును. అనగా తిరుమలాచార్యు లిరువురిలో ఒకరు కాందగునన్నమాట. ఇప్పటి నా తలపు చిన్న తిరుమలయ్యయే 'చిన్నయ్య' అని :

5. చిన్నన్న–చిన్నయ్యలొక రగుదురా ?

పెద తిరుమలాచార్యుని కుమారు లైదుగురిలో ద్విపదకవిగా ప్రసిద్ధివడసిన చిన తిరువేంగళనాథుడు చిన్నన్న నామకుడొకడు కలడుగాని పదకర్తగా నుదహరింపబడిన 'చిన్నయ్య' అతడు కాడేమో అనిపించుచున్నది. శ్రీప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాసిరి "చిన్నన్న గాయకుడనుట కిక్కడ రాగిరేకులదుగాని గ్రంథములలోగాని యాధారములు గానరావు. చిన్నన్నకు అన్న, తండ్రి, తాత గొప్ప గాయకులుగాన యిటీవలివారు గ్రంథములనుబట్టి చిన్నన్ననే యెఱిగినవాఁ గాన వారి యోగ్యత నీతనికి చేర్చి చెప్పియుండవచ్చును. కాక యితడును గాయకుడేమో" (చూ. అ చ. పీఠిక – పుట 95)

పోతే – శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారిట్లు వ్రాసిరి "చిన్నన్న సంకీర్తన రచన చేసినాడని నేను భావించుటకు అతనివని గాయక సంప్రదాయమున నిలచి నేటికి లభించు

రెండు కృతులాధారములని వెనుక సూచించితిని. (తాళ్ళపాక పాటలు : సం. పీఠిక, పు 2) అవి ఎూళతాబ్దిలో సుబ్బరామ దీక్షితులు రచించిన సంగీత సంప్రదాయ ప్రదర్శినియం దున్నితములైనవి శ్రీ హరిపాద తీర్థమే చెడసి మందు 2 నా మొఱ్ఱాలిపవే అన్నయ్య వెంకట రమణా ఈ సందర్భమున తాళ్ళపాకవారి పదములు మరి రెండు నా దృష్టికందినవి. కర్త నిర్దేశములేదు చెన్నపురి వీణ రామానుజయ్య అను పండితుడు 1912వ సంవత్సరమున రచించిన మద్రాసులో ప్రకటించిన సంగీత సర్వార్థసార సంగ్రహమునందు ఇవి కలవు. ఆ పుస్తక మిపుడు దుర్లభము గనుక ఆ పాటలు నశించి పోకుండుటకై యుద్ధరించుచున్నాను యథామూలముగ.

1. గౌళ పంతురాగం అటచావుతాళం తాళ్ళపాకవారి పదము, "ఏ రీతి బొంకేవురా నాసామి.....వేణుగిరాయా ! రారా ఏటికి సిగ్గులు నా సామి....."

2. కేదారగౌళ రాగము, ఝంపె తాళము
"భామ శృంగారించు భావమే యందము
కాముని రతిపాట కాంత కీలాగు ;
పూవొకటి వికసించె పున్నమ చంద్రునివలె
పూమీద మరిరెండు పూలు బూసె
రెండు పూవుల నడుమ పూసె నొక పువ్వు
పూవుకింద ముప్పదిరెండు పూ మొగ్గలె త్తె"

3. 'ఎటువంటి రాజీక మే చెలియ నేడు
కటకటా యెంతైన కంటిరా మీరు.....

(ఈకృతులలో మొదటిది తాళ్ళపాక వారిది కాదేమో ! వేంకటేశ ముద్ర దానికి లేదు. వేణుగిని లయుని పేరున్నది. మరి తాళ్లపాక వారి పాటలలో గౌళపంతురాగము కానరాదు. తక్కినవి రెండు తాళ్లపాక వారివి కావచ్చును)

6. సమాధానము

తాళ్లపాకవారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములును శిలా కుడ్య చిత్రములును సాక్ష్యమిచ్చుచున్నవి. కాని ద్విపదకవిగా ప్రసిద్ధుడగు 'చిన్నన్న' పదములు చెప్పెననుటకు తిరుపతిలో ఆధారము లేవు. ఇక దీక్షితులవారు పేర్కొనిన 'చిన్నయ్య' విషయమందుమా– అది 'చిన్నన్న'కు గాక చిన తిరుమలాచార్యునికే అన్వయించునని నేనివుడు తలంచుచున్నాను

6.1. చిన తిరుమలయ్యయే 'చిన్నయ్య' అనుటకు హేతువులు 1. 2. 4. 4., లలో పేర్కొన్నవే.

8.2. చిన తిరుమలయ్య మంగళగిరిలో సంకీర్తన 'అరుళప్పాడు'న కేర్పాటు చేసినాడు. గుంటూరు మండలములో నాతనికి సంబంధముండినది. ద్రవిడ దేశమునకు వలన వెళ్ళిన నేటి భాగవతులు పూర్వము గుంటూరు సీమకు చెందినవారే. (1.6.,)

కనుక గాయక సంప్రదాయమున చిన్నయ్య పేర నిలిచిన రెండు కీర్తనములును చిన తిరుమలయ్యవే కాదగునని నా తలంపు. అయితే నేడు లభించిన చిన తిరుమలాచార్యుని కీర్తనల (16వ సంపుటము)లో ఈ రెండు పాటలును కానరావు పోతే 'శ్రీహరి పాదతీర్థమే' అను కీర్తనము అన్నమయ్య రచనగా అ.చ. పీఠిక (పు. 84) యందుదాహృతము. పద కవిత్రయము వారి రచనలు పరస్పరము తారుమారుగా రేకులందే కానవచ్చుట మన మెరిగిన విషయమే. కనుక ఆ రెండు కీర్తనలును 16 సంపుటము 'చి.తి' కీర్తనలందు కానరానంత మాత్రమున అవి అతనివి కావని తలవనవసరములేదు.

8.3. 'శ్రీహరి పాద తీర్థమే చెడనిమందు' అను కీర్తనను బోలినదే మాళవి రాగమున "నూరవద్దు తాగవద్దు నోరు చేదుగావద్దు చేరువ నొకచోట సంజీవి వున్నదిదివో" (16-1-54) చిన తిరుమలాచార్యుని కీర్తనము గలదు.

8.4. ఇక గాయక సంప్రదాయమున నిలిచినవియు శ్రీ శర్మగారుదహరించినవియునగు కీర్తనలు రెండు కర్త నిర్దేశములేకున్నను చిన తిరుమలయ్య రచనలే అనిపించును. ఏలన రామాయణ భారత భాగవత కథా విషయముల నుపమించి సంకీర్తనలు రచించుటయు, సమస్యా పదములను. పొడుపు కథలను పొడుచుటయు చిన తిరుమలాచార్యుని రచనలలో గానవచ్చు నంశములే (చూ. 16-1-1, 29, 43)

'కానీలేరా పొడుపుగతలు పొడవమని
ఆనవెట్టి నన్నేల అడ్డగించేవు
పూని నాకతలు నీకు బొందుగా దెలియకుంటే
పాని పట్టి నీవె నా బంట వయ్యేవా' (16-2-88)
చూ, మఱియు (16-2-11)

'భామ శృంగారించు' కీర్తనము కూడ నిట్టిదే. క్షేత్రజ్ఞులిట్టివి కొన్ని తర్వాతి కాలమున రచించినారు.

'ఎటువంటి రాజీకమే' అను కీర్తనము నేను 1958లో కాపి చేయించి తెచ్చుకొన్న తంజావూరు తాళపత్రప్రతిలో నానా విధ పదములు (వేంకటేశ్వర పదములు) అను గ్రంథమున తాళ్ళపాకవారి రచనగా కలదు. కాని అది శ్రీరాగము జంపె తాళమున గలదు.

6.5. అన్నమయ్యగారి శృంగార కీర్తనమునందలి శృంగారమునను గూర్చిన చర్చ సమకాలమున జరిగినదనుటకు సాంప్రదాయిక చారిత్రకాధారములు సంవందించుచున్నవి.

7. చర్చా సారము

7.1. తాళ్ళపాకం చిన్నయ్య-చిన తిరుమలాచార్యుడే.

7.2. అతడే ఉత్సవ పద్ధతికి జీవము పోసి భజన పద్ధతికి మూలపురుషుడై నాడు.

7.3. మంగళగిరిలో సంకీర్తన అరుళప్పాడునకు ఏర్పాటుచేసి కీర్తనల ప్రచారమునకు పాటుపడిన వాడితడే.

7.4. మంగాపురమున కల్యాణ వేంకటేశ్వరాలయమున జీర్ణోద్ధారణము గావించియు తాతగారి (అన్నమయ్య) విగ్రహమునచట ప్రతిష్ఠించియు జయంతులీత్సవములను కల్యాణోత్సవములను పర్యవేక్షించి వానికి ప్రచారము గల్పించియు స్వరసహితమైన సంకీర్తన శిలా ఫలకములను చెక్కించియు, సంకీర్తన లక్షణము నాంధ్రీకరించియు ఘనత వహించిన చిన తిరుమలాచార్యుడే గాయక సంప్రదాయమున చిరకీర్తి నార్జించుకొన్న 'తాళ్ళపాక చిన్నయ్య'

7.5. తండ్రి తాతలు పోషించిన సమన్వయ మార్గమునే చిన తిరుమలాచార్యుడును పోషించెను. తాళ్ళపాక వారి దృక్పథము సమన్వయ సామరస్య మార్గముల ననుగమించినది.

* * *

బ్రదుకును పసిడి వీణగా పలికించిన విమల గాంధర్వము నాటి ఆ తాళ్ళపాక కవి శేఖరులది. దానిని భద్రపరచిన యోర్మి తిరుమల తిరుపతి దేవస్థానము వారిది. శిలా కుడ్యము లందును తామ్ర ఫలకమందును దాగి మూగవోయి యుండిన దాని యాకృతిని విస్పష్టముగా కనుల గట్టించి లయకు దెచ్చిన నేర్మి వేటూరి వారిది. ఎడద కరగించి శ్రుతికింపు గూర్చిన పేర్మి రాళ్ళపల్లి వారిది. అంతటను భాసించుచున్న కూర్మి ఆ శ్రీనివాసునిది. నేటి కీరితి శ్రీ వేంకటేశ్వర వరప్రసాద లబ్ధమైన ప్రతిభా విశేషముతో నిట్లు స్వరపూజ కుద్యమించిన కీరితి మంచాళ వారిది. స్వీకరింతము గాక !

'శ్రీనివాస్'
6/2 RT (New Vijayanagar Colony)
Hyderabad–500457

విధేయుడు
వేటూరి ఆనందమూర్తి
ఎం. ఎ. పి. హెచ్. డి.
రీడర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయము.
హైదరాబాద్.

వాగ్గేయకారులలో అన్నమాచార్యుని స్థానము

తెలుగులో పద్యకవిత్వమునకు నన్నయభట్టారకుడు ఆద్యుడుగా ప్రశస్తిపొందినట్లే పదకవితకును, దానిగానమునకును ఆద్యుడుగా ప్రవర్తిల్లిన అన్నమాచార్యులకు పదకవితా పితామహుడనే ప్రశస్తి లభించినది.

నన్నయభట్టారకునికి ముందు తెలుగులో పద్యకవిత లేదా అని గాని, అన్నమాచార్యులకు ముందు తెలుగులో పద కవిత లేదా అనిగాని అడిగితే ప్రత్యుత్తరము (కవిసామ్రాట్టు విశ్వనాథవారిశైలిలో) ఉండినదియును లేదునుకూడ అని చెప్పవలెను. లేదంటే వారిద్దరు ఆరీతులను స్వకపోలమునుండి కల్పించి పుట్టించినారా అనీ, ఉన్నదంటే, ముందే ఉండినప్పుడు వీరి కాద్యులనే పొగడ్డ ఏ విధముగా సమంజసమూ అనీ ప్రశ్నలు పుట్టుట సహజము. ఈ రెండు పద్ధతుల కవితలయందును ఈ యిద్దరి ఆచార్యత్వసిద్ధికి తోడ్పడిన చారిత్రక సామాజిక సాంస్కృతిక పరిస్థితులలో చాల సామ్యమున్నది. ఈ రెండు పద్ధతులకును నడుమ తమలో తమకు చాల ప్రసిద్ధమైన వైరభావమూ, పద్యకవులకును పద్యకవితాభిమానులకును పద కవితపై కొంత ఈసడింపును కూడ సామాజిక పరిణామముతో సంభవించినవేను. ఈ పరిణామములో భాషాసాహిత్య పరిణామ పరిశీలకుల పౌర్వాపర్యవిచక్షణలో ఏ భాషలోనైనా పదకవితయే ముందు పుట్టుననియు, పద్యకవిత దానికి తరువాతి తోబుట్టువనియు సిద్ధాంతీకరించిన వాస్తవము.

పదకవిత రాగముతో కూడినపాట. ఇందులో మొదటి దళలో చాలభాషలలో రాగాన్వితమైన గద్యమే తొలిపాట. తల్లి బిడ్డని ముద్దాడేటప్పుడు.

నా బంగారు కొండేడీ
నా వరాల చేరేడీ
నా మొహిరీల దండేడీ
నా పచ్చపూసల కుచ్చేడీ
నా అప్పుడుగాచిన వెన్నేదీ—ఇత్యాదిగా ముద్దులొలికే

గద్యఖండాలలో తల్లి రాగంతో కూడిన పాట (పదం) పుట్టుతోంది. ఇందులో లయ పాము మెలికలలాగ సాగును. అస్పష్టంగా ఆత్మీయుల కోసం శోకించేవారు, వారిగుణగణాలను వర్ణిస్తూ రాగాలుతీస్తూ, పద్యగణాలకు దొరకని గద్యఖండాలలో వాపోవడం గ్రామాలలో విని ఉంటాము. ఆ వాపోతలలోకూడా పాట (పదం) పుట్టుతోంది. ఇట్టి పదాలలోకూడా లయ అస్పష్టము రాగం ఉత్కటంగా ఉంటుంది.

పదకవితలో తొలిదళ అంతర్లీనమయిన లయతోగాని, లయ లేకుండాగాని పాడుకొనే గద్యప్రబంధం. ఇక్కడ ప్రబంధం అనే పదము తెలుగు సాహిత్య చరిత్రలోని వర్ణనలతోకూడిన పద్యకావ్యమని కాక, సంగీత శాస్త్రజ్ఞులు సంగీత చారిత్రకులు నిర్వచించు పాడుకొనుట కనువయిన సాహిత్యబంధముగా తెలిసికోవలెను. సంగీత ప్రబంధములను గూర్చి చెప్పిన లక్షణ గ్రంథములన్నీ దాదాపు సంస్కృతములోనే ఉండినవి. వాటి అన్నిటిలోను భరతుని నాట్య శాస్త్రము మొట్టమొదటిది. నాట్యశాస్త్రము ప్రధానముగా నాటకములను, (రూపకములను) రంగస్థలమును, నృత్యమును అభినయమును గురించి విపులముగా వివరించి ఒకటి రెండధ్యాయ ములు సంగీతమునుగూర్చి చెప్పినది. ప్రబంధాధ్యాయములో గద్యప్రబంధ ప్రశంస కలదు. చూర్ణము లేక గద్యము :—

"వృత్తబద్ధము కానిదియు అక్షరసంఖ్యా నియమముకాని, గురులఘు నివేశనియమము కాని లేనిదియు అర్థాపేక్షగల (రసములను అభివ్యక్తముచేసెడి) అక్షరములకూర్పు కలిగినదియును చూర్ణపద" మనబడును. అన్నమాచార్యులకు రెండువందలేండ్లకుముందు సింహాచలమున వెలసిన భక్తయోగి కృష్ణమాచార్యుడు ఈ చూర్ణపద లక్షణము ననుసరించే సింహగిరి నరహరి వచనములను సింహాచలస్వామి కంకితముగా రచించినాడు. ఈయన పాల్కురికి సోమనాథునికి సమకాలికుడు.

పదకవితలో మలిదళ లయాత్మకమై రాగబంధముతో కూడిన గేయము. ఇదికూడ పద్యకవితకంటె ముందరిదళయే! ఎందుకంటే పదకవితలోని భాషాబంధమునకు పాండిత్యమూ వ్యుత్పన్నతా ఆవశ్యకముకాదు. సామాన్య మానవుని సహజావేశమున పుట్టినది పదకవిత. సాహిత్య పరిణామములో ఛందఃపరిపక్వము, అక్షరములలెక్క గణనకువచ్చిన దళలో పద్య కవిత బయలుదేరుతుంది. ద్విపదభారతమునకు తాము వ్రాసిన పీఠికలో శ్రీ పింగళి గురుపాదు లేమన్నారో చదవండి :

"ఏ వాఙ్మయములోనైనను ఈ పదకవిత్వమే పద్యకవిత్వము కంటె ముందుపుట్టి పెరుగును. కాని ఛందోవ్యాకరణాదినియమనిష్కర్షతయు, శైలీప్రౌఢియు, ఇతివృత్తో దారతయు, విజ్ఞానాధ్యాయకతయులోనగు నితర కవితా మహాంగముల సంతరించుకొని, నాగరకమై పద్యకవిత్వము ప్రౌఢసాహిత్యమను పేర విద్వల్లోకమున స్థిరప్రతిష్ఠ సంపాదించు కొనును. పదకవిత్వము ఎంత నిసర్గమధురమయినను నిరాడంబరమయినను, ప్రౌఢవాఙ్మయమున స్థానమాసింపక, గాలిలోనేపుట్టి, గాలిలోనే సంచరించుచు పుట్టుకదార్ఢ్యమువలన కొంతకాలము సజీవమైయుండును. ఇదియే మనలో శుద్ధదేశికవిత్వ మనిపించుకొన్నశాఖ. దీనికిని సారస్వత ప్రతిష్ఠ సంపాదించి స్థిరత్వము నెలకొల్పుటకై షలు విధముల పాటుపడిన సంస్కర్తలే ద్విపద కావ్యకర్తలు.

... ... ఈ వాఙ్మయమునకు మూలపురుషుడు పాల్కురికి సోమనాథుడు. పద్యకావ్య పథము దిద్ది తీర్చుటలో నన్నయ యెట్టి ప్రథమాచార్యుడో ద్విపదకావ్యపథమును దిద్ది తీర్చుటలో సోమనాథు డట్టి యాచార్యుడు''

భాషాసారస్వతములు - దేశియను వ్యాసమున శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు ''(సోమనాథాది) శివకవులు.....అవలంబించిన పద్ధతులు, వాసిన వాతలు పూర్వము నుండియు వచ్చుచుండిన ప్రాచీనాంధ్ర కవితారీతులను సంప్రదాయములనే కొంతవరకైన సూచించుచున్న వనక తప్పదు, ... సోమనాథుని రచనలనుబట్టి..... పురాణ కవితా మార్గమునుగాక సర్వసామాన్యమగు జానుదెనుగున దేశీయమగు ద్విపద కవితారచన ననుసరించిన వాడగుట చేతను నాతనిచే పేర్కొనబడిన కవితారీతులు కావ్యభేదములు మున్నగునవి నన్నయ్య కవితా పద్ధతికంటె ప్రాచీనములును భిన్నములునగు పురాతనాంధ్రదేశ కవితారీతులే యని మనము తలవవచ్చును.''

పాల్కురికి సోమన తన పండితారాధ్య చరిత్రమున పండితారాధ్యుడు – పంచగద్దెల' బసవగీతలు, శంకరగీతభాస్వత్పదావళి, ఆనందగీతములు మున్నగు గీత రచనలతో శివుని స్తుతించెనని వ్రాసెను పాల్కురికి సోముడే బసవేశ్వరునిమీద నాలుగైదు రకములు గద్యలను రచించెను. ఇవి ఎన్ని తాళగంధులు. అంటే కృష్ణమాచార్యుని గద్యలవలె చూర్ణములు కావన్నమాట.

పండితారాధ్యుడు వెలనాటి చోడు డనురాజు పిలుపున ఒక బౌద్ధగురువుతో వివాదమునకై రాజసభకు పోవునప్పుడతనివెంట శిష్యులూ భక్తులూ

> "పదములు తుమ్మెద పదములు ప్రభాత
> పదములు, శంకరపదముల్, నివాళి
> పదయులు, వెన్నెలపదములు, సంజ
> వర్ణన, మరిగణవర్ణన పదములు
> పాడుచు, నాడుచు" పోయిరట.

అంతేకాక, శ్రీశైలమున శివరాత్రికి మల్లికార్జున భక్తులు అరువత్తుమూవురు నాయన్మారుల (శివభక్తుల) చరితములను 'ఏలలు' వెట్టుచు పాడిరట. ఇంకను యక్షవిద్యాధరాదుల వేషములు ధరించి బహురూపముల నాడేవారు. అట్టి పాటలతో కూడిన ఆటలే యక్షగానములైనవి. "ఇందలి (యక్షగానములందలి) దేశీయచ్ఛందో రచనా భేదము లనేకము లిప్పటికిని పామర జనులు, ముసలమ్మలు పాడుకొను పాటలలో నిలిచియుండుటచే నివి ప్రాఙ్నన్నపార్య యుగము నుండియు మనకు సంక్రమించిన దేశీయాంధ్ర కవితావైభవమే యని గ్రహింపవలసియున్నది. ఈ పదములు, పాటలు, గీతములు, మొదలగునవే ఆంధ్రభాషాసారస్వత మహావృక్షమునకు తల్లి వేళ్ళు!''

[కోరాడ]

అంతేకాక సోమనాథుడు కోలాటపు పాటలు, చాగుభళాలు, చప్పట్లుపెట్టి గునిసియాడు గొబ్బిపాటలు, 'జోసరచు' నప్పుడు పాడు జోలపాటలు ఇటువంటి పాటలను, వీధినాటకములు, బహురూపములు మున్నగు ఆటపాటలను వర్ణించడమే కాక సోమన తన కాలమునాటి ఆంధ్రదేశమున ప్రవర్తిల్లిన సంగీత శాస్త్రమునకు సంబంధించిన రాగములు శ్రుతులు, తాయములు, సాళగతాళగతులు, అళతులు మున్నగు దేశిసంగీత రీతులను వివరించినాడు.

సోమనాథున కింపుక పూర్వుడైన నన్నిచోడుడు వేర్కొన్న దేశిగేయాలలో అంకమాలికలు, గౌడుగీతములు, దంపుడుపాటలు, ఊయలపాటలు, అళతులు ముఖ్యమైనవి.

దేశి కవితా మార్గదర్శులైన సోమనాథ నన్నెచోడుల నాటి దేశీయ గేయసంపదను స్మరించిన వెనుక ఆదికవియై చాళుక్య చక్రవర్తి యానతి చొప్పున ఆంధ్రావళి మోదముం బొరయ భారతామ్నాయమును మన కందించిన నన్నయ భట్టారకునకు ఈ దేశీయగేయ భాండారముపై ఎట్టి యాదరముండెనో తెలిసికొనుట అప్రస్తుతముకాదు. నన్నయకు ముందు చాళుక్యరాజుల శాసనములలో లభించిన సాహిత్యమునుబట్టి ౮వ శతాబ్ద శాసనమున ద్విపదయు, తరువోజయు, ఆరవశతాబ్ద శాసనమున ద్విరదగతిరగడ, ౯వ శతాబ్దమున సీసపద్యము, ఆ వెంటనే యుద్ధమల్లుని శాసనమున మధ్యాక్కర – ఇవియన్నీ జాతీయములైన దేశి తెలుగు గేయచ్ఛందములే అని స్పష్టపడినది. నన్నయ భట్టారకుడు తనకాలమున రాజాస్థానము లందును పండిత పరిషత్తులందును గల సంస్కృత భాషాప్రాభవమును బట్టి తన భారతాంధ్రీ కరణమున గల సంస్కృత వృత్తములను శార్దూల మత్తేభ చంపకోత్పల మాలాదికములను తెలుగు పద్యములుగా అవతరింపజేసియు, సీసములను, తేటగీతి, అటవెలదులను, తరువోజలను అక్కరలను కందములను సందర్భానుసారముగా సంస్కృతచ్ఛందో రూపాలతోపాటు పడుగు పేకగా ప్రయోగించినాడు. ఈ తెలుగు దేశిచ్ఛందములన్నీ కూడా గేయములుగా పాడదగినవే అవిన్నీ, వాటికి నన్నయ భట్టారకుడు పద్యగౌరవమునిచ్చి పండిత పరిషత్తులలో వాటికి స్థానము కల్పించి వాటి గేయత్వములోని సహజ లయను కొంతవరకు పరిమితము చేసినాడు. కర్ణాటకదేశమున నేటికిని సాగుచుండు గమక సంప్రదాయ కావ్యగానములు. మన దేశములోని పౌరాణిక సంప్రదాయకావ్య గానములు ఆనాటినుండి అనూచానముగా వస్తూండినవే కావడంచేత తెలుగు పద్యమునకు రాగయుక్తముగా పాడే సంప్రదాయం ఏర్పడింది. అయితే చాళుక్య రాజసభలో మంత్రి పురోహిత పండిత పౌరాణికులతోపాటు ప్రథమ పంక్తిలోగాక, వైణికగాయకులకు నర్తకులకు వంది మాగధులతో పాటును నటవిటాదులతోపాటును ఐదారుశ్రేణుల కవతలనే గౌరవస్థానము. పద్యకవితతో పోల్చినపుడు గేయకవిత గౌరవం కూడా ఆనాడు అంతమాత్రమే. ఈ విషయము నేనొక సభలో చెప్పినపుడు శ్రోతలలోనుండి ఆరుద్రగారు రాజరాజనరేంద్రుడు చెల్లవ్వ అనే గాయక నర్తకీ మణిని గౌరవించి యిచ్చిన దానశాసన మున్నట్లు చెప్పినారు. అయినా ఆమెకు నన్నయాదులతో ముందరి ఏక పంక్తి లేదనీ, నన్నయాదులను దర్శించినప్పటి మడి వేషముతో కాక రాజామెను వేసుశృంగారవేషముతో కలిసికొనియుండుననీ చెప్పినాను.

కాకతీయుల పాలనాకాలంలోను, రెడ్డిరాజుల పాలనాకాలంలోను ద్విపదకావ్యముల రూపమున దేశికవితోద్యమముతోపాటు దేశి సంగీత నృత్యరీతుల పునరుజ్జీవమునకు దోహదము జరిగినది. జాయపసేనాని గణపతిదేవుని కొలువులో గజసైన్యాధ్యక్షుడయ్యు నృత్తరత్నావళి, గీత రత్నావళి గ్రంథాలను సంస్కృతములో వ్రాసినను వానిలో దేశినృత్య సంగీతములకే విపులముగ లక్షణము చెప్పినాడు. ఆ తరువాత రెడ్డిరాజులలో కుమారగిరి, పెదకోమటి వేముడు, వెలమరాజులలో సర్వజ్ఞ సింగమనీడు ఆ దోహదమును తమలక్షణ గ్రంథములద్వారాను, భరత, శార్ఙదేవుల ప్రాచీన లక్షణ గ్రంథాలకు వ్యాఖ్యానములద్వారాను ఆతోధికము చేసినారు.

క్రీ.శ॥ 5, 6 శతాబ్దులవరకు రాజాదరము, ప్రజాదరమునుపొందిన జైనబౌద్ధములు, కొన్ని నైతిక దౌర్బల్యములకు లోనయి అచార్యత్రయము (శంకర రామానుజ మధ్వాచార్యులు) వల్లభాచార్యులు మున్నగువారివల్ల శైవవైష్ణవ (ద్వైతాద్వైత) ప్రాదుర్భావరూపేణ వైదికోపనిషద్రూపమైన సనాతనధర్మము తిరిగి పాదుకొన సారంభించినది. ప్రాచీన దేవాలయముల పునరుద్ధరణము, నూతన దేవాలయ నిర్మాణములు కొనసాగినవి. రాజపోషణము, ప్రజల భక్తి శ్రద్ధలను చూరకొన్న ప్రసిద్ధక్షేత్రములలో శ్రీశైలము, దక్షారామము మున్నగు పంచారామ శైవక్షేత్రములు, తిరుపతి, మంగళగిరి, అహోబిలము, సింహాచలము, శ్రీకూర్మము మున్నగు వైష్ణవక్షేత్రములు శివ విష్ణు భక్తితత్వసిద్ధాంతముల ప్రచారమునకు పట్టుగొమ్మలయినవి.

ఈ యుగములో భారతదేశమును ముంచెత్తిన భక్తిప్రవాహపు మొదటితళ్లు ద్రావిడ దేశమందలి ఆళ్వారులను వైష్ణవభక్తులయు, నాయన్మారులను శివభక్తులయు భక్తిగీతములద్వారా ప్రసరించినది. మద్రాసులోని మైలాపురమునందు కపాలీశ్వరుని కోవెలలో ఏటేటా జరుగు ఆరవత్తుమూవరతిరుణాళ్లు పాల్కురికి సోమన బసవపురాణమున చెప్పిన అరువదిమూవురు శివ భక్తులను గూర్చినదే. నమ్మాళ్వార్, పెరియాళ్వార్, తొండరడిప్పొడియాళ్వారు గోదాదేవి లేక ఆండాళ్ అను పన్నిద్దరాళ్వారుల వైష్ణవభక్తి ప్రవాహము రామానుజాచార్యుల చక్రాంకిత దిగ్విజయ యాత్రతోసహా మన ఆంధ్రదేశమునకూడ ముంచెత్తినది. సింహగిరి నరహరి వచనములను పాడిన కృష్ణమాచార్యులు యతిరాజ రామానుజులకు ఇంచుమించు సమకాలికుడైన లేదా ఆప్రభావమునకు ఒకటి ఇమ్మా రెండ్ల లోపున లోనయిన వాడిని సూచించు ఐతిహ్యము లుండినవి. ఆచార్యత్రయము తమ భక్తితత్త్వ ప్రచారమును ప్రధానముగా తమ సంస్కృత రచనల ద్వారాను, పైగా ద్రావిడప్రబంధముల (నాలాయిరం) ద్వారాను సాగించిరి.

పశ్చిమ చాళుక్యరాజులలో సోమేశ్వరుడు మున్నగువారు రాజకుమారుల విద్యా పరిణతికొరకు వ్రాసిన సంస్కృతగ్రంథాలలో, ఏలలు, ధవళములు, చర్చరులు (జాజరులు) చిందులు, ఏకతాళసుబు, కరభలీలలు మొదలగు దేశిరచనలను గూర్చి చెప్పినారు. అయితే వీర మాహేశ్వరులయిన బసవేశ్వరుడు, అక్కమహాదేవి, లోకసంగ్రహమునకు చెప్పినవి, భక్తి పారవశ్యముతో భగవంతునియెడల సతిపతిభావముతో చెప్పినవి అయిన వచనములు శైవ ప్రచారముతోపాటు ఆంధ్రదేశభక్తకవులనుగూడ ప్రభావితము చేసినవి కన్నడ గేయకారులలో

శివగేయ తత్పరుడైన నిజగుణ శివయోగి, మధ్వయోగియైన శ్రీపాదరాయలు మన అన్నమాచార్యులకు కించిత్పూర్వులు.

రాధాకృష్ణ ప్రేమతత్త్వమును సంగీత నృత్యముల కవలంబనీయమైన సంపూర్ణ గేయకావ్యముగా రచించి, పూరీజగన్నాథ దేవాలయము, శ్రీకూర్మవిష్ణ్వాలయములు కేంద్రములుగా ఉత్కల వంగ మిథిలదేశములనేకాక, దక్షిణమున ఆంధ్రమునుండి కేరళరాజ్యము వరకు ప్రభావితము చేసిన భక్తయోగి, నాయికానాయక భావవిచారానుభవముల అతిరమ్యచిత్రణకు అత్యంత ప్రామాణికుడుగా అలంకారికులచే మెప్పుగొన్న సంస్కృతకవి జయదేవుడు నన్నయ భట్టారకునకు ఇంచుమించు సమకాలికుడు. భాగవతపురాణమందలి కృష్ణగోపీ ప్రణయతత్త్వ ప్రచారము రామానుజాచార్యులతోగాని, కొంచమటో ఇటొగాని, తొలుత ఆంధ్రదేశీయుడే అయిన వల్లభాచార్యునిద్వారా ఉత్తరభారత దేశమును ప్రభావితముచేసి, మధుర, బృందావన, ద్వారకలకు పుణ్యక్షేత్రములుగా ప్రాముఖ్యమిచ్చినది. ప్రజభాషలో (హిందీ) కృష్ణభక్తి యాలంబనముగా కొన్నివందల కీర్తనములు రచించి, తన గేయములను గానము చేయునపుడు బాలకృష్ణుని దివ్యసుందర విగ్రహముల నర్తించుచుండినట్లు ప్రసిద్ధిని పొందిన మహాభక్తుడు సూర్‌దాసునకు దీక్షనిచ్చిన గురువు వల్లభాచార్యులే ! ఈయన ప్రాయశః అన్నమాచార్యులకు అధమము ఏబది ఏండ్లు అధ్యతనుడే ! జన్మతః ఆంధ్రదేశీయుడైన వల్లభాచార్యుడు ఉత్తరాదిని అందును గుజరాతులో ఆచార్యపీఠము స్థాపించినాడు. ఈనాటికి ఈ పీఠమునకు చెందిన గురువులు తెలుగుదేశము నుండియే వధువుల నేరికొందురు. వారికి వివాహము వర్జితము కాదు. లీలాశుకుడుగాను బిల్వమంగళుడుగాను (ఆంధ్రదేశమున చింతామణి వేశ్యనుగూర్చిన నాటకములో) ప్రఖ్యాతుడైన భక్తయోగి కూడ ఉత్కల మహారాష్ట్రములను ఆంధ్ర కర్నాటకములను దక్షిణమున కేరళవరకును ఈ భక్తుడు మా దేశీయుడే అనిపించునంతటి మహిమాన్వితుడైనవాడు, ఆయన శ్లోక మొకటి :

యం శైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినో
బౌద్ధాబుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః !
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయం నో విదధాతు వాంఛితఫలం శ్రీదేవకీనందనః ॥

క్రీస్తుశకాదిలోనో కించిత్పూర్వమో ప్రతిష్ఠాపన పొంది. ద్రావిడ దేశపు తొల్యాప్పియం, సంగమకాలకవుల స్తుతులనుపొంది పొయిగైయాళ్వారుచేతను, పేయాళ్వారు చేతను హరిహరమూర్తిగను, కొందరితర భక్తులచేత ఇళంగుమరగన్‌గాను కీర్తితుడై, విశిష్టాద్వైతాచార్యుడైన రామానుజాచార్యులచేత శ్రీమహావిష్ణు ప్రతిమూర్తిగా ప్రకటితుడైన తిరుమల శ్రీనివాసు వేంకటేశ్వరుడుపై బిల్వమంగళసంస్తుతికి నాటినుండి నేటివరకును అక్షరాలా సాక్షీభూతుడు.

నారాయణసూరి అక్కమాంబలకు ఆ దేవుని వరప్రసాదమున జన్మించిన మన అన్నమయ్య కూడా తన పదునారవయేట తిరుమలను చేరుకొని స్వామికి సంకీర్తనల ద్వారా కైంకర్యముచేయ నారంభించిన తొలిదశలో చెప్పిన ఒక సంకీర్తనయందు ఇట్టి సంభావనమే కన్పించును.

ఎంతమాత్రమున నెవ్వరుదలిచిన నంతమాత్రమే నీవు
అంతరాంతరములెంచే చూడ పిండంతె నిప్పటియన్నట్లు ॥
కొలుతురు మిముపైష్ణవులు కూరిమితో విష్ణుండని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మమనుచు ॥
తలతురు మిము శైవులు తగిన భక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులాది భైరవుడనుచు ॥
సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిసెనముల మిము నానా విధులను తలపులకొలదుల భరింతురు
శ్రీ వేంకటాపతి నీవైతే చేకొనిఉన్న దైవమని
ఈవలనే నీ శరణనియెద నిదియే పరతత్వముకు ॥

అన్నమాచార్యులకు సంస్కృతాంధ్రములలో పండితుడైన తండ్రి నారాయణసూరి నుండి ఉభయభాషలలోను తగినంత వాల్లభ్యము లభించెనని ఆయన రచించిన తొలి సంకీర్తనములే చాటగలవు. సంస్కృతములోనను, ఆంధ్రములోనను కావ్యములు ధారాళముగా చెప్పగల శక్తి కూడ ఆ వరప్రసాదికి కలిగినట్లు ఆయన కర్తృత్వమున వెలువడిన శతకములు-ఇత్యాది గ్రంథములనుబట్టి స్పష్టము. ఆయన సంకీర్తన రచనములే తన జీవితక్రియాకలాపముగా స్వీకరించుటకు పనిచేసిన కారణములను ఉద్బోధకములను తెలియవలెనంచే అతడు పోడశవర్ష వర్ధమానుడగుచుండునాటి సాహిత్యసంగీత వ్యాసంగములెట్టివో పరిశీలింపదగును.

ఆ నాటికి సంగమరాజులలో ఇమ్మడి దేవరాయల ఆస్థానము సంస్కృతాంధ్ర కర్ణాటక ద్రావిడ కవిపండితులతోడను రాయబయకారులతోడను పాండిత్యస్పర్ధలతోను ప్రఖ్యాతమైయుండెను. రెడ్డిరాజుల విద్యాధికారియైన శ్రీనాథకవిరాజు కవితాపాండిత్య ప్రదర్శనముచేసి, అరుణగిరినాథడిండిమునను చాతుర్యసంస్కృత పండితునోడించి, కవిసార్వ భౌమబిరుదమును, దీనారటంకాల కనకాభిషేకమును పొందినది అన్నమయ్య పదునారేండ్ల వయసుననుండగా! అంతకు ఒక దశాబ్దము ముందు జరిగిన గాథగా చెప్పుకొనదగినది. రాయబకారుడును, శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరమునకు కళానిధియను వ్యాఖ్యానము రచించిన చతురకల్లినాథపండితుడు ఇమ్మడి దేవరాయని ఆస్థానవిద్వాంసుడే రాజసభలలో సంగీతవిద్యా ప్రదర్శనములలో రసహీనములు, రాజస్తుతులు అర్థహీనములైన తేనకపాటకములతో (తరానా తిల్లానాలవలె) కూడిన ధ్రువపదగానములలో (నేటి రాగం తానం పల్లవి వంటివి)

స్పర్ధలు జరుగుచుండెడివి. లక్షణగ్రంథములు సంస్కృతములోనే రచించిరి. వాటి లక్ష్యములు సంస్కృతభాషలో ఉండినవే గౌరవబహుమానపాత్రములు. తత్సమకాలికుడైన రావకొండ వెలమరాజు స్వరజ్ఞసింగమనీడు రసార్ణవసుధాకరమను అలంకారగ్రంథమును శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరమునకు సుధానిధియను వ్యాఖ్యానమును రత్నపాంచాలికయను నాటకమును సంస్కృతమునసే రచించెను. శ్రీనాథుడారాజు సన్మానమునుకూడ పొందినవాడు. చాటుపులలో ద్విపదకవితను ఒకచోట దూషించిన శ్రీనాథుడే రాజపోషణ కోల్పోయిన వెనుక పల్నాటి వీరచరిత ద్విపదలో వ్రాసి దేశినాయకులకు గురువైనాడు. రెడ్డిరాజులుగాని, వెలమరాజులు గాని, విజయనగరరాజులుగాని వసంతోత్సవములు జరుపుచుండినట్లు వారి కంకితములైన ప్రబంధములలో మనకు కనబడును. వాటిలో పేరణి. గొండ్లి, కోలాటము, గొబ్బి, చిందువంటి దేశినృత్యగానములు ప్రదర్శితములయ్యేవి.

దైవక్షేత్రములలో బ్రహ్మోత్సవములు, వసంతోత్సవముల వంటివి, నిత్యోత్సవములు జరుగుట ఆనాడు నిత్యకృత్యముగానుండెను.

రాజాస్థానము లాధారముగా రాజనర్తకులు, దేవాలయములనంటిపెట్టుకొని దేవదాసీ నర్తకులు అక్కడా ఇక్కడా ఆయా ఉత్సవాలలో రాజులకు, పండితులకు ఆదరపాత్రములయిన సంస్కృత రచనలతో రాజాస్థానములందును, ఊరును పేరుసులేని దేశికవుల గేయ రచనలను దేవోత్సవాలందును, జాతరలందును ప్రదర్శించేవారు. రాజాస్థానములందలి రచనలలో అందరకు అర్థముకాని సంస్కృతమో లేదా, ఏ ఇతివృత్తమును లేక రాజస్తుతి విరుదముతోకూడిన సలాము, పరాకుశబ్దములవంటి ఢేంకీ, ఝంఝండ, ప్రబంధములు ప్రదర్శించెడివారు. రాజనర్తకులను దేవదాసీలను వదలివేసి, తమ నటబృందము నిస్త్రీకముగా నుండవలెననియు, స్త్రీపాత్రములనుకూడ పురుషులే ధరింపవలెననియు నిర్దేశించి, యక్షగానముల ద్వారా శృంగార, భక్తిరసముల పోషించు ప్రదర్శనములద్వారా కృష్ణభక్తి ప్రచారము చేసిన వారిలో కూచిపూడివారి గురువైన సిద్ధేంద్రయోగియు, ఆయనకు గురువుకాని, శిష్యుడుగాని లేదా ఆయనతో అనన్యుడుగాని అయి ఉండునని నేను ఊహించిన కృష్ణలీలాతరంగిణీ సంస్కృత యక్షగానకర్త శ్రీ శివనారాయణతీర్థులూ, ఆయన దక్షిణమున తంజావూరుకు వలసపోయిన వెనుక ఆయన మార్గమునే అనుసరించి తెలుగు యక్షగానములు రచించి ప్రదర్శించుచు నేటికిని వారసులనుగన్న మేలటూరి భాగవతులును అతి ముఖ్యులని చెప్పవలెను.

అమేయమూ అపూర్వమూ అయిన సర్జనశక్తి, కళాశిల్పదృష్టి, రసభావస్పందన కలిగిన మన అన్నమయ్య తల్లి ఉగ్గుపెట్టిననాడు బాలకునిగా తను లలరించిన దేవిపాటలలోను తాళ్ళపాక, ఊరుటూరు, మండెమపల్లి మున్నగు గ్రామములలోని జాతరులలో పల్లెటూరి జనము ప్రదర్శించు బయలాటలలోను యక్షగానములలోను తాను విన్న దేశిగేయరీతులలోను ఎంతయో కొలతలేని తీపి తోచినది. ఆ తీపి అక్షరబద్ధము చేయుటకే తాను వరప్రసాదియై జన్మించినట్లు చిన్ననాడే తనకే తెలియని ఒక ఆవేశము పూనియుండును. ఆ విధముగా తాను తగ చుట్టూ

వినబడుచుండెడి రాగములలోతాళగతులలో ఆ దేశిగేయ రీతులలో పాటలను కూనిరాగములలో పాడుకొనమొదలిడినాడు. తల్లిదండ్రులును, అన్నవదినెలును తనకు బెత్తాయించిన ఇంటిపనులు పొలముపనులు ఆ కూనిరాగములకు ప్రతిబంధకములుగా ఉండేవి ఎందుకని? అవి వట్టి కూనిరాగములు కావు తమ ఇలవేలుపైన వేంకటేశ్వరునిపై (త్యాగయ్యకు వలెనే) తల్లిపూజా మందిర సన్నివేశములలోనే తనలో అంకురారోపణ జరిగిన భక్తి బీజములు నానాటికి దోహదము చెందినవి. ఒకనాడు ఇంటివారి వశువులను వదలిపెట్టి తిరుపతి కొండకు ఆయనను అశరీర శక్తివలె లాగుకొనిపోయినది. సెలయేరుగా ప్రారంభించిన సంకీర్తన రచన నదియై, మహా నదియై, వెల్లువగొని విస్తృత జలపాతముగా వర్ధిల్లినది ఆయనను సంకీర్తన పితామహునిగా చేసినది.

ఇట్టి సంకీర్తనములు కోవెల తోటలోను, రాజు కొలువులోను ఇదివరకు ఎవ్వరూ పాడలేదు. ఇవి దేశీయులైన ప్రజల మాతృభాషలోనివి. పరసలలోను, తిరునాళ్ళలోను, వినబడే పాటలలో కనబడే శిల్పలోపముగాని, భాషా దౌర్బల్యముగాని చౌకబారుతనముగాని వీనిలో లేదు. ఇవి పల్లీజనమునకును, పట్టణవాసులకునుకూడా, కోవెల తెర్థికులకూ, రాజసభాసదులకు కూడ పండితపామరుల కిరువురకును తమ సొంత కాణాచియనే భావమును కలిగించి మెప్పు పొందవలెనంచే వీటికొక లక్షణము తయారుచేయవలెను. పండితులొనని తలల నూపుటకును, తదితరులు ఆ విధమైన కళాసృష్టి ననుసరించుటకును లక్షణమును చేయవలెను. అది భరతుడు మొదలుకొని, మతంగుడు మున్నగు ఆయా యుగముల సంగీతలక్షణ కర్తలు పాట లేక పదము లేక గీతి ఏల అనుదానికి ఏ విధముగా లక్షణము చెప్పిరో అదే విధమున చెప్పవలెను. సంస్కృతమునైన, ప్రాకృతమునైన, దేశభాషనైన పదము రచింపవచ్చునని దానికి రాజాస్థానములలో సాహిత్య గౌరనమూ సంగీత సభామర్యాదా, ఆలయములలో, తిరునాళ్ళలో దైవపూజార్హతా సంకీర్తన ప్రశస్తీ అప్పుడుగాని లభింపదు - అనితోచి అన్నమాచార్యుడు సంస్కృతమున సంకీర్తన లక్షణము రచించెను. ఇప్పుడు మనకు ఈ గ్రంథము లభింపకపోయినను ఆయన మనుమడు చినతిరుమలయ్య చేసిన అంధ్రీకరణముద్వారా ఆయన చెప్పినదంతయు మనకు దొరుకుచున్నది.

సాహిత్యపరులయిన ఛందో గ్రంథకర్తలు లక్షణము చెప్పిన రగడలు, ద్విపదలు, షట్పదులువంటి దేశి ఛ్ఛందోరీతులలోని మాత్రాగణముల లెక్కలతో కూర్పుతో అన్నమయ్య గేయముల ఛందో విశిష్టతను కొలవ యత్నించి లాభములేదు. తన నాటికి ప్రచారములో నుండిన (పామరజన వ్యవహారములోని) గేయ రీతులను, సాహిత్యపరుల ఛందోరీతులను మించి పోయిసాగినది — ఆయన గేయ ఫణితుల సృష్టి. పంక్తియంతయు అక్షరములతో నిండిన రగడల కంటె - అన్నమయ్య గేయములలోని గానానుకూలతయు శబ్దగుచ్ఛముల నడుమ రాగానుకూల విశ్రాంతులు తాళములో ఉసిలో అందుకొను అందములూ అనేకము!

నాట్యశాలలో దేశివద్దతిని గానముచేసే 'మొగవరి' అను ఏకధాతు ప్రబంధమును గురించి అన్నమయ్య సంకీర్తన లక్షణమున చెప్పినాడు. పాటలో రెండు పంక్తులో నాలుగో ఎనిమిదో పంక్తుల సాహిత్యముండి, ఆ ఒక్కొక్క పంక్తినీ ఒకే రాగవరుసలో పాడే గేయం ఏకధాతు ప్రబంధం. అటులే ద్విధాతు ప్రబంధం రెండు పంక్తుల సాహిత్యంలో ఒక పంక్తిలో రాగం ఆరోహిగా సాగితే రెండో పంక్తిలో అవరోహిగా పూర్తి అవుతుంది. త్రిధాతు ప్రబంధములోని పల్లవిలోని ఒక విన్యాసముతోసాగి అనుపల్లవికి తద్భిన్నముగాను, చరణము అను మరి రెండు పంక్తుల సాహిత్యమునకు రాగవరుస ఆ రెండు విన్యాసముల కలగలుపుగాసాగి పల్లవితో తిరిగి తిరిగి ముగింప వీలుగానుండును. ధాతువులు-రాగవిన్యాస విభాగములు మూడే అయినను మాతు నిర్మాణములో చరణములుగా సాగునవి రెండు పంక్తుల విభాగములుగా గాని, నాలుగు పంక్తుల విభాగములుగాగాని సాగుట సామాన్యము.

సంకీర్తన లక్షణములో అన్నమయ్య తెలుగు దేశిగేయముల వివిధ రీతులను గూర్చి చెప్పుచు (చినతిరుమలయ్య అనువాదమున)

> "సరగున్ వృత్తము జాతియంతయు చతుష్పాదద్విపాదాకృతిన్
> వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్ణించు మానంబుతో
> దరువుల్, జక్కులరేకు, లేలలును, నిద్దంబైన గొబ్బిళ్ళు, భా
> సుర వాక్యంబులు, చందమామ పదముల్ శోభిల్లునందంబులై"

అని వ్రాసినాడు.

అంటే ఉత్సాహ, సుగంధి. మత్తకోకిల, పంచచామరము, కవిరాజ విరాజితము, క్రౌంచపదమువంటి గేయఋద్దిగల లయాత్మక సంస్కృత వృత్తములును, కందములవంటి జాతి చ్ఛందస్సులూ సంకీర్తనముల కుపయోగ్యములనియు, అవికాక దేశితెలుగు గేయరీతులలో దరువులు, జక్కులరేకులు, ఏలలూ, గొబ్బిళ్ళూ. చందమామ పదములు మున్నగువానిని యక్ష గానములలో ప్రయోగింపదగుననియు చెప్పినాడు. వీటికి రెండేసి పాదములుండవలెనని తరువాతి పద్యము చెప్పును;

> దరువు వ్యాంబు, ఆర్ధచంద్రిక పదంబు
> ఏలపాటయు గొబ్బిళ్ళు నింపులైన
> చందమామ పదంబులు జగతి పాద
> యుగళముగ బహుజన సంప్రయుక్తిబరగు!

ఆ తరువాత ఈ గేయములలో ప్రయోగింపదగిన భాషను గురించి

పురుషోక్తి సంస్కృతంబును
తరుణీవాక్యమున ప్రాకృతము నీచవధూ
పరిభాష నితరభాషలు
పరగినక్రియ నుచితభాష పదముల చెల్లున్.

సంస్కృత నాటకాలలో పురుషులకు సంస్కృతము, స్త్రీలకు ప్రాకృతము నీచస్త్రీ పాత్రాదులకు అపభ్రంశము మొదలైన ఇతర ప్రాకృతములను వాడియుండునట్లు, యక్షగానముల లోని దరువులలోను శృంగారములలోను పురుషపాత్రలకు గ్రాంథికమును, స్త్రీపాత్రలకు మృదువైన గ్రామ్యభాషను, చెంచులు, ఎరుకులు, మొదలయిన ఆటవిక పాత్రలకు వారికి సహజమైన మిశ్రితములయిన యాసభాషను వాడవలెనని భాసించెను. ఆయన పదాలలో పురుషు డెప్పుడూ శ్రీవేంకటేశ్వరుడే కనుక ఆయనకు గ్రాంథికమే వెంకన్నయినా తిమ్మన్నయినా కృష్ణుడైనా ఆయనయే. ఆయనతో సంవాదముచేసే గోపికలకు, చెంచెతలకు మిశ్రితమండలికాలు అలమేలుమంగా, లక్ష్మీమున్నగు స్వీయా, సామాన్య, పరకీయా నాయికలకు వారి వారి పాత్రలకుచితమైన యాసతోకూడిన జానుతెనుగు!

ఏలపదము లక్షణమిట్లు నిర్వచించెను :—

"నాయకాహ్వానపూర్వమై నయముగలిగి
మ్లేచ్ఛపరిభాషదగి రాగమిళితమైన
'యేలపాట' పదంబునా నిలజెలంగు
మహిత నాయకసంబుద్ధి మహితమగుచు"

ఇటీవల (మార్చి 78లో) శ్రీశ్రీనివాసులుశెట్టిగారి కూర్పుద్వారా ప్రకటితమయిన అన్నమయ్య సంకీర్తనల సంపుటిలోని ఒక ఏల :

మేడలెక్కి నిన్నుజూచి, కూడేననే యాసతోడ
వాడుదేరి ఉస్సురంటిరా (ఓ) వేంకటేశ
యాడనుంటివిందాకానురా!
పిక్కటిల్లు చన్నులపై, చొక్కపు నీ వుంగరము
గక్కననేనద్దుకోలేదురా, (ఓ) వేంకటేశ
లక్కవలె ముద్రలంటెరా!

ఈ నెరిగిన యాలపాటలందచ్చుగా నిదే చందము. నాయక సంబోధనమునకు 'ఓ' చేర్చినా పాటకు అందమే.

అన్నమయ్యకాని, ఆయన కుమారుడు పెదతిరుమలయ్యకాని, మనుమడు చిన తిరుమలయ్యకాని శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములతోపాటు ఇతర గ్రంథములు కూడా—పద్యకావ్యములను ద్విపదకావ్యములను రచించిరి. వీరి అధ్యాత్మపదములకు వైరాగ్య పదములను వ్యవహారముండినను వీరు జీవితమునుండి 'వొయిదొలగిపొయ్యే' వైరాగ్యమునూ సన్యాసమును స్వీకరింపలేదు. బోధింపనూలేదు. వీరి శృంగార సంకీర్తనములు కేవలూహాజనిత ములుగాగాని, అలంకారసూత్రలక్ష్యప్రాయములు మాత్రముగాగాని తీసికొనరాదు. అన్నమా చార్యునే తీసుకొని పరిశీలింతము. ఆయనకు పదునారేండ్లు దాటిన వెంటనే భక్తిలోను సంకీర్తన పరతలోను నితడే తోవపట్టిపోవునో అను భయముచేతనో యేమో అక్కలమ్మ, తిరుమలమ్మ అను ఇద్దరక్కచెల్లెండ్ర నొకేసారి పెండ్లిచేసి అయనను తోడ్తొనే దక్షిణనాయకుని చేసి వైచినారు తన తలిదండ్రులు, ఆయన సంకీర్తనపరత మొక్కనోలేదు. ఇతోధికదోహదమే జరిగినది. అధ్యాత్మ సంకీర్తనములకంటే శృంగార సంకీర్తనములే యిసుమిక్కిలిగా ఆయన రచించుట కిది కారణము కాదనడానికి వీలుకనిపించదు. నరపతిస్తుతి తాను చేయుటయందు పరాఙ్ముడేకాని అయన తన సంకీర్తనములయెడలను, (శ్రీ) వేంకటేశ్వరభక్తి ప్రచారము నెడలను భక్తిగౌరవములతో తన్ను గురువుగా కొలచిన సందర్భమున నరపతులస్తుతి తాను కైకొనుటయందు పరాఙ్ముఖుడు కాలేదనుటకు మొదట టంగుటూరు పాకుడయిన సాళ్వ నరసింగరాయని గౌరవమునకు పాత్రుడయి, ఆయన భక్తిగౌరవములు పొందుటయే తారుకాణ! ఆ తరువాత పెనుగొండ పాలకుడయిన (శ్రీ) నరసింగరాయలన్నమాచార్యులకు రాజగురుపీఠమే ఇచ్చుటయు, తన్ను నాయకునిగా చేసి కీర్తన రచింపుమనగా నాయన తిరస్కరించుటయు, శృంఖలాబద్ధుడగుటయు, కారాగారమున అన్నమయ్యగారి సంకీర్తన మహిమచేతనే (సంకెలబెట్టినవేళ) ఆయన శృంఖలా విముక్తుడగుటయు ఈ గాథ అతయు ఆయన చరిత్రమున ప్రసిద్ధమయినదే కదా! సరే! రాజుకోలు వాయనకు స్వాధీనము. తానున్నచోటను, తిరిగిన క్షేత్రములందును దేవళముల కొలువులన్నియును ఆయన సంకీర్తనములకు పరవళములే కదా! ఆనాడు రాజనర్తకులకేమి, దేవదాసినులకేమి కొదువలేదే! ఆయన శృంగారసంకీర్తనలకు, సంవాదగీతులకు, ఉత్సవ సంప్రదాయకీర్తనలకు, నిత్యసంకీర్తన సేవలకు, ప్రభాతసేవనుంచి ఏకాంతసేవ వరకు వారి పదములకు సాభినయముగా నర్తనముసేయని శిష్యురాండ్రెవరైనా మిగిలియుందురా అని తోచును. తామరాకుపై నీటిబిందువులై జీవితము నంటిపెట్టుకొని యుండుటలోని ఆయన వైరాగ్యతత్త్వము కాని అధ్యాత్మతత్త్వము కాని ఇదియే! తలిదండ్రుల శృంగారమును వర్ణింతురాయని ఏ లక్ష్మీభక్తుడో విమర్శించిన విమర్శించు గాక! కాళిదాసమహాకవి నాటినుండి ఏ కవిగాని, ఏ శిల్పిగాని, ఏ కళాజీవిగాని, భారతీయుడైనగాని సనాతన శిల్పసంప్రదాయమిదే కదా. దేవాలయ శిల్పముల మాట ఏమి? భారతీయ సనాతన శిల్ప కళాసాహిత్యప్రమాణిక సంప్రదాయముల ననుసరించి అశ్లీలదుశ్శీలముల నంటని హద్దు ఇదీ అని మా సిద్ధాంతము. (This is what I call the limit of ancient Indian Permissiveness in art and literature).

గార్లపాటి లక్ష్మన్నగారి యాగంటివారి పేలలనే యాగంటీశ్వరపదములు అన్నమయ్య పదములకు పూర్వపువని శ్రీపాదగోపాలకృష్ణమూర్తిగారును, శ్రీ యల్లంపల్లి శరభయ్యగారును అభిప్రాయపడినారు గాని, భాషాబంధమునుబట్టి అవి సమకాలికములో ఇటీవలివో కావలెనని మా ఆంధ్రవాగ్గేయకార చరిత్రమున మేము చెప్పిన దానినే సమర్థించి, శ్రీ వేటూరి ఆనంద మూర్తిగారు ఒక కన్నడ గ్రంథమున నీ యిరువురు సమకాలికులయినట్లును, శివవైష్ణవ పారమ్యమునుగూర్చి వివాదమునకు ఢీకొనినట్లును, అందు లక్ష్మీభక్తుడే (స్వర్ణకారుడైన లక్ష్మయగారే) శివపారమ్యమును స్థాపించినట్లును ఒక శైవగ్రంథమున వ్రాసియున్నట్లు తమ పరిశీలన గ్రంథము ద్వితీయ సంపుటిలో చెప్పినారు. ఈ విధముగ ఏకపక్షనిర్ణయ మెప్పుడును పక్షపాతరహితము కాదు. చివరికి ఆ పాటలను ఈ పాటలను పరిశీలించి చేసిన మా నిర్ణయమునే మా సోదరులు అసందులు సమర్థించినారు.

ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితామార్గదర్శి, తమ తరువాతి సంగీతసాహిత్యపరులకు నాలుగుత్రోవలు దిద్దినట్లు మేము మా వ్యాసములలో పలుసార్లు చెప్పినాము. ఈయన శృంగార కీర్తనపద్ధ్కి త్రేతయాది పదకర్తలకు మార్గమును చదునుచేసినాడు ఈయన అధ్యాత్మ సంకీర్తన ధోరణి అధ్యాత్మరామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాస సంకీర్తనలకు, దేశములోని అసంఖ్యాకములైన దేవాలయ మూలవిరాట్టులకు నిత్యకైంకర్యమునకు గాను సంకీర్తన రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన దారిచూపిన వెనుకనే. కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు, తంజావూరి కవులు వీధినాటకమాత్రముగా ప్రదర్శితమగుచుండిన యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు స్వీకరించి రచింపనారభించిరి. నాలుగవదారి లక్షణగ్రంథరచనము స్వరమేళకళానిధికర్త రామామాత్యులూ. సంగీతసుధ రచించిన గోవింద దీక్షితులూ చతుర్దండిప్రకాశికా నిర్మాత వేంకటమఖి వీరెవ్వరూ ఆ దారిని స్మరింపలేదు. ఆయన వేంకటేశ్వరుడే నాయకుడుగా స్వామికే అంకితముగా కూర్చిన రచనలలో ఎన్నివిధముల ఇతివృత్తములు ? అలంకారశాస్త్రములో చెప్పిన నాయికానాయక భేదములన్నియు కలిపినా ఈయన చూపినన్ని నాయికానాయక భేదములను, అవస్థాభేదములను పూర్తిగా కల్పించలేనా ?

స్త్రీపాత్రములు పాడుకొనేవి, పురుష పాత్రములు పాడుకొనేవి, సంవాదగీతలు, శిశులీలాపదాలు (బాలకృష్ణలీలలు) స్వామివారి వేరు వేరు దైనందిన సేవకులకు బ్రహ్మోత్సవ గరుడోత్సవాదులకు, ఉత్సవానంతరం, విచ్చేసినవేల్పులకు వీడ్కొలుపులు, ఎన్నో త్యాగరాజీయ కీర్తనలు. లౌకిక వ్యవహార చర్చలు, రాజకీయ సాంఘిక విమర్శలు నీతి నియమాలు, పేలలు. జాజరలు. వెన్నెలపదాలు, లాలిపాటలు, శోభనాలు, మేలుకొలుపులు, దంపుళ్ళు, నలుగులు, కూగూగులు, చాంగుభళాలు, తందానలు, అల్లోనేరేళ్లు అత్యాదులుగా అన్నమయ్యనోట తెలుగుపాట విశ్వరూపము తాల్చినపుడు ఆయనను మహాకవి అనుటకు వితర్కమెందుకు ?

బహమనీ రాజ్యపుసుల్తానులు విజయనగర రాజులతో కయ్యములు వియ్యములు కూడ చేసిన ఘట్టములు చరిత్రలో నడచుచుండిన రోజులవి. అందొక యుద్ధమిమ్మడిదేవరాయలపై ఒక

సుల్తాను నడిపించిన కారణము కవ్వాలీ పాడే భక్తగాయక బృందమును విజయనగర చక్రవర్తి సరిగా గౌరవించక పోవడమే. అంతకు ముందు గజనీ మోరీల దండయాత్రలో ఉత్తరభారత సంగీతములో కలిగిన మార్పులు దక్షిణభారతము నేమాత్రము కదపలేదని కొందరు సంగీత చరిత్ర కారులు ఊహించుకొనుటకద్దు. అల్లావుద్దీన్ ఖల్జీసేనాని మాలిక్కాఫుర్, మహమ్మద్ బీన్ (పిచ్చి) తుగ్లక్లూ, ఆ లోపమును తీర్చి, దేవగిరి మొదలయిన దక్కను రాజ్యములను, హోయిసలులను నాశము చేసినారు. విజయనగర సామ్రాజ్యోద్భవమే ఆ తల్లినుండి తెరుకొనుట. ప్రతిష్ఠాపన యశస్సుపొందిన విద్యానాథుడు తన కాలమునాటి సంగీతమును జాతిమతవివక్షలేకుండా పరిశీలించి అప్పటికి ప్రయోగ సంగీతపద్ధతులనుబట్టియే తన సంగీతసారమను లక్షణ గ్రంథమును రచించెను. హొజ్జజ్జి యను పారశీక రాగము విద్యారణ్యులనాటినుండియు దక్షిణభారతమున ప్రచారముపొంది నట్టిది; అన్నమయ్యగారు వాడిన నూరు నూటయేబది రాగములలోను చేరినది.

పదకవితాపితామహుడైన అన్నమాచార్యులకు కర్నాటక సంగీత పితామహుడైన పురందరదాసులు సమకాలికుడును వయసులో కొంచెము పిన్నయును. వారిరువుర సమావేశమును గూర్చి మనుమడు తిరుమలాచార్యుడు తాను వ్రాసిన (తాతగారి) అన్నమాచార్య చరిత్రమున వర్ణించెను. ఈ తిరుమలాచార్యుడును, పురందరదాసును తోడ్పడగా అచ్యుత దేవరాయలు నేటి కర్నాటక సంగీత ప్రాథమికపాఠ సరళికి అంకురారోపణ చేసినట్లు సంగీత పరిణామ వేత్తలు ఊహింపవచ్చునని సోదరుడు ఆనందమూర్తి వ్రాసినారు.

మన సాహిత్య విమర్శకులు సామాన్యముగా గేయకవిని కవియనుటకే సంకోచింతురు. మహాకవియను లెక్కకిడి. రవీంద్రనాథఠాకూరు మౌలికముగా వంగభాషలో గేయకవియే. గాయకుడు కూడను. ఆయన రచనలు కొన్ని మాత్రము ఎంచి ఆంగ్లీకరించి పంపగా వాటినిబట్టి ఆయనకు నోబెల్ బహుమతియిచ్చి విశ్వకవి పదమిచ్చినారు, ఆయన నేమాత్రము తగ్గించుటకు కాదుగాని, ఆయనకంటె ఎక్కుడుగా తెలుగుదేశపు జీవితమును, తెలుగు జీవితపు ఆట పాటలను సుఖదుఃఖాదికములను తెలుగు పడుచుల ఆశలను స్వప్నములను. వలపు ఒద్దికలను తెలుగు ప్రేమికుని శృంగార వీరత్వమును కూలంకషముగా ప్రదర్శించిన వాగ్గేయకారుడైన మహాకవి మహాగేయకవి అన్నమాచార్యుడు. అన్నమాచార్యుడు నారుపోయని తెలుగు గేయక్షేత్రమున క్షేత్రయ్య పదోద్యానముగాని, త్యాగరాజ కీర్తనాబృందావనముగాని ప్రభవించెడివికావు అంటే ఎంతమాత్రము అతిశయోక్తికాదు.

మా సోదరుడు విఖ్యాత సంగీత విద్వాంసుడు కళాప్రవీణ మంచాళ జగన్నాధరావు గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఆకాశవాణి ప్రసారాలలో భక్తిరంజని, సంగీత రూపకాలు,

సంచికాకార్యక్రమాలు మొదలుకొని అనేక రకాలుగా అన్నమాచార్యులవారి ఆధ్యాత్మ, శృంగార సంకీర్తనలకు వరుస కట్టి ప్రచారంలోనికి తెచ్చిన కీర్తనలతోపాటు అప్పుడప్పుడు వెలువడుతున్న క్రొత్త సంపుటాలనుండి కొన్ని క్రొత్త కీర్తనలను ఏరి స్వరపరచి యివన్నీ యీ సంపుటిలో చేర్చి సర్వాంగ సుందరంగా అచ్చొత్తించగలగడం చేత అతడు అశేష సంగీతాభిమానుల, సంగీత విద్వాంసుల అమేయమైన కృతజ్ఞతకు పాత్రుడు కాగలుగుతున్నాడు అతనిని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

బాలాంత్రపు రజనీకాంతరావు,

9, J. O. QUARTERS
TIRUPATI

Special Officer,
SRI VENKATESWARA KALAPEETHAM
TIRUMALA TIRUPATHI DEVASTHANAM
TIRUPATHI

ప్రస్తావన

శ్రీ వేంకటేశ్వరునికి ప్రియభక్తులైన తాళ్ళపాక వారిని గురించి సుమారు 30 ఏండ్ల క్రిందట తొలిసారిగా విని, వారి రచనలలో గల విశేషములను తెలుసుకొన ప్రయత్నించితిని. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు, తాళ్ళపాక వారి రచనలను రాగిరేకుల నుండి ఉద్ధరించి గ్రంథములుగా వెలువరించుటకు పూనుకొని రనియు, ఒకటి రెండు భాగములు అచ్చైనవనియు తెలిసినది. అప్పటి నుండి దేవస్థానములవారు ప్రకటించుచున్న గ్రంథముల యందలి గీతములు అనువగు రీతిని స్వరపరచి ఆయా సందర్భములలో ఆకాశవాణి నుండి ప్రసారము చేయుచు అన్నమయ్యవారి ప్రతిభావైభవముల నర్థము చేసుకొనుటకు ప్రయత్నములు చేయుచునే యుంటిని.

తొలిసారిగా అన్నమయ్య వారిని గురించి బ్రహ్మశ్రీ పేటూరి ప్రభాకరశాస్త్రిగారు, శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు చెప్పుకొనుచున్న విశేషములను విన్న తరువాత నాలో ఒక విచిత్రమైన భావము కలిగినది నేను మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదములు సుమారు 150 వరకు అధ్యయనము చేసి యుండుటచే అన్నమయ్యవారికి కొంచెము తరువాతి వారగు క్షేత్రజ్ఞులపై అన్నమయ్య సంగీత ప్రభావము తప్పక ప్రసరించి యుండునేమో నను భావము నాకు కలిగినది.

లోకపు వ్యవహారమును గమనించినచో విదితమగుచున్న ఒక విషయము యీ భావనకు పునాది యైనది, సంగీతము శ్రవ్య విద్య. ఇప్పటికిని పాతకాలపువారు సంగీతమును చెప్పుకొంటిమనియె యనుచుందురు. గురుముఖత వేదములను వల్లెవేయు విధముగనే సంగీతమును కూడ గురుశిష్య పరంపరలోనే అధ్యయనము చేయుట పరిపాటి. మహానుభావులైన వాగ్గేయకారులు అప్పుడప్పుడు ఉద్భవించుచుండుటయు, కొత్త కొత్త రచనలు రూపొందించుటయు, వాటిని వారి శిష్యులకు చెప్పుచుండుటయు సంప్రదాయముగా మనకు తెలియుచునే యున్నది.

అట్లే క్షేత్రజ్ఞులకు ముందు దేశము నందెంతో ప్రచారములోనున్న తాళ్ళపాక వారి రచనలు క్షేత్రజ్ఞులను అభ్యసించి యుండువచ్చుననియు, వారి సంగీత సాహిత్యముల ప్రభావము వీరిపైనను ప్రసరించి యుండుననియు, భావించుటతో, ఆక్షేపణము కనబడుటలేదు. రాగ స్వరూపములు రచనల యందు సుస్పష్టముగా నుండును. వాటిని విని గమక వరికాదులను, స్వర సందర్భములను తెలుసుకొని తరువాతి వారు ఆ రాగములయందు రచనలు చెప్పుట జరుగ వలెను గదా! దీనికి ఉదాహరణలు కోకొల్లలు. తెలుసుకొన కుతూహలము గలిగిన వారి కవి యన్నియు తెలియుచునే యున్నవి.

సుమారు 800 ఏండ్లకు ముందు విద్వాంసులు సంగీతమును శాస్త్రముగా రూపొందించి, లక్షణములను స్థిరపరచి, రాగముల వ్యవస్థను తీర్చిదిద్దుటకు కొంత గట్టి ప్రయత్నమును చేసి యున్నారు దాని ఫలితమే 72 మేళకర్తల వ్యవస్థ. ఒక స్థాయి యందు గల 12 స్థూల స్వరములను పూర్వాంగ ఉత్తరాంగములుగా విడదీసి వీనికి శుద్ధ వికృతి నామములను ఏర్పరచి, మేళకర్తలను సృష్టించినారు. ఇందు ఒక పవిత్రమైన, పోకడ మాత్రము పోవలసివచ్చినది, అను విషయమును గమనించవలసియున్నది అనాటికి కృతుల వ్యవస్థ కొంత ప్రచారములో నుండి, స్థూల స్వరూపములలోనికి ఒదగని గాంధార, ధైవతములు; రిషభ, నిషాదములు వాడుక యందుండుట వలన, చతుశ్శ్రుతి రిషభమునకు శుద్ధ గాంధార స్థానము: సాధారణ గాంధారమునకు షష్ఠశ్రుతి రిషభస్థానము, అట్లే చతుశ్శ్రుతి ధైవతమునకు శుద్ధ నిషాద స్థానము, కైశికి నిషాదమునకు షష్ఠశ్రుతి ధైవతస్థానము కల్పించి, 12 స్వరములకు పదునాఱు నామములు ఏర్పరచి, మేళకర్తలను రూపొందించి యుండవచ్చునని తోచుచున్నది.

లెక్కలను కట్టి చూచుకొనుటకిది యెంతో సులభముగా కనబడుచున్న పద్ధతియే యైనను, సూక్ష్మగ్రాహ్యములగు కొన్ని స్వరముల రూపములు మాసిపోయి అట్టి స్వరములు గల రాగములు అంతరించక తప్పలేదు. పన్నెండు స్వరముల యందు నిబంధించబడిన కృతి ప్రమాణములు గల కొన్ని స్వరములు వాటి రూపములను నిలుపుకొనజాలక మేళకర్త పద్ధతిలో పాడునపుడు వినుటకు ఇంపుసొంపులు లేక, అట్టి స్వరములు గల రాగములు లుప్తము లైనవి. ప్రచార బాహుళ్యమున నిలిచిన కొన్ని రాగములు యింకను మనకు వినబడుచునే యున్నవి. ఆహిరి, ఆసావేరి, తోడి, వరాళి, సైంధవి, హుసేని మొదలగు రాగములిట్టివే! వీనిని గ్రంథముల యందు పొందుపరచిన విజ్ఞులు "ఈ రాగములను గురుముఖతః అభ్యసించి తెలుసుకొనవలెనే గాని, వ్రాసిన దానిని చూచి పాడుకొన గూడదు." అని వ్రాయుచునే యున్నారు. ఇంకను 72 మేళకర్తల పరిధిలోనికి రాని రాగములను భాషాంగములని ఒక తరగతి నేర్పరచి శాస్త్రజ్ఞులు వీటికొక స్థానము కల్పించక తప్పలేదు. ఇట్టివే భైరవి, ముఖారి, ఆనంద భైరవి, ద్విజావంతి, మంగళకైశిక, దేవగాంధారి, కాంభోజి, బిలహరి, నీలాంబరి, అఠాణా మొదలైనవి. వీనిని కూడ గురుముఖతః తెలుసుకొనక తప్పటలేదు.

మరికొన్ని రాగములు అతి చిన్న సంచార భేదములు గలిగి యుండుట వలన వాని యందు బలమైనవి నిలిచి సూక్ష్మనుగా గ్రహించి పాడుకొనవలసిన రాగములు కాలగర్భమున గలసిపోవుచున్నవి. ఇట్టివే నీలాంబరి, సామంతం. నీలాంబరి యందు కైశికినిషాదము భాషాంగ స్వరముగా వచ్చును, సామంతము నందదియే షష్ఠశ్రుతి ధైవతముగా వచ్చును గనుక సామంతము మరగునపడి నీలాంబరి మనకు మిగిలినది. అట్లే దేశాక్షి బిలహరి రాగములు కూడ. దేశాక్షి యందు కాకలి నిషాదము మాత్రమే అవరోహణమున నున్నది. బిలహరి యందు దానికి తోడు 'ద ని ద పా' అన్న కైశికి నిషాదప్రయోగము భాషాంగ రూపమును కనబరచు చున్నది గనుక బిలహరి నిలిచియున్నది, దేశాక్షి లుప్తమైపోయినది. మంగళకైశిక వంటి

మధురాతి మధురములైన రాగములెన్నియో! వాటిని 15వ మేళకర్తయగు మాయామాళవ గౌళకు సంధానించుట వలన స్వస్వరూపములను నిలుపుకొనలేక ఏష్యమగుచున్నవి. నిజమునకు తోడి మనము పాడుచున్నాము, వినుచున్నాము. బలమైన సాంప్రదాయపు పినికి యుండుట వలననే ఈ రాగమును మనము నిలుపుకొన గలిగితిమి. ఆచార్యులిచ్చిన స్వరస్థానములలో తోడి పాడినచో ఎట్లుండును? పాపము, ఇట్లే అనేక రాగముల స్వరూపములు దిష్టిబొమ్మలవలె ఆరోహణావరోహణ మాత్రములుగానే నిలిచిపోయినవి. దీనికి ఇంకొక బలవత్తరమగు కారణము గూడ కలదేమో! ఈ రాగముల యందు స్వరములు, స్వరసందర్భములు తెలుసుకొనదగు రచనాస్వరూపములు గూడ లుప్తములై పోయినవి. అది కూడ వీటి అంతర్ధానమునకు కారణము కావచ్చును.

క్షేత్రజ్ఞుల కాలము నాటికి ఎంతో చక్కటి స్వరూపములను దిద్దుకొన్న రాగములు భైరవి, శంకరాభరణము, శ్రీ, మధ్యమావతి, ఆనందభైరవి, వరాళి అఠాణా, నీలాంబరి, బిలహరి, సైంధవి, తోడి, ఆహిరి, సౌరాష్ట్ర, దేవగాంధారి, శహాన, వసంతభైరవి, హిందోళ, కాపి, అసావేరి, సావేరి, మోహన, కల్యాణి, పున్నాగవరాళి ఘంట, ధన్యాసి, కాంభోజి, నాదనామక్రియ, సురటి, కేదారగౌళ, కన్నడ, కానడ, కురంజి, నవరోజు, పతువరాళి, సారంగ, బెగడ, యదుకుల కాంభోజి, ద్విజావంతి, బౌళి, ముఖారి మంగళకైశిక, ఫరజు, వంటివి నేటికిని అదే విధముగా పాడబడుచున్నవి. వాటి వాటి స్వరూపములను పోగొట్టుకొనకుండ దినదినము నూతన రచనాలంకారములను సంతరించుకొనుచు నిలిచియున్నవి. క్షేత్రజ్ఞులు పాడిన సింధూర తిలక, ఖండె, గౌరిపంతు, సామంతం, మారువ మొదలైన కొన్ని రాగములు అచ్చటచ్చట ఉండియు లేనట్లున్నవి. ఇవిగాక మహానుభావులైన త్యాగరాజస్వామివారు పాడి, సృష్టించిన అనేక రాగములు నేడు మనకు వాడుకలోనున్నవి. వీరందరికి పూర్వులైన అన్నమయ్యవారు వాడిన రాగములలో కొన్ని నేటికిని, సుబ్బరామ దీక్షితులవారు లక్షణములను పొందుపరచి, వారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు భద్రపరచుటచే, వీని స్వరూపము లిట్లుండునని మనము తెలుసుకొనుటకు కొంత అవకాశము లభించుచున్నది. త్యాగరాజస్వామి, దీక్షితులవారు ఇట్టి వాటిలో కొన్ని రాగములయందు రచనలు వెలయించి అవి వాడుకనుండి తొలగకుండ కాపాడినారు. నిజమునకు శుద్ధవసంతము, పూర్వగౌళ మొదలగు శంకరాభరణ జన్యరాగములలో యిప్పటి లక్షణకారులు చెప్పిన విధమును పరిశీలించినచో అతి చిన్ని చాటు స్వరసంచార భేదములుతప్ప, ఇవన్నియు శంకరాభరణమువలెనే స్ఫురించుచున్నవి. ఇట్లే మాళవగౌళ జన్యములగు గుండక్రియ, సాళంగనాట, మొదలగువవి ప్రత్యేకములగు స్వరూపములు అంతగా విడమరచుకొనుటకు వలనుగాని స్థితియందున్నవి.

అన్నమయ్యవారు వాడిన తెలుగు కాంభోజి, కొండమలహరి, ద్రావిడభైరవి. దేశాళం, ఆజాలి, అమరసింధు, ముఖారిపంతు, రాయగౌళ, నారణి, శుద్ధరామక్రియ, సౌరాష్ట్ర గుజ్జరివంటి రాగముల స్వరూపములు, ఆరోహణావరోహణ మాత్రములుగానైనను గానవచ్చుట

లేదు. మోహన, కళ్యాణి, ఆనందభైరవి, హరికాంభోజి. ఖరహరప్రియ వంటిరాగములు అన్నమయ్య కాలమునందు వాడుకలో లేవా? ఉండియుండినచో వాటికి యింకేవైన పేర్లుండెడివేమో? ఇది యొక సమస్యగా నిలచియున్నది. కన్నడగౌళ, గౌళ, రీతిగౌళ, నాట, ఆరభి, లలిత, వసంత, ఫలమంజరి (పళవంజరం) హిందోళ వసంతం మొదలగు కొన్ని రాగములు ఇప్పటికినీ మనకు వాడుకయందు కనబడుచున్నవి. కాని యీ రాగములలో ప్రసిద్ధులగు వాగ్గేయకారుల రచనలు ఒకటి రెండు మాత్రమే అచ్చటచ్చట వినబడుచున్నవి, ఈ స్వరూపములు ఆనాడును ఇట్లే యున్నవా? ఇది నిర్ధారించుట సులభసాధ్యము కాదు.

ఈనాడు మనము వినుచున్న హిందోళ కొందరు చతుశ్శ్రుతి ధైవతముతోచెప్పియున్నారు. మరికొందరు శుద్ధధైవముతో చెప్పియున్నారు. సుబ్బరామ దీక్షితులవారు సంప్రదాయ ప్రదర్శిని యందు, పొందుపరచిన లక్షణములను ప్రచారములోనున్న కొన్ని రాగములు వాడుకలో మార్పులను సంతరించుకొనుచున్నవి. ఇవి యెప్పుడు, ఎట్లు, యెవరివలన జరిగినవో చెప్పుటకు ఆధారములు కానరావు. రీతిగౌళ నేడు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. దీక్షితులవారి సంప్రదాయమున ఇది 20వ మేళమగు నారీ రీతిగౌళ. ఇట్లే ఖరహరప్రియ, హరి కాంభోజి అను రాగముల ప్రపత్తి వారి సంప్రదాయమున లేనేలేదు. వీటికి పూర్వస్వరూపముల నెవ్వరును, ఎచ్చటను చెప్పకుండుటయు, త్యాగరాజస్వామివారే యీ రాగములలో అనేకము లగు రచనలు చెప్పి, వీని జన్యములుగా ఎన్నో రాగములను పాడి యుండుటచే ఈ రెండు మేళకర్తలను వారే సృష్టించినారనియు, తరువాత తరములవారు భావించవలసి వచ్చుచున్నది.

పన్నెండు స్వరముల యందు అసఖ్యాకములగు రాగములుద్భవించుటకవకాశము లెట్లున్నవో తెలియని, తెలుసుకొనలేనివారు కాదు గదా మన పూర్వులు! మనము నేడు పాడుకొనుచున్న అనేక రాగములు వారికిని తెలిసియే యుండవలెను. పేర్లు కాలక్రమమున మారిపోయి మనము గుర్తించుటకు వలనుగాకున్నదేమో! ప్రపంచము నందలి సంగీత పద్ధతులలో అతి ప్రాచీనముగా కనబడుచున్న మోహన, త్యాగ్గరాజవారి రచనలయందు కాన వచ్చుటలేదు. ఇది బహుళ ఆశ్చర్యము, అమరసింధులో ఏదైన కావచ్చునేమో! అట్లే శంకరాభరణము ఎంతో విస్తృతముగా కనబడుచున్న త్యాగ్గరాజవారి రచనలలో కళ్యాణి కనబడుటలేదు దీనికిని వేరొక పేరేదైన నుండెడిదేమో! దేశాళమను పేరు గల రాగము దొరకుటలేదు. దీనిని సైంధవిగా ఊహించి అందమైన రచన లెన్నిటినో ఎంచుకొని స్వరపరచుట జరిగినది.

ఇట్లే బౌళిరామక్రియ యనునది ఆరోహణమువందు బౌళియు, అవరోహణమునందు రామక్రియయు జతచేసి ఊహించుకొంటిని ఆహిరిబాట అను రాగమునకు తచ్చూరు సింగరాచార్యులవారు ఆరోహణావరోహణములు, జనకరాగము చెప్పియున్నారు. దానిని అట్లే గ్రహించడమైనది. తెలుగు కాంభోజియే యదుకుల కాంభోజియనియు, ద్రావిడ భైరవియే ఆనందభైరవియనియు ఊహించుటలో తప్పేమియు లేదేమో! ఇక మలహరి కొడమలహరి

అనునవి భేదములేని ఒకే స్వరూపములాయని యోచింప వలసియున్నది సోమరాగమునకు తచ్చూరువారు లక్షణములు చెప్పియున్నారు. కాని కొన్ని కీర్తనలను మాత్రము నేడు వాడుక యందున్న సామరాగమునందు స్వరపరచడమైనది.

దేశి యను రాగము నేటికిని ఉత్తరదేశమునందు ప్రచారమునందున్నది. ఈ రాగమున గల రచనలను అచ్లే స్వరపరచితిని. దేశాక్షి, సామంతము అను రాగములలోని రచనలు అచ్లే పొందుపరచితిని. ఆహిరి, సౌరాష్ట్ర, కాంభోజి, ముఖారి, నీలాంబరి మొదలగునవి నాటికీ, నేటికీ ఇంచుమించు ఒకే స్వరూపముతో నున్నట్లు నమ్ముటకు క్షేత్రజ్ఞుల వారి పదములే ఆధారములు. రచనల ఆధారముకు అంతగా కనబడక పోయినను పాడి. గుండక్రియ, మలహరి, హెజ్జజ్జి, వేళావళి, సామనరాళి, గుజ్జరి, మంగళకైశిక మొదలగు రాగముల స్వరూపమును చేతనైనంతవరకు ఊహించి అయ్యవారి రచనలను స్వరపరచితిని

అన్నమయ్య వారి అసంఖ్యాకములైన రచనల యందు కొట్టవచ్చినట్లు కనబడుచున్న ఒక విషయమును చెప్పుకొనక తప్పదు. కొన్ని రచనలు జానపద సంగీతపు పోకడలలోను, కొన్ని నేడు మనము వినుచున్న క్షేత్రజ్ఞుల పదములవలె విలంబకాలమునకు అనువైనవిగాను, కొన్ని కేవలము సుగమ, భక్తిసంగీత ఛాయలలో పాడుకొనుటకనువైనవి గాను, యింకను ఎన్నియో రచనా వైవిధ్యములతో కనబడుచున్నవి. వీని యందు ఆయా వర్గములకు సరియైన విధముగా సాహిత్యభావమునెరిగి స్వరపరచుట న్యాయమని నమ్ముచున్నాను, గనుక అచ్లే చేయుటకు ప్రయత్నించితిని. రాగిరేకులపై గల యీ రచనలకు రాగములు వారే నిర్ణయించుకొన్నారు. తాళములను మాత్రము సూచించలేదు. కనుక సాహిత్యము నందలి మాటలను లాగుడు, పీకుడు లేకుండునట్లు తాళములనూహించి అమర్చుకున్నాను. రాగములను మాత్రము యథాతథముగ ఉంచుటకే ప్రయత్నములు జరిగినవి. ఏలనగా వాగ్గేయకారులు సూచించిన రాగములయందలి స్వరసందర్భములను కొన్నిటినైనను మనము పొందగలుగుదుమేమో యనునది నా యత్నాళయే కావచ్చును.

శుద్ధదేశి, నారాయణి, బలహంస, దేవక్రియ, ఫలమంజరి, మాళవి, ఛాయానాట, మాళవశ్రీ. నాగవరాళి, హిందోళ వసంతం, భూపాల, బంగాళ, కురంజి మొదలగు రాగముల లోని రచనలు ఇప్పుడు పాడుకయందున్న రాగలక్షణములను గమనించియు, పూర్వుల గ్రంథముల యందు వారు చెప్పిన లక్షణములు పరిశీలించియు, స్వరసందర్భములనేర్పరచి, వరుసలు కట్టుటకు ప్రయత్నించితిని ఇందు భూపాలము, నారాయణి, బలహంస అనునవి సక్రమముగానైనను మనము వినుచున్నాము. దేవక్రియ అను పేరుతో దీక్షితుల వారి సంప్రదాయమున వాడుకయందున్నదియు, శుద్ధ సావేరి యని త్యాగరాజ స్వామివారి సంప్రదాయమునందున్నదియు ఒకే స్వరములు కలిగియుండుట వలన దేవక్రియను యిట్లె గ్రహించితిని. ఇదే దేవక్రియకు ఇతర ఆచార్యులు వేరుగా లక్షణములు చెప్పియున్నారు. కాని, మనకు సుమారు రెండు మూడు వందల ఏండ్ల క్రిందటి సంప్రదాయమును నిర్ధారితముగా తెలియజేసిన దీక్షితులవారి

పద్ధతిని అనుసరించి దేవక్రియను తీసుకొనుట న్యాయమేమో యని తోచినది. భూపాళమనునది బౌళి స్వరములనే పాడి కొందరు చెప్పుచున్నారు. భూపాళము తోడి జన్యము. బౌళి మాయామాళవగౌళ జన్యము. ఇట్లు పాడుటయు సంప్రదాయజ్ఞులు చేయుచున్న పనియే గనుక ఇందలి రచనలకు యిదే పద్ధతిన స్వరపరచితిని.

సుమారు 32 వేలకు పైగా రచనలు దొరికిన వని మనము వినుచున్న పాళ్ళపాకవారి రచనలు యిప్పటికే కొన్ని వేలకు పైగా గ్రంథ రూపమున కనబడుచున్నవి. ఈ మహా సముద్రమునందు నాకు దొరికినవి అతి స్వల్పములే కావచ్చును. భావనా బలముగలవారు ఇంకను తమకు దోచినన్ని గేయములను వరుసలు కట్టుకొని పాడుకొనవచ్చును గదా ! ఇచ్చట ఒక విషయము చెప్పుట భావ్యమని తోచుచున్నది. సంప్రదాయములను పరిరక్షించుకొనుచు మహానుభావుల రచనలను వాని యందే యిముడ్చుకొనుచు, మనవి యనుకొని గర్వింపదగు విషయములను, మన తరువాత తరముల వారికి అందించవలసిన గురుతర బాధ్యత మన యందే గలదు. అన్నమయ్యవారి రచనల యందు శృంగారము కొంచె మధికముగా నున్నట్లు ఈనాడు మనకు తోచవచ్చును. కనుక నేటి కాలమాన పరిస్థితులకు అనువుగా ఎవరైనను పాడుకొనుటకు, ఎట్టి సంకోచమును పడవలసిన అవసరము కలుగని విధముగా పదములను ఎంచుకొనుట జరిగినది. నేడు మూడు, నాలుగు చరణములు గల పాటలను సాధారణముగా పాడుట లేదు. అట్టి పాటలలో ఒక్క చరణమును మాత్రమే పాడుకొని ముగించుచున్నాము. కనుక యీ స్వరపరచిన రచనల యందును ఒక చరణమును పాడుకొనుటకు ఎట్టి ఇబ్బందియు ఉండదని భావించుచున్నాను.

ధ్యాత్మ సంకీర్తనలలోని అన్ని చరణములును పాడుకొనవచ్చును గదా ! శ్రోత్రజ్ఞుల వారి పదములయందలి సాహిత్యములు గమనించినచో అన్నమయ్యవారి భావ చిత్రములనేకములు యథాతథముగాను, చిన్న చిన్న మార్పులతోను మనకు కనబడుచుండుట గమనార్హము. అట్టి యెడ సంగీతపు పోకడలు మాత్రమేల యుండకూడదు ?

నేడు సంగీతమునకు పరమావధిసభ. నాడు సంగీతమునకు పరమావధి ఆలయము. నేడు సంగీతమునందు సాహిత్యమునకు గల స్థానము అతితక్కువ యనియే చెప్పుకొనవలెను. నాడు సంగీతమునకు స్థానము తక్కువ సాహిత్యమునకు విలువలు హెచ్చు. ఇట్లుండనిచో అన్ని వేల రచనలు వచ్చియుండెడివి కావేమో ! నేటి సంగీతమునందు రచనకు ప్రాధాన్యత తక్కువై, అందు సంగతులు, నెరవు, స్వరకల్పన, ఆలాపనలు చేసుకొనుట ఎక్కువగానున్నది. ఇది తప్పు కాదు ఈనాటి యభిరుచి యిది. ఆనాడు భగవంతుని యెడగల తను మనోభావములను గాని, ఆ స్వామియందు తమకుగల భక్తిని గాని వ్యక్తముచేయుచు గానము చేయుటయే ప్రధానము. నేడు శ్రోతలకు కావలసినవిధముగా ఆటపాటలను చూపి మెప్పించవలసిన బాధ్యత కళాకారులకు సంక్రమించినది. ఇందుకు కారణము, శ్రోతలు రుసుము చెల్లించి తమకు కావలసిన ఆనందమును

కొనుగోలు చేయుచున్నారు. నాడు భగవంతుని మెప్పించుటకు శాయశక్తుల భక్తుడైన కళాకారుడు ప్రయత్నించుట అతని కార్యత. అందుకుగాను అతడేరుసుమునూ ఆశించి యెరుగడు. కనుక నాటి సంగీతమును నేటి సంగీతముతో పోల్చుట భావ్యముగాదు. కాని యీనాటివారి యభిరుచులకు తగిన విధముగా కొంతయైనను మార్పులు, చేర్పులు చేసుకొని ప్రాచీనుల రచనలను ప్రచారము నందుంచుకొనుట న్యాయము. అన్నమయ్యవారి రచనలయందును అక్కడక్కడ నెరవులు, స్వరములు వేసుకొనుటకు చోట్లు దొరకకపోవు త్యాగరాజస్వామివారి రచనలు నేడు మనకు దొరికినవి సుమారు 6వ0 వరకు నున్నవి. వీటిలో మనకు యీనాటి కళాకారులు వినిపించుచున్నవి. సుమారు ఒకటి రెండు వందలు మాత్రమే. అయ్యవారి రచనలలో గల దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, నౌకాచరిత్ర, ప్రహ్లాద భక్తవిజయము వంటి సంగీత రూపకముల యందలి కీర్తనలు మనకు అతి తక్కువగానే వినబడుచున్నవి. ఇందుకు కారణము యీ రచనలయందు నెరవులు, స్వరములు మొదలగు సాము, గరిడీలకు అంతగా తావులేక పోవుటయే.

అట్లే భద్రగిరి రామదాసులవారి రచనలు బొత్తిగా నేటి విద్వాంసులకు పనికివచ్చుట లేదు. ఇక నారాయణతీర్థులవారి తరంగములు సంగతియు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణ కీర్తనల సంగతియు వేరుగ చెప్పవలెనా !

ఒకప్పుడు అభినయము, సంగీతము, సాహిత్యము త్రివేణివలె ప్రవహించుచుండెడివి. కనుకనే క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలు పదములను వ్రాసి మధుర భక్తిభావముతో ఆడించి పాడించి ఆనందించెడివారు. ఆనాడు శ్రోతలలో కూడ కొంత పరిజ్ఞానము, రసజ్ఞత యుండియుండవలెను. లేనిచో అట్టిరచనలుద్భవించుటకును, ప్రచారమునందుండుటకును కొంచెము మాత్రముగానైనను యీనాడు మనకు దొరకుటకును, అవకాశమేలేదు అట్లే అన్నమయ్యరచనలను పాడి, ఆడి ఆనందించెడివారు నాడు లేకున్నచో వారి యీరచనా భండారమును రాగిరేకులపై వ్రాసి నిలబెట్టుకొనుటకు ప్రయత్నము జరిగియుండెడిదేకాదేమో ! భక్తిభావము మాత్రము శ్రోతల యందు చోటుచేసుకున్న రోజులలో నుద్భవించిన రామదాసు, నారాయణతీర్థులు, త్యాగరాజ స్వామి మున్నగువారి రచనలు నేటికిని మనకు కొన్నియైన మిగిలియుండుట మన యదృష్టము ! ఇందుకు కారణము సంగీత తపస్వులగువారు శ్రోతల అభిరుచులతో పనిలేక తమకు తాము ఆనందించుచు పూర్వులైన మహానుభావుల రచనలు పాడుకొనుచుండుటయే కావచ్చును.

ఏ మతము నందైనను, ఏదేశము నందైనను ఏ భాషయందైనను తమ పూర్వులు సృష్టించి యిచ్చిన కళాసంపదల సంప్రదాయములను పోగొట్టుకొనుట జరుగదు. కనుక ఒకప్పుడు కొన్నివందల సంవత్సరములు తెలుగువారి భాష, సంస్కృతి, సంప్రదాయములు నిలిపి తీర్చిదిద్దిన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు పోయినవి పోను మిగిలిన వాటినైనను కాపాడుకొని భావితరములవారి కందించుట మన కర్తవ్యము.

అన్నమయ్య, సంకీర్తన లక్షణములను 5, 6 వందల ఏండ్లకు పూర్వము చెప్పి యున్నారు. ఆ లక్షణములలో ఏకధాతుకము, ద్విధాతుకము, త్రిధాతుకము, చతుర్ధాతుకము, పంచధాతుకము అనునవి కనబడుచున్నవి. యతిప్రాసలు భావవిస్తరణలు ఏ నియమములకు లోబడియుండవలెనను విషయములు నేటికిని దక్షిణాదిని గల అన్ని భాషలవారును పాటించు చున్నారు ఇంకను ఇతర ప్రాంతీయ భాషలలో వెదకి చూచిన అన్నమాచార్యులవారి ప్రభావము మనకు కనబడవచ్చునేమో అన్నమయ్యవారి సమకాలీనులైన పురందరదాసులవారి రచనలు కొన్నియైనను మనకు వినపడుచున్నవి. అట్లే తమిళ, మళయాళ భాషలయందు అయ్యవారి సమకాలీనులైన వాగ్గేయకారుల రచనలు ఎవరైన పరిశోధించినచో తాళ్ళపాకవారి రాగ రాగిణులు, సంగీతపు పోకడలు మొదలైనవి దొరుకునేమో !

తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు (పెద్దన్న, చిన్నన్న గారలు) వారి కీర్తనలు కొన్ని అక్కడక్కడ అందమైనవి దొరకినప్పుడు స్వరపరచి యుంచుట జరిగినది. వానిని కూడ ఈ సంపుటములలో చేర్చి ప్రచురించడమైనది.

ఇది పాడుకొనుటకు సులభముగా నుండునని తాళపు గుర్తులు ఏడు మాత్రలు గల త్రిపుట, మిశ్రచాపు వచ్చినప్పుడు విళంబముగా పాడుకొనుటకు వీలగు రచనలకు మూడు, నాలుగు (3 । 4 ॥) గాను, మధ్యమకాలము అంతకు కొంచెము దురితముగాను పాడుకొనదగిన రచనలకు ఏడుమాత్రలకు (7 ॥) ఒక ఆవర్తముగాను చూపడమైనది. ఇట్లే ఐదు క్రియల కురు ద్రుపె లేక ద్రుపె తాళమునకు కూడ 2 । 3 ॥ లేదా 5 ॥ గాను చూపడమైనది. చతురశ్ర జాతిరూపకమును, తిశ్రజాతి లఘువును చూపించవలసినచోట కాలప్రమాణము ననుసరించి (2 । 4 ॥) గాను (6 ॥)గాను చూపుట జరిగినది. ఆయాకాల ప్రమాణములనను సరించి లెక్కించుకొని ఆవుసరమైనచోట సర్దుబాటుచేసికొన ప్రార్థన.

తాళ్ళపాకవారి రచనలయందు పల్లవి వంటి దొకటియు, అనుపల్లవి లేక పల్లవినను సరించిన రెండవ ఖండమును కనబడుచున్నవి, సంగతులు కూర్చుకొనుటకును అవకాశములున్న చోట విద్వాంసులు, రాగభావమును సాహిత్యభావమును గుర్తించి సంగతులు వేసుకొనవచ్చును ఇట్టి యుద్గ్రంథములు ప్రచురించునప్పుడు స్థలాభావమును మనసునందుంచుకొనక తప్పదు. ఇటను కొన్ని రచనలయందు అక్కడక్కడ సంగతులు చూపుటయు, జరిగినది. అట్లే తమ తమ భావనాబలమునకు తగిన రీతిని సంగతులను గాయకులు సృష్టించుకొనుట తప్పుకాదుగదా !

ఈ సంపుటములలో అధ్యాత్మ శృంగార సంకీర్తనములు కలసియేయున్నవి. శృంగార స కీర్తనముల సుఖ్య అధికముగనే యున్నది. అతి విలంబు కాలమున పాడబడుచున్న క్షేత్రజ్ఞులవారి పదములు నానాటికిని లుప్తములై పోవుచున్నవి. అన్నమయ్యవారి పదములు కొంచెము మధ్యమకాలమునుండి విలంబకాలములవైపు మొగ్గుచూపి యందముగా వుండుట వలన వీనికే యెక్కువగా ఎంచుకొనుట జరిగినది. అధ్యాత్మ సంకీర్తనలు మధ్యమకాలమున నుండి,

కృతులు, కీర్తనలవలె పాడుకొనదగినవియై యున్నవి. వీనిని యథాశక్తిగానందు కొన్నిటిని పొందుపరచితిని.

తాళ్ళపాక వారి సంకీర్తన భండారమును వివరముగా పరిశీలించుటకు వీలుపడని తొలి రోజులలో కొన్ని రచనలు జనరంజకముగా చేయుటకుగాను బిలాస్ ఖనీతోడి, దర్బారీకానడ దేశి మొదలైన రాగములలో పాడించుట జరిగినది. ఇట్టివి యిప్పటికిని ప్రచారమునందు వినబడుచు నా ప్రయత్న సాఫల్యానికి నిదర్శనములుగా నిలచియున్నవి. తరువాత అన్నమయ్య సూచించిన రాగములలోనే వారి రచనలు స్వరపరచుట న్యాయమని తోచినది. అప్పటినుండి యట్లే స్వరపరచుట జరిగినది. అన్నమయ్య కాలమునాటికి కర్నాటక సంగీతము హిందుస్తానీ సంగీతము అని మన మీనాడు చెప్పుకొనుచున్న పద్ధతులింత ప్రస్ఫుటముగా నేర్పడియుండక పోవచ్చునని భావించెడి వారిలో నేనొకడను. అందుచే తొలుత ప్రచారమునందు నిలబడిన రచనలకు మాత్రము ఘణతులు, రాగములు అట్లే యుంచితిని.

కీర్తనల క్రింద, అది ఏ సంపుటములోనిదో, ఎన్నవ సంఖ్యగల కీర్తనయో పునఃపరిశీలనకు అనువుగా గుర్తించుట జరిగినది. ఇట్టి గుర్తులులేని రచనలు డాఁ వేటూరి ఆనంద మూర్తిగారు తంజావూరు సరస్వతీమహల్ లైబ్రరీ నుండి సంపాదించినవిగా గుర్తించుకొందునుగాక.

ఇట్టి పనిని చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానములవారు, ప్రభుత్వ సంస్థలు పూనుకొనవలెనే కాని జీవనోపాధికై వేరు వేరు మార్గములలో పాటుపడుచుండెడి వ్యక్తులకు వలను కాదు. విషయమునందు గల భక్తి ప్రపత్తులకు లోనై కొంత కొంత, కొందరు చేసినను అది సమగ్రముగా రూపొందుటకు అవకాశములు తక్కువ.

ఇటువంటి ఉద్గ్రంథమును వ్రాయుటకు ఎన్నియో విధములగు సహాయములు చేకూరవలసి యుండును. అదియును నావంటి వానికి, ఇటువంటి సహాయములు అధికముగనే అవుసరమగును. వ్రాయుట, చదువుట చేయలేని వాడనగుటచే నాకు గ్రంథములు చదిని వినిపించుట యందు, అవసరమైన విషయములు వేర్పరచి వేరొక చోట వ్రాసియుంచుట, నేను పాడి చెప్పినవి చెప్పినట్లు వ్రాయుట, ఒకరు వ్రాసినవి వేరొకరు చదివి సరియగు పాఠమును రూపొందించుట మొదలగుపనులెన్నియో చేయవలసి వచ్చినది. ఇందుకొరకు అమూల్యమైన తమ సమయమును ఈ మహాత్కార్యమునకు వినియోగించుటకు సంకోచములేక యీ పనులను సమగ్రమగు దృష్టితో, దీక్షతో తీర్చిదిద్దుటకు పూనుకొనిన చిరంజీవులు అనేకులను పద్మావతీ సహితుడగు శ్రీ వేంకటేశ్వరుడు ఆశీర్వదించి, ఆయురారోగ్య, సౌభాగ్యములను ప్రసాదించుగాక యని దీవించుచున్నాను.

నా గ్రంధములను నిజమునకు వ్రాయుట చదువుట యనునవి నేను స్వయముగా చేయగల సమర్థతను పోగొట్టుకొనిన పిదపనే రూపొందించవలసి వచ్చెను. ఈ పనియందు త్రికరణ శుద్ధిగా చిరంజీవి సౌభాగ్యవతులగు విద్యార్థినులు ఎందరో ఎన్నియో విధముల సహాయములను చేసియున్నారు. వీరిని పద్మావతీ నాథుడగు శ్రీవేంకటరమణుడు సుఖసంతోషములతో నుంచుమని గాక. ముఖ్యముగా నేను సగర్వసంతోషములతో చెప్పుకొనవలసినవారు చి. సౌ. ముప్పవరపు శాంతకుమారి, చి. సౌ. నండూరి జోగులాంబ, (నా తమ్ముని కుమార్తె), చి. సౌ. గాదె సుబ్బలక్ష్మి (నా కుమార్తె) వీరు మువ్వురును తాము నిత్యము వినుచున్న సంగీతమును కొంత వరకైన తరువాతి తరముల వారికి అందించుటకు మార్గము గ్రంధరూపమున నాచే స్వరరచన చేయించి మహానుభావులైన వాగ్గేయకారుల రచనారత్నములను వ్రాతయందు నిలుపవలెనని సంకల్పించి, మీరు వ్రాయజాలకున్నచో మాకు చెప్పి వ్రాయించుటకైనను పూనుకొనుడని బల వంతముగా నాచే వ్రాయించుటకు ప్రారంభించిన తత్ఫలితముగా అంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీవారు ముద్రించిన 'క్షేత్రయ్యపదములు' (స్వరసహితముగా), 'రామదాసు కీర్తనలు' (స్వరసహితముగా) అను గ్రంధములు వెలుగుచూచినవి. త్యాగరాజస్వామి వారి రచనలు సుమారు యిరువది ముప్పది ఏండ్లనుండి స్వరపరచుచునే యున్నాను. అడిగిన వారికి పాఠము చెప్పుచునూ యున్నాను గనుక నావద్ద ఎన్నియో రచనలు స్వరసహితములుగా నుండియే యున్నవి. వానికి తోడు క్రొత్తగా వెలువడిన తి. తి. దేవస్థానములవారి సాహిత్యసంకలనములు సంపాదించుకొని వానియందు దొరికిన కొత్తరచనలను రాగములను చదివించుకొని ఎంచుకొని ఈ గ్రంధముల యందు క్రమబద్ధముగా సంకలనము చేయుట జరిగినది. ఇట్లు చేయుటయందు తమ అమూల్య మగు కాలమును ఇట్టి మంచిపనికై వినియోగించి నాకు తోడ్పడిన చిరంజీవులలో చి.సౌ. కోతి శశిరేఖ, చి. సౌ. బి కె. మల్లేశ్వరి, చి సౌ. వి. హైమవతులను అమ్మవారగు అలమేలుమంగ, స్వామివారగు తిరుమలనాథుడు అయ్యవారగు అన్నమాచార్యులవారు తమ కృపాదృష్టులతో దీవెనలతో ఎల్లప్పుడు సుఖసంతోషములతో నుంచుదురుగాక యని ప్రార్థించుచున్నాను. నిజము నకు యింతవరకు ముద్రింపబడిన యిరువదియేడు సంపుటముల యందలి అన్నమయ్యవారి రచనలు ఈ చిరంజీవులు నాకు చదివి వినిపించగా అందలి విషయ విమర్శనలను జరిపి ఎంచుకొనినవే ఈ సంపుటముల యందలి స్వరసహితములగు రచనలు. ఇట్లే ఈ బాలికలు యింకను ఎన్నియో యిట్టి సంపుటములుగా వెలువడవలసిన త్యాగరాజస్వామి వారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, ఇతర వాగ్గేయకారుల భక్తిరచనలు మొదలగునవి ముద్రణకు కావలసినట్లు తీర్చిదిద్దుటలో తోడ్పడినారు. ఇవియు తిరువేంకటనాథుని అనుగ్రహము కలిగినచో అమ్మవారి కృపాకటాక్షముండినచో వెలుగు చూడగలవేమో.

ప్రస్తావన వ్రాయుటకు తోడ్పడినది, కుమారి వల్లూరి వరలక్ష్మి. ఇందలి రచనలు అప్పుడప్పుడు పాడి వినిపించగా వినియు, ప్రచురితములై నాకు అందుబాటులో లేని త్యాగరాజ వారి గ్రంధములనిచ్చియు, తమ అమూల్యాభిప్రాయములందించియు, క్రోధినంతనే త్యాగరాజ

కవుల చరిత్ర సమగ్రముగా వ్రాసియిచ్చియు డాక్టరు వేటూరి ఆనందమూర్తిగారు సహాయపడిరి నేను వ్రాసిన యవతారికలను సరిచూసి వానికి వన్నెలు దిద్దుటలో తనయనుభవమును సమయమును వెచ్చించి చిరంజీవి 'కళాప్రపూర్ణ' రావూరి భరద్వాజ (శతాధిక గ్రంథకర్త) సహాయపడినారు. కోరినంతనే నాయందవ్యాజకరుణతో సంగీతప్రశస్తిని వ్రాసి మహామహోపాధ్యాయశ్రీ ఈమని శంకరశాస్త్రిగారు నన్ను ఉత్సాహపరచినారు, వారికినాకృతజ్ఞతలు. నాబాల్య సమానులు తి. తి. దేవస్థానముల వారి కళాపీఠమునకు ప్రత్యేకాధికారి అయిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు వాగ్గేయకారులలో అన్నమాచార్యులవారి స్థానం అన్న అంశాన్ని గురించి విపులంగా వ్రాసి నన్ను ప్రోత్సహించినారు. వారికి నా హృదయపూర్వక నమస్కారములు.

బాల్యము నుండియు అన్ని విధముల నాకు సర్వస్వమై నా వ్యాపకముల యందు నీడవలెనుండి, ప్రాయుట, చదువుట నేర్పని నాకు కన్నులు, చేతులు తానేనైసు, సర్వాంగ సుందరములుగా నా గ్రంథములు, రచనలు తీర్చిదిద్దుట యందు నిష్ణాతుడై యున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునిపై పద్మావతీ నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని కరుణా కటాక్షములు ఎల్లప్పుడును ప్రసరింప వలెనని ఆశీర్వదించుచున్నాను.

సర్వాంగ సుందరముగ తాళ్ళపాక వారి రచనలు స్వరసహితముగ ముద్రించుటకు పూనుకొనిన నా సంకల్పమును నిజము చేయుటకు అభయమొసగిన తి. తి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ I. A. S. గారికి ; తి. తి. దే. సంపాదకులకు, P. R. O. గారికి, ఈ గ్రంథమును ఎంతో ఆకర్షణీయముగ ముద్రించి అందించుట యందు శ్రద్ధాభక్తులు చూపియు, వ్యాపార సరళిలో అడ్డువచ్చెడి ఆలస్యములను రాకుండ అతి తక్కువ సమయములో ముద్రణాకార్యమును పూర్తిచేసిన నాట్యకళ ప్రెస్ వారికి ఇటువంటి మహా కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని, పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక !

నా శక్త్యానుసార మీ గ్రంథమును రూపొందించితిని. అక్కడక్కడ దొసగులు ఉండ వచ్చును. తద్జ్ఞులు వానిని నాకెరిగించినచో, మలిముద్రణమున సవరించుకొన గలనని మనవి చేయుచూ,మీ నుండి సెలవు తీసికొనుచున్నాను.

భవదీయ

మంచాళ జగన్నాధరావు

శాస్త్రీయ సంగీత కార్యక్రమ ప్రయోక్త

ఆకాశవాణి–హైదరాబాదు–4.

సంగీత ప్రశస్తి

15, 16 శతాబ్దులలో తిరుమల తిరుపతులందు స్వామి సన్నిధిని నివాస మేర్పరచుకొని దేశమంతయు తిరిగి వైష్ణవ మత ప్రచారము గావిస్తూ, సంగీత సాహిత్యములను సాధనములుగా గొని 32 వేలకు పైగా యోగ, వైరాగ్య, శృంగార సంకీర్తనలను వ్రాసిన తాళ్ళపాక వంశ భ్యాతికి మూలపురుషుడు అన్నమాచార్యులవారు. హరికీర్తనాచార్యుడు, పదకవితా పితామహుడు అయిన అన్నమాచార్యులవారు సంకీర్తనలను మాత్రమేకాక అనేక ఇతర గ్రంథాలను కూడా రచించినారు.

ఇన్నివేల కీర్తనలను రచించి, పాడి, వాటిని రాగి రేకులపై వ్రాయించి భద్రపరచిన తాళ్ళపాక వారి కాలము నాటి సంగీత ఘనతలు, పాడే పద్ధతి, కనీసం ఆనాడు ప్రచారంలో వుండి వున్న రాగాల స్వరూపాలైనా మనకు యీనాడు అందుబాటులో లేవంటే నిజంగా అది మన దురదృష్టమనే చెప్పుకోవాలి అట్లని "అన్నమయ్యవారి రచనలు సంగీత బద్ధములుకావు" అనగలమా! ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితా మార్గదర్శి తమ తరువాతి సంగీత సాహిత్య పరులకు నాలుగు త్రోవలు దిద్దినట్లు విదితమవుతోంది. శృంగార సంకీర్తనల వరవడి క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలకు మార్గదర్శకమైనది. ఈయన అధ్యాత్మ సంకీర్తనల సరళి అధ్యాత్మ రామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాసు కీర్తనలకు మాత్రమేకాక అనేక సంగీత రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన చూపిన మార్గమునే కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు వీధి నాటకము మాత్రముగా చూపబడుచున్న యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు రూపొందించనారభించిరి. అట్లే లక్షణ గ్రంథములను వ్రాయుటకు రామామాత్యులు గోవింద దీక్షితులు, వేంకట మఖి వంటి ప్రముఖ లక్షణకారులకు వీరు మార్గదర్శకులైనారు. తాళ్ళపాక వారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములు, శిలాకుడ్య చిత్రములు, సాక్ష్యమిచ్చుచున్నవి.

అన్నమాచార్యుల వారి కీర్తనల సంఖ్య వేలలో నుండగా రాగిరేకులపై సూచించబడిన రాగాలు సుమారు 70 వరకు మాత్రమే కనిపిస్తున్నాయి. వీటిలో యీనాటికీ ప్రచారంలోవున్న భూపాళం, ధన్యాసి, ఆహిరి, మలహరి, వసంత, పాడి, బౌళి, నాదనామక్రియ, గుండక్రియ, సావేరి, గౌళ, సౌరాష్ట్ర, లలిత, భైరవి, వసంతవరాళి, నాగగాంధారి, హిందోళ వసంత, శ్రీ, కన్నడగౌళ, హిందోళ, రీతిగౌళ, మధ్యమావతి, ముఖారి, నారాయణి, కాంభోజి, శంకరాభరణం, కురంజి, ఆరభి, నీలాంబరి, సామ, బిలహరి, దేవగాంధారి, సామంతం, నాట, వరాళి, రామక్రియ వంటి రాగాలు చాలా వున్నాయి. ఇవికాక కొండమలహరి, తెనుగు కాంబోది, గుజ్జరి, పళవంజరం (బహుళ ఫలమంజరి కావచ్చు) శుద్ధదేశి, శుద్ధవసంతం, సామవరాళి, బౌళి రామక్రియ వంటి అపురూప రాగాలలో కూడా యెన్నో కీర్తనలున్నాయి.

'అంతటి మహామభావులైన అన్నమాచార్యుల వారిని ప్రతిభావంతులైన వాగ్గేయ కారుల కోవకు చెందిన వారుగా గుర్తించి వారి కీర్తనలను ప్రచారమునకు తీసుకురావడానికి ఏ మార్గం అవలంబించాలి,' అన్నది యిప్పటి సమస్య. ఒక గొప్ప సుగుణం యేమిటంటే, ఇన్ని వేల కీర్తనలను వ్రాసిన అన్నమాచార్యుల వారి రచనలలో వైవిధ్యం అపారం. ప్రచురితమైన సుమారు 14 వేల కీర్తనలను పరిశీలిస్తే, సామాన్యమైన సులభ సంగీత బాణీలను కూర్చుకొని, యిప్పుడు మనం వింటూన్న లలిత సంగీతంలాగ పాడుకోవడానికి అనువైనవి, జానపద బాణీలలో స్వరపరచి పాడుకోడానికి అనువైనవి, భజనకూటములలో బృందగానాలుగా పాడుకోడానికి అనువైనవి, చిన్న చిన్న కీర్తనలుగా పాడుకోవడానికి వీలైనవి, విలంబకాలములో తమ తమ సంగీత ప్రతిభను ప్రదర్శిస్తూ విశృంఖలంగా విన్యాసాలు చేస్తూ పాడుకోదగినవి, పద సాంప్రదాయంలో విలంబంగా పాడుకోదగినవి కొకొల్లలుగా ఉన్నాయి. అయితే సంగీత బాణీలు కూర్చేవారి సంగీత జ్ఞాన పరిపక్వతనుబట్టి ఆయా సంగీత రీతులకు అనువైన కీర్తనలను ఎంపిక చేసుకొని వరుసలు కట్టి పాడుకోవడం సమంజసం.

అన్నమాచార్యుల వారిని వాగ్గేయకారుల కోవలో గుర్తించడానికి, వారి కీర్తనలలో అనువైన సాహిత్యాలను ఎన్నుకొని, వాటికి ఉదాత్తమైన బాణీలను కూర్చి సంగీత విద్యార్థులకు, విద్యార్థులకు అందిస్తే ప్రచారంలోకి తప్పకుండా వస్తాయి. ఘంట్రయ్య పదాలు, రామదాసు కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు వంటి అమూల్యములైన గ్రంథాలను ఇది వరలో వెలువరించి, ఆనాడు ప్రచారంలో వున్న రాగ స్వరూపాలను, సంగీత పద్ధతులను తుణ్ణంగా పరిశోధించిన శ్రీ మంచాళ జగన్నాథరావుగారు యీ మహత్కార్యానికి పూనుకొనడం శ్లాఘనీయమైనది వారు స్వరపరచిన పద్ధతి సులభగ్రాహ్యము. ప్రతి కీర్తనకు అవతారిక ద్వారా ఆ కీర్తనలోని ప్రధానాంశాన్ని, అంతరార్థాన్ని చక్కగా వివరించడం పాడుకొనే వారికి యెంతో సహాకరించే విధంగా వున్నది. రాగ లక్షణాలను విపులంగా, నిష్కర్షగా చర్చించి సంగీత విద్యార్థులకు యెంతో మేలుకూర్చి, ఈ గ్రంథానికి ఒక విశిష్ట స్థానాన్ని ఆపాదించారు మంచాళవారు.

ఈ కీర్తనలను ప్రచారం చేయడానికి,ఇటువంటి అనేక గ్రంథాలను సంగీత ప్రపంచానికి అందించడానికి, శ్రీ మంచాళ వారికి అవకాశం, ఆయురారోగ్యములు ప్రసాదించమని ఆ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నాను.

ఈమని శంకరశాస్త్రి

MAHAMAHOPADHYAYA EMANI SANKARASASTRY
Chief Producer, Music (Karnatic)
ALL INDIA RADIO

NEW DELHI
30-10-1980

విషయసూచిక

1.	ఎన్నటి చుట్టమో యాకె నెఱుగ నేను	సామవరాళి	ఆది	1
2.	విన్నపాలు వినవలె వింతవింతలు	భూపాళ	త్రిశ్రగతి	4
3.	అలపు దీర్చుకోరాదా అన్ననయ్యా గాని	భూపాళ	రూపకం	7
4.	తలచిన హృదయము ఝల్లను	ధన్యాసి	ఆది	9
5.	నీకేల భయము నీకు నీకే	ధన్యాసి	రూపకం	11
6.	వలచుటే దోసమా వనిత నీ కాతడు	ధన్యాసి	రూపకం	14
7.	మూసిన ముత్యానికేల మెరంగులు	ఆహిరి	ఆది	16
8.	ఏరమోన బడసెను విభుడు యిందాకాను	ఆహిరి	ఝంపె	18
9.	ఎట్టున్నదో నీ మనసు యేమి సేతురా	నాగవరాళి	రూపకం	20
10.	మాపుదాకా రేప కాడ మాటకు	హెజ్జజ్జి	త్రిశ్రగతి	23
11.	అది నీకు తారుకాణ అవునో కాదో కాని	హెజ్జజ్జి	త్రిపుట	26
12,	అప్పటికప్పుడే కాక అంతయేటికి	మాయామాళవగౌళ	రూపకం	29
13.	మనసుకు మనసే మర్మము గాక	మంగళకైశిక	ఆది	32
14.	సారె దూర జాలనూ చలముల కోపనూ	మంగళకైశిక	త్రిశ్రఏక	35
15.	ఇంకనేల వెరపు యెదుటనే వున్నారము	మలహరి	రూపకం	37
16.	పొత్తుల మగడవు పొరుగున నుండగ	మలహరి	ఆది	40
17.	తొల్లికలవే యివియు తొల్లి తానుకలడే	పాడి	ఝంపె	42
18.	ఇందునుండ మికెడలేదు	పాడి	ఆది	44
19.	పాపపుణ్యముల పక్వమిదెరుగను	పాడి	ఆది	46
20.	నేరుపరిననుకోను నెరజాణననుకోను	పాడి	త్రిశ్రఏక	48
21.	వేళ గాదు సిగ్గులకు విచ్చన విడింతే కాని	పాడి	త్రిశ్రఏక	50
22.	చూడరెవ్వరు దిని సౌద్యంబు పరికించి	బౌళి	త్రిపుట	52
23.	ఎండగాని నీడగాని యేమైన గావీ	బౌళి	త్రిశ్రఏక	55
24.	వలచిన పతివాడే వచ్చిన దానే నేనిదె	బౌళి	రూపకం	57
25.	నేనెంత చిన్నవైనా నీకే సులభము గాని	బౌళి	రూపకం	59
26.	దేవదేవో త్తముని తిరుతేరు	బౌళి	ఝంపె	62
27.	తనిసితిన్నిటాను తాలిమే మేలిమాయ	మేచబౌళి	త్రిపుట	64
28.	కడుపెంత తాగుడుచు కుడుపెంత దీనికై	గుండక్రియ	ఝంపె	67
29.	నాటకమంతా నవ్వులకే	గుండక్రియ	ఆది	69
30.	ఊరకే పోనియ్యరా నన్నుద్దండాన	సావేరి	త్రిపుట	71

31.	అందుకేమి దోసమా అయితే నేమి	సావేరి	త్రిపుట	74
32.	ఎట్టు గూడె బెండ్లి యోగ మిద్దరికినీవేళ	గౌళ	రూపకం	77
33.	ఇందుకేనా విభుడు నీయింట నెలకొన్నాడు	గౌళ	రూపకం	80
34.	అన్నిటా నేరుపరిగా అలమేలు మంగనీకు	సాళంగనాట	రూపకం	83
35.	పట్టము గట్టితి వింక బ్రతుకరయ్యా	సాళంగనాట	తిశ్రపక	86
36.	అంతర్యామీ అలసితి సొలసితి	లలిత	ఆది	88
37.	అతడే యెరుగును మముబుట్టించిన	లలిత	ఆది	90
38	పనివడి యింద్రియాలే పరువులు వెట్టుగానీ	లలిత	రూపకం	92
39.	మహిమెల్ల దొప్పదోగె మజ్జన వేళ	లలిత	రూపకం	94
40.	ఎంత మీదు కట్టెనో యింతినీకు జవ్వనము	లలిత	రూపకం	96
41.	వనితభాగ్యంబు దేవరచిత్తము	భైరవి	త్రిపుట	98
42.	ఇట మీద కడమెల్లానిక నీవుదీర్చవయ్యా	భైరవి	ఝంపె	102
43.	ఇదివో నీ మహిమలు యేమని పొగడేమయ్యా	నాగగాంధారి	రూపకం	104
44.	కూడువండుట గంజి కొరకా	శ్రీ	చాపు	107
45.	సకలసుదేహమై జరుగుచున్నది యొకటి	శ్రీ	ఝంపె	109
46.	ఇతరులకు నిను నెఱగ దరమా	శ్రీ	ఝంపె	111
47.	తెలియదెవ్వరికిని దేవ దేవేళ	శ్రీ	ఝంపె	114
48.	తనివి దీరగ నన్ను తమకమున నెంతేని	శ్రీ	ఝంపె	117
49.	ఇటువంటి దాన నాకేటి యలుకే	కన్నడగౌళ	రూపకం	119
50.	లోకపు నీ చేతలకు లోనే కాదా	కన్నడగౌళ	రూపకం	122
51.	అలమేలు మంగవు నీ వన్నిటా నేరుపరివి	మనోహరి	ఝంపె	125
52.	ఏమిమందు గద్దెయింతులాల యీ	సైంధవి	తిశ్రపక	128
53.	ఎన్నాళ్లున్నా నిట్టే కదా	సైంధవి	ఆది	130
54.	మీద మీద వలపెక్కి మేలు మేలోయి	సైంధవి	చాపు	132
55	ఇంతేసి మతకాలు నే నెఱగనివా	సైంధవి	రూపకం	135
56.	ఊరకున్న వారితోడ వూరునోపదెఱగవా	సైంధవి	తిశ్రపక	138
57.	రమ్మరగా దనతోనే రానంటినా	హిందోళ	ఆది	140
58.	నీవేల సిగ్గుపడేవు నెట్టనదలవంచుక	హిందోళ	త్రిపుట	143
59.	పెద్దలు మీరంతేసి పెనగనేల	హిందోళ	రూపకం	146
60.	తెలిపి చెప్పేనంచే తేటతెల్లమి నాగుట్టు	రీతిగౌళ	రూపకం	148
61.	నెయ్యని పోసుకోరాదు నిళ్లని చల్లగరాదు	రీతిగౌళ	రూపకం	151
62.	అప్పణిచ్చేనిదె నీకు ననుమానించకు మిక	మాళవశ్రీ	రూపకం	153
63.	ఎదురు గుదురు గాను యేలనవ్వినే	పళవంజరం	ఝంపె	156
64.	ఇటువంటివాడు తాను యెదురాడేనా	శుద్ధదేశి	రూపకం	158

65.	ఇద్దరి తమకము నిటువలెనే	మధ్యమావతి	ఆది	161
66.	ఎటువంటి వలపో యెవ్వరి కొలదిగాదు	మధ్యమావతి	ఝంపె	164
67.	ఎట్టుదరించి నిదె యీ జీవుడు	ముఖారి	ఆది	166
68.	వెరపులు సొరపులు వృథా వృథా	ముఖారి	ఆది	169
69.	నేర్పుకంటె వెన్నిధి కద్దా	ముఖారి	చాపు	171
70.	తతిగాని తతి నేల తమకించేరే	ముఖారి	త్రిపుట	173
71.	తగు తగు నీ దొరతనములిక	వేళావళి	ఆది	176
72.	మిక్కిలివిచ్చి చెప్పితే మేడిపండు బోనమిది	వేళావళి	త్రిపుట	178
73.	చెక్కిటి చేయికనేల చింతలేల	నట్టనారాయణి	రూపకం	181
74.	అన్నిటా నేరుపరిగా అలమేలుమంగ నీకు	నారాయణి	తిశ్రఏక	184
75.	చిత్తమెందుండెనో యంటా	నారాయణి	రూపకం	186
76.	పంతగాడవిక మమ్మి ఖాయకు వయ్యా	నారాయణి	ఝంపె	189
77.	అనాది జగమునకా ళళము	నారాయణి	ఆది	191
78.	హరిశరణా గతి యాతుమది	నారాయణి	ఆది	193
79.	ఇందరి వలెజూడకు యింకా ననున్ను	మాళవి	త్రిపుట	195
80.	ఎట్టు నమ్మువచ్చునే ఇంతి నీ మనసు నేడు	మాళవి	రూపకం	198
81.	దిబ్బలువెట్టుచు దేలినదిదివో	కాంభోజి	ఆది	201
82.	ఉమ్మడినే యేమనినా నూరకుండను	కాంభోజి	త్రిపుట	204
83.	ఎట్టునేసినా జేయి యెదురాడను	కాంభోజి	త్రిపుట	207
84.	చూచితి దన సరిత సుద్దులేటికోయమ్మా	కాంభోజి	త్రిపుట	210
85.	ఎక్కడానెఱగ మమ్మి యిటువంటి బత్తి	బలహంస	త్రిపుట	213
86.	వనితలకు బతికి వలపే కీలు	బలహంస	ఝంపె	216
87.	వింతలేల నేనేవే విభుడు నీకు నితడు	బలహంస	రూపకం	218
88.	ఏమిసేతునిందుకు మందేమైన బోయరాదా	బలహంస	ఆది	220
89.	ఇందాక నెఱగనైతి నిక గపటములేదు	యదుకుల కాంభోజి	త్రిపుట	222
90.	ఇంతేసి సేవలు సేయ నెందాక నోపుచెలి	కుంతలవరాళి	త్రిపుట	225
91.	మరుడుసేసిన మాయ మగలకు నాండ్లకు	కుంతలవరాళి	రూపకం	228
92.	ఇతులాల నావంక నిదే తప్పు	ఆందోళి	రూపకం	231
93.	రమ్మనవే ఇకను నీ రమణునిని	ఆందోళి	ఝంపె	234
94.	చూతమే యీ సంతోసాలు సొరిదినుండి	కేదారగౌళ	త్రిపుట	237
95.	కూరిమిగల్గితే చాలు కోపించినా మేలువో	కేదారగౌళ	రూపకం	240
96.	భామ శృంగారించు భావమే యందము	కేదారగౌళ	ఝంపె	243
97.	మాఱుమోవి దేటికి మంకుదనమేటికి	కేదారగౌళ	త్రిపుట	246
98.	వినుడిదెర రఘుపతి విజయములు	శంకరాభరణం	ఆది	249

99.	పావములే సంబళమెపుడు	శంకరాభరణం	ఆది	251
100.	తరుణి వీయబుక కెంతటి దింతయావేళ	శంకరాభరణం	రుంపె	253
101.	పిలువరాదరే ప్రియునిని	శంకరాభరణం	ఆది	256
102.	దొరతో సంగాతము దొరికిన పాటే చాలు	శంకరాభరణం	రూపకం	258
103.	ఏమైనా నాడే వారి నేమందును	శంకరాభరణం	త్రిపుట	261
104.	అతను సంపదకంటె నసదా చెలిమాపు	శంకరాభరణం	రుంపె	264
105.	అంగన నిన్నడిగి రమ్మనె నీ మాట	కురంజి	త్రిపుట	267
106.	దండనున్న చెలుల మిందరము సాక్షి	కురంజి	రూపకం	270
107.	విచ్చన విడినె యాడీ వీడె కృష్ణుడు	దేవక్రియ	తిశ్రఏక	272
108.	భావించి తెలుసుకొంటే భాగ్యఫలము	బంగాళ	త్రిపుట	274
109.	కడలుడిపి నీ రాడగా దలంచువారలకు	శుద్ధవసంతం	రుంపె	277
110.	నేనెంత నీవెంత నిక్కమాయిది	శుద్ధవసంతం	రూపకం	279
111.	చెలియా నాకు నీవు నేసే వుపకారమిది	ఆరభి	త్రిపుట	281
112.	నవ్వవేయెక్కడి సుద్ది నయముగానతనితో	నీలాంబరి	త్రిపుట	284
113.	ఊరకుండు మనవే వొడబాటు లికనేలే	సామ	త్రిపుట	287
114.	పృథులహేమ కాపీన ధరః	బిలహరి	ఆది	290
115.	అటువంటి వై భవములమరజేసిన దైవ	దేశాక్షి	రుంపె	292
116.	కంటిమయ్యనీ చేతలు కన్నుల పండుగ గాను	దేశాక్షి	ఆది	295
117.	ఇతరులేమెరుగుదు రేమని చెప్పగవచ్చు	దేశాక్షి	తిశ్రగతిరూపకం	298
118.	భారమైనవేపరూనుపాలువోసిపెంచినాను	దేవగాంధారి	తిశ్రఏక	301
119.	దేవర గుణములు దెలియవు	దేవగాంధారి	ఆది	303
120.	ఇయ్యకొంటి నీపనులు ఇంతామేలే	ఆహిరినాట	రుంపె	305
121.	గద్దరి జీవుడు కామధేనువు మాని	సామంతం	రుంపె	308
122.	ఎట్టుదొరికెనె చెలియ యిద్దరికినిటువంటి	సామంతం	రుంపె	310
123.	నీరువట్టుగొన్నవేళ నేయిమందవునా	సామంతం	తిశ్రగతిరూపకం	313
124.	ఆదిదేవుడనంగ మొదలనవతరించి	సామంతం	తిశ్రఏక	316
125.	నాటికి నాడే నా చదువు	సామంతం	ఆది	318
126.	కలిలోని సుఖమే కలియుగమా	సామంతం	చాపు	320
127.	నీయంత వారనా నేను	సామంతం	రుంపె	322
128.	అందులోనె పున్నవాడు ఆదిమూరితి	సామంతం	తిశ్రఏక	325
129.	చూడరమ్మా లెలులాల సుదతి చక్కదనాలు	సామంతం	తిశ్రఏక	327
130.	విరహపు రాజదె విడిదికి రాగా	సామంతం	ఆది	330

131.	వెనకముందరికి బెద్దల కెల్లను	సామంతం	ఆది	332
132.	ఎఱుగనైతి నిందాకానేటిదో	ఛాయానాట	త్రిపుట	334
133.	లంకె లూడుచే లాభము	నాట	ఆది	337
134.	రాముడు లోకాభిరాముడు	నాట	ఆది	339
135.	ఘోర విచారణ నారసింహా	నాట	ఆది	342
136.	తెలిసినందెలి యండు	నాట	ఆది	344
137.	అనాది జగములు అనాది దేవుడు	నాట	ఆది	346
138.	ఎన్నిచేత లెన్నిగుణా లెన్నిభావాలు	నాట	తిశ్రఏక	348
139.	నీ పాపమే కాదు ఇది నిండిన	నాట	త్రిపుట	351
140.	అన్నిటా జాణవౌదువు ఓ భళేశ్వరా	నాట	తిశ్రఏక	354
141.	నడవరొజడియక నవ్యమార్గమిదె	వరాళి	ఆది	356
142.	ఏకతంబాయె నిదె యిద్దరికి నొకచోట	వరాళి	ఝంపె	358
143.	తలపు కామాతురత్వము మింద	వరాళి	ఝంపె	361
144.	యేమిగలదిందు నెంతపెనంగిన వృథా	వరాళి	ఝంపె	363
145.	ఇసుకపాతర యిందుకేది కడగురుతు	వరాళి	త్రిపుట	365
146.	విచ్చేయరాదా వెలది కడకు నీవు	వరాళి	ఝంపె	368
147.	ఇప్పుడిటు విభుబాసి యింతలోననె నేడు	వరాళి	ఝంపె	370
148.	అటు చూడు సతి నేర్పులవు భళేశ	రామక్రియ	తిశ్రగతిరూపకం	372
149.	గుట్టుతోడి బ్రదుకొక కొలదై నజాలురా	రామక్రియ	రూపకం	374
150.	సందెకాడ బుట్టినట్టి ఛాయల పంట యెంత	రామక్రియ	రూపకం	376
151.	అంగన యెట్టుండినా నమరుగాక	రామక్రియ	త్రిపుట	378
152.	యెందరు సతులో యెందరు సుతులో	రామక్రియ	ఆది	381
153.	అవునయ్యా నీ సుద్దులటువంటివి	రామక్రియ	ఝంపె	383
154.	ఎంతలేదు చిత్తమా యీతలేల మోతలేల	రామక్రియ	రూపకం	385
155.	అనాథుల రక్షించేది అన్నిటా పుణ్యముగాదా	బౌళిరామక్రియ	ఆది	387
156.	ఇద్దరునొక్కచే యెప్పుడును	బౌళిరామక్రియ	చతురశ్రఏక	390
157.	అననింకేమున్నది అలుగనేమున్నది	బౌళిరామక్రియ	తిశ్రఏక	392
158.	పలికెటి వేదమె ప్రమాణము	బౌళిరామక్రియ	త్రిపుట	394
159.	ఎంత బత్తో నీ మీద	మోహన	రూపకం	397
160.	తలచిన దేహము నిలువదు	మోహన	రూపకం	400

అవతారిక :

దక్షిణ నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో "నీవు నాకు పెండ్లాడిన మగడవు. నీ యందే నేను నా ఆశలన్నియు నిలుపుకొన్నాను. నీవు నా వద్దనుండగా ఎవతెయో వచ్చి నీతో మేలములాడుచు వావులు నెరపుచు నీ దేవేరివలె లోనికి వచ్చి నీ చెంతనున్నది. నీవు నన్నేలితివి. ఈమె యెవరో నీకెప్పటి చుట్టమో చిత్తగించవయ్యా" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరస్వామితో నాయికయగు అలవేలుమంగ విన్నవించుచున్నది.

రాగ లక్షణము :

సామవరాళి ప్రాచీన రాగము. ఇది ఇప్పటి వాడుక ప్రకారము మూడవ మేళకర్తయగు గాన మూర్తిజన్యము. స రి మ ప ద స | స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే ఎంతో ప్రచారమునందున్న యీ రాగము తన పేరునందే ఇముడ్చుకున్న వరాళి స్వరూపమును' 'ప మ గా' అనునప్పుడు, 'స రి గా' అనునప్పుడు చూపించుకొనుచున్నది. ఇంత అందమగు రాగమునందు ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకకుండుట కొంత విచిత్రముగనే యున్నది. ఇది భాషాంగము. 'స రి మ ప' అనునప్పుడు చతుశ్రుతి రిషభము, 'ప మ గా' అనునప్పుడు శుద్ధగాంధారమును కలిగి పూర్వాంగమున అసావేరి వలె ధ్వనించును.

సామవరాళి — ఆది

ఎన్నటి చుట్టమో యాకె నెఱుగ నేను
అన్నిటా నేనే నీకు నాలనంటా నుందును ॥ఎన్నటి॥

నెలత యెవ్వతో కాని నిన్ను బొడగనవచ్చె
చెలప చెమటలతో సిగ్గులతోడ
చెలుల చెప్పు మరుచుజేసి వాకిటనున్నది
తొలుత నీ వాపె మోము తోగి చూడవయ్యా ॥ఎన్నటి॥

వావి నీకేమౌనో కాని, వలపుల మాటలాడి
వే వేగ దురుము జార విరులరాల
దేవులవలె దలుపుదెరచి లోనికేతెంచె;
భావించి యాచైగురుతు పరికించవయ్యా ॥ఎన్నటి॥

యెంత పనికోగాని యేకతము గద్దనీని
కన్నడ గౌళ ప్రాచీన రాగము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. మేళకర్తల పుట్టుపూర్వోత్తరమునకు ముందే ప్రచారమునకు వచ్చియున్న రక్తిరాగములలో కన్నడగౌళ యొకటి. మేళకర్తలు ఏర్పడిన పిదప ఇట్టి రాగములకు జనక రాగములు నిర్ణయింపబడినట్లు తోచుచున్నది. ఇటీవలి వాగ్గేయకారులు కూడ యీ రాగము నందు రచనలుచేసి యున్నారు.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని ద ప మ గ స

కన్నడగౌళ–రూపకం

ఇటువంటి దాన నాకేటి యలుకే
గట కట తా రాగా గా దనేనా నేను? ॥పల్లవి॥

మాటలాడ కుండు గాని, మనసు లోపల నైతే
నాటినది తన మీద నా చిత్తము
కాటుక కన్నుల జూచి కసరుదుగాని నేను
వాటపు వలపు మీద వంతుబో లోలోనే ॥ఇటు॥

దగ్గరి రాకుందుగాని, తా నన్ను నంటినప్పుడే
వెగ్గళించి సిగ్గులెల్లా వీడ గలవే
యెగ్గు వట్టి వుందుగాని, యేపాటి నవ్వించినాను
అగ్గలపు సరసము లాడుదుబో నేను ॥ఇటు॥

నివ్వెర గుదితి గాని, నేడు నన్ను గూడ గాను
పవ్వళించి నప్పుడే పో పరవళము
యివ్వల శ్రీ వేంకటేశుడేక తమాయ నాతోను
జవ్వన భారము చేత జడిసీ బోతనువు! ॥ఇటు॥

కృం : 25– 366

ప. - గ మ పా ప మ || - ని ద ప ని సా ||
- ఇ టు వ - టి || - చా - - - న ||

- స ని ని ద ద ప ప మ మ గ || గ స రి గ మా - - ||
- నా - కే - - - టి - - - || య - లు - కే - - ||

- రి గ మ పా - || ని ద ద ప మా మ గ మా ||
- క ట క ట - || తా - - - రా - - గా ||

- ని స రి గ మా || ప మ గ గ స సా ||
- కా ద నే - - || నా - - నే - ను || ||ఇటు||

చ. - మ గ మ పా ప || మ గ ప మ గ గ స స ||
- మా - ట లా డ || కుం - - - డు గా - ని ||

- ని ధ ఫ ఫ ని ఫ || ని సా సా ||
- మ న సు లో - ప || ల నై తే ||

- ఫ ని స రి గ మ మ || గ స రి గ మా ||
- నా - టి న - - ది || త న మీ - ద ||

- ప ని సా ని ద పా ప మ || పా - - - - ||
- నా - - చి - - త్త - || ము - - - - ||

- ప ని ప నీ || సా స ని సా సా ||
- కా టు క క || న్ను ల - జూ చి ||

రి రి గ మ మ గ ప మ గా || సా ని స ని ద పా ||
క స - రు దు - గా - - || ని నే - - - ను ||

- ప ని స రి గ మ గ స || రి గ స స ని స ని ద ప ||
- వా - టు పు - - - - || వ - ల పు మి - - - ద ||

- ప ని సా స ని ని ద ద ప || స ని ని ద ద ప ప మ మ గ గ స ||
- వం - తు బో - - - - - || లో - - - లో - - - నే - - - || ||ఇటు||

అవతారిక :

ప్రథమ నాయిక విరహోత్కంఠ. నాయకుని చేతలకు తానెంత వ్యథ చెందినను ఆతనిని బాయలేని ప్రేమచే, "నీవెంత చేసినను ఎట్లు చేసినను యీవనవంతురాలనగు నేను నిన్ను బాయగలనా? ఇల్లాలినైన నాయందు నీ కరుణయుండుటయే నాకు చాలునులే! నిన్ను మాటలని దెప్పుటకు నాకు వశమా?" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు చెప్పుకొనుచు ఆతని కరుణను ఆర్థించుచున్నది.

కన్నడగౌళ–రూపకం

లోకపు నీ చేతలకు లోనేకాదా
నీకు మారుకొని యుండ నేరుపా నాకు ? ॥పల్లవి॥

వొడి వోని జవ్వనము వొడిగట్టుకొని నీతో
సడిబెట్టి యలుగగ సంగతే నాకు
చిడిముడి కోరికలు చిత్తములో నుండగాను
తడిసి నిన్ను బాయగ తగునా నాకు ? ॥లోకపు॥

వుప్పతిల్లు జన్నులు వురమున మోచుకొని
చిప్పిలనీ నేరాలెంచ జెల్లునా నాకు
ముప్పిరి మొగమోటలు మోముమీద నుండగాను
అప్పుడే నిన్నణకించ ననువా నాకు ? ॥లోకపు॥

నించుకొన్న జవ్వనము నిలువున బెట్టుకొని
చండసేసి పెనగగ సరవే నాకు
అండనే శ్రీ వేంకటేశ అంతలో నన్నేలితివి
అందుకాచి దూర దగ నవునా నాకు ? ॥లోకపు॥

కృతి : 23–218

(ఇది పెదతిరుమలాచార్యులవారి రచన.)

ప. - రి గ । మ మ గ గ స ॥ ని ధ ప । ని ని సా ॥
- లో - । క పు - నీ - ॥ చే - - । త ల కు ॥

ని స । రి గ మా గా ॥ సా । - - - - ॥
లో - । నే - - కా ॥ చా । - - - - ॥

- స । స స ని ని ధ ॥ ధ ని ప్రా । ని ని సా ।
- నీ । కు మా - - రు ॥ కొ - ని । యు - డ ।

రి గ మా । మ గ మా - ॥ ప మ గా । ప మ గా సా ॥
నే - - । రు - పా - ॥ నా - - । - - - కు ॥ ॥లోకపు॥

చ. - ప ప । ప పా - ॥ మా । రి గ మా ॥
- పు డి । వో ని - ॥ చి । వ్వ న ము ॥

- రి గ । మా పా ॥ ని ద ద ప । మా మ గ మా ॥
- వొ డి । గ ట్టు ॥ కొ - ని - । నీ - - తో ॥

- ని స । రి గ మా ॥ ప ప । ని ప నీ ॥
- ప డి । బె - ట్టి ॥ య లు । గ - గ ॥

- స । సా ని ద పా ॥ నీ । సా - - ॥
- సం । గ తే - - ॥ నా । కు - - ॥

- ని స । రీ - గ మా ॥ రి గ మా । మ గ గా సా ॥
- చి డి । ము - - డి ॥ కో - - । రి - క లు ॥

- స । స స సా ॥ గ స ని ద । ప నీ స ॥
- చి । త్తము లో ॥ నుం - - - । డ గా ను ॥

- ప ని । స సా స ॥ ని స ని । ద పా ప ॥
- త డి । సి ని న్ను ॥ ఱా - - । య గ - ॥

మ ప । స ని ని ద ద ప ప మ ॥ రి గ మా । గ గ సా ॥
త గు । నా - - - - - - - ॥ సా - - । - - కు ॥ ॥లోకపు॥

అవతారిక :

ప్రియుడు నాయిక ముగ్ధ మానవతి. ఈమెకు చెలి, "అతడు నీ కడకు వచ్చి విడెమియ్యగా ఏల వద్దందువే? ఉంగరములు మొదలగు ఆభరణములు ఇయ్యగా నీవు అలుక లేల చూపెదవే? నిన్ను కౌగిట నలమి కప్పురపు బాగాలు కొరికియ్యగా గైకొనక అలయింతురా? అతని వలపు చేతలను తెలుసుకొని ఆనందముతో ఒడబాటును చూపక వట్టి ముద్దరాలవలె నీ వేల యుందువే? పట్టపు దేవులలో మేటివైన ఓ అలమేలుమంగా! అతని చేతల కియ్యకొని ఆనందింపవమ్మా!" అని బుజ్జగించి, లాలించి చెప్పుచున్నది.

రాగ లక్షణము :

మనోహరి ప్రాచీన రాగము. తాళ్ళపాకవారి రచనల తరువాత ఇందు త్యాగరాజ స్వామివారి ఒక్క కీర్తనయే కనబడుచున్నది. నిజమునకు అతి మనోహరమైన ఈ రాగమునందు వాగ్గేయకారులు రచనలు చేయక యెందుకు వదిలినారో తెలియదు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. స రి గ మ ప ద స | స ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములుగా త్యాగరాజస్వామి కీర్తనమునందు కనబడుచున్నవి. లక్షణకారుల గ్రంథములయందు ఈ రాగమును గురించిన చర్చ ఇంతవరకును కనిపించుటలేదు.

మనోహరి — రుంపె

అలమేలు మంగవు నీ వన్నిటా నేరుపరివి
చలము లేటికి నిక సమ్మతించవే ! ॥పల్లవి॥

విడియము చేతికిచ్చి విభుడు వేడుక పడి
వొడి వట్టి సెనగగా నొద్దనకువే
వుడి వోని వేడుకతో నుంగరము చేతికిచ్చి
యెడయక వేడుకొనగా నియ్యకొనవే ! ॥అల॥

చిప్పిలు వలపు తోడ చెక్కిలి నొక్కుచు మోవి-
గప్పుర మందియ్యగాను కాదనకువే
కొప్పు దువ్వి బుజ్జగించి కొసరి మాటలాడి
అప్పసము నవ్వగాను అట్టె కానిమ్మనవే ! ॥అల॥

యిచ్చగించి శ్రీ వేంకటేశ్వరుడు నిన్ను గూడి
మచ్చిక గాగిలించగాను మారాడకువే
పచ్చడము మీద గప్పి పట్టపు దేవుల జేసి
నిచ్చలాన నేలుకొనె నీవూ గైకొనవే ! ॥అల॥

కృం : 25-31

ప. - పమ పాద । సాసస దస ॥ - పద స స దపమ । రిగ గరిరిస ॥
- అల మేలు । మంగవు - నీ ॥ - వ - న్ని టా - - - । నేరుప - రిది ॥

- సద సగ రిరిస । రిగ మగ గరిరిస ॥
- చలము లే - - - । టి - కి - నిం - - క ॥

- రిగ మా పా దస । దా పమ పా - ॥
- స - మ్మ తిం - - । - చ - వే - ॥ ॥అలమేలు॥

చ. - రిగ మా పా - మ । మరిగా గరిరిస ॥
- విడి యము - - । చే - తి కి - - చ్చి ॥

- గరిస సధ స । సగరిగ గరిరీ ॥
- విభుడు వే - - । డు - క పడి - - ॥

- పమ పాద । పదసా దపమ గరి ॥
- మొడి వట్టి । పె - న గగా - - - ॥

సగరిగ మపమ । పా - - - ॥ - పద సా రీ । సగ రీ గ గరీరీ ॥
వొ - - - ద్దన కు । వే - - - ॥ - వుడి వో ని । వే - డు క వో - - ॥

- రీ గ మా మ రీ గ । గ రీ రీ సా స ॥
- నుం - గ ర - మ్ము । చే - తి కిచ్చి ॥

- ప ద స రిం గ రిం రిం స । ద ప మ గ రి ॥
- యె డ య క - - - - । వే డు కొ న గ ॥

స గ రి గ మూ గ రి । సా గ రి గ మ పా ॥
ని - - - య్య కొ న । వే - - - - - - ॥

॥అలమేలు॥

అవతారిక :

ప్రాదలి నాయిక విరహోత్కంఠిత, స్వీయ, ముగ్ధ. ఈమెకు ఉపచారములు చేయుచు చెలికత్తెలు, "ఏమిమందులు వేసినను ఈమెకు సుఖము చేకూరదు. చిత్తజగురుడగు ఈమె నాథుని గొనివచ్చి ఆతనితో చికిత్స చేయించిననే ఈమె సుఖపడగలదు. మగువలకు వలపు తాపములయందు మగడుగాక మరేమి నుందు గలదు?" అని ఎకసెక్కములాడుచు ఆమెను మేలమాడుచున్నారు.

రాగ లక్షము :

సైంధవి ప్రాచీన రాగము. భాషాంగము. ని స రి గ మ ప ద – ని ద ప గ రి స ని ధ అనునవి ఆరోహణావరోహణములు. ఇది యిప్పటి 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. 'పా ద ప మా' – 'పా ద మా' అనునప్పుడు శుద్ధధైవతమును 'పా మా' అనునప్పుడు అంతర గాంధారచ్ఛాయగల శుద్ధ మధ్యమమును పలికించుట సంప్రదాయము. 'రి ని సా రి గ మా' 'రి గ మ రి గ సా' అనునవి తరచుగా వచ్చు ప్రయోగములు. వెంకటముఖి సంప్రదాయమున సంపూర్ణముగా యీ రాగము చెప్పబడి యున్నది. కాని వాడుకయందు నిషాదాంత్యముగనే కనబడుచున్నది. 'దేశాళం' అని త్యాగరాజపాకవారి రచనలలో కనబడుచున్న రాగమునకు స్వరూపము తెలియవచ్చుటలేదు. కాని యీ రాగమునందలి రచనలు కొన్ని మనోజ్ఞములుగా నుండుటచే వీటిని సైంధవి రాగమున స్వరపరచడమైనది. సైంధవి రాగమునందు త్యాగరాజపాక వారికి ఒక వంద సంవత్సరముల తరువాతి వాగ్గేయకారులైన క్షేత్రజ్ఞులవారి రచనలు కనబడుచున్నవి. దీనికి త్యాగరాజపాకవారి కాలమునందు పేరేది యున్నదో తెలియుటలేదు. కాని ఇది ప్రాచీన రాగమనుట మాత్రము తథ్యము.

సైంధవి—తిశ్రఏక

ఏమి మందు గద్దె యింతులాల యీ
రామకు దిరుపతి రాముడే మందు ॥పల్లవి॥

వెలసెటి విరహాన వేగేటి యింతికి
చెలియలాల మనమేమి సేతమే
చలి వేడి వలపుల చవిగన్న యీపెకు
వలపించిన తవ వరుడే మందు ॥ఏమి॥

పొది గొన్న తమకాన బొరలెటి కాంతకు
చెదరక మనమేమి సేతమే
వుదుటు గోరికల నొనరెటి యీపెకు
మదిలోపలి తన మగడే మందు ॥ఏమి॥

పొల్లవోని యాస బొరలెటి మగువకు
చెల్లబో మనమేమి సేతమే
కొల్లగా రతి నింతిగూడినా డీపెకు
నల్లని (శ్రీ) వేంకట నాథుడే మందు ! ॥ఏమి॥

కృ : 16(2)–108

(ఇది తాళ్ళపాక చిన తిరుమలాచార్యులచారి రచన)

ప. ని స రీ రి గ | మా గ రి సా || సా స గ రి ని | సా - సా - ||
ఏ - మి మం - | దు క - ద్దె || ఇం తు లా - - | ల - యీ - ||

సా పా పా | ప ప ని ద మా || గ మ పా మా | గ రి సా - - ||
రా మా కు | తిరు ప - తి || రా - ము డే | మం - దు - - || ॥ఏమి॥

చ. రి గ మా గ రి | స స రి ని సా || ని స రి గ మా | గ రి గ రీ - ||
వెల సె టి - | వి ర హా - న || వే - గె - టి | యిం - తి కి - ||

స ప పా ని ద | ద మ మ గ రీ || ని స రి గ మా ప మ | గ రి గ రి సా ||
చెలి యలా - | ల - మ - న || మే - మి - సే - - | - - - త మే ||

స ప పా పా | ప ప ని ద మా || ప ద ప ద ని ద ని | ద ప మ గ రి ||
చలి వే డి | వ లపు - ల || చవి గ - - - న్న | యీ - పె - కు ||

స ప పా పా ద ప | మ రి గ రి రీ || ని స రీ - గ మా | గ రి గ రి సా ||
వ ల పిం చి - - | న - త - న || వ రు డే - - - | మం - - - దు || ॥ఏమి॥

అవతారిక :

తినుటయు, తిరుగుటయు, పాప పుణ్యములు చేయుటయు, కంపులు ఇంపులు, కలవి, లేనివి ఊహించుటయు తప్ప వేరొక విధములేని యీ శరీరము కంతల బొంతవలె జీవుడు మోసి కొని తిరుగుచున్నాడే కాని, ముక్తిమార్గమును తెలుసుకొనలే కున్నాడు. శ్రీ వేంకటపతిని నమ్మి కొలిచిన వారికి జ్ఞానము, సుఖము మొదలగునవన్నియు కలుగుచున్నవి కదా అని అయ్యవారు యీ రచనయందు చెప్పుచున్నారు.

ఈ రచన లిరివ రేకునను కలదు. అందు దీని రాగము 'దేసి', దేశాళం యొక్క-లక్షణములుగాని సంపూర్ణ స్వరూపము గాని లభ్యముకానందున దీనిని, ఇతర దేశాళ రాగ రచనలను సైంధవిలో స్వరపరచడమైనది.

సైంధవి — ఆది

ఎన్నాళ్ళున్నా నిట్లె కదా
విన్నని వెరగులె వేడుకలాయ ॥పల్లవి॥

భువి నెట్టున్నా బోయేదే కా
చవులకు జవియగు శరీరము
ధ్రువమని యీ సుఖ దుఃఖ రోగములు
భవముల కిదియే బంధము లాయ ॥ఎన్నా॥

ఎంత వొరలినా నిదే తాగద
కంతల కంతల కాయమిది
బొంత దగులుచుక పొరలగ బొరలగ
సంత కూటములె సరసము లాయ ॥ఎన్నా॥

కైపుసేసినా ఘనమౌనే కా
పాపము బుణ్యము పైపైనే
యీ పుట్టుగునకు ఈ వెంకటపతి
దీపించగ బెను ధెరు వొకటాయ! ॥ఎన్నా॥

ప. నీ సా సా స ని | సా రి గ | రీ - - ||
ఎన్నా ళ్లున్నా - | నిన్నెక | దా - - ||

మా ప ప ద ప ప మ | గ రి గ స | రి ని సా ||
వి న్న ని వెర గు లె | వే - డుక | లా - య ||

||ఎన్నా||

చ. స ప పా పా ప మ | ప ని ని ద | ద ప పా ||
భు వి నె ట్టు న్నా - | బో - యే - | దే - కా ||

మ మ ప ప ద ప మ మ | గ రి గ | మా - - ||
చ వు లకు చ వి య గు | శ రీ ర | ము - - ||

ప ని ని ద ద ప ప ప | ప మ ప మ | మ గ రి స ||
ధృ వమ ని యీ - సు ఖ | దుఃఖ - | ఖ రో - గ ము లు ||

ని ని స స రి గ మా | గ రి గ స | రి ని సా ||
భ వ ము ల కి ది యే | ఖం - ద ము | లా - యె ||

||ఎన్నా||

అవతారిక :

ఇందు నాయిక ప్రౌఢ. ఈమె "నేనేమి చేసినను, ఎట్లు చేసినను నీవు ప్రాణువలె నిశ్చలుడవై యున్నావు కారణమేమి ? నాకడ వేసాలు వేసిన నీకత లెల్ల నేనే పై కొని కూడిన యప్పుడు బైటపడినది." అని నాయకని మందలించుచున్నది. ఇందు ఆయ్యవారు అనన్య సామాన్యమైన శృంగార సౌరభములను సరసమైన పదములతో చిత్రించినారు.

సైంధవి—చాపు

మీద మీద వలపెక్కె మేలు మేలోయి
చీదర రేచేవు నన్ను చెల్లు లేవోయి ॥పల్లవి॥

నిద్దురో నివ్వెరగో నేనేమో చెప్పగాను
వొద్దనుండే వూ కొనవు వోలు మేలోయి
పెద్దరిక మో బీరమో బెట్టి వీడె మడిగితే
కద్దనవు లేదనవు గర్వమేలోయి ॥మీద॥

కాకలో వీకలో కడు నేను నవ్వినను
మాకు వలె నున్నాడవు మతక మౌనోయి
వేక మో వెరపో వేగనే జేయి వేసితే
కేకరించి ములిగేవు గేలి యేలోయి ॥మీద॥

ఆసలో వాసులో అండ నేను నిలుచుంటే
మేసుల గాగలించేవు మెస్తిలేవోయి
బాసతో శ్రీ వేంకటేశ పంతాన నన్ను గూడితి
వేసము లెల్లా దీరె వింతలాయ నోయి! ॥మీద॥

కృం : 28–91

ప. ప పా | ప మ గ రి || గ రీ | సా సా ||
మీ ద | మీ - ద - || వ ల | పె క్కె ||

ని సా | రి గ మా ప మ || గ రీ | గ రి సా ||
మే లు | మే - లో - - || - యి | - - - ||

ని సా | రి గ మ రి || గ రీ | గ రి రి ప సా ||
చీ ద | ర - రే - || చే వు | న - - - న్ను ||

ని సా | రి గ మా || పా - | ప మ గ రి గ మ పా ||
చె ల్లు | లే - వో || యి - | - - - - - - - || ॥మీద॥

చ. - - మ | మా మా || ద ప ప మ గ | రి రి సా ||
- - ని | ద్దు రో || ని - - - - | వ్వే ర గో ||

- - ని | సా రీ || రి గ మా - రి | గ రి రీ ||
- - నే | నే మె || చె - ప్ప - - | గా - ను ||

- - స | పా ప మ || గ రీ | గ రి స స ||
- - వ | ద్ద నుం - || డే - | వు - కో న ||

స గ రి ని | సా సా || రి - గ మ | పా పా ||
వు - - - | వో యి || మే - - - | లో యి ||

- - ప | పా ప మ || ప ద ని ద నీ | ని ద పా పా ||
- - పె | ద్ద రి క || మో - - - - | చే - - ర ||

మా రి గ । మా పా ద ప ॥ ప మ రి । గ రి రి ॥
మో హె - । ట్టి వీ డె - ॥ మ డి గి । తే - - ॥

- - స । ప మ ప ద ని ద ॥ నీ ని ద । ద ప మ రి గ రి ॥
- - క । ద్ద న వు - - - ॥ - లే - । ద - - - న - ॥

రి ని । సా రి గ ॥ మా ప మ గ రి । సా స రి గ మ ॥
వు గ । ర్వ మే - ॥ లో - - - - । - యి - - - ॥ ॥మీద॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక మానవతి. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని చిలిపి చేతలకు ఓర్వక, "నీవు చేయు పథకములు నాకు తెలియవా? ఇందరు సతులను ఒడబరచి వారిని వేధించనేల? ఊరకే యుండరాదా? మగువలను ఏలి గుంపులుగా జేసి తలలు వంచుకొనునట్లు చేయుట నీకు తగునా? ఊరకే యుండలేవా? నన్ను వేడుకొని నాతో నానందించి పువ్వులను వేసెదవేలా? నీకు బొద్దుపోక నీ కూరిమి సతులకు పోరులు పెట్టి ఆనందించుటయేనా నీ పని?" అని నాయకుని మందలించు చున్నది.

సైంధవి (దేశాళం)—రూపకం

ఇంతేసి మతకాలు నే నెఱుగనివా
పొంత నుండి నవ్వేవు బొద్దు వోదానీకు ॥పల్లవి॥

తారుకాణ లంతేసేల తగవు నడపరాదా
గారాపు నీ వెఱుగని కల్ల వున్నదా
కూరిమి సతులమూక కూరిచి తలవంచేవు
పోరులేల పెట్టేవు బొద్దు వోదానీకు ॥ఇంతే॥

వొడ బరచగనేల వూరకే వుండగరాదా
తడవితిమా నీ వింతయు నేరవా
కడగడ లటుదొక్కి కమ్మినన్ను వేడుకొంటా
బుడికేవు నన్ను నీవు బొద్దు వోదా నీకు ॥ఇంతే॥

నివ్వెరగందగ నేల నిచ్చలాన నుండరాదా
బవ్వనపు నా చేత నీసలిగె కాదా
యివ్వల శ్రీ వేంకటేశ యిట్టె నిన్ను గూడితివి
పువ్వులనేల వేసేవు బొద్దు వోదా నీకు? ॥ఇంతే॥

కృం : 27–81

ప. ని స రి గ మా ప మ || గ రి గ రి సా ||
ఇం = తే - సి - - || మ త కా - లు ||

గ రి ని స రి గ || మా - - - - ||
నే - నె అ గ ని || వా - - - - ||

ప ద ప ద ని ద నీ || ని ద ద ప మా ||
పొం త నుం - - - డి || న - వ్వే - వు ||

రి గ మా పా ద ప || మా ప మ గ రి సా ||
పొ ద్దు వో దా - - || నీ - - - - కు || ఇంతేసి.

చ. ప ప పా పా || మా ప మ గ రి సా ||
తా రు కా ణ || లం తే - నే - ల ||

ని స రి గ మా ప మ || గ రి గ రి సా ||
త గ వు న డ - - || ప - రా - దా ||

ప ద ప ద ని ద నీ || ని ద ద ప ప మ ||
గా - రా - - - వు || నీ - వె అ గ ని ||

రి గ మ ప పా ద ప || మా ప మ గ రి సా ||
క - ల్లి - వు - - || న్న - - - - దా ||

ప ప పా ప ప || మా ప మ గ రి సా ||
కూ రి మి స తు || ల - - మూ - క ||

ని స రి గ మా ప మ || గ రి గ రి సా ||
కూ రి చి - త ల - || వం - చే - వు ||

ప ద ప ద ని ద ని || ని ద ద ప ప మ ||
పో రు లే - - - ల || పె - ట్టే - వు - ||

రి గ మ ప పా ద ప || మా ప మ గ రి సా ||
పొ ద్దు వో - దా - - || ని - - - - కు ||

॥ఇం లేని॥

అవతారిక :

ఇందలి నాయిక జాణ, ఖండిత. ఈమె నాథునితో "నీవు కావలెనన్న నేను వద్దంటినా? నిన్నేమైన గద్దింపులతో అడ్డకుంటినా? నీ గుణములనేమైన దిద్దుటకు ప్రయత్నించితినా? నీ వద్ద నేనెట్లుండినను యుండితిని గాక, చలముతో నిన్నేమైన సాధింపవచ్చితినా? ఉన్నవి లేనివి కల్పించి తారుకాణలేమైన బెట్టితినా? అవ్వలయేమైన అనుకొని నవ్వుకొన్నానేమోగాని, నిలువునా నిన్ను ఏమైన అని నొప్పించితినా? పంతములాడి వంతులు వేసుకొని నిన్నేమైన భంగపరుప జూచితినా! నీవు నాకెంత చనవిచ్చినా ఇచ్చెదవు గాక నీ వెరుగవా? ఊరకున్నవారితో వూరే ఓపదు సుమా!" అని తన నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని కల్లబొల్లి మాటలను ఖండించి చెప్పుచున్నది.

సైంధవి (దేశాళం)—త్రిశ్రఏక

ఊరకున్న వారితోడ వూరునోప దెఱుగవా
చేరినాతో సుద్దులెల్లా జెప్పేవు గాక

వద్దని నీతో నేను వాదులాడి చేనా ॥పల్ల వి॥
గద్దించి యప్పటి నిన్ను గాదనేనా
తిద్ది నీ గుణాలు నేడు తీరుచ వచ్చేనా
వొద్దనే నీ వెట్టుండినా నుంటివి గాక ॥ఊర॥

చలపట్టి నిను నేను సాధించ వచ్చేనా
కలవి లేనివి తారు కాణించేనా
నిలువుకు నిలువే నిన్ను నేశా లెంచేనా
వెలినెంత నవ్వినా నవ్వితివి గాక ॥ఊర॥

పంతమాడి సారెసారె బంగించ దొరకొనేనా
వంతులకు నంతేసి వాసి పట్టేనా
యింతలో శ్రీవేంకటేశ యెనసితి వినునన్ను
యెంత చనవిచ్చినాను ఇచ్చేవుగాక !

కృం: 27–161

ప. పా ప పా మ | గా రి సా స || ని స రి గ | మ మ గ మా - ||
ఊ ర కున్న | వా రి తో డ || వూ రు నో వ | దె రు గ వా - ||

ప ని ద ప ద ప | మ ప మ గ రి గ || మ ప మ గ రి గ | సా సా - - ||
చే - రి నా - తో | సు ద్దు - లె ల్ల - || చె ప్పే - వు - - | గా క - - || ॥ఊర॥

చ. రి గ రి సా | రి ని సా సా || ని స రి గ మా ప మ | గ రి గ రి సా ||
వ ద్ద ని ని | తో - నే ను || చా - దు - లా డి - | చే - - - నా ||

రి గ రి సా | రి ని స స స స || ని స రి గ మా ప మ | గ రి గ రి సా ||
గ - ద్దిం చి | య - ప్పటి నిన్ను || గా - ద - నే నా - | - - - - - - ||

స ప పా పా | ప ద ప మా గ || రి ని స రి గ రి | గా మా - - ||
తి ద్ది నీ గు | ణా - లు నే డు || తీ - రు చ వ - | చ్చే నా - - ||

ప ద ని ద సా | ని ద ద ప మ మ || రి గ మా ప మ గ రి | సా - - - - ||
వొ ద్ద నే - నీ | వె ట్టుం - - డి నా || నుం - టి వి - గా - | క - - - - ||
॥ఊర॥

అవతారిక :

ఇందు నాయిక ముగ్ధ. తన నాథునియందు గల ప్రేమాతిశయమున చెలులతో "నేను స్వామికి అడిగినప్పుడు ఆనందము నియ్యనిదానినా? నాకు ప్రేమలేఖ లంపుట, ప్రియములు చెప్పింపుట, కానుకలంపుట, దగ్గర వున్నప్పుడు పాదములంటి మ్రొక్కుట ఏల చేసేనమ్మా నా ప్రియమగు స్వామి? అందరి సతులలోను నన్ను ఎక్కువగా గారవించునని నాకు తెలుసునమ్మా!" అని చెప్పుకొనుచున్నది.

రాగ లక్షణం :

హిందోళము ప్రాచీన ప్రసిద్ధ రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు భైరవి జన్యముగానున్నది. కాని కొందరు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా కూడ పాడుచుందురు. 'ప్రాచీనమగు పాఠము ఇది' అని నిర్ణయించుటకు వీలు కాకున్నది. నిజమునకు దీనిని చతుశ్రుతి ధైవతముతో పాడినచో ఒక సొంపు కనబడుచున్నది ప్రాచీనులు బహుశః ఇట్లే పాడియుండిరేమోనని తోచుచున్నది. హిందుస్తానీ సంగీత ప్రభావము కర్నాటక సంగీతముపై ప్రసరించిన కాలము నుండియే, ఈ రాగము మార్పు చెందినదా యను ప్రశ్నకు సమాధానము దొరకుటలేదు. తాళ్ళపాకవారి తరువాత దీనిని ఇటీవలి వాగ్గేయకారులు పాడియున్నారు. కాని మధ్యకాలపు రచయితల రచనలు ఇందు కానరాకుండుట వలన ఎట్టి నిర్ణయములు చేయుటకును వలనుపడకున్నది. ఇందలి తాళ్ళపాకవారి రచనలు 22వ మేళ జన్యముగా పాడదగిన హిందోళ రాగమునందే స్వరపరుపబడినవి.

ఆరోహణ : స మ గ మ ద ని స, అవరోహణ : స ని ద మ గ స

హిందోళ—ఆది

రమ్మనగా దనతో నే రానంటినా
చిమ్మిచు నింత ప్రియము చెప్పనేలనాకు ॥పల్లవి॥

చెల్లవిరి దనమాట వినని తినా నేను
చెల్లబో నా కేల సేవ సేసినె తాను
యెల్లవారి దా నేలి నెవ్వరి బోలుదు నేను
బల్లిదుడు నా కేల ఖాతిపడి దానూ ॥రమ్మనగా॥

చెప్పినట్లెల్లా నేను సేయకుండే దాననా
అప్పటి లేక లేటికి నంపినె తానూ
కప్పురపు పడిగల కాంతలు గాచు కుండగా
విప్పుచు నాకుగా నేల వేగించినె తానూ ॥రమ్మనగా॥

గక్కున దా గూడగాను కాదు గూడదంటినా
ముక్కు మోవ సాగి లేల మొక్కినె తాను
యెక్కువ శ్రీ వేంకటేశు డెనసె చా నన్ను నిట్టె
పెక్కుసతులలోననె పెద్ద నేనీ దాను ॥రమ్మనగా॥

శ్లం : 17–208

ప. గ మ ద ని సా గ స స ని । ద ని ద మ । గ మ గ స ॥
ర - మ్మ న గా - - - - । ద న తో - । నే - - - ॥

ని స ని ధా ని సా । మ గ గా । గ స సా ॥
రా - నం - టి నా । - - - । - - - ॥

సా ని ద ని సా । - - మ గ । సా - - ॥
చి మ్మ చు నిం త । - - ప్రి య । ము - - ॥

ద ని స స ని ని ద మ ని । ని ద దా మ । గ గ సా ॥
చె - ప్ప నే - - లె నా - । కు - - - । - - - ॥ ॥రమ్మనగా॥

చ. మా ని ద మా - - । గ మ గా మ గ గా సా ॥
వె ల్ల వి రి - - । త న మా - - - ట ॥

ధ ని సా గ స ని స మ గ । సా మ గ । గా మా ॥
వి న నై - - - తి నా - । - నే - । - ను ॥

గా మ ద ని సా ని ద । ని ద మా । మా ద మ గా ॥
చె ల్ల బో - - నా - । కే - ల । నే - - వ ॥

స మ గ మ ని ద మా । గా మ గ గా । సా - - ॥
నే - - సీ - - నె । తా - - - । ను - - ॥

ద ని ద మా గ గ స । గ మ ని ద । నీ సా ॥
యె - ల్ల వా రి తా - । నే - లీ - । - నే ॥

స మ గ స ని గ స ని । దా ని స ని ద । ని గ సా ॥
ఎ - వ్వ రి బో - లు దు । నే - - - - । ను - - ॥

స గ స ని సా - - । ని ద ని ద । మా - - ॥
బ - ల్లి దు డ - - । నా - కే - । ల - - ॥

మ ని దా ని స ని ద మా । గ మ గా । సా - - ॥
తా - తి ప - డీ - - । తా - - । ను - - ॥ ॥రమ్మనగా॥

అవతారిక :

ఇందు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు అన్యకామినులతో కలసి వచ్చిన చిన్నెలను గమనించియు, నాయిక కోపించుకొనక ఆతనిని లాలించి, పదములు పాడి, చేయెత్తి మ్రొక్కి, తన ప్రేమాతిశయమును వెల్లడిజేయుచు తన చేతలకు తానే సిగ్గునడునట్లు నాయకుని ఆదరించుటను చూచి చెలికత్తెలు నాయకుని మందలించుచున్నారు.

హిందోళ—త్రిపుట

నీ వేల సిగ్గుపడేవు నెట్టన దలవంచుక
భావించి భావించి నిన్ను బైకొని మెచ్చిని ॥పల్లవి॥

వాడలు దిరిగి నీవు వచ్చిన రాక చూచి
వేడుకలు వెదచల్లీ వెలది
జాడలతో నీ మోము చంద్రకళలు చూచి
వీడెపు నోటనే వేమారు బొగడిని ॥నీవేల॥

వుదుటు దమకమున వుండే నీ వునికి చూచి
కదిసి నవ్వులు నవ్వి గలికి
పొదిగిన నీ శిరసు వువ్వులదండలు చూచి
యెదుట నిలుచుండి చేయెత్తి మొక్కిని ॥నీవేల॥

గక్కున వస్తా వచ్చి కౌగిట గూడగా చూచి
చెక్కులు నొక్కి నిన్ను జెలియ
నిక్కి శ్రీ వేంకటేశుడ నీ మన్ననలెల్లా జూచి
పక్కన నీ మీదటి పదాలు పాడిని ! ॥నీవేల॥

కృం : 19–34

ప. - - సా | స ద ని ద మా || గ మ ద మ | మ గ గా సా - ని ||
- - నీ | వే - - - ల || నిగ్గు - - | ప - - డే - - ||

సా ధ ని | సా గ గ సా || గ మా | ద ని సా - ని ||
వు నె - | ట్ట న - - || త ల | వం - చు - - ||

గ గ సా ద ని | సా సా || స గ మ గ స | స స ని ద ని ||
క - - భా - | వం చి || భా - వం - చి | - - - - ని ||

సా గ మ | ధ ని సా ని ద మా || గ మ గ స | గ మ ద ని ||
న్ను పై - | కొ - - ని - - || మె - - - | చ్చి - ని - || ।।నీవేల।।

చ. - - మా | ని ద ద మా || గ మ ద మా | గ మ గ గ సా ||
- - గ | కుం - - న || వ స్తా - - | వ - - - చ్చి ||

- - ధ ని | సా గ గ స || గ మా | ద మ దా ని స ని ద ||
- - కో - | గి ట - - || కూ డ | గా - చూ - - - - ||

మా ధ ని | స స గ గ స ని || సా ధ ని | స గ మా గ మ గ గ ||
చి చె - | కుం లు నో - - - || కిం ని - | న్ను - - చె - లి - ||

సా స | గా మా || గ మ ద మ | దా - ని సా స ని ||
య ని | కిం (శీ) || వెం - క - | టే - - శు డ - ||

సా ద ని | సా గ స స స ని ద || ని స ని ద మా | దా - ని సా ||
నీ మ - | న్న = = న - - - || లె - ల్లా - - | చూ - - చి ||

- - సా | మ గ మ గ సా || గ గ స ని స | స స ని ద ని ని ||
- - ప | క్క - - - న || నీ - - - - | మీ - - - ద టి ||

ని ని ద మ | ద ద మ గ మ మ గ స || గ మా | దా - ని సా - ని ||
ప - దా - | - - - - లు - - - || వా - | డీ - - - - - ||

గ గ సా సా | స ద ని ద మా ||
ని - - నీ | వే - - - ల ||

।।నీవేల।।

అవతారిక :

ముగ్ధ యగు నాయిక చేతలను నాయకుడైన శ్రీ వేంకటేశ్వరునకు ఆమె చెలి, విన్నవించుచు, "మీ ఉద్దండపు చేతలు కట్టిపెట్టుడు. మోవిచ్చి చేతులెత్తి మ్రొక్కిన యాపెకు మీయందు ప్రియముండదా? అంతకుమించి దగ్గరినచో కాలుచేతులు తాకి దేవరలు ఎక్కడ పవిత్రులగుదురోయని భయపడుచున్నది. కొలువులో తమరుండగా గోరింట పూవులను అందించినది. ప్రియములేకున్న ఇట్టివి ఇత్తురా? పలుకబోయిన పలుకుల యందలి వ్యంగ్యములు ప్రియములౌనో అప్రియములౌనో ఎఱుగని ముద్దరాలు మా చెలి. తమకు ఆరతి పట్టి సర్వాంగ శోభలను అందించినది. అట్టి మా చెలి యందు తప్పులు పట్టుదురా? ఆమె ముగ్ధత్వమును ఎరుగని వారా తమరు?" అని నాయిక భావములను స్వామికి విశదీకరించుచున్నది.

హిందోళ–రూపకం

పెద్దలు మీ రంతేసి పెనగ నేల
వుద్దండపు నీ చేతలు వుట్టిపెట్టవయ్యా ॥పల్లవి॥

మోవిపండు గానుకిచ్చె మొక్కె నీకు జేతులను
సేవ లింకానేమి యాపె సేసునయ్యా
కావిరించి దగ్గరితే కాలుదాకు జేయి దాకు
దేవర వంటి నీ కంతేసి తగదయ్యా ॥పెద్దలు॥

గోరంట పూవంది ఇచ్చె కొలువున నిలుచుండె
పేరి యిచ్చకము లేమి పెంచునయ్యా
వేరె మాటలాడబోతే వెంగెమౌనో వెగచౌనో
ఆ రీతి దొరవు నీ కవి చెల్లవయ్యా ॥పెద్దలు॥

ఆరతిచ్చె నానాంగాల నన్నిటికి సమ్మతించె
కూరిమి నిన్నెట్లాను కొసరునయ్యా
యీరీతి శ్రీ వేంకటేశ యింపు లేదో సొంపులేదో
ఆరితేరినట్టి నీకు ఆన భూనదయ్యా ! ॥పెద్దలు॥

కళ్ళం : 27–91

ప. మ ద ని సా - || ని ద ని ద మా - గ మా ||
పె ద్ద లు మీ - || రం - - - తే - - సి ||

స గ మా మ ద మ గ సా - ని || ని ధ ని సా - - ||
పె - న గ - - - నే - - || - - - లా - - ||

- మ దా - ని స స || గ గ సా స ని ద ని స స ||
- వు ద్దం - - డపు || నీ - - చే - - - త లు ||

స గ స ని స ని ద ని ద మ ద మ || గ మ గ స గ స ని ధ ని స గా ||
ఉ - - ట్టి - - పె - - ట్ట - - || వ - - - - - - - య్యా - - ||
॥పెద్దలు॥

చ. - ద ని ని ద దా మ || గా - మ ద మ గ మ గ గ ||
- మో వి పం - - డు || గా - ను - - కి - - చ్చె ||

- స స స గ మ గ స || గ గ స ని ని ధ ని సా ||
- మొ క్కె నీ - - - కు || జే - - - - తు ల ను ||

- ని ద సి సా - || గ స గ మా మ || ద ని ద మా మ || గ మ గ గ మా - ||
- నే - వ లిం - || కా - - నే మి || యా - పె నే సు || న - - - య్యా - ||

- మ గ మ దా మ || స ని ద ని ని సా ||
- కా - వి రిం చి || ద - - గ్గ రి తే ||

- స గ మా గ మ గ గ స || ని స ని ని ద ని స స ||
- కా - లు దా - - - కు || చే - - - యి ద్దా - కు || ||పెద్దలు||

అవతారిక :

నేను తేటతెల్ల మగునట్లు నా గుట్టు చెప్పుకొనవలెనా? నీ యందు నాకు గల ఆశ తెలియని వాడవా? చేయిబట్టి చేరదీసిన వాడవు నన్నేలుకొనజాలవా? సేసవెట్టి సంతసించిన వాడవు నన్నేలు కొనజాలవా? సేసవెట్టి సంతసించిన వాడవు చెనకి నన్నేలక మానేవా? తమకము సాపుకొనజాలక వేడుకొనుచుంటినిగాని, నన్ను పిలిన వాడవు నా యింటికి రాక మానేవా? శ్రీ వేంకటేశ్వరుడా! నీ యందు గల మక్కువ ఎక్కువై బ్రతిమాలుకొందునే గాక వేరేమి గలదు?'' అని అనురాగ పరవశయగు నాయిక నాయకునితో చేలన మొరపెట్టుచున్నది.

రాగ లక్షణము :

రీతిగౌళ ఒకప్పుడు 20వ మేళకర్తగా భావించబడుచుండెడిది. కాని వక్ర సంపూర్ణ మగు దీనిని తరువాతి కాలమున మేళముగ భావింపక 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా ప్రచారమునకు తెచ్చియున్నారు. ఘనరాగ ఉత్తర పంచకమునందు గల రాగములలో నిది యొకటి. ఇందు సకృత్తుగా శుద్ధధైవతమును పలికించెడి సంప్రదాయమున్నదట. కాని ఇప్పుడు వాడుక యందు ఇది కనబడదు. త్యాగరాజస్వామి యిందు శృంగారపదములు చెప్పి యున్నాడు. తరువాతి పదకర్త లెవ్వరును ఇందు పదములు చెప్పినట్లు తెలియవచ్చుటలేదు. స గ రి గ మ ని ని స | స ని ద ప ద ని ద మ గ స అనునవి ఆరోహణా వరోహణములు.

రీతిగౌళ — రూపకం

తెలిపి చెప్పేనంచే తేటతెల్లమి నాగుట్టు
కలసిన వాడవు కరుణించవయ్యా ॥పల్లవి॥

మోము చూచిన వాడవు మోహించక మానేవా
కోమలపు దాననై కొసరే గాక
చేయిట్టిన వాడవు సేవగొనక మానేవా
దా మెన కోరికలతో దమకించేగాక ॥తెలిపి॥

సేస వెట్టిన వాడవు చెనకక మానేవా
ఆసపడ్డదాననై యడిగే గాక
బాస యిచ్చిన వాడవు పైకొనక మానేవా
నీ సూటి వలపుల జిమ్మిరేగే గాక ॥తెలిపి॥

యీడ నన్నేలిన వాడ వింటికి రాక మానేవా
జోడైన చాననయి సొలసే గాక
కూడితి విట్టై నన్ను గొబ్బున శ్రీవేంకటేశ
జాడెఱగక మానేవా చాటి చెప్పే గాక ॥తెలిపి॥

శృం : 24–328

ప. ప ప పా ని ద ద మ || మా ప మ గ రి రి గ రి స సా ||
తెలి పి - - చె - || ప్పే - - - - నం - - - లే ||

- ని స ని ఫ నీ || స స మ మ గ రి గ మ ||
- తే - ట - తె || ల్లమి సా - - - గు ట్టు ||

- గ మ ని స ని ద మా || మ ని నీ సా - ని సా ||
- క లి సి - - - స || వా - - డ - - వు ||

- ని ద ని స ని ద ద మ || మా ప మ గ రి ని స గ రి || గ మ
- క రు ణిం - - - చ - || వ - - - - - - - - - || య్య - ॥తెలిపి॥

చ. - స పా మా || గా ప మ గ రి రి గ రి స ||
- మో ము చూ || చి న - - - వా - - - ||

సా సా రి స ని సా || - ని ఫ నీ సా ||
డ వు - - - - || - మో - హిం చ ||

నీ సా మా ప మ గ రి || గా మా - - ||
క మా నే - - - - || వా - - - ||

- గ మ ని ని సా || ని ద ప ద ని స ని ద మా ప మ గ రి ||
- కో - మ ల పు || దా - - - న - - - నై - - - - ||

గా గ మ పా ని ప ప మ గ రి || రి గా రి సా - - ||
- కో స రే - - గా - - - || క - - - - - - ||

- గ మ ని ని ప || - ని ని సా - ని సా ||
- చే - ము ట్టి - || - న - వా - - డ ||

సా రి స ని ప ని సా || - ని సా గ గ ||
వు - - - - - - || - నే వ గొ న ||

మా - - గ రి || రి గా రి సా - - ||
క - - మా - || నే - - వా - - ||

- ని స గ రి సా || ని స ని స ని ద ద ని ద ని ద మ ప మ గ రి ||
- దా - మె న కో || రి - క - - - ల - - - - - తో - - - ||

గ గ మ పా ని ప ప మ గ రి || రి గా రి సా - - ||
- ద మ కిం - - చే - - - || గా - - క - - ||

॥ చెలిపి ॥

అవతారిక :

మొదలి నాయిక మానవతి, ప్రౌఢ. నాయకుని యందుగల అనురాగముచే, ఆతని దుడుకు చేతలను తెలిసిన దైనను, కటువైన మాట యన జాలని కోమలి. ''నెయ్యని పోసుకోరాదు. నీళ్ళను చల్లగరాదు. జాము రాత్రి గడచిన వెనుక నీవు వచ్చి, నాయందనురాగము చూపు చున్నావు. ఎట్లు నీ కోడబడుదును! నీతో నవ్వుచు మాటలాడుదమని యత్నించినను నీవు పరాకున నుందువు. నీరాక కలయో నిజమో తెలియకున్నది. నా వలపు విచ్చల విడియాయె'' నని అనునయముగా శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించుకొనుచున్నది.

రీతిగౌళ — రూపకం

నెయ్యని పోసుకోరాదు నీళ్ళని చల్లగరాదు
చెయ్యార గంటిమి నేడు చేరి నీతో పొందుట ॥పల్లవి॥

ప్రేమము చాలా జేసి పెక్కు సతుల నీతోను
మోము చూడ సిగ్గువడి ముసుగుతో నున్నదాన
జాముపోయి వచ్చినీవు సరసములాడేవు
యేమని నేనియ్యకొందు నేటిజన్మమయ్య ॥నెయ్యని॥

పలుమారు నీతోనవ్వి పరాకై వుండిన నీతో
పలుకగ సిగ్గువడి భావింపుచు నున్నదాన
కలగన్నట్లా వచ్చి కందువలంచేవు నన్ను
బలిమి యేమున్నది నాబదుకు నీ చేతిది ॥నెయ్యని॥

మచ్చికతో నిన్నుగూడి మన్నించిన నీతోను
పచ్చిసేయ సిగ్గువడి పదరక వున్నదాన
యెచ్చుగా శ్రీ వేంకటేశ యిట్టెనన్ను నేలితివి
విచ్చన విడాయ నా విభవము లెల్లను! ॥నెయ్యని॥

శ్లం : 14—25

ప. పా ప స ని ద మా || గ రి గ రి సా ||
నె య్య - ని - బో || సు కో రా - దు ||

సా సా రి స ని ఫ || ని స గ రి గ మ ||
నీ ళ్ల ని - చ - || ల్ల గ రా - దు - ||

ని ప ని ని సా || ని ద మ ప మ గ రి ||
చె - య్యా - ర || గం టి మి నే - - డు ||

రి గ మ ప ని ద మ || మ గ రీ గ రి సా ||
చే - రి నీ - తో - || పొం - - - దు లు || ॥నెయ్యని॥

చ. గా మ పా ని ప ప మ గ రి || సా రి స ని ఫ నీ ||
ప్రే మ ము - - చా - - - || లా జే - - - సి ||

ఫా ని స గ రి || గా మా మా ||
వె క్కు స తు ల || నీ తో ను ||

గా మ పా ని ప మా ప మ గ రి || సా రి స ని ఫ నీ ||
మో ము చూ - - - - - డ - || సి గ్గు - వ - డి ||

ఫ ని ని సా ని || స గ గ మా మ || గా మ ని ద మ || ని ప ని సా స ||
ము సు గు తో - || ను - న్న చా న || జా ము వో - యి || వ - చ్చి నీ వు ||

ని ప ని ని సా || గ మ గ రీ రీ సా రి సా ||
స ర స ము లా || డే - - - - - - వు ||

ని స గ రీ స రీ స రీ ని || ని ద ప ద ని సా ని ద మా ||
యే - - - మ - ని - నే || ని - - య్య కో - - - దు ||

రి గ మ ప ని ద మ || మ గ రీ రి గా రి సా ||
నే - టి జ - - న్మ || మ - - - - - య్య || ॥నెయ్యని॥

అవతారిక :

ఈమె స్వీయ ప్రౌఢ. నాయకుని చేష్టలను చక్కగా నెరిగినది. ఐనను తనయందు మక్కువ గలిగిన నాథుడురాగా, "నిన్ననే నేమింయు జంకించను. నీ చేష్టలకు కోపించుకొనను. భయపడను. నీకు నాసర్వస్వమును ఎప్పుడో అర్పించియున్నదానను. నీవు కోరినచో ఇందందునా నీసేవచేయుచు సన్నిధిని యుండుమన్నను యుండెడిదాననేకదా! నీయందు యెగ్గుపెంచి నీతో వాదులాడి నిన్నునొప్పించెడి దానను కాదుసుమా! ఓ శ్రీవేంకటేశ్వరుడా! నేను నీఅలమేలు మంగనేకదా!" అని 'నాయిక స్వామివారికి విన్నవించుకొనుచున్నది.

రాగ లక్షణము :

మాళవశ్రీ ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియజన్యము ప్రాచీనరాగము. ఇందు ముద్దుస్వామిదీక్షితులవారు, త్యాగరాజస్వామివారు చేసిన రచనలు ఒకటి రెండు కానవచ్చుచున్నవి. దీక్షితులవారి రచనయందుగల రాగస్వరూపము నిశ్చితమై మనోజ్ఞముగా కనబడు చున్నది. దీని నాధారముగా నుంచుకొనియే తాళ్లపాకవారి రచనల నూహించుటకు ప్రయత్నము జరిగినది. ఇంతమనోజ్ఞమగు రాగమునం దితరులెవ్వరును రచనలేల చెప్పలేదు? లేక చెప్పినను దొరకలేదేమో! ఇది పరిశోధించవలసిన యంశము. స గ గ మ ప ని ని స, ని ని ద ప మ ప ని ద మ మ గ స అనునవి ఆరోహణావరోహణములు. అయినను ఈ రాగమును మధ్యస్థాయి గాంధారము, తారస్థాయి పంచమము వరకు పాడుట పద్ధతియని తోచుచున్నది. అనగా దీనిని కురంజి, పున్నాగవరాళివంటి రాగములవలె మధ్యమ కృతియందు పాడుకొనవలసి యుండును.

మాళవశ్రీ—రూపకం

అప్పణిచ్చేనిదె నీకు ననుమానించకు మిక
చిప్పిల మోహించిన నీ చేతిలోని దానను ॥పల్లవి॥

యెంత నవ్వినా మేలే యెరిగిన విభుడవు
చెంత నుండి మరియేమి సేసినా మేలే
యింతమాత్రమునకే యెగ్గులెంచ తప్పులెంచ
సంతోసాన నీకులోనై సమ్మతించే దానను ॥అప్పణి॥

అలయించినా మేలే ఆయము లెరుగుదువు
కొలువు యిట్టె సేయించు కొన్నా మేలే
మలసిన మాత్రానకే మచ్చరించ నెచ్చరించ
చెలగుదు నీపాదాల సేవచేసేదానను ॥అప్పణి॥

చేరి కూడితివి మేలే శ్రీవేంకటేశుడవు
యీరీతి నలమేల్మంగ నేమన్నా మేలే
సారె యీమాత్రానకే జంకించ బొంకించ
మేరతో నుండుదు నిన్ను మెచ్చేటిదానను! ॥అప్పణి॥

శృం : 14–88

ప. గ మ పా మా ॥ గ మ ప మ గ గ సా ॥
అ ప్ప ణి చ్చే ॥ ని - దె - నీ - కు ॥

సా గ స ని ధ ఫా ॥ మ ప ని ని స స ॥
అ ను - మా - - ॥ నిం - చ కు మిక ॥

గ మ పా - మ గా ॥ ప మ గా స ని సా ॥
చి ప్పి ల - - మో ॥ హిం - - చి న నీ ॥

ధ ని సా స ని స గా స ॥ స ని ధ ని ని ఫ మ ఫ ని స ॥
చే - - తి లో - - ని ॥ దా - - - - - న - ను - ॥ ॥అప్పణి॥

చ. ధ ని సా స గ స ॥ నీ - ధ పా పా ॥
యెం త న వ్వి - - ॥ నా - - మే లే ॥

మ ప ని ద ని స ॥ గ మ గ గి సా - - ॥
యె రి గి న వి భు ॥ డ - - - వు - - ॥

సా గ స ని ద పా ।। ని ద మ గ మా ।।
చెం త - నుం - డి ।। మ రి యే - మి ।।

ని ద పా ని ని సా ।। గ మ గ గ సా - - ।।
సే - - సి - నా ।। మే - - - లే - - ।।

గ మ పా - ప ।। మ గ మా - - । ని స గా మా ।। ప మ గా మా ।।
యిం త మా - త్ర ।। మున కే - - । యె గ్గు లెం చ ।। త ప్పు లెం చ ।।

గ మ పా - మ గా ।। ప మ గా సా - ని సా ।।
సం తో సా - - న ।। నీ - కు లో - - నై ।।

ద ని సా ని సా స గా ।। స ని ని ద ని ప మ ప ని స ।।
స - మ్మ తిం - - చే ।। దా - - - - - న - ను - ।। ।।అప్పణి।।

అవతారిక :

ఖరితో నొకరు వంతులు పడుచు, తమ తగవులను దీర్చమని నాయకుని వేడుకొనుచు, వలపు మత్సరమున వాదులాడుకొను చెలులు నాయకుని అనుగ్రహము తనపైననే కలదను తగవులు తీర్చలేక నవ్వుచున్నాడేమోనని, ఆ నవ్వును తనమగాక ప్రక్కనున్న చెలిని పోళన చేయుటకేనని భావించుకొనుచున్న ఇరువురు ప్రేమగర్భితలగు నాయికల చర్యలను, ఇందు అన్నమయ్యవారు వర్ణించుచున్నారు. ఇందు నాయకుడగు శ్రీవేంకటేశ్వరుడు నవ్వుట తప్ప వేరేమియు పలికినట్లు కనబడదు. ఆ నవ్వులయందెట్టి మర్మములు గర్భితమై యున్నవో రసహృదయులగు ఆ భామలకే యెరుక.

రాగ లక్షణము :

ఫలమంజరి ప్రాచీనరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 22 వ మేళమగు ఖరహరప్రియజన్యము. 'స గ మ ద స । స ని ద ప మ గ మ రి స' అనునవి ఆరోహణావరోహణములు. దీనికి దగ్గరగా 'కానడ' రాగముకలదు. ఇందుగల సంచారములు తెలుసుకొనుటకు త్యాగరాజస్వామి వారివి రెండుకీర్తనలు మాత్రమే వినబడుచున్నవి. ఒకప్పుడిదియు మంచి ప్రచారముననున్న రాగమేగాని, ఇందు ఇతర వాగ్గేయ కారుల రచనలు దొరుకుటలేదు. దీనిని ఫళవంజరము అనుటయు కలదు.

ఫళవంజరం — ఝంపె

ఎదురు గుదురుగాను యేల నవ్వినే
యెదుగా తడవుకుండి యేల నవ్వినే ॥పల్లవి॥

వసుసలు వంతులును వనితలమాడుకోగా
యిరవైన విభుడు తానేల నవ్వినే
తరమిడి నిద్దరము తన్ను దగ వడిగితే
యెరవులు సేసుకొని యేల నవ్వినే ॥ఎదురు॥

వొక్కరొక్కరము సొమ్ములొసర సిరిచూడగ
యిక్కువైన రమణుడు యేల నవ్వినే
చక్కగామాలోనే మమ్ము సంతసియించుమంటాను
యిక్కడా మామోము చూచి యేల నవ్వినే ॥ఎదురు॥

మోవిమీది గుఱుతులు మూసుకొనే మమ్ముఁజూచి
యీవేళ శ్రీవేంకటేశుఁడేల నవ్వినే
భావించి మమ్మేలితివి పాడి దిద్దుమంటేను
యే వెలదులతోనైన నేల నవ్వినే ! ॥ఎదు

కృం: 19–48

ప. - గ మ ప ప ప | ప మ గ మ రి స || - స ని ధ సా | గా మా - ||
- ఎ దు రు గు దు | రు - - - గా ను || - యే - ల న | వ్వి నే - ||

- గ మ ద స స | స ని ద సా స ||
- యె దు గా త డ | వు - - నుం డి ||

- స ని ద ప మా | గ మ ప మ గ మ రి స ||
- యే - ల - న | వ్వి - - - నే - - - || ॥ఎ

చ. - మ ద ని ని ప | ప మ గ మ ప మ గ మ రి ||
- వ రు స లు - | వం - - - తు - లు - ను ||

- స స స స ని ధ | ని ద సా గా మ ||
- ప ని త ల - - | మా - డు కో గా ||

- గ మ ద స స | స ని ద ప మ గ మా ||
- యి ర వై - న | వి - భు - డు - తా ||

గ మ పా ప మ గ మ | రి సా - || - గ మ ద సా | స ని ద స స సి ||
నే - ల న - వ్వి - | నే - - || - త ర మి డి | ని - - ద్ద ర ము ||

- ని ద స గ గ | మ రి రి సా || - ద స గ మ రి రి | సా ని ద స |
- త - న్ను త గ | వ డి గి తే || - యె ర వు - లు - | చే సు కొ ని |

మ ద సా ని ద ప మ గ మ | రి సా - ||
యే - - ల - న - - - | వ్వి నే - || ॥ఎ

అవతారిక :

విభుడు, చనవిచ్చిన వాడు, వినయము చేసేవాడు, ప్రియములు చెప్పేవాడు, దయ గల వాడు, మెచ్చి సరసము లాడేవాడు. "ఈతనిని కోపించి విరసములాడి వెంగెములాడి వొప్పించి తప్పించుకు తిరుగ గలనా? ఇటువంటివాడె నా విభుడైన (శ్రీ) వేంకటేశ్వరుడు!" అని చెలితో నాయిక చెప్పుచున్నది.

రాగ లక్షణము :

శుద్ధదేశి ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. ఇందు త్యాగ రాజస్వామివారి కీర్తన ఒకటి మాత్రమే కనబడుచున్నది. స గ రి గ మ ప మ ని ద ప ద ని స | స రి గ స ని ద ప మ రి మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. వక్ర సంపూర్ణముగా యీ రాగమును మా గురువులు చెప్పియున్నారు. రాగ సంచారములు రచనయందు గమనించి గుర్తించుకొన వలసి యున్నది. ఇందు తాళ్ళపాకవారి రచనలు కనబడుచుండుటచే, ఒకప్పుడు బహుళ ప్రచారము నందుండి క్రమముగా లుప్తమై పోయిన రాగములలో ఇదియు నొకటియై యుండునని తోచుచున్నది.

శుద్ధదేశి — రూపకం

ఇటువంటివాడు తాను యెదురాడేనా నేను
చిటుకన జెప్పినట్టు సేసేనే తనకు ॥పల్లవి॥

వినయము సేసే చోట వెంగెము లాడగ రాదు
చనవిచ్చిన చోటను జరయరాదు
మనసొక్కటైన చోట మంకులు చూపగరాదు
ననువులు గలిగితే నమ్మకుండరాదూ ॥ఇటువంటి॥

ప్రియము చెప్పేయప్పుడు బిగిసె ననగరాదు
క్రియగల పొందులు తగ్గించగరాదు
నయమిచ్చి మాటాడగా నవ్వక మానరాదు
భయతో భగుళగాను చాగగ రాదు ॥ఇటువంటి॥

పచ్చిదేర గూడగాను పంతము లడుగరాదు
కచ్చుపెట్టి చెనకగా గాదనరాదు
ఇచ్చట శ్రీ వేంకటేశు డింతలోనే నన్ను గూడె
మెచ్చి సరస మాడగా మితి మీఱరాదు ! ॥ఇటువంటి॥

కృం : 18–219

ప. ని స గ రి గా || ప మ గ రి సా || మ ప ని ద నీ || సా ని ద ప మ గ రి సా ||
ఇ టు వం - టి || వా డు తా - ను || యె దు రా - డే || నా నే - - - - - ను ||

మ ప ని ద నీ || స స ని సా సా ||
చి టు క - న || చె ప్పి - న ట్టు ||

రి గ మా గ రి సా ని ద పా || ని ద ద ప ప మ మ గ గ రి రి స ||
నే - - నే - - నే - - || త - - - న - - - కు - - - || ॥ఇటువంటి॥

చ. ప ప పా ని ద ద ప || మ మ రి గ రి రి ||
వి న య ము - - - || నే నే - చో - ట ||

ని స రి గ రి గ మా || ప మ మ గ రి రి స ||
మె - గె - ము - లా || డ గ రా - - దు - ||

స ని ద ని ప ద మ || ప ని ద నీ సా ||
చ - న వి - చ్చి న || చో - - - ట ||

ధ ని సా రి గ మా ప మ గ రి || సా - ని సా - - ||
జ - ర య - - - - - - || రా - - డు - - ||

మ మ ని ద ని ప || ని ద నీ సా ||
మ్ము న సొ క్క మై - || న - చో ట ||

ద ని సా రిం గ మా గ రిం || గ రిం సా సా ||
మం - - కు - లు చూ - || ప గ రా దు ||

ద ని స గ రిం గ మా గ రిం సా || మ గ గ రిం రిం స స ని ని ద ద ప ||
న - ను - వు - లు గ - లి || గి - - - తే - - - - - - - ||

సా స ని ద ప మ || పా ని ద ద ప ప మ మ గ గ రి ||
న మ్మ కుం - - డ || రా - - - - - - - - - దు - || ।।ఇటువంటి।।

అవతారిక :

నాయిక తన అనుంగు దూతికలకు తన నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని తోడి తెమ్మని అతనికి చెప్పవలసిన ప్రియములు చెప్పి పంపగా, ఆ చెలుల సౌందర్యమునకు ఆనందించిన స్వామి, వారి మనోభావముల నెరిగిన ఆ పరమాత్ముడు వారికి పరవళములు దీర్చి ఆనందింప జేసెను. వారు "మేము పెదవులపైగల పలు గాటులతోను, అంగములపైగల నఖక్షతములతోను కస్తూరి యంటిన వదనములతోను మా చెలికడ కెట్లు పోగలము? పోయి యేమని బొంకగలము? ఆమె నీ కొరకు ఎదురు తెన్నులు చూచుచున్నది. నీవు మనసు పట్ట జాలక యిట్లు చేసితివి. మీ యిద్దరి తమకములును భాగున్నవి. ఇప్పుడేమి చేయవచ్చును? ప్రొద్దు ప్రొద్దుటనే ఎట్లబద్ధము లాడవలెను?" అని మొరబెట్టు కొనుచున్నారు.

రాగ లక్షణము :

మధ్యమావతి ప్రాచీన భక్తి రాగములలో నొకటి. దీనిని భాషాంగమని కొందరు లక్షణకారులు చెప్పుకొన్నారు. కాని భాషాంగ లక్షణములు యిప్పుడీ రాగములో కానవచ్చుటలేదు. ఇది 22వ మేళ జన్యముగా కనబడుచున్నది. స రి మ ప ని స | స ని ప మ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలనేకములు గలవు. సుమారు మూడు నాలుగు వందల యేండ్ల క్రిందటివగు రచనలయందుకూడ యీ రాగ స్వరూప మిప్పటి యట్లే కనబడుచున్నది. దీనిని మధుమాద్ సారంగ్ అని ఉత్తరాది సంగీతజ్ఞులు చెప్పుదురు.

మధ్యమావతి — ఆది

ఇద్దరి తమకము నిటువలెనే
పొద్దున నేమని బొంకుదుమయ్యా ? ॥పల్లవి॥

లలినీకధరము లంచమియ్యగా
పలుసోకులయి పరగెనవే
పిలువగరాగా బెరసి నిందవడె
భళిభళికి నేమని బొంకుదమయ్యా ? ॥ఇద్దరి॥

అడుగు కొనుచు నిన్నంటి పెరగగా
తడయక నఖములు తాకెనవే
తొడుకొని రాగా దూలు మీదబడె
పొడవుగ నేమని బొంకుదమయ్యా? ॥ఇద్దరి॥

పెగ్గులు చెవిలో బ్రియములు చెప్పగ
ముక్కున జవ్వాది మోచె నిదే
యిక్కడ శ్రీ వేంక టేశుడ నడివడె
పుక్కటి నేమని బొంకుదమయ్యా? ॥ఇద్దరి॥

శృం : 19—33

ప. రి ప మ రి రి స స । ని స రి స రీ - - ॥
1. ఇ ద్ద రి త మ క ము । ని టు వ లె నే - - ॥

రి మ మ పా ని ప । స ని ప మ రి స ని స ॥
పొ ద్దు న నే మ ని । బొం - కు ద మ - య్యా - ॥ ॥ఇద్దరి॥

2. రి ప మ రి రి స స । ని స రి స రీ - - ।
ఇ ద్ద రి త మ క ము । ని టు వ లె నే - - ।

రి మ మ ప ని స రీ । మ రి స ని ప మ రి స ॥
పొ ద్దు న నే - మ ని । బొం - కు దు మ - య్యా - ॥ ॥ఇద్దరి॥

చ. మ మ మా ప ని ప మ । రి మ ప మ రి రి సా ॥
ల లి నీ క ధ ర ము । లం - చ మి - య్య గా ॥

ని స రి మ రి స రి మ । ప ని స ని ని ప పా ॥
ఫ లు స్తో - కు ళ్ళు - । ఫ ర గె న వే - - ॥

ప ని స రి మ రి రి స । స రి స ని ప ని ని స ॥
పి లు వ గ రా - గా - । బె ర సి నిం - ద వ డె ॥

ప ని స రి ని స ప ని । మ ప రి మ రి ని సా ॥
సొ ళ తి కి నే - మ ని । బొం - కు దు మ - య్యా ॥ ॥ఇద్దరి॥

అవతారిక :

ఇందు నాయిక విరహోత్కంఠయై యున్న విధమును నాయకునికి విన్నవించుచు, ఆమెను ఆదరింపుమని చెలులు శ్రీవేంకటేశ్వరునకు చెప్పుచున్నారు.

మధ్యమావతి — రుంపె

ఎటువంటి వలపో యెవ్వరి కొలది గాదు
ఘటనతో దమకించి గనుగొనవయ్యా ! ॥పల్లవి॥

తళుకున నిన్నుజూచి తలవంచుకొని యింతి
తలపోసీ నీ రూపు తనలోననె
నిలువు జెమటతోడ నిట్టూరుపులతోడ
చెలరేగి గుబ్బతిలీ జిత్తగించ వయ్యా ! ॥ఎటు॥

కోరినిపై నాస పడి గొబ్బునను సిగ్గుపడి
వేర బెట్టి మాటలాడీ బెదవులనె
సారపు తురుము తోడ జవ్వనభారము తోడ
ఆరితి నివ్వెరగందీ నాదరించవయ్యా ! ॥ఎటు॥

కొగటికి జెయ్యి చాచి కన్నులనే నీకు మొక్కి
మూగిన మోవి యిచ్చీ మతకాననె
చేగదేర నిన్నుగూడె శ్రీవేంకటేశుడ
వీగ దలమేలుమంగ వినోదించవయ్యా ! ॥ఎటు॥

కృం : 25–24

ప. - రి మ పా ప మ | రి రి స స ని ఫ || ని స రీ మ రి రి స | రి మ పా - ||
- ఎ టు వం టి - | వ ల పో యె - - || వ్వ రి కొ ల - ది - | గా - దు - ||

- ప ని స స రీ ని స | ప ని మ పా మ ||
- ఘ ట న తో - - - | ద - మ కిం చీ ||

రి మ ప ని ని ప మ | రి రి సా - ||
కు ను గొ న - - - | వ - య్యా - ||

॥ఎటువంటి॥

చ. - మ మ మ ప మ రి స | రి స ని ఫ ని స ||
- త ళు కు న - - - | ని - న్ను - జూ చి ||

- ఫ ని స రి మ రి | రి మ ప మ రి స స ||
- త ల వం - - చు | కో - ని - యిం - తి ||

- రి మ ప ని ని | స ని ప మ రి రి || ని ప రి మ ప మ | పా - - - ||
- త ల పో - సి | నీ - - - రూ పు || త న లో - - న | నే - - - ||

- ని స రి మ ప మ రి | రి స ని స సా స ||
- ని - ట్టూ - - - రు | పు - ల - తో డ ||

- ప ని సా స | ని స ని పా మ || - రు మ ప ని ప మ | రి మ ప మ రి స స ||
- చె ల రే గి | గు - బ్బ తి లీ || - చి త్తగిం - - - | చ - - - వ - య్యా||

||ఎటువంటి||

అవతారిక :

పాంచభౌతికమగు శరీరమునందు విహరించు జీవుడొకడు, వానిని నడిపించెడి నాథుడొకడు వుండగా, మంటి ముద్దవంటి ఈ దేహమునకు బంధములను తగుల్చుకొని వాని కొరకై పడరాని పాట్లు పడుచుండెడి జీవుని తెలిని తక్కువ తనమునకు విచారించుచు, వెలుగు వెల్లువ వంటి వేంకటేశ్వరుని కృపా దృష్టిని పొందవచ్చునని అయ్యవారు చెప్పు చున్నాడు.

రాగ లక్షణము :

ఈ ముఖారి రాగము అతి ప్రాచీనము. భాషాంగము. ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా చెప్పుకొనవచ్చును. ఆరోహణమున చతుశ్రుతి ధైవ తమును, అవరోహణమున శుద్ధధైవతమును వచ్చుట పరిపాటి. 'స ని ద మా' 'ప ని ద మా'— 'ప ద మా' అను సందర్భములలో అవరోహణమే అయినను, చతుశ్రుతి ధైవతమే పలుకును. వెంకటముఖి సంప్రదాయమున చెప్పిన ముఖారియు, జ్యేష్ఠక్షుని పదములయందలి ముఖారియు ఇంచుమించు ఒకటిగానే యున్నవి. భాషాంగ స్వరము చతుశ్రుతి ధైవతమైనచో ఈ ముఖారి నట భైరవి జన్యముగను, భాషాంగ స్వరము శుద్ధ ధైవతమైనచో ఖరహరప్రియజన్యముగను చెప్పు కొనుటకు అవకాశము కలుగుచున్నది. వెంకటముఖి సంప్రదాయమున ఈ రాగము నారీ రీతి గౌళ జన్యము. కొందరు ఇతర గ్రంథకర్తల మతములో నిది ఖరహర ప్రియ జన్యము. ఇటువంటి రాగములకు జనక రాగములను నిర్ణయించుటకు పాటింపదగిన ఒక నియమము మా గురువుల వలన తెలుసుకొంటిని. సకృత్తుగా వచ్చి భాషాంగ స్వరూపమును నిర్ణయించుటకు మాత్రము తోడ్పడు స్వరమును వదలి, అన్యస్వరములను గమనించి, జనకరాగమును నిర్ణయించవలెను. ఈ నియమము చెప్పుటకు సులభముగానే యున్నది. కాని నిర్ణయము చేయుటకు దిగినప్పుడు మాత్రము కష్టముగానే యున్నది. కారణము ముఖారి రాగమునందలి రెండు ధైవతములును, ప్రత్యేకమైన ఒడుగులు, బరువులు, మొదలగు వాటితో రాగ స్వరూపమును నిర్ణయించునది గాను, 'ఇది ఎక్కువగా వచ్చును, ఇది తక్కువగా వచ్చును' అని చెప్పుటకు వీలు లేకుండగను, వుండుటవలన వెంకటముఖియు, ఆధునికులును కూడ సరిగానే చెప్పి యున్నారనక తప్పదు. కాని ఇంకొక్క సంప్రదాయమున్నది. ఇటువంటివే గాక ఔడవ పాడములైన కొన్ని రాగములకు జనక నిర్ణయము చేయునప్పుడు 72 మేళకర్తలలో ఒకటి నుండి ప్రారంభించి, ముందుగా ఏ మేళకర్తకు యీ రాగము అన్వయించుటకు వీలుగా నున్నదో, ఆ మేళకర్త జన్యమని చెప్పు

వచ్చునను మతము కూడ ఒకటి యున్నది. ఏది యెట్లున్నను ముఖారి చతుశ్రుతి ధైవతముతో ఎక్కువగా రాగస్వరూపమును వ్యక్తము చేయుచు ఒప్పుచున్నది.

ముఖారి — ఆది

ఎట్టు దరించి నిదె యీ జీవుడు
బట్ట బయలుగా బరిచి నొకటి ॥పల్లవి॥

చెడని మంటిలో బేసిన ముద్దే
నడుమ ముంచు కొన్నది వొకటి
తడియని నీరై తడి వొడ మింపుచు
వడసిని వేపుర వడితో నొకటి ॥ఎట్టు॥

పాయని తను దీపనములుగా నటు
చేయుచు మదివేచి నొకటి
కాయపు చుట్టరికమ్ములు సేయుచు
రేయుబవలు విహరించి నొకటి ॥ఎట్టు॥

ఇన్నియు దానే యేచి కపటములు
పన్ని నిదె లోపల నొకటి
వెన్నెల చూపుల వేకచేత నిను
యెన్నికతో గడు నెదరి నొకటి ! ॥ఎట్టు॥

అ : 11(2)–61

ప. పా ప ప చా సా | రీ రీ గ రీ | సా ని ద ||
ఎ ట్టు ర రిం చి | ని దె యీ - | జీ వు డు ||

పా ద ప మ మ ప మ | గ రి మా | ప ప పా ||
బ ట్ట బ య లు గా - | బ ర చి | నొ క టి || ॥ఎట్టు॥

చ. పనిని ని దదఁమ | మపపద | మప పప ||
ఇ - న్ని యుతా - నే - | యే - చిక | పటములు ||

రిమపపదప పమ | గరిమమ | పా - - ||
ప - న్ని - ని దెలో - | పలనొ క | టి - - ||

మమప దసా సరిఁ | రిఁమ గరిఁ | సస రిరిఁ ||
వె - న్నెల చూపుల | మేఁక చే - | శ - నిను ||

సరిగ రిఁసా నిద | మమపద | సస సా ||
యె న్నిక తోకడు | నె దిరీ - | నొ క టి || ॥ఎట్టు॥

ఉపోద్ఘాతిక :

పరమార్థము నెరుగక దానములు చేయుట, పూజలు, వ్రతములు మొదలగు పుణ్యకార్యములు చేయుట, సత్సంతానములు, సంసారములు చేసుకొనుట, ధనకనక వాహనాదులను సంపాదించుట, చదువులు చదివి విజ్ఞానమును పొందుట, అన్నియు తనలో గల శ్రీహరిని తెలుసుకొననిచో వృధాయే కదా! శ్రీ వేంకటనాథుని నమ్మి భజింపని వానికి ఎన్ని యున్నను అన్నియు నిష్ఫలములే యగునని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

ముఖారి–ఆది

వెరపులు నొరపులు వృథా వృథా
ధరపై మరియంతయును వృథా! ॥పల్లవి॥

తడయక చేసిన దానంబులు వృథ
యెడనెడ నెఱిగిన యెఱుక వృథా
ఒడలిలోన హరి నొనరగ మతిలో
దడవని జీవమె తనకు వృథా! ॥వెరపులు॥

జగమున బడసిన సంతానము వృథ
తగిలి గడించిన ధనము వృథా
జగదేక విభుని సకలాత్మని హరి
దెగి కొలువని బుద్ధియును వృథా! ॥వెరపులు॥

పనివడి కూడిన పరిణామము వృథ
వొనరగ నుండిన వునికి వృథా
ఘనుడగు తిరువేంకటగిరి హరిగని
మననేరని జన్మములు వృథా! ॥వెరపులు॥

ప. ని ధ స స స స రి రి | రి మా మ | పా ద ప ||
వె ర పు లు వొ ర పు లు | వృ థా వృ | థా - - ||

మ మ పా ద ప మా | గ రి స స | సా - - ||
ధ ర పై మ రి యు | త యు ను వృ | థా - - || ॥వెరపులు॥

చ. మ మ ప ప ప ని ని ద చా | ప ద సా | ని ద స సి ||
త డ య క చే - సి - న | చా - నం | బు లు వృ థ ||

స రి గ రి సా రి స ని ద | మ మ ప ద | పా - - ||
ఎ డ నె డ నె రి - గి న | యె రు క వృ | థా - - ||

ప ద స స స స స స స | స ని ని ద | ద ప ప మ ||
ఒ డ లి లో - ని హా రి | నొ స ర గ | మ తి లో - ||

ప ప ద ప మా ప మ గ రి | స రి గ రి | గ స సా ||
ద డ వ ని జీ - - వ మె | త న కు వృ | థా - - || ॥వెరపులు॥

అవతారిక :

మానవులకు సహజముగా నుపకరించు మంచి గుణములను చెప్పుచు నేర్పు, ఓర్పు, కరుణ, సరసత, కూరిమి, వెరవు మొదలగునవి కలిగిన వారికి సర్వ సుఖములు చేకూరుననియు, కలిమి, బలము మొదలగు వానికంటె ఆపదలు వేరేమియు లేవనియు, శ్రీహరి కటాక్షమును కోరుకొనుచుండెడి యభిమతమొకన్న యింకేమియు లేదనియు అన్నమయ్యవారు ఈ రచన యందు వివరించుచున్నారు.

ముఖారి — చాపు

నేర్పుకంటె బెన్నిధి గద్దా
ఓర్పుకంటె సుఖమొకటిక గద్దా? ॥పల్లవి॥

కరుణకు నెక్కుడు గతి యిక గద్దా
సరసత కెక్కుడు సరిగద్దా
గురుమతి జిత్తము కూరిమి నిలిపిన
వెరవుకంటె విధమిక గద్దా? ॥నేర్పు॥

కలిమికంటె జీకటి మరి కద్దా
బలిమి కంటె నాపద గద్దా
గెలుపు (గ) దెలిసి లంకించిన మతితో
జెలగుకంటె నిజసిరి యిక గద్దా? ॥నేర్పు॥

పాయము కంటె నపాయము గద్దా
కాయపు రోతకు గడ గద్దా
పాయక వేంకట పతికృప గోరిన
యీ యభిమతమున కెదురిక గద్దా? ॥నేర్పు॥

ప. ని ద స | రీ గ రి || సా స | ని ద ద మ || పా - | పా - - ||
నే - ర్పు | కం - చె || చె న్ని | ధి - క - || గ - | ద్దా - - ||

మ ప మ | పా ద ప || మ మా | గ రి రి స || రీ మ | పా - - ||
ఓ - ర్పు | కం చె - || సు ఖ | మొ క టి - || గ - | ద్దా - - || నేర్పు ||

చ. మా మ | మా మా || ప ద ప | ప మ గ రి || స రీ | మా మా ||
పా య | ము కం || చె - - | న - పా - || య ము | క ద్దా ||

మ ప ప | ప ని ని ద ద్దా || ద మా | ప ని ని ద ద్దా || సా - | సా సా ||
కా - య | పు - రో - - || త కు | గ - డ - - || గ - | ద్దా - ||

మ పా | ప ద సా || ద స రీ | గ రి రి స || రి రీ | మ మ గ రి ||
పా - | య క వేం || క ట - | ప - తి - || కృ ప | గో - రి న ||

రీ స రీ | గ రి రి స || స సా | ని ద ద మ || ప ని | ని ద ద్దా సా ||
యీ - య | భి - మ త || మున | కె - దు - || రి గ | క - - ద్దా ||
||నేర్పు||

అవతారిక :

ప్రథమ నాయిక విరహోత్కంఠిత. నాథుని రాకకై ఆర్తితో వేచియున్న సమయమున "పూవులేల బెట్టేరే అవి రతిరాజు బాణములుగదా! గంధమేల పూసేరే, అది మలయ పవనుడు జల్లు మత్తుమందు గదా! సొమ్ములేల బెట్టేరే, ఇవి అన్నియు నా నాథుడైన (శ్రీ) వేంకటేశ్వరుడు బెట్టినవే గదా! నాథుని రాకకై పరితపించుచున్న నాకు ఇవి అన్నియు బాధాకరములు గదా!" అని యామె చెలులతో మొరబెట్టుకొను చున్నది.

ముఖారి—త్రిపుట

తతిగాని తతినేల తమకించేరే
మతిలోని నొప్పి గొంత మాన నియ్యరే! ॥పల్లవి॥

పతి బాసి వున్న చాన బలు విరహపు వేళ
యిత వంటా విరులు నాకేల యిచ్చేరే
రతిరాజు నమ్ములివి రంట దెప్పరపు వేళ
కతుకున నాటు జేసు గవిళన నిడరే! ॥తతి॥

కందున జవ్వనమున గావరించి వున్న వేళ
యింద మంటా గందము నాకేల పూసేరే
మంద మారుతాన కవి మచ్చు చల్లే చొక్కుమందు
యిందుకేల పెట్టె గట్టి యింటిలోన నిడరే! ॥తతి॥

(శ్రీ) వేంకటేశునొద్ద సిగ్గువడి వున్న చాన
చేవదేర నిప్పు డేమి సింగారించేరే
యీవల నాతడు గూడె యీ సొమ్ము లన్నియును
వేవే లాతడిచ్చినవె వేగిర పడకురే! ॥తతి॥

కృం : 17–221

ప. - - గ రి | సా సా || స స స ని ద | ద మ మా ||
- - త తి | గా ని || త తి - - - | నే - ల ||

- - రి మ | పా స ని ని ద దా || సా - | సా - - ||
- - త మ | కిం - - - - - || చే - | రే - - ||

- - ప ద | స రి గ రి రి గ సా || సా ద రి స ని | ని ద దా పా ||
- - మ తి | లో - - - ని - - || నో - ప్పి - - | కొం - - త ||

- - రి మ | పా ద ప ప మ గ రి || రి స రి మా - | పా స ని ని ద దా ||
- - మా - | న - - ని - - - || య్య - - - - | రే - - - - - ||
||తతి||

చ. సా ప ద | పా ప మ గ రి || రి స రి | ప మ గ రి రి స ||
- ప తి | ఖా సి - - - || వు - న్న | దా - - - న - ||

సా ధ స | రి మ మా || మా ద ప మ గ రి | రి స సా ||
- బ లు | వి ర హా || పు - - - - - | బే - ళ ||

- - రి మ | పా ద ప || ప మ పా ద ప | ప మ ప మ గ రి రి ||
- - ఇ త | వం ట - || వి - రు - - | లు - - - - - - ||

మా ని ద | దా ని ద రి సా ని || ని ద దా | పా - - ||
నా కే - | ల - - యి - - || చ్పే - - | రే - - ||

- - ప ద | సా రీ || రి స రీ | ప మ గ రి రీ గ స ||
- - ర తి | రా జు || న - మ్మ్మి | లి - - - వి - - ||

సా స | సా రీ గ రి రి స || స ని ని ద ప ద | సా సా ||
- రం | ట ధె - - - - || స్ప - ర్ - పు - | వే ళ ||

- - ప ద | సా సా || సా ద రి స ని | ని ద దా పా ||
- - క తు | కు న || నా - టు - - | జే - - సు ||

- - రి మ | పా ద ప ప మ గ రి || స రి మా | పా స ని ని ద దా ||
- - గ వి | ళ - - న - - - || ని - డ | రే - - - - - || ||తతి||

అవతారిక :

ఇందు నాయిక ప్రేమోత్కంఠిత, ప్రౌఢ. "నీవు నాయందు దయకలిగి నాతో నుండి నప్పుడు విరసములైన ఎన్ని తిట్లు తిట్టినను అవి వెగటుగా నుండవు. నీవు నన్ను ఎన్ని విధములుగా ఆదరించినను అవి యన్నియు ఇష్టములే యగును. ఇద్దరమొకటై యున్నప్పుడు నన్ను ఎన్ని విధముల కౌగిళులయందు అలయించినను అవి ఆనందములే యగును. అట్టి వేళల యందు యెంగిళులనుకోనరాని పనులు ఎన్నిచేసినను, అవి ఇంపులై మనసునకు గిలిగింతలే పెట్టును. వెయ్యేల నీ వెగటులన్నియు వేడుకలాయ"నని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని నెయ్యపు చేతలను మెచ్చుకొనుచు ఈమె ఆనందించు చున్నది.

రాగ లక్షణం :

వేళావళి ప్రాచీన రక్తిరాగములలో నొకటి, ఇప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు గౌరీ మనోహరి జన్యము. 'స రి గ మ ప ద స | స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు అచ్చటచ్చట కనబడుచున్నవి.

వేళావళి — ఆది

తగు తగు నీ దొరతనము లిక
వెగటు లన్నియును వేడుకలాయ ! ॥పల్లవి॥

విరసపు తిట్లు వేవేలు దిట్టిన
సరసపు వేళల చవులాయ
యెరవుల చేత నీ వేమి సేసినా
సరినా కౌగిట చందములాయ ! ॥తగు॥

బొమ్మ జంకెనలు పొరి నెనైనా
సమ్మతించితే చవులాయ
దిమ్మరివై యెందు దిరిగి వచ్చినా
నెమ్మి నన్నేలగా నేరుపులాయ ! ॥తగు॥

అంగము లలయగ నంటబెనగినా
సంగడి రతులను చవులాయ
రంగు (శ్రీ) వేంకట రమణ నన్నెనసితి-
వెంగిలి మోవుల కిచ్చకమాయ ॥తగు॥

కృం : 25–74

ప. - గ రి స రి గా మ ప | గ మ పా ద ప మా ప మ గ రి | సా - - ||
- త గు త గు నీ దొ ర | త - న - - ము - - లి - | క - - ||

- ప పా మ ప ద స ని | ప ద స ని ద ప | మ గ రి గ రి రి స ||
- వె గ టు ల న్ని యు ను | వే - - - డు క | లా - - య - - - || ॥తగు॥

చ. - ద పా మ పా చా ద ప | ద స స ని స రి | గ రి గా గ రి రీ ||
- వి ర స పు తి ట్లు వే | వే - లు - తి - | - - ట్టి నా - - ||

- రి గా మ గా రి గ రి స | స ని దా ద సా ని | సా - - ||
- స ర స పు వే - ళ ల | చ - వు లా - - | య - - ||

- స స ని ద పా ద ప మ ప ద | మ ప ద స ద ప మ రి | గ గ గ రి రి ||
- యె ర - వు ల చే - - త నీ | వే - - - మి - నే - | - సి నా - - ||

- స స్ని ధ ధా సా స ని స రి | స రి గ మ పా ప మ | మ గ రి గ రి రి స || స
- స రి నా - కౌ - - గి ట | చం - - - ద ము - | లా - - య - - - ||
||తగు||

అవతారిక :

ముందు స్వాధీనపతిక యగు నాయికయు ఆమె పతియును, ఆనందించెడి విధమును చూచి పొలయలుకలలో వారు ఒకరిపై నొకరు తనతో చెప్పుకొను మాటలను విని "వ్యంగ్య ములగు మాటలాడి చనవులు చూపుకొనుచున్నావు. ఇందలి వ్యంగ్యములు మీకన్నియు తెలుసును. నన్నేల న్యాయమడిగేరే? మీ యిద్దరి సుద్దుల మరుగులు మీవే కావా? గిలిగింతలు నవ్వులు మీ నేర్పులకు తార్కాణములు. క్రిందు మీదేల జూచేరే? నిలువెల్ల మీ నేర్పులు తెలియుచునే యున్నవి. నాకేమి అప్పగింతలు పెట్టేరే? మీ కొలదిలేని వలపులు గుంభనములు కావా? భావములయందు చొక్కుచు పై పైని చేతులు వేసుకొనుచు శ్రీవేంకటేశ్వరుడును, నీవును సిగ్గులేల పడేరే ? గూటిని పడ్డ గువ్వల జంటవలె నుండరే ! మిక్కిలి విచ్చి చెప్పితే మేడిపండు బోన నయ్యానే" అని వ్యంగ్యముగా చెప్పుచు నాయికా నాయకులను చెలి అనునయించి ఆనందించుచున్నది.

వేళావళి—త్రిపుట

మిక్కిలి విచ్చి చెప్పితే మేడిపండు బోన మిది
తొక్కు మెట్టు నందడెల్ల తో దోపులే కావా? ॥పల్లవి॥

చాయలకే మాటలాడి చనవులు మెఱసేవు
యీ యెడ దెలుసునే మీ కిద్దరికిని
నాయమే మడిగేవే నన్ను నీ వింతటి లోనే
మాయదారి సుద్దులెల్ల మఱగులే కావా? ॥మిక్కిలి॥

గిలిగింత నవ్వు నవ్వి కిందు మీదు జూచేవు
నిలువుల నున్నవే మీనేరుపు లెల్లా
మలసి మీ సరితలు మాకేమి అప్పగించేరే
కొలది లేని వలపు గుమితమే కాదా? ॥మిక్కిలి॥

భావపు రతి గరగి పై జేయి వేసేవు
వావిరి దేటపడె మీ పగలెల్లను
శ్రీ వేంకటేశుడు సీవు సిగ్గు లిందేల పడేరే
కూవలై వున్నవి మీగుట్టింతే కావా? ॥మిక్కిలి॥

శ్లో : 27–192

ప. - - ప | ప ప మ గ రి || సా రి గ రి సా | సా స ధ స ని ||
- - మి | క్కి - - - లి || వి చ్చి - - - | చె ప్పి - - - ||

సా ద గ | రి రి స || రీ - రీ - | గ రి రి స రి గ ||
తే మే - | డి పు - || డు - బో - | న - - - మి - ||

2. మా ప | ప ద స ని ద ప || మా పా ద ప మ గ | రి స ధ స ని ||
ది మి | క్కి - - - - లి || వి చ్చి - - - - | చె ప్పి - - - ||

సా ద గ రి రి స || రీ - రీ - | గ రి రి స రి గ ||
తే మే - డి పం || డు - బో - | న - - - మి - ||

సా ప | పా ప ద స ని || ద పా | మా ద ప మ గ రి ||
ది తో | క్కు మె - ట్టు - || సం ద | డె - - - - ల్ల ||

- - రి గ | మా ప మ గ రి రి స || స ని ధా | గ రి గా || మా
- - తో - | దో - - - - - పు || లే - - | కా - - || వా ||మిక్కిలి||

చ. - - గ | రి రి రీ || స ని ధా | గ రి రి స రి ||
- - చా | య ల కే || మా - ట | లా - - - డీ ||

- - స రి | గ రి గ మ పా || ద ప మ గ రి గ | మా పా ||
- - చ న | వు - - - లు || మె - ర - - - | సే వు ||

- రి గ | మా పా || ప ద ప | దా సా ||
- - మా - | యె డ || తె లు - | సు నే ||

- - స ని | ద ప పా || మ గ రి గ | గ రి రీ సా || సా
- - మీ - | కి - ద్ద || రి - - - | కి - - ని || -

- - ద స | రిఁ గ రిఁ గ రీ || స స ని ద ప | చా సా ||
- - నా - | య - - - మే || మ డి - - - | గే పే ||

- - ప ద | నీ ద ప || ద ప మ పా మ | ప ప చా ||
- - న - | న్ను నీ - || విం - - - - | త టి లో ||

సా స ని | ఛా ద గ రీ || రి గ రిఁ రిఁ గ రిఁ | రిఁ గ మ గ గ రిఁ రీ ||
నే మా - | య చా - - || రి - - సు - - | ద్దు - - - లె - - ||

సా స ని | ద గ రీ || స ని ని ద ద స | ద ప మ గ రి స || రి గ మా |
ల్ల మ ఱి | గు - లే || కా - - - - - | వా - - - - - || - - - |మిక్కిలి||

అవతారిక :

ఇందు నాయకుని ఉదాసీనమున గల విగర్వత్వమును గుర్తించి సన్నిహితురాలగు నాయిక చెలి "ఏలయ్యా! నీ అలకపూనును దీర్చి ఆనందింప చేయుటకు మా చెలి అలమేలు మంగ యున్నది కదా! ఆమె తోడి సరసమున నీ మేను చెమరించును. చక్కెర బొమ్మవంటి ఆమెను ఏలుకోవరాదా ? ఆమె పొందులు నీకు నిలుపెల్లా సింగారమాయెను. ఓ శ్రీ వేంకటేశ్వరుడా! ఆమె చుట్టములు నీకు ఆనందము చేకూర్చగలవు" అని చెప్పుమన్నది.

రాగ లక్షణము :

నట్ట నారాయణి ప్రాచీన రాగము. ఇప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. అయినను దీనికి వెంకటముఖి సంప్రదాయమున గల ఆరోహణావరోహణ ములు ఇతర గ్రంథకర్తలు చెప్పిన ఆరోహణావరోహణములు వేరువేరుగా నుండి భిన్నప్రకృతి గల రెండు రాగస్వరూపములు కనబడు చున్నవి. వెంకటముఖి సంప్రదాయమున ఆరోహణావ రోహణములు స రి గ స రి మ ద స ; స ద ప మ గ రి స అనియు ఇతరుల సంప్రదాయమున స రి గ మ ద ని స ; స ని ద ప మ గ మ రి స అనియు ఉండుట వలన, ఇందు రెండవ పక్షమున గల రాగ స్వరూపమునే స్వీకరించి స్వరపరచితిని. మొదటి రాగ స్వరూపమున చాల వరకు సామ్య మొసగు కొన్ని రాగముల ఛాయలు ఎప్పుడప్పుడు నుండి దీని ప్రత్యేకత స్పష్టముగా ఏర్పడదను భావముతో విడచితిని.

నట్ట నారాయణి — రూపకం

చెక్కిటి చే యిక నేల చింతలేల
అక్కరతో నాపె నీ యలపారిచీ గాక ॥వల్లవి॥

జవ్వనపు సతి తోడి సరసము
చివ్వన నీ మేనెల్లా జెమరించెను
పువ్వుల వసంతాలు పొలయాటలూ
నవ్వి నవ్వి నీ మనసు నాము లెక్కించెను ॥చెక్కిటి॥

చక్కెర బొమ్మవంటి యీ సతి పొందులు
చిక్కించి నీకు వలపు చిమ్మిరేగించె
నిక్కి నిక్కి యాపె జూచె నీ వేడుకలు
చెక్కుచ్చిల చెనకులయి సిగ్గు విడిపించె ॥చెక్కిటి॥

అలమేలు మంగతో నెయ్యపు రతులు
నిలువెల్ల సింగారమై నీకు నమరె
నెలవై శ్రీ వేంకటేశ నీ తమకము
అలరిన చుట్టరికమై తగిలించె ! ॥చెక్కిటి॥

కళం : 24–27

౩. గ మ రి రి సా ॥ స ని ధా సా సా ॥
చె – క్కి టి చే ॥ యి – క నే ల ॥

స రి గ మ ద ని ద సా – ॥ స ని ద ని పా మ గ మ రి ॥
చి ం – – త లే – – – – ॥ ల – – – – – – – – ॥

సా – రి గ మ పా ॥ ప మ గ మ రి గ మ ॥
అ – – క్క ర తో ॥ నా – – పె ని – – ॥

ద ని ద సా సా ॥ స ని ద ని పా మ గ మ రి ॥
య – ల పారి చీ ॥ గా – – – – క – – – ॥ ॥చెక్కిటి॥

౪. – ప ప ప ప మ గ మ ॥ ద ని ద సా సా ॥
– జ వ్వ న పు – – – ॥ స – తి తో డి ॥

స ని ద ని ప మ గ మ రీ ॥ – స ని ధ ని ఫా ॥
స – ర – స – – – ము ॥ – చి – వ్వ న నీ ॥

మ ధ ని ధ సా సా ॥ స రి గా మ గ మా గ రి గ మ ॥
మే - - - నె ల్లా ॥ చి - మ రిం - - పిం - - - ॥

పా - మ పా - - ॥ ద ని ప ప మ గ మ రి ॥
చే - - - - - ॥ పూ - వు ల - - - వ ॥

గా - మ పా - మ దా ॥ మ ద ని ద సా స స ॥
సం - - తా - - లు ॥ పొ - ల - యా ట లూ ॥

స రి గ గ మ రి రి ॥ స రి గ గ మ రి స స ॥
న - వ్వి న - వ్వి - ॥ నీ - - మ - న సు - ॥

మ ద ని ద సా ॥ స ని ద ని పా మ గ మ రి ॥
నా - ము లె - ॥ కిం - - - పిం చె - - - ॥

॥చెక్కి-టి॥

అవతారిక :

ఇది నాయిక స్వాధీన పతిక. ప్రౌఢ. ఈమె నాథుని చిత్తమును తన యందు నిలుపుకొను నేర్పరి తనము కలది. నాయకుడు శ్రీ వేంకటేశ్వరునితో "నీకు వలసిన విధము లన్నింటిని నేర్చినది సుమా మా ఆలవేలు మంగ! నీవు యీమె యందు తప్పులెంచుటకు వలను గాదు. ఇట్టి చూ నాయికను ఏలుకొనవయ్యా శ్రీ వేంకటేశ్వరుడా!" అని చెలులు స్వామికి విన్నవించుచున్నారు

నారాయణి—తిశ్రఏక

అన్నిటా నేరుపరిగా అలమేలు మంగ నీకు
చిన్ని చిన్ని ముద్దులనే సిగ్గువిడిపించెను ॥పల్ల వి॥

చనవు మెరసి నిన్ను సారె సారె బేరుకొని
మనసు దనియ నాపె మాటలాడెను
కనుసన్న చూపులనే కప్పుర విడెములిచ్చి
తనువు దనియ నీపై దల బాలు వోసెను ॥అన్నిటా॥

పన్ను గడల తోడనే పానుపు చేరువనే
కన్నులు దనియగ దగ్గరి నిల్చెను
మన్ననలు దైవార మచ్చికలు పెడరేచి
విన్న పినులు దనియ విన్నపాలు సేసెను ॥అన్నిటా॥

మాగిన మోవి యిచ్చి మనసు గరచి యిట్టే
కౌగిలి దనియ నీకు గప్పెబయ్యెద
పీగక శ్రీ వేంకటేశ వెలది గూడితివిట్టె
రాగి వయసు దనియ రతికేలి సేసెను! ॥అన్నిటా॥

కృం: 14–89

ప. సా రిం సా ని | పా ప ప ప మ || రి మ ప ద పా | మ గ రిం సా ||
అ న్ని టా - | నే రు ప రి గా || అ ల మే - లు | మ గ నీ కు ||

స రి సా స ని | ప ద ప ని సా || స రి మ ప దా | ద ప ప మ ప ద ప ని ||
చి న్ని చి న్ని - | ముద్దు ల - నే || సి గ్గు చి డి పిం | చే - - - - - ను - ||
||అన్ని టా||

చ. మ మ మా ప ద ప మ | గ రి ప మ గ రి సా ||
చ న వు మె - ర - | సి - ని - - - న్ను ||

స రి సా - ని ఫ ధ | ఫ ని స రి సా ||
సా రె సా - - రె - | బే రు కొ - ని ||

స రి మా ప మ గ రి | స రి గా రి స నీ సా ||
మ న సు - - ద ని | య - - నా - - పై ||

స రి మా పా | ద ప ప మ ప ద ప ద పా ||
మా - ట లా | డె - - - - - - - ను ||

రి మ ప ద పా | మ ప స ని సా || స రిం మ గ రీ | స రిం గా రిం రిం సా ||
క ను స - న్న | చూ - పు ల నే || క ప్పు ర - వి | డె - ము లి - చ్చి ||

ప ద ప ని స ని | సా రిం గ రిం స నీ సా ||
త ను పు - ద ని | య - - సి - - పై ||

స రి మ ప దా | ద ప ప మ ప ద ప ని ||
ద ల బా - లు | వో - - - - సె ను - || ||అన్ని టా||

అవతారిక :

ప్రబంధనాయక జాణ-నాయకుని యందుగల ప్రేమాతిశయముచే ఆతని తప్పులను మన్నించియు వ్యంగ్యముగ "నీవు కొలువునందు ఉండెడి తీరును నేను చూచితిని. అట్టి స్థితి యందున్న నిన్ను ఎవ్వతె యేమనుకున్నను అనుకొనవచ్చుగదా! ఊరి వారి సొమ్ములెల్ల అలంకరించుకొని వచ్చిన నీ పెట్టుండినను ఉండవచ్చుగదా! నీ మొగమునందు కళలు రేగి అందమొలుకుచున్నది. మోహమెచ్చటనున్నదో యేమో నాకేమి తెలియనుగాని సేవ చేయుట యందును, నీ మేను సోకినప్పుడును నాకు పులకింతలగును. పూవువలె పొదిగి నిన్ను లాలింతును. నీ మోవి తేనె విందులు వేరుసేయుము సుమీ! నీ చిత్తమెందుండినదో యని వెరగుపడుచున్నదానను" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో చెప్పుచున్నది

నారాయణి — రూపకం

చిత్తమెందుండెనో యంటా నిబ్బరపడేను నేను
కొత్తలేమిగలిగినా గోరి తెలుసుకొమ్మి! ॥పల్లవి॥

నివ్వటిల్లి కొలువులో నీ వున్న భావము చూచి
యెవ్వతె యేమాడునో యేమిసేసునో
పువ్వువలె బొదుగుదు భోగించేవేళ నేను
నవ్వుల నీ మైరేకలు నావిగాపు సుమ్మి! ॥చిత్త॥

వూరి వారి సొమ్ములెల్ల సొగసెట్టుక రాగాను
యే రీతినున్నాడవో నాకెట్టు దెలుసు
నేరుపుతో సింగారింతు నీ మేను సోకేటివేళ
భారపు దండలు నాకు బనిలేదు సుమ్మి! ॥చిత్త॥

సందడి నీ మోమునకు సరికళలు రేగెను
యెందు గలదో మోహమెరుగుదునా
పొందితి శ్రీ వేంకటేశ పొరపొచ్చెము లేకుండ
విందుల నీ మోవితేనె వేరుసేయసుమ్మి! ॥చిత్త॥

కృం : 20—9

ప. - ద స రి మా ॥ ప మ రి స రి మ పా ॥
- చి త్త మెం దుం ॥ డే - నో - యం - టా ॥

- ప ద సా ని ద ॥ ప ద ని ద ప మ రి మ ప మ రి స ॥
- సి బ్బి తి వ - ॥ డే - - - ను - నే - - - ను - ॥

ని ధ స రి స రి మా రి ॥ రి మ పా మ మ ప దా ॥
- - కొ త్త లే - - మి ॥ గ - లి గా నా - - ॥

- రి మ ప ద ని ద ప మ రీ ॥ ప మ రీ సా - - ॥
- కో - రి - తె - లు - సు ॥ కొ - - మ్మ్మి - - ॥ ॥చి త్త॥

చ. - ద ని దా ద ॥ ప ద సా ని ద ప ని ద ప మ రి ॥
- నివ్వ టి ల్లి ॥ కో - లు వు - లో - - - - - ॥

- రి మ పా దా ని ద ప మ రీ ॥ రి స ని ధ సా ॥
- నీ - వు న్న - - ఖా - - ॥ వ ము చూ - చి ॥

- ధ స రి మ ప మ రి సే ॥ రి మ పా మ ప దా ॥
- ఎ వ్వ తె - - - - - ॥ యే - మూ డు - నో ॥

ప ద స స ని ద ప ద ॥ ప మ రి మ పా - - ॥
యే - - మి నే - - సు ॥ నో - - - - - - ॥

ప మ పా ద సా - రీ ॥ స ని దా ని స రీ ॥
పు - వ్వు వ లె - - ॥ పొ - దు గు చు నే ॥

స రి ప మ రీ - మ రి స రీ ॥ స ని ని ధా ధ సా స ॥
ఓ - - - గి - - చే - - ॥ చే - - - ళ నే మ ॥

- ప ద స రీ మ రీ ॥ సా - రీ స ని దా ప ద ॥
- న వ్వు ల - - నీ ॥ మై - - రే - - క లు ॥

రి మ ప ద సా ని ప ద సా ॥ ప మ రి సా రి స ని ధ సా ॥
నా - - - వి కా - - - వు ॥ సు - - - మ్మై - - - - ॥

॥చిత్ర॥

అవతారిక :

ఇందు ఊరిగపు వాడైన చెలులు తమ స్వామివారిని సేవించుచు, ఆ సేవలకు ఆనందించి చొక్కయున్న ఆ స్వామిని తమయందు కరుణాకటాక్షముంచి మేలుకొనుమని రాగ పరవశలై వేడుకొనుచున్నారు.

నారాయణీ — రుంపె

పంతగాడ వికమమ్మి బాయఁజనయ్యా
బంతి చెట్టుకొని మమ్మి బాలార్చవయ్యా ! ॥పల్లవి॥

జవ్వనపు వారమో సముకపు వారమో
యెవ్వర మేమన్నా నెగ్గులెంచకువయ్యా
నవ్వు నవ్వే వారమో నన్నైన వారమో
తవ్విన మోవి రసాల దప్పిదీర్చవయ్యా ! ॥పంత॥

సేవచేసే వారమో చిత్తములో వారమో
కావరించినా మమ్మిగైకొనవయ్యా
పూపువంటివారమో భోగించేవారమో
వేవేలు మన్ననల వెలయించవయ్యా ! ॥పంత॥

కడుమేన వారమో కప్రపుబడివారమో
యెడయక ఇట్టె వీడేలియ్యవయ్యా
కడగి శ్రీ వేంకటేశ కలసిన నీ వారమో
జడియక యిట్లానే చనవియ్యవయ్యా ! ॥పంత॥

ప. రి మ | ప ద ని ద సా || స ని ద ప | మ రి మ రి స ||
పం త | గా - - - డ || వి - క - | మ - - - మ్మ్మి ||

స ని ధా | స రి మ || ప మ | పా - || రి మ | ప ద ని || ద ప | మా మ ||
శా - - | యకు - || వ - | య్యా - || బం ధి | బె - ట్టు || కొ ని | మ మ్మి ||

రి మ ప మ | రి స ని ధ సా || రి మ | పా - ||
భా - - - | లా - - - ర్చ || వ - | య్యా - || ||ఎంత||

చ. ద ని | చా ప || మా | మ రీ || ధ స | రి స రి || మా | రి మా ||
జ వ్వ | న పు || వా | ర మో || స ము | ఖ పు - || వా | ర మో ||

ధ స | రి మా || ప మ రి స | రీ - ||
ఎ వ్వ | ర మే || మ - - - | న్నా - ||

రి మ | ప ద స ని ద ఫ || మ రి మా | పా ప ||
ఎ గ్గు | లెం - - - చ - || కు - - | వ య్యా ||

మ ప | ద సా || రీ స ని ద | స రీ ||
న వ్వు | న వ్వో || వా - - - | ర మో ||

సా రీ | స రీ మ రీ || రీ స ని ద | స సా ||
న ను | వై - - న || వా - - - | ర మో ||

ప ద | స సా || రీ స ని ద | ప ద ప ||
త వ్వి | న మో || వి - ర - | సా - ల ||

మ ప | ద సా ని ద || ప మ రి మ | ప మ రీ స ||
ద ప్పి | దే - ర్చ - || వ - - - | య్యా - - - || ||పంత||

అవతారిక :

అహోబల క్షేత్రమునందు వెలసిన శ్రీ నారసింహస్వామిని కొనియాడుచు, "నీవే కలియుగమునందు భక్తుల కల్పవల్లివలె శ్రీ వేంకటేశ్వరుడవై పడమటకొండలపై వెలసి యున్నా"వని చెప్పుచు అహోబలేశ్వరుని నాటి వైభవమును, దేవతలు, మానవులు, మునులు, ఋషులు ఎట్లు ఆ స్వామి కృపా కటాక్షమునకు పాత్రులైరను విషయములను అయ్యవారు గానము చేయుచున్నారు.

నారాయణి — ఆది

అనాది జగమునకౌ భళము
అనేకాద్భుతంబౌ భళము ॥పల్లవి॥

హరి నివాస మీయౌ భళము
అరిది పరమ పదమౌ భళము
అరిష్ట్యాంతకమౌ భళము
హరముఖ సేవితమౌ భళము ॥అనాది॥

అమలరమాకరమౌ భళము
అమితమునీంద్రంబౌ భళము
అమరవందితంబౌ భళము
అమరె బుణ్యములనౌ భళము ॥అనాది॥

అగరాజంబీ యౌభళము
అగణిత తీర్థం బౌభళము
తగు శ్రీ వేంకటధామ విహారం
భగు శుభాంచితం బౌభళము! ॥అనాది॥

ప. ధ సా స రి మ ప మ రి స | రి మ ప మ | పా - - ||
అ నా ది జ - గ - ము న | కౌ - భ ళ | ము - - ||

ద సా సా రి స ని ద ప మ | రి మ ప మ రి రి | సా - - ||
అ నే కా - - - ద్భు తం - | బౌ - - - భ ళ | ము - - || ॥అనాది॥

చ. ప మ ప ద ప ద సా | రి స ని ద ద ప దా | సా - - ||
హా రి ని ఛా - స మీ | యౌ - - - భ - ళ | ము - - ||

ద స రి రి మ ప మ రి స స | స రి మ రి స ని దా | సా - - ||
అ రి ది ప - ర - మ ప ద | మౌ - - - భ - ళ | ము - - ||

ద స స రి మా రి స స ని దా | ప ద సా స ని దా | పా - - ||
అ రి దై - - త్యాం - త - క | మౌ - - భ - ళ | ము - - ||

రి మ ప ద స ని ని ద ద ప ప మ | రి మ ప మ రి రి | సా - - ||
హా ర ము ఖ సే - - - వి - త - | మౌ - - - భ ళ | ము - - || ॥అనాది॥

అవతారిక :

ఇందు జీవుల వ్యాపారములను ఎత్తి చూపుచున్నారు. ఇవి "మనము తీసెడి రుచులు మనలను మభ్యపరుచు కోరికలు, మనకు కలుగు కోపతాపములు నిదురలు మన జననమరణములు మాయలు లంపటములు ఇవి అన్నియు దేహమునకుకాని ఆత్మకు లేవు. శ్రీ వేంకటేశ్వరుని కృపను సంపాదించినచో సమస్త సుఖములు కలుగును. ఈ సత్యమును తెలుసుకొనుడ"ని అయ్యవారు చెప్పుచున్నారు.

నారాయణి—ఆది

హరి శరణాగతి యాతుమది
సరుస నిదియెపో సత మయ్యెడిది ॥పల్లవి॥

దిన దిన రుచులివి దేహము వి
చెనకెటి కోరిక చిత్తముది
యెనసెటి కాంతలు యిూ(ది)యంబులవి
పనివి యాత్మకివి పనిలేదయ్యా ॥హరి॥

పదరెటి కోపము పావ(ప)ముది
అదన గాలములు అనాదివి
నిదుర తమోగుణ నిలయముది
యెదుట నాత్మకివి యెవరయ్యా ॥హరి॥

కాయపు జననము కర్మముది
మాయ లంపటము మమతలది
యేయెడ శ్రీ వేంకటేశుడితని కృప
పాయని యాత్మకు బ్రమాణమయ్యా ! ॥హరి॥

ప. - ద సా ని దా పా - మ రి స | - ని ధా స రీ | మా - - ||
- హా రి శ ర ణా - - గ తి | - యా - తు మ | దీ - - ||

- రి మా ప దా ని ద సా | స రీ మా రీ స | ని ద పా ప మ రి స || రి మ
- స రు స ని ది యె పో | స - త మ - | యై - డి ది - - - || - -
॥హారిశరణా॥

చ. - ద నీ ద పా ప ప ప | మ ద ప మ రి స | రి మ ప ద ని ద నీ ||
- ది న ది న రు చు లి వి | దే - - - హా ము | వి - - - - - - ||

- రి మా ప దా ప ద సా ని ద ప మ | రి మ ప మ రి స ని ధ | సా - - ||
- చె న కె టి కో - - రి - క - | చి - - - త్త - ము - | ది - - ||

- ద మా ప దా సా స స | రీ మ ప మ రీ స | స ని దా సా ||
- యె న నె టి కాం తలు | ఇం - - - ద్రి య | ము - ల వి ||

- ద సా రీ రీ మ రీ స స ని దా | ప ద సా | ని ద ద ప ప మ రి స || రి మ
- ప ని వి యా - - త్మ కి - వి | ప ని లే | ద - - - యా - - - || - -
॥హారిశరణా॥

అవతారిక :

నీయందు భక్తి కలిగి, ప్రేమాభిమానములు కలిగియున్న దానను నేను. నీ మీద తప్పులు మోపి కొత్త కొత్త మాటలాడి, పంతములాడ నోపను. నీతో వ్యంగ్యములాడ నోపను. నిన్ను కొగిలులయందు అలయింప నోపను. నన్ను మన్నించి యేలిన చాలును. ఓ శ్రీ వేంకటేశా! నీకు చేలోకువ దానను నేను" అని వినయముతో పలుకుచు శ్రీ వేంకటేశ్వరుడగు తన నాథుని మన్ననలను పొందుచున్నది.

రాగ లక్షణము :

మాళవి ప్రసిద్ధములగు ప్రాచీన రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి షాడుక ప్రకారము 28వ మేళమగు హరి కాంభోజి జన్యము. 'స రి గ మ ప ద ని స | స ని ద ని ప మ గ మ రి స,' అనునవి ఆరోహణా వరోహణములు. ఇందు త్యాగరాజ స్వామి వారి రచన యొక్కటి తప్ప ప్రాచీనుల రచనలు కాన వచ్చుటలేదు. శృంగార పదములు అసలున్నట్లు తెలియవచ్చుటలేదు.

మాళవి—త్రిపుట

ఇందరివలె జూడకు యింకా నన్ను
మందలించి యెటువలె మన్నించినా మంచిదే ! ॥పల్లవి॥

తత్తరించి నీ మీద తప్పులు మోపగ నోప
కొత్త కొత్త మాటలను కొసర నోప
బత్తిగల దాన నీతో బంతము లాడగ నోప
చిత్తగించి యేమి దయసేసి నాను మంచిదే ! ॥ఇందరి॥

చేయి చాచి కొనగోర బెనకగ నే నోప
చాయల సన్నల నిన్ను జరయనోప
నీ యాధీనపు దానను నిన్ను బెగెమాడ నోప
త్యాయడించ కెటువలె రక్షించినా మంచిదే ! ॥ఇందరి॥

అట్టే కౌగిట గూడితి వలయంచ నే నోప
పట్టి సట లాడి నీతో వాదించ నోప
ఇట్టే (శ్రీ) వేంకటేశ యెనసితి విటు నన్ను
పట్టముగట్టి నన్నెంత పాలార్చినా మంచిదే ! ॥ఇందరి॥

కృం : 19–498

ప. - - ప | పా పా || పమ గమ | రీ సా - ని ||
- - ఇం | ద రి || వ - లె - | జూ డ - - ||

సా - | ధ ని సా రి గ మా || దా స ని ద ని | పా మ రి గ మ ||
కు - | యిం - - కా - - || న - - - - | న్ను - - - - ||

పా మ | దా ని ద || సా - | స ని ద ని పా ||
- మం | ద లిం - || చి - | యె - టు - వ ||

పా రి గ | మ ప పమ గ మ || రీ - | పమ గ మ రీ || సా ప | పా పా ||
లె మ - | న్నిం - చి - - - || నా - | మం - - - చి || దే ఇం | ద రి ||

చ. - - ద ని | పా పా || పా - | పమ గ మ రీ ||
- - త - | త్త రిం || చి - | నీ - - - మీ ||

సా రి | గ మ పా ప మ గ మ || రీ స | స ని ధా ని ||
ద క | ప్పు - - లు - - - || మో ప | గ - - నో ||

సా స | పా పప మ గ || మ రీ | గ మ పా ||
ప కొ | త్త కో - - - || త్త మా | ట ల ను ||

పా మ | ద ని సా స ని ద ని || పా ప మ | పా - - ||
- కొ | స - - ర - - - || నో - | ప - - ||

- - మ | చా దని సా || స రిం గ మ | రీ సా - ని ||
- - బ | త్తి గ - ల || చా - - న | ను నీ - - ||

సా స | రిం గ మా రీ || సా స ని | సా సా ||
తో పం | త - - ము || లా డ - | గ నో ||

సా స | సా స ని ద ని || పా - | స ని ద ని పా ||
ప చి | త్త గిం - - - || చి - | యే - - - మి ||

పా రి | గ మ పా పా ద ప మా || ని చా | ప మ గ మ రీ ||
- ద | య - - సే - - - || సి నా | ను - - - మం ||

గ మ ద ని | పా పా ||
చి - దే - | - - ||

॥ఇందరి॥

అవతారిక :

ఇందు విరహోత్కయగు నాయిక నాయకునితో కలిసిన పిదప చెలి గోముగా "నీవు వెన్నెల యందు వేడిని భరింపలేవైతివి. కోయిల పలుకులకు కలత చెందితివి. చల్ల గాలి యందు వేడిని అనుభవించితివి. నాయకుని పొందిన వెనుక ఆ వెన్నెల వేడుకైనది. ఆ కోయిల పలుకులే కులుకులైనవి. ఆ చల్లగాలియే ఆనందమైనది నీ భావములు తెలుసుకొనుట కష్టముగా నున్నది సుమా" అని ఎకసెక్కము లాడుచున్నది.

మాళవి—రూపకం

ఎట్టు నమ్మవచ్చునే ఇంతి నీ మనసు నేడు
ఏట్టి యొక వేళ బుద్ధి యొకవేళ వచ్చునా ? ॥పల్ల వి॥

వెన్నెల బయట నుండి వేడి బడి యిందాకా
సన్నల నీ పతి గూడి చల్లనైతివి
వున్నతపు జందురు డొక్కడే వెన్నెలొక్కటే
కన్నె భావాలు రెండుగతులాయ నివిగో ! ॥ఎట్టు

కోయిల కూతలకే గుండె బెదరి యిందాకా
యీ యెడ నీ పతి గూడి యిచ్చగించేవు
ఆ యెడా బలు కొక్కటే అప్పటి నీవు నీవే
రాయడి నీ గుణములే రెండుదెఅగులాయ ! ॥ఎట్టు॥

వేడుక చల్లగాలికి విసిగితి విందాకా
కూడి శ్రీ వేంకటేశుతో కోరే వదియే
ఆడనే నీ యాల వట్ట మదియును నొకటే
యీడా నాడా దలపోత లివియే వేరు ! ॥ఎట్టు॥

శ్యం : 25–506

ప. - గ రి గ మ ప ప || ప మ గ మ రి సా - ||
- ఎ - ట్టు న - మ్మ || వ - - - చ్చు నే - ||

స ని ధ ని ఫా || ఫ మ ధ ని సా స ||
ఇం - - తి నీ || మ - న సు నే డు ||

- గ రి గ మ పా || ప మ ద ని సా ||
- వో - ట్టి యొ క || వే - ళ బు ద్ధి ||

స రి గ మ రి స ని ద ని ప || స ని ద ని ప మ గ మ రి స ||
యొ - క - - వే - - - ళ || వ - - - చ్చు - నా - - - || ॥ఎట్టు॥

చ. - ప ప ప పా || ప మ గ మ రి రి ||
- వె న్నె ల బయ || ట - - - నుం డి ||

- గ రి గ మ పా || గ రి గ మా పా ||
- వే - డి బ డి || యిం - - చా కా ||

- ప ప ప మ గ మ రి || స స స ని ధ ని ||
- స న్న ల - - - నీ || ప తి గూ - - డి ||

- స రి గ మ రి || గ మ ని ద పా ||
- చ ల్ల నై - తి || వి - - - - ||

- ప ప మ ద దా || ధ మ ద ని స స ||
- ఉ న్న - త పు || చం దు రు డొ క్క చే ||

ద ని స స రి స ని ద ద ని || పా - - - - ||
వె - - న్నె - లొ - - క్క - || చే - - - - ||

LIBRARY ★ ACHARYA NAGARJUNA ★ ANDHRA PRADESH ★ TIRUPATI

- ద ని స స రిం గా || మా గ మ రిం సా ||
- క - న్నె బా - వా || లు రెం - - డు ||

స రిం గ మ రిం స ని ద ని పా || స ని ద ని ప మ గ మ రి స ||
గ - తు - లా - - - - య || ని - వి - గో - - - - - ||

ఎట్టు॥

అవతారిక :

మహాప్రళయము సంభవించినప్పుడు భూ నభోంతరములు ఏకమై జలరాశిగా నున్నప్పుడు హంసవలె తేలియాడుచు మత్స్యరూపమున పవ్వళించియున్న ఆ పరమాత్ముని లీలలను చెప్పుకొనుచు " ఈతడే జీవుల హృదయకమలములయందు వెలుగుచునుండి, తన్నుశరణుజొచ్చిన వారిని కాపాడుచు, వేంకటగిరియందు వెలసి విహరించుచున్న రాజహంస" అని అయ్యవారు వర్ణించుచున్నారు.

రాగ లక్షణము :

కాంభోజి రాగము అతిప్రాచీనమైన రక్తిరాగములలో నొకటి. ఇది భాషాంగము. 'స ని ప ద సా' అను సందర్భమున పలుకు కాకలి నిషాద స్వరమే ఇందలి భాషాంగస్వరము. ఈ రాగము యిప్పటి 28 వ మేళమగు హరికాంభోజి జన్యము. నిజమునకు హరికాంభోజి కన్న యెంతో ప్రాచీనమైనది కాంభోజి. వెంకటముఖి సంప్రదాయమున చెప్పిన కాంభోజియు క్షేత్రజ్ఞుని పదములయందలి కాంభోజియు ఒకే విధముగానున్నది. తెనుగున గల కొన్ని కావ్యములలో యీ రాగప్రస్తుకలదు. 16 వ శతాబ్దపుకవి, సంగీత సాహిత్య భరత శాస్త్ర కోవిదులు, మహాకవియునైన శ్రీ కృష్ణదేవరాయలవారి ఆస్థానకవులలో నొకరునగు రామరాజ భూషణుడు తన వసుచరిత్రయను ప్రబంధమునందలి ఒక పద్యమున యీ రాగ ప్రస్తుకలదు.

" ఆ జాబిల్లి వెలుంగు వెల్లికలడాయన్ లేక రాకానిశా
రాజశ్రీ నఖమైన మోమున పటాగ్రంబెత్తి యెల్లెత్తి యా
రాజీవానన యేడ్చె, కిన్నర వధూరాజత్ కరాంభోజ కాం
భోజీమేళ విపంచికా రవ సుధాపూరంబు తోరంబుగన్ "

కాంభోజి రాగమును కరుణ, విరహభావములను వ్యక్తము చేయుటకు వాగ్గేయ కారులెందరో చక్కగా ఉపయోగించియున్నారు.

కాంభోజి — ఆది

దిబ్బలు వెట్టుచు దేలిన దిదివో
ఉబ్బు నీటిపై నొకహంసా ! ॥పల్లవి॥

అనువున గమల విహారమే నెలవై
వొనరి వున్న దిదే వొకహంసా
మనియెడి జీవుల మానస సరసుల
వునికి నున్నదిదే వొకహంసా ! ॥దిబ్బలు॥

పాలు నీలు నేర్పఱిచి పాలలో
నోలలాడె నిదే వొకహంసా
పాలు పడిన యీ పరమ హంసముల
వోలి నున్నదిదే వొకహంసా ! ॥దిబ్బలు॥

తడవి రోమ రంధ్రంబుల గ్రుడ్లన
నుడుగక పొదిగీనొక హంసా
కడు వేడుక వేంకటగిరి మీదట
నొడలు పెంచనిదే యొక హంసా ! ॥దిబ్బలు॥

అ: 5—15

ప. పా ద ద సా ని ద | పా ద ద | ని ద పా ||
దిబ్బలు వెట్టుచు | దేలిన | దిదివో ||

ద ని ద ప ద ప మ గ | రి గ మ మ | పా - - ||
ఉ - బ్బు నీ - టి - పై | ఒ క హం - | సా - - || ॥దిబ్బలు॥

చ. ప ద స స స ని ద ద | ప ద స స | స ని ద ద ||
అనువున కమలవి | హా - రమే | నెలవై - ||

వ వ వ ప ద ద మ గ | ప వ ద ద | సా - - ||
ఒ న రి యు - న్న ది దె | ఒ క వాం - | సా - - ||

స స రీ రీ గ మ గ రీ | స రీ స ని | ద ప ద ద ||
మ ని యె డి ఱీ - వు ల | మా - న స | స ర సు ల ||

ప ద స ని ద ప మ గ | స రి గ మ | పా - - ||
వు ని కి ను - న్న ది దె | ఒ క వాం - | సా - - ||

॥దిబ్బలు॥

అవతారిక :

ఇందు ప్రౌఢనాయికయగు యీమెకు నాథుని వలపు ఎంత లభించినను అతని దక్షిణ నాయకత్వపు చేతలు చక్కగా తెలియును. "నీవు చేయుచేతలు కారమువలె, ఎండవలె ఎంత ఎంత కటువుగా నున్నను నీ ప్రేమలు, నీ పలుకులు, నీ నవ్వులు, వెన్నెలవలె, తీపివలె, మధురముగా నుండి మైమరపించు చున్నవి. ఉమ్మడిగా అందరి యెదుట నేయున్నాను. నన్ను జాణనని దూరము చేయకుము నా సామీ" అనుచు నాయకుని ప్రొందు లనుభవించుచున్నది.

కాంభోజి–త్రిపుట

ఉమ్మడినే యేమనినా మారకుండును
అమ్మరో యెంతట గబ్బియనకుమీ నన్నును ॥పల్లవి॥

మాటలు నీ వాడితేను మంచి తేనెలుగారీని
గాటమై నీ చేతవై తే కారమయ్యీని
యీటు వెట్టితే జవి యిదొకటి నదొకటీ
కూటమి కానరాదు కోపగించరాదు ! ॥ఉమ్మడి॥

కన్నుల నీవు చూచితే కడు వెన్నెల గాసీని
యెన్నబోతే నీ సుద్దులు యెండగాసీని
పన్నినవి నీ గుణాలు పచ్చియును వెచ్చియును
అన్నీ జేతబట్టరాదు అటు దోయరాదు ! ॥ఉమ్మడి॥

నీ వాసబు వెట్టితేను నిలువు నూరు వండీని
భావించ నీ సింగారాలు పాలుకొనీని
యీవల శ్రీ వేంకటేశ యింతలో నన్నేలితివి
చేవదేరె ననరాదు చిగురనరాదు ! ॥ఉమ్మడి॥

కృం : 19–892

ప. - - స | సా సా || స రి గ మ రి గ | సా స ని ఫ్రా ||
- - ఉ | మ్మ డి || నే - యే - మ - | ని నా - - ||

దా స రి | గ మ ప ప మ గ రి || సా - | స ని ఫ్రా ధా ||
నూ - - | ర - - కుం - - - || డ్ - | ను - - - ||

సా ప | ప ప మ గ మా || పా - | ద ప దా ||
- అ | మ్మ - - - రో || యెం - | త ట గ ||

సా ప ద | సా - రి స ని దా || ని ద పా | ప మ గా మ గ రి ||
బ్బి య న | కు - - మీ - - || న - - | న్ను - - ను - - || ॥ఉమ్మడి॥

చ. - - గ | గా మ ద ప మ || గా మ ప మ గ | మ గ రి ప మ గ రి ||
- - మా | ట లు - - - || ని వా - - - | డి - - తే - - - ||

సా సా రి గ | సా స ని ఫ్రా || ధ సా | స రి గ మ ప మ గ రి ||
ను మం - - | చి తే - - || నె లు | గా - - - రీ - - - ||

సా స | పా ప ప మ గ || మ పా | ద ప ద ని ద ని ||
ని గా | ట మై - - - || నీ చే | త - లై - - - ||

దా ప | ద సా స ని ని ద || మ ప దా రి స ని ద | ద ప పా ||
తే కా | - ర మై - - - || య్యా - - - - - - | ని - - ||

- - మ గ | ప ద సా || సా రి గా స | రీ రీ ||
- - యీ - | టు వె || ట్టి - తే - | జ వి ||

- - స రి | గ మ రి గ సా || సా స ని | పా దా ||
- - యి - | దొ - - - క || టి న - | దొ క ||

సా మ ప | ధా రి స స ని దా ప || పా - | ప ప మ గ మా ||
టీ కూ - | ట - - - - మి - || కో - | న - న - రా ||

పా ప ద | సా - రి స ని దా || ని ద పా | ప మ గా మ గ రి || సా
దు కో - | - - - ప - - || గిం - చ | రా - - - - - || దు ॥ఉమ్మడి॥

అవతారిక :

నీ ప్రియమునకు ఎదురాడ నేర్తునా? నీవు చేయివేసితే, ఆదరించి కౌగలించితే, ప్రేమతో విడెమిచ్చితే, పరవశించి నీ దానవై నీకు ఆనందము నిత్తును" అని స్వాధీనపతికయగు నాయిక శ్రీ వేంకటేశ్వరునితో విన్నవించుచున్నది.

కాంభోజి–త్రిపుట

ఎట్టు సేసినా జేయి యెదురాడను
నెట్టుగొని చూచేవి నీ మహిమలికను ! ॥పల్లవి॥

మొగము నీవు చూచితే మొక్కుచును సంతోసింతు
నగితేనే నీ మేలు నమ్మొదు నేను
బిగి వీడెమిచ్చితేనే చెప్పకొందు జెలులతో
వగటు నీ చిత్తము నా భాగ్యమికను ! ॥ఎట్టు॥

మాటలు నీ వాడితేనే మనసు గరగుదును
గాటాన చేయి వేసితే గడు మెత్తును
పాటించి గోరనంటితే పలుమారు జెలగుదు
కోటికి నీ కరుణే కోరితి నేనికను ! ॥ఎట్టు॥

పచ్చడము గప్పితేను పలుమారు నిన్ను మెత్తు
మచ్చిక నీవు చూపితే మరుగుదును
ఇచ్చకుడ శ్రీ వేంకటేశ నన్ను గూడితివి
పచ్చియైన నీ మన్ననే బ్రతుకు నా కికను ! ॥ఎట్టు॥

కృం : 19–57

వ. _ - పా । పపమగపమగరి ॥ సారిగరిససా । సనిఫా దా ॥
- - ఎ । ట్టు - - - నే - - - ॥ సి నా - - - - । జే - - - - ॥

సా సరి । గమపా పమపా ॥ దసా । ససనిదనిదపా ॥
యి యెదు । రా - - - - డ ॥ ను - । - - - - - - - ॥

మా మగ । పా దా ॥ సా - । సరిగసరీ ॥
- నె - । ట్టు కొ ॥ ని - । చూ - - - చే ॥

సా పమగా । పా - దసా సనిదా దప ॥
నీ - - - । మ - - హి - - - - - ॥

పమగా మగరీ । సరిగమ పా ॥
మ - - ల్లి - - । క - - - ను ॥ ॥ఎట్టు॥

చ. మా గమ । గా గరిగరి ॥ పమగరిసా । సనిఫా ధా ॥
- మొ గ । ము నీ - - - ॥ వు - - - - । చూ - - చి ॥

సా పద । సరిగసరి రి ॥ పమగరిసా । సనిఫా ధా ॥
తే మొ - । క్కు - - - చును ॥ సం - - - - । తో - - సిం ॥

సా సరి । గమపా పా దపమా ॥ పద సా । ససనిద దప ॥
తు నగి । తే - - నే - - - ॥ నీ - - । మే - - - లు - ॥

మా నిద । మ గపా ॥ పదప । దా సా ॥
- న - । మ్మో - దు ॥ నే - - । ను - ॥

- - దని । దా దా ॥ ని దా । నిదదప దా ॥
- - జి గి । వి డె ॥ మిచ్చి । తే - - - నే ॥

నిదదపపద । సాసా ॥ దారిసనిద । దపదా ॥
ఎ - - - చె - । ప్పుకొం ॥ దు - - - - । చెలు ల ॥

సాపద । సరిగమగా ॥ గరిపమగరి । సాసా ॥
తో పగ । టు - - - నీ ॥ చి - - - - - । త్తము ॥

పమగాపాదపసా । సనిదానిదపా ॥ పమగామగరి । సరిగమపా ॥
నా - - భా - - - । గ్య - - - - - ॥ మి - - క - - । ను - - - - ॥

॥ఎట్టు॥

అవతారిక :

ఇందరి నాయిక ముగ్ధ. తన మనో భావములను నాథునితో చెప్పుకొన జాలని బేల. ఈమెకు నిందల వలని భయము ఎక్కువ సవతులు తనను ఆడిపోసికొందురని వెరపు. తన నాథుని నడవడికలు తెలిసినదైనను ఏమియుననలేని ఆర్ద్ర హృదయ ఈమె చెలిక త్తెకు చెప్పుకొని తన బరువును దించుకొను చున్నది. "పొందు గాని తమకములు చెప్పుకొనును. లోతు మాటలాడి జాణ తనములు చూపును. తెసిన నాకడ బొంకులు బొంకును. ఐననుఏమాయె ! నన్ను గూడిన శ్రీ వేంకటేశ్వరునికి ఏవైనను చెల్లును గదమ్మా" యనుచున్నది.

కాంభోజి — త్రిపుట

చూచితి దనసరిత సుద్దు లేటికో యమ్మ
చేచేత నిక బొంక జెల్లదో యమ్మ ! ॥పల్లవి॥

జడిసి లోతుమాటల జాణతనా లాడి నన్ను
తడివితే దలదిసి తక్కించి నమ్మ
చిడుముడి చిల్లరపు సేతల మమ్ము జెనకీ
పడుచు మాటల వాని పసయేటిదమ్మ ! ॥చూచితి॥

ఆ రీతి నాఅడి బెట్టి యంతలో నడుగుకొని
గోర బొయ్యేదాని కింత గొడ్డ లేలమ్మ
సారెకు మాట పట్లు సాధించి నడచీని
తీరకుండా జగడాలు తిద్ద బోయ్యా నమ్మ ! ॥మాచితిని॥

పొందుగాని తమ కాల బోదించ వచ్చిని
యిందరిలో నెక్కుడా యనిక నేలమ్మ
అందపు శ్రీ వేంకటేశుడాదరించి కూడెనన్ను
నింద లెల్ల బాసె నింక నెమ్మదినే యమ్మ ! ॥చూచితి॥

ప. - - స రి | గ మ రి గ సా || స స ని ఫ | ధ ధ సా ||
- - చూ - | చి - - - తి || ద న - - | స రి త ||

1. - - స | స రి గా గ మ పా || ద ద ప | దా రిం సం ని ద ప ||
- - సు | ద్దు - - లే - - || టి కో - | య - - - మ్మా - ||

2. స రి గ మ ప ద | స రిం గ మ రిం గ సా || సా ద రిం స ని ద | ద ప ని ద ద ప ||
- - - - సు - | ద్దు - లే - - - - || టి - కో - - - | య - మ్మా - - - ||

ప మ గ రి మ గ | ప ద సా || స గ రిం ప గ మ | రిం గ సా సా ||
- - - - చే - | చే - త || ని - క - - - | బొం - - క ||

- - ద స | రీ - గ సా || సా ని దా - | ద ప ని ద ద ప || ప మ గ రి ||
- - జె - | ల్ల - - దో || య - - - | - - మ్మా - - - || - - - - ||
||చూచితి||

చ. - - గ మ | గ రి గా సా || స సా | స ని ఫా ధా సా ||
- - జ డి | సి - - లో || తు మా | ట - - ల - ||

సా స రి | గ స రి || గా - మ గా | మా పా ||
- జా - | ణ - త || నా - - లా | డీ న ||

పా గ మ | పా ద ప || ద సా | స ని ని ద ద ప ||
న్ను త డి | వీ తే - || ద ల | తీ - - - సి - ||

- - ప ద | ప ప మ గ మా || మ గ మ పా మ | పా - - ||
- - త - | క్కిం - - - చీ || న - - - - | మ్మా - - ||

- - ప ద | సా సా || స రిం గ స | రీ రీ ||
- - చి డు | ము డి || చి - ల్ల - | ర పు ||

- - స గ | రి ప గ మ రి గ సా || ద స రీ గ రి రి స | స ని దా ద ప ||
- - నే - | త - - - ల - - || మ - మ్మ్మ్ - - - - | జె - య కి - ||

పా ప ద | మ గ గ రి సా || ద స రీ గ రి రి స | స ని దా ద ప ||
- ప డు | చు - - - మా || ట - ల - - - - | వా - - ని - ||

పా గ మ | ప ద సా స ని దా || ద పా | పా ని ద ద ప || ప మ గ రి
- ప స | యే - - టి - - || ద - | మ్మ్మ్ - - - - || - - - -

||చూ చి||

అవతారిక :

ఇందలి నాయిక ముగ్ధ, స్వాధీనపతిక. నాయకుని మనసు నొచ్చునేమోనని ఆమె మాట లాడనేరదు. నవ్వనైనా నవ్వనేరదు. తన సిగ్గులను దాచుకొనుచు నాయకుని తమిరేచి సంతసింపజేసెడి ఈమెను చెలిక త్తె 'ఏలనమ్మా ఇంతసిగ్గు' అని మందలించుచున్నది.

రాగ లక్షణము :

బలహంస మేళకర్తల ఆవిర్భావమునకు ముందునుండియు వాడుక యందుగల రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28 వ మేళమగు హరికాంభోజి జన్యము. తాళ్ళపాకవారి రచనల తరువాత ఇందు త్యాగరాజస్వామివారు, దీక్షితులవారు మొదలగు ఇటీవలి వాగ్గేయకారుల రచనలు మాత్రము కనబడుచున్నవి. 'మ రి మ గ స' అను ప్రయోగమును వీరి రచనల యందు ప్రస్ఫుటముగా కనబడుచున్నది.
స రి మ గ రి మ ప ద స | స ని ద ప మ రి మ న స అనునవి ఆరోహణావరోహణలు.

బలహంస — త్రిపుట

ఎక్కడా నెఱగమమ్మ యిటువంటి బ త్తి
చిక్కించే దెటువలెనే చేతిలోనికతని ! ॥పల్ల వి॥

మనసు నొచ్చినంటా మాటలాడ వెరచేవు
చెనకే దెటువలెనే చెలువునిని
వనితరో పతి కొప్పు వంగినంటా లోగేవు
పెనగే దెటువలెనే ప్రియమైన వేళను ? ॥ఎక్కడా॥

వెంగెమవునో యనుచును వెప నవ్వజాలవు
సంగతయ్యే దెటులనే సగసములు
యెంగిలయ్యా నంటా మోవి యించుకంతా నడుగవు
ముంగిటి రతులనింక ముంచెదెటువలెనే ? ॥ఎక్కడా॥

సిగ్గువడీనో యంటా చెరగుపట్టి తియ్యవు
వెగ్గళించే దెట్టే శ్రీ వేంకటేశుని
యెగ్గు వట్టీనోయంటా నిట్టేగోరు చాకించవు
వొగ్గి కూడితివి యిట్టే వుబ్బుతెలిసే దెట్టే! ॥ఎక్కడా॥

కృం : 19–886

ప. - - ప ద | సా ని ద పా || ప ద ప | మ గ స రి గా ||
- - ఎ - | క్కడా - - || నె అు గ | మ - - - మ్మ ||

సా సా | ని ధ ఫ ధ సా || రి గ స | రి మ పా ||
- ఇ | టు - - - వం || టి - - | బ - త్తి ||

మా ప ద | స రి గ సా || సా రి స ని ద | ప ద పా ||
చి - - | క్కిం - - చే || దె టు - - - | వ లె నే ||

- - రి మ | ప ద సా ని ద పా || మ గ స రి | గ స రి మ ||
- - చే - | తి - - లో - - || ని - క త | ని - - - || ||ఎక్కడా|

చ. - - ప ప | పా మ గ సా || రి గ స | సా సా ||
- - మ న | సు నొ - - || చ్చి - - | నం టా ||

- - సా | రి స ని ధ ధ ఫ ధా || స రి గ స | రి రి మ మ ||
- - మా | ట - - - లా - - || డ - - - | వె ర చే - ||

పా రి మ | ప ద సా ని ద పా || ద ప మ గ మ రి | గా సా ||
వు చె న | కే - - దె - టు || వ - లె - - - | నే - ||

రి స ని ధ ఫ ధ | సా సా || సా - | - - - - ||
చె - లు - - - | వు ని || ని - | - - - - ||

- - రి మ | పా దా || స సా | ని ద ప ద పా ||
- - వ ని | త రో || ప తి | కో - - - వ్వు ||

- - ప ద | సా స రి గా || స సా రి స | ని ద ప ద ప ||
- - వం - | గీ నం - - || టా లో - - | గే - - పు - ||

దా స రి | గ స రి స || ని ద ద ప ద | సా - - ||
- చె న | గే - దె టు || వ - లె - - | నే - - ||

- - రి మ | ప ద సా ని ద పా || మ గ రి స గ | సా రి మ ||
- - ప్రి య | మై - - న - - || వే - - - - | ళ ను - ||

పా ప ద | సా ని ద పా || ప ద ప | మ గ స రి గా ||
- ఎ - | క్క డ - - || ఎ రు గ | మ - - - మ్మా || ||ఎక్కడా||

అవతారిక :

అనుకూలుడైన నాయకునితో నాయిక "నీకును నాకును ఇష్టమైనచో ప్రియములు కానివేవి ? మన చెనుగులాటలు సుఖవంతములగును. ఎంగిలులు అమృతములగును. భోజనములు రుచించును మాటలన్నియు సరసములేయగును. నేను నీ యిల్లాలినగు అలమేలు మంగనుకానా? ప్రియముతో నన్నేలితివి అంతేచాలు !" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు లాలనగా చెప్పుకొనుచున్నది.

బలహంస—ఝంపె

వనితలకు బతికి వలపే కీలు
నను గలిగితేను నాప్రియములూ ! ॥పల్ల వి॥

చిత్తమువచ్చినచోట సేవలెల్లా నీడేరు
అత్తుగ డయితే మాట లనువు లౌను
పొత్తులు గలిసితేను భోజనాలు రుచులౌను
బత్తి గలిగితేను యేపనులై నానౌను ! ॥వనిత॥

చెలిమి సేసినచోట చెలగు మంచితనాలు
తలపు గలిగితేను తమిరేగును
బలిమి బొగడితేను భావములు గరగును
నెలవై పాయకుండితే నిలుచు మచ్చికలూ ! ॥వనిత॥

కందువ గలుగుచోట కాపురాలు వేడుకలౌ
చందముగా బెనగితే సరసమౌను
యిందునే శ్రీ వేంకటేశయే నలమేలుమంగను
పొందితివి నన్ను నిట్టే పొసగుమన్ననలూ ! ॥వనిత॥

కృం : 18—295

ప. స రి మ గ స | రి స సా ని ద || ప ద సా - |
వ ని త ల కు | ప తి కి - - || వ ల పే - |

స రి మ గ స రీ || స రి మ ప ద | ప ద సా ని ద ప ద ||
కీ - - - - లు || న ను వు గ లి | గి - - తే - - ను ||

పా మ గ స రి | స స ని ధ ఫ ధ స ||
నా ను - - ప్రి | య ము లు - - - || ||వనిత||

చ. ప ప ప పా | ద ప మ గ గ స రి రి || స స సా రి స | ని ధ ఫ ధ సా స ||
చి త్త ము వ | చ్చి - న - చో - - ట || నే వ లె ల్లా - | నీ - - - డే రు ||

ఫ ధ స రి మ | గ స రి మ ప || ప ద సా ని ద ప ద | పా - - - ||
అ త్తు గ డ యి | తే - మా - ట || ల - ను వు - లా - | ను - - - ||

ప ద స రీ రీ | స రీ మా గ స రీ ||
పొ త్తు లు గ లి | సి - - తే - ను ||

స స సా రీ స | ని ద ప ద పా ప || ప ద స సీ సీ | రీ సీ ని ద ప ద ప ||
భో జ నా లు - | రు - చు - లా ను || ప్ర త్తి క లి గి | తే - - - ను యే - ||

రి మ పా ప ద సా ని ద | పా మ గ స రి గా స ||
ప - ను లై - - న - | నా - - - - - ను || ||వనిత||

అవతారిక :

సిగ్గుల భరిణ యైన నాయిక ముగ్ధ. ఈమెకు నాథుని చేతలు ప్రతినిత్యము క్రొత్తలు. ప్రౌఢయగు చెలి యామెను మందలించుచు "నాథుని యెడల ఇంతసిగ్గు తగునటమ్మా? మోవి నిమ్మనగా, యురమున నుండుమనగా, నీకు పన్నీరు జలకములార్చెదననగా, నీసౌందర్యము లను చూచెదననగా, నీ కొప్పు దిద్దెదననగా, వారించెదరా? కనుబొమ్మలజంకించెదరా? పెడమోమై యుందురా? నీమేను ఆతని సొమ్మేకదా! నాథునికి ప్రియమైనట్లు చేయుటయే ఇల్లాలిలక్షణము" అని బుజ్జగించుచు చెప్పుచున్నది.

బలహంస — రూపకం

వింతలేల సేసేవే విభుడు నీకు నితడు
చెంత నీమతి యాతని చిత్తముగాదా? ॥పల్లవి॥

చిప్పిల మోవి ఇమ్మ్రంచే సిగ్గువడనేటికే
చొప్పున నిది యాతని సొమ్ముగాదా
కొప్పు నీకు బెట్టేనంచే గొణగగ నేటికే
యెప్పుడూ నితని సేస కిరవుగాదా ॥వింత॥

చన్నులు చూపుమంచేను జంకించ నేటికే
పన్ని యీతనికి చేపట్లుగావా
పన్నిట నోలార్చేనంచే పలునవ్వులేటికే
అన్నిటా నీ మేనితని కరడు తీగెగాదా? ॥వింత॥

మొలనూలు వెట్టరాగా మొక్కే విదేటికే
పొలుపు శ్రీ వేంకటేశు పొలముగాదా
అలరి నిన్నుర మెక్కుమనగా గొంక నేటికే
నెలత నీవె యతని నిండు సొమ్ముగాదా? ॥వింత॥

కృం : 19–210

ప. పా ద సా స || ని ద ప ద పా || స రి మ గా స || రి మ ప ద పా ||
విం త లే ల || నే - నే - వే || వి భు డు నీ కు || ని త డు - - ||

ప ద స స రి మ గ || స రి సా ని ద పా ||
చెం - త నీ - - మ || తి - యా త - ని ||

రి మ ప ద సా ని ద పా || మ గ స రి గ స రి మ ||
చి - త్త - ము గా - - || చా - - - - - - - ||

||వింత||

చ. - రి మ ప ప ని ద ద ప || మ గ స రి గ స సా ||
- చి - ప్పి ల మో - - - || వి - ఇ - మ్మిం - చే ||

- స స ని ధ ఫ ధ || స రి గ స రి సా ||
- సి గ్గు వ - డ - || నే - - - - లే ||

- ధ స రి మ గ || స రి మ ప ద ప ||
- చూ ప్పు వ ని ది || యా - త ని సా - ||

ప ద సా ని ద ప దా ప || పా - - - - ||
మ్మ్మి - - కా - - - - || చా - - - - ||

రి మ ప ద ప ద || సా రిం స రీ | స రిం మ గ స రిం స || సా రిం స ని ద పా ||
కొ ప్పు నీ - కు పె || ట్టే నం - చే | గో - ణ గ గ నే - || - టి - కే - - ||

- ప ద స సా || రిం స ని ద ప ద పా ||
- యె ప్పు డు ని || త - ని - నే - స ||

రి మ ప ద స ని ద ప ద ప || మ గ స రి గ స రి మ ||
కి - ర - వు గా - - - చా || - - - - - - - - ||

||వింత||

అవతారిక :

ఇందు మానవ స్వభావమును వివరించుచు "మాయలతో నిండిన సంసారమున మనసు మరుగుచున్నది. మన్మథుని కేళికై మనసు మరి మరి పరుగులిడుచున్నది. మానవులను నాటకము లాడించుచున్నది. కనక మేనని తెలిసియు మనసు విడువలేకున్నది. పదవు లశాశ్వతము లని తెలిసియు వానికై మనసు ప్రాకులాడుచున్నది. పాప పుణ్యముల విచక్షణ మెరుగని మనసు నీ పాలబడి సుఖములను పొందనేరకున్నది. నాలోనే యున్న ఓ శ్రీ వేంకటేశ్వరా ! ఏమిసేతు నయ్యా ఇందుకు మందేమైన పోయరాదా ?" అని అయ్యవారు ఆత్మారాముడైన స్వామితో విన్నవించుకొనుచున్నారు.

బలహంస — ఆది

ఏమిసేతు నిందుకు మందేమైన బోయరాదా
సామజ గురుడ నీతో సంగమొల్ల దేటికే ? ॥పల్లవి॥

మాయల సంసారము మరిగిన కర్మము
యీ యెడ నిను మరుగ దేటికో హరి
కాయజ కేళివై దమి గలిగిన మనసు
కాయజుతండ్రి నీపై గలుగు దదేటికే ? ॥ఏమి॥

నాటకపు గనకము నమ్మినట్టి బదుకు
యేటికి నీ భక్తి సమ్మదేలే హరి
గూట బడే పదవులు గోరేటి జీవుడు
కూటువైన నిజముక్తి గోరది(డి)ది యేటికి ? ॥ఏమి॥

పాప పుణ్యములకె పాలుబడ్డ నేను
యేపున నీ పాల జిక్కనేలకో హరి
శ్రీపతి నాలోని శ్రీ వేంకటేశుడ
నీ పేరి వాడ నాకు నిండు మాయలేటికి ? ॥ఏమి॥

ప. ప ద సా సా రిం సం ని ద పా ద ప మ గ గ స | స రి మ గ సా | రి మ ప ద ||
ఏ - మి సే - - తు - నిం దు - కు - మం - | దే - మై - న | పో య రా దా ||

పా ద ప మ గ సా రి స ని ధ ఫా | ఫ ధ స రి మ గ సా | రి మ పా ||
సా మ జ గు రు డ నీ - - - తో | సం - గ - మొ - ల్ల | దే టి కో || ॥ఏమి॥

చ. పా ద ప మ గ సా రి మ పా | రి మ ప ద సా రిం సం ని ద | ద ప దా పా ||
మా య - ల - సం సా ర ము | మ ర గి - న - - - - | క - ర్మ ము ||

మ గ స రి గా సా ఫ ధ సా | రి మ ప ద సా ని ద | ద ప దా ప ప ||
బూ - యొ డ ని ను మ రు గ | దే - - - - టి - | కో - - వా రి ||

రి మ ప ప ని ద ద ప మ గ రి మ ప ద సా | ప ద స రి మ గ సా | ని ద ప ద సా ||
కా - య జు కే - లి - పై - - - త - మి | గ లి గి - న - - | మ - న - సు ||

సం రిం గా సం రిం సా ని ద పా | ప ద సా ని ద పా | మ గ స రి మా ||
కా - య జు తం డ్రి నీ - పై | క లు గ ద దే - టి | కో - - - - || ॥ఏమి॥

అవతారిక :

ముందలి నాయిక స్వీయ. ఈమెకు నాథుని చేతలను మన్నించి, అతనిని బుజ్జగించి ఏలుకొను నేర్పగలదు. నాథుడు పతిచెంతకు వచ్చి పిలిచి లాలించినచో ఈమె కరగి ఆతనికి వశురాలు కాగలదు. అందుకే ''నా కడకు రాగానే మన మనసులేకమైనవి. నీవు బాసలియ్య గానే నా కోపము పోయినది. నీ సరసములకు నామేను చల్లనాయెను. నీవు సరసను కూర్చుండ గనే నా సమ్మతిని పొందితివి. నీవు మిక్కిలి మన్నించగానే నిన్ను మెచ్చితిని. నేను నీ అలమేలు మంగను సుమా!' అని పరవశురాలై ఆ స్వామి యందలి వ్యామోహమును వెల్లడించు చున్నది.

రాగ లక్షణము :

ఈ యదుకుల కాంభోజి రాగమును 'ఎరుకల కాంభోజి' అనుటయుకద్దు. ఇది ప్రాచీనము. భాషాంగము. 'ప ని ఫ ధా సా', 'స ని సా' అను ప్రయోగములలో భాషాంగ స్వరమయిన కాకలినిషాదము వినబడుచున్నది. స రి మ ప ద స స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఐనను 'గ మ పా ద ప మ ప మా గా ద ని సా రీ స ని సా ని సా' అను ప్రయోగములు విశేషరంజకములుగా యిందు వచ్చుచున్నవి. సకృత్తుగా 'స ని స ఫ ధా సా' అను మంద్రస్థాయి సంచారమును 'స రీ గ సా' అను తారస్థాయి ప్రయోగమును తప్ప మంద్రతారస్థాయిలలో సంచారములు కానరావు. 'స రి పా మ'—'మ గ రీ గ సా' అను సంచారములు రాగస్వరూపమును తెలియజేయునవిగా నున్నవి. ఇది యిప్పటి 28వ మేళమగు రికాంభోజి జన్యము.

యదుకుల కాంభోజి (తెలుగు కాంబోది) - త్రిపుట

ఇంచాకా నెఱగనైతి నిక గజటములేదు
చెంది యిట్టె నాతోడ నెప్పవయ్య మాటలు! ॥పల్ల వి॥

మంతనానకు రాగాను మనసెల్లా నొక్కటాయ
పంతము నీ వియ్యగాను పానెగోపము
అంతరంగము చెప్పగా ననుమానమిక నెంచ
రంతులు సేయక యిట్టె రావయ్య యింటికి! ॥ఇంచాకా॥

సరసము నీ వాడగా చల్ల నాయనా మేను
సరున గూచుండగాను సమ్మతించితివి
యెరవులేక నవ్వగా నిరవాయ గూరిములు
బిరుదులెల్లా గంటి బెట్టవయ్య విడెము ! ॥ఇందాకా॥

గక్కున నీవు గూడగా కాతాళము లణగె
మిక్కిలి మన్నించగాను మెచ్చితి నేను
అక్కున శ్రీ వేంకటేశ అలమేలు మంగను నేను
వొక్కటై కూడితి విట్టె వుండవయ్య వొద్దను ! ॥ఇందాకా॥

కృం : 27–253

ప. - - స రి । గ స రీ ॥ మ గా । మ ప మ గ గా మ రి ॥
- - ఇం - । దా - కా ॥ నె అ । గ - - - నై - - ॥

రి రి మ । ప ద సా ॥ పా ద స ద రీ స స । ద పా మ మ గా రి ॥
తి ని క । క ప ట ॥ ము - - - - - - । లే - - - - - - ॥

రి మ రి స సా రి గ । రి స సా స ని ఫ - ॥ ఢా - । సా సా ॥
దు - - - చిం - - । ది - - యి - - - ॥ ట్టె - । నా తో ॥

సా రి మ । ప ద సా ద ప ॥ ద ప మ గ మ రి । రి మ రి సా ॥ సా
డ చె - । ప్ప - - వ - ॥ య్య - - - - - - । మా - - ట ॥ లు

॥ఇందాకా॥

చ. - - మ గ । సా స స ॥ స ని ఫా । ఢా సా ॥
- - మం త । నా నకు ॥ రా - - । గా ను ॥

- - స రి । గ స రీ ॥ రి మ ప చా ప । ప ప మ గ మ గ రి ॥
- - మ న । నె - ల్లా ॥ నో - క్క - - । టా - - - - - - ॥

సా స రి । మా మా ॥ గ మ పా । పా మా ॥
యె పం - । త ము ॥ నీ - వి । య్య గా ॥

పా ప ద । సా సా ॥ ద ని సా రిం సం ని ద । ద ప పా ॥
ను పా - । నె కో ॥ ప - - - - - - । ము - - ॥

- - ప ద । సా సా ॥ సం రిం గ రిం సా । సం సం ని ద ద ని పా ॥
- - అం - । త రం ॥ గ - - ము - । చె - - - - ప్ప - ॥

మా ప ద । సా సా ॥ ద ని సా రిం సం ని సం । సం సం ని ద ద ని పా ॥
గా అ ను । మా న ॥ మి - క - - - - । నెం - - - చ - - ॥

మా స రి । మా మా ॥ గ మ పా - మ । మ ద పా చా ॥
క రం - । తు లు ॥ నే - య - — । క - — యి ॥

సా ప మ । పా ద సం ద రిం సం సం ద ప ॥ ప మ గా । మ గ మ రి రి మ రిం ॥ సా
ప్టె రా — । వ - - - - య్య - - - ॥ యిం - - । టి - - - కి - - ॥ -

॥ఇంచాకా॥

అవతారిక :

నాయిక యగు అలమేలుమంగ వింజామరలు విసరుచు, పాదము లొత్తుచు, గంధము పూయుచు, సేవలు చేయుచున్నది. ఇంతలేసి పనులు ఆ సుకుమారిచే చేయించుకొనుచు కులుకుచు నీ పుండదగునా ? ఆమెకు కొగలించుకొని మోవితేనెలాని మన్నించరాదా" అని చెలిక త్తెలు వేంకటనాథునితో విన్నవించుచున్నారు.

రాగ లక్షణము :

కుంతల వరాళి ప్రాచీన రాగము. ఇప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. 'స మ ప ద ని ద స । స ని ద ప మ స' అనునవి ఆరోహణావరోహణ ములు. ఈ రాగము నందు శృంగార పదములు చెప్పిన ఘనత తాళ్ళపాక వారిదే. ఒక్క త్యాగ రాజస్వామి తప్ప, కృతులైనను ఇతర వాగ్గేయకారులు చెప్పినవి కనబడవు. దీక్షితుల వారి రచనలు ప్రచారమున లేవు. రిషభ గాంధారములు వర్జ్యములు గనుక ఇందు అందమగు సంచా రములను నప్పించి ఒప్పించుట కష్టము.

కుంతలవరాళి — త్రిపుట

ఇంతేసి సేవలు సేయ నెందాకా నోపు చెలి
కాంతుడవు మెచ్చి మెచ్చి కొగలించవయ్యా ! ॥పల్లవి॥

పయ్యదకొంగు జారగ పాలిండ్లు గదలగ
చయ్యన గుంచ (చె?) వేసీని సతి నీకు
చెయ్యెల్ల బడలంగ జెక్కులు చెమరించగ
వొయ్యనే పాదా లొత్తీ నుల్లసాన నీకు ! ॥ఇంతేసి॥

గరిమ దురుము వీడ గస్తూరి బొట్లు రాల
పరగగ గాళాంజి పట్టీ నీకు
సరులు చిక్కువడగ సందడి నూర్పులు రేగ
నిరుల గంధము పూసీ జెలరేగి నీకు ! ॥ఇంతేసి॥

తనువు పులకించగ తమకములు ముంచగ
యెనసి యాకు మడిచి యిచ్చీ నీకు
అనుగు శ్రీ వేంకటేశ అలమేలుమంగ యీ కె
చనవున గెమ్మోవి చవిచూపీ నీకు ॥ఇంతేసి॥

కృం : 19–875

ప. - - స | మా పా || ని ద - ప - | సా సా ||
- - ఇం | తే సి || నే - - - - | వ లు ||

- - ప ద | సా సా || ని దపదప | సని నిద దపపమ ||
- - నే - | య నెం || దా - - - క | నో - - - పు - - - ||

పపమ | ని దపా || మ మా పమ మ | మస సా ||
జెలి కాం | తు డ పు || మె చ్చి - - - | మె - చ్చి ||

- - ని ధ | సా మా || పదని దస | సనిని ద దపపమ ||
- - కౌ - | గ లిం || చ - - - - | వ - - - య్యా - - - || ॥ఇంతేసి॥

చ. పా దద | దా ని ద || సని నిద దప | మా మా ||
- త ను | పు పు ల || కిం - - - - - | చ గ ||

- - స మ | ప ప పా || మ ప సని ని ద | దపపమ మా ||
- - త మ | క ము లు || ము - - - - - | చ - గ - - ||

సా స స | సని ని ధ ధ ఫ ధా || సా - | మా మా ||
- యె న | సి - - - య్యా - - || కు - | మ డి ||

మా మ | ప ద స ని ని చ ద ప || ని ద ద ప ప మ | పా - - ||
చి యి | చ్చి - - - - - - - || నీ - - - - - | కు - - ||

- - స స | స ని ని ద ద ప దా || స మ ప మ | సా సా ||
- - అ ను | గు - - - (శీ) - - || వేం క - - | టే శా ||

- - స స | స ని ని ద ద ప || మ ప ద ని ద | సా సా ||
- - అ ల | మే - - - లు - || మం గ - - - | యా కె ||

- - ప ద | సా సా || ని ద ప ద | పా పా ||
- - చ న | వు న || గె - - - | మ్మో వి ||

- - స మ | ప ద ని దా || మ ప ద ప | స ని ని ద ద ప ప మ || పా
- - చ వి | చూ - - పి || నీ - - - | కు - - - - - - - || - ॥ఇంతేసి॥

అవతారిక :

మన్మథుడు ఎంత గొప్పవాడు! ఈతని చేతలు యెంత చిత్రములు! ఆలు మగలు ఒకరితో నొకరు వాదులాడుకొందురు. కలహించుకొందురు. శరీరము లొరసికొని పెనగులాడుదురు. దాచుకొనక సర్వాంగములను ఒకరికొకరు దగ్గరించుకొని ఆనందింతురు. ఇ యన్నియు మనసులు కలసిన వారికి ప్రియములు, హితవులు, ఒప్పులు, ఆనందదాయకములు యగుచున్నవి కదా-అని అయ్యవారు చెప్పు చున్నారు.

కుంతలవరాళి—రూపకం

మరుడు సేసిన మాయ మగలకు నాండ్లకు
విరసాలు పుట్టవు వేడుకే కాని ! ॥పల్లవి॥

యెంత దూరి మాటడినా యింపులయ్యే వుండుగాని
పంతమురేగ దితి పై బటికి
పొంత నండి సారె సారె బొమ్మల జంకించినాను
వింతలు దోచవు మరి వేడుకే గాని ! ॥మరుడు॥

చలపట్టి సరసము జరయుచు నాడినాను
అలయిక పుట్టదు దేహమునకును
పెలుచుదనాన మరి పెనగులా టాడినాను
వెలయ వేసట గాదు వేడుకే కాని ! ॥మరుడు॥

మిన్నక కొసరి మందెమేళ మెంత సేసినాను
అన్నిటాలోలో నెగ్గులై మించవు
యెన్నగ శ్రీ వేంకటేశుడే నలమేలు మంగను
విన్నప్పుడే కూడె మాకు వేడుకలె కాని ! ॥మరుడు॥

ప. - స మ ప దా ద ప ।। ప ద స ని ని ద ద ప మా ।।
- మ రు డు సే సి - ।। న - - - మా - - - య ।।

- ప ని ద సా - ।। ని ద ప ని దా ప మ మా ।।
- మ గ ల కు - ।। నాం - - - - - ల్లా కు ।।

- స మ పా దా ని ద ప మ ।। పా ద సా - ।।
- వి ర సా లు - - - - ।। పు ట్ట వు - ।।

- ప ద సా సా స ని ని ద ।। స ని ని ద ద ప ప మ మా ।।
- వే - - డు కే - - - ।। కా - - - - - - - ని ।। ॥మరుడు॥

చ. - మ మ మా మ ।। పా ద ప మ ప ద ని ద ।।
- ఎం త దూ రి ।। మా - - - టా - డి న ।।

- మ ప ద సా ।। ప ద సా ని ద ప ని ద ప మా ।।
- ఱం పు ల య్యో ।। వుం - - డు - గా - - - ని ।।

- స స స ని ని ద ప ద ।। స ద స మ స మ ।।
- పం త ము - - - - - ।। రే - గ దిం - తి ।।

ప మ ప ద ని ద ।। పా - - - - ।।
పై - - ప తి - ।। కి - - - - ।।

- మ మ ప ద ని ద ప ద ।। సా స ద సా స ।।
- పాం త నుం - - - డి - ।। సా రె - సా రె ।।

- ద స సా మ ।। మ స స ద స ని ని ద ద ।।
- బొ మ్మ ల జం ।। కిం - చి - నా - - - ను ।।

- స స సా - ।। స ద స ని ని ద ద ప ద ద ।।
- విం త లు - ।। దో - - - చ - వు - మ రి ।।

- మ మ దా ని ద పా ।। స ని ని ద ద ప ప మ మా ।।
- వే డు కే - - - ।। గా - - - - - - - ని ।।

॥మరుడు॥

అవతారిక :

ఇందు నాయిక గడుసరి. ఈమె తానేమియు నెరుగననియు, అన్నియు అతడే చేసి తనపై నేరములు మోపుచున్నాడనియు, వాటిని ఉదహరించుచు చెలులు తనను ప్రశ్నించుచున్నారనియు చెప్పుచున్నది.

రాగ లక్షణము :

ఆందోళి ప్రాచీనరాగము. ఇప్పుడు దీనిని 'ఆందోళిక' అనుచున్నారు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యముగా వాడుకయందున్నది. ఇందు త్యాగరాజస్వామి వారి రచన ఒక్కటి మాత్రమే కనబడుచున్నది. ఇతర వాగ్గేయకారుల రచనలు ఉన్నవేమో తెలియుటలేదు.

'స రి మ ప ని స । స ని ద మ ప రి స' అనునవి ఆరోహణావరోహణములు. ఇంకను 'ఆంధాళి' అను పేరున వేరొక రాగము దీక్షితుల వారి సంప్రదాయమున వాడుకయందున్నది కాని అది భిన్నమగు లక్షణములు గల రాగము.

ఆందోళి — రూపకం

ఇంతులాల నావంక నిదే తప్పు
కొంతైనా బిలువనంటా గొసరీ మనసు ! ॥పల్లవి॥

మాటకు మాటాడను మరి కల్లలెంచను
నాటుకొన్న చూపులతో నవ్వితి నేను
గీటు గొనగోర దానే కిందుపడ నొక్కెదానే
కూటమికి రానంటా గోపగించీ దాను ! ॥ఇంత॥

పతికి బతిసేయను పరులేమి నడుగను
అతికాక దనమేనే అంటితి నేను
కతలు చెప్పేదానే ఘాతలు సేసీదానే
తతితో దగ్గరనంటా దమకించీ దాను ! ॥ఇంత॥

కాదు గూడదనను కఱకరి సేయను
యీదెస దనకు బంతమిచ్చితి నేను
నేదదేర ననుగూడె శ్రీ వేంకటేశుడు చాసె
పోదితో మెచ్చితినంటా బొదిగీదాను! ।।ఇంత।।

కృం : 25–513

ప. - మరి మ పా ప || మ ప ని ద మా || రి మ రీ సా || రి స ని ధ నీ సా ||
- ఇం - తు లా ల || నా - వం - క || ని దే త ప్పు || ఇ - దె - త ప్పు ||

- రి మా ప నీ సా || రీ మ రీ సా స ||
- కొం - తై - నా || బి లు వ నం టా ||

ప స ని ద మ రి రి స || రి స ని ధ నీ సా ||
కో - స - రి మ న సు || ఇ - ది త ప్పు || ।।ఇంత।।

చ. - మ మ మ మా || రి మ ప మ రి రి సా ||
- మా ట కు మా || టా - - - - డ ను ||

ని స రి మ రి ప || రి స ని ధ మ ఫ ని స ||
మ రి క - - ల్ల || లెం - - - - చ ను - ||

రి మ పా పా || మ ప స ని ద ద మా ||
నా టు కొ న్న || చూ - - - పు ల తో ||

రి మ ప మ రి స రి మ || పా - - - - ||
న - - - వ్వి తి నే - || ను - - - - ||

- రి మ ప పా || మ ప ని ద మ ప ప ||
- గీ లె కొ న || గో - - ర తా - నె ||

- ని స రీ మా || రీ స ని ద ని స ||
- కిం దు ప డ || నో - క్కె తా - నె ||

- స స స సా || ని స రీ మ రీ స ని ద మా ||
- కూ ట మి కి || రా - - - నం - - - టూ ||

ప ని స రీ మా రీ స ని ద మా || రి మ ప స ని ద మా రి మ రి స ||
కో - - - ప ణం - - - చి || తా - - - - - - ను - - - ||

॥ఇంతు॥

అవతారిక :

ముందటి నాయకుడు అనురాగవంతుడు. నాయిక ముగ్ధ. నాయకుని చేతలను గుర్తించుటయందు సిగ్గుపడెడి స్వభావము కలది గనుకనే ఈమె చెలి "ఓ మమ్మా! నీవు చేయు చేతల యందలి ముగ్ధతను నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు గమనించి చిరునవ్వులతో మాటులు త్రిప్పుట, నీవు పోయిన జాడలను వెదకుకొనుట, వంటివి చేయుచు ఇతరులపై చీకాకు పడుచు నీ కడకు వచ్చుచున్నాడు రమ్మనవమ్మా వలపులు చల్లుచున్న ఆసామిని" అని బుద్ధులు గరపు చున్నది.

ఆందోళి–రుంపె

రమ్మనవే ఇకను నీ రమణునిని
పమ్మి వలపులు చల్లీ బదిమారులు ! ॥పల్లవి॥

నెలకొనప్పటినుండి నిన్నే తప్పక చూచీ
తలపోసి తలపోసి తడబడీని
మొలక నవ్వులతోడ మూతులు గిరిపినదె
నలువంక పొంచి పొంచి నవ్వులు నవ్వీని ! ॥రమ్మనవే॥

పెనగుచు బలుమారు పెచ్చుపెరిగీ దాను
గునిసి పరులపుద కోపగించీని
వెనుకొని నీ జాడలే వెదకీ నితడు నేడు
మనసుమర్మాలు చూడమచ్చిక నేసీని ! ॥రమ్మనవే॥

పొరుగు పొంతలనుండి బుద్ధులు చెప్పేనదె
గరిమల మించీ గలికి తనమునను
యిరవై శ్రీ వేంకటేశుడిన్నిటా నిన్ను గలసె
సరసములాడు తానే చనవు చూపీని ! ॥రమ్మనవే॥

కృం : 27–54

ప. ప ని ద మ ప మ | రి మ ప మ రి సా ||
ర - మ్మ్మ న వే - | ఇ - క - ను ని ||

స ని ధ మ ఫ ని సా | స రి మ రి మా - ||
ర - మ - ణు - ని | ని - - - - - ||

2. ప ని సా ని ద దా మ | రి మ ప ని ద మ ప మ రి స ||
ర - - మ్మ్మ - న వె | ఇ - క - ను - ని - - - ||

స ని ధ మ ఫ ని సా | స రి మ ప ని స రి స ||
ర - మ - ణు - ని | ని - - - - - - - ||

- ప ని సా రి రి | స రి మ రి రి మ మ ||
- ప - మ్మ్మ వ ల | పు - లు - చ - ల్లి ||

రి మ రి స ని ద మ ప | రి మ ప ని సా - ||
ప - ది - మా - - రు | లు - - - - - ||

||రమ్మ్మనవే||

చ. - ప ప ప పా | ప ని సా ని ద దా మ || - రి మ పా ప ని | ద మ రి స ||
- నె ల కొ న | ప్ప - టి నుం - - డి || - ని - న్నే త - | ప్ప క చూ చి ||

- ఫ ని స రి మా రి | రి మ ప మ రి స ||
- త ల పో - - సి | త - ల - పో సి ||

రి మ ప ని స ని ద మ | పా - - - ||
త - డ - బ - డే - | ని - - - ||

- రిఁ రిఁ రిఁ రీ | రిఁ సని దమూ మ || ప ని సరిఁ మ | సరిఁ ని సా ||
- మొ ల క వ | వ్వు - ల - తో డ || మూ తు లు గి రి | పి - న దే ||

- సస సా సఁ | ని ద మూ మ || - రి మ ప ని సా రిఁ స ని ద ||
- న లు వం క | బొం చి బొం చి || - న - వ్వు - లు - - - - ||

మ ప ని ద మూ ప మ రి స రి మ ||
న - వ్వీ - - - - - - - ను - ||

||రమ్మనవే||

అవతారిక :

అనుకూలుడగు నాయకుని నాయిక ఇచ్చవచ్చిన ట్లాడించుచున్నది. అతడును ఆపె యందలి ప్రేమాతిశయమున ఆమె చెప్పినట్లు వినుచున్నాడు. ఆమె తిట్టినను దండించినను కొంగుపట్టి కూర్చుండబెట్టినను కోపించుకొనక "ఆతడుండగా మనకేలనమ్మా కోపములు, తాపములు, వెగటులు, వగపులును" అని చెలిక త్తెబు నాయకీనాయకుల వేడుకలు చూచి ఆనందించుచున్నారు.

రాగ లక్షణము :

కేదారగౌళ ప్రాచీన ప్రసిద్ధ రాగములలో నొకటి. ఇది యిప్పటివాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. స రి మ ప ని స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. కొందరు లక్షణకారులు హరికేదారగౌళ యనుపేరుతో దీనినే 28వ మేళముగా చెప్పుకొనియున్నారు. కాని మేళకర్తలు సంపూర్ణ సంపూర్ణములుగా నుండవలె ననుభావముతో కాబోలు తరువాతి లక్షణకారులు హరికాంభోజిని 28వ మేళముగా చెప్పి కేదార గౌళను దానిజన్యముగా చెప్పుకొన్నారు. నిజమునకు మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే కేదారగౌళ మంచి ప్రచారములోనున్నదని వాగ్గేయకారుల రచనలవలన తోచుచున్నది.

కేదారగౌళ—త్రిపుట

చూతమే యీ సంతోసాలు సొరిదినుండి
ఐతేనేమి సవతుల మది మనమేలే ! ॥పల్లవి॥

సతి తిట్టులతనికి చవులై పుండగాను
మతిలోన వగవగ మనకేల
యితవై యీపె గుంపెన కితడు లోగుచుండగా
కుతిల కుడువ నేలే కొమ్మలాల మనము ! ॥చూతమే॥

ఆపెసేసే ఉద్దండాలు ఆతడోరుచుకుండగా
కోపమేలే మనకును కోపులనుండి
వోపి యాలియాజ్ఞ మగడొట్టి జవదాటడు
ఆపస్సోపాలేలే మనమంధ్రిలో వారము ! ॥చూతమే॥

కొంగాపెట్టి తియ్యగా కూచుండాతడుల్లోగాగా
పంగించనేలే మనము పలుమారును
యెంగిలిమోవిచ్చె నాపె యెనసి (శ్రీ) వేంకటేశు
డంగదేలేయేలిద్దరట్టే మనములను ! ॥చూతమే॥

కృం : 19–470

ప. - - ప | పా ని ద ద ప || మ గ గా మ రి | మ గ గ రి సా - ని ||
- - చూ | త మే - - - || యీ - సం - - | తో - - - సా - - ||

సా స | సా - ని రి స ని ధ || ప ని సా రి | మ గ గ రి సా ||
లు సొ | రి - - ది - - - || నుం - - డి | - - - - - ||

రి రి మ | పా సా రి స ని || సా సా రి స | ని ద చా ని ప ||
- ఐ - | తే నే - - - || మే స - - | వ - తు - - ||

పా రి మ | పా ని ద ద ప మ గ || రీ - | మ గ గ రి సా || రీ
ల మ ది | మ - - న - - - || మే - | లే - - - - || - ॥చూతమే॥

చ. - - రి మ | పా పా || మ ప ని ద ద ప | ప ప మ గ గా మ రి ||
- - న తి | తి ట్టు || ల - త - - - | ని - - - కి - - ||

రీ రి మ | ప ప మ గ గా మ రి || మ గ గ రి స | సా రి స ని సా ||
- చ - | వు - - - లై - - || యుం - - - - | డ - - గా ను ||

- - ప ని | స రి రీ || రి ప ప మ గ | గా మ రి రీ ||
- - మ తి | లో - న || వ గ - - - | వ - - గ ||

రీ రిమ | ప స సనిని ద || దని పా | - - - - ||
- మ న | కే - ల - - - || - - - | - - - - ||

- - రిమ | పా ప స || సా రీ స నీ - - | సా సా ||
- - ఖి త | వై యీ - || పె - - - - - | గుం పె ||

సా పని | సా రీ మ గ || గ రీ సా | నిదపా సి ||
న కి త | డు లో - - || గు - చు | డ - - గా ||

సా సరీ | మ గ గ రీ స స || సా రీ స ని ద ప | సి సా ||
- కు తి | ల - - - కు డు || వ - - - - - | నే లే ||

- - రిమ | ప స సా రీ స ని ద || పా ద ప మ గ గ రి | మ గ గ రి సా || రీ
- - కొ - | మ్మ - లా - - - - || ల - - - - - - | మ - న - ము || -

॥చూత మే॥

అవతారిక :

ఇందలి నాయిక దివ్య. పతివ్రతయగు ఈమె తన నాయకుడు పలుతావులయందు ఎట్లు మసలివచ్చినను తాను పట్టించుకొనదట. తనయందు ప్రేమను మాత్రము పోగొట్టుకొనక యాతడుండిన చాలునట. "నీవు కూరిమి గలిగ నాపై కోపము చేసుకొన్నమేలే. నీ మనసు నందు నన్ను మరువకుండిన చాలు. నీవేడ నున్నను, ఎవతె గూడినను నాకేమియు కష్టము గలుగదు. పానుపుపై నాయందు మక్కువలు చూపినచాలు. నీవెన్ని బింకాలు పోయినను నేను బాధపడను." అని ప్రేమతో నాయకునికి విన్నవించుచున్నది.

కేదారగౌళ — రూపకం

కూరిమి గల్గితే జాలు కోపించినా మేలువో
అరయ నోరమణుడ అంతాను మేలువో ! ॥పల్లవి॥

మనసున నీవు నన్ను మఱువకున్నా జాలు
యెనసి నీ వేడ నున్నా వియ్యకోలే పో
ననువు వలపు నీవు నాపై జల్లితే జాలు
వెనక నీవేమన్నా వేడుకవే పో ! ॥కూరిమి॥

పాయము నీ మేని మీద పచ్చిగా నుండితే జాలు
రాయడి విరహమైన రాజ్యపదవి
యే యెడ నీ చూపొక మాటిటు పైకారితే జాలు
నాయములు దప్పి నీవు నడచినా మేలువో ! ॥కూరిమి॥

పానుపుపై కూడి నాకు పంతమిచ్చితే జాలు
కానని కన్నుల నీ బింకాలు మేలేపో
ఆనిన శ్రీ వేంకటేశ అంతలో నన్నేలితివి
కోనల నీ కొనగోరి గుఱుతులు మేలువో ! ॥కూరిమి॥

శ్లో : 28–9వ

ప. సా స ని చా పా || మ ప ని ద ద ప మ గ గ రి ||
కూ రి - మి గ || ల్లి - తే - చా - - - లు - ||

రి మ గ స రి మ ప || పా స స ని సా ||
కో - - పిం - చి నా || మే - లు - వో ||

ప ని స రిఁ రీ || రిఁ ప మ గ రిఁ గ రీ సా ||
అ - ర య వో || ర - మ - ణు - - డ ||

స రిఁ మ రిఁ ని స రిఁ స ని ద పా || ద ప మ గ రి మ ప ని ||
అం - - - తా - - - ను - - || మే - - - లు వో - - || ॥కూరిమి॥

చ. రిఁ రిఁ రిఁ రిఁ ప మ గ రీ || రిఁ మ రిఁ స సా రిఁ స ని ద పా ||
మ న సు న - - - - || నీ - - వు న - - - - న్ను ||

మ ప ని స రిఁ స || రిఁ మ గ రిఁ రీ ||
మ అ వ కు - న్నా || - - చా - లు ||

రి మ ప ప స ని ద పా || మ ప ని ద ద ప మ గ ||
యె న సి నీ - - - - || వే - డ - ను - - న్నా ||

రి రి రి మ గ గ రి || సా - - - - ||
ని య్య కో లే - - - || పో - - - - ||

రి మ ప ప స ని || - స రిఁ స రిఁ రీ ||
న ను పు వ ల పు || - నీ - వు నా వై ||

రిం ప మ గ రిం రిం మ రిం స || సా రిం స ని సా - - ||
జ - - - ల్లి తే - - - || చా - - - లు - - ||

ప ని స రిం గ రిం సా || సా రిం స ని ద పా ద ప ప ||
వె న క నీ - - - || వే - - - - - మ - న్నా ||

మ ప ని ద ద ప మ గ రీ || మ గ గ రి స రి మ ప నీ ||
వే - - - డు - క - లే || పో - - - - - - - - || ॥కూరిమి॥

అవతారిక :

ముఖము చంద్రబింబమును పోలిన పూవనియు, ఆ పూవునందు కన్నులనే తామరలు విరిసెనసియు, ఆతామరల నడుమ నాసిక చంపకపుష్పమై యున్నదనియు, ఆ పూవునకు దిగువ ముప్పదిరెండు మొగ్గలు వరుసగా అవతరించెననియు, నాయిక సౌందర్యమును మనోజ్ఞమైన ఉపమాలంకారముల అన్నమయ్యవారు యీ పదమునందు వర్ణించుచున్నారు.

కేదారగౌళ—ఝంపె

భామ శృంగారించు భావమే యందము
కాముని రతిసాటి కాంతలీలాగు ! ॥పల్లవి॥

పూవొకటి వికసించె పున్నమి చంద్రుని పలెనే
పూమీద మరిరెండు పూలుబూసె
రెండుపూవుల నడుమ పూసెనొకపువ్వు
పూవు కింద ముప్పదిరెండు మొగ్గలెత్తె ! ॥భామ॥

పక్షి యొక్కటి వాలె భద్రదేహమనగాను
పక్షిమీదను రెండు పక్షులాయెన్
రెండు పక్షుల నడుమనే వ్రాలెనొక పక్షి
పక్షితో జోడుగా పలికే నొకపక్షి ! ॥భామ॥

చిగురునే రెంటి చెందామరోయనగ
చిగురు మీదను రెండు చిగురులెత్తె
చిగురుబోణి యింట శ్రీ వేంకటేశుడు
చిగురు లోపలితేనె చెలగి చవిచూచె ! ॥భామ॥

ప. నీ స రీ | రి గ మ గ గా మ రి రీ ||
భా మ శ్యం | గా - - - రిం - - చు ||

రి మ ప ని ద ద ప | పా ద ప మ గ గ రి మ రి సా ||
భా - వ మే - - - | యం - - - - ద - ము - - ||

రి మ ప ప ని | స రిం మ గ గ రిం సా ||
కా - ము ని - | ర తి సా - - - టి ||

సా రిం స ని ద పా పా ద ప మ గ | రి మ రిం సా - || నీ స రీ
కాం - - - - త లీ - - - - | లా - - గు - || భా మ శ్యం

చ. - ప ప ప ప | మ ప ని ద ద ప మ గ గ రి ||
- పు వ్వో క టి | వి - క సిం - - - - చె - ||

రి రి మ గ గ రి సా | స స నిం స స స ||
పు న్న మి - - - చం | ద్రు ని - వ లె నె ||

- స స స నిం ధ నిం | ధ మ ఫా సా స ||
- పూ మి - - - ద | మ - రి రెం డు ||

రి మ ప స స స ని ద | చా ని వ పా - ||
పూ - - లు పూ - - - | నే - - - - ||

- రి మ ప ని | స రిం రిం రిం రిం || రిం ప మ గ గ రిం రిం మ తీ | సా - ని సా - ||
- రెం డు పూ - | వు ల న డు మ || పూ - - - నె - నో - క | పూ - - వు - ||

ప ని స రీ మ గ గ రీ | సా స ని రీ స ని ద ప ||
వూ - వు కిం ద - ము - | ప్ప ది - రెం - - - డు ||

ప ని సా సా రీ స ని ద పా | పా ద ప మ గ గ రి మ రి సా || స్రీ స రీ
పూ - - మొ - - - - గ్గ | లె - - - - - - త్తె - ను || భా మ శ్యం

అవతారిక :

ప్రథమ నాయిక ప్రౌఢ, చతుర. ఈమె తనతో కలసి యలసి సొలసిన నాయకుని వ్యంగముగా "నిన్నుచూచి నేను నవ్వినందుకు సంతసించవలదా ? మెరుగులు పోయిన నీమోవికి నేనువిడియ మిచ్చితే తప్పా ? అలసి చెమటలతోనున్న నీపై గంధపుపొడి చల్లితే ఆగందించవలదా? నీకన్నుల కంటిన కుంకుమలు పోవునట్లు పన్నీరు చిలికితే పాపమా? పిప్పియైన నిన్నుతిరిగి పురికొల్పితే సంతసించిపైకొంటివి. చప్పుడు సేయక యూరకున్నానుసుమా" అనితన యానందమును స్వామికి నివేదించుచున్నది.

కేదారగౌళ—త్రిపుట

మాఱు మోవిదేటికి మంకుదన మేటికి
జాఱువడ నే నవ్వితే సంతసించవలదా ? ॥పల్లవి॥

వడి నీకెమ్మోవి మీది వన్నెదీసినది చూచి
తొడరి వీడెమిచ్చితే దోసమాయిది
కడుచెమటల నీపై గందపొడి చల్లితేను
జడియక నీవిందుకు సంతసించవలదా ? ॥మాఱు॥

కులికి నీకన్నులపై కుంకుమ వన్నెలుచూచి
బలిమి బన్నీరిచ్చితే పాపమాయిది
కలసిన పేడి వేడి కాకలమే నటుచూచి
చలిగా నే విసరితే సంతసించ వలదా ? ॥మాఱు॥

పిప్పియైన నీమేని పెక్కులాగులటు చూచి
ముప్పిరి గళలంటితే మోసమాయిది
అప్పటి శ్రీ వేంకటేశ అలమితి విటునన్ను
చప్పుడు గాకియ్యకొంచే సంతసించవలదా ? ॥మాఱు॥

కృ : 18–48

ప. – – ప | సా – ని రి స ని ద || పా ని ద ద ప | మ గ గ రి సా ||
– – మా | ఱు – – మో – వి – || దే – – – – | టి – – – కి ||

– – ఫ ని | స రి మ గ గ రి సా || స ని రి స ని ధ | ధ ని ఫా ని ||
– – మం – | కు – – – త – – || న – – – – – | మే – – టి ||

సా ఫ ని | సా రి రి || రీ – మ గ స | రీ మా ||
కి జా – | ఱు వ డ || నే – – – – | న వ్వి ||

పా ప | సా సా రి స ని ద || ద మా పా – | ని సా ||
తే సం | త సిం – – – – || చ . వ – | ల దా || ॥మూఱు॥

చ. – – రి రి | రీ రీ || రి మ పా ద ప మ గ | గ మ రీ రి మ రీ ||
– – వ డి | వి కె || మ్మో – వి – – – – | మీ – – – – – ||

సా ఫ ని | సా రీ గ రి సా || సా రి స ని ధ ఫా | ని సా ||
ది వ – | న్నె దీ – – – || సి – – న – – | చూ చి ||

– – రి రి | రి మ గ గ స || రీ – | మా పా ||
– – తో డ | రి – – వీ డె || మి – | చ్చి తే ||

– – రి మ | ప స ని ద ద ని పా || పా ద ప మా | పా – – ||
– – దో – | స – – – మా – – || యి – – – | ది – – ||

– – ప ప | ని ద ద ప మ గ గ రి || గ సా | రి మ పా ||
– – క డు | చె – మ – ట – ల – || నీ – | వై – – ||

– – రి మ | ప స సా రి స ని ద || ద మా పా – | సా స ని సా ||
– – గం – | ద – వో – – – – || డి – చ – | ల్లి – – తే ||

సా ప ని | స రిం రీ || రిం ప మ గ మ రిం | రిం మ రీ సా ||
ను జ డి | య – క || నీ – మి – – – | దు – – కు ||

– – ని స రీ గ రిం | సా సా రిం స ని ద ||
– – సం – త – – | – సిం – – – – ||

మ ప దా ని ద పా | పా ద ప మ గ రి మ రి స ||
చ – వ – – – | ల – – – – దా – – – ||

రి మ పా
– – –

।।మాఱు।।

అవతారిక :

రామాయణ గాథలను అన్నమయ్యవారు కీర్తనలుగా రచించినట్లు వాడుక. ఇందు శ్రీరామ చంద్రుని రాక్షస సంహార సంరంభమును వర్ణించుచు, ఆ స్వామి పరాక్రమములను కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

శంకరాభరణము ప్రాచీన మేళము. సర్వగమక వరి కాదులతో నొప్పుచు అత్యంత మనోహరముగా నుండెడి రక్తి రాగములలోనిది నొకటి. ఈ రాగము సంపూర్ణ సంపూర్ణము. వెంకటమఖి సంప్రదాయమునను ఇదే విధముగా చెప్పియున్నారు. ఇప్పుడివి 29వ మేళకర్త ధీర శంకరాభరణముగా వాడుక.

శంకరాభరణం — ఆది

వినుడిదె రఘుపతి విజయములు
ఘనుడీ రాక్షస బాధలుడిగెను ! ॥పల్లవి॥

కులగిరులదరెను కుంభినివడకెను
ఇల రాముడు రథమెక్కినను
కలగె వారిధులు కంపించె జగములు
బలు విలునమ్మిలు వట్టినను ! ॥వినుడిదె॥

పిడుగులు దొరిగెను పెనుగాలి విసరె !
తొడిబడ బాణము దొడిగినను
ముడివడె దిక్కులు మొగ్గె దిగ్గజములు
యెడపక రావణునేసినను ॥వినుడిదె॥

చుక్కలు డుల్లెను క్రుక్కె భూతములు
తొక్కి యసురతల దుంచినను
గక్కన శ్రీ వేంకటగిరి నిలువగ
అక్కజమగు శుభమందరి కొదవె ! ॥వినుడిదె॥

ప. స ని స రి గ గ గ రి | గ మ ప మ | గా మ రి ||
వి ను డి దె ర ఘు ప తి | వి జ య ము | లు – – ||

గ మ ప మ గ రి స ని | స రి గ స | రి స స ని ||
ప ను ప డి రా – ఱు స | భా – ధ లు | తో ల గె ను || ॥వినుడిదె॥

చ. గ మ ప మ గ రి స ని | స రి గ స | రి రి రి రి ||
కు ల గి రు ల ద రె ను | కుం - భి ని | వ డ కె ను ||

గ మ పా ద ప ప మ | మ ప ద ని | సా – – ||
యి ల రా ముడు ర ధ | మె – క్కి న | ను – – ||

ప స ని సి రిం స ని స | రిం గ మ గ | రిం రిం స ని ||
క ల గె వా – రి ధు లు | కం – పిం చె | జ గ ము లు ||

ద ని స ని ద ద ప మ | ద ప ప మ | గ రి సా ||
బ లు వి లు న – మ్మ్రో లు | వ – – ట్టి | న పు డు || ॥వినుడిదె॥

అవతారిక :

వేద వేదాంతములను చదువుట, పురాణములను, వినుట పెద్దలను కొలుచుట, మొదలగునవి యెన్ని చేసినను పాపచింతలు, పాపకార్యములు, చీకటి బ్రతుకులు విడవాడని మనసుండినచో ఏమి ప్రయోజనము? తిరువేంకటనాథుని సేవించి తరించని బ్రతుకులకు పాపములే సంబళములని అయ్యవారు చెప్పుచున్నారు.

శంకరాభరణం—ఆది

పాపములే సంబళ మెపుడు - యీ
యావద బడి నే నలసేనా! ॥పల్లవి॥

ఎన్ని పురాణము లెటువలె విన్నా
మన్న మనువు దిమ్మరి తనమే
నన్ను నేనె కానగ లేనట నా
విన్న వినుకులకు వెఱచేనా! ॥పాపము॥

ఎందరు పెద్దలనెట్ల గొలిచినా
నిందల నామతి నిలిచీనా
కందువెఱిగి చీకటికి దొలగనట
అందపు బరమిక నందేనా! ॥పాపము॥

తిరువేంకట గిరి దేవుడె పరమని
దరగని తెలివిక దాగీనా
తిరముగ నిను జింతించిన చింతే
నిరతము ముక్తికి నిధిగాదా! ॥పాపము॥

ప. రి గ మ గ రి రి సా | ని స ధ ని | సా సా ||
పా - ప ము లే - సం | బ ళ మె పు | డు ..ూ ||

స ధ ని స స రి రి స ని | స రి గ స | స రి రి స ||
యా - - ప ద బ డి నే - | న ల సే - | నా - - - || ॥పాపము॥

చ. మ గ మ ప ద ప ప ప | ద ని స ని | ద ద ప ప ||
ఎ - న్ని పు రా - ణ ము | లె టు వ లె | వి - న్నా - ||

ద ని స ని ద ప ప మ | గ రి గ మ | పా - - ||
మ - న్న మ ను వు ది - | మ్మ రి త న | మే - - ||

స స ని స రి రి స ని | స రి గ మ | గ రి స ని ||
న - న్ను నే - నె కా - | న గ లే - | న ట నా - ||

ద ని స ని ద ప ప మ | గ రి స ని | సా - - ||
వి - న్న వి ను కు ల కు | వె ర చే - | నా - - || ॥పాపము॥

అవతారిక :

ఇందు నాయిక విరహోత్కంఠిత. ఈమె విరహావస్థలను చెలులు వేంకట నాథునితో విన్నవించుకొని అలుకలు వలదనియు యీతరుణిని కరుణించమనియు వేడుకొను చున్నారు.

శంకరాభరణం — ఝంపె

తరుణి నీ యలుక కెంతటిదింత యీ వేళా
గరుణించ గదర వేంకటశైల నాథా ! ॥పల్లవి॥

ఒక మారు సంసార మెల్లంబొమ్మని తలంచు
నొక మారు విధిసేత లూహించి పొగడు
నొక మారు తనుం జూచి వూరకె తలవూచు
నొక మారు హర్షమున బొందిమై మఱచు! ॥తరుణి॥

నిన్నుంజూచి యొకమారు నిలువెల్లంబులకించు
తన్నుం జూచి యొకమారు తలపోసినగును
కన్ను తెరచి నినుం జూచి కడు సిగ్గువడి నిలిచి
యిన్నియునుం దలపోసి యింతలో మఱచు ! ॥తరుణి॥

వదలైన మొలనూలు గదియించు నొకమారు
చెదరిన కురులెల్లం బెరుగునొక మారు
అద నెరింగి తిరు వేంకటాధీశ పొందితివి
చతురుండవు నినుబాయం జాలదొకమారు ! ॥తరుణి॥

కృం : 3—455

ప. - స రి గ మ ప మ గ | రి రి స సా ||
- త రు ణి నీ ఁ - - - | య లు క కొ ||

స ని గ రి సా ని | స ధ నీ సా స ||
త - టి - దిం త | యీ - - వే ళ ||

- స ప ప ప మ గ మ రి | గ మ ప ప ద నీ ||
- క రు ణిం - - - చ - | గ ద ర వేం - - ||

స ని ద ప మ | గ రి సా - ||
క ట శై - ల | నా - థా - ||

॥తరుణీ॥

చ. - స ని ద ప మ | గా మ ప మ గ మ రి రీ ||
- వ ద శై - న | మొ ల - నూ - - - లు ||

- మ గ సా స ని | స రి గ స రీ రి ||
- గ తి యిం చు - | నో - క - మా రు ||

- మ గ మ పా | పా స ని ద ప ప ||
- చె ద రి న | కు రు - లె - ల్లి ||

మ ద ప మ గ ప మ గ గ రి | స రి గ మ పా - ||
చె - రు - గు - నో - క - | మా - - - రు - ||

- స ని స రీ రీ | రీ స రీ రీ గ ||
- అ ధ నై రి గి | తి ద్రు వేం - క ||

స మ గ రి గ రి స | స ని సా ద ని స ||
టా - - ధీ - - శు | పాం - - ది తి వి ||

- స స స స స ని | ద రి స ని ద ప మ ||
- చ తు రు డ వు - | ని - ను - ఖా - య ||

గ మ పా ద ని ద ప మ గ | రి మ గ రి సా - ||
జా - - ల - దొ - క - | మా - - - రు - ||

॥తరుణి॥

అవతారిక :

ఇందు విరహోత్కర్ణయగు నాయిక విరహ వేదనను గమనించి చెలిక తెలు ఒకరితో నొకరు చెప్పుకొనుచున్నారు. "నాయకుని పిలుచుకొని రండమ్మా!.. ఈమెకు వెన్నెల పోగుల కాకలు ఎక్కువై చెమటలచే ఒడలు తడిసి యున్నది. పూపాన్పుపై తొల్లిటి పనులను తలచి తలచి కాకలకులోనై పొరలుచున్నది. ఈమె విరహమును శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించ గదరమ్మా! అతడు వచ్చి చలువలు చల్లగలడు." అని యనుకొనుచున్నారు.

శంకరాభరణం — ఆది

పిలువా గదరే ప్రియునిని
చలువా లాతడు చల్లీ గానీ! ॥పల్లవి॥

తలపా రాదింతి తమకము రేగి
చెలపా చెమటాయ చెక్కులను
పొలపా వెన్నెల పోగులకు మతి
గొలుపా దీకె కెక్కుడు విరహమునా ॥పిలువా॥

కెరలి మును మరిగిన పొందూ, లోలో
మరలీ కాకలై మనసుననూ
పొరలీ బూబానుపున నీపెకు, వాడు
దొరలీ దియ్యరె తొలు విరులెల్లా ॥పిలువా॥

అలసె మోహపు టాసల, కడు
బలిసె జన్నులు పైపైనే
కలసె శ్రీ వేంకట పతి మారు
మలసే విదివో మరు బలములకూ! ॥పిలువా॥

కృం : 24–167

ప. రి రిగా రి గ మా | గ గ గ రి | సా - - ||
పిలు వా గద రే | ప్రియు ని - | నీ - - ||

ని స రీ రి రి రి స | స రి గ మ | గా గా ||
చలు వా లా తడు - | చ - ల్లీ - | గా నీ || ॥పిలువా॥

చ. ప ప పా ప మ గా రి | స ని స రి | గ మ పా ||
త ల పా ర - దిం తి | త మ క ము | రే - గీ ||

మ ప ద ని సా స ని ద ప | పా ప మ గా మ రి | గ మ పా ||
చె ల పా - చె మ - టా - | య - - చె - - | క్కు లు ను ||

స ని స రి రి స స ని | స రి గ మ | గ రి స స ||
పొ ల పా - వె - న్నె ల | పో - - గు | ల కు మ తి ||

ప ప సా స ని ద ప పా | ప మ గ రి | స ని సా ||
గో లు పా దీ - - కె కె | క్కు డు వి ర | వా ము న || ॥పిలువా॥

అవతారిక :

ఇది నాయిక కోపోద్దీపిత. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని చిలిపి చేతలను చెప్పుచు మందలించుచున్నది. "దొరవగు నీతో సంగతి యెంతదొరికితే అంతే చాలును లేవయ్యా. తెరలోనుండి ఏల నయగారముల నొలుకబోయుచున్నావు? నిజమగు తమి నాపై కలిగిన తెరదీసుకు రావయ్యా! నీవు వేరొకతెతో నుండి నన్ను రమ్మనుట చెల్లునా?" యని ఆతని పనులను మొగమాటమిలేకుండ చెప్పుచున్నది.

శంకరాభరణం — రూపకం

దొరతో సంగాతము దొరికిన పాటే చాలు
వొరసి మీరగ బోతే నొక్కరీతి నుండునా! ॥పల్లవి॥

యేకతాన లోన నుండి యేలనన్ను బిలిచేవు
వాకిటికి రావయ్యా వలసితేను
చేకొని యొకతె యుంటె సిగ్గువడి వెళ్ళి వచ్చి
కూకలు వత్తులుగాను కూళదాననా! ॥దొరతో॥

మరగించి మరగున మాట లేలాడించేవు
తెరదియ్యవయ్య అంత తీట గలితె
వరుసకు వచ్చి నాపై వాడు నాతో బెట్టుకొంటె
విరసమై యూరకుండ వెట్టిదాననా? ॥దొరతో॥

పట్టె మంచముపై నుండి పైగాలు చాచనేల
యిట్టె పుర మెక్కవయ్య యింత గలిగె
జట్టిగా శ్రీ వేంకటేశ సరినొకతె గూచుంటె
వట్టి యితవు సేసుకో వానిలేని ధాననా! ॥దొరతో॥

కృం : 17–189

ప. - స పా ప మ గ మా ।। పా మ ప ధా ప ప ।।
- దొ ర తో - - - ।। సం గా - - త ము ।।

- ప ద ని సా - స ద నీ ।। పా - మ ద ప మ గ ప మ గ రి ।।
- దొ రి న - - పా - - ।। చే - - చా - - - లు - ను - ।।

స స రీ గ మా గ రి గా ।। సా స ధ నీ సా ।।
- వొ ర సి మీ ర - గ ।। బో - - - తే ।।

పా గ రీ సా - ని ద ప మ గ ।। మ ప ద ని సా - ని ద ప మ గ ।।
నో క్క - రి - - తి - - - ।। నుం - - - - - డు నా - - - ।।దొరతో।।

చ. - ప ప పా ప ।। ప ద ని ప ద ప మ ।।
- ఏ క తా న ।। లో - - న నుం - డి ।।

- గా మ ప గ మ రి గ ।। స రి గ మ పా ।।
- యే ల - న - - న్ను ।। బి లి చే - వు ।।

- మ పా ద నీ సా ।। గ మ ద ప గ రి సా ।।
- వా - కి టి కి ।। రా - వ - - - య్య ।।

ని రి స ని స స ధ నీ ।। సా - - - - ।।
వ - ల - సి తే - - ।। ను - - - - ।।

ప ప ప ప మ గ మ రి ।। మ గ మ పా ప ।।
చే ళ్లో ని - - - - ।। యొ క తె య్యం చె ।।

మ పదనిద ।। పదనిసా సే ।।
సిగ్గువడి - ।। వె - ళ్లి వచ్చి ।।

- గ గగరిపమగరి ।। స స సధనిసా ।।
- కూకులు - - - వ - ।। త్తులుగా - - ను ।।

సరిగమగరిసనిదప ।। మపదనిసా - నిదపమగ ।।
కూ - - - - - - - - ళ ।। చా - - - - - నా - - - ।। ॥దొరతో॥

అవతారిక :

లోకులు కాకులవంటివారు. ఏమనుకొందురు? వీరి నోళ్ళు మూయించుటకు ఎవరి వశము? చెరువు మూయుటకు మూకుడున్నదా? నీవు దానవసతుల మానములను కొల్ల గొట్టి వారి పతులను సంహరించుటకు కల్లలాడి యుందువు. కాని మాతో నసత్యములు పలుకుటకు మేమంత వారమా?" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని చేష్టలను వక్కాణించుచు నాయిక చెప్పుచున్నది.

శంకరాభరణం — త్రిపుట

ఏమైనా నాడేవారి నేమందును
మోము చూచితే చెరువునుయ్య మూకుడున్నదా? ॥పల్లవి॥

అడియాలముగ నీవు ఆడేవి సత్యాలేకాక
కడు మావంటి వారితో గల్ల లాడేవా
జడిసి తొల్లి అసురసతులతో నేమో కాక
తడవితే నేటి వేళ తప్పు నీయందున్నదా? ॥ఏమైనా॥

చిమ్మిరేగ నీ విన్నిటా జేసేవి పుణ్యాలేకాక
పమ్మి నీ వొళ్ళ నెంచితే పాపమున్నదా
కుమ్మరించి యీ సుద్దులు గొల్లతలందేమో కాక
నెమ్మది నీ పొద్దుకు నింద నీయందున్నదా? ॥ఏమైనా॥

దగ్గరితే నీ వల్లను దయ దాక్షిణ్యాలేకాక
కగ్గిన నిష్ఠూర మించుకంత గలదా
వెగ్గళించి నన్నును శ్రీ వేంకటేశ కూడితివి
వొగ్గి నిన్ను దూరబోతే వొచ్చము నీకున్నదా? ॥ఏమైనా॥

శృం: 14—67

ప. - - స । సనిదనిపా ।। పపా - మ । దపమగమా ।।
- - ఏ । మై - - - న ।। నాడే - - । వా - - - రి ।।

పాగమ । పాపదనీ ।। సా - । సనిదపమగమప ।।
నే - - । మందు - ను ।। - - । - - - - - - - - ।।

దనిసానిస । రీ రిస ।। సగరిగా - । మగగరిసా ।।
- - - మో - । ముచూ - ।। చి - - తే - । చె - రు - వు ।।

- - స । సనిదనిపా ।। పమదపామ । గామరిగమ ।।
- - ము । య్యి - - - మూ ।। కు - - - - । డు - - న్న - ।।

పదనిస । సనిదనిపా ।।
దా - - ఏ । మై - - - న ।।

చ. - - పప । పాపా ।। పమదపామ । గామరిగస ।।
- - అ డి । యా ల ।। ము - - గ - । నీ - - వు - ।।

రిమగ । సాసా ।। సరిసా - ధ । నిఫఫధనీ ।।
- అ - । డే వి ।। స - త్యా - - । మే - గా - - ।।

సాసని । సారీ ।। గా - సా - । రీ గా ।।
క కడు । మావం ।। టి - వా - । రి తో ।।

- - గమ । పాదసదప ।। దపమగమా । పా - - ।।
- - క - । ల్ల - - లా - ।। డే - - - - । వా - - ।।

- - పప । పపమగమా ।। పా - । మపదని ।।
- - జడి । సి - - - తో ।। ల్లి - । అ - సు - ।।

సా ని స । రీ రిం స ।। ని రిం స ని సా । స ద ని సా ।।
ర స తు । ల తో - ।। నే – మో - - । కా - - క ।।

– – ని స । రి గ మ ప గ రిం సా ।। ని రిం స ని స ద । ని ప ద ని సా ।।
– – త డ । వి – – – తే – – ।। నే - టి – – – । వే - - - ళ ।।

– – గ మ । ప ద ద మ ।। పా మ ద పా । ప ప మ గ మా ।।
– – త – । ప్పు - నీ – ।। య – – – । దు - - – – ।।

ప ద ని స । స ని ద ని పా ।।
న్న - దా ఏ । మై - – – న ।।

అవతారిక :

నాయిక ముగ్ధ, విరహోత్కంఠిత. ఆమె సౌందర్యమును వర్ణించుచు ఆమె మోము వాడుటకు, పలుకు సన్నగిలుటకు, ఊర్పులు వేడియగుటకు, కురులు చెదరుటకు, మోవినలగుటకు కారణములు విరహమతో వ్యధ నొందుచుండుటయే గాని మన్మథుని సంపదలగు చంద్రుడు, కోవెల, గంధపుగాలి, తుమ్మెదలగుంపు, లేజిగురులు వంటి వానికి తీసిపోవునవి కావని, వేంకట నాథునికి చెలులు విన్నవించుచున్నారని అయ్యవారు చెప్పుచున్నారు.

శంకరాభరణం—ఝంపె

అతను సంపద కంటె నసదా చెలిరూపు
మతి చింత చేత వేమరు నలగె గాక ! ॥పల్లవి॥

తగు బందురుని నణచ దగదా చెలి మోము
వగలచే నొకయింత వాడెగాక
పగటు గోవెల మించి పాఱదా సతి పలుకు
జగడమున బతి బాసి సన్నగిలె గాక ! ॥అతను॥

కదలు గంధపు గాలి గా (వ) దా చెలియూర్పు
కదిమేటి మదనాగ్ని గ్రాగె గాక
కొదమ తుమ్మెద గమికి గొఱతా చెలి తురుము
చెదరి మరు బాణముల చేజాఱె గాక ! ॥అతను॥

లీల బన్నిటికిని లేతా చెలి చెమట
లోలి బూబానుపున నడికె గాక
యేల చిగురున కంటె నెరవా చెలి మోవి
గేళి వేంకట విభుడు గీలించెగాక ! ॥అతను॥

ప. స రి గ మ గ | గ రి సా ని̇ || స̄ ధ̄ ని̇̄ సా - | ప మ గ రి స̄ ని̇̄ ||
1. అ త ను సం - | ప ద కం బె || న - స దా - | చె లి రూ పు - ||

2. స రి గ మ గ | గ రి సా ని̇ || స̄ ధ̄ ని̇̄ సా - | ద̄ ప̄ మ̄ గ̄ ప మ గ రి స ని̇ ||
అ త ను సం - | ప ద కం బె || న - స దా - | చె - లి - రూ - - - పు - ||

3. స రి గ మ̄ ద̄ ప̄ మ̄ | గ̄ ప̄ మ̄ గ̄ రి̄ మ̄ గ̄ రి̄ స̄ ||
అ త ను సం - - - | ప - ద - కం - - - బె ||

స̄ ధ̄ ని̇̄ సా - | స̄ ని̇̄ ద̄ ప̄ ప మ గ రి స̄ ని̇̄ ||
న - స దా - | చె - లి - రూ - - - పు - ||

4. స రి గ మ̄ ప̄ ద̄ ని̇̄ | స̄ రి̄ స̄ ని̇̄ ద̄ ప̄ మ̄ గ̄ మ̄ రి̄ ||
అ త ను సం - - - | ప - ద - కం - - - బె - ||

స̄ ధ̄ ని̇̄ స రి గ మ̄ ప̄ | స̄ ని̇̄ ద̄ ప̄ ప̄ మ̄ గ̄ రి̄ స̄ ని̇̄ ||
న - స దా - - - - | చె - లి - రూ - - - పు - ||

స ప̄ ప̄ ప̄ మ̄ గ̄ మా̄ | ప̄ ప̄ ద̄ ని̇̄ స ని ||
మ తి చిం - - - త | చే - - త బే - ||

స̄ గ̄ రి̄ స̄ ని̇̄ ద̄ ప̄ | రి̄ స̄ ని̇̄ ద̄ ప̄ మ̄ గ̄ రి̄ స̄ ని̇̄ ||
మ రు - స - ల గె | గా - - - క - - - - - || ॥అతను॥

చ. - ప ద పా | ప̄ మ̄ గ̄ మ̄ రి̄ మ̄ గ̄ రి̄ గా ||
- లీ ల ప | ల్లి - - - టి - కి - ని ||

మ ద పా - | మ̄ గ̄ మ̄ ప̄ ద̄ మ̄ రి̄ స̄ ||
లే - శా - | చె - లి - చె - మ ట ||

- స స సా | స ధ ని స రి స || స రి గ మ ద ప మ | పా - - - ||
- లో లి బూ | పా - - ను పు స || సు డి కె గా - - - | కా - - - ||

- సం స స ద ని | సం స ని ద ప మ || గ మ ప ద ప | ప ద ని సా స ||
- యే ల చి - గు | రు న - కం - బె || నె ర వా - - | చె - లి మో ని ||

స గ రీ రిం మ గ రి | సా స ని స ద ని స ||
గే - లి వేం - - - | క ట - వి - భు డు ||

స రిం స ని ద ప ప మ | ద ప మ గ ప మ గ రి స ని ||
గీ - - - లి - చె - | గా - - - క - - - - - || ॥అతను॥

అవతారిక :

ఇందు విరహోత్కర్ణయగు నాయిక అవస్థలను చెలులు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో విన్నవించుచున్నారు. "ఆమెకు సందేశమేదైనా చెప్పెదవా! ఆమె పంపిన పూలబంతి సువాసనల నాఘ్రాణించి ఆనందించితివా! ఆమె పెట్టిన సేసలకు నీకు పులకలు నిండినవా! ఈమె అలమేలుమంగయై నీ చెంతనుండగా నీవు అప్పటి చేతలను చూపులను తలచుకొనుచుంటివా, చెప్పవయ్యా!" అని అడుగుచున్నారు.

రాగ లక్షణము :

కురంజి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. ఇది ధైవతాంత్యములగు రాగముల యందలిది. ఇందు 'ని స రి గ మ ప', ద ప మ గ రి స ని అనునవి ఆరోహణావరోహణములుగా చెప్పబడియున్నను క్రింది పంచమమును 'స ని నీ ఫ' అని పట్టుట వాడుక యందు కలదు. దీనిని నవరోజు రాగముతో పేరుపరచుట లక్ష్యజ్ఞానము గల వారి నుండి తెలుసుకొనవలసి యుండును. ఇది యిప్పటి వాడుక ప్రకారము 23వ మేళమగు, శుకరాభరణ జన్యము. ప్రయోగములు, స్వర సందర్భములు, గమక విశేషాదులు మాత్రమే రాగములను గుర్తించుటకు ఆధారముగా నుండెడి రోజులలో జనించిన కొన్ని రక్తిరాగములకు ఆధారములు అందలి ప్రాచీనుల రచనలు మాత్రమే!

కురంజి — త్రిపుట

అంగన నిన్నడిగి రమ్మనె నీ మాట
సంగతిగ మరుమాట సరి నాన తీవయ్యా! ॥పల్లవి॥

చెలులచే నింతి నీకు చెప్పిపంపిన మాటలు
తలచుకొన్నాడవా దయతో నీవు
తొలుత గాను కంపిన దొడ్డపూవుల బంతి
లలిమించిన పరిమళము గొంటివా! ॥అంగన॥

చాయల నాసతో నాపె సారె జూచిన చూపులు
ఆయములు గరచెనా అంటుకొనెనా
చేయెత్తి సిగ్గుతోడ చేరి మొక్కిన మొక్కులు
ఆయనా నీకు కలవు అందరిలోనా! ॥అంగన॥

బెరసి తెరమాటున బెట్టిన నీపై సేసలు
శిరసుపై నిండెనా చిందెనా నీపై
అరుదై శ్రీ వేంకటేశ అలమేలుమంగ యీకె
గరిమ నిన్ను గూడి గద్దెపై గూచున్నది! ॥అంగన॥

కృం : 18–461

ప. - - ని | సా సా || సరిగాస | రి రి గా ||
- - అం | గ స || ని - - - | న్న డి గి ||

మ పా - గ | మ గ గ రి || రిమ రి స | సా సా ||
ర మ్మ - - | - - నె - || నీ - - - | మా ట ||

- - ని | స స సా || సనిని ఫ | ఫా స ని సా ||
- - సం | గ తి గా || మ - రు - | మా - - ట ||

- - సరి | గ స రీ || పమ గా | మగరి సా ||
- - స రి | నా - న || తీ - - | వ - - య్యా || ॥అంగన॥

చ. - - మగ | సా స స || సా - | సనిని ని ఫ ||
- - బె ర | సి తె ర || మా - | టు - - న - ||

ఫా ఫ | స ని సా || సరిగస | రి స స స ||
- బె | ట్టి న నీ || పై - - - | నే - స లు ||

సా పరి | గ స తీ || గా - | మ గ గ రి ||
- శి ర | సు - పై || నిం - | డె - నా - ||

రి గ | మ ప పపమగ || గరిరిమరీ | సా - - ||
- చిం | డె - నా - - - || నీ - - - - | పై - - ||

- - సప | పపమగ గాపమగరి || మగామా - | పా పా ||
- - అరు | ధై - - - ీ - - - - || వేం - క - | టే శ ||

- - మ గ | మా ప ద పా ప ప మ గ || రి గా మా గ | రి రి ||
- - అ ల | మే - - - లు - - - || మం - గ - | యీ కె ||

రి మ గ | మ ద పా || ప ప మ గా - | గా మ రి రి ||
- గ రి | మ - ని || న్ను - - - - | గూ - - డి ||

- - స ని | సా స రి గ మ || పా - | గ రి స ని || సా ని | సా సా ||
- - గ - | ద్దె పై - - - || గూ - | చు - న్న - || ది అం | గ న ||

అవతారిక :

ఇందు కోపోత్కంఠితయగు నాయికను చెలులు మందలించుచున్నారు. "అతని తప్పేమియులేదు. అతడు కొలువుండి యుండుట నేరమా ? నీతో చనవున నుండి సరసమాడుట నేరమా ? వాకిలి తెరిచి అతనిని పిలిచి ఆదరించరాదా !" అని దగ్గరి వారగు చెలులు తరచి తరచి నాయికకు చెప్పుచున్నారు.

కురంజి — రూపకం

దండనున్న చెలుల మిందరము సాక్షి
నిండు దొర యీతనికి నేరమేమి లేదు ! ॥పల్లవి॥

వట్టి చలములుమాని వాకిలి దెరవరాదా
యిట్టె విభుడు వచ్చి యీడనున్నాడు
వొట్టినట్టు కొలువై వుండిన దొక్కటేకాని
నెట్టన నితని వల్ల నేరమేమీ లేదు ! ॥దండ॥

దిచ్చరి కోపము మాని తెర దియ్యరాదా
చొచ్చి వచ్చి రమణుడు చూచీ నిదే
అచ్చముగ సరసము లాడిన దొక్కటే కాని
నిచ్చలు నితని వల్ల నేరమేమీ లేదు ! ॥దండ॥

పంతపు వేసాలు మాని పయ్యె దెడలించరాదా
చెంత శ్రీ వేంకటేశుడు చేయిచాచిని
యింతలోన నిన్నుగూడె నిదియొక్కటే గాని
నింతము సేసలితని నేరమేమీ లేదు ! ॥దండ॥

ప. రిమగసా స || - నిసరిసానిస || - ఫసనిసారి || గసరీ - - ||
దం - డను న్న || - చెలు లమిం - || - దరముసా - || ఱీ - - - - ||

- సరిగమా || పా పపమగమా ||
- నిం డుదొ ర || యీ త - ని - కి ||

- రిమగసా స || సనినీ సా పమగరి || స రి మ గ సా స ||
- నే - ర మే మి || లే - - దు - - - - || - దం - డ ను న్న ||

చ. - స స స స స || నిసగరి రి ససా సనినీ ||
- వ ట్టి చ ల ము || లు - - - మా - - ని - - ||

- ఫససా నిసస || రిరిగససా || - ని సారిరి || గసరీ గా ||
- వా - కి లి - లె || ర వ రా - దా || - యి ట్టె వి భు || డు - వ చ్చి ||

- గ మా పా || గ మరీ సా - - ||
- యీ డ ను || న్నా - - డు - - ||

- ప పా పమగా || గ మరీ మ గ మా ||
- వొ ట్టి న - - || ట్టు - - కొ లు వై ||

- ప ప ప పమ గా || మ ద పమగరి ||
- వుం డి న దొ - క్క || టే కా - ని - ||

- మ గ మ గ మ || పా - మ గా - రి రీ ||
- నె ట్ట న ని త || ని - - వ - - ల్ల ||

- ఫస నిసరిగస || రీసా - - || - రి మగసా స ||
- నే - ర మే - - మి || లే దు - - || - దం - డను న్న ||



అవతారిక :

ముందు బాలకృష్ణుని చేతలను తల్లి యశోదమ్మకు చెప్పుచు, తమలో తాము ఆనందిం చుచు గోపికలు గానము చేయుచున్నట్లు అయ్యవారు చెప్పుచున్నారు.

ఇందు ఉద్దగిరి యను క్షేత్రమును పేర్కొన్నారేమోనని తోచుచున్నది. బిళ్ళ గోళ్ళు, సముద్ర బిళ్ళలు, పుట్టచెండులు, సిరిసింగన వత్తి, అను ఆటల పేర్లను చెప్పియున్నారు. వీటిలో ఏవైన ఆటలిప్పుడు మనబాలురు ఆడుచున్నారో యేమో !

రాగ లక్షణం :

ఒకప్పుడు యీ దేవక్రియ రాగము మంచి ప్రచారమున యుండి యుండవచ్చును. ఇది ప్రాచీన రాగము. దీనికే తరువాతి కాలమున 'శుద్ధ సావేరి' యను పేరువచ్చినట్లు తోచు చున్నది. దీక్షితులవారి సంప్రదాయమున ఇంకను దీనిని 'దేవక్రియ' యనియే చెప్పియున్నారు.

స రి మ ప ద స ఆరోహణము
స ద ప మ రి స అవరోహణము

ఇది యే పేరుతో పిలువ బడినను 29వ మేళమగు శంకరాభరణ జన్యముగానే వాడుక యందున్నది.

దేవక్రియ—తిశ్రఏక

విచ్చన విడినె యాడీ వీడె కృష్ణుడు
వొచ్చము లేనివాడు వుద్దగిరి కృష్ణుడు ! ॥పల్లవి॥

గల్లు గల్లు మనగాను గజ్జెలు నందెల తోడ
బిల్లగొట్లాడీని పిన్న కృష్ణుడు
కెల్లురేగి వీధులను గేరి పుట్ట చెండులాడీ
బల్లిదుడు గదవమ్మ బాలకృష్ణుడు ! ॥విచ్చన॥

తమితోడ గోపాలులు తాను గూడి ముంగిటను
సముద బిల్ల లాడీ సాధుకృష్ణుడు
చెమటలుగార సిరిసింగన వత్తియాడీ
గుమితాన వీడెయమ్మా గోపాలకృష్ణుడు ॥విచ్చన॥

వుదుటున ఁరి సారి వుద్ద గచ్చకాయలాడీ
ముదము దొలకగాను ముద్దు కృష్ణుడు
అదివో (శ్రీ) వేంకటేశుడాట లెల్లా దానెయాడీ
పదివేలు చందాల (శ్రీ)పతియైన కృష్ణుడు ॥విచ్చన॥

అ : 10–172

ప. దా సా రీ స దా | ప మ ప పా పా || మ ద ప మ రి స | రి మ పా - - ||
వి చ్చ - - న | వి డి నెయా డీ || వీ - డె - కృ - | ష్ణ - డు - - ||

మా ప ద పా | వా ద ప మ రీ స || స ధ స రి మా | పా ద పా - ||
వొ చ్చ - ము | లే - - ని వా డు || వు - ద్ద గి రి | కృష్ణు డు - || విచ్చన ||

చ. దా ద దా ద | పా ద ప మా మ || రి మ రి స నీ | మ మ పా పా ||
గ ల్లు గ ల్లు | మ న - గా నె || గ - జ్జెలు అం | దె ల తో డ ||

దా ప పా ద | మా ప రీ మ || స ధ స మ రి మ | పా - - - - ||
బి ల్ల గో - | ట్లా - డీ ని || పి - న్న కృ - ష్ణు | డు - - - - ||

ప మ ప స ద స | రీ మ స రీ || రీ మ సా రీ | దా స పా ద ||
పె - ల్లు రే - గి | వీ ధు ల ను || గే రి పు ట్ట | చె డు లా డీ ||

ప మ ప ద సా రీ స | ద ప ద రీ సా || స ద స మ రి మ | పా - - - - ||
బ ల్లి దు డు - - - | గ ద వ - మ్మా || ఁా - ల కృ - ష్ణు | డు - - - - ||
||విచ్చన||

అవతారిక :

ఇది 'మానవులు చేయు సర్వ కర్మములును పరమాత్ముడగు (శ్రీ) వేంకటేశ్వరుని లీలలే. దానములు, తపములు, మోసములు, జ్ఞానములు, జపములు వ్రతములు, వేదాధ్యయనములు, ఉపవాసాది దినములు దుటయు, తీర్థయాత్రలు చేయుటలు, ఘనమగు పుణ్యములు చేయుటయు, చదువులు చదువుటయు, యోగాభ్యాసాదులను జేయు ఫలము యివన్నియు మానవులకు భగవంతుడగు (శ్రీ) వేంకటేశ్వరుని కృపాకటాక్షమే. ఇవి యన్నియు నిజమునకు ఆతనికే చెందుచున్నవి' అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

బంగాళ ప్రాచీన రాగము. ఇందు అన్నమయ్యవారి రచనలు అక్కడక్కడ ఉన్నను, వారి తరువాతి వాగ్గేయ క్షేత్రజ్ఞులు, రామదాసు, నారాయణ తీర్థులు, మొదలైన వారి రచనలు దొరకుటలేదు. ఇటీవలి వాగ్గేయ త్యాగరాజస్వామివారి రచనలు ఒకటిరెండు యిప్పుడు వాడుక యందున్నవి. రాగస్వరూపమును ఈ రచనల వలననే తెలుసుకొనుటకు వీలున్నది. ఇది యిప్పుడు 29వ మేళమగు శంకరాభరణ జన్యముగా వాడుచున్నారు.

స రి గ మ ప ద ప స : ఆరోహణము.

స ని ప మ గ మ రి స : అవరోహణము.

'ప ద ప ని స' అను ప్రయోగమును కనబడుచున్నది. దీనిని ఇప్పుడు వాడుక యందు వినబడుచున్న పూర్ణచంద్రిక, జనరంజని మొదలగు రాగముల నుండి వేరుచేసి అభ్యసించుట కొంత కష్ట సాధ్యమే.

బంగాళ–త్రిపుట

భావించి తెలుసు కొంటే భాగ్యఫలము
ఆవలీవలి ఫలము లంగజ జనకుడె ॥పల్లవి॥

జ్ఞానములలో ఫలము, తపములలో ఫలము
మోసములలో ఫలము ముకుందుడె
జ్ఞానములలో ఫలము జపములలో ఫలము
నానా ఫలములును నారాయణుడె ॥భావించి॥

వినుతులలో ఫలము వేదములలో ఫలము
మనసులోని ఫలము మాధవుడె
దినములలో ఫలము తీర్థయాత్రల ఫలము
ఘన పుణ్యముల ఫలము కరుణాకరుడె ॥భావించి॥

సతత యోగఫలము చదువులలో ఫలము
అతిశయోన్నత ఫలము యచ్యుతుడె
యతులలోని ఫలము జితకామిత ఫలము
ఖ్యాతి మోక్షము ఫలము శ్రీవేంకటేశుడె ॥భావించి॥

అ: 10–291

ప. సా రి | గా మా || ప ప మ | రీ సా ||
భా - | విం చి || తె లు సు | కొం చే ||

స ని ఫ | ని స రీ || గ మ ప మ రీ | సా - - ||
భా - గ్య | ఫ లము || - - - - - | - - ||

పా ప | ప మ గ మ రి స || రి గ మ | పా ద ప ||
ఆ వ | లీ - - - వ లి || ఫ లము | లం గ జ ||

ప స ని | సా - - || స ని ప మ గ మ | రీ సా ||
జ న కు | డే - - || - - - - - - - | - - || ||భావించి||

చ. స రి గ | మ ప పా || ప మ గ మ | రీ - - ||
చా - న | ము ల లో || ఫ - ల - | ము - - ||

స ని ఫ | ని స రీ || గ మ ప మ గ మ | రీ సా ||
త పము | ల - లో || ఫ ల - - - | ము - ||

పా ప | ప మ ప మ రీ || స రి గ మ ప ద | పా - - ||
మో స | ము - ల - లో || ఫ - ల - - - | ము - - ||

ప స ని | ప మ రీ || గ మ ప మ గ మ | రీ సా ||
ము కుం - | దు - డే || - - - - - - | - - ||

గ మ ప | ద ప పా || ప స ని | సా - - ||
జ్ఞా - న | ము లలో || ఫ ల - | ము - - ||

స రీ గ | గ మ రీ || స ని పా | సా - - ||
జ ప ము | ల - లో || ఫ - ల | ము - - ||

పా - | సా స ని || ప స ని | పా - - ||
నా - | నా ఫ ల || ము లు - | ను - - ||

స ని ప మ గ మ | రీ రి || గ మ పా - ద | ప మ రీ సా ||
నా - రా - - - | య ణు || డే - - - - | - - - - || ||భావించి||

అవతారిక :

ఱందు కోరికలను పూర్తిగా అనుభవించి విడిచెదమనుకొను వారిని మనసునందుంచుకొని అట్టివారికి తృప్తి యెట్లు కలుగును, వారెట్లు మృగతృష్ణలను విడువగలరని అన్నమయ్య వారు చెప్పుచున్నారు. కోరికలు తీరని దాహము వంటివని వారి భావము.

రాగ లక్షణం :

ప్రాచీనములగు రాగములకు ఆరోహణావరోహణ క్రమము అంత నిష్కర్షగా కనబడదు. అట్టి రాగములలో శుద్ధవసంత మొకటి. దీనిని యిప్పటి వాడుక యందు గల మేళకర్తలలో 29వ దగు శంకరాభరణ జన్యముగా చెప్పియున్నారు. కాని శంకరాభరణము నుండి దీనిని వేరు చేయుట కొంచెము కష్టసాధ్యమే. ఇతరుల రచనలు యీ రాగమునందు కానవచ్చుటలేదు. బహుశ; శంకరాభరణము నుండి దీనిని విడదీయుట నావశ్యము, అసాధ్యము అని ఇతర వాగ్గేయకారులు తలచి యుండవచ్చునని తోచుచున్నది. వక్రములగు కొన్ని దాటు స్వరప్రయోగములను గమనించి రాగభావమును పోషించు కొనవలెను.

ఆరోహణ : స రి గ మ ప ద ని స.

అవరోహణ : స ని ద మ ప మ గ రి స.

శుద్ధవసంతం – ఝంపె

కడలుడిపి నీ రాడగా దలంచు వారలకు
కడలేని మనసు నకు గడమ యొక్కడిది ॥పల్లవి॥

దాహమణగిన వెనక తత్వ మెరిగెదనన్న
దాహమేలణంగు తాతత్వమే మెఱుంగు
దేహంబుగలయన్ని దినములకు బదార్థ
మోహమేలుడుగు దాముదమేల కలుగు ॥కడలు॥

ముందరెరిగిన వెనుక మొదలు మరచెదనన్న
ముందరే మెరుంగు దా మొదలేల మఅచు
అందముగ దిరు వేంకటాద్రీశు మన్ననల
కందు వెరిగిన మేలు కలనైన లేదు ॥కడలు॥

ఆ: 2–215

ప. ప ప | ద ద మ || ప ప | ద ద మ || పా | ద ద మ || గా | రి రి స ||
క డ | లు డి పి || నీ - | రా - డ || గా | ద ల చు || వా | ర ల కు ||

ని ని | సా స || రి రి | గ గ రి || స రి | గ గా || మ గ | మా - ||
క డ | లే ని || మ న | సు న కు || గ డ | మ య్యె || క్క- డి | ది - ||
||కడలుడిపి||

చ. ప ద | ద ద మ || ప ద | ద ద మ || పా | ద ద మ || గ గ | రి రి స ||
దా - | హ మ ణ || గి న | వె న క || త | త్వ మె రి || గె ద | న - న్న ||

స ని | స స రి || గ గ | స రి || గా | మ మ ప || ద మ | పా - ||
దా - | హ మే - || ల ణ | గు తా || త | త్వ మే - || మె రు | గు - ||

రి గ | మ గ మ || గ మ | పా ప || మ ప | ద ద ద || దా | ని ని ||
దే - | హం - బు || గ ల | య న్ని || ది వ | ము ల కు || ప | దా ర్థ ||

ని స | రి రి స || స రి | గ గ రి || మ గ | సా ని || ద ని | సా - ||
మో - | హ మే - || లు డు | గు తా - || ము ద | మే ల || గ లు | గు - ||
||కడలుడిపి||

అవతారిక :

ఇందు దక్షిణ నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని కృష్ణావతారపు కథలు జ్ఞాపకము చేయుచు "స్వామీ నీవు కోరి రాక్షస వివాహము చేసుకొన్నావు. రుక్మిణీదేవి యున్నది. చనవు లిచ్చి నిన్ను మన్నించి నీచే మన్నింపబడిన సత్యభామ యున్నది. నీవు కోరి యేలుకొన్న 16 వేల మంది గోపికలు, కాచకన్యలు ఇంకను గోపికలు, ఇందరుగాక నీకు రాజవీధిలో గంధములు, పుష్పమాలికలు మొదలగునవి తమ మనసుతో నిచ్చి ఆదరించిన కుబ్జ మొదలగు వారున్నారు. ఇందరు సతులను లాలించి ఏలిన నీకు నేను కావలసి వచ్చితినా ఇది నిజమగు ప్రేమయా లేక నాతో నవ్వులాటలా" అని నాయకునడుగు చున్నది. ఈమె యందు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని అనుగ్రహము పూర్తిగా ఉన్నట్లు తోచు చున్నది.

శుద్ధ వసంతం — రూపకం

నేనెంత నీవెంత నిక్కమా యిది
కానీ లేరా యిది యొక్క కాకు నేనే జాడలా ॥పల్లవి॥

కోరివేడి తగిలిన గోపసతు లుండగాను
అరయ నాకొంగు పట్టే వలసితినా
మేరతో బెండ్లాడిన రుక్మిణీదేవి వుండగాను
యేరా నాతో నవ్వేవు యెగసక్కెమా ॥నేనెంత॥

చనవిచ్చి మన్నించిన సత్యభామ వుండగాను
చెనకేవు నే నీకు జిక్కితినా
పనివడి తెచ్చుకొన్న పదారువే లుండగాను
నను జెక్కు నొక్కేవు నాటకములా ॥నేనెంత॥

గంద మిచ్చి నెప్పించిన కలికి యొకతె యుండ
అంది నన్ను గాగిలించే వాగడములా
కందున శ్రీ వేంకటేశ కలసితి విటు నన్ను
చిందేవు మోహము నాపై చిత్తమింత వచ్చెనా ॥నేనెంత॥

ప. గా మ గ గ రి గ రి సా || ని రి స ని స ధ ని సా ||
నే - - నె - - - త || నీ - - - వె - - త ||

- ప రి గా || మ గ గ రి స రి ||
- ని క్కె మా || - - - - యి ది ||

- గ మ పా ప ద ని || సా ని రిం స ని స ద ని ||
- కా - నీ లే - - || రా యి - ది - యె - క్క ||

- స సి ద మ పా || ద మ ప గ మ రి ||
- కా - కు - నే || నే - జా - డ లా || ॥నేనె॥

చ. - ద ద చా ద || ప ద ని ప చా || - మ ప మ గ మ || రి గ మ పా ప ||
- కో రి వే డి || త గి లి న - || - గో ప స తు లుం || - - డ గా ను ||

- గ మ ప ప ద ద || ని ప ద ని సా || ని రి స ని స ద ని సా ||
- ఆ ర య నా - - || కొం - గు ప ట్టే || వ - ల - స - తి నా ||

స రిం గ స రిం || గా మ గ రీ | రిం మ గ గ రిం సా || స ద నీ సా సా ||
మే ర తో - బె || ట్లా డి న రు | క్ష్మి - ణీ దే - వి || యుం - డ గా ను ||

- మ పా ప ద నీ || స రిం స ని ద మ పా ||
- యే రా నా - తో || న - - - వ్వే - పు ||

ద మ ప గ మ రి ||
యె గ సె క్క - మా || ॥నేనెం॥

అవతారిక :

ఆమాయకురాలైన నాయిక నాయకునితో తనకు పొందు సమకూర్చుమని చెలికత్తెను వేడుకొనుచు అతడు నిన్ను గమనించి నీ మనవి యాలకించి అభయమిచ్చు వరకు విడువక సేవించి కొనియాడి కొలిచి, నీ జాణతన మంతయు కనుబరచి నాపై కరుణకలుగుట్లు చేయవలెను సుమా అని లాలించి చెప్పుచున్నది.

రాగలక్షణం :

ఆరభి ప్రాచీన ఘన రాగములలో నొకటి. ఇందు శృంగార రసమునకు తావున్నదా అనిపించు రాగస్వరూపము మాత్రమే నేడు మనకు కనబడు చున్నది. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణము : స రి మ వ ద స

అవరోహణము : స ని ద ప మ గ రి స.

ఇందు పూర్వాచార్యుల రచనలనేకములు కనబడు చున్నవి. మత భేదములు లేక ఒకే విధమగు స్వరూపము కలిగియున్న ప్రాచీన రాగములలో నిది యొకటి.

ఆరభి—త్రిపుట

చెలియా నాకు నీవు సేసే వుపకారముది
వెలలేని గుణముల వేడుకకాడతడు ॥పల్లవి॥

వచ్చిన దాకా నీవు వద్దనే కాచుకుండు
మెచ్చిన దాకా గొలుపు మిగులాను
ఇచ్చగించి నందాకా నింపుగ సేవలు సేయు
అచ్చపు బొందులు సేయుమాతనికి నాకును ॥చెలియా॥

సమ్మతించి నందాక సారె విన్నపాలు సేయు
నెమ్మది బత్తెన దాకా నేర్పులు చూపు
కొమ్మని యిచ్చిన దాకా గుట్టున జేయెత్తి మొక్కు
యిమ్ములబొందులు సేయు మిద్దరికి నీవు ॥చెలియా॥

నవ్విన చాకా నీవు ననుపు లెల్లా జేయు
మివ్వలి మోమైన చాకా నింపులు చల్లు
రవ్వగా శ్రీ వేంకటరాయడిదే నన్ను గూడె
మువ్వపు బొందులు సేయు మాకు నీ వెప్పుడును

శృం : 19–22

ప. - - ద రీ | సా స ని దా || ద పా | ద ప మ గ రీ ||
- - చె లి | యా నా - - || కు - | నీ - - - వు ||

- - స | రీ రి ప మ గ || రీ స | స ని ధా సా ||
- - సే | సే వు - ప - || కా ర | మి - - ది ||

- - రి మ | పా దా || సా స ని దా | రీ స రీ ||
- - వె ల | లే నీ || గు ణ - - | ము - ల ||

- - స రీ | మ గ రీ సా || స ని దా | ప మ పా ||
- - వే - | డు - - క || కా - - | డ త డు || ॥చెలియా॥

చ. - - రి | ద ప పా || పా - | పా ద ప మ గ ||
- - వ | చ్చి - న || చా - | కా ని - - - ||

రీ స | రీ రి ప మ గ || రీ రి | స ని ధా సా ||
వు వ | ద్ద నే - - - || కా చు | - - - డు ||

- - స | స ని ధా ధా || సా - | రి స రీ ||
- - మె | చ్చి - - న || చా - | కా - - ||

రి ప మ గ రీ | రీ రి స || స రి ధ | సా - - ||
కొ - లు - - | వు మి గు || లా - - | ను - - ||

- - రి | ద ప పా || పా - | పా ద ప మ గ ||
- - ఇ | చ్చు - గిం || చి - | నం దా - - - ||

రీ స | రి రి ప మ గ || రీ రి | స ని ధా సా ||
క ఇం | పు గ - - - || సే వ | లు - - సే ||

సా రి మ | పా పా || ద ప మ ప ద ప | దా సా ||
య అ - | చ్చ పు || పొం - దు - - - | లు సే ||

రీ స రి | మ గ రీ సా || స ని దా | ద ప మ పా ||
యు మ - | త - - నీ || కి - - | నా - - కు ||

పా ద రి | సా స ని దా ||
ను చె లి | యా నా - - ||

అవతారిక :

నీపు నాయకుడైన శ్రీ వేంకటేశ్వరునితో నవ్వుచు నయగారములు చూపి సరసము లాడి మరగియుండి, అతని ఇచ్చ వచ్చినట్లు వెల్ల చేసి మర్మములు చూపి మనసు రంజింపవలెను గాని రట్టు చేసికొని రభస చేసుకొందురటవే, అట్లుండిన ఆతనికి ప్రియము లెట్లు పుట్టునే అని చెలిమిక త్తె నాయికను మందలించు చున్నది.

రాగలక్షణం :

నీలాంబరి ప్రాచీన రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము ఇరవై తొమ్మిదవ మేళమగు ధీర శంకరాభరణ జన్యము. 'ప ని ద ని ప' అను ప్రయోగమున కైశికి నిషాదము పలుకుచున్నది. అదియే భాషాంగ స్వరము. కొందరు లక్షణకారులు దీనిని 28వ మేళమగు వారికాంభోజి జన్యమనియూ చెప్పియున్నారు. అది న్యాయము కాదు. ఇందు కాకలి నిషాద ప్రయోగము ప్రధానముగా నుండి సక్రుత్తుగా కైశికి నిషాదము పలుకు చుండుట వలన ఇది 29వ మేళకర్త జన్యమగుటయే ఉచితముగా తోచుచున్నది. విలంబకాలమున దీర్ఘములగు స్వరములను ఒదుగులతో పలికించు కొనుచు ప్రస్తరించు నప్పుడే ఈ రాగచ్ఛాయలు ఒప్పి నిండు దనము నిచ్చుచున్నది.

ఆరోహణ : స రి గ మ ప ద ప ని స

అవరోహణ : స ని ద ని ప మ గ రి గ స ।

కొన్ని ప్రాచీన రాగములు ఆరోహణావరోహణముల పైనను జనక రాగముల పైనను అంతగా ఆధారపడక కొన్ని స్వతంత్రములగు సంచార సందర్భములు కలిగి శోభించుచుండుట కర్నాటక సంగీతము నందు పరిపాటి, బేగడ, నీలాంబరి, ఆనందభైరవి. అఠాణా, దేవగాంధారి మొదలగు రాగములు ఇటువంటి కోవకు చెందినవి.

నీలాంబరి — త్రిపుట

నవ్వవే యొక్కడి సుద్ది నయముగా నతనితో
రవ్వలు చేసుకొంచేను రాపు కెక్కదా ॥పల్లవి॥

సరసములాడగానే చనపులెల్ల బుట్టుగాక
యెరవులు చేసుకొంటే నెరసుండునా
మరిగి వుండగానే మనసు లెనసు గాక
వొరటులు చూపితేను వొడఁబాటు గలదా ॥నవ్వవే॥

ఇచ్చకాలు సేయగానే ఇంపులు రేగుకాక
మచ్చరాన బెనగితే మట్టు పడునా
మచ్చికలు చూపగానే మర్మములు సోకుగాక
పచ్చిగా గాఁతాళించితే భావాలు గరగునా ॥నవ్వవే॥

చుట్టరికాన మించితే సులభమౌగాక మేలు
అట్టులు చేసుకొంటే మఱగు సేయవచ్చునా
ఇట్టే శ్రీ వేంకటేశు డెనసె దానే నిన్ను
గుట్టులు చూపకుండితే కొంకుదేరునా ॥నవ్వవే॥

కృం : 19—53

ప. - - గ మ | పా - ద ప ప మ గ || రి గ మ ప మ గ | గ రి గా సా ||
- - న - | వ్వ - - వే - - - || యె - క్క - - - | డి - - సు ||

సా స ని | స ధ ని సా || సా ప ప ప మ గా - | గా మ గ గ రి గా మా ||
ద్ది న య | ము - - గా || న - త - - - - | ని - - - - - తో ||

- - గ మ | పా వా ద ప మ || వా స స ని ద ని | స ని న ని పా ||
- - ర - | వ్వ లు - - - || చే - - - - - | కొ రే - - - చే ||

పా గ మ | వా ద ని ద ని పా || మ గ రి గ మ ప | మ గ గ రి గా ||
ను రా - | పు - - - - కె || క్క - - - - - | - - - - దా || నవ్వవే||

చ. - - | ప ప | పా ని ప ప ప మ గ || గ రి గా మ ప మ గ | గ రి గా గ స ||
- - | స ర | స - - ము - - - || లా - - ధ - - - | గా - - నే - ||

సా స స | సా స ధ ని || సా స | పా ప ప మ గ ||
- చ న | వు లె - - || ల్లి బు | ట్టు గా - - - ||

మా గ మ | పా ప ప మ గ || గ రి గా మ ప మ గ | గ రి గా సా ||
క డు ర | వు లు - - - || చే - - సు - - - | కొం - - చే ||

సా స ప | ప ప మ గ రి గ మ ప || స స ద ప మ గ | గ రి గ సా ||
- నె - | న - - - సు ం - - || - - - - - - - | డు - - నా ||

- - స స | సా - స || సా - | స ద ని సా ||
- - మ ర | గి - వుం || డ - | గా - - నే ||

- - స ని | స రి గ స || సా - | స ద ని సా ||
- - మ న | సు - లె న || సు - | గా - - క ||

- - గ మ | పా పా || ప సా సా ని | స ద ని పా ||
- - వొ ర | టు లు || చూ - పి - | తే - - ను ||

- - గ మ | పా ద ని ద ని స ద || మ ప మ గ రి గ | మ ప మ గ గ రి గా ||
- - వొ డ | కా - - - - - టు || గ - - - - - | ల - - - - - - - ||

సా గ మ | పా - ద ప ప మ గ ||
దా న - | వ్వ - - చే - - - ||

అవతారిక :

"నేను స్వామికి లోబడి యౌవనము నిచ్చుకొన్నాను. గనుకనే నాతని దానను. ఇంకా గొణుగుటలు, సణుగుటలు, కోరికలు, వొడబడికలు ఇవన్నియు ఎందులకు, అతని కిష్టమైనపుడు నన్నేలు కొనవచ్చును అట్లు ఏలుకొనుచునే యున్నాడు. ఎన్నడైనా వేరుమాట నేనాడితినా? ఊరకుండుమనవే, జవ్వనపు బరువులు మోయుచున్న దానను, గనుక అతనితో జగడములాడ నేరను" అని నాయిక తన చెలితో చెప్పినా నాయకునికి కబురంపు చున్నది.

రాగలక్షణం :

సామ ప్రాచీన రక్తి రాగములలో నొకటి ఇది యిప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు ధీర శంకరాభరణ జన్యము. కాని కొందరు 28వ మేళమగు హరికాంభోజి జన్యమనియు చెప్పియున్నారు. ఇది నిషాద వర్జ్యమగు రాగము గనుక ఎట్లైనను అనవచ్చును. కాని, ఇందుగల సంగతుల కూర్పు, స్వరముల స్వభావములు పరిశీలించినచో ఇది శంకరాభరణ జన్యమనుటయే న్యాయమని తోచుచున్నది. ఇందు తాళ్లపాక వారి తరువాత దీక్షితులవారు, త్యాగరాజస్వామి తప్ప వేరొకరు రచనలు చేసినట్లు కనబడదు.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ద ప మ గ రి స.

'స రి మ గ రి మ ప', 'రి ప మ ప', 'మ ద స', ద రి స', 'ప స ద ప', 'మ గ గ రి', వ టి ప్రయోగములు రక్తిని కలిగించుచున్నవి.

సామ — త్రిపుట

ఊరకుండు మనవే వొడబాటులిక నేలే
కోరికలు గోరుకొంటా గొణగే గాని ॥పల్లవి॥

అగపడితిమి తొల్లే ఆయను తన పొందు
యెగసెక్కి లాడక తానిక నెన్నడే
జగడించ నోపము జవ్వనము మోచుకొని
మొగము చూచి చూచి మూలిగే గాని ॥ఊరకుండు॥

సేవలెల్లా జేసేము చెల్లు బడి గలవాడు
యీ వలనవ్వులు నవ్వకిక నెన్నడే
చేపట్టి తియ్యనేల సిగ్గులుపై వేసుకొని
దేవరంటా మొక్కుకొంటా దీవించే గాక ॥ఊరకుండు॥

కూడితిమి కాగిటను గురుతు చన్నుల నంకె
యీడనే ప్రియాలు నేయకిక నెన్నడే
జోడై (శ్రీ) వేంకటేశ (శు) చుట్టరికపు దనాన
మేడెపు రతులలోన మెచ్చేము గాక ॥ఊరకుండు॥

కృం : 20_7

ప. - - ధ । సా రీ ॥ మా - । మ గ గ రి రి స ॥
- - ఊ । ర కుం ॥ డు - । మ - - - న - ॥

రీ రి మ । పా - ద స ద ప ॥ మ మ గ గ రి । స రి గ స రి ॥
వే వొ డ । బా - - - - టు ॥ లి క - - - । నే - - లే - ॥

ధ స ప మ । ద ద సా ॥ ॥ స రి ప మ మ గ । గ రి గా రి ॥
- - కొ - । రి క లు ॥ ॥ కో - రు - - - । కొం - - టా ॥

- - ప స । ద రి సా ద ప ॥ పా ద స ద ప మా । మ మ గ రి స రి గా ॥
- - గొ - । ణ - - గే - ॥ గా - - - - - । ని - - - - - ॥

॥ఊరకుండు॥

చ. - - మ మ । మ మ మా ॥ మ ప ద మ । మ మ గ రి రి స ॥
- - అ - । ప డి లి ॥ మి - - - । తొ - - - ల్లే - ॥

రీ స ధ । సా రీ ॥ స రి ప మ మ గ । గ రి గా రీ ॥
- ఆ - । యను ॥ త - న - - - । ఛాం - - దు ॥

రి స రి మ । పా పా ।। ప ద సా । ద ద పా ।।
- - యె గ । నె క్కే ।। లా - - । డ - క ।।

- - రి మ । ప ద సా ద ద ।। పా - । మ మ గ రి రి ।।
- - తా - । ని - - క - ।। నె - । న్న - - - డే ।।

- - ప మ । దా సా ।। స రి గ స । రీ రీ ।।
- - జ గ । డిం ప ।। నో - - - । వ ము ।।

- - స రి । ప మ మ గ గ రి రి స ।। స రి గ స । రి స ద ప ।।
- - జ - । వ్వ - - - న - ము - ।। మో - - చు । కో - ని - ।।

దా ప స । ద రి సా ద ప ।। పా ద ప మ ప । ప ద సా ।।
- మొ - । గ - - ము - ।। చూ - - - చి । చూ - చి ।

- - రి మ । పా ద స ద ప మా ।। మ మ గ రి రి । స రి గా స రి ।।
- - మూ - । - - - - - - లి ।। గే - - - - । గా - - - - - ।।

సా ధ । సా రీ ।। మా
ని ఊ । ర కుం ।। డు

అవతారిక :

"వటురూపుడగు వామనుని సౌందర్యమును వర్ణించుచు "హేమ కౌపీనమును ధరించి గొడుగు, కర్ర, కమండలము, అజినము, మొదలగునవి గైకొని, బలిచక్రవర్తిని దాన మడుగుటకు వచ్చిన యాత్రి విక్రముడు" వేంకటగిరి యందు నివసించి శ్రీ వేంకటేశ్వరుని రూపమున విరాజిల్లుచు లోకములకు శుభములను చేకూర్చుచున్నాడు" అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

బిలహరి రాగము ప్రాచీనము. భాషాంగము, భక్తిరాగము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 29వ మేళమగు ధీరశంకరాభరణ జన్యమని చెప్పుకొనవలెను. 'ప ని ద పా'– 'గ ప ద ని పా' మొదలగు ప్రయోగములలో కైశికి నిషాదము పలుకుచున్నది. వేంకటముఖి సంప్రదాయమందును యిట్లే చెప్పియున్నారు.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ని ద ప మ గ రి స ।

బిలహరి—ఆది

పృథుల హేమ కౌపీన ధరః
ప్రథిత వటుర్మే బలం పాతు ! ॥పల్లవి॥

సూపా సక్తుః శుచిస్సులభః
కోప విదూరః కులాధికః
పాప భంజనః పరాత్ప రోయం
గోపా లోమే గుణం పాతు ! ॥పృథుల॥

తరుణః ఛత్రీ దండ కమండలు
ధరః పవిత్రీ దయాపరః
సురాణాం సంస్తుతి మనోహరః
స్థిరస్సుధీర్మే ధృతిం పాతు ! ॥పృథుల॥

త్రివిక్రమః శ్రీ తిరువేంకటగిరి
నివాసోయం నిరంతరం
ప్రవిమల మస్మణ కబళ ప్రియోమే
దివా నిశాయాం ధియం పాతు ! ॥పృథుల॥

అ : 11(2)–72

ప. ప మ గ ప ధా స స ని | ద ప మ గ | రి గ రి ||
పృ - థు ల హే మ కా - | పి - న ధ | రం - ||

స ని ధ ధ సా రీ | గ ప ద స ని ద ప | మ గ రి గ రి రి ||
ప్ర థి త వ టు ర్మే | ఖ లం - - - - - | పా - - - - తు || ||పృథుల||

2. ప మ గ ప ధా స ప ద స రీ | గ మ గ రీ స ని ద ప | ద ప మ గ రి గా రి ||
పృ - థు ల హే మ కా - - - | పి - - - న - ధ - | రం - - - - - - ||

చ. ద ధా ద ధా ద ప మ గ | గ రి గా పా | ద ప మ గ రి రి ||
త్రి వి క్ర మః శ్రీ - - - | తి - రు వే | ం - క - ట - గి రి ||

స స ని ధ ధ సా రీ | స రి గా గ రి గా | పా - - ||
ని వా - - - సో యం | ని - రం - - త | రం - - ||

స రి గ రి గ ప ద ప | ద సా స ని | ద ప ధా ||
ప్ర వి మ ల మ శ్మ ణ క | బ ళ ప్రి - | యో - మే ||

ద ధా గ రి సా - ని ద ప | గా ప ద స ని ద ప | మ గ రి గ రి రి ||
ది వా ని - శా - - యాం - | ధి యం - - - - - | పా - - - - తు ||
||పృథుల||

అవతారిక :

నాయిక సౌందర్యమును ఉత్ప్రేక్షాలంకారములతో వర్ణించుచు ఆమె లావణ్యము సముద్రము వంటిదనియు, చాని నుప్పొంగించుటకు ముఖచంద్రుడుద్భవించెననియు, మన్మథుడను విషమునకు విరుగుడుగా ఆమె అధరామృతము జనియించెననియు, ఇట్లే భవజలధి యనెడు పాలసముద్రమున లక్ష్మివలె ఆమె యవతరించినదనియు. శ్రీ వేంకటేశ్వరుడు ఆ మహా సౌందర్య రాశిని యేలుకొని ధన్యుడైనాడనియు అయ్యవారు యీ పదమునందు వర్ణించి యున్నారు.

రాగ లక్షణం :

దేశాక్షి ప్రాచీనములగు ప్రసిద్ధ రాగములలో నొకటి. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 28వ మేళమగు ధీరశంకరాభరణ జన్యము. ప్రాచీన రాగములలో కొన్ని కాలక్రమమున మరుగుపడి వాటికి సన్నిహితములుగా నుండిన కొన్ని ఇతర రాగములు ప్రచారమునకు ఎక్కువగా వచ్చుట జరుగుచున్న ఒక సత్యము. ఉదాహరణకు 'స ని ద ని ద ప అనునప్పుడు శైశికి నిషాదపు ప్రయోగము కలిగి విలసితయను పేరుతో భాషాంగముగా ఉండిన రాగము దేశాక్షిని ప్రక్కకు నెట్టినది. ఇట్లే సామంతమును కేదారము, ఈ కేదారమును నీలాంబరి ప్రక్కకు నెట్టివేయుట జరిగినది. ఇటువంటి రాగములు కర్నాటక సంగీతమున ఎన్నియోగలవు. ఇప్పటికిని దేశాక్షి రాగస్వరూపమును తెలియజేయుటకు మహానుభావులైన పురందర దాసుల వారి గీతమొక్కటి ఆధారముగా నున్నది. ఇంకను కొన్ని గ్రంథముల యందు శైలదేశాక్షి, నారాయణ దేశాక్షి మొదలగు రాగములు కనబడుచున్నవిగాని, దేశాక్షి రాగమునకును, వీటికిని నామ సారూప్యము తప్ప, ఇతర సంబంధములు కనబడుటలేదు.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి స ।

దేశాక్షి — రుంపె . . . . .

అటువంటి వైభవము లమర- జేసిన దైవ

మిట్టువంటి యోగ బు లిన్నియును జేసి ! ॥పల్లవి॥

జలజాక్షి లావణ్య జలధినుప్పొంగింప
నలివేణి ముఖచంద్రు డభ్యుదయ మాయె
కలికి వలరాయడను కాలకూటంబుతో
దలకొన్న యధరామృతంబు జన్మించె ! ॥అటువంటి॥

వనిత సౌభాగ్యంబు వనధిలోపల దోచె
గొనకొన్న గుబ్బతైన కుచపర్వతములు
తనివోని కోరిక తగు తురంగములతో
నసువైన విరహ బడబానలము గలిగె ! ॥అటువంటి॥

భామయవ్వన మనెడి పాలజలనిధిలోన
వామాక్షి యైన యవ్వన లక్ష్మి గలిగె
యీ మంచి తిరువేంకటేశ్వరుం డిందులోని
ప్రేమమున సుఖియించి పెంపొందగలిగె !

కృతి : 4–164

ప. - ద రి సా స ని || ప ద స ని ద ప ప ||
- అటువంటి - || వై - - - భవము ||

- మ గ పా ప ప మ గ || గ రి గా పా ద ||
- ల మ ర చే - - - || సి - న వై భ ||

- ద రి సా స ని || ప ద స ని ద ప ప ||
- మిటువంటి - || యో - - - గం - బు ||

ద ప మ గ ప ద స || స ని ని ద ద సా ||
లి - - - న్ని యు ను || జే - - - సి - || ॥అటువంటి॥

చ. - గ ప దా ద || ద ప మ గ గ రి గ రి ||
- జ ల జా ఱి || లా - - - వ - ణ్య - ||

- గ ప ద సా || స ని ని ద ఽ ప ద ప ||
- బి ల ధి ను || పో - - - గిం - - ప ||

- గ ప పా ద ప || ద ప మ గ గ రి గ రి సా ||
- అ లి వే ణి - || ము - ఖ - చం - - - ద్రు ||

స ని ధా స రి గ || మ గ రి గ పా - ||
డ - - భ్యు ద య || మా - - - యె - ||

- మ గ ప ద స || స ని ని ద ద ప ద ||
- క లి కి వ ల || రా - - - య డ ను ||

- ప ద స రి గ మ గ రి || స ని ప ద స సా ||
- కా - ల - కూ - - - || టం - - - బు తో ||

- ద రి సా స ని || ప ద స ని ద ప ప ||
- త ల కొ న్న - || య - ధ - రా - మృ ||

ద ప మ గ ప ద స || స ని ని ద ప ద సా ||
తం - - - బు జ - || నిం - - - చె - ను ||

||అటువంటి||

అవతారిక :

ప్రియుడు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని సేవలు చేయించుకొనుచు ఆనందించెడి విధమును చెప్పుచు "జలకములాడునప్పుడును, కప్పురపు కాపు పెట్టించుకొనునప్పుడును, పువ్వులు ముడిపించుకొనునప్పుడును, పునుగు జవ్వాదులు అలదుకొనునప్పుడును నీవు అలమేలు మంగను ఆదరించి పలుకులాడుచు, సేవలు చేయించుకొనుట నీ కలవాటే కదా, ఆమెను పెండ్లాడేవేళ కొలువులోనివారు చేయు వినతులు నీకు సొంపులే కదా" అని చెలులు ఎకసెక్కములాడుచున్నారు.

దేశాక్షి — ఆది

కంటిమయ్య నీ చేతలు కన్నులపండుగ గాను
పెంటలైన ముచ్చటలే ప్రియమునీకు ! ॥పల్లవి॥

మంతన మాడేటివేళ మజ్జన మాడేటివేళ
ఇంతిలోడి సరసము లింపులు నీకు
అంతలో గప్పురకాపు అవధరంచేటివేళ
సంతతపు వసంతము చవులు నీకు ! ॥కంటి॥

పొందుల వేళల దట్టు పుణుగు పూసేటివేళ
ఇందుముఖ తోడిమాట లితవు నీకు
చెందమ్మి పూవుదండలు సింగారించుకొనే వేళ
విందుల మోవి యీవులు వేడుక నీకు ! ॥కంటి॥

సొలసి నవ్వేటి వేళ సొమ్మ్మి లిడుకొనే వేళ
అలమేల్మంగ కూటమి అనువు నీకు
యెలమి శ్రీ వేంకటేశ ఇద్దరు బెండ్లాడే వేళ
కొలువులోని మొక్కులు కొసరు నీకు ! ॥కంటి॥

కృం : 25—138

ప. - స స్ని ద ప | ద ప మ గ | గ రి సా ||
- కం టి మ - య్య - | నీ - చే - | త - లు ||

- సరి గ పమ గగ రి | స ని ధ ఫ | ధా సా ||
- క - న్ను - ల - పం - | డు - గ - | గా ను ||

- సరి గా పా ద ప | పమ గా గ రి | రి స రి ||
- పెం - ట లై న - | ము - - - చ్చ | ట - లే ||

- గప దా సా - - | సనిని ద దప దా | సా - - ||
- ప్రి యము నీ - - | - - - - - - - | కు - - || ||కంటి||

చ. - ప పా పా పమ గా | గరి గా పా | ద ప పా ||
- మం త న మా - - | డే - - టి | వే - ళ ||

- గ పదసని దప పా | ద ప పమ గా | గరి రీ సా ||
- మ జ్జ - - - న - మా | డే - టి - - | వే - - ళ ||

- స సని ధా సా రీ | గ స రీ | గా పా ||
- ఇం తి - - తో డి | స ర స | ము లు ||

- మ గ పా - ద సా - ని ద ప | ద ప మ గ రి స రి గ | పా - - ||
- ఇం - పు - - లు - - నీ - | - - - - - - - - | కు - - ||

- ద దా దా పదసని | ప ద పా | దప మ గ పా ||
- అం త లో క - - - | ప్ర - ర | కా - - - పు ||

- మ గ పా - ద సా సా | సనిని ద దప దా | సా - - ||
- అ వ ధ - - రిం చే | టి - - - వే - - | ళ - - ||

- స రి గ ప మ గ రి మ గ రి సా | గ రి సా స ని | ద వ దా ||
- పం- త - - - త - - - పు | వ - సం - - | - త ము ||

- ప వ ద వ ప మ గా గ రి సా | స ని ధా సా | రి గ వ ద సా ||
- చ పు లు - - నీ - - - - | - - - కు | - - - - - - ||

||కంటి||

అవతారిక :

శ్రీ వేంకటేశ్వరుల అనుగ్రహమును పొందిన నాయికల అదృష్టమును గొని యాడుచు, సతీపతులకు మన్మథు డొక్కడే సాక్షి, గురువు. అన్యోన్యత కలిగిన వారికి అన్యులతో పనిలేదు. మనసులు కలిసిన వారికి అడ్డు ఆపులు, ఎగ్గుసిగ్గులు, హెచ్చుతగ్గులు, ఉచితానుచితములు, పిన్న పెద్ద తారతమ్యములు వుండవు. మన్మథుడు వారిని ఆటలాడించునని అయ్యవారు లోక వ్యవహారమును దృష్టియందుంచుకొని యీ పదము పాడినట్లు తోచుచున్నది.

దేశాక్షి—తిశ్రగతి రూపకం

ఇతరు లేమెరుగుదు రేమని చెప్పగ వచ్చు
పతులకు సతులకు భావజుడే సాక్షి ! ॥పల్లవి॥

తలపు గలిగితేను దవ్వులేమి చేరువేమి
అలరు సమ్మతించితె నడ్డాకులేమి
కొలది మీరినప్పుడు కొంచమేమి దొడ్డయేమి
నెలవిచ్చి యేకతాన జేసినది చేత ! ॥ఇతరు॥

యిచ్చకమె కలిగితే యెక్కువేమి తక్కువేమి
హెచ్చిన మోహములకు నెగ్గు సిగ్గేది
పచ్చియైన వనులకు పాడియాల పంతమేల
చెచ్చెర దమకు దాము చెప్పినది మూట ! ॥ఇతరు॥

అన్నిటా నొక్కటియైతే నైన దేమి కానిదేమి
యెన్నికల కెక్కితేను యీడు జోడేది
వున్నతి శ్రీ వేంకటేశు డొనగూడె నేర్పులివి
కన్నెలు దా గూడిన గతులే సంగతులు ! ॥ఇతరు॥

కృం : 17–26

ప. స రి గ పా ప ॥ ప మ గ రి రి గ రి ॥
1. ఇ త రు లే - ॥ మె - రు గు దు రు - ॥

గ ప ద ప మ గ రి ॥ స స ని ధ ధ సా ॥
ఏ - - మ ని చె - ॥ ప్ప గ - వ - చ్చు ॥

2. స రి గ ప ద స ని ద ప ॥ ద ప మ గ రి రి గ రి ॥
ఇ త రు లే - - - - - ॥ మె - రు - గు దు రు - ॥

గ ప ద ప మ గ రి ॥ స స ని ధా సా ॥
ఏ - - మ ని చె - ॥ ప్ప గ - వ చ్చు ॥

స రి గ ప ద ప ॥ ద స ని ద ప ద ప ॥
ప తు ల కు - - ॥ స తు ల - కు - - - ॥

సా స ని ద ప ద ప ॥ ద ప మ గ గ రి గ రి ॥
భా వ - జు - డే - ॥ సా - - - ఖీ - - - ॥ ॥ఇతరులే॥

చ. దా ద ద దా ॥ ద ప మ గ రి రి గ రి ॥
అ న్ని టా నో ॥ క్క - టి - య్యె - తే - ॥

స రి గ పా ప ॥ ద స ని దా ప ॥
ఐ - న దే మి ॥ కా - ని దే మి ॥

ప మ గ ప ద సా ॥ ప ద స ని ద ప మ గ గ రి సా ॥
ఎ - - న్ని క ల ॥ కె - - - క్క - తే - - - ను ॥

స రి గ స రి సా ॥ ప ని ని ధ ఫ ధ సా - ॥
యీ - - డు జో - ॥ డే - - - - - ది - ॥

దా దదదపమగ ।। సరిగరిగపప ।।
వున్న శ్రీ - - - ।। మేం - - కలే - ళు ।।

పమగపదసా ।। సనిసిద దపదసా ।।
డొ - నగూ - డె ।। నే - - - డ్పు - లి మే ।।

సరిగపమగగరిసా ।। సనినిదపపదరీ ।।
క - - - న్నె - లు - తా ।। గూ - - - - - డి న ।।

సా సనిదరిసనిదప ।। దపమగరిరిగరి ।।
గతు - లే - - - సు - ।। గ - తు - లు - - - ।। ।।ఇతరులే।।

అవతారిక :

పంచ మహా పాతకముల భారి పడ్డ చిత్తము దంచి దంచి చెప్పినాను తాకి వంగీనా! అంచే తప్పు త్రోవల బట్టిన మనసు త్రిప్పుకొనుట అసాధ్యమని అయ్యవారి భావము. దీనిని. వేపమానుకు పాలుపోసి పెంచినను చేదుపోదు, కుక్క తోకయెట్లు కట్టివుంచినను చక్కబడదు. తేలును యెంత ప్రేమతో చాచుకొన్నను కుట్టక మానదు – వంటి ఉహరణలు చెప్పుచు శ్రీ వేంకటేశ్వరుని కృపగలిగిన వారికి తప్ప భవబంధములు వీడునని అయ్యవారు చెప్పుచున్నారు.

'వేరులేని మహిమల శ్రీ వేంకట విభుని కృప' యనుటలో పరబ్రహ్మ స్వరూపుడగు భగవంతుడు ఆద్యంతములు లేని వాడని యెంతో చక్కగా చిన్నమాటలలో సూచించినారు. ఇందు వారిచ్చిన యుదాహరణములు నిత్యము మన కళ్ళముందు కానవచ్చునవియే ఇవి మనసునకు చక్కని గుణపాఠములకు నేర్పుచున్నవి.

రాగ లక్షణము :

దేవగాంధారి ప్రాచీన రాగము. భాషాంగము. ఈ రాగమునందు 'ని సా ని' అనునప్పుడు కాకలి నిషాదము 'ద నీ ద' అనునప్పుడు కైశికి నిషాదము పలుకుచుండుటచే ఇది 28వ మేళ జన్యమా 29వ మేళ జన్యమా అను సందేహము లక్షణకారులకు కలుగుచునే యున్నది. ఇందు తరచుగ కాకలి నిషాదమే పలుకుచుండుట వలన ధీరశంకరాభరణ జన్యముగా చెప్పి కైశికి నిషాదమును భాషాంగ స్వరముగా నిర్ణయించుట న్యాయము. వెంకటముఖి సంప్రదాయమున యీ విధముగనే చెప్పియున్నారు. షాడవ రక్తిరాగము. స రి గ మ ప ద ని స, స నీ ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

దేవగాంధారి — త్రిశ్రఏక

భారమైన వేపమాను పాలు వోసి పెంచినాను
తీరని చేదేకాక తియ్యనుండీనా! ॥పల్లవి॥

పాయదీసి కుక్కతోక బద్దలు వెట్టి బిగిసి
చాయకెంత గట్టినాను చక్కనుండీనా
కాయపు వికార మిది కలకాలము జెప్పినా
పోయిన పోకలే కాక బుద్ధి వినీనా ॥భారమైన॥

ముంచి ముంచి నీటిలోన మూలనానబెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేడు మెత్తనయ్యానా
పంచమహా పాతకాల బారి బడ్డ చిత్తమిది
దంచి దంచి చెప్పినాను లాకి వంగీనా ! ॥భారమైన॥

కూచిమితో దేలుదెచ్చి కోకలోన బెట్టుకొన్నా
సారె సారె గుట్టుగాక చక్కనుండీనా
వేరులేని మహిమల వేంకట విభుని కృపచే
ఘోరమైన ఆస మేలుకోర సోకీనా ! ॥భారమైన॥

అ : 6–190

ప. రీ రిగామ । గారి రీ రి ॥ సరిగ సరిస । సా స̄ని̄ ధా ధ ॥
భార మైన । వే పమా ను ॥ పా - లుపో - సి । పెం చి - నా ను ॥

ని̄ సరిరిమప । దా ద̄ని̄ దపా ॥ పా ద̄ప మమగ । గరీరీ ॥
తీ - రని చే - । దే కా - - సి ॥ తీ య - నుం డీ - । నా - - ॥

సరిగ సరిస । సా - - - - ॥
తీ - యనుం డి - । నా - - - - ॥ ॥భారమైన॥

చ. దని దపా ప । మా గ రీరి ॥ రి రిమపా ప । దదని సా సం ॥
పా - య తీ సి । కు క్క తోక ॥ బ ద్ధలు వె ట్టి । బి గి సి నాను ॥

రీ రిగా మ । గా రీరీ రి ॥ సరీ గ సరిస । సరీ స సా - ॥
చా య కెం త । క ట్టినాను ॥ చ - క్కనుండి - । నా - - - - ॥

సరీ గ సరిస । సా - - - - ॥ దా ని సాస । స̄ని̄ దద ని̄ ద పా ॥
చ - క్కనుండి - । నా - - - - ॥ కా యపు వి । కా - - రమి - ది ॥

పా - మ పప పా దప । మగ గరిరీ ॥ సరిగ సరిస । సా - - - - ॥
పో - - యిన పో - - । క లెగా - క ॥ బు - ద్ధివి నీ - । నా - - - - ॥
॥భారమైన॥

అవతారిక :

ఇది అనురాగవతియు ప్రౌఢయు అగు నాయిక "నీ యందు గల మక్కువచే నిన్ను పైకొనినను, ప్రేమతో సరసము లాడినను, అనురాగముతో నేమిచెప్పినను, చేసినను-నేను జాణనని, హద్దులు మీరుచున్న దాననని అనుకొనబోయ్యేవు. ఎప్పుడు ఏ పనులయందు ఎట్లు మెలగవలెనో నీవే నేరుపరాదా?" అని వ్యంగ్యముగా నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు విన్నపము చేయుచున్నది.

దేవగాంధారి—ఆది

దేవర గుణములు దెలియవు
నీవే మాకును నేరుప వయ్యా ! ॥పల్లవి॥

వదలక నీతో వాసికి బెనగిన
యెదుటనె నీ మన సెట్టుండునో
కదిసి నీరతికి గడు దమకించిన
యిది వేసాలని యెంతువో నీవు ॥దేవర॥

చెనకగ నీ యెడ సిగ్గులు నెరపిన
పనులవి యేమని భావింతువో
ననిచి నీ యెదుట నవ్వులు నవ్విన
తనివి లేనిదని తగ నాడుదువో ! ॥దేవర॥

కూడుచు నిన్నిటి గుబ్బల నొత్తిన
వోడ దనుచు గో రూదుదువో
యీడనె శ్రీ వేంకటేశ యేలితివి
ఫీడెమిచ్చితే వెరగందుదువో ! ॥దేవర॥

ప. పా - మ ద ద ని స స స । స ని ద ద ని ద । పా - - ॥
దే - - వ ర గు ణ ము లు । తె - లి య - - । వు - - ॥

ప ద ని ద మ ప ద ప మ గ గ రి । రి స రి ము । పా - - ॥
ని - - - వే - - - మా - కు - । తె లు ప వ । య్యా - - ॥ ॥దేవర॥

చ. - రి రి ని ద పా ద ప మ గ రీ । స రి గా స రి । స ని ధా స స ॥
- వ ద ల క ని - - తో - - । వా - - సి కి । బె - న గి న ॥

- స ని ధ ధా ని స రి రి । మ ప ద ని సా రీ స । ని ద ని ద పా ॥
- యె దు ట నే నీ - మ న । నె ఱ్ఱ ట్టుం - ఉ - - । - - డు - నో ॥

- స సా ని ద ప మ ద స స ని । ద ద ద ని సా । రీ స రీ రీ ॥
- క ది సి - నీ - ర తి కి - । క డు త - మ । కిం - చి న ॥

స రీ గ స రీ స ని దా ని ద పా । ద ప మ గ రి రి । మా పా ॥
ఇ - ది వే - సా - - ల - ని । యెం - - - తు వో । నీ వు ॥ ॥దేవర॥

అవతారిక :

ముందటి నాయిక గడుసరి, ప్రౌఢ, స్వాధీనపతిక. నాయకునితో "నయగారములతో నన్ను చేకొంటివే, ఇక నూటిమాటికి ప్రియములేం చెప్పెదవు? క్రియ లన్నియు నీకు తెలుసు. అందుకే కేలు చాచుచున్నావు. నీ యీ చేతలకు సంతసించియే నేను నీ దానినైతిని. చలములు గలవాడవైనను నాకు సత్యమైయున్నావు బలిములు పల? నీకు కలకాలము కైవశమైయున్నాను. నా భావములను తెలిసిన వాడవు. ఇది అంతయు దైవికమే కాబోలు. వే వేలకు నీకు వెల్ల వినైతిని. నీ పరులకు ఇయ్యకొంటిని కదా ఇంతామేలే" అనుచున్నది.

రాగ లక్షణం :

ఆహిరికాట 29వ మేళమగు ధీరశంకరాభరణ జన్యము. వక్రషాడవము. ఇందు పూర్వుల రచనలు కానవచ్చులేదు. త్యాగరాజపాకవారి కాలమున ప్రసిద్ధమై యుండవచ్చును.

స మ గ మ ప ద ని స : ఆరోహణము

స ని ప ద ని ప మ గ స : అవరోహణము

ఇందు స్వరములు సందర్భములు ఆరోహణావరోహణములను దృష్టి యందుంచుకొని ప్రస్తరించుకొనినచో, ఇదియు సొంపగు శంకరాభరణ జనరాగములలో నొకటిగాచేరును.

ఆహిరి నాట—ఝంపె

ఇయ్య కొంటి నీ పరులు ఇంతా మేలే
చెయ్యి మీదాయ నాకు సిరులేమి బాతి ! ॥ఇల్ల వి॥

నయగారి వాడవు నాకు నీవు గలవు
ప్రియములేమి గడమ పెక్కుమారులు
క్రియ లెఱుగుదువు కేలు చాచేవు నా మీద
నిన్నుతాన నిందుకే నీ యాలనైతిని ! ॥ఇయ్య॥

చలపాది వాడవు సతమై వున్నాడవు
చిలిమి యేమి గడమ వై వై నేడు
వలపించ నేరుతువు వంచేపు నావై ననపు
కలకాలమును నీకు గై వళమైతిని ! ॥ఇయ్య॥

శ్రీ వేంకటేశుడవు చేరి నన్నుగూడితివి
దైవిక మేమి గడమ తగులాయను
భావ మెఱుగుదువు పచ్చిగా నన్వేవు నాతో
జే వేలక నీకే వెల్లివిరి యైతిని ! ॥ఇయ్య॥

కృం : 27–342

ప. గ మ పా గ | మ గ స స స || స ని ఫా ధ ని సా | స మ గ మ పా ||
1. ఇ య్య కొం టి | నీ - పను లు || ఇ ం - - - - | మే - - - లే ||

2. స ని ప ద ని ప ప | ప గ మా గ స స ||
ఇ - య్య - కొం - టి | నీ - - పను లు ||

స ని ఫా ధ ని సా | స మ గ మ పా ||
ఇం - - తా - - | మే - - - లే ||

స మ గ మ పా | ద ప గ మ ప ద నీ స ||
చె - య్యి - మీ | దా - యె - నా - - కు ||

గ మ గ స ని స ని ద పా | స ని ప ద ని పా ||
సి - రు - - లే - - మి | ఖా - - - - తి || ॥ఇయ్య॥

చ. - స మ గ మ పా ప గ | మ గ గా గ సా ||
- నయ్య గా - - రి - | వా - - డ వు ||

స ని ధ ఫ ఫ ధ నీ ఫ | ఫ స ని సా - ||
నా - కు - నీ - - వు | గ ల - వు - ||

- ఫ ధ నీ సా | స ని సా స స || స మ మ గ గా మ | ప గ మా పా - ||
- ప్రి య ము లే | మి - గ డ మ || పె క్కు మా - - రు | లు - - - - ||

- గ మ ప ద నీ ప | ద ప పా - || ప ద నీ స స స ని | స ద ని సా స ||
- క్రి యి లె - రు గు | దు - వు - || కే - లు చా చే వు - | నా - - మీ ద ||

- స మ గ మ గ స | స ని ద ప ద ని సా - ||
- ని య తా - - న | నిం - - - దు - కే - ||

స మ గ మ ప ద నీ ప | స ని ద ప ద ని పా ||
నీ - - - యా - - ల | నై - - - తి - ని || ॥ఇయ్యె॥

అవతారిక :

వ్యవసునకుగల చంచలత్వమును పోగొట్టుకొనలేక అలమటించుట యెట్లున్నదనగా చక్కని పతిని బాసిపోయిన యిల్లాలివలెను, కామధేనువును వదలి యెద్దును పితుకుట వలెను యున్నది. సత్యమును పలుకుటకు నోరియ్యగా అసత్యమును మాత్రము పలుకుట, శ్రీ వేంకటేశ్వరుని వంటి దేవుని సేవించక తదితర క్షుద్రదేవతల నుపాసించుట వంటి పనులు చేసినచో మోక్షమెట్లు కలుగును? గద్దరి జీవునకు యెట్లు చెప్పినను తెలియకున్నదే!" అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

అతి ప్రాచీనమైన రాగములలో సామంతం ఒకటి. ఇప్పటి వాడుక ప్రకారము 30వ మేళమగు నాగాభరణ జన్యము. స రి గ మ ప స ‌ । స ని ద ని ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఐనను 'ప ద ని స' అను ప్రయోగము అచ్చటచ్చట కానవచ్చుచున్నది. షట్‌శ్రుతి ధైవతమును, చతుశ్శ్రుతి ధైవతమునందు అదిమి పట్టి పలుకుట సంప్రదాయము. నీలాంబరి రాగము నుండి దీనిని వేరుచేయుట కొంత కష్టమే! పదము నందలి సంచారములు గమనించి రాగస్వరూపమును తెలుసుకొనవలసియున్నది. ఈ సామంతము, కొండమలహరి, గుమ్మకాంభోజి, దేశాడి మొదలగు కొన్ని రాగములతోపాటు 18వ శతాబ్దము తరువాత మరుగు పడిపోయినట్లే తోచుచున్నది. పదకవితాపితామహులు తాళ్ళపాక అన్నమయ్యవారి రచనలు ఈ రాగమునం దెన్నియో గలవు.

సామంతం — ఝంపె

గద్దరి జీవుడు కామధేనువు మాని
యెద్దు బిదుక బొచ్చె నేది దెరగు! ॥పల్లవి॥

మట మాయముల దనమనసె చంచలమంది
ఇటునటు దిరిగిన నేది దెరగు
కట కట వూరేలు కర్తే దొంగల గూడి
యెటువలె శేసిన నేది ధైరగు! ॥గద్దరి॥

కల్లలాడగ జొచ్చె గలుషపుమతి సత్య
మిల్లు వెడలగొట్టె నేది దెరగు
చెల్లబో నోరే చేదుమేయగ జొచ్చె
నెల్ల వారికి నింక నేది దెరగు ! ॥గద్దరి॥

తియ్యని వెంకటాధిపు బాసి పరసేవ
కియ్య కొనెడి జిత్తమేది దెరగు
అయ్యో చక్కని బతినాలు విడిచిపోయి
యెయ్యెడ దిగిన నేది దెరగు ? ॥గద్దరి॥

అ : 11–65

ప. సా ని సా | రి రి గ సా || ని ద ని స ని | ప మ గా మ ||
గ ద్ద రి | జీ - వు డు || కా - మ ధే - | నువు మా ని ||

మ గ రి గ మ | ప ద పా మ || పా ని స ని | సా - - - ||
యె - ద్దు బి డు | క - బొ చ్చె || నే ది తె ర | గు - - - || ॥గద్దరి॥

చ. మ గ మ ప మ | గ గ రి స రి || ని స రి రి స | రి రి గా గ ||
మ టు మా - య | ము ల త న - || మ న సె చం - | చ ల మం ది ||

మ మ మ మా | ద ప మ గ రి || గ రి గ మ మ | పా - - - ||
ఇ టు న టు | ది రి గి - న || నే - ది తె ర | గు - - - ||

మ మ మ మా | ద ప ప మ మ || గ మ ప ద ప | ని ని సా సం ||
క ట క ట | వూ - రే - లు || క - ర్తే దొం - | గ ల గూ డి ||

ని స రిం రిం సం | రిం గ మ గ రిం | సా ని ద ని | సా - - - ||
యె టు వ లె - | జే - సి న - | నే ది తె ర | గు - - - || ॥గద్దరి॥

అవతారిక :

ముగ్ధయగు నాయిక అలుకలు దీర్చుటకు వేంకటాధుడు రాగా, ఆస్వామికి నాయిక యగు అలమేలుమంగ సౌందర్యమును, అలంకారములను, ఆహ్వానములుగా మన్మథు డేర్పరచినాడని చమత్కారముగా, అమ్మవారి సొగసును, అన్నమయ్యవారు ఇందు వర్ణించి యున్నారు.

సామంతం—రుంపె

ఎట్టు దొరికెనె చెలియ యిద్దరికి నిటువంటి
పట్టి నిలుపగరాని బరువైన వలపు ! ॥పల్లవి॥

నిడివి తమకములచే నిట్టూర్పులివె నీకు
అడియాస తమకంబు లాతనికిని
కడలేని వేదనల కన్నీళ్ళివే నీకు
అడలు బెఱితాపంబు లాతనికిని ! ॥ఎట్టు॥

గుబుతైన యతనిపై గోరాట లదె నీకు
అరుదైన ప్రియమాన మాతనికిని
పురిగొన్న విరహమున బొరలాటలవె నీకు
అరమరపు బరవళము లాతనికిని ! ॥ఎట్టు॥

ఎనసి యాతనిరాక కెదురు చూచుట నీకు
అనుకూలుడై కలయు టాతనికిని
అనయంబు తిరువేంకటాధీశుడిదె నీకు
అనుభవన కెల్ల నీ వాతనికిని ! ॥ఎట్టు॥

ప మ ప ద స ని ।। పా ద పా మ ।। గ రి గ గ ప మ ।। పా - - - - ।।
ఆ - రీ - తు ల ।। ని న్ను గూ డె ।। నౌ - భ ళే - - ।। శ - - - - ।।

గ ప మ పా ద ।। స ని సా గ రి ।। సా ని స ద ని ప ।। చా ని సా - ।।
గా - ర వా న ।। నీ - వు (శ్రీ) వె ।। ం క ట ము పై - - ।। నుం డ గా - ।।

స ని స రి స ని ।। స ని ప ద ప మ ।।
అ ర సి - ర తి ।। మె - ప్పిం - చె ను ।।

గా ప మ గా రి ।। సా - - - - ।। స గ మా పా ।।
అవు భ - ళే - ।। శా - - - - ।। అ టు చూ డు ।।

ఉపోద్ఘాతిక :

మొదలి నాయిక దివ్య. ఈమెకు పతిప్రేమ మాత్రమే కావలెను. నాయకునితో "నాగుట్టు బట్ట బయలు చేయకు, నేనునీపై అలుగలేను. నిన్ను మాటలనలేను. నీ కోరికలకు నియ్యకొన కుండలేను. నీ చల్లని చూపు, నీ ప్రియమగు వాక్కు నాకు చాలును." అని తన వినయశీలతను చెప్పుకొను చున్నది.

ఈమె పరకీయ కావచ్చునేమో గాని భావముల యందు దివ్యత్వమును కనబరచు చున్నది. గనుక పరకీయ లక్షణములు కనబరచు వాక్యములు ఒక్కటియు అనలేదు. గనుక ఈమెను దివ్యయని నిర్ధారించ వలసి వచ్చినది.

రామక్రియ — రూపకం

గుట్టు తోడి బ్రదు కొక కొలదైన జాలురా
గట్టిగా నీవు మన్నించే కరుణే చాలురా ! ॥పల్లవి॥

మొదల నలుగలేను ముంచి నీకు మొక్కలేను
కదిసి యున్న పెద్దరిక మే చాలురా
పెదవుల దిట్టలేను పెంచి పంత మియ్యలేను
అదన నీవు నవ్విన ఆపాటే చాలురా ! ॥గుట్టు॥

బిగిసి యుండగలేను ప్రియము చెప్పగలేను
మొగము చూడగలిగే ముచ్చటే చాలురా
తగవులు చెప్పలేను తగ నిచ్చలాడలేను
తగువైన వావులతో తత్తరాలే చాలురా ! ॥గుట్టు॥

అటు పరాకు గాలేను ఆనవెట్టు కోలేను
యిటు నిన్ను గూడితి నాకిది చాలురా
ఘటన శ్రీ వేంకటేశ కరగించి మానలేను
తటుకున నీకు నాకు దక్కినదే చాలును ! ॥గుట్టు॥

కృం : 26–124

ప. ప మ గా ప మ || గ రి సా స రి స్ని || స రి గ రి గా || ప మ పా పా ||
గు ట్టు తో డి - || బ్రదు కొ క - - || కొ ల దై - న || చా - లు రా ||

గ మ పా ద ప || ద ని స ని రిం స || స ని స ద ని ప || ద మ ప గ మా ||
గ ట్టి గా నీ వు || మ - న్నిం - చే - || క రు ణే - చా - || - లు రా - - ||
||గుట్టు||

చ. స రి గా ప మ || గ మ గ రి సా || స రి సా రి స స్ని || స రి గ రి గా ||
మొ ద ల న లు || గ - లే - ను || ముం చి నీ కు - - || మొ క్క లే - ను ||

గ మ ప ద ని సా స ని || ద ని ప ద మ ప ||
క ది సి యు - - న్న - || పె - ద్ద రి క మే ||

ప మ గ మ గ రి గ మ || పా - - - - ||
చా - - - - లు రా - || - - - - - ||

గ మ పా ద ప || ద ని సా సా ||
పె ద వు ల - || ది ట్ట లే ను ||

స ని దా ని స రిం స రిం || గా ప మ గ రిం సా ||
పెం - - చి - - పం త || మి య్య - లే - ను ||

స గ రీ సా ని స || ద ని స రిం నీ సా ||
అ - ద న నీ వు || వ వ్వి - - - న ||

స ని స ద ని ప || ద మ ప మ గ రి గ మ ||
ఆ - పా - లే - || చా - లు - ర - - - || ||గుట్టు||

అవతారిక :

ఇందు చంద మామను అత్యంత మనోహరముగా వర్ణించుచు విరహార్తులగు వారికి కట్టనిదియు, పాల సముద్రము నందు బుట్టి నదియు చుక్కల రాశికి భాగ్యమై నదియు, మన్మథుని ఆజ్ఞ చే వలపను వి త్తనములు చల్లెడి దియునై వెన్నెల విరాజిల్లు చున్నదని అయ్యవారు చెప్పు చున్నారు.

రామక్రియ — రూపకం

సందెకాండ బుట్టి నట్టి చాయల పంట యెంత
చంద మామ జూడ రమ్మ చందమామ పంట! ॥పల్లవి॥

మునుప బాల వెల్లి మొలచి పండిన పంట
నినుపై దేవతలకు నిచ్చపంట
గొనకొని వారికన్ను గొన చూపుల పంట
విను వీథి నెగడిన వెన్నెలల పంట! ॥సంది॥

వలరాజు పంపున వలపు వి త్తిన పంట
చలువై పున్నమనాటి బొజర పంట
కలిమి కామిని తోడ కారుకమ్మిన పంట
మలయుచు దమలోని మట్టే మాని పంట! ॥సంది॥

విరహుల గుండెలకు వెక్కసమైన పంట
వరగ చుక్కల రాసి భాగ్యము పంట
అరుదై తూరుపు గొండ నారగ బండిన పంట
యిరవై శ్రీ వేంకటేశు నింటిలోని పంట! ॥సంది॥

అ : సంకీ. సం. 2–58

ప, ప ద పా ప మ ।। గ మ గా రి స ।। స రి స ని స రి ।। గా - - గ మ ।।
సం దె కా డ - ।। పు ట్టి న - ట్టి ।। చా య ల - పం - ।। ట - - యెం త ।।

ప ద ని స ని ద ।। ప ద ప మ గ రి ।।
చం ద మా - మ - ।। చూ డ ర - మ్మ - ।।

స రి గ ప మ గ రి ।। సా సా - - ।।
చం ద మా - - మ - ।। పం ట - - ।। ।।సందెకాడ।।

చ. ప ప దా పా ప మ ।। ప ద ప ప ప మ ।।
మ ను ప పా ల - ।। వెల్లి మొ ల చి - ।।

గా ప మ గ రి స రి ।। గ మ గ - - ।।
పం డి - న - పం - ।। ట - - - - ।।

గ మ ప ద ని స ।। ని ద ప మ గ రి ।। గా ప మ గ రి రి ।। సా - - - - ।।
ని ను వ్వె - దే - ।। వ త ల - కు - ।। ని చ్చ - ల - పం ।। ట - - - - ।।
గ మ పా దా ।। ని స ని ద ప మ ।। గ మ పా ద ప ।। ద ని సా - - ।।
గొ న కొ ని ।। హా రి క - న్ను - ।। గొ న చూ పు ల ।। పం - ట - - ।।

స ని స గ రి స ని । ద ప ప మ గ రి ।। స రి గ ప మ గ స । రి సా - - ।।
వి ను వీ - - ధి - । నె గ డి - న - ।। వె న్నె ల - - ల - । పం ట - - ।।
।।సందెకాడ।।

అవతారిక :

ఇందలి నాయిక ప్రౌఢ. జాణ తనములు నేర్చిన కోవిదురాలు. తనపై మక్కువ కలిగి వచ్చి ఏమియు నెరుగని వానివలె నున్న నాయకునితో "అంగనలు సిగ్గుతో, మోవమాట ముతో నెట్లుండినను అమరికలే ఆయెను గాక, పురుషునితో సమముగా చెనగులాడుదురా ఎ త ప్రౌఢలైనను! నీకు బోదైన చోట తగలి మాటడ వలదా! చెల్లుబడి గల చోట సిగ్గులు పడు దురా! నమ్మికలు తెలిసిన చోట తమకించి కూడ కుందురా? అట్లు చేయనిచో నీవు సగసు డవని అనుకొందురా? గోడ చేరువున బెట్టిన బొమ్మవో మనుజుని వలెనున్న ప్రాకువోయను కొనరా పోనిమ్ము రఘునాథుడవై నన్ను కూడితివి" అని మద్దుగా తిట్ట వలసిన తిట్లెల్ల తిట్టి నాయకుడగు శ్రీ వేంకట నాథుని యేలుకొను చున్నది.

రామక్రియ—త్రిపుట

అంగన యెట్టుండినా నమరు గాక
సంగతే నీకు నాపె పాటికి చెనగను! ॥పల్లవి॥

తనకు బోదైన చోట తగిలి మాటాడ కున్న
మనుజుడా వాడు పెద్ద మాయ గాక
చనవున చెనగగా సమ్మతించ కుండి తేను
ఘనత యేది? చులక దనమే గాక! ॥అంగన॥

చెల్లు బడి గల చోట సిగ్గులు విడువ కున్న
బల్లిదుడా వాడు కడు పంద గాక
వెల్లి విరి నవ్వగాను వీడు దోళ్లాడ కున్న
చల్లేటి వలపులేవి? నటలింతే కాక! ॥అంగన॥

తారుకాణలైన చోట తమకించి కూడ కున్న
చేరగ జాణడా గోడ చేరుపు గాక
యీ రీతి శ్రీ వేంకటేశ యిట్టె రఘునాథుడవై
కూరిమి గూడితివిది కొత్త లింతే కాక! ॥అంగన॥

ప. - - ప | పా మా || ప ద మ గ | రి సా ||
- - అం | గ న || యె - ట్టు ం | డి న ||

- - రి | స ని స రి || గా - | గ మ పా ||
- - అ | మ - రు - || గా - | - - క ||

- - గ మ | పా దా || ద ని సా | స ని చా పా ||
- - సం - | గ తే || సి - కు | నా - - వె ||

- - ద ని | స రి ని స ద ని ప ద || మ ప ద పా మ | గ రి స రి || గ మ
- - సా - | టి - - - కి - - - || వె - - న - | గ - ను - || - -
||అంగన||

2. - - ప | పా మా || ద ని సా రి స ని స | ద ని ప ద మ ప గ మ || గ రి స
- - అం | గ న || యె - ట్టు ం - - - | డి - - - న - - -

చ. - - రి గ | మ గ గా || గ మ ప మ గ రి | ప మ గ రి సా ||
- - త న | కు - బో || దై - - - న - | చో - - - ట ||

- - ని స | ధ ని సా || స రి గ రి | ప మ గ రి సా ||
- - త గి | లి - మా || టా - - డ | కు - - - న్న ||

- - స రి | గ రి గా || - - గ మ | ప ద మ గ రి ||
- - మ ను | జు - డా || - - వా - | డు - వె - - ||

స స్ని ప రి గ | పా గ మ ప ద || ప మ గ రి గ మ || పా పా ||
ద్ది ఁ మా ఁ కు | - గా - ఁ ఁ || - - ఁ ఁ ఁ - || కా - ||

- - గ మ | ప ద స ని దా || ప ద ని ద ప మ | ప గ మా పా ||
- - చ న | వు - - - న || వె - - న - - | గ - - గా ||

దా గ మ | పా - ద స ని దా || ప ద ని ద ప మ | ద సా - ని స ||
- స - | మ్మ - - తిం - - || చ - - కుం - - | డి తే - - ను ||

- - స రి | గ మ ప మ గ మ గ రి || స స స ని | స రి గ రి స ని ధా ||
- - ఘ న | త - - - యే - - - || ది చు ల - | క - - - ద - - ||

ప ద ని సా - | స రి ని ద ప || రి స రి ని స ద | ని ప ద మ ప గ మ ప || దా
న - - - - | మే - - - - || గా - - - - - | క - - - - - - - || -

||అంగన||

అవతారిక :

"అనేక జన్మముల నెత్తిన నేను యెందరు సతులను, సుతులను బంధువులను పొందితినో, ఎందరికి నేను సతీసుత బాంధవులలో నొకడినైతినో ఎట్లు తెలియును ? ఐనను వాసనలు మాత్రము నన్ను వదలకున్నవి. ఎప్పటికప్పుడు మరపున పడెడి యీ అనుబంధములను త్రెంచుకొనుటకై శ్రీ వేంకటేశ్వరుని శరణువేడి ఆతని యందు మనసును లగ్నము చేసితిని" అయ్యవారు చెప్పు చున్నారు.

రామక్రియ—ఆది

ఎందరు సతులో యెందరు సుతులో
యిందు నందు నెల్లెరిగే నేను ! ॥పల్ల వి॥

మలయుచు నాయభిమానములని నే
కెలన నిపుడు వెదకే నంటే
పలుయోనులలో పలుమా (మ) రు బొడమిన
చేమరి నా తొలి జన్మ-బులను ! ॥ఎందరు॥

గరిమెల బాణి గ్రహణము సేసిన
సిరుల చెలుల గలసే నంటే
తరుణుల గురుతుల తలపున మరచితి
పరగిన బహు కల్పంబుల యందు ! ॥ఎందరు॥

శ్రీ వేంకటగిరి చెలువుని యాజ్ఞల
భావించియె కరి చై కొంటి
తావుల జూడగ తగిలిన కోర్కుల
భావరతుల బెంబడి మనసందు ! ॥ఎందరు॥

ప. పా ప మ గ రి గా । మ ద ప మ । గ రి సా ॥
ఎం ద రు స తు లో । ఎం - ద రు । సు తు లో ॥

సా రి సా ని సా । స రి గ రి । గ మ పా ॥
యిం దు నం దు నె । ల్లై రి గే - । నే - ను ॥ ॥ఎందరు॥

చ. ప ప ద ద ని ద ప మ । గ మ ప మ । గ రి రి స ॥
మ ల యు చు నా - య ఖి । మా - న ము । ల ని నే - ॥

స గ రి గ ప మ ప ద । ద ని సా ని ద । పా - - ॥
కె ల న ని పు డు వె ద । కే - - నం - । చే - - ॥

ప మ ప ద ని ని సా । గ రీ గా ప మ । గ రీ స స ॥
ప లు యో - ను ల లో । ప లు మా రు - । బొ డ మి న ॥

ద ని స ని స రీ స ని । ద ప ప మ । గ రి సా ॥
చ ల మ రి నా - తో లి । జ - న్మం - । బు ల ను ॥ ॥ఎందరు॥

అవతారిక :

ఇందు దక్షిణ నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని చేతలను దెప్పి పొడుచుచు "నీ గుణము లెరుగనా, చన విచ్చినచో నీవు అంటు బచ్చలి వలె వేళ్లు నాటు కొనుచు అలము కొందువు. అలనాడు గోపికలను పెండ్లాడ లేదా ! ఇంకను అదృష్ట వంతులగు కామినులను ఎందరినో కామించి, నిన్నేమియు అన జాలని దానవగు నన్ను గలిసితివి. నేను నీ అలమేలు మంగను గానా" అని నాయిక అనుచున్నది

రామక్రియ — ఝంపె

అవునయ్య నీ సుద్దు లటు వంటివి
జవళితో నంటు బచ్చలి వంటి వాడవు ! ॥పల్లవి॥

చెలరేగి యెడ లేని చేతలెల్లా జేసివచ్చి
వెలయ నిప్పుడు నన్ను వేడుకొనేవు
పలుమారు నీ చేత బాసలు గొన వెరతు
కలువ కంటుల యెడ కాత రీడ వనుచు ! ॥అవునయ్య॥

వాడ వారిపై నెల్లా వలపులు చల్లి వచ్చి
యీడ నాతో నేడలేని యిచ్చలాడేవు
కోడె కాడ నీ వోజ కొనియాడ సిచ్చితయ్యా
జాడతో నింతుల యెడ చంచలుడ వనుచు ! ॥అవునయ్య॥

పెక్కు గోపికల నెల్లా బెండ్లాడి యిట వచ్చి
గక్కున నా కొగిట గలసితివి
నిక్కి శ్రీ వేంకటేశుడ నే నలమేల్మంగను
కక్కసించ నోప నీవు గబ్బి వాడవనుచు ! ॥అవునయ్య॥

కృం : 25–20

ప. ప మ గా రి ॥ సా రి గ రి స స ని ॥ స రి గా గ రి । గా - - - ॥
అ వు న య్యా ॥ నీ - - సు - - ద్దు ॥ ల టు వం టి - । వి - - - ॥

మ గ మ ప ధా । సా స ని సా ॥
జ - వ ళి తో । నం టు - బ ॥

స ని ద పా ప మ । గ ద ప మ గ రి స రి గ మ ॥
చ్చ - లి వం టి - । వా - - - డ - వు - - - ॥ ॥అవునయ్యా॥

చ. ప ద పా ప మ । గ గ రి గా గ ॥ స రి గా ప మ । గ రి సా స ॥
చె ల రే గి - । యే డ - లే ని ॥ చే త లె ల్లా - । చే సి వ చ్చి ॥

- స స రి సా - ని । స రి గ రి గ ॥ ప మ ప ద ని ద । ప మ పా - ॥
- వె ల య ని - - । ప్పు డు న - న్ను ॥ వే - - డు - కో । నే - వు - ॥

- ప ద ని ద । ని స రి స ॥ - స రి గ గ ప మ । గ రి స స స ॥
- ప లు మా రు । నీ చే - త ॥ - బా - స లు - - । గొ న వె ర తు ॥

- స స రి సా - ని । ద ప ద ని ॥ - పా ద ని ద ప పా । ప మ గ రి గ మ ॥
- క లు వ క ం - - । టు ల యె డ ॥ - కా త - రీ - - । డ - వ ను చు - ॥

ప మ గా రి । సా రి గ రి స స ని ॥
అ వు న య్యా । నీ - - సు - - ద్దు ॥

అవతారిక :

"జీవులకు దక్కిన దైవమై వేంకటాద్రి యందు నెలకొని యున్న యీతనిని సేవించి తరించరాదా ! మానవుల నాశ్రయించి అందని వానికి అర్రులు చాచుచు, చంచలము లగు విభవముల నాశించుచు తిరుగుట బుద్ధిహీనతకాదా ! బల పరాక్రమములు, తెలివి తేటలు, అంద చందములు పొందినను శ్రీ వేంకటేశ్వరుని కటాక్షమును పొందిన సుఖసంతోషములు కలుగవు సుమా !" అని అయ్యవారు చెప్పుచున్నారు.

రామక్రియ—రూపకం

ఎంత లేదు చిత్తమా యీతలేల మోతలేల
వంతులకు బారనేల వగరించనేలా ! ॥పల్లవి॥

దక్కనివి గోరనేల తట్టుముట్టు పడనేల
చిక్కి నంతకే సంతసించ రాదా
ఒక్కమాటే వుప్పుడిని వుపచాప మంద నేల
చక్కజాడ దగినంతే చవి గొనరాదా ! ॥ఎంత॥

పొరి పొరి వేడ నేల బడలిక పడనేల
మీరి దైవ మిచ్చినంతే మెచ్చరాదా
వీరిదై పొడవెక్కి విరుగ బడగనేల
చేరి యుండినంతకే చేచాచరాదా ! ॥ఎంత॥

జీవుల గొలువనేల సిలుగుల బడనేల
శ్రీ వేంకటేశుడాత్మ జిక్కి వుండగా
దావతి పడగనేల దప్పుల బొరలనేల
కైవళమైనందుకే గతి గూడ రాదా ! ॥ఎంత॥

ఫ : 11-181

ప. పా । ద పా మ ।। గా । రి గా - ।। పా । మ గా రి ।। సా । రి గా మ ।।
ఎం । త లే దు ।। చి । త్తమా - ।। యీ । త లే ల ।। మో । త లే ల ।।

ప ద । సం దని సా ।। ని ద । ని దా ప ।।
వం - । తు లా - కు ।। ఖా - । ర నే ల ।।

ప ద । పదని సం సం ।। ని ద । ని ద పా ।।
వ గ । రిం - - - చ ।। నే - । - - ల ।। ।।ఎంత।।

చ. పా । ద ప ప మ ।। గ ప । మ గ రి రి ।।
ద । క్కు ని వి - ।। గో - । ర నే - ల ।।

సా । రి గా మ ।। గ రి । సా సా ।।
త । ట్టు ముట్టు ।। ప డ । నే ల ।।

సా । రి గా మ ।। పా । ప ప ద ప ।। దని సం । ని ద ని ద ।। పా । - - - - ।।
చి । క్కి నం త ।। కే । - సం - త ।। సిం - - । చ రా - - ।। దా । - - - - ।।

పా । ద పా ద ।। దని సం । సం సం సం రిం ।।
ఒ । క్క మా ఱే ।। వు - ప్పు । - లి ని - ।।

గ రిం । గ గ పం మ ।। గ రిం । రిం సా సం ।।
వు ప । తా - ప - ।। మం - । ద నే ల ।।

సా । రిం గా రిం । సి రిం । సం ని ద ప ।। ప ప । మ గ రిం ।। గా । మ పా - ।।
చ । క్క జా డ । ద గి । నం - తే - ।। చ వి । గొ న - ।। రా । - దా - ।।
।।ఎంత।।

అవతారిక :

"శ్రీ వేంకటేశ్వరుడా నీవు దేవుడవు. నేను మానిసిని, సామాన్యుడను, చపల చిత్తుడను, సంసార బద్ధుడను. జీవాత్మ పరమాత్మ అనునని తల్లి బిడ్డలవలె యెడబాయక దేహముల యందుండునని నీవు వెలయించిన విజ్ఞానము చాటుచున్నదే! నాయందే నీ వుండి నేను తప్పులు చేయుచుండినచో ఊరకుందువా! నన్ను పెంచ్చరించి ఉద్ధరింపవలదా! నూతికట్టపై కి బిడ్డడు పోవ తల్లి చూచుచు నూరకుండునా? అట్లే నన్ను పాపముల నుండి రక్షించుట నీ పని గాదా" అని తన ఆరాధ్య దైవమగు వేంకటనాథుని అయ్యవారు దండించి యడుగుచున్నారు,

ఇది తాళ్ళపాక పెద తిరుమలాచార్యులవారి రచన.

రాగ లక్షణము :

బౌళి రామక్రియ అనునది ప్రాచీన రాగములలో నొకటిగా తోచుచున్నది. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కానరాకుండుట వలన ఇది ఇప్పుడు లుప్తమై పోయినట్లే భావించ వచ్చును. కాని బౌళి రామక్రియ అను పేరునందు సూచింపబడినట్లు ఆరోహణమున బౌళి, అవరోహణమున రామక్రియ నుంచి ప్రయత్నించినచో ఇది యొక అందమైన రెండు రాగముల మేళవింపు వలె స్ఫురించుచున్నది.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని స ద ప మ గ రి గ రి స

ఇందు సంచారములు, ప్రయోగములు పాడి, అనుభవ పూర్వకముగా తెలుసుకొన వలసి యుండును.

బౌళి రామక్రియ — ఆది

అనాథుల రక్షించేది అన్నిటా బుణ్యము గాదా
నేనగి నూతి కట్టబిడ్డ బట్టవలదా! ॥పల్ల వి॥

నావలె మత్తుడవా నానా భోగలోలుడవా
కావించి బుద్ధి యెఱుగని వాడవా
భావించ నే జీవుండను ప్రకృతి యిట్లైతేనేమి
దేవుడవు నాలోనుండి తెలుపగ వలదా ! ॥అనాధుల॥

చంచల చిత్తుడవా సంసార బద్ధుడవా
పొంచి నా వలెనే నీ వంచనుడవా
ముంచి తెరువెఱుగని మూఢుడ నైతినేమి
యెంచి సంగడీడవు యెచ్చరించ వలదా ! ॥అనాధుల॥

యేమఱిటి వాడవా హీన గుణము వాడవా
పామరపు నేతల బాగు వాడవా
నే మానిసి నైతేనేమి నీవు శ్రీ వేంకటేశ్వర
దోమటి చుట్టమవు పొందుగా గావ వలదా ! ॥అనాధుల॥

అ : 21-866

ప. స సా రి గా పా । ప ద ద ప మ గ । పా - - ॥
అ నా ధు ల ర । డిం - చే - - - । ది - - ॥

పా ద పా మ గ రి । గా ప మ గ రి । సా - - ॥
అ న్ని టా - పు - । ణ్యము - గా - । దా - - ॥

గ ప ప ద ద స స ని । స ని ద ద ని । దా పా ॥
పై నగి - నూ - తి - । క - - ట్ట - । ఱి డ్డ ॥

ప గ పా ద ని ద ప ప మ । గ ప గ రి । సా - - ॥
బ - ట్ట - - - - వ - । ల - - - । ద్దా - - ॥ ॥అనాధుల॥

చ. పదపాపమగరి । గపగరి । సా - - ॥
ఏ - మరే - టి - । వా - డ - । వా - - ॥

పగపాదాసా । సనిదా । పా - - ॥
పా - మ ర పు । నే - త । ల - - ॥

పాదప గరిగా । పా - - । - - - - ॥
ఖాగు - వా - డ । వా - - । - - - - ॥

పమగాపా దా । సరిగరి । గా గా ॥
నే - మా ని సి । నై - తే - । నే మి ॥

గాపమగా రీ । సారిగరిస । - సనిదా ॥
నీ వు - శ్రీ మే । క - - - చే । - శ్వ - రా ॥

పదసా సారిగరిస । సా సనిప । దపదా ।
దో - మ టి - - - - । చు ట్ట - - । మ - వు ॥

పగపదసనిదప । పమగరి । సా - - ॥
పొం - దు - గా - కా - । న - వ ల । దా - - ॥ ॥అనాధుల॥

అవతారిక :

ఇందు స్వాధీన పతిక యగు నాయికను చెలులు "ఈమె పెనగులాడు చున్నది ప్రియునితో వాదులాడుచున్నది. ఇట్లు చేయవచ్చునా! నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు తన వద్దికి రాగా మొక్కవలదా! ప్రియములు పలుక వలదా! అతని మనసు రంజింప చేయవలదా? ఈమెకు బుద్ధులు చెప్పవలెను రం"డని తమలో తాము హెచ్చరించు కొనుచున్నారు.

ఖౌళి రామక్రియ—చతురశ్ర ఏక

ఇద్దరు నొక్కచే యెప్పుడును
బుద్ధులు చెప్పరే పొలతుకలూ! ॥పల్లవి॥

చలమున నూరకే సాదించీ యెలి
తలపు దెలియకే తన పతిని
కలి ముదిసి మేడిదె గాక తొలుతనె
కలక దేరుచరే కామిమలు! ॥ఇద్దరు॥

విచ్చన విడిగా వెంగెము లాడి
గచ్చుల యలుకల కాంతునిని
హెచ్చి గోరి రేక యేరుగా నెపుడే
మచ్చిక సేయరే మానినులు! ॥ఇద్దరు॥

పనివడి కూడుచు బంతము లాడి
ఘనుడగు శ్రీ వేంకట విభుని
ననలే విరులై నాటకమును పనె
పెనగి మొక్కించరే ప్రియ సఖులు! ॥ఇద్దరు॥

ప. సాసరి | గాపమ | గమగరి | సా - - ||
ఇద్దరు | నొక్కలే | ఎ - ప్పుడు | ను - - ||

పగపద | సనిదద | పదపమ | గమగరి ||
బు - ద్ధులు | చె - ప్పరె | బొలతుక | ము - - - || ||ఇద్దరు||

చ. గమపద | దపపప | గపపద | దపపా ||
పని వడి | కూ - డుచు | బు - తము | లా - డి ||

సరిగగ | పమగరి | గగపద | పా - - ||
ఘనుడగు | శ్రీ - వేం - | కట విభు | ని - - ||

సరిగా - ప | గరిసా | సరిగప | గగసస ||
నన లే - - | విరులై | నా - టక | మును పనె ||

పదసా | నిదా | పదపమ | గరిసా ||
పెనగి | మొక్కిం | చరే ప్రియ | సఖులు || ||ఇద్దరు||

అవతారిక :

మొదటి నాయిక స్వాధీన పతిక. "ఇంక నీతో ఆనలు పెట్టనేల! అలుకలు పోవనేల, నీకు లోనైన దానను గనుక నన్ను జూచి నీవు ఏమైనను చేయుదువు. నవ్వెదవు, హేళన చేసెదవు నాపై బీరములు పలికెదవు, నీ గుణములను విమర్శింపక నీకులోనైతిని గదా! నీ సరసములకును చనవులకును కరగి నేను మువిగితిని, ఇంకేమున్నది?" అని ఈమె నాయకునితో చెప్పుకొని ఆతని కొంచె తనములకు వాపోవుచున్నది.

పొ॥ రామక్రియ—తిశ్రఏక

అన నింకే మున్నది అలుగ నేమున్నది
కనుగొనలనే చూచి కరగుట గాక ! ॥అన॥

నవ్వు నవ్వా పెల్లును నాలి సేయ పెల్లు నీకు
రవ్వగా నే మోహించి రాపైన యందుకు
యెవ్వరితో దగవూ లిక నాడే నేను
జవ్వనాన నొంటి నేను జడియుట గాక ! ॥అన॥

బిగియ నమరునూ బీరాలు నమరునూ
తగవు లెంచక నిన్ను దగ్గరిన యందుకు
జగడమూ పెల్లదూ సాదించ పెల్లదూ
మొగమోటమున నేనే ములుగుట గాక ! ॥అన॥

సరసము దక్కెనూ చనవెల్లా నెక్కెనూ
మరగి నీ కొగిట నేను మలచిన యందుకు
తెరయెత్త బనిలేదు దిష్టము శ్రీ వేంకటేశ
నిరుగ నీ రతిజిక్కి నత మౌట గాక ! ॥అన॥

కృం : 26–148

ప. స రి గా ప మ | గ మ గా రి స || స స రి ని స ధ ని | ఫ ధ ని సా ||
అ న నిం క - | నే - ము న్న ది || అ లు గ నే - ము - | స్న - - ది ||

ప మ గ ప దా | స ని ద రి సా || ని స ద ని ప ద | మ ప గ మ గ రి ||
క ను గొ న ల | నే - చూ - చి || క ర గు - ట - | గా - - - క - || అన||

చ. ప మ ప ద ని చా | ప ద ద ప ప మ పా ||
న వ్వు న - - వ్వా | జె - ల్లు - - - ను ||

గ ప పా ద ప గా | గ ప మ గ రి సా ||
నా లి నే - - య | జె ల్లు - ని - కు ||

స రి గ ప ద ప గ రి | స రి గా గ రి రి సా ||
ర వ్వ గా - - - నే - | మో - - హిం - - చి ||

స రి గా పా | ప మ దా పా ||
రా - వై న | యం - దు కు ||

గ ప ప ద సా సా | స రి గా గా ప మ గ రి ||
యె వ్వ రి - - తో | త గ వూ లి - - క - ||

స రి స ని ద ని | ప ద సా సా ||
నా - డే - నే - | - - ను - ||

స స ని ప ద స ని ద ప | పా ప ను ప ద ప మ గా ||
జ వ్వ - - నా - - న - | నొం టి - నే - - - ను ||

గ ప ద సా ని | ద ని ప ద మ ప గ మ గ రి సా ||
జ డి యు ట - | గా - - - - - క - - - - || ||అన||

అవతారిక :

ఈ రచన యందు "దాన వాంఛకుడై, దుష్టశిక్షణ చేయువాడై, శిష్టులను రక్షించుటకు స్థిరమైన సంకల్పము కలవాడై తిరు వేంకటగిరి యందు వేంచేసి యున్న శ్రీపతిని పురుషోత్తముని, నరహరిని - అమరులు, ఋషి, శౌనకాది మునులు కొలిచి తరించిరి. ఇందుకు ప్రమాణము వేదములే. తరించెడి తలపు గల జీవులకు దిక్కు అతడే" అని అయ్యవారు పదే పదే ఆ స్వామి గుణములను గానము చేయు చున్నారు

బొళి రామక్రియ — త్రిపుట

పలికెటి వేదమె ప్రమాణము
తలచిన వారికి తత్వము సుండి !

నరహరి యజాండ నాయకుడు
సురలితనినె సంస్తుతించిరి
పురుషోత్తముడిదె భూమికి యీ
హరి గొలువని వా రసురులు సుండి ! ॥పలికెటి॥

కమాలా రమణుడె ఘనుడు
అమరులె మ్రొక్కుదు రాతనికి
విమతుల దునిమె విష్ణుడు
తమి బూజించక తగు గతి లేదు ! ॥పలికెటి॥

భావజ జనకుడు బ్రహ్మము
సోవగ గొలిచిరి శుకాదులు
శ్రీ వేంకటపతి చెబువుడు
దైవ శిఖామణి దలచరో బుధులు ! ॥పలికెటి॥

ప. ప దా | స ని దా || ప మ ద | ప మ గ రి ||
ప లి | కె - టి || వే - - | ద - మె - ||

సా రి | గా గా || ప మ ద | పా ద గ ||
ప్ర - | మా ణ || ము - - | - - - ||

గ పా | ద ని ద ప || ప మ గ ద | ప మ గ రి ||
త ల | చి - న - || వా - - - | రి - కి - ||

స రీ | గా పా ద ప || ప మ గ రి | సా - - ||
త - | త్య ము - - || సుం - - - | డి - - || ||పలికెటి||

చ. ప దా | దా దా || ప ద ని ద | ద ప పా ||
న ర | హ రి || య - - - | జాం - డ ||

ప మ గా | దా దా || పా - | - - - - ||
నా - - | య కు || డు - | - - - - ||

స రీ | గా పా ద ప || గ రీ | సా సా ||
సుర | లి త - - || ని - | నె సం ||

ప దా | స రి గ రి || గా - | - - - - ||
స్తు తిం | - - - చి || రి - | - - - - ||

గ ప మ | ద ప దా || సా ని | రీ రీ ||
పు రు - | షో - త్త || ము - | డి దె ||

స రీ | గ ప మ గ రీ || గా - | - - - - ||
భూ - | మి - - కి - || యా - | - - - - ||

స రీ । రీ రీ ॥ స సా । స ని ద ప ॥
హా రి । కో లు ॥ వ ని । వా - - - ॥

గ ప ద స ని । దా పా ॥ ప మ గ ప గ రి । సా - - ॥
ర సు - - - । రు లు ॥ సు - - - - - । డి - - ॥ ॥ లికెటి॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వాధీనపతిక రూప గర్విత, ముగ్ధ. ఈమె చేష్టలను గమనించిన చెలి "ఏమమ్మా! కొంగువట్టి వెనుక వెనుక తిరుగు నాథునితో నిట్లు చెనగులాడుదురా? చెంతకు వచ్చిన యాతనికి నీ చేతులతో పిడెమియ్యరాదా? ఉయ్యాల మంచముపై నీ సరసన కూర్చుండ నీయరాదా? అతడు చేజాచి నిన్నందుకొనగా అనుమతిచ్చి అలముకొన రాదా? ఓయమ్మా! నీ యందు ఎంత భక్తిగల వాడే నీ నాథుడు. శ్రీ వేంకటరమణుడు అతనితో నేలనమ్మా యీ బిగువులు?" అని అలమేలు మంగాదేవికి హితవులు చెప్పుచున్నది.

రాగలక్షణం :

మోహన అతి ప్రాచీనమగు రాగము. ఇది యిప్పటి 65వ మేళమగు కళ్యాణి జన్యము.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణము : స ద ప గ రి స |

వెంకటముఖి సంప్రదాయమున దీనిని భూపాంగమని చెప్పియున్నారు. నవీనులు 'స దా' అనునప్పుడు కించిత్కాకలి నిషాదమును, 'పా గా' అనునప్పుడు కించిత్ప్రతి మధ్యమమును 'గ ప దా' అను నప్పుడు ధైవతమును కంపింప జేయుచు కైశికి నిషాద ఛాయలు పలుకు నట్లును, 'స రి గా' అనునప్పుడు గాంధారము నందలి కంపనములలో శుద్ధ మధ్యమపు ఛాయలు వినబడుచుండునట్లును పాడుచున్నారు. ఇది సంప్రదాయము కాదు.

మోహన (అమరసింధు)— రూపకం

ఎంత బత్తో నీ మీద నీ రమణుడు
చెంత నుండి ఇయ్యగదే చేతికి భాగాలు! ॥పల్లవి॥

పయ్యెద కొంగు వట్టి పతి నీతో బెనగీని
ఇయ్యకొని రాగదవే ఇంటికి నేడు
చెయ్యార నప్పటి నీ చెక్కు నొక్కి వేడుకొనీ
వుయ్యాల మంచముపై గూచుండ గదే సఖుడా! ॥ఎంత॥

నెట్టుకొన గాగిలించి నిన్ను నొడ బరిచిని
అట్టెకానిమ్మన గదె అతని తోను
వొట్టుకొని పాదము నీ వొడి మీద జాచిని
గుట్టుతో నానతిచ్చి నూకొన గదె మాట ! ॥పంత॥

చెలరేగి మంతనాన శ్రీ వేంకటేశు డెనసె
అలమేలు మంగవు నీ వలమ గదె
పలు మారు నవ్వుతాను బాసికము గట్టీని
చలమెల్లా నీడేరె చల్లగదె నేస !

కృం : 25–115

ప. స రి గ స రి || గా ద ప ద ప గ రి స ||
ఎం త బ - తో || ని - - - - మీ - ద ||

1. గ ప ద సా - ద ప గ || ద ప గ రి సా - - ||
ని - - - - ర మ ణు || డు - - - - - - ||

2. గ ప ద స రి గ గ రి సా స ద || రి స ద ప ద ప గ రి గ రి సా ||
ని - - - - - ర - మ ణు - || డు - - - - - - - - - - ||

3. ప ద స రి గ ప గ రి సా స ద || స రీ స ద ప ద ప గ రి సా ||
ని - - - - - ర - మ ణు - || డు - - - - - - - - - ||

4. ప గ ద ప దా స ద రి స రీ || సా రి గ రి స ద ప పా ద ని ద ప గ రి ||
ని - - - - ర - మ - ణు || డు - - - - - - - - - - - - - ||

1. స రి గ ప గ రి గ రి సా || స ధ ఫా ధ ధ సా ||
వెం - క - న్ను - - - డి || ని - య్య గ ద వే ||

సరిగారిగపాగపదా || పదసాదపదపగరి ||
చే - - తి - కి భా - - || గా - - లు - - - - - || ||ఎంత||

2. సరిగపగరిగరిసా || గపదసదపదపా ||
చెం - త - నుం - - - డి || ఇ - య్యా - గ - ద వే ||

సరిగపగరిగరిసా || దసదపదప రిగరిసరిస ||
చే - - - తి - కి - భా || గా - - - - - లు - - - - - || ||ఎంత||

చ. గపపాపాదపపగ || పదసాదపగరిరిస ||
ప య్యో ద కొం - - - || గు - - వ - - - టి - ||

గగదపదపగరి || సరిగపగరిగరిసా ||
ప తి ని - - - తో - || చె - న - గీ - - - ని ||

ధససారిసధఫదా || సరిగారిగపదపా ||
ఇ య్యా కో - - - - ని || రా - - గ - ద - వే ||

గరిగాపదసాదా || పా - - - - ||
ఇం - టి కి - - నే || డు - - - - ||

సాసారిసదపదా || సరిగపగరిగరిసా ||
చె య్యా - - - - ర || న - - - ప్ప - టి - నీ ||

దాసరిగరిగరిసా || దసరిసదపదా ||
చె క్కు - నో - - - క్కి || వే - డు - కో - నీ ||

సరిగాసరిసా || పదనాపదపా ||
వు - - య్యా - ల || మం - - చ ము వై ||

పగదపదాసదరిసరీ || సారిగరిసదపపాదసదపగరి ||
ళూ - ర్ఛిం - - ఢ - గ - ద || వే - - - - స - డు - - - - స - ||
||ఎంత||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక విరహోత్కంఠిత, ముగ్ధ, స్వీయ. ఈమె తన నాథునికై ఎదురు చూచుచు, తాను అతని చెంత నుండిన వేళలలో తనకు గలిగిన అనుభవములు, ఆనందములు తలచుకొని వగచుచు, "చెలి నంపితిని, వలనగు నామె మాటలను విని వచ్చినో రాదో! నా యందు ప్రేమగల నా స్వామి తన వెనుకటి యనుభవములను తలచునో లేదో! కాని నాకు మాత్రము నా చెక్కులను నెపములతో నంటినచొప్పు, నా హారములను సవరించెడి చందము, మొలనూళ్లు దిద్దిన విధము, కౌగిళుల నలమిన రీతులు తలచుకొనినచో నా మనసు నిలువ కున్నది" అని తన కడకున్న ప్రియ సఖులకు చెప్పుకొనుచున్నది.

మోహన (అమరసింధు)— రూపకం

తలచిన దేహము నిలువదు తా నను దలచునో తలచడో
వలనుగ జెలి మాటలు విని వచ్చినో రాడో ! ॥పల్లవి॥

శిరసున నంటిన పుసుగిటు చెక్కుల జారెడి ననుచును
ఉరవడి దివియుచు గొన గోరూదిన చందములు
మురిపెపు మొలనూళ్ళపై (ళులపై) మొగపుల సొబగులు చూచుచు
నరుదుగ గరమున నక్కడ నంజెడి యాసలును ! ॥తలచిన॥

చెనకుల వీడెపు రసమిడె సెలవుల జెదరెడి ననుచును
నునుపగు గోళ్ళ (ళుల) వాతెర నొక్కిన చందములు
పెనగొను ముత్యపు సరముల పెక్కువ దీర్చెద ననుచును
చనవున జనుగవపై జే చాచిన చందములు ! ॥తలచిన॥

వుద్దపు నడపుల లోపల నొయ్యన పాదము జారిన
నొద్దికతో ననుగౌగిట నొరసిన చందములు
నిద్దపు దిరువేంకటగిరి నిలయుడు నను దనకౌగిట
నద్దిన కస్తురి చెమటల నలమిన చందములు ! ॥తలచిన॥

కృం : 12—8కృ

ప. - గ పా ద సా ద ద || ప ప ప గ ద ప గ రి సా ||
- త ల చి న దే - || హా ము ని - లు - వ - దు ||

- స రీ గ సా రి రి || రి రి గా ద ప గ రి సా ||
- తా - న ను ద ల || చు కో ద ల - చ - డో ||

2. - గ పా ద సా స రి గా || రీ స ద ప గ రి ||
- త ల చి న దే - - || హా ము ని లు వ దు ||

- స రీ గ సా రి రి || రి రి గా ద ప గ ర సా ||
- తా - న ను ద ల || చు కో ద ల - చ - డో ||

- స ధా స రీ గ రి || స రి గా రి గ పా గ ప ధా ||
- వ ల ను గ చె లి || మా - - టు - లు వి - ని ||

పా ద ప ప గ ప ద సా || - - ద ప ద ప గ రి గ రి || స రి
వ - - - - చ్చి - నో || - - రా - - - డో - - - || - - ||తలచిన||

చ. - స రి గ రీ సా రి స స ధ || స స ధ ఫ ధ ధ ||
- శి ర సు న నం - - - - || టి న పు ను గి టు ||

సా ప స ఫ ధ సా || ధ స రీ స రి గా రి గ పా ||
చె క్కు ల జా - - || రె - డి న - ను చు - - ||

- గ ధా ప ధా గ ప || రి గ స రి గ రి ||
- ఉ ర వి డి ది వి || యు చు కొ న గో - ||

- గ పా ద సా ద ప || ద గ పా - - ||
- రూ - ది న చం - || ద ము లు - - ||

- గ పా ద దా ప ద రిం స || దా ప ద గా పా ||
- ము రి వె పు మొ - ల - || నూ - - ళ్ళ వై ||

- ప దా స సా స రిం గా || రిం స రిం ద స స ||
- మొ గ పు ల సొ - గ || సు లు చూ - చు చు ||

- స రి గ పా గ రి || స స రి ధ స స ||
- అ రు దు గ గ ర || ము న న - క్క డ ||

- ప గా ప దా సా || - - ద ప ద ప గ రి గ రి || స రి
- నం - వె డి యా || - - స - లు - ను - - - || - -

||తలచిన||

NR44'I24
3S M80·2

రాగముల పట్టిక

అనుబంధము

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
1.	సామరావళి	3	స రి మ ప ద ని స	స ని ద ప మ గ రి స
2.	భూపాళం	8	స రి గ ప ద స	స ద ప గ రి స
3.	ధన్యాసి	8	స గ మ ప ని స	స ని ద ప మ గ రి స
4.	ఆహిరి	8	స రి స గ మ ప ద ని స	స ని దా ప మ గ రి స .
5.	నాగవరాళి	8	స రి గ మ ప మ ద ని స	స ని ద మ ప గ మ గ రి స
6.	హెజ్జజ్జి	13	స రి గ మ ప ద స	స ని ద ప మ గ రి స
7.	మాయామాళవ గౌళ	15	స రి గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
8.	మంగళకైశిక	15	స రి గ మ ప మ ద ని స	స ని ద ప మ గ రి స
9.	మలహరి	15	స రి మ ప ద స	స ద ప మ గ రి స
10.	పాడి	15	స రి మ ప ద ప ని స	స ని ప ద ప మ రి స
11.	బౌళి	15	స రి గ ప ద స	స ని ద ప గ రి స
12.	మేచబౌళి	15	స రి గ ప ద స	స ని ద ప గ రి స
13.	గుండక్రియ	15	స రి గ మ ప ద ని స	స ద ని ప ద మ ప మ గ రి స
14.	సావేరి	15	స రి మ ప ద స	స ని ద ప మ గ రి స
15.	గౌళ	15	స రి గ మ రి మ ప ని స	స ని ప మ రి గ మ రి స
16.	సాళంగనాట	15	స రి మ ప ద స	స ని ప ద ప మ గ రి స
17.	లలిత	17	స గ మ ద ని స	స ని ద మ గ రి స
18.	భైరవి	20	స గ రి గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
19.	నాగగాంధారి	20	స రి మ గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
20.	శ్రీ	22	స రి మ ప ని స	స ని ప ద ని ప మ రి గ రి స
21.	కన్నడగౌళ	22	స రి గ మ ప ని స	స ని ద ప మ గ స
22.	మనోహరి	22	స గ రి గ మ ప ద స	స ద ప మ గ రి స
23.	సైంధవి	22	ని స రి గ మ ప ద ని	ని ద ప మ గ రి స ని ధ
24.	హిందోళ	22	స గ మ ద ని స	స ని ద మ గ స
25.	రీతిగౌళ	22	స గ రి గ మ ని ని స	స ని ద ప ద ని మ గ రి స
26.	మాళవశ్రీ	22	స గ గ మ ప ని ని స	స ని ద ప మ ప ని మ మ గ స
27.	పళవంజరం (పలమంజరి)	22	స గ మ ద స	స ని ద ప మ గ మ రి స

28.	శుద్ధదేశి	22	స గ రి గ స రి గ మ ప మ ని ద ప ని స	స ని ద ప మ రి మ గ రి స
29.	మధ్యమావతి	22	స రి మ ప ని స	స ని ప మ రి స
30.	ముఖారి	22	స రి మ ప ద ని ద స	స ని ద ప మ గ రి స
31.	వేళావళి	23	స రి గ మ ప ద స	స ని ద ప మ గ రి స
32.	నట్టనారాయణి	28	స రి గ మ ద ని ద స	స ని ద ప మ గ మ రి స
33.	నారాయణి	28	స రి మ ప ద స	స ని ద మ రి స
34.	మాళవి	28	స రి గ మ ప మ ద ని స	స ని ద ని ప మ గ మ రి స
35.	కాంభోజి	28	స రి గ మ ప ద స	స ని ద ప మ గ రి స
36.	బలహంస	28	స రి మ ప ద స	స ని ద ప మ రి మ గ స
37.	యదుకులకాంభోజి	28	స రి మ ప ద స	స ని ద ప మ గ రి స
38.	కుంతలవరాళి	28	స మ ప ద ని ద స	స ని ద ప మ స
39.	ఆందోళి	28	స గ మ ద ని ద స	స ని ద ప మ గ రి స
40.	కేదారగౌళ	28	స రి మ ప ని స	స ని ద ప మ గ రి స
41.	శంకరాభరణం	29	స రి గ మ ప ద ని స	స ని ద ప మ గ రి స
42.	కురంజి	29	ని స రి గ మ ప	ద ప మ గ రి స ని
43.	దేవక్రియ	29	స రి మ ప ద స	స ద ప మ రి స
44.	బంగాళ	29	స రి గ మ ప ద ప స	స ని ప మ గ మ రి స
45.	శుద్ధవసంతం	29	స రి గ మ ప ద ని స	స ని ద మ ప మ గ రి స
46.	ఆరభి	29	స రి మ ప ద స	స ని ద ప మ గ రి స
47.	నీలా బరి	29	స రి గ మ ప ద ప ని స	స ని ద ని ప మ గ రి గ స
48.	సామ	29	స రి మ ప ద స	స ద ప మ గ రి స
49.	బిలహరి	29	స రి గ ప ద స	స ని ద ని ద ప మ గ రి స
50.	దేశాక్షి	29	ప రి గ ప ద స	స ని ద ప మ గ రి స
51.	దేవగాంధారి	29	స రి గ రి మ ప ద ని స	స ని ద ని ద ప మ గ రి స
52.	ఆహిరినాట	29	స గ మ ప ని ద ని స	స ని ప ద ని ప మ గ స
53.	సామంతం	30	స రి గ మ ప ని స	స ని ద ని ప మ గ రి స
54.	ఛాయానట	34	స రి గ మ ప మ ప స	స ని ద ని ప మ రి స
55.	నాట	36	స రి గ మ ప ద ని స	స ని ప మ రి స
56	వరాళి	39	స గ రి గ మ ప ద ని స	స ని ద ప మ గా రి స
57.	రామక్రియ	51	స గ రి గ మ ప ద ని స	స ని ద ని ద ప మ గ రి గ రి స
58.	బౌళిరామక్రియ	51	స రి గ ప ద స	స ని స ద ప మ గ రి స రి గ
59.	మోహన	65	స రి గ ప ద స	స ద ప గ రి స

అన్నమాచార్యులవారి

అధ్యాత్మ శృంగార సంకీర్తనలు

(స్వరసహితము)

తృతీయ సంపుటము

స్వరరచన : 'కళాప్రవీణ' మంచాళ జగన్నాథరావు

సంపాదకులు : వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ



SRI PADMAVATHI AMMAVARU



SRI VENKATESWARA SWAMIVARU

తొలిపలుకు

శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తుడు, పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో ఇదొక సరికొత్త ప్రయత్నం. సంకీర్తనాచార్యులుగా ముప్పది రెండువేలకు పైగా రచనలను రూపొందించి పాడిన వాగ్గేయకారుడు అన్నమయ్య. వారి సంగీతం 'యీ విధంగా వుండి వుంటుంది' అని ఊహించి సాధ్యమైనంతవరకూ వారు ఉదహరించిన రాగములలోనే సంగీతపు వరుసలను కూర్చి, ప్రతికీర్తనకు అవతారికతో బాటుగా రాగలక్షణములను కూడా చేర్చడం ఒక విశిష్టమైన పద్ధతి. ఈ పద్ధతి కష్టసాధ్యమైనది. విద్వాంసులకు, ప్రారంభకులకు, అందుబాటులో ఉండేలాగున, స్వర లిపిని రూపొందించి, ఒక సమగ్రతను ఈ గ్రంథానికి సంతరించారు మంచాళ సోదరులు.

తాళ్ళపాక వారి వంశం సంగీత సాహిత్యాలకు నిలయం. అదొక అమూల్యమైన నిధి. ఒక రత్నభాండారం. ఆ భాండారంలో అమూల్యాలైన రత్నరాసులెన్నో అసంఖ్యాకంగా ఉన్నాయి. వాని నుండి శ్రీ మంచాళవారు ఈ సంపుటిలోనికి కొన్నింటిని మాత్రమే ఎన్నుకొన్నారు. ఈ కీర్తనలకు సంగీతాన్ని సమకూర్చి మన కందించిన 'కళాప్రవీణ' మంచాళ వారు సరస సంగీత సాహిత్యప్రియుల అభినందనలను అందుకొన్నారు.

ముప్పదిరెండువేల కీర్తనలలో 'తన స్వామి' శ్రీ వేంకటేశ్వరుని 'మన స్వామి'గా భావించి, భజించి, అనిర్వచనీయమైన రసానుభూతిని అనుభవించిన అన్నమయ్య ప్రతిపలుకు, మధుర భక్తిభావ భరిత మనడంలో సందేహం లేదు.

తాళ్ళపాక వారి చరిత్ర సమగ్రంగా వ్రాసిన డాక్టర్ వేటూరి ఆనందమూర్తిగారికి, సంగీత ప్రశస్తిని వ్రాసిన సంగీత విద్యాసాగర, గానసాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవ మూర్తిగారికి, 'వాగ్గేయకారులలో అన్నమయ్య స్థానం' అన్న అంశాన్ని గురించి విపులంగా వివరించిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి మా ధన్యవాదాలు.

పరంపరగా వెలువడే ఈ సంగీత కావ్యకుసుమాలను ఎవరెంతగా ఆదరించగలిగితే మా ప్రయత్నాలు అంతగా సఫలీకృత మవుతాయని మనవి. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

తొలిపలుకు

(తృతీయ సంపుటము)

అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ప్రయత్నములలోని తృతీయ కుసుమ మిది.

ఈ సంపుటమున సంగీత ప్రశస్తిని ప్రాసి యిచ్చిన మహామహోపాధ్యాయ, ఆంధ్ర ప్రదేశ్ ఆస్థాన వైణిక విద్వాంసులు శ్రీ ఈమని శంకరశాస్త్రి గారికి (Chief Producer, All India Radio), 'ఒకమాట' ప్రాసిన 'కళా ప్రపూర్ణ' రావూరి భరద్వాజ గారికి మా ధన్యవాదములు.

సంగీత విద్వాంసులు, విద్యార్థులు, సంగీత రసికులు యీ సంగీత కావ్య కుసుమాలను ఎంత ఆదరించ గలిగితే మా ప్రయత్నాలు అంత సఫలీకృత మవుతాయని మనవి. సెలవు!

పి. పి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్య నిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

తాళ్ళపాకకవుల చరిత్ర - సంప్రదాయము

అన్నమయ్య

పరమ పురుషుని ఆకృతికి ప్రకృతిగా తాళ్ళపాక కవులు ఎత్తి నిలిపిన సంకీర్తన కళా మందిరమునకు అచ్చమైన మతము పునాది సంస్కృతాంధ్రములు కట్టడపు శిలలు శతక వచన సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి యారాధ్య దైవము శ్రీ వేంకటేశ్వర స్వామియే. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ ప్రాకారములు మధుర కవితలు ద్వార వాకిళ్లు సార్వజనీనము స్వాభావికమునయిన ఉత్తమ భావసంపద తన్మందిర శ్రీ భండారము ఆ కవులు తామే అర్చకులు. భక్తియే భగవత్ప్రసాదము. నృత్యగానములే స్వామికంగ రంగ భోగములు రసిక వర్యులే యాత్రికులు ఇదియే వారి కవితాస్వరూపము.

గత పది వందలేండ్లలో వర్ధిల్లిన ఆంధ్ర సాహిత్య చరిత్ర యొక్క గౌరవ భారము నత్యధికముగా తమ భుజస్కంధముల మీదనే మోసిన వారిలో పదునైదవ శతాబ్దిలో ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాక కవి పుంగవులే ప్రముఖులు. ఆనాడు వాఙ్మయ రంగమున వారు సాధించక వదలిన ప్రక్రియలేదు. సాధించని నవ్యత కాసరాదు. చేయని ప్రయోగమును లేదు, చెందని ప్రయోజనమును లేదు. మార్గకవితను మన్నించుచునే దేశి కవితను తీర్చిదిద్దినారు. పద రచనా ప్రక్రియకు పరికల్పకులై భక్తికి పట్టాభిషేకము గావించి స్వామివారి కూడిగము చేసినారు. సాహిత్యమును ప్రజల కందుబాటు లోనికి దెచ్చి పరువును బరువును గల ప్రజాకవులై వాసి కెక్కినారు. సాహిత్య నృత్య సంగీత విద్యల కాశ్రయ స్థానముగా సంకీర్తన రచనా ప్రక్రియ నొక సమాహార కళా స్వరూపముగా ఆవిష్కరించినారు. తాము ఆడి, పాడి తరించినారు. కన్నవారిని, విన్నవారిని తరతరాలు తరింప జేసినారు 'నానాటి బతుకు నాటకమును' అన్ని కోణములందును తమ సంకీర్తన దర్పణమున బట్టి చూపి కానక కన్న కైవల్య శ్రీని ప్రతిఫలింప జేసివారు. తాళ్ళపాక వారు పెక్కురొక కుటుంబముగా మని ఒక్క భావసూత్రము మీదుగాచని, లోకమునకు మార్గదర్శకులైనారు. ఆ తాళ్ళపాక కవిపుంగవులలో ఆద్యుడు అన్నమాచార్యుడు. ప్రముఖులు తక్కిన పరివారము వారు.

'చిన్నన్న ద్విపద కెఱగును
పన్నుగ పెద తిరుమలయ్య పదమునకెఱగున్
మిన్నంది మొఱనె నరసిం
గన్న కవిత్వంబు పద్యగద్య శ్రేణిన్'

అని యీ పరివారమువారి ప్రతిభను తెనాలి రామకృష్ణ కవి ప్రస్తుతించినాడు. కాని వైయన్నిటి యందును అన్నమాచార్యునిదే అందె వేసిన చేయి. 'ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున నవముగా' ఆయన సంతరించిన రామాయణము, 'సురలకు నరులకు సొరిది విన విన నరుదు తాళ్ళపాకన్నమయ పదములు' అని మన్నన కెక్కిన రీతిగా 'సరసత్వమున దాళసముఖముల్ గాగ పరమ తంత్రములు ముప్పది రెండువేలు' లెక్కకుదేలగా-పలికిన-పదములు; వినుతికెక్కు విధమున సకల భాషల యందును ఆయన చేసిన 'ప్రతిభలేనినానా ప్రబంధములు' తన పరివారము వారికి ఉద్బోధకములై విఖ్యాతిని చేకూర్చి పెట్టినవి అందుకే.

"శ్రుతులై శాస్త్రములై పురాణ కథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమ వీధులై విపుల మంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైల వల్లభ రతి క్రీడా రహస్యంబులై
నుతులై తాళమపాక అన్నమయవచోనూత్న క్రియల్ చెన్నగున్"

అనిన యలనాటి చిన తిరుమల భావముతో శ్రుతి గలిపి నేటికిని మనమల్లే వాని నారాధించుట!

ఇప్పుడు తాళ్ళపాక కవులను గూర్చిన చారిత్రక విషయ మించుక స్మరింతము.

సంగమ రాజుల పాలనమునే ప్రాభవము నందిన సాళువ నరసింహరాయని కాలము మొదలుకొని, యారవీటి రాజుల పలుకుబడితో నేలుబడి సాగించుకొనిన తుళువ సదాశివరాయల యంతము వరకును గలనడిమి కాలమున తిరుపతి క్షేత్రము మహోచ్ఛదశ ననుభవించినది. సరిగా ఆ దినములలోనే స్వామియను గ్రహమున తిరుపతిలో తాళ్ళపాక కుటుంబము వారు నెలకొని ఆ క్షేత్ర సౌభాగ్యమును పదివేల జిహ్వాలతో పాడియాడి లోకమునకు జాటినారు. తిరుపతి వేంకటేశ్వరస్వామివారి యనుగ్రహమున తాళ్ళపాకవారి పేరు ప్రఖ్యాతు లతిశయించినట్లే తాళ్ళపాకవారి మూలమునను తిరుమలస్వామికి ప్రశస్తి యెక్కువైనది. అవినాభావ సంబంధమున వీరికి పరస్పరము కీర్తి పెచ్చినదనియే చెప్పవచ్చును. ఇంతవఱకు నెవ్వరు ఏ క్షేత్రమునకును చేయని సేవను తాళ్ళపాకవారు తిరుపతికి చేసినారు. ఇంతపరకు నెచ్చటను నే కవి సంఘమును గాంచని ఖ్యాతిని వారు గాంచినారు. విజయనగరరాజులు వేంకటాచల క్షేత్రమువకు చేసిన సేవయంతయు నొకయెత్తు; తాళ్ళపాకవారు చేసిన దొక యెత్తు. సాళువ నరసింగరాయని సమకాలికుడుగా వర్తిల్లిన తాళ్ళపాక అన్నమాచార్యుడు మొదలుకొని సదాశివరాయల తరువాతి కాలమువఱకును విఖ్యాతితో వర్తిల్లిన యీ వంశమువారు ఆంధ్ర భాషా సాహిత్యములకు, సంగీతమునకును మాత్రమే కాదు మతమునకును, తిరుమల క్షేత్రమునకును గూడ విశేషమగు సేవగావించిరి. వారి సేవ నేటికిని అక్షర రూపమున తిరుపతిలో నునకు దర్శనీయమగుచున్నది.

తాళ్ళపాకవారు నందవర వంశీకులు. వైదిక బ్రహ్మణులు. ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రులు. భారద్వాజసగోత్రులు. పొత్తపినాటి సీమలోని తాళ్ళపాక గ్రామమున (తాళ్ళపాక నేటి కడపజిల్లా రాజంపేట తాలూకాలోనున్నది) వర్తిల్లినవారు. వీరి జన్మస్థానము తాళ్ళపాక గ్రామమే యైనప్పటికిని, ఈ వంశాంబుధికి చంద్రముడైన అన్నమాచార్యుని మొదలుకొని వీరందరును (క్రీ. శ 15, 16 శతాబ్దులలో) తిరుమల తిరుపతులందే స్వామి సన్నిధిని స్థిరనివాస మేర్పరచుకొని అక్కడే కాలము గడపిరి. దేశమంతయు దిరిగి వైష్ణవమత ప్రచారము గావించిరి. స్మార్త బ్రాహ్మణులయినప్పటికిని అదివణ్శంగోపయతుల శిష్యులై మతము పుచ్చుకొని వీరు వైష్ణవులైనారు. వైష్ణవ మతమునకును వేంకటాచలం క్షేత్రమునకును ఎనలేని రీతిని కైంకర్య మొసర్చి ధన్యజీవనులయినారు. తాత్త్వికులై, వేంకటాద్రీశునకు పరమభక్తులై, సార్వజనీనమును, తాత్త్విక మతమును నగు విశిష్టాద్వైతమును లోకమును జాటుటకై దీక్షా కంకణులైనారు. తామనుభవించిన తన్మతాను భూతి వైశిష్ట్యమును పదిమందికి పంచిపెట్టుటకై తహతహ లాడినారు. సంగీత సాహిత్యములను సాధనములుగా గొని తత్త్వదృష్టితో మత సాహిత్య సంగీతములకు మేలు కలయికను చేకూర్చి కళాలక్ష్మి కందాలు దిద్దినారు. ప్రాత నెలిగి క్రొత్తను క్రొంగ్రొత్తగా నావిష్కరించినారు. అనుభవించి భూతమునందలి మాలిమిని తొలగించి లక్ష్యాలోకమున భావియందలి మేలిమిని వర్తమానమున మహనీయముగా సాధింప జాలినారు.

వీరశైవమత ప్రచారమునకై భక్తి సామర్థ్యముల నంకితము గావించుకొని సాహిత్యమునే సాధనముగా గొని క్రొంగ్రొత్త రీతులను వెలయించిన అలనాటి శైవకవుల నవ్యతయు, మతమన్నది నేత్రపట్టమై సాహితీ చంద్రాలోకనము గోల్పోయి అంధకారమున తడవులాడుకొనుచుండిన అశురాస్యులకు మహాకవిత్వ దీక్షావిధిబూని రసాలోకనము గల్పించిన తిక్కనగారి మనీషయు, తాళ్ళపాకవారిలో అతిరమ్యముగ మేళవించిన వనవచ్చును. ఆంధ్ర సాహిత్య గౌరవ భారమును వారు కలసి మోసినంత ఈ కుటుంబము వారొక్కరొక్కరే మోసినారు. అందుకే ఆంధ్ర వాఙ్మయ ప్రపంచమున తాళ్ళపాక వారికి విశిష్టమగు స్థానమున్న దనుట. తాళ్ళపాక వారొక్కరుకారు పలువురు. వారును భిన్నులుకారు. ఒక్క కుటుంబము వారు ఆ యొక్క కుటుంబమువారే పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు, పురుషులు, స్త్రీలు అందరు కలసి ఒక్క సంస్థగా చేరి కళారాధనము గావించు స్వామిసేవలో తరించినారు. క్రీ. శ. 15–16 శతాబ్దులలో వర్తిల్లి ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాకవారి వంశమున తాళ్ళపాక అన్నమాచార్యుడు (అన్నమయ్య. అన్నయాచార్యులు, అన్నయార్య మొ॥ నామాంతరములు) ఆయన భార్య తిమ్మక్క, ఇంకను, తాళ్ళపాక నరసింహకవి, తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు, తాళ్ళపాక చిన తిరుమలయ్య, తాళ్ళపాక అన్నయ్య, తాళ్ళపాక పెదతిరువేంగళనాథుడు, తాళ్ళపాక చిన్నన్న, తాళ్ళపాక కోనేటి తిరువేంగళ నాథయ్య, తాళ్ళపాక తిరువేంగళప్ప ముఖ్యులు.

సుప్రసిద్ధులగు నీ తాళ్ళపాక వారిలో వంశఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుడు క్రీ. శ. 1424లో జన్మించినట్లు తెలియుచున్నది. అటుపై నీ తాళ్ళపాక వారిలో సుప్రసిద్ధ రచయితలగు వారి కాలమితిని స్పష్టముగా నెఱుగుటకు దగిన శాసనాధారములు కొన్ని క్రీ. శ. 1553, 1559, 1564 సంవత్సరముల వఱకును కాననగుచున్నవి. ఆ మీద కూడ నీ వంశమువారు వర్ధిల్లి నేటికిని ఆంధ్రదేశమున విద్యా వివేకములతో వర్ధిల్లుచున్నారు. కాని రచయితలుగా విద్వాంసులుగా పేరుపొందిన తాళ్ళపాక వారిలో చినతిరుమలాచార్యుని తనయుడగు తిరువేంగళప్పయ, పెదతిరుమలాచార్యుని కుమారుడగు కోనేటి తిరువేంగళ నాథుడును గడపటివారుగా గ్రహింపవచ్చును. క్రీ. శ. 1564 సంవత్సరము వఱకును వీరి శాసనములు కాననగు చుండుటచేత అప్పటికిని మఱి కొంతకాలము తరువాత వఱకును (ఆళతాబ్ది యంతమువఱకు) గూడ స్వామిసేవయు సారస్వతారాధనము గావించుచు సంపదభి వృద్ధులతో వారు వర్ధిల్లియుందు రనదగును.

అనగా దాదాపు ఒకటిన్నర శతాబ్ది కాలము విజయనగరరాజుల పరిపాలనాకాలమున వీరు విఖ్యాతితో వెలసి వైష్ణవ మతమునకు ఆంధ్రభాషకును సంగీతకళకును నిరుపమానమగు సేవ గావించినారన్నమాట! మన దేశ చరిత్రలో రాజకీయ మత సాంఘిక, భాషా సారస్వత రంగములలో స్వర్ణయుగమని ఖ్యాతిగాంచిన ఆ కాల ఖండముననే తాళ్ళపాకవారు వర్ధిల్లి ఆ గౌరవ భారము నెంతగానో తమ భుజస్కంధములపై మోసి యుండురనుట అతియోశక్తి కాదు.

తాళ్ళపాకవారి సంకీర్తనపు రాగిరేకులలో ప్రారంభమున నీ శాసనాక్షరములు లిఖింప బడియున్నవి.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౭౬ అగునేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళ నాథుండు ప్రత్యక్షమైతేను ఆది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౭౨౪ అగునేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు తిరువేంగళ నాథుని మీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనములు"

క్రీ శ. 1424లో జన్మించిన అన్నమాచార్యులకు పదునారవయేట, అనగా క్రీ.శ. 1440లో, స్వామి ప్రత్యక్షమాయెను. అది మొదలుగా సంకీర్తన రచన గావించుకొనుచు ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్యగారి మహిమ విని టంగుటూరి పరిపాలకుడుగా, దండనాథుడుగా నుండిన సాళువ నరసింహరాయడు బహుళ క్రీ.శ. 1460-80ల నడుమ వారి స్నేహమపేక్షించి యుండును. అన్నమాచార్యుని యాశీర్వాద బలమున నాతడు క్రమముగా విజయ పరంపర

అన్నమయ్య క్రీ.శ. 1503తో నిర్యాణమందెను. అంతకు పూర్వమే అతడు, మరుమడగు చిన తిరుమలాచార్యునకు బ్రహ్మోపదేశము కావించెను. ఈ బ్రహ్మోపదేశానంతరము తాతగారు కొంతకాలము జీవించియుండినట్లు మనుమని సంకీర్తనలను బట్టి తెలియవచ్చుచున్నది. 1496-98 ప్రాంతములలో చిన తిరుమలయ్య యుపనయనము జరిగినదనుకొన్నచో నాతని జన్మము 1488-90 ప్రాంతమగును. అప్పటికి చిన తిరుమలయ్య తండ్రి పెద తిరుమలయ్యకు 30 ఏండ్లనుకొన్నను అతని జన్మము 1458-60 ప్రాంతమగును. అనగా అన్నమయ్యకు 80 ఏండ్ల వయస్సు చూటిన పిదప ద్వితీయ సుతానమగు పెద తిరుమలయ్య కలిగినాడన్నమాట.

అన్నమయ్య నిర్యాణ సంవత్సర మాస దినములు స్పష్టముగా నెరిగిన మనకు అతని జనన మాస నక్షత్రాదికమును గూర్చిన వివరములు రాగిరేకులందు లేకుండుట కొంత గొఱతయే గొల్పుచున్నది. అయినను ఆ లోపము ఇతర సాధనముల మూలమున తీరుచునేయున్నది. చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్ర మూలమున "చక్కని గ్రహము లుచ్చసున మూడలర. అనుపమ లగ్నంబునందు వైశాఖమున విశాఖను జగంబున నుల్లసిల్ల, జనియించె నన్నమాచార్యుండు—' అని యున్నది. వైశాఖపూర్ణిమ విశాఖా నక్షత్రమున అన్నమయ్యగారి జన్మ నక్షత్రోత్సవ కైంకర్యము జరుపబడుచు డినట్లు తిరుపతి శాసనము లందున్నది. వీనిని పరిశీలించి క్రీ శ. 1424 క్రోధి వైశాఖపూర్ణిమ విశాఖా నక్షత్రమున అన్నమయ్య జన్మించినాడనవచ్చును. నిర్యాణము క్రీ శ. 1503 దుర్ముఖినామ వత్సర ఫాల్గున బహుళ ద్వాదశినాడు. కావున నీతడు 79 ఏండ్లు జీవించినాడు. సాళ్వ నరసింహరాయనియు, తత్పుత్రుడు ఇమ్మడి నరసింహరాయనియు కాలమున వర్తిల్లినవాడు.

ఆలయ సంకీర్తనాచార్యులై పరమపదనివాసుని భక్తి శ్రద్ధలతో నర్చించినయట్టి తాళ్ళపాక వారిలో కొందరి శాసనములు మాత్రమే నేడు మనకు లభ్యములగుచున్నవి. ఈ వంశ విఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుని కుమారుడు పెద తిరుమలాచార్యుని యొక్కయు, తద్వంశీకులు చిన తిరుమలాచార్య తిరువేంగళ నాథులయు శాసనములు దాదాపు పాతిక వరకు తిరుపతిలో నున్నవి. ఇక తాళ్ళపాక వారి ప్రస్తావన గల శాసనములు విజయనగర రాజుల కాలమునకు చెందినవి మఱికొన్ని యున్నవి. వీనిని ఒట్టి విజయనగర రాజుల కాలమున తాళ్ళపాక వారెట్టి ప్రాభవమున వర్తిల్లిరో, స్వామివారి కెన్ని విధముల కైంకర్య మొనర్చిరో తెలియనగును

వీరు కొన్ని కొన్ని గ్రామములను, కొంత సొమ్మును శ్రీభండారమున కనేక సందర్భములలో సమర్పించి, తన్మూలమున వివిధ కైంకర్యముల కేర్పాటులు గావించిరి కొన్ని నూతన నిర్మాణములను గావించిరి కొన్నిటిని పునరుద్ధరించిరి. కొన్ని నూతనోత్సవముల నారంభించిరి. సంకీర్తన పాకూపాలతో స్వామి నర్చించి "సంకీర్తన భండారము" నొకదానిని నెలకొల్పిరి. ఆ వ్యవస్థ నిర్విఘ్నముగా సాగుటకై తగిన జాగ్రత్త వహించిరి. ఆత్మశుద్ధితో, భక్తిశ్రద్ధలతో వర్తిల్లి ఆచార్యపురుషులై శిష్యులను, అనుయాయులను గూర్చుకొని సుప్రసిద్ధులగు వారి సమకాలికుల కెందరికో మార్గదర్శకులై మనిరి.

తాళ్ళపాకవారు తిరుపతి క్షేత్రమునకు చెందిన సంకీర్తనాచార్యులు. ఆంధ్రదేశమున శాస్త్రీయమగు సంకీర్తన సంప్రదాయ పద్ధతులకు మూల పురుషులు. విజయనగర ప్రభువుల మన్ననలంది సంకీర్తన వాక్పూజలతో స్వామినే అర్పించిన ఆచార్య పురుషులు. వారిలో క్రీ. శ. 1440 నుండి సంకీర్తన రచనకు బూనిన తాళ్ళపాక అన్నమాచార్యుడే ఆది పురుషుడు. ఆతడు జన్మించిన పదునారవ యేట స్వామి ప్రత్యక్షమయితేను అది మొదలుగా క్రీ శ 1503 నకు సరియగు దుందుభిఫాల్గుణ బహుళ ద్వాదశి వరకును దినమున కొక్క కీర్తనకేని తక్కువ కాకుండ తిరువేంగళనాథుని మీదను అంకితముగా శృంగార వైరాగ్య కీర్తనలను విన్నవించు గావించెను. ముప్పది రెండు వేలకు పైగా నాతడు సంకీర్తనలను రచించెనట! తదుపరి తత్పుత్రులనల్లే బహుళ సంఖ్యలో సంకీర్త రచన గావించిరి. తొలుత వీరు తమ రచనలన్నియు తాళపత్రములందే లిఖించుకొని యుండి నప్పటికిని చెక్కుచెదరకుండ వానిని శాశ్వతముగా నుంచి కాపాడుటకై తరువాతి కాలమున వాని నెల్ల రాగి రేకులపై కెక్కించిరి. తిరుమల మీద స్వామిహారి బంగారువాకిలికి సమీపమున నొక సంకీర్తన భండారమును నెలకొల్పి యందు వానిని సురక్షితముగా నుంచిరి. ఇట్లు అసంఖ్యాకములుగా నున్న వారి రచనల నెల్ల రాగి రేకులపై కెక్కించి, సంకీర్తన భాండాగార కార్య నిర్వహణమునకు వారొక చక్కని వ్యవస్థను కల్పించిన వివరములు మనకు తాళ్ళపాకవారి శాసనములలో క్రీ. శ. 1580 సంవనే తెలియనగుచున్నవి.

దాదాపు ఒకటిన్నర శతాబ్దికి పైగా తిరుపతిలో నెలకొని దీక్షా బద్ధకంకణులై యాంధ్రుల మత సాంస్కృతిక రంగములో నూతనోత్తేజమును గల్పించిన తాళ్ళపాక వంశీకులందరును విద్యావిశారదులే ప్రాయికముగా నందరును కవి పండిత గాయకులే. వారిలో నొక్కక్క రొకరిని మించి యొకరుగా బహు కృతులను రచించిరి. బహుళములదు సాహితీ ప్రక్రియలను సాధించిరి. తమకు పూర్వమున్న సాహితీ ప్రక్రియలన్నిటి నాకళించుకొని యనుసరించి కవితారంగమున నూతన ప్రయోగములను గావించిరి. పూర్వ సాహితీ మార్గముల యథేచ్ఛావిహారము గావించి నవ్యమార్గముల నావిష్కరించిరి. అలనాటి సాహిత్యాకాశమున నీ తాళ్ళపాక కవి చంద్రులకు గల స్థానమెట్టిదో తెలిసికొనుటకు బహుసాహితీప్రక్రియలలో రచితములైన వారి కృతి బాహుళ్యమును గూర్చి తెలియుటవసరమే. తెలియవచ్చినంతవరకు చూడగా 15, 16 శతాబ్దులలో వర్తిల్లిన తాళ్ళపాక వారివియు, వారి బందుగులవియు రచనలు, సంకీర్తనములను వదలి, దాదాపు నలువది రెండు వరకు లెక్కకు తేలినవి. వానిలో నేటికి 20 కృతులకు పైగా ప్రకటితములు. మరికొన్ని కృతుల లభ్యములు. ఇక తాళ్లపాక వారి రచనలలో ప్రధానములైనవి, వారి సంకీర్తనములు. ఇవి అధ్యాత్మ శృంగార సంకీర్తనములని రెండు తెఱగులు. అన్నమాచార్యుడును, తత్పుత్రుడు పెద తిరుమలాచార్యుడును, తత్పుత్రుడు చిన తిరుమలాచార్యుడును మన మెరిగినంతలో సంకీర్తన రచయితలుగా గుర్తింపనగుచున్నారు. వీరిలో అన్నమాచార్యుడొక్కడే "పరమతంత్రములు ముప్పది రెండువేలు" యోగ వైరాగ్య శృంగార మార్గములననుసరించి ప్రవాసినట్లు చిన్నన ప్రవాసిన అన్నమాచార్య చరిత్రను బట్టి తెలియుచున్నది. అటుపై పెద చిన తిరుమలాచార్యులిక నెన్ని విరచించి యుండిరో ఆ వివరములు

తెలియరావు. కాని నేడు వానిలో కొన్ని మాత్రమే రాగి రేకులపై చెక్కబడి తిరుపతి దేవస్థానమున పదిల పరుపబడి కాననగుచున్నవి. మరి కొన్ని అహోబలము (శ్రీ) రంగాదులలో కూడ నున్నట్లు తెలియుచున్నది. వానిని కూడ తిరుపతి దేవస్థానమువారు సేకరించి క్రమముగ ప్రకటించుచున్నారు. ఏమైనను పై మువ్వురు రచయితలవి సంకీర్తనలు చెక్కబడిన రాగిరేకులే తిరుపతిలో నేడు మనకు 2600 వరకున్నవి. అనగా రేపన కాలువంతున సంకీర్తనముల మొత్తము సంఖ్య దాదాపు పదునైదు పదునారు వేల నడుమనుండును. వానిలో దాదాపు మూడు వేలు ఆధ్యాత్మ కీర్తనలు మిగిలినవి శృంగార కీర్తనలు. వీనిని బట్టి చూడ తాళ్ళపాకవారు సాహితీ ప్రక్రియలలో వైవిధ్యము సాధించుట మాత్రమే కాదు, కృతి బాహుళ్యమునందును అవధులు దాటిపోయినారనవలసి యున్నది.

తాళ్ళపాక వంశ విఖ్యాతికి మూలపురుషుడు అన్నమాచార్యుడు సంగీత సాహిత్యములం దసాధారణ పాండిత్యమును, సంస్కృతాంధ్రములందనితర సాధ్యమగు కవితా శక్తియు గలవాడు. 'హరికీర్తనాచార్యుడు'. 'పదకవితాపితామహుడు' పంచమాంగ సార్వభౌముడుద్రావిడ వేదమును తెనుగు చేసినవాడు. వైష్ణవకావ్యములను, శతకములను, క్షేత్రమహాత్మ్యములను మాత్రమేకాక తన్మత ప్రచారమునకై నూతనముగా తెలుగున బదకవితకు దొడగిన వాడును. ముప్పది రెండువేలకు పైగా నీతడు తిరువేంగళనాథ దేవుని పేర శృంగారాధ్యాత్మ కీర్తనలను రచించినాడు. అవి యెల్ల వైష్ణవ తత్త్వము మూల్లె గట్టిన ముత్యాలమూటలు.

తాళ్ళపాకవారి చరిత్ర – సంప్రదాయము – సమన్వయము

తాళ్ళపాక కవులను గూర్చిన మన యెఱుకకు తిరుపతి శాసనములును రాగిరేకుల లోని వారి సంకీర్తనలును, వారి ఇతర కృతులును, ఇటీవల (1949లో) లభ్యమై ప్రకటింపబడిన అన్నమాచార్య చరిత్ర ద్విపదయు ప్రధాన సాధనములు. ఇక గ్రంథస్థములైన విషయములు కొన్ని అనుస్యూతముగా వినవచ్చుచున్న ఇతిహాసములు మరికొన్ని ఇతర సాధనములు.

సమీక్షించి సత్యమరయు నుద్దేశ్యముతో గొన్నింటినిట నుదాహరించుచున్నాను.

1. సంప్రదాయ కథనము

పుదుకోటలో నుండిన పుణ్యపురుషులు (శ్రీ) గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్య కోటిలో నొకరగు (శ్రీ) పి ఎల్. కృష్ణమూర్తి (హైదరాబాద్) గారు గురుముఖమున తాము విన్న వార్తలు వివరించుచు చెప్పిన విషయములలోని ముఖ్యాంశము లివి కొన్ని.

1.1. తాము అనుసరించుచున్న భజనసంప్రదాయ పద్ధతి తొలుత రూపు దిద్దుకొన్నది తాళ్ళపాక లోనే-తాళ్ళపాకవారి మూలమనసే.

1.2. తాళ్ళపాక వారిలో అన్నమయ్య చిన్నమయ్య అని ఇరువురు ప్రసిద్ధులు వీరిలో చిన్నమయ్య అనువారే భజన పద్ధతికి మూలపురుషులు.

1.3. చిన్నమయ్యకు కడుపులో శూలబాధ యుండెడిది. అది యాతనికి తిరుమల మీద యాలయమున గరుడగంభమువద్ద పొర్లు దండము పెట్టుటతో తొలగిపోయినది. అతడు గొప్ప భక్తుడై సంకీర్తన రచన గావించెను.

(శ్రీ) గోపాలకృష్ణ భాగవతారుగారి కుమారులను, తండ్రిగారి వలెనే భక్తిమయ జీవితమును గడుపుచు సంప్రదాయము ననువర్తించి పోషించుచున్నవారును, పుదుక్కోట నివాసియునగు (శ్రీ) సంజీవి భాగవతారుగారి మూలమున విశదములైన విశేషములివి.

1.4. అన్నమయ్యగారు తన కీర్తనలలో శృంగారము సతిశయించి వర్ణించిన కారణమున అమ్మవారికి ఆగ్రహము కల్గినది. ఆ కారణమున శృంగారపద కవియగు అన్నమయ్యను

అనుగ్రహించుచున్న స్వామివారియెడ నమ్మవారు పరాఙ్ముఖి యాయెను. అప్పుడు స్వామివారు అమ్మవారికి ఆ భక్తుని తన్మయభావము నెరుక పఱచుటకై ఒక ఉపాయము పన్నిరి. అన్నమయ్య తిరుమల నధిరోహించు తరి మార్గమధ్యమున పండ్రెండడుగుల నిడివిగల పులి యొకటి అడ్డువచ్చి నిలిచినది. ఈ పులి యెవరో కాదు శ్రీనివాసుడే. శ్రీనివాసుని భక్తుడగు అన్నమయ్య తన్మయుడై యున్న కారణమున నాతనికా మూర్తిలో నొక క్రూరజంతువు కాక అనుగ్రహార్థము గైకొన్న దశావతార మూర్తులే దర్శనమైనవి పరవళమున అన్నమయ్య.

"వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరిమీద
అడుగో కొలువై యున్నాడు....." అను కీర్తనమును పాడిరి.

ఆ భక్తుని అలౌకిక భావనకు, తన్మయ జీవమునకు నచ్చెరువందిన అమ్మవారు అలుకతీరి చేరవచ్చి భక్తుని దీవించినది

1.5. వంశపారంపర్యముగా తామనుసరించుచున్న భజన సంప్రదాయమున డోలోత్సవమున, పవళింపు సేవ సందర్భమున పాడునట్టి పాటలలో నధిక భాగము తాళ్ళపాక వారివే.

'శరణాగత వత్సల'
'గద్దెమీద వేంచేసి'
'ఎంత లేదు వైభవం బిప్పుడు నీకు
చింతదీర పవ్వళించు (శ్రీ) వేంకటాద్రిరాయ'
'చాచుకొన్నాడదిగో కాంతు డేకాంతముగ'

'నా మొఱాలకింపవే వేంకటరమణా' (రాగం—యదుకుల కాంబోజి)

'వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరి మీద'
మొదలైనవి ప్రచారములోనున్న వీరి కీర్తనలలో కొన్ని.

'దీని భావము నీకే తెలుసురా — ఓ వేంకటేశ' అని నిగూఢార్థముగర కీర్తన మొకటి కలదని కొన్ని పంక్తులుదాహరించిరి. అది వారి ఏల పదమగునని అందలి గతిని బట్టి గుర్తించితిని.

1.6. మే నెల 28—29 తేదులలో పుదుకోట్టలో జరుగు కల్యాణోత్సవ సందర్భమున తాళ్ళపాకవారి పవళింపు పాటలు 30 సంపూర్ణముగ గానము చేయుట జరుగును.

1.7. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు సంప్రదాయము ననుసరించి పాడు నీ పాటలన్నింటిని మధురలోని ఆచార్య యస్, రామనాథన్ అను వారు స్వరసహితముగ లిఖించి యున్నారు. (వానిని సేకరించి ప్రకటించు యత్నము చేయదగును)

1.8. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు ఉద్దవవారు. ములక నాటి తెలుగు బ్రాహ్మణులు. తల్లి వైపు వారు త్యాగరాజస్వామి వారి వంశము తోడి బాంధవ్యము గలవారు. వీరి మేనమామ వంశమువారు గొప్ప భాగవతులు శ్రీ వేంకటకృష్ణయ్య భాగవతారుగారు శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి మేనబావ (మేనత్తయొకరుడు, అక్కగారి భర్తయు) గొప్ప భజనపరులు. వీరి పూర్వులు దాదాపు 250 సంవత్సరములకు పూర్వము గుంటూరు సీమ నుండి మేలట్టూరు చేరినట్లు వారి వంశ కథనము.

2. గ్రంథస్థ—చారిత్రక విషయము

2.1. శ్రీ సుబ్బరామ దీక్షితులవారు తమ సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో తాళపాకము చిన్నయ్య గూర్చి యిట్లు వ్రాసిరి "ఇతడు తెలుగు బ్రాహ్మణుడు. వేంకటా చలపతి భక్తుడు, తిరుపతిలో నుండినవాడు. వెంకటరమణ విషయమై భాగవత సంప్రదాయముగా వాడుకలో గల ఉత్సవ పద్ధతి నేర్పరచిన పుణ్యపురుషుడు. దానిలో తోడయము, మంగళము, శరణు, హెచ్చరిక, కీర్తనములు ధూపదీపాలంకార నై వేద్యాద్యుపచారముల కీర్తనములు, పవ్వళింపు దివ్యనామ సంకీర్తనములు, వసంతోత్సవ కీర్తనములు, స్వామిని మేలుకొలుపుట కీర్తనములు, ఇవి మొదలైనవి యణగి యున్నవి ఇవిగాక విడి కీర్తనములు గలవు. ఇతని భక్త్యతిశయము వలన మాటి మాటికి వెంకటరమణుడు ఇతనికి సాక్షాద్దర్శన మిచ్చి మాట్లాడినట్లు పెద్దలు చెప్పుచున్నారు. భజన పద్ధతికి యితడే మూల [illegible]"

2.2. ప్రథమాభ్యాస పుస్తకమున పుట 101లో శంకరాభరణము— అటతాళకీర్తన "శ్రీహరి పాద తీర్థమై చెడని ముందు" అను దానిని, సంగీత సంప్రదాయ ప్రదర్శిని అనుబంధము B పుట 57లో కాంభోజిరాగం రూపక తాళమున 'నా మొరాలింపవే అయ్య వేంకటరమణ' అను మరియొక కీర్తనమును తాళపాకం చిన్నయ్య రచనలుగా నుబ్బరామ దీక్షితులవారు వివరించిరి,

2.3. తాళ్లపాకవారి కీర్తనము లందలి శృంగార మతిమనోజ్ఞమని మురిసి సాళ్వనరసింహరాయడు "కవులు విద్వాంసులు గాయకుల్ భూమిధవులు సామంతులు, దను జుట్టి కొలువనగ గురు మీద నభినవంబైన శృంగార యుత పదక్రీడి పాడించి" దనిసినాడట.

(చూ. అన్నమా. చ. ద్విపద. 58)

2.4. అన్నమాచార్యుని శృంగార భావనకు అమ్మవారు నొచ్చుకొన్నట్లును పిదప నాతని భక్తి తాత్పర్యములు నచ్చి మెచ్చుకొన్నట్లును, సంప్రదాయ కథనము కదా! ఇది యదార్థమే అనదగినట్లును, అమ్మవారి మాట ఎట్లున్నను సమకాలము వారలు కొందరు వీరి శృంగారము నీసడించినట్లు చారిత్రక గ్రంథస్థాధారములున్నవి.

గురురాజు చరిత్ర యందలి కథనమును మా సహోధ్యాయులు శ్రీ మహాపతయ్యగారి తోడ్పాటుతో నిట్లెరిగితిని.

"లక్ష్మీ భక్తుడు కంసాలి. ఆ వీరశైవుడు ఒక పర్యాయము శ్రీశైలమున కేగుచు గారలదిన్నెలో కమ్మరులతో వివాదమునకు దిగి, కాల్చిన యినుమును మూటగట్టి భుజాన వేసుకొని మహిమను ప్రదర్శించెను. రాచవట్టిగలోని వణిక్ శ్రేష్ఠులతో చర్చకు దిగి తనశక్తి నెరిగించెను. విల్లూరునందు గవిలింగమునకు నైవేద్యమొసగి శివభక్తులకు తన మహిమను చూపెను. శైవుడగు గంగాధరు డను రాజును వీరశైవునిగామార్చి, వాని శరీరము నుండి ప్రణవనాదమును వినిపింపజేసెను. పిదప నొక తావున తాళ్ళపాక అన్నమయ్యను, మజి కొందరు వైష్ణవులను చూచుట తటస్థించెను. తన గురువగు యాగంటీశ్వరుడే అత్యధికుడనియు నితరదైవము లనిత్యులనియు లక్ష్మప్ప సుందర గీతములను చెప్పుచుండగా పన్నగారిధ్వజాచార్యుడగు తాళ్ళ పాకన్నమయ్య శివుడె దైవతములందు కడు వృద్ధుడని పొగడు లక్ష్మప్ప గీతములలో సన్నుతమైన శృంగారరసము కానరాదని పలుకగా మాతాపితరుల విట శృంగారమును రచ్చకెక్కించునాతడు సత్పుత్రుడు కాడని వెల్లడించి, తిరుపతి తిమ్మప్పని చేతనే సత్యము పలికింతుననిచెప్పి, అచ్యుతిని గుడి యందట్లు శివుడధికుడని పలికించి, అచట కూడిన వైష్ణవుల కచ్చెరువు గొలిపి వారి మన్నన లందుకొనెను"

శ్రీ సం. శి. భూసనూర మఠ ఎం. ఏ. గారు గురురాజు చరిత్ర (1950) పీఠికలో "ఆజేపి శిదవైష్ణవాచార్య కన్నమయ్యనిగె" అని అన్నమయను కన్నమయ్యగా పేర్కొనుట

ఈ లక్ష్మాభక్తుడు శైవ సంకీర్తనములు చెప్పినట్లు తెలియుచున్నది. ఏగంటి పదాల కర్తగా ప్రస్తుతుడీతడే యగుచో వీరికి గల స్పర్ధను సూచించు నీ వృత్తాంతమును బట్టి తాళ్ళపాక వారు ఛాయా పహారుల నిసడించి చెప్పిన పదము వీరికే అన్వయించునేమో !

2.5. అన్నమయ్యయు, వయసున చిన్నవారైన పురందరదాసులను కలుసుకొని పరస్పరము సంభావించుకొనిన చారిత్రక విషయమును చిన్నన్న అన్నమాచార్య చరిత్ర ద్విపదలో పేర్కొనెను. భక్తిమత ప్రచారమునకును, కర్ణాటక సంగీత పద్ధతి రూపుదిద్దుకొనుటకును తదుపరి దాసదాసరి కూటములవారు గావించిన సమన్వయ కృషినిగూర్చి విజ్ఞులెరిగినదే !

పురందరదాసుల రచనగా ప్రసిద్ధివడసిన "కెరయనీరను కెరగెజల్లి" అను (మలహరి–త్రిపుట) ప్రారంభ గీతమును చదివి తాళ్ళపాకవారి "నీవే నేరపుకాని" అను కీర్తన చదువుడు.

దేశాక్షి : నీవే నేరవుగాని నిన్ను, బండించేము నేము
దైవమా నీ కంటె నీ దాసులే నేర్పరులు ॥
వట్టి భక్తి నీ మీద వళుకు వేసి నిన్ను
బట్టి తెచ్చి మదిలోన, బెట్టుకొంటిని
పుట్టెడు తులసి నీ పాదములపై బెట్టి
జట్టికొనిరి మోక్షము జాణలు నీ దాసులు ॥
నీవు నిర్మించినవి నీకె సమర్పణ నేసి
సోవల నీ కృపయెల్ల జూరగొంటిమి
భావించొక మ్రొక్కు మ్రొక్కి భారము నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు ॥
చెరువుల నీళ్లుదెచ్చి చేరెడు నీపై జల్లి
వరము వడసితిమి వలసినట్లు
యిరవై శ్రీ వేంకటేశ యిటువంటి విద్యలనే
దరిచేరి మించిరి నీ దాసులే పో ఘనులు ॥
(అన్నమా. సం. 8-49)

మలహరి – త్రిపుట.

కెరయ (సరస్సు యొక్క). నీరను (నీటిని). కెరెగె (సరస్సులోనే), జల్లి (చల్లి), వరవ వడెదవ రంతె (వరములందిన వారివలె), కాణిరో (కానిపించండి), హరియు (శ్రీహరి యొక్క), కరుణదొళ (కరుణవల్ల) ఆదళాగ్యవ (కల్గిన భాగ్యమును), హరి సమర్పణె (ఆ హరికే సమర్పణ) మాడి (చేసి), బదుకిరో (బ్రతుకండి), నోడి బదుకిరో (చూచి బ్రతుకండి)

సమన్వయ దృక్పథము భజన పద్ధతిలోని జీవముగా దోచుచున్నది. నేటికిని భజన గోష్ఠులలో పలుభాషలలోని కీర్తనలు పలువురి రచనలను కూర్చుకొని ఒక క్రమమున పాడు చుండుట పద్ధతిగా కానవచ్చుచున్నది. ఆనాటి సమన్వయ బీజమే నేటికిట్లంకురించి విస్తరిల్లినదని తలవ వచ్చును.

2.6. సంకీర్తన లక్షణమును ఆంధ్రీకరించిన వాడు చిన తిరుమలాచార్యుడు.

3. సంప్రదాయ ప్రదర్శనము

3.1. తిరుమల తిరుపతులందు కల్యాణోత్సవములను, జయంతి ఉత్సవము (నరసింహజయంతి ఉట్ల పండుగలు ప్రఖ్యాతములు) లను ఆరంభించి యిరుమడింపజేసిన వారు తాళ్ళపాకవారే.

3.2. దక్షిణభారతమున ఇటు తెలంగాణాడు మొదలుకొని అటు తిరువనంత పురము కొనచాకను ప్రచారమున నున్న భజన కూటముల వారి గోష్టి కలాపములలో నృసింహ కృష్ణ జయంతులు ఆంజనేయోత్సవములు రాధా కళ్యాణాదులు పలువురు భక్తుల నాకర్షించి నవిగను, మన సంస్కృతిని సంగీత సాహిత్య నృత్య విశేషములను అవిష్కరించినవిగను తోచుచున్నవి. ఇచ్చట (హైదరాబాదులో) రాధాకళ్యాణ కథాగాన ప్రదర్శనమును శ్రీ ఏ. ఎల్. కృష్ణమూర్తిగారు నిర్వహింపగను, తిరువనంతపురమున ఆంజనేయోత్సవమును శ్రీ రామస్వామి అయ్యంగారు శ్రీకళ్యాణకృష్ణన్‌గారలు నిర్వహింపగను దర్శించి యానందించితిని (వీరందరును గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్యులే). అందు వారు జయదేవుని అష్టపదులతో పాటు తాళ్ళపాకవారి కీర్తనములను కూడ నాలపించినారు. భజన గోష్ఠులలో నిట్టి కల్యాణ కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారే ఆద్యులనియు సూచించిన హారనియు చాటు తోచినది. తిరుమల తిరుపతులందు తాళ్ళపాకవారే కల్యాణోత్సవము లారంభించి నిర్వహించిన వారనుట శాసనోక్తి, కల్యాణ కథా సంబంధము గల కీర్తనములను, మంజరులను వారెన్నో రచించిరి. అన్నమయ్యగారికి తిరుమల శ్రీనివాసుడు అల్లుని వరుస— నేటి భజన గోష్ఠులందలి సీతాకల్యాణ రాధాకల్యాణ శ్రీనివాస కల్యాణాది కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారి కాలముననే బీజావాపము జరిగినట్లు తలతును.

4. సమన్వయము

4.1. తాళ్ళపాక పద కవిత్రయమున అన్నమయ్య ఆద్యుడు. సుప్రసిద్ధుడు. అటు పిదప పెద తిరుమలయ్యదే ఆస్థానము. అతడు రెండవవాడగుటయు. సంకీర్తన భండారము నెలకొల్పి లేకులను చెక్కించియు, తండ్రిగారి తరువాత బహుళ సంకీర్తన రచన గావించిన వాడీతడే అగుటయు నందుకు హేతువులు. క్రీ. శ. 1525–45 నాటి నడుమ రేఖను జెక్కించునాటికిని వీరిరువురే ప్రసిద్ధులు అందుకే 'అ. చా' – 'తి చా' సంకేతములు వారి

రేకులలో కానవచ్చినవి. చిన తిరుమలయ్య రచనలు క్రీ. శ. 1537 ప్రాంతములందు రేకుల కెక్కిన నాటికి ఈ తిరుమలాచార్యు లిరువురి రచనలను నేర్పరచి చూపుటకు "పె. తి. చా.," "చి తి. చా." సంకేతము లేర్పడినవి చిన తిరుమలాచార్యునిది రచనా ప్రౌఢత్వమును బట్టియు, కాలమును బట్టియు తృతీయ స్థానమగును. ఇది యొక దృష్టి.

4.2. మఱియొక దృష్టి-అన్నమయ్య తర్వాత అతని కుమారుడగు పెద తిరుమలయ్యయు. మనుమడగు చిన తిరుమలయ్యయు బహుకాలము జీవించి సంకీర్తన ప్రచారము, మత ప్రచారము గావించినవారే. పెద తిరుమలయ్య (క్రీ. శ. 1454–1554) నిండుగా నూరేళ్లు జీవించి నట్లున్నాడు. చిన తిరుమలయ్యయు (క్రీ.శ. 1488–1562) దాదాపు 75 ఏండ్లు జీవించెను. క్రీ శ. 1553–54 ప్రాంతములందు పెద చిన తిరుమలయ్య లిరువురును చిన కంజీవరమున కొన్ని కైంకర్యములు జరపినట్లు తెలియుచున్నది.

4.3 కనుక తాళ్ళపాకవారిలో నాలాట తండ్రి–కుమారులిరువురు (పదృష్టిలోనైనను) ప్రసిద్ధి గాంచిన వారని తెలియనగును. ఒక దృష్టిలో అన్నమయ్య 'పెద్దయ్య' కుమారుడగు పెద తిరుమలయ్య 'చిన్నయ' కానోపును మఱియొక దృష్టిలో తిరుమలయ్య లిరువురిలో తండ్రి 'పెద్దయ్య' కాగా కుమారుడు 'చిన్నయ్య' కానోపు.

4.4 అందుకేనేమో సంప్రదాయమున అన్నమయ్య, చిన్నమయ్య అని వాడుక కలిగి యుండుట లభించిన రాగిరేకుల మీది మూర్తులందును ఇరువురే కానవచ్చుచున్నారు.

వీరిలో 'చిన్నయ్య' యే, 'చిన్నమయ్య' యే దీక్షితులవారు పేర్కొన్న 'చిన్నయ్య' కాదగును. అనగా తిరుమలాచార్యు లిరువురిలో ఒకరు కాదగునన్నమాట. ఇప్పటి నా తలపు చిన్న తిరుమలయ్యయే 'చిన్నయ్య' అని :

ప్ర. చిన్నన్న–చిన్నయ్యలొక రగుదురా ?

పెద తిరుమలాచార్యుని కనూరు లైదుగురిలో ద్విపదకవిగా ప్రసిద్ధివడసిన చిన తిరువేంగళనాథుడు చిన్నన్న నామధేయుడొకడు కలడుగాని పదకర్తగా సుదపరింపబడిన 'చిన్నయ్య' అతడు కాడేమో అనిపించుచున్నది. శ్రీప్రకాశశాస్త్రిగారిట్లు వ్రాసిరి "చిన్నన్న గాయకుడనుట కిక్కడ రాగిరేకుల దుగాని గ్రంథములలోగాని యాధారములు గానరావు. చిన్నన్నకు అన్న, తండ్రి, తాత గొప్ప గాయకులుగాన యిటీవలివారు గ్రంథములనుబట్టి చిన్నన్ననే యొటిగినవాడు గాన వారి యోగ్యత నీతనికి చేర్చి చెప్పియుండవచ్చును. కాక యితడును గాయకుడేమో" (చూ. అ చ పీఠిక – పుట 95)

పోతే – శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారిట్లు వ్రాసిరి "చిన్నన్న సంకీర్తన రచన చేసినాడని నేను భావించుటకు అతనివని గాయక సంప్రదాయమున నిలచి నేటికి లభించు

రెండు కృతులాధారములని వెనుక సూచించితిని. (తాళ్ళపాక పాటలు : సం. పీఠిక, పు 2) అవి ఏ శతాబ్దిలో సుబ్బరామ దీక్షితులు రచించిన సంగీత సంప్రదాయ ప్రదర్శినియం దున్నితములైనవి శ్రీ హరిపాద తీర్థమే చెడని మందు 2 నా మొఱాలింపవే అయ్యా వెంకట రమణా. ఈ సందర్భమున తాళ్ళపాకవారి పదములు మరి రెండు నా దృష్టికందినవి. కర్త నిర్దేశములేదు చెన్నపురి వీణ రామానుజయ్య అను పండితుడు 1912వ సంవత్సరమున రచించిన మద్రాసులో ప్రకటించిన సంగీత సర్వార్థసార సంగ్రహమునందు ఇవి కలవు. ఆ పుస్తక మిపుడు దుర్లభము గనుక ఆ పాటలు నశించి పోకుండుటకై యుద్ధరించుచున్నాను యథామూలముగ.

1. గౌళిపంతురాగం అటచావుతాళం తాళ్ళపాకవారి పదము, "ఏ రీతి బొంకేవురా నాసామి.....వేణంగిరాయా ! రారా ఏటికి సిగ్గులు నా సామి....."

2. కేదారగౌళ రాగము, ఝంపె తాళము
"భామ శృంగారించు భావమే యందము
కాముని రతిపాట కాంత కీలాగు ।
పూవొకటి వికసించె పున్నమ చంద్రునివలె
పూమీద మరిరెండు పూలు బూసె
రెండు పూవుల నడుమ పూసె నొక పువ్వు
పూవుకింద ముప్పదిరెండు పూ మొగ్గలెత్తె"

3. 'ఎటువంటి రాజీకమే చెలియ నేడు
కటకటా యెందైన కంటిరా మీరు.....

(ఈకృతులలో మొదటిది తాళ్ళపాక వారిది కాదేమో ! వేంకటేశ ముద్ర దానికి లేదు. వేణంగిని లయుని పేరున్నది. మరి తాళ్లపాక వారి పాటలలో గౌళిపంతురాగము కానరాదు. తక్కినవి రెండు తాళ్లపాక వారివి కావచ్చును)

6. సమాధానము

తాళ్లపాకవారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములును శిలా కుడ్య చిత్రములును సాక్ష్యమిచ్చుచున్నవి. కాని ద్విపదకవిగా ప్రసిద్ధుడగు 'చిన్నన్న' పదములు చెప్పెననుటకు తిరుపతిలో ఆధారము లేవు. ఇక దీక్షితులవారు పేర్కొనిన 'చిన్నయ్య' విషయమందుమా— అది 'చిన్నన్న'కు గాక చిన తిరుమలాచార్యునికే అన్వయించునని నేనివుడు తలంచుచున్నాను

6.1. చిన తిరుమలయ్యయే 'చిన్నయ్య' అనుటకు హేతువులు 1. 2 4. 4., లలో

6.2. చిన తిరుమలయ్య మంగళగిరిలో సంకీర్తన 'అరుళప్పాడు'న కేర్పాటు చేసినాడు. గుంటూరు నుండలములో నాతనికి సంబంధముండినది. ద్రవిడ దేశమునకు వలస వెళ్ళిన నేటి భాగవతులు పూర్వము గుంటూరు సీమకు చెందినవారే. (1.6.,)

కనుక గాయక సంప్రదాయమున చిన్నయ్య పేర నిలిచిన రెండు కీర్తనములును చిన తిరుమలయ్యవే కాదగునని నా తలంపు. అయితే నేడు లభించిన చిన తిరుమలాచార్యుని కీర్తనల (16వ సంపుటము)లో ఈ రెండు పాటలును కానరావు పోతే 'శ్రీహరి పాదతీర్థమే' అను కీర్తనము అన్నమయ్య రచనగా అ.చ. పీఠిక (పు. 34) యందుదాహృతము, పద కవిత్రయము వారి రచనలు పరస్పరము తారుమారుగా రేకులందే కానవచ్చుట మన మెరిగిన విషయమే. కనుక ఆ రెండు కీర్తనలును 16 సంపుటము 'చి.తి' కీర్తనలందు కానరానంత మాత్రమున అవి అతనివి కావని తలవనవసరములేదు.

6.3. 'శ్రీహరి పాద తీర్థమే చెడనిమందు' అను కీర్తనను బోలినదే మాళవి రాగమున "నూరవద్దు తాగవద్దు నోరు చేదుగావద్దు చేరువ నొకచోట సంజీవి వున్నదిదివో" (16-1-54) చిన తిరుమలాచార్యుని కీర్తనము గలదు.

6.4. ఇక గాయక సంప్రదాయమున నిలిచినవియు శ్రీ శర్మగారుదహరించినవియునగు కీర్తనలు రెండు కర్త నిర్దేశములేకున్నను చిన తిరుమలయ్య రచనలే అనిపించును. పలన రామాయణ భారత భాగవత కథా విషయముల నుపమించి సంకీర్తనలు రచించుటయు, సమస్యా పదములను. పొడుపు కథలను పొడుచుటయు చిన తిరుమలాచార్యుని రచనలలో గానవచ్చు నంశములే (చూ. 16-1-1 ,29, 43)

'కానీలేరా పొడుపుగతలు పొడవమని
ఆనవెట్టి నన్నేల అడ్డగించేవు
పూని నాకతలు నీకు బొందుగా దెలియకుంటే
పాని పట్టి నీవె నా బంట వయ్యేవా' (16–2–88)
చూ, మఱియు (16–2–11)

'భామ శృంగారించు' కీర్తనము కూడ నిట్టిదే. క్షేత్రజ్ఞులిట్టివి కొన్ని తర్వాతి కాలమున రచించినారు.

'ఎటువంటి రాజీక మే' అను కీర్తనము నేను 1958లో కాపీ చేయించి తెచ్చుకొన్న తంజావూరు తాళపత్రప్రతిలో నానా విధ పదములు (వేంకటేశ్వర పదములు) అను గ్రంథమున తాళ్ళపాకవారి రచనగా కలదు. కాని అది శృంగారము జంపె తాళమున గలదు.

6.5. అన్నమయ్యగారి శృంగార కీర్తనమునందలి శృంగారమునను గూర్చిన చర్చ సమకాలమున జరిగినదనుటకు సాంప్రదాయిక చారిత్రకాధారములు సంపాదించుచున్నవి.

7. చర్చా సారము

7.1. తాళ్ళపాకం చిన్నయ్య-చిన తిరుమలాచార్యుడే.

7.2. అతడే ఉత్సవ పద్ధతికి జీవము పోసి భజన పద్ధతికి మూలపురుషుడైనాడు.

7.3. మంగళగిరిలో సంకీర్తన అరుళప్పాడునకు ఏర్పాటుచేసి కీర్తనల ప్రచారమునకు పాటుపడిన వాడీతడే.

7.4. మంగాపురమున కల్యాణ వేంకటేశ్వరాలయమున జీర్ణోద్ధారణము గావించియు తాతగారి (అన్నమయ్య) విగ్రహమునచట ప్రతిష్ఠించియు జయంత్యుత్సవములను కల్యాణోత్సవములను పర్యవేక్షించి వానికి ప్రచారము గల్పించియు స్వరసహితమైన సంకీర్తన శిలాఫలకములను చెక్కించియు, సంకీర్తన లక్షణము నాంధ్రీకరించియు ఘనత వహించిన చిన తిరుమలాచార్యుడే గాయక సంప్రదాయమున చిరకీర్తి నార్జించుకొన్న 'తాళ్ళపాక చిన్నయ్య'

7.5. తండ్రి తాతలు పోషించిన సమన్వయ మార్గమునే చిన తిరుమలాచార్యుడును పోషించెను. తాళ్ళపాక వారి ధృక్పథము సమన్వయ సామరస్య మార్గముల ననుగమించినది.

* * *

బ్రదుకును పసిడి వీణగా పలికించిన విమల గాంధర్వము నాటి ఆ తాళ్ళపాక కవి శేఖరులది. దానిని భద్రపరచిన యోర్మి తిరుమల తిరుపతి దేవస్థానము వారిది. శిలా కుడ్యము లందును తామ్ర ఫలకమందును దాగి మూగవోయి యుండిన దాని యాకృతిని విస్పష్టముగా కనుల గట్టించి లయకు దెచ్చిన నేర్మి వేటూరి వారిది ఎడద కరగించి శ్రుతికింపు గూర్చిన పేర్మి రాళ్ళపల్లి వారిది. అంతటను భాసించుచున్న కూర్మి ఆ శ్రీనివాసునిది. నేటి కీరితి శ్రీ వేంకటేశ్వర వరప్రసాద లబ్ధమైన ప్రతిభా విశేషముతో నిట్లు స్వరపూజ కుద్యమించిన కీరితి మంచాళ వారిది. స్వీకరింతము గాక!

'శ్రీనివాస్'
6/2 RT (New Vijayanagar Colony)
Hyderabad–500457

విధేయుడు
వేటూరి ఆనందమూర్తి
ఎం. ఎ. పి. హెచ్. డి.
రీడర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయము.
హైదరాబాద్.

వాగ్గేయకారులలో అన్నమాచార్యుని స్థానము

తెలుగులో పద్యకవిత్వమునకు నన్నయభట్టారకుడు ఆద్యుడుగా ప్రశస్తిపొందినట్లే పదకవితకును, దానిగానమునకును ఆద్యుడుగా ప్రవర్తిల్లిన అన్నమాచార్యులకు పదకవితా పితామహుడనే ప్రశస్తి లభించినది.

నన్నయభట్టారకునికి ముందు తెలుగులో పద్యకవిత లేదా అనిగాని, అన్నమాచార్యులకు ముందు తెలుగులో పద కవిత లేదా అనిగాని అడిగితే ప్రత్యుత్తరము (కవిసామ్రాట్టు విశ్వనాథవారిశైలిలో) ఉండినదియును లేదునుకూడ అని చెప్పవలెను. లేదంటే వారిద్దరు ఆరీతులను స్వకపోలమునుండి కల్పించి పుట్టించినారా అనీ, ఉన్నదంటే, ముందే ఉండినప్పుడు వీరి కాద్యులనే పొగడ్డ ఏ విధముగా సమంజసమూ అనీ ప్రశ్నలు పుట్టుట సహజము. ఈ రెండు పద్ధతుల కవితలయందును ఈ యిద్దరి ఆచార్యత్వసిద్ధికి తోడ్పడిన చారిత్రక సామాజిక సాంస్కృతిక పరిస్థితులలో చాల సామ్యమున్నది. ఈ రెండు పద్ధతులకును నడుమ తమలో తమకు చాల ప్రసిద్ధమైన వైరభావమూ, పద్యకవులకును పద్యకవితాభిమానులకును పద కవితపై కొంత ఈసడింపును కూడ సామాజిక పరిణామముతో సంభవించినవేను. ఈ పరిణామములో భాషాసాహిత్య పరిణామ పరిశీలకుల పౌర్వాపర్యవిచక్షణలో ఏ భాషలోనైనా పదకవితయే ముందు పుట్టుననియు, పద్యకవిత దానికి తరువాతి తోబుట్టువనియు సిద్ధాంతీకరించిన వాస్తవము.

పదకవిత రాగముతో కూడినపాట. ఇందులో మొదటి దశలో చాలభాషలలో రాగాన్వితమైన గద్యమే తొలిపాట. తల్లి బిడ్డని ముద్దాడేటప్పుడు.

నా బంగారు కొండేడీ
నా వరాల పేరేడీ
నా మొహిరీల దండేడీ
నా పచ్చపూసల కుచ్చేడీ
నా అప్పుడుగాచిన వెన్నేడీ—ఇత్యాదిగా ముద్దులొలికే

గద్యఖండాలలో తల్లి రాగంతో కూడిన పాట (పదం) పుట్టుతోంది. ఇందులో లయ పాము మెలికలలాగ సాగును. అస్పష్టంగా ఆత్మీయుల కోసం శోకించేవారు, వారిగుణగణాలను వర్ణిస్తూ రాగాలుతీస్తూ, పద్యగణాలకు దొరకని గద్యఖండాలలో వాపోవడం గ్రామాలలో విని ఉంటాము. ఆ వాపోతలలోకూడా పాట (పదం) పుట్టుతోంది. ఇట్టి పదాలలోకూడా లయ అస్పష్టము రాగం ఉత్కటంగా ఉంటుంది.

పదకవితలో తొలిదశ అంతర్లీనమయిన లయతోగాని, లయ లేకుండాగాని పాడుకొనే గద్యప్రబంధం. ఇక్కడ ప్రబంధం అనే పదము తెలుగు సాహిత్య చరిత్రలోని వర్ణనలతోకూడిన పద్యకావ్యమని కాక, సంగీత శాస్త్రజ్ఞులు సంగీత చారిత్రకులు నిర్వచించు పాడుకొనుట కనువయిన సాహిత్యబంధముగా తెలిసికోవలెను. సంగీత ప్రబంధములను గూర్చి చెప్పిన లక్షణ గ్రంథములన్నీ దాదాపు సంస్కృతములోనే ఉండినవి. వాటి అన్నిటిలోను భరతుని నాట్య శాస్త్రము మొట్టమొదటిది. నాట్యశాస్త్రము ప్రధానముగా నాటకములను, (రూపకములను) రంగస్థలమును, నృత్యమును అభినయమును గురించి విపులముగా వివరించి ఒకటి రెండధ్యాయ ములు సంగీతమునుగూర్చి చెప్పినది. ప్రబంధాధ్యాయములో గద్యప్రబంధ ప్రశంస కలదు. చూర్ణము లేక గద్యము :—

"వృత్తబద్ధము కానిదియు అక్షరసంఖ్యా నియమముకాని, గురులఘు నివేశనియమము కాని లేనిదియు అర్థాపేక్షగల (రసములను అభివ్యక్తముచేసెడి) అక్షరములకూర్పు కలిగినదియును చూర్ణపద" మనబడును. అన్నమాచార్యులకు రెండువందలేండ్లకుముందు సింహాచలమున వెలసిన భక్తయోగి కృష్ణమాచార్యుడు ఈ చూర్ణపద లక్షణము ననుసరించే సింహగిరి నరహరి వచనములను సింహాచలస్వామి కంకితముగా రచించినాడు. ఈయన పాల్కురికి సోమనాథునికి సమకాలికుడు.

పదకవితలో మలిదశ లయాత్మకమై రాగబంధముతో కూడిన గేయము. ఇదికూడ పద్యకవితకంటె ముందరిదశయే! ఎందుకంటే పదకవితలోని భాషాబంధమునకు పాండిత్యమూ వ్యుత్పన్నతా ఆవశ్యకముకాదు. సామాన్య మానవుని సహజావేశమున పుట్టినది పదకవిత. సాహిత్య పరిణామములో ఛందఃపరిపక్వము, అక్షరములలెక్క గణనకువచ్చిన దశలో పద్య కవిత బయలుదేరుతుంది. ద్విపదభారతమునకు తాము వ్రాసిన పీఠికలో శ్రీ పింగళి గురుపాదు లేమన్నారో చదవండి :

"ఏ వాఙ్మయములోనైనను ఈ పదకవిత్వమే పద్యకవిత్వము కంటె ముందుపుట్టి పెరుగును. కాని ఛందోవ్యాకరణాదినియమనిష్కర్షతయు, శైలీప్రౌఢియు, ఇతివృత్తో దారతయు, విజ్ఞానాధాయకతయులోనగు నితర కవితా మహాంగముల సంతరించుకొని, నాగరకమై పద్యకవిత్వము ప్రౌఢసాహిత్యమను పేర విద్వల్లోకమున స్థిరప్రతిష్ఠ సంపాదించు కొనును. పదకవిత్వము ఎంత నిసర్గమధురమయినను నిరాడంబరమయినను, ప్రౌఢవాఙ్మయమున స్థానమాసింపక, గాలిలోనేపుట్టి, గాలిలోనే సంచరించుచు పుట్టుకదార్ఢ్యమువలన కొంతకాలము సజీవమైయుండును. ఇదియే మనలో శుద్ధదేశికవిత్వ మనిపించుకొన్నశాఖ. దీనికిని సారస్వత ప్రతిష్ఠ సంపాదించి స్థిరత్వము నెలకొల్పుటకై పలు విధముల పాటుపడిన సంస్కర్తలే ద్విపద కావ్యకర్తలు.

... ... ఈ వాఙ్మయమునకు మూలపురుషుడు పాల్కురికి సోమనాథుడు. పద్యకావ్య పథము దిద్ది తీర్చుటలో నన్నయ యెట్టి ప్రథమాచార్యుడో ద్విపదకావ్యపథమును దిద్ది తీర్చుటలో సోమనాథుడట్టి యాచార్యుడు"

భాషాసారస్వతములు - దేశీయను వ్యాసమున శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు "(సోమనాథాది) శివకవులు.....అవలంబించిన పద్ధతులు, వాసిన వాతలు పూర్వము నుండియు వచ్చుచుండిన ప్రాచీనాంధ్ర కవితారీతులను సంప్రదాయములనే కొంతవరకైన సూచించుచున్న వనక తప్పదు, ... సోమనాథుని రచనలనుబట్టి..... పురాణ కవితా మార్గమునుగాక సర్వసామాన్యమగు జానుదెనుగున దేశీయమగు ద్విపద కవితారచన ననుసరించిన వాడగుట చేతను నాతనిచే పేర్కొనబడిన కవితారీతులు కావ్యభేదములు మున్నగునవి నన్నయ్య కవితా పద్ధతికంటె ప్రాచీనములును భిన్నములునగు పురాతనాంధ్రదేశ కవితారీతులే యని మనము తలవవచ్చును."

పాల్కురికి సోమన తన పండితారాధ్య చరిత్రమున పండితారాధ్యుడు – పంచగద్దెలు' బసవగీతలు, శంకరగీతభాస్వత్పదావళి, ఆనందగీతములు మున్నగు గీత రచనలతో శివుని స్తుతించెనని వ్రాసెను పాల్కురికి సోముడే బసవేశ్వరునిమీద నాలుగైదు రకములు గద్యలను రచించెను. ఇవి ఎన్నీ తాళగంధులు. అంటే కృష్ణమాచార్యుని గద్యలవలె చూర్ణములు కావన్నమాట.

పండితారాధ్యుడు వెలనాటి చోడు డనురాజు పిలుపున ఒక బౌద్ధగురువుతో వివాదమునకై రాజసభకు పోవునప్పుడతనివెంట శిష్యులూ భక్తులూ

> "పదములు తుమ్మెద పదములు ప్రభాత
> పదములు, శంకరపదముల్, నివాళి
> పదయులు, వెన్నెలపదములు, సంజ
> వర్ణన, మరిగణవర్ణన పదములు
> పాడుచు, నాడుచు" పోయిరట.

అంతేకాక, శ్రీశైలమున శివరాత్రికి మల్లికార్జున భక్తులు అరువత్తుమూవురు నాయన్మారుల (శివభక్తుల) చరితములను 'ఏలలు' వెట్టుచు పాడిరట. ఇంకను యక్షవిద్యాధరాదుల వేషములు ధరించి బహురూపముల నాడేవారు. అట్టి పాటలతో కూడిన ఆటలే యక్షగానములైనవి. "ఇందలి (యక్షగానములందలి) దేశీయచ్ఛందో రచనా భేదము లనేకము లిప్పటికిని పామర జనులు, ముసలమ్మలు పాడుకొను పాటలలో నిలిచియుండుటచే నివి ప్రాఙ్నన్నపార్య యుగము నుండియు మనకు సంక్రమించిన దేశీయాంధ్ర కవితావైభవమే యని గ్రహింపవలసియున్నది. ఈ పదములు, పాటలు, గీతములు, మొదలగునవే ఆంధ్రభాషాసారస్వత మహావృక్షమునకు తల్లి వేళ్ళు!"

[కోరాడ]

అంతేకాక సోమనాథుడు కోలాటపు పాటలు, చాగుభళాలు, చప్పట్లుపెట్టి గునిసియాడు గొబ్బిపాటలు, 'జోసరచు' నప్పుడు పాడు జోలపాటలు ఇటువంటి పాటలను, వీధినాటకములు, బహురూపములు మున్నగు ఆటపాటలను వర్ణించడమే కాక సోమన తన కాలమునాటి ఆంధ్రదేశమున ప్రవర్తిల్లిన సంగీత శాస్త్రమునకు సంబంధించిన రాగములు శ్రుతులు, తాయములు, సాళగతాళగతులు, అళతులు మున్నగు దేశిసంగీత రీతులను వివరించినాడు.

సోమనాథున కించుక పూర్వుడైన నన్నిచోడుడు పేర్కొన్న దేశిగేయాలలో అంకమాలికలు, గౌడుగీతములు, దంపుడుపాటలు, ఊయలపాటలు, అళతులు ముఖ్యమైనవి.

దేశి కవితా మార్గదర్శులైన సోమనాథ నన్నెచోడుల నాటి దేశీయ గేయసంపదను స్మరించిన వెనుక ఆదికవియై చాళుక్య చక్రవర్తి యానతి చొప్పున ఆంధ్రావళి మోదముం బొరయ భారతామ్నాయమును మన కందించిన నన్నయ భట్టారకునకు ఈ దేశీయగేయ భాండారముపై ఎట్టి యాదరముండెనో తెలిసికొనుట అప్రస్తుతముకాదు. నన్నయకు ముందు చాళుక్యరాజుల శాసనములలో లభించిన సౌఖ్యమునుబట్టి 5వ శతాబ్ద శాసనమున ద్విపదయు, తరువోజయు, ఆరవశతాబ్ద శాసనమున ద్విరదగతిరగడ, 8వ శతాబ్దమున సీసపద్యము, ఆ వెంటనే యుద్ధమల్లుని శాసనమున మధ్యాక్కర – ఇవియన్నీ జాతీయములైన దేశి తెలుగు గేయచ్ఛందములే అని స్పష్టపడినది. నన్నయ భట్టారకుడు తనకాలమున రాజాస్థానము లందును పండిత పరిషత్తులందును గల సంస్కృత భాషాప్రాభవమును బట్టి తన భారతాంధ్రీ కరణమున గల సంస్కృత వృత్తములను శార్దూల మత్తేభ చంపకోత్పల మాలాదికములను తెలుగు పద్యములుగా అవతరింపజేసియు, సీసములను, తేటగీతి, అటవెలదులను, తరువోజలను అక్కరలను కందములను సందర్భానుసారముగా సంస్కృతచ్ఛందో రూపాలతోపాటు పడుగు పేకగా ప్రయోగించినాడు. ఈ తెలుగు దేశిచ్ఛందములన్నీ కూడా గేయములుగా పాడదగినవే అవిన్నీ, వాటికి నన్నయ భట్టారకుడు పద్యగౌరమునిచ్చి పండిత పరిషత్తులలో వాటికి స్థానము కల్పించి వాటి గేయత్వములోని సహజ లయను కొంతవరకు పరిమితము చేసినాడు. కర్ణాటకదేశమున నేటికిని సాగుచుండు గమక సంప్రదాయ కావ్యగానములు. మన దేశములోని పౌరాణిక సంప్రదాయకావ్య గానములు ఆనాటినుండి అనూచానముగా వస్తూండినవే కావడంచేత తెలుగు పద్యమునకు రాగయుక్తముగా పాడే సంప్రదాయం ఏర్పడింది. అయితే చాళుక్య రాజసభలో మంత్రి పురోహిత పండిత పౌరాణికులతోపాటు ప్రథమ పంక్తిలోగాక, వైణికగాయకులకు నర్తకులకు వంది మాగధులతో పాటును నటవిటాదులతోపాటును ఐదారుశ్రేణుల కవతలనే గౌరవస్థానము. పద్యకవితతో పోల్చినపుడు గేయకవిత గౌరవం కూడా ఆనాడు అంతమాత్రమే. ఈ విషయము నేనొక సభలో చెప్పినపుడు శ్రోతలలోనుండి ఆరుద్రగారు రాజరాజనరేంద్రుడు చెల్లవ్వ అనే గాయక నర్తకీ మణిని గౌరవించి యిచ్చిన దానశాసన మున్నట్లు చెప్పినారు. అయినా ఆమెకు నన్నయాదులతో ముందరి ఏక పంక్తి లేదనీ, నన్నయాదులను దర్శించినప్పటి మొదటి వేషముతో కాక రాజాస్థానమున భేరుశృంగారవేషముతో కలిసికొనియుండుననీ చెప్పినాను.

కాకతీయుల పాలనాకాలంలోను, రెడ్డిరాజుల పాలనాకాలంలోను ద్విపదకావ్యముల రూపమున దేశికవితోద్యమముతోపాటు దేశి సంగీత నృత్యరీతుల పునరుజ్జీవమునకు దోహదము జరిగినది. జాయపసేనాని గణపతిదేవుని కొలువులో గజసైన్యాధ్యక్షుడయ్యు నృత్తరత్నావళి, గీత రత్నావళి గ్రంథాలను సంస్కృతములో వ్రాసినను వానిలో దేశినృత్య సంగీతములకే విపులముగ లక్షణము చెప్పినాడు. ఆ తరువాత రెడ్డిరాజులలో కుమారగిరి, పెదకోమటి వేముడు, వెలమరాజులలో సర్వజ్ఞ సింగమనీడు ఆ దోహదమును తమలక్షణ గ్రంథములద్వారాను, భరత, శార్ఙదేవుల ప్రాచీన లక్షణ గ్రంథాలకు వ్యాఖ్యానములద్వారాను ఉపోద్బలకము చేసినారు.

క్రీ.శ॥ 5, 6 శతాబ్దులవరకు రాజాదరము, ప్రజాదరమునుపొందిన జైనబౌద్ధములు, కొన్ని నైతిక దౌర్బల్యములకు లోనయి అచార్యత్రయము (శంకర రామానుజ మధ్వాచార్యులు) వల్లభాచార్యులు మున్నగువారివల్ల శైవవైష్ణవ (ద్వైతాద్వైత) ప్రాదుర్భావరూపేణ వైదికోపనిషద్రూపమైన సనాతనధర్మము తిరిగి పాదుకొన నారంభించినది. ప్రాచీన దేవాలయముల పునరుద్ధరణము, నూతన దేవాలయ నిర్మాణములు కొనసాగినవి. రాజపోషణము, ప్రజల భక్తి శ్రద్ధలను చూరకొన్న ప్రసిద్ధక్షేత్రములలో శ్రీశైలము, దక్షారామము మున్నగు పంచారామ శైవక్షేత్రములు, తిరుపతి, మంగళగిరి, అహోబిలము, సింహాచలము, శ్రీకూర్మము మున్నగు వైష్ణవక్షేత్రములు శివ విష్ణు భక్తితత్వసిద్ధాంతముల ప్రచారమునకు పట్టుగొమ్మలయినవి.

ఈ యుగములో భారతదేశమును ముంచెత్తిన భక్తిప్రవాహపు మొదటితల్లి ద్రావిడ దేశమందలి ఆళ్వారులను వైష్ణవభక్తులయు, నాయన్మారులను శివభక్తులయు భక్తిగీతములద్వారా ప్రసరించినది. మద్రాసులోని మైలాపురమునందు కపాలీశ్వరుని కోవెలలో ఏటేటా జరుగు ఆరవత్తుమూవరతిరుణాళ్లు పాల్కురికి సోమన బసవపురాణమున చెప్పిన అరువదిమూవురు శివ భక్తులను గూర్చినదే. నమ్మాళ్వార్, పెరియాళ్వార్, తొండరడిప్పొడియాళ్వారు గోదాదేవి లేక ఆండాళ్ అను పన్నిద్దరాళ్వారుల వైష్ణవభక్తి ప్రవాహము రామానుజాచార్యుల చక్రాంకిత దిగ్విజయ యాత్రతోసహా మన ఆంధ్రదేశమునుకూడ ముంచెత్తినది. సింహగిరి నరహరి వచనములను పాడిన కృష్ణమాచార్యులు యతిరాజ రామానుజులకు ఇంచుమించు సమకాలికుడైన లేదా ఆప్రభావమునకు ఒకటి ఇమ్మూరేండ్ల లోపున లోనయిన వాడిని సూచించు ఐతిహ్యము లుండినవి. ఆచార్యత్రయము తమ భక్తితత్వ ప్రచారమును ప్రధానముగా తమ సంస్కృత రచనల ద్వారాను, వైగా ద్రావిడప్రబంధముల (నాలాయిరం) ద్వారాను సాగించిరి.

పశ్చిమ చాళుక్యరాజులలో సోమేశ్వరుడు మున్నగువారు రాజకుమారుల విద్యా పరిణతికొరకు వ్రాసిన సంస్కృతగ్రంథాలలో, ఏలలు, ధవళములు, చర్చరులు (జాజరులు) చిందులు, ఏకతాళములు, కరభలీలలు మొదలగు దేశీరచనలను గూర్చి చెప్పినారు. అయితే వీర మాహేశ్వరులయిన బసవేశ్వరుడు, అక్కమహాదేవి, లోకసంగ్రహమునకు చెప్పిన భక్తి పారవశ్యముతో భగవంతునియెడల సతిపతిభావముతో చెప్పినవి అయిన వచనములు ప్రచారముతోపాటు ఆంధ్రదేశభక్తకవులనుగూడ ప్రభావితము చేసినవి కన్నడ గాయకారులలో

SRI VENKATESWARA ORIENTAL LIBRARY & RESEARCH CENTRE
TIRUPATI.
1884

శివగేయ తత్పరుడైన నిజగుణ శివయోగి, మధ్వయోగియైన శ్రీపాదరాయలు మన అన్నమాచార్యులకు కించిత్పూర్వులు.

రాధాకృష్ణ ప్రేమతత్త్వమును సంగీత నృత్యముల కవలంబనీయమైన సంపూర్ణ గేయకావ్యముగా రచించి, పూరీజగన్నాథ దేవాలయము, శ్రీకూర్మవిష్ణ్వాలయములు కేంద్రములుగా ఉత్కల వంగ మిథిలదేశములనేకాక, దక్షిణమున ఆంధ్రమునుండి కేరళరాజ్యము వరకు ప్రభావితము చేసిన భక్తయోగి, నాయికానాయక భావవిధానుభవముల అతిరమ్యచిత్రణకు అత్యంత ప్రామాణికుడుగా అలంకారికులచే మెప్పుగొన్న సంస్కృతకవి జయదేవుడు నన్నయ భట్టారకునకు ఇంచుమించు సమకాలికుడు. భాగవతపురాణమందలి కృష్ణగోపీ ప్రణయతత్త్వ ప్రచారము రామానుజాచార్యులతోగాని, కొంచమటో ఇటొగాని, తొలుత ఆంధ్రదేశీయుడే అయిన వల్లభాచార్యునిద్వారా ఉత్తరభారత దేశమును ప్రభావితముచేసి, మధుర, బృందావన, ద్వారకలకు పుణ్యక్షేత్రములుగా ప్రాముఖ్యమిచ్చినది. వ్రజభాషలో (హిందీ) కృష్ణభక్తి యాలంబనముగా కొన్నివందల కీర్తనములు రచించి, తన గేయములను గానము చేయునపుడు బాలకృష్ణుని దివ్యసుందర విగ్రహముల నర్తించుచుండినట్లు ప్రసిద్ధిని పొందిన మహాభక్తుడు సూర్‌దాసునకు దీక్షనిచ్చిన గురువు వల్లభాచార్యులే! ఈయన ప్రాయశః అన్నమాచార్యులకు అధమము ఏబది ఏండ్లు అధ్యతనుడే! జన్మతః ఆంధ్రదేశీయుడైన వల్లభాచార్యుడు ఉత్తరాదిని అందును గుజరాతులో ఆచార్యపీఠము స్థాపించినాడు. ఈనాటికి ఈ పీఠమునకు చెందిన గురువులు తెలుగుదేశము నుండియే వధువుల నేరికొందురు. వారికి వివాహము వర్జితము కాదు. లీలాశుకుడుగాను బిల్వమంగళుడుగాను (ఆంధ్రదేశమున చింతామణి వేశ్యనుగూర్చిన నాటకములో) ప్రఖ్యాతుడైన భక్తయోగి కూడ ఉత్కల మహారాష్ట్రములను ఆంధ్ర కర్నాటకములను దక్షిణమున కేరళవరకును ఈ భక్తుడు మా దేశీయుడే అనిపించునంతటి మహిమాన్వితుడైనవాడు, ఆయన శ్లోక మొకటి :

యం శైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినో
బౌద్ధాబుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః!
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయం నో విదధాతు వాంఛితఫలం శ్రీదేవకీనందనః ॥

క్రీస్తుశకాదిలోనో కించిత్పూర్వమో ప్రతిష్ఠాపన పొంది. ద్రావిడ దేశపు తొల్యాప్పియం, సంగమకాలకవుల స్తుతులనుపొంది పొయిగైయాళ్వారుచేతను, పేయాళ్వారు చేతను హరిహరమూర్తిగను, కొందరితర భక్తులచేత ఇళంగుమరగన్‌గాను కీర్తితుడై, విశిష్టాద్వైతాచార్యుడైన రామానుజాచార్యులచేత శ్రీమహావిష్ణు ప్రతిమూర్తిగా ప్రకటితుడైన తిరుమల శ్రీనివాసు వేంకటేశ్వరుడుపై బిల్వమంగళసంస్తుతికి నాటినుండి నేటివరకును అక్షరాలా సాక్షీభూతుడు.

నారాయణసూరి అక్కమాంబలకు ఆ దేవుని వరప్రసాదమున జన్మించిన మన అన్నమయ్య కూడా తన పదునారవయేట తిరుమలను చేరుకొని స్వామికి సంకీర్తనల ద్వారా కైంకర్యముచేయ నారంభించిన తొలిదశలో చెప్పిన ఒక సంకీర్తనయందు ఇట్టి సంభావనమే కన్పించును.

ఎంతమాత్రమున నెవ్వరుదలిచిన నంతమాత్రమే నీవు
అంతరాంతరములెంచే చూడ పిండంతె నిప్పటియన్నట్లు ॥
కొలుతురు మిముపై ష్ణవులు కూరిమితో విష్ణుండని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మమనుచు ॥
తలతురు మిము శైవులు తగిన భక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులాది భైరవుడనుచు ॥
సరిసెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిసెనముల మిము నానా విధులను తలపులకొలదుల భరింతురు
(శ్రీ) వేంకటాపతి నీవై తే చేకొనిఉన్న దైవమని
ఈవలనే నీ శరణనియెద నిదియే పరతత్వముకు ॥

అన్నమాచార్యులకు సంస్కృతాంధ్రములలో పండితుడైన తండ్రి నారాయణసూరి నుండి ఉభయభాషలలోను తగినంత వాల్లభ్యము లభించెనని ఆయన రచించిన తొలి సంకీర్తనములే చాటగలవు. సంస్కృతములోనను, ఆంధ్రములోనను కావ్యములు ధారాళముగా చెప్పగల శక్తి కూడ ఆ వరప్రసాదికి కలిగినట్లు ఆయన కర్తృత్వమున వెలువడిన శతకములు-ఇత్యాది గ్రంథములనుబట్టి స్పష్టము. ఆయన సంకీర్తన రచనములే తన జీవితక్రియాకలాపముగా స్వీకరించుటకు పనిచేసిన కారణములను ఉద్బోధకములను తెలియవలెనంచే అతడు పోడశవర్ష వర్ధమానుడగుచుండునాటి సాహిత్యసంగీత వ్యాసంగములెట్టివో పరిశీలింపదగును.

ఆ నాటికి సంగమరాజులలో ఇమ్మడి దేవరాయల ఆస్థానము సంస్కృతాంధ్ర కర్ణాటక ద్రావిడ కవిపండితులతోడను రాయబయకారులతోడను పాండిత్యస్పర్ధలతోను ప్రఖ్యాతమైయుండెను. రెడ్డిరాజుల విద్యాధికారియైన (శ్రీ)నాథకవిరాజు కవితాపాండిత్య ప్రదర్శనముచేసి, అరుణగిరినాథడిండిమునను దాక్షిణాత్యసంస్కృత పండితునోడించి, కవిసార్వ భౌమబిరుదమును, దీనారటంకాల కనకాభిషేకమును పొందినది అన్నమయ్య పదునారేండ్ల వయసుననుండగా! అంతకు ఒక దశాబ్దము ముందు జరిగిన గాథగా చెప్పుకొనదగినది. రాయబకారుడును, శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరమునకు కళానిధియను వ్యాఖ్యానము రచించిన చతురకల్లినాథపండితుడు ఇమ్మడి దేవరాయని ఆస్థానవిద్వాంసుడే రాజసభలలో సంగీతవిద్యా ప్రదర్శనములలో రసహీనములు, రాజస్తుతులు అర్థహీనములైన తేనకపాటకములతో (తరానా తిల్లానాలవలె) కూడిన ధ్రువపదగానములలో (నేటి రాగం తానం పల్లవి వంటివి)

స్పర్ధలు జరుగుచుండెడివి. లక్షణగ్రంథములు సంస్కృతములోనే రచించిరి. వాటి లక్ష్యములు సంస్కృతభాషలో ఉండినవే గౌరవబహుమానపాత్రములు. తత్సమకాలికుడైన రాచకొండ వెలమరాజు స్వరజ్ఞసింగమనీడు రసార్ణవసుధాకరమను అలంకారగ్రంథమును శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరమునకు సుధానిధియను వ్యాఖ్యానమును రత్నపాంచాలికయను నాటకమును సంస్కృతమునునే రచించెను. శ్రీనాథుడారాజు సన్మానమునుకూడ పొందినవాడు. చాటుపులలో ద్విపదకవితను ఒకచోట దూషించిన శ్రీనాథుడే రాజపోషణ కోల్పోయిన వెనుక పల్నాటి వీరచరిత ద్విపదలో ప్రాసి దేశికాయకులకు గురువైనాడు. రెడ్డిరాజులుగాని, వెలమరాజులు గాని, విజయనగరరాజులుగాని వసంతోత్సవములు జరుపుచుండినట్లు వారి కంకితములైన ప్రబంధములలో మనకు కనబడును. వాటిలో పేరణి. గొండ్లి, కోలాటము, గొబ్బి, చిందువంటి దేశినృత్యగానములు ప్రదర్శితములయ్యేవి.

దైవక్షేత్రములలో బ్రహ్మోత్సవములు, వసంతోత్సవముల వంటిని, నిత్యోత్సవములు జరుగుట ఆనాడు నిత్యకృత్యముగానుండెను.

రాజాస్థానము లాధారముగా రాజనర్తకులు, దేవాలయములనంటిపెట్టుకొని దేవదాసీ నర్తకులు అక్కడా ఇక్కడా ఆయా ఉత్సవాలలో రాజులకు, పండితులకు ఆదరపాత్రములయిన సంస్కృత రచనలతో రాజాస్థానములందును, ఊరును పేరును లేని దేశికవుల గేయ రచనలను దేవోత్సవాలందును, జాతరలందును ప్రదర్శించేవారు. రాజాస్థానములందలి రచనలలో అందరకు అర్థమగాని సంస్కృతమో లేదా, ఏ ఇతివృత్తమును లేక రాజస్తుతి విరుదముతోకూడిన సలాము, పరాకుశబ్దములవంటి ఢంకీ, ధుంధోబడ, ప్రబంధములు ప్రదర్శించెడివారు. రాజనర్తకులను దేవదాసీలను వదలివేసి, తమ నటబృందము నిస్త్రీకముగా నుండవలెననియు, స్త్రీపాత్రములనుకూడ పురుషులే ధరింపవలెననియు నిర్దేశించి, యక్షగానముల ద్వారా శృంగార, భక్తిరసముల పోషించు ప్రదర్శనములద్వారా కృష్ణభక్తి ప్రచారము చేసిన వారిలో కూచిపూడివారి గురువైన సిద్ధేంద్రయోగియు, ఆయనకు గురువుకాని, శిష్యుడుగాని లేదా ఆయనతో అనన్యుడుగాని అయి ఉండునని నేను ఊహించిన కృష్ణలీలాతరంగిణీ సంస్కృత యక్షగానకర్త శ్రీ శివనారాయణతీర్థులూ, ఆయన దక్షిణమున తంజావూరుకు వలసపోయిన వెనుక ఆయన మార్గమునే అనుసరించి తెలుగు యక్షగానములు రచించి ప్రదర్శించుచు నేటికిని వారసులనుగన్న మేలటూరి భాగవతులును అతి ముఖ్యులని చెప్పవలెను.

అమేయమూ అపూర్వమూ అయిన సర్జనశక్తి, కళాశిల్పదృష్టి, రసభావస్పందన కలిగిన మన అన్నమయ్య తల్లి ఉగ్గుపెట్టినానాడు బాలకునిగా తన్ను అలరించిన దేశిపాటలలోను తాళ్ళపాక, ఊరుటూరు, మండెమపల్లి మున్నగు గ్రామములలోని జాతరులలో పల్లెటూరి జనము ప్రదర్శించు బయలాటలలోను యక్షగానములలోను తాను విన్న దేశిగేయరీతులలోను ఎంతయో కొలలేని తీపి తోచినది. ఆ తీపి అక్షరబద్ధము చేయుటకే తాను వరప్రసాదియై జన్మించినట్లు చిన్ననాడే తనకే తెలియని ఒక ఆవేశము పూనియుండును. ఆ విధముగా తాను తన చుట్టూ

వినబడుచుండెడి రాగములలోతాళగతులలో ఆ దేశిగేయ రీతులలో పాటలను కూనిరాగములలో పాడుకొనమొదలిడినాడు. తల్లిదండ్రులును, అన్నవదినెలును తనకు బెత్తాయించిన ఇంటిపనులు పొలముపనులు ఆ కూనిరాగములకు ప్రతిబంధకములుగా ఉండేవి ఎందుకని? అవి వట్టి కూనిరాగములు కావు తమ ఇలవేలుపైన వేంకటేశ్వరునిపై (త్యాగయ్యకు వలెనే) తల్లిపూజా మందిర సన్నివేశములలోనే తనలో అంకురారోపణ జరిగిన భక్తి బీజములు నానాటికి దోహదము చెందినవి. ఒకనాడు ఇంటివారి పశువులను వదలిపెట్టి తిరుపతి కొండకు ఆయనను అశరీర శక్తివలె లాగుకొనిపోయినది. సెలయేరుగా ప్రారంభించిన సంకీర్తన రచన నదియై, మహా నదియై, వెల్లువయ్యై విస్తృత జలపాతముగా వర్ధిల్లినది ఆయనను సంకీర్తన పితామహునిగా చేసినది.

ఇట్టి సంకీర్తనములు కోవెల తోటలోను, రాజు కొలువులోను ఇదివరకు ఎవ్వరూ పాడలేదు. ఇవి దేశీయులైన ప్రజల మాతృభాషలోనివి. పరసలలోను, తిరునాళ్ళలోను, వినబడే పాటలలో కనబడే శిల్పలోపముగాని, భాషా దౌర్బల్యముగాని చౌకబారుతనముగాని వీనిలో లేదు. ఇవి పల్లీజనమునకును, పట్టణవాసులకునుకూడా, కోవెల తెర్థికులకూ, రాజసభాసదులకు కూడ పండితపామరుల కిరువురకును తమ సొంత కాణాచియనే భావమును కలిగించి మెప్పు పొందవలెనంటే వీటికొక లక్షణము తయారుచేయవలెను. పండితులొనని తలల నూపుటకును, తదితరులు ఆ విధమైన కళాసృష్టి ననుసరించుటకును లక్షణమును చేయవలెను. అది భరతుడు మొదలుకొని, మతంగుడు మున్నగు ఆయా యుగముల సంగీతలక్షణ కర్తలు పాట లేక పదము లేక గీతి ఏల అనుదానికి ఏ విధముగా లక్షణము చెప్పిరో అదే విధమున చెప్పవలెను. సంస్కృతమనినైన, ప్రాకృతమనినైన, దేశభాషనైన పదము రచింపవచ్చునని దానికి రాజాస్థానములలో సాహిత్య గౌరవమూ సంగీత సభామర్యాదా, ఆలయములలో, తిరునాళ్ళలో దైవపూజార్హతా సంకీర్తన ప్రశస్తి అప్పుడుగాని లభింపదు - అనితోచి అన్నమాచార్యుడు సంస్కృతమున సంకీర్తన లక్షణము రచించెను. ఇప్పుడు మనకు ఈ గ్రంథము లభింపకపోయినను ఆయన మనుమడు చినతిరుమలయ్య చేసిన అంద్రీకరణముద్వారా ఆయన చెప్పినదంతయు మనకు దొరుకుచున్నది.

సాహిత్యపరులయిన ఛందో గ్రంథకర్తలు లక్షణము చెప్పిన రగడలు, ద్విపదలు, షట్పదులువంటి దేశి ఛ్ఛందోరీతులలోని మాత్రాగణముల లెక్కలతో కూర్పుతో అన్నమయ్య గేయముల ఛందో విశిష్టతను కొలవ యత్నించి లాభములేదు. తన నాటికి ప్రచారములో నుండిన (పామరజన వ్యవహారములోని) గేయ రీతులను, సాహిత్యపరుల ఛందోరీతులను మించి పోయిసాగినది - ఆయన గేయ ఘణితుల సృష్టి. పంక్తియంతయు అక్షరములతో నిండిన రగడల కంటె - అన్నమయ్య గేయములలోని గానానుకూలతయు శబ్దగుచ్ఛముల నడుమ రాగానుకూల

నాట్యశాలలో దేశిపద్ధతిని గానముచేసే 'మొగవరి' అను ఏకధాతు ప్రబంధమును గురించి అన్నమయ్య సంకీర్తన లక్షణమున చెప్పినాడు. పాటలో రెండు పంక్తులో నాలుగో ఎనిమిదో పంక్తుల సాహిత్యముండి, ఆ ఒక్కొక్క పంక్తినీ ఒకే రాగవరుసలో పాడే గేయం ఏకధాతు ప్రబంధం. అటులే ద్విధాతు ప్రబంధం రెండు పంక్తుల సాహిత్యంలో ఒక పంక్తిలో రాగం ఆరోహిగా సాగితే రెండో పంక్తిలో అవరోహిగా పూర్తి అవుతుంది. త్రిధాతు ప్రబంధములోని పల్లవిలోని ఒక విన్యాసముతోసాగి అనుపల్లవికి తద్భిన్నముగాను, చరణము అను మరి రెండు పంక్తుల సాహిత్యమునకు రాగవరుస ఆ రెండు విన్యాసముల కలగలుపుగాసాగి పల్లవితో తిరిగి తిరిగి ముగింప వీలుగానుండును. ధాతువులు-రాగవిన్యాస విభాగములు మూడే అయినను మాతు నిర్మాణములో చరణములుగా సాగునవి రెండు పంక్తుల విభాగములుగా గాని, నాలుగు పంక్తుల విభాగములుగాగాని సాగుట సామాన్యము.

సంకీర్తన లక్షణములో అన్నమయ్య తెలుగు దేశిగేయముల వివిధ రీతులను గూర్చి చెప్పుచు (చినతిరుమలయ్య అనువాదమున)

> "సరగున్ వృత్తము జాతియంతయు చతుష్పాదద్విపాదాకృతిన్
> వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్ణించు మానంబుతో
> దరువుల్, జక్కులరేకు, లేలలును, నిద్దంబైన గొబ్బిళ్ళు, భా
> సుర వాక్యంబులు, చందమామ పదముల్ శోభిల్లునందంబులై"

అని వ్రాసినాడు.

అంటే ఉత్సాహ, సుగంధి. మత్తకోకిల, పంచచామరము, కవిరాజ విరాజితము, క్రౌంచపదమువంటి గేయశుద్ధిగల లయాత్మక సంస్కృత వృత్తములును, కందములవంటి జాతి చ్ఛందస్సులూ సంకీర్తనముల కుపయోగ్యములనియు, అవికాక దేశితెలుగు గేయరీతులలో దరువులు, జక్కులరేకులు, ఏలలూ, గొబ్బిళ్ళూ. చందమామ పదములు మున్నగువానిని యక్ష గానములలో ప్రయోగింపదగుననియు చెప్పినాడు. వీటికి రెండేసి పాదములుండవలెనని తరువాతి పద్యము చెప్పను ;

> దరువు వ్యాంబు, ఆర్ద్రచంద్రిక పదంబు
> ఏలపాటయు గొబ్బిళ్ళు నింపులైన
> చందమామ పదంబులు జగతి పాద
> యుగళముగ బహుజన సంప్రయుక్తిబరగు !

ఆ తరువాత ఈ గేయములలో ప్రయోగింపదగిన భాషను గురించి

పురుషోక్తి సంస్కృతంబును
తరుణీవాక్యమున ప్రాకృతము నీచవధూ
పరిభాష నితరభాషలు
పరగినక్రియ నుచితభాష పదముల చెల్లున్.

సంస్కృత నాటకాలలో పురుషులకు సంస్కృతము, స్త్రీలకు ప్రాకృతము నీచస్త్రీ పాత్రాదులకు అపభ్రంశము మొదలైన ఇతర ప్రాకృతములను వాడియుండునట్లు, యక్షగానముల లోని దరువులలోను శృంగారములలోను పురుషపాత్రలకు గ్రాంథికమును, స్త్రీపాత్రలకు మృదువైన గ్రామ్యభాషను, చెంచులు, ఎరుకులు, మొదలయిన ఆటవిక పాత్రలకు వారికి సహజమైన మిశ్రితములయిన యాసభాషను వాడవలెనని శాసించెను. ఆయన పదాలలో పురుషుడెప్పుడూ శ్రీవేంకటేశ్వరుడే కనుక ఆయనకు గ్రాంథికమే వెంకన్నయినా తిమ్మన్నయినా కృష్ణుడైనా ఆయనయే. ఆయనతో సంవాదముచేసే గోపికలకు, చెంచెతలకు మిశ్రితమండలికాలు అలమేలుమంగా, లక్ష్మిమున్నగు స్వీయా, సామాన్య, పరకీయా నాయికలకు వారి వారి పాత్రలకుచితమైన యాసతోకూడిన జానుతెనుగు!

ఏలపదము లక్షణమిట్లు నిర్వచించెను :—

"నాయకావ్వానపూర్వమై నయముగలిగి
మ్లేచ్ఛపరిభాషదగి రాగమిళితమైన
'యేలపాట' పదంబునా నిలజెలంగు
మహిత నాయకసంబుద్ధి మహితమగుచు"

ఇటీవల (మార్చి 78లో) శ్రీ శ్రీనివాసులుశెట్టిగారి కూర్పుద్వారా ప్రకటితమయిన అన్నమయ్య సంకీర్తనల సంపుటిలోని ఒక ఏల :

మేడలెక్కి నిన్నుజూచి, కూడేననే యాసతోడ
వాడుదేరి ఉస్సురంటిరా (ఓ) వేంకటేశ
యాడనుంటివిరదాకానురా!
పిక్కటిల్లు చన్నులపై, చొక్కపు నీ వుంగరము
గక్కననేనద్దుకొందురా, (ఓ) వేంకటేశ
లక్కవలె ముద్రలంటెరా!

నే నెరిగిన యీ ఏలపాటలందచ్చుగా నిదే చందము నాయక సంబోధనమునకు 'ఓ' చేర్చినా పాటకు అందమే.

అన్నమయ్యకాని, ఆయన కుమారుడు పెదతిరుమలయ్యకాని, మనుమడు చిన తిరుమలయ్యకాని శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములతోపాటు ఇతర గ్రంథములు కూడా—పద్యకావ్యములను ద్విపదకావ్యములను రచించిరి. వీరి అధ్యాత్మపదములకు వైరాగ్య పదములను వ్యవహారముండినను వీరు జీవితమునుండి 'పొయిదొలగిపొయ్యే' వైరాగ్యమునూ సన్యాసమును స్వీకరింపలేదు. బోధింపనూలేదు. వీరి శృంగార సంకీర్తనములు కేవలూహాజనిత ములుగాగాని, అలంకారసూత్రలక్ష్యప్రాయములు మాత్రముగాగాని తీసికొనరాదు. అన్నమా చార్యునే తీసుకొని పరిశీలింతము. ఆయనకు పదునారేండ్లు దాటిన వెంటనే భక్తిలోను సంకీర్తన పరతలోను నితడే తోవపట్టిపోవునో అను భయముచేతనో యేమో అక్కలమ్మ, తిరుమలమ్మ అను ఇద్దరక్కచెల్లెండ్ర నొకేసారి పెండ్లిచేసి అయనను తోడ్తొనే దక్షిణనాయకుని చేసి వైచినారు తన తలిదండ్రులు, ఆయన సంకీర్తనపరత మొక్కకోలేదు. ఇతోధికదోహదమే జరిగినది. అధ్యాత్మ సంకీర్తనములకంటే శృంగార సంకీర్తనములే యిసుమిక్కిలిగా ఆయన రచించుట కిది కారణము కాదనడానికి వీలుకనిపించదు. నరపతిస్తుతి తాను చేయుటయందు పరాఙ్ముఖుడైకాని అయన తన సంకీర్తనములయెడలను, శ్రీ వేంకటేశ్వరభక్తి ప్రచారము నెడలను భక్తిగౌరవములతో తన్ను గురువుగా కొలచిన సందర్భమున నరపతిస్తుతి తాను చేకొనుటయందు పరాఙ్ముఖుడు కాలేదనుటకు మొదట టంగుటూరు పాలకుడయిన సాళ్వ నరసింగరాయని గౌరవమునకు పాత్రుడయి, ఆయన భక్తిగౌరవములు పొందుటయే తారుకాణ! ఆ తరువాత పెనుగొండ పాలకుడయిన శ్రీ నరసింగరాయలన్నమాచార్యులకు రాజగురుపీఠమే ఇచ్చుటయు, తన్ను నాయకునిగా చేసి కీర్తనల రచింపుమనగా నాయన తిరస్కరించుటయు, శృంఖలాబద్ధుడగుటయు, కారాగారమున అన్నమయ్యగారి సంకీర్తన మహిమచేతనే (సంకెలెట్టినవేళ) ఆయన శృంఖలా విముక్తుడగుటయు ఈ గాథ అంతయు ఆయన చరిత్రమున ప్రసిద్ధమయినదే కదా! సరే! రాజుకొలువాయనకు స్వాధీనము. తానున్నచోటను, తిరిగిన క్షేత్రముల దును దేవళముల కొలువులన్నియును ఆయన సంకీర్తనములకు పరవళములే కదా! ఆనాడు రాజనర్తకులకేమి, దేవదాసినులకేమి కొదువలేదే! ఆయన శృంగారసంకీర్తనలకు, సంవాదగీతులకు, ఉత్సవ సంప్రదాయకీర్తనలకు, నిత్యసంకీర్తన సేవలకు, ప్రభాతసేవనుంచి ఏకాంతసేవ వరకు వారి పదములకు సాభినయముగా నర్తనముసేయని శిష్యురాండ్రెవరైనా మిగిలియుందురా అని తోచును. తామరాకుపై నీటిబిందువులై జీవితము నంటిపెట్టుకొని యుండుటలోని ఆయన వైరాగ్యతత్త్వము కాని అధ్యాత్మతత్త్వము కాని ఇదియే! తలిదండ్రుల శృంగారమును వర్ణింతురాయని ఏ లక్ష్మీభక్తుడో విమర్శించిన విమర్శించు గాక! కాళిదాసమహాకవి నాటినుండి ఏ కవిగాని, ఏ శిల్పిగాని, ఏ కళాజీవిగాని, భారతీయుడైనగాని సనాతన శిల్పసంప్రదాయమిదే కదా. దేవాలయ శిల్పముల మాట ఏమి! భారతీయ సనాతన శిల్ప కళాసాహిత్యప్రమాణిక సంప్రదాయముల ననుసరించి ఆశ్లీలదుశ్శీలముల నంటని హద్దు ఇదీ అని మా సిద్ధాంతము. (This is what I call the limit of ancient Indian Permissiveness in art and literature).

గార్లపాటి లక్ష్మన్నగారి యాగంటివారి ఏలలనే యాగంటీశ్వరపదములు అన్నమయ్య పదములకు పూర్వపువని శ్రీపాదగోపాలకృష్ణమూర్తిగారును, శ్రీ యల్లంపల్లి శరభయ్యగారును అభిప్రాయపడినారు గాని, భాషాబంధమునుబట్టి అవి సమకాలికములో ఇటీవలివో కావలెనని మా ఆంధ్రవాగ్గేయకార చరిత్రమున మేము చెప్పిన దానినే సమర్థించి, శ్రీ వేటూరి ఆనంద మూర్తిగారు ఒక కన్నడ గ్రంథమున నీ యిరువురు సమకాలికులయినట్లును, శివవైష్ణవ పారమ్యమునుగూర్చి వివాదమునకు ఢీకొనినట్లును, అందు లక్ష్మీభక్తుడే (స్వర్ణకారుడైన లక్ష్మయగారే) శివపారమ్యమును స్థాపించినట్లును ఒక శైవగ్రంథమున వ్రాసియున్నట్లు తమ పరిశీలన గ్రంథము ద్వితీయ సంపుటిలో చెప్పినారు. ఈ విధముగ ఏకపక్షనిర్ణయ మెప్పుడును పక్షపాతరహితము కాదు. చివరికి ఆ పాటలను ఈ పాటలను పరిశీలించి చేసిన మా నిర్ణయమునే మా సోదరులు ఆనందులు సమర్థించినారు.

ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితామార్గదర్శి, తమ తరువాతి సంగీతసాహిత్యపరులకు నాలుగుస్తోవలు దిద్దినట్లు మేము మా వ్యాసములలో పలుసార్లు చెప్పినాము. ఈయన శృంగార కీర్తనపద్ధతి క్షేత్రయాది పదకర్తలకు మార్గమును చదునుచేసినాడు. ఈయన అధ్యాత్మ సంకీర్తన ధోరణి అధ్యాత్మరామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాస సంకీర్తనలకు, దేశములోని అసంఖ్యాకములైన దేవాలయ మూలవిరాట్టులకు నిత్యకైంకర్యమునకు గాను సంకీర్తన రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన దారిచూపిన వెనుకనే. కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు, తంజావూరి కవులు వీధినాటకమాత్రముగా ప్రదర్శితమగుచుండిన యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు స్వీకరించి రచింపనారభించిరి. నాలుగవదారి లక్షణగ్రంథరచనము స్వరమేళకళానిధికర్త రామామాత్యులూ. సంగీతసుధ రచించిన గోవింద దీక్షితులూ చతుర్దండిప్రకాశికా నిర్మాత వేంకటమఖి వీరెవ్వరూ ఆ దారిని స్మరింపలేదు. ఆయన వేంకటేశ్వరుడే నాయకుడుగా స్వామికే అంకితముగా కూర్చిన రచనలలో ఎన్నివిధముల ఇతివృత్తములు? అలంకారశాస్త్రములో చెప్పిన నాయికానాయక భేదములన్నియు కలిపినా ఈయన చూపినన్ని నాయికానాయక భేదములను, అవస్థాభేదములను పూర్తిగా కల్పించగలేనా?

స్త్రీపాత్రములు పాడుకొనేవి, పురుష పాత్రములు పాడుకొనేవి, సంవాదగీతలు, శిశులీలాపదాలు (బాలకృష్ణలీలలు) స్వామివారి వేరు వేరు దైనందిన సేవకులకు బ్రహ్మోత్సవ గరుడోత్సవాదులకు, ఉత్సవానంతరం, విచ్చేసినవేల్పులకు వీడ్కొలుపులు, ఎన్నో త్రాత్త్విక కీర్తనలు. లౌకిక వ్యవహార చర్చలు, రాజకీయ సాంఘిక విమర్శలు నీతి నియమాలు, ఏలలు. జాజరలు. వెన్నెలపదాలు, లాలిపాటలు, శోభనాలు, మేలుకొలుపులు, దంపుళ్ళు, నలుగులు, కూగూగులు, చాంగుభళాలు, తందానలు, అల్లోనేరేళ్లు అత్యాదులుగా అన్నమయ్యనోట తెలుగుపాట విశ్వరూపము తాల్చినపుడు ఆయనను మహాకవి అనుటకు వితర్కమెందుకు?

బహమనీ రాజ్యపుసుల్తానులు విజయనగర రాజులతో కయ్యములు వియ్యములు కూడ చేసిన ఘట్టములు చరిత్రలో నడచుచుండిన రోజులవి. అందొక యుద్ధమిమ్మడిదేవరాయలపై ఒక

సుల్తాను నడిపించిన కారణము కవ్వాలీ పాడే భక్తగాయక బృందమును విజయనగర చక్రవర్తి సరిగా గౌరవించక పోవడమే. అంతకు ముందు గజనీ మోరీల దండయాత్రలో ఉత్తరభారత సంగీతములో కలిగిన మార్పులు దక్షిణభారతము నేమాత్రము కదపలేదని కొందరు సంగీత చరిత్ర కారులు ఊహించుకొనుటకద్దు. అల్లావుద్దీన్ ఖల్జీసేనాని మాలిక్కాఫుర్, మహమ్మద్ బీన్ (పిచ్చి) తుగ్లకూ, ఆ లోపమును తీర్చి, దేవగిరి మొదలయిన దక్కను రాజ్యములను, హోయిసలులను నాశము చేనాసినారు. విజయనగర సామ్రాజ్యోద్భవమే ఆ తళ్లునుండి తేరుకొనుట. ప్రతిష్ఠాపన యశస్సుపొందిన విద్యానాథుడు తన కాలమునాటి సంగీతమును జాతిమతవివక్షలేకుండా పరిశీలించి అప్పటికి ప్రయోగ సంగీతపద్ధతులనుబట్టియే తన సంగీతసారమను లక్షణ గ్రంథమును రచించెను. హెజ్జజ్జి యను పారశీక రాగము విద్యారణ్యులనాటినుండియు దక్షిణభారతమున ప్రచారముపొంది నట్టిది; అన్నమయ్యగారు వాడిన నూరు నూటయేబది రాగములలోను చేరినది.

పదకవితాపితామహుడైన అన్నమాచార్యులకు కర్నాటక సంగీత పితామహుడైన పురందరదాసులు సమకాలికుడును వయసులో కొంచెము పిన్నయును. వారిరువుర సమావేశమును గూర్చి మనుమడు తిరుమలాచార్యుడు తాను వ్రాసిన (తాతగారి) అన్నమాచార్య చరిత్రమున వర్ణించెను. ఈ తిరుమలాచార్యుడును, పురందరదాసును తోడ్పడగా అచ్యుత దేవరాయలు నేటి కర్నాటక సంగీత ప్రాథమికపాఠ సరళికి అంకురారోపణ చేసినట్లు సంగీత పరిణామ వేత్తలు ఊహింపవచ్చునని సోదరుడు ఆనందమూర్తి వ్రాసినారు.

మన సాహిత్య విమర్శకులు సామాన్యముగా గేయకవిని కవియనుటకే సంకోచింతురు. మహాకవియను చెక్కడిది. రవీంద్రనాథఠాకూరు మౌలికముగా వంగభాషలో గేయకవియే. గాయకుడు కూడను. ఆయన రచనలు కొన్ని మాత్రము ఎంచి ఆంగ్లీకరించి పంపగా వాటినిబట్టి ఆయనకు నోబెల్ బహుమతియిచ్చి విశ్వకవి పదమిచ్చినారు, ఆయన నేమాత్రము తగ్గించుటకు కాదుగాని, ఆయనకంటె ఎక్కుడుగా తెలుగుదేశపు జీవితమును, తెలుగు జీవితపు ఆట పాటలను సుఖదుఃఖాదికములను తెలుగు పడుచుల ఆశలను స్వప్నములను, వలపు ఒద్దికలను తెలుగు ప్రేమికుని శృంగార వీరత్వమును కూలంకషముగా ప్రదర్శించిన వాగ్గేయకారుడైన మహాకవి మహాగేయకవి అన్నమాచార్యుడు. అన్నమాచార్యుడు నారుపోయని తెలుగు గేయక్షేత్రమున క్షేత్రయ్య పదోద్యానముగాని, త్యాగరాజ కీర్తనాబృందావనముగాని ప్రభవించెడివికావు అంటే ఎంతమాత్రము అతిశయోక్తికాదు.

మా సోదరుడు విఖ్యాత సంగీత విద్వాంసుడు కళాప్రవీణ మంచాళ జగన్నాధరావు గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఆకాశవాణి ప్రసారాలలో భక్తిరంజని, సంగీత రూపకాలు,

సంచికాకార్యక్రమాలు మొదలుకొని అనేక రకాలుగా అన్నమాచార్యులవారి ఆధ్యాత్మ, శృంగార సంకీర్తనలకు వరుస కట్టి ప్రచారంలోనికి తెచ్చిన కీర్తనలతోపాటు అప్పుడప్పుడు వెలువడుతున్న క్రొత్త సంపుటాలనుండి కొన్ని క్రొత్త కీర్తనలను ఏరి స్వరపరచి యివన్నీ యీ సంపుటిలో చేర్చి సర్వాంగ సుందరంగా అచ్చొత్తించగలగడం చేత అతడు అశేష సంగీతాభిమానుల, సంగీత విద్వాంసుల అమేయమైన కృతజ్ఞతకు పాత్రుడు కాగలుగుతున్నాడు అతనిని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

బాలాంత్రపు రజనీకాంతరావు,

9, J. O. QUARTERS
TIRUPATI

Special Officer,
SRI VENKATESWARA KALAPEETHAM
TIRUMALA TIRUPATHI DEVASTHANAM
TIRUPATHI

ప్రస్తావన

శ్రీ వేంకటేశ్వరునికి ప్రియభక్తులైన తాళ్ళపాక వారిని గురించి సుమారు 30 ఏండ్ల క్రిందట తొలిసారిగా విని, వారి రచనలలో గల విశేషములను తెలుసుకొన ప్రయత్నించితిని. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు, తాళ్ళపాక వారి రచనలను రాగిరేకుల నుండి ఉద్ధరించి గ్రంథములుగా వెలువరించుటకు పూనుకొని రనియు, ఒకటి రెండు భాగములు అచ్చైనవనియు తెలిసినది. అప్పటి నుండి దేవస్థానములవారు ప్రకటించుచున్న గ్రంథముల యందలి గీతములు అనువగు రీతిని స్వరపరచి ఆయా సందర్భములలో ఆకాశవాణి నుండి ప్రసారము చేయుచు అన్నమయ్యవారి ప్రతిభావైభవముల నర్థము చేసుకొనుటకు ప్రయత్నములు చేయుచునే యుంటిని.

తొలిసారిగా అన్నమయ్య వారిని గురించి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు చెప్పుకొనుచున్న విశేషములను విన్న తరువాత నాలో ఒక విచిత్రమైన భావము కలిగినది నేను మహానుభావులైన త్యాగరాజుల వారి పదములు సుమారు 150 వరకు అధ్యయనము చేసి యుండుటచే అన్నమయ్యవారికి కొంచెము తరువాతి వారగు త్యాగరాజులపై అన్నమయ్య సంగీత ప్రభావము తప్పక ప్రసరించి యుండునేమో నను భావము నాకు కలిగినది.

లోకపు వ్యవహారమును గమనించినచో విదితమగుచున్న ఒక విషయము యీ భావనకు పునాది యైనది. సంగీతము శ్రవ్య విద్య. ఇప్పటికిని పాతకాలపువారు సంగీతమును చెప్పుకొంటిమనియె యనుచుందురు. గురుముఖత వేదములను వల్లెవేయు విధముగనే సంగీతమును కూడ గురుశిష్య పరంపరలోనే అధ్యయనము చేయుట పరిపాటి. మహానుభావులైన వాగ్గేయకారులు అప్పుడప్పుడు ఉద్భవించుచుండుటయు, కొత్త కొత్త రచనలు రూపొందించుటయు, వాటిని వారి శిష్యులకు చెప్పుచుండుటయు సంప్రదాయముగా మనకు తెలియుచునే యున్నది.

అట్లే త్యాగరాజులకు ముందు దేశము నందెంతో ప్రచారములోనున్న తాళ్ళపాక వారి రచనలు త్యాగరాజులును అభ్యసించి యుండువచ్చుననియు, వారి సంగీత సాహిత్యముల ప్రభావము వీరిపైనను ప్రసరించి యుండవచ్చుననియు, భావించుటతో, ఆశ్చర్యము కనబడుటలేదు. రాగ స్వరూపములు రచనల యందు సుస్పష్టముగా నుండును. వాటిని విని గమక వరికాదులను, స్వర సందర్భములను తెలుసుకొని తరువాతి వారు ఆ రాగములయందు రచనలు చెప్పుట జరుగవలెను గదా! దీనికి ఉదాహరణలు నే కొల్లలు. తెలుసుకొన కుతూహలము గలిగిన వారి కవి యన్నియు తెలియుచునే యున్నవి.

సుమారు 800 ఏండ్లకు ముందు విద్వాంసులు సంగీతమును శాస్త్రముగా రూపొందించి, ఋణములను స్థిరపరచి, రాగముల వ్యవస్థను తీర్చిదిద్దుటకు కొంత గట్టి ప్రయత్నమును చేసి యున్నారు దాని ఫలితమే 72 మేళకర్తల వ్యవస్థ. ఒక స్థాయి యందు గల 12 స్థూల స్వరములను పూర్వాంగ ఉత్తరాంగములుగా విడదీసి వీనికి శుద్ధ వికృతి నామములను ఏర్పరచి, మేళకర్తలను సృష్టించినారు. ఇందు ఒక పవిత్రమైన, పోకడ వాకేల పోవలసివచ్చినది, అను విషయమును గమనించవలసియున్నది. అనాటికి కృతుల వ్యవస్థ కొంత ప్రచారములో నుండి, స్థాల స్వరూపములలోనికి ఒదగని గాంధార, ధైవతములు; రిషభ, నిషాదములు వాడుక యందుండుట వలన, చతుశ్రుతి రిషభమునకు శుద్ధ గాంధార స్థానము: సాధారణ గాంధారమునకు వికృతి రిషభస్థానము, అట్లే చతుశ్రుతి ధైవతమునకు శుద్ధ నిషాద స్థానము, కైశికి నిషాదమునకు వికృతి ధైవతస్థానము కల్పించి, 12 స్వరములకు పదునాలు నామములు ఏర్పరచి, మేళకర్తలను రూపొందించి యుండవచ్చునని తోచుచున్నది.

లెక్కలను కట్టి చూచుకొనుటకిది యెంతో సులభముగా కనబడుచున్న పద్ధతియే యైనను, సూక్ష్మగ్రాహ్యములగు కొన్ని స్వరముల రూపములు మారిపోయి అట్టి స్వరములు గల రాగములు అంతరించక తప్పలేదు. పన్నెండు స్వరముల యందు నిబంధించబడిన కృతి ప్రమాణములు గల కొన్ని స్వరములు వాటి రూపములను నిలుపుకొనజాలక మేళకర్త పద్ధతిలో పాడునపుడు వినుటకు ఇంపుసొంపులు లేక, అట్టి స్వరములు గల రాగములు లుప్తము లైనవి. ప్రచార బాహుళ్యమున నిలిచిన కొన్ని రాగములు యింకను మనకు వినబడుచునే యున్నవి. ఆహిరి, ఆసావేరి, తోడి, వరాళి, సైంధవి, హుసేని మొదలగు రాగములిట్టివే! వీనిని గ్రంథముల యందు పొందుపరచిన విజ్ఞులు "ఈ రాగములను గురుముఖతః అభ్యసించి తెలుసుకొనవలెనే గాని, వ్రాసిన దానిని చూచి పాడుకొన గూడదు." అని వ్రాయుచునే యున్నారు. ఇంకను 72 మేళకర్తల పరిధిలోనికి రాని రాగములను భాషాంగములని ఒక తరగతి ఏర్పరచి శాస్త్రజ్ఞులు వీటికొక స్థానము కల్పించక తప్పలేదు. ఇట్టివే భైరవి, ముఖారి, ఆనంద భైరవి, ద్విజావంతి, మంగళకైశిక, దేవగాంధారి, కాంభోజి, బిలహరి, నీలాంబరి, అఠాణా మొదలైనవి. వీనిని కూడ గురుముఖతఃతెలుసుకొనక తప్పటలేదు.

మరి కొన్ని రాగములు అతి చిన్న సంచార భేదములు గలిగి యుండుట వలన వాని యందు బలమైనవి నిలిచి సూక్ష్మముగా గ్రహించి పాడుకొనవలసిన రాగములు కాలగర్భమున కలసిపోవుచున్నవి. ఇట్టివే నీలాంబరి, సామంతం. నీలాంబరి యందు కైశికి నిషాదము గాంధార స్వరముగా వచ్చును, సామంతము నందదియే విషమ్రుతి ధైవతముగా వచ్చును గనుక సామంతము మరుగునపడి నీలాంబరి మనకు మిగిలినది. అట్లే దేశాక్షి బిలహరి రాగములు కూడ. దేశాక్షి యందు కాకలి నిషాదము మాత్రమే అవరోహణమున నున్నది. బిలహరి యందు వానికి తోడు 'ద ని ద పా' అన్న కైశికి నిషాదప్రయోగము భాషాంగ రూపమును కనబరచు

మధురాతి మధురములైన రాగములెన్నియో! వాటిని 15వ మేళకర్తయగు మాయామాళవ గౌళకు సంధానించుట వలన స్వస్వరూపములను నిలుపుకొనలేక ఏష్యమగుచున్నవి. నిజమునకు తోడి మనము పాడుచున్నాము, వినుచున్నాము. బలమైన సాంప్రదాయపు పినికి యుండుట వలననే ఈ రాగమును మనము నిలుపుకొన గలిగితిమి. ఆచార్యులిచ్చిన స్వరస్థానములలో తోడి పాడినచో ఎట్లుండును? పాపము, ఇట్లే అనేక రాగముల స్వరూపములు దిష్టిబొమ్మలవలె ఆరోహణావరోహణ మాత్రములుగానే నిలిచిపోయినవి దీనికి ఇంకొక బలవత్తరమగు కారణము గూడ కలదేమో! ఈ రాగముల యందు స్వరములు, స్వరసందర్భములు తెలుసుకొనదగు రచనాస్వరూపములు గూడ లుప్తములై పోయినవి. అది కూడ వీటి అంతర్ధానమునకు కారణము కావచ్చును.

క్షేత్రజ్ఞుల కాలము నాటికి ఎంతో చక్కటి స్వరూపములను దిద్దుకొన్న రాగములు భైరవి, శంకరాభరణము, శ్రీ, మధ్యమావతి, ఆనందభైరవి, వరాళి అఠాణా, నీలాంబరి, బిలహరి, సైంధవి, తోడి, ఆహిరి, సౌరాష్ట్ర, దేవగాంధారి, శహాన, వసంతభైరవి, హిందోళ, కాపి, అసావేరి, సావేరి, మోహన, కల్యాణి, పున్నాగవరాళి ఘంట, ధన్యాసి, కాంభోజి, నాదనామక్రియ, సురటి, కేదారగౌళ, కన్నడ, కానడ, కురంజి, నవరోజు, పంతువరాళి, సారంగ, బెగడ, యదుకుల కాంభోజి, ద్విజావంతి, బౌళి, ముఖారి మంగళకైశిక, ఫరజు, వంటివి నేటికిని అదే విధముగా పాడబడుచున్నవి. వాటి వాటి స్వరూపములను పోగొట్టుకొనకుండ దినదినము నూతన రచనాలంకారములను సంతరించుకొనుచు నిలిచియున్నవి. క్షేత్రజ్ఞులు పాడిన సింధూర తిలక, ఖండె, గౌరిపంతు, సామంతం, మారువ మొదలైన కొన్ని రాగములు అచ్చటచ్చట ఉండియు లేనట్లున్నవి. ఇవిగాక మహానుభావులైన త్యాగరాజస్వామివారు పాడి, సృష్టించిన అనేక రాగములు నేడు మనకు వాడుకలోనున్నవి. వీరందరికి పూర్వులైన అన్నమయ్యవారు వాడిన రాగములలో కొన్ని నేటికిని, సుబ్బరామ దీక్షితులవారు లక్షణములను పొందుపరచి, వారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు భద్రపరచుటచే, వీని స్వరూపము లిట్లుండునని మనము తెలుసుకొనుటకు కొంత అవకాశము లభించుచున్నది. త్యాగరాజస్వామి, దీక్షితులవారు ఇట్టి వాటిలో కొన్ని రాగములయందు రచనలు వెలయించి అవి వాడుకనుండి తొలగకుండ కాపాడినారు. నిజమునకు శుద్ధవసంతము, పూర్వగౌళ మొదలగు శంకరాభరణ జన్యరాగములలో యిప్పటి లక్షణకారులు చెప్పిన విధమును పరిశీలించినచో అతి చిన్నిదాటు స్వరసంచార భేదములుతప్ప, ఇవన్నియు శంకరాభరణమువలెనే స్ఫురించుచున్నవి. ఇట్లే మాళవగౌళ జన్యములగు గుండక్రియ, సాళంగనాట, మొదలగువవి ప్రత్యేకములగు స్వరూపములు అంతగా విడమరచుకొనుటకు వలనుగాని స్థితియందున్నవి.

అన్నమయ్యవారు వాడిన తెలుగు కాంభోజి, కొండమలహరి, ద్రావిడభైరవి. దేశాళం, ఆభాలి, అమరసింధు, ముఖారిపంతు, రాయగౌళ, నారణి, శుద్ధరామక్రియ, సౌరాష్ట్ర గుజ్జరివంటి రాగముల స్వరూపములు, ఆరోహణావరోహణ మాత్రములుగానైనను గానవచ్చుట

లేదు. మోహన, కళ్యాణి, ఆనందభైరవి, హరికాంభోజి. ఖరహరప్రియ వంటిరాగములు అన్నమయ్య కాలమునందు వాడుకలో లేవా? ఉండియుండినచో వాటికి యింకేవైన పేర్లుండెడివేమో? ఇది యొక సమస్యగా నిలచియున్నది. కన్నడగౌళ, గౌళ, రీతిగౌళ, నాట, ఆరభి, లలిత, వసంత, ఫలమంజరి (పళవంజరం) హిందోళ వసంతం మొదలగు కొన్ని రాగములు ఇప్పటికినీ మనకు వాడుకయందు కనబడుచున్నవి. కాని యీ రాగములలో ప్రసిద్ధులగు వాగ్గేయకారుల రచనలు ఒకటి రెండు మాత్రమే అచ్చటచ్చట వినబడుచున్నవి. ఈ స్వరూపములు అనాడును ఇట్లే యున్నవా? ఇది నిర్ధారించుట సులభసాధ్యము కాదు.

ఈనాడు మనము వినుచున్న హిందోళ కొందరు చతుశ్రుతి ధైవతముతోచెప్పుచున్నారు. మరికొందరు శుద్ధధైవముతో చెప్పియున్నారు. సుబ్బరామ దీక్షితులవారు సంప్రదాయ ప్రదర్శిని యందు, పొందుపరచిన లక్షణములను ప్రచారములోనున్న కొన్ని రాగములు వాడుకలో మార్పులను సంతరించుకొనుచున్నవి. ఇవి యెప్పుడు, ఎట్లు, యెవరివలన జరిగినవో చెప్పుటకు ఆధారములు కానరావు. రీతిగౌళ నేడు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. దీక్షితులవారి సంప్రదాయమున ఇది 20వ మేళమగు నారీ రీతిగౌళ. ఇట్లే ఖరహరప్రియ, హరి కాంభోజి అనురాగముల ప్రసక్తి వారి సంప్రదాయమున లేనేలేదు. వీటికి పూర్వస్వరూపముల నెవ్వరును, ఎచ్చటను చెప్పకుండుటయు, త్యాగరాజస్వామివారే యీ రాగములలో అనేకము లగు రచనలు చెప్పి, వీని జన్యములుగా ఎన్నో రాగములను పాడి యుండుటచే ఈ రెండు మేళకర్తలను వారే సృష్టించినారనియు, తరువాత తరములవారు భావించవలసి వచ్చుచున్నది.

పన్నెండు స్వరముల యందు అసఖ్యాకములగు రాగములుద్భవించుటకవకాశము లెట్లున్నవో తెలియని, తెలుసుకొనలేనివారు కాదు గదా మన పూర్వులు! మనము నేడు పాడుకొనుచున్న అనేక రాగములు వారికిని తెలిసియే యుండవలెను. పేర్లు కాలక్రమమున మారిపోయి మనము గుర్తించుటకు వలనుగాకున్నదేమో! ప్రపంచము నందలి సంగీత పద్ధతులలో అతి ప్రాచీనముగా కనబడుచున్న మోహన, త్యాళ్లపాక వారి రచనలయందు కాన వచ్చుటలేదు. ఇది బహుళ ఆషాళి, అమరసి ధ్వనిలో ఏదైన కావచ్చునేమో! అట్లే శుకరాభరణము ఎంతో విస్తృతముగా కనబడుచున్న త్యాళ్లపాకవారి రచనలలో కళ్యాణి కనబడుటలేదు దీనికిని వేరొక పేరేదైన నుండెడిదేమో! దేశాళమను పేరు గల రాగము దొరకుటలేదు. దీనిని సైంధవిగా ఊహించి అందమైన రచన లెన్నిటినో ఎంచుకొని స్వరపరచుట జరిగినది.

ఇట్లే బౌళిరామక్రియ యనునది ఆరోహణమునందు బౌళియు, అవరోహణమునదదు రామక్రియయు జతచేసి ఊహించుకొంటిని ఆహిరిభూట అనురాగమునకు తచ్చూరు సింగరాచార్యులవారు ఆరోహణావరోహణములు, జనకరాగము చెప్పియున్నారు. దానిని అట్లే గ్రహించడమైనది. తెలుగు కాంభోజి మేము యదుకుల కాంభోజియనియు, ద్రావిడ భైరవియే

అనునవి భేదములేని ఒకే స్వరూపములాయని యోచింప వలసియున్నది సోమరాగమునకు తచ్చూరువారు లక్షణములు చెప్పియున్నారు. కాని కొన్ని కీర్తనలను మాత్రము నేడు వాడుక యందున్న సామరాగమునందు స్వరపరచడమైనది.

దేశి యను రాగము నేటికిని ఉత్తరదేశమునందు ప్రచారమునందున్నది. ఈ రాగమున గల రచనలను అన్నే స్వరపరచితిని. దేశాక్షి, సామంతము అను రాగములలోని రచనలు అన్నే పొందుపరచితిని. ఆహిరి, సౌరాష్ట్ర, కాంభోజి, ముఖారి, నీలాంబరి మొదలగునవి నాటికీ, నేటికీ ఇంచుమించు ఒకే స్వరూపముతో నున్నట్లు నమ్మికకు క్షేత్రజ్ఞుల వారి పదములే ఆధారములు. రచనల ఆధారములు అంతగా కనబడక పోయినను పాడి. గుండక్రియ, మలహరి, పాజ్జజ్జి, వేళావళి, సామనరాళి, గుజ్జరి, మంగళకైశిక మొదలగు రాగముల స్వరూపమును చేతనైనంతవరకు ఊహించి అయ్యవారి రచనలను స్వరపరచితిని

అన్నమయ్య వారి అసంఖ్యాకములైన రచనల యందు కొట్టవచ్చినట్లు కనబడుచున్న ఒక విషయమును చెప్పుకొనక తప్పదు. కొన్ని రచనలు జానపద సంగీతపు పోకడలలోను, కొన్ని నేడు మనము వినుచున్న క్షేత్రజ్ఞుల పదములవలె విలంబకాలమునకు అనువైనవిగాను, కొన్ని కేవలము సుగమ, భక్తిసంగీత ఛాయలలో పాడుకొనుటకనువైనవి గాను, యింకను ఎన్నియో రచనా వైవిధ్యములతో కనబడుచున్నవి. వీని యందు ఆయా వర్గములకు సరియైన విధముగా సాహిత్యభావమునెరిగి స్వరపరచుట న్యాయమని నమ్మిచున్నాను, గనుక అన్నే చేయుటకు ప్రయత్నించితిని. రాగిరేకులపై గల యీ రచనలకు రాగములు వారే నిర్ణయించుకొన్నారు. తాళములను మాత్రము సూచించలేదు. కనుక సాహిత్యము నందలి మాటలను లాగుడు, పీకుడు లేకుండునట్లు తాళములనూహించి అమర్చుకున్నాను. రాగములను మాత్రము యథాతథముగ ఉంచుటకే ప్రయత్నములు జరిగినవి. ఏలనగా వాగ్గేయకారులు సూచించిన రాగములయందలి స్వరసందర్భములను కొన్నిటినైనను మనము పొందగలుగుదుమేమో యనునది నా యత్నాశయే కావచ్చును.

శుద్ధదేశి, నారాయణి, బలహంస, దేవక్రియ, ఫలమంజరి, మాళవి, ఛాయానాట, మాళవ (?), నాగవరాళి, హిందోళ వసంతం, భూపాల, బంగాళ, కురంజి మొదలగు రాగముల లోని రచనలు ఇప్పుడు వాడుకయందున్న రాగలక్షణములను గమనించియు, పూర్వుల గ్రంథముల యందు వారు చెప్పిన లక్షణములు పరిశీలించియు, స్వరసందర్భములనేర్పరచి, వరుసలు కట్టుటకు ప్రయత్నించితిని ఇందు భూపాలము, నారాయణి, బలహంస అనునవి సక్రమత్తుగానైనను మనము వినుచున్నాము. దేవక్రియ అను పేరుతో దీక్షితుల వారి సంప్రదాయమున వాడుకయందున్నదియు, శుద్ధ సావేరి యని త్యాగరాజ స్వామివారి సంప్రదాయమునందున్నదియు ఒకే స్వరములు కలిగియుండుట వలన దేవక్రియను యిట్లే గ్రహించితిని. ఇదే దేవక్రియకు ఇతర ఆచార్యులు వేరుగా లక్షణములు చెప్పియున్నారు. కాని, మనకు సుమారు రెండు మూడు వందల ఏండ్ల క్రిందటి సంప్రదాయమును నిర్ధారితముగా తెలియజేసిన దీక్షితులవారి

పద్ధతిని అనుసరించి దేవక్రియను తీసుకొనుట న్యాయమేమో యని తోచినది. భూపాళమనునది బౌళి స్వరములనే పాడి కొందరు చెప్పుచున్నారు. భూపాళము తోడి జన్యము. బౌళి మాయామాళవగౌళ జన్యము. ఇట్లు పాడుటయు సంప్రదాయజ్ఞులు చేయుచున్న పనియే గనుక ఇందలి రచనలను యిదే పద్ధతిన స్వరపరచితిని.

సుమారు 32 వేలకు పైగా రచనలు దొరికిన వని మనము వినుచున్న పాళ్ళపాకవారి రచనలు యిప్పటికే కొన్ని వేలకు పైగా గ్రంథ రూపమున కనబడుచున్నవి. ఈ మహా సముద్రమునందు నాకు దొరికినవి అతి స్వల్పములే కావచ్చును. భావనా బలముగలవారు ఇంకను తమకు దోచినన్ని గేయములను వరుసలు కట్టుకొని పాడుకొనవచ్చును గదా ! ఇచ్చట ఒక విషయము చెప్పుట భావ్యమని తోచుచున్నది. సంప్రదాయములను పరిరక్షించుకొనుచు మహానుభావుల రచనలను వాని యందే యిముడ్చుకొనుచు, మనవి యనుకొని గర్వింపదగు విషయములను, మన తరువాత తరముల వారికి అందించవలసిన గురుతర బాధ్యత మన యందే గలదు. అన్నమయ్యవారి రచనల యందు శృంగారము కొంచె మధికముగా నున్నట్లు ఈనాడు మనకు తోచవచ్చును. కనుక నేటి కాలమాన పరిస్థితులకు అనువుగా ఎవరైనను పాడుకొనుటకు, ఎట్టి సంకోచమును పడవలసిన అవసరము కలుగని విధముగా పదములను ఎంచుకొనుట జరిగినది. నేడు మూడు, నాలుగు చరణములు గల పాటలను సాధారణముగా పాడుట లేదు. అట్టి పాటలలో ఒక్క చరణమును మాత్రమే పాడుకొని ముగించుచున్నాము. కనుక యీ స్వరపరచిన రచనల యందును ఒక చరణమును పాడుకొనుటకు ఎట్టి ఇబ్బందియు ఉండదని భావించుచున్నాను.

ధ్యాత్మ సంకీర్తనలలోని అన్ని చరణములును పాడుకొనవచ్చును గదా ! క్షేత్రజ్ఞుల వారి పదములయందలి సాహిత్యములు గమనించినచో అన్నమయ్యవారి భావ చిత్రములనేకములు యథాతథముగాను, చిన్న చిన్న మార్పులతోను మనకు కనబడుచుండుట గమనార్హము. అట్టి యెడ సంగీతపు పోకడలు మాత్రమేల యుండకూడదు ?

నేడు సంగీతమునకు పరమావధిసభ నాడు సంగీతమునకు పరమావధి ఆలయము. నేడు సంగీతమునందు సాహిత్యమునకు గల స్థానము అతితక్కువ యనియే చెప్పుకొనవలెను. నాడు సంగీతమునకు స్థానము తక్కువ సాహిత్యమునకు విలువలు హెచ్చు. అట్లుండనిచో అన్ని వేల రచనలు వచ్చియుండెడివి కావేమో ! నేటి సంగీతమునందు రచనకు ప్రాధాన్యత తక్కువై, అందు సంగతులు, నెరవు, స్వరకల్పన, ఆలాపనలు చేసుకొనుట ఎక్కువగానున్నది. ఇది తప్పు కాదు ఈనాటి యభిరుచి యిది. ఆనాడు భగవంతుని యెడగల తను మనోభావములను గాని, ఆ స్వామియందు తమకుగల భక్తిని గాని వ్యక్తముచేయుచు గానము చేయుటయే ప్రధానము. నేడు శ్రోతలకు కావలసినవిధముగా ఆటపాటలను చూపి మెప్పించవలసిన బాధ్యత కళాకారులకు

కొనుగోలు చేయుచున్నారు. నాడు భగవంతుని మెప్పించుటకు శాయశక్తుల భక్తుడైన కళాకారుడు ప్రయత్నించుట అతని ఔదార్యత. అందుకుగాను అతడేరుసుమునూ ఆశించి యెరుగడు. కనుక నాటి సంగీతమును నేటి సంగీతముతో పోల్చుట భావ్యముగాదు. కాని యీనాటివారి యభిరుచులకు తగిన విధముగా కొంతయైనను మార్పులు, చేర్పులు చేసుకొని ప్రాచీనుల రచనలను ప్రచారము నందుంచుకొనుట న్యాయము. అన్నమయ్యవారి రచనలయందును అక్కడక్కడ నెరవులు, స్వరములు వేసుకొనుటకు చోట్లు దొరకకపోవు త్యాగరాజస్వామివారి రచనలు నేడు మనకు దొరికినవి సుమారు 650 వరకు నున్నవి. వీటిలో మనకు యీనాటి కళాకారులు వినిపించుచున్నవి. సుమారు ఒకటి రెండు వందలు మాత్రమే. అయ్యవారి రచనలలో గల దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, నౌకాచరిత్ర, ప్రహ్లాద భక్తవిజయము వంటి సంగీత రూపకముల యందలి కీర్తనలు మనకు అతి తక్కువగానే వినబడుచున్నవి. ఇందుకు కారణము యీ రచనలయందు నెరవులు, స్వరములు మొదలగు సాము, గరిడీలకు అంతగా తావులేక పోవుటయే.

అల్లే భద్రగిరి రామదాసులవారి రచనలు బొత్తిగా నేటి విద్వాంసులకు పనికివచ్చుట లేదు. ఇక నారాయణతీర్థులవారి తరంగములు సంగతియు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణ కీర్తనల సంగతియు వేరుగ చెప్పవలెనా !

ఒకప్పుడు అభినయము, సంగీతము, సాహిత్యము త్రివేణివలె ప్రవహించుచుండెడివి. కనుకనే క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలు పదములను వ్రాసి మధుర భక్తిభావముతో ఆడించి పాడించి ఆనందించెడివారు. ఆనాడు శ్రోతలలో కూడ కొంత పరిజ్ఞానము, రసజ్ఞతయుండియుండవలెను. లేనిచో అట్టిరచనలుదృఢించుటకును, ప్రచారమునందుండుటకును కొంచెము మాత్రముగానైనను యీనాడు మనకు దొరకుటకును, అవకాశమేలేదు అల్లే అన్నమయ్యరచనలను పాడి, ఆడి ఆనందించెడివారు నాడు లేకున్నచో వారి యీరచనా భండారమును రాగిరేకులపై వ్రాసి నిలబెట్టుకొనుటకు ప్రయత్నము జరిగియుండెడిదేకాదేమో ! భక్తిభావము మాత్రము శ్రోతల యందు చోటుచేసుకున్న రోజులలో నుద్భవించిన రామదాసు, నారాయణతీర్థులు, త్యాగరాజస్వామి మున్నగువారి రచనలు నేటికిని మనకు కొన్నియైన మిగిలియుండుట మన యదృష్టము ! ఇందుకు కారణము సంగీత తపస్వులగువారు శ్రోతల అభిరుచులతో పనిలేక తమకు తాము ఆనందించుచు పూర్వులైన మహానుభావుల రచనలు పాడుకొనుచుండుటయే కావచ్చును.

ఏ మతము నందైనను, ఏదేశము నందైనను ఏ భాషయందైనను తమ పూర్వులు సృష్టించి యిచ్చిన కళాసంపదల సంప్రదాయములను పోగొట్టుకొనుట జరుగదు. కనుక ఒకప్పుడు కొన్నివందల సంవత్సరములు తెలుగువారి భాష, సంస్కృతి, సంప్రదాయములు నిలిపి తీర్చిదిద్దిన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు పోయిరవి పోను మిగిలిన వాటినైనను కాపాడుకొని భావితరములవారి కందించుట మన కర్తవ్యము.

అన్నమయ్య, సంకీర్తన లక్షణములను 5, 6 వందల ఏండ్లకు పూర్వము చెప్పి యున్నారు. ఆ లక్షణములలో ఏకధాతుకము, ద్విధాతుకము, త్రిధాతుకము, చతుర్ధాతుకము, పంచధాతుకము అనునవి కనబడుచున్నవి. యతిప్రాసలు భావవిస్తరణలు ఏ నియమములకు లోబడియుండవలెనను విషయములు నేటికిని దక్షిణాదిని గల అన్ని భాషలవారును పాటించు చున్నారు ఇంకను ఇతర ప్రాంతీయ భాషలలో వెదకి చూచిన అన్నమాచార్యులవారి ప్రభావము మనకు కనబడవచ్చునేమో అన్నమయ్యవారి సమకాలీనులైన పురందరదాసులవారి రచనలు కొన్నియైనను మనకు వినపడుచున్నవి. అట్లే తమిళ, మళయాళ భాషలయందు అయ్యవారి సమకాలీనులైన వాగ్గేయకారుల రచనలు ఎవరైన పరిశోధించినచో తాళ్ళపాకవారి రాగ రాగిణులు, సంగీతపు పోకడలు మొదలైనవి దొరుకునేమో !

తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు (పెద్దన్న, చిన్నన్న గారలు) వారి కీర్తనలు కొన్ని అక్కడక్కడ అందమైనవి దొరకినప్పుడు స్వరపరచి యుంచుట జరిగినది. వానిని కూడ ఈ సంపుటములలో చేర్చి ప్రచురించడమైనది.

ఇది పాడుకొనుటకు సులభముగా నుండునని తాళపు గుర్తులు ఏడు మాత్రలు గల త్రిపుట, మిశ్రచాపు వచ్చినప్పుడు విళంబముగా పాడుకొనుటకు వీలగు రచనలకు మూడు, నాలుగు (3 । 4 ॥) గాను, మధ్యమకాలము అంతకు కొంచెము దురితముగాను పాడుకొనదగిన రచనలకు ఏడుమాత్రలకు (7 ॥) ఒక ఆవర్తముగాను చూపడమైనది. ఇట్లే ఐదు క్రియల కురు ఝంపె లేక ఝంపె తాళమునకు కూడ 2 । 3 ॥ లేదా 5 ॥ గాను చూపడమైనది. చతురశ్ర జాతిరూపకమును, తిశ్రజాతి లఘువును చూపించవలసినచోట కాలప్రమాణము ననుసరించి (2 । 4 ॥) గాను (6 ॥)గాను చూపుట జరిగినది. ఆయాకాల ప్రమాణములనను సరించి లెక్కించుకొని ఆవుసరమైనచోట సర్దుబాటుచేసికొన ప్రార్థన.

తాళ్ళపాకవారి రచనలయందు పల్లవి వంటి దొకటియు, అనుపల్లవి లేక పల్లవినను సరించిన రెండవ ఖండమును కనబడుచున్నవి, సంగతులు కూర్చుకొనుటకును అవకాశములున్న చోట విద్వాంసులు, రాగభావమును సాహిత్యభావమును గుర్తించి సంగతులు వేసుకొనవచ్చును ఇట్టి యుద్గ్రంథములు ప్రచురించునప్పుడు స్థలాభావమును మనసునందుంచుకొనక తప్పదు. ఐనను కొన్ని రచనలయందు అక్కడక్కడ సంగతులు చూపుటయు, జరిగినది. అట్లే తమ తమ భావనాబలమునకు తగిన రీతిని సంగతులను గాయకులు సృష్టించుకొనుట తప్పుకాదుగదా !

ఈ సంపుటములలో అధ్యాత్మ శృంగార సంకీర్తనములు కలసియేయున్నవి. శృంగార సంకీర్తనముల సంఖ్య అధికముగనేయున్నది. అతి విలంబ కాలమున పాడబడుచున్న క్షేత్రజ్ఞులవారి పదములు నానాటికిని లుప్తములై పోవుచున్నవి. అన్నమయ్యవారి పదములు కొంచెము మధ్యమకాలమునుండి విలంబకాలమువైపు మొగ్గుచూపి యందముగా వుండుట వలన

కృతులు, కీర్తనలవలె పాడుకొనదగినవియై యున్నవి. వీనిని యథాశక్తిగానందు కొన్నిటిని పొందుపరచితిని.

తాళ్ళపాక వారి సంకీర్తన భండారమును వివరముగా పరిశీలించుటకు వీలుపడని తొలి రోజులలో కొన్ని రచనలు జనరంజకముగా చేయుటకుగాను బిలాస్ ఖనీతోడి, దర్బారీకానడ దేశి మొదలైన రాగములలో పాడించుట జరిగినది. ఇట్టివి యిప్పటికిని ప్రచారమునందు వినబడుచు నా ప్రయత్న సాఫల్యానికి నిదర్శనములుగా నిలచియున్నవి. తరువాత అన్నమయ్య సూచించిన రాగములలోనే వారి రచనలు స్వరపరచుట న్యాయమని తోచినది. అప్పటినుండి యట్లే స్వరపరచుట జరిగినది. అన్నమయ్య కాలమునాటికి కర్నాటక సంగీతము హిందుస్తానీ సంగీతము అని మన మీనాడు చెప్పుకొనుచున్న పద్ధతులింత ప్రస్ఫుటముగా నేర్పడియుండక పోవచ్చునని భావించెడి వారిలో నేనొకడను. అందుచే తొలుత ప్రచారమునందు నిలబడిన రచనలకు మాత్రము ఫణతులు, రాగములు అట్లే యుంచితిని.

కీర్తనల క్రింద, అది ఏ సంపుటములోనిదో, ఎన్నవ సంఖ్యగల కీర్తనయో పునఃపరిశీలనకు అనువుగా గుర్తించుట జరిగినది. ఇట్టి గుర్తులులేని రచనలు డా॥ వేటూరి ఆనంద మూర్తిగారు తంజావూరు సరస్వతీమహల్ లైబ్రరీ నుండి సంపాదించినవిగా గుర్తించుకొందురుగాక.

ఇట్టి పనిని చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానములవారు, ప్రభుత్వ సంస్థలు పూనుకొనవలెనే కాని జీవనోపాధికై వేరు వేరు మార్గములలో పాటుపడుచుండెడి వ్యక్తులకు వలను కాదు. విషయమునందు గల భక్తి ప్రపత్తులకు లోనై కొంత కొంత, కొందరు చేసినను అది సమగ్రముగా రూపొందుటకు అవకాశములు తక్కువ.

ఇటువంటి ఉద్గ్రంథమును వ్రాయుటకు ఎన్నియో విధములగు సహాయములు చేకూరవలసి యుండును. అదియును నావంటి వానికి, ఇటువంటి సహాయములు అధికముగనే అవుసరమగును. వ్రాయుట, చదువుట చేయలేని వాడనగుటచే నాకు గ్రంథములు చదిని వినిపించుట యందు, అవసరమైన విషయములు వేర్వేరచి వేరొక చోట వ్రాసియుంచుట, నేను పాడి చెప్పినవి చెప్పినట్లు వ్రాయుట, ఒకరు వ్రాసినవి వేరొకరు చదివి సరియగు పాఠమును రూపొందించుట మొదలగుపనులెన్నియో చేయవలసి వచ్చినది. ఇందుకొరకు అమూల్యమైన తమ సమయమును ఈ మహాత్కార్యమునకు వినియోగించుటకు సంకోచములేక యీ పనులను సమగ్రమగు దృష్టితో, దీక్షతో తీర్చిదిద్దుటకు పూనుకొనిన చిరంజీవులు అనేకులను పద్మావతీ సహితుడగు శ్రీ వేంకటేశ్వరుడు ఆశీర్వదించి, ఆయురారోగ్య, సౌభాగ్యములను ప్రసాదించుగాక యని దీవించుచున్నాను.

నా గ్రంథములను నిజమునకు వ్రాయుట చదువుట యనునవి నేను స్వయముగా చేయగల సమర్థతను పోగొట్టుకొనిన పిదపనే రూపొందించవలసి వచ్చెను. ఈ పని యందు త్రికరణ శుద్ధిగా చిరంజీవులు సౌభాగ్యవతులగు విద్యార్థినులు ఎందరో ఎన్నో యో విధముల సహాయములను చేసియున్నారు. వీరిని పద్మావతీ నాథుడగు శ్రీవేంకటరమణుడు సుఖసంతోషములతో నుంచును గాక, ముఖ్యముగా నేను సగర్వనంతోషములతో చెప్పుకొనవలసినవారు చి. సౌ. ముప్పవరపు శాంతకుమారి, చి.సౌ. నండూరి జోగులాంబ, భరణి (నా తమ్ముని కుమార్తెలు), చి.సౌ. గాదె సుబ్బలక్ష్మి (నా కుమార్తె) వీరు తాము నిత్యము వినుచున్న సంగీతమును కొంత వరకైన తరువాతి తరముల వారికి అందించుటకు మార్గము గ్రంథరూపమున నాచే స్వర రచన చేయించి మహానుభావులైన వాగ్గేయకారుల రచనారత్నములను వ్రాతయందు నిలుపవలెనని సంకల్పించి, మీరు వ్రాయజాలకున్నచో మాకు చెప్పి వ్రాయించుటకైనను పూనుకొనుడని బల వంతముగా నాచే వ్రాయించుటకు ప్రారంభించిన ఫలితముగా ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీవారు ముద్రించిన 'త్యాగరాజ కీర్తనలు' (స్వరసహితముగా), 'రామదాసు కీర్తనలు' (స్వరసహితముగా) అను గ్రంథములు వెలుగుచూచినవి. తాళ్ళపాక వారి రచనలు సుమారు యిరు ముప్పది ఏండ్లనుండి స్వరపరచుచునే యున్నాను. అడిగిన వారికి పాఠము చెప్పుచునూ యున్నాను గనుక నావద్ద ఎన్నో యో రచనలు స్వరసహితములుగా నుండియే యున్నవి. వానికి తోడు క్రొత్తగా వెలువడిన తి. తి దేవస్థానములవారి సాహిత్యసంకలనములు సంపాదించుకొని వానియందు దొరికిన కొత్తరచనలను రాగములను చదివించుకొని ఎంచుకొని ఈ గ్రంథముల యందు క్రమబద్ధముగా సంకలనము చేయుట జరిగినది. ఇట్లు సేయుటయందు తమ అమూల్య మగు కాలమును ఇట్టి మంచిపనికై వినియోగించి నాకు తోడ్పడిన చిరంజీవులలో చి. సౌ. కోతి శశిలేఖ, చి. సౌ. బి. కె. మల్లేశ్వరి, చి. సౌ. వి. హైమవతులను అమ్మవారగు అలమేలుమంగ, స్వామివారగు తిరుమలనాథుడు, అయ్యవారగు అన్నమాచార్యులవారు తమ కృపాదృష్టులతో దీవెనలతో ఎల్లప్పుడు సుఖసంతోషములతో నుంచుదురుగాక యని ప్రార్థించుచున్నాను. నిజము నకు యింతవరకు ముద్రింపబడిన యిరువదియేడు సంపుటముల యందలి అన్నమయ్యవారి రచనలు ఈ చిరంజీవులు నాకు చదివి వినిపించగా అందలి విషయ విమర్శనలను జరిపి ఎంచుకొనినవే ఈ సంపుటముల యందలి స్వరసహితములగు రచనలు. ఇట్లే ఈ బాలికలు యింకను ఎన్నో యో యిట్టి సంపుటములుగా వెలువడవలసిన త్యాగరాజుస్వామి వారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, ఇతర వాగ్గేయకారుల భక్తిరచనలు మొదలగునవి ముద్రణకు కావలసినట్లు తీర్చిదిద్దుటలో తోడ్పడినారు. ఇవియు తిరువేంకటనాథుని అనుగ్రహము కలిగినచో అమ్మవారి కృపాకటాక్షమున్నది గనుక వెలుగు చూడబోవుచున్నవి.

ప్రస్తావన వ్రాయుటకు తోడ్పడినది, కుమారి వల్లూరి వరలక్ష్మి. ఇందలి రచనలు అప్పుడప్పుడు పాడి వినిపి చగా వినియు, ప్రచురితములై నాకు అందుబాటులో లేని తాళ్ళపాక వారి గ్రంథములనిచ్చియు, తమ అమూల్యాభిప్రాయములందించియు, కొరినంతనే తాళ్ళపాక

కవుల చరిత్ర సమగ్రముగా వ్రాసియిచ్చియు డాక్టరు వేటూరి ఆనందమూర్తిగారు సహాయపడిన నేను వ్రాసిన యవతారికలను సరిచూచి వానికి వన్నెను దిద్దుటలో తనయనుభవమును సమయమును వెచ్చించి 'ఒకమాట' వ్రాసి యిచ్చిన చిరంజీవి 'కళాప్రపూర్ణ' రావూరి భరద్వాజ (శతాధిక గ్రంథకర్త) సహాయపడినారు. కోరినంతనే నాయందవ్యాజకరుణతో సంగీతప్రశస్తిని వ్రాసి మహామహోపాధ్యాయ శ్రీ ఈమని శంకరశాస్త్రిగారు నన్ను ఉత్సాహపరచినారు, వారికి నా కృతజ్ఞతలు, నా భ్రాతృసమానులు తి. తి. దేవస్థానములవారి కళాపీఠమునకు ప్రత్యేకాధికారి అయిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు 'వాగ్గేయకారులలో అన్నమాచార్యులవారి స్థానం' అన్నఅంశాన్ని గురించి విపులంగా వ్రాసి నన్ను ప్రోత్సహించినారు. వారికి నా హృదయపూర్వక నమస్కారములు.

బాల్యము నుండియు అన్ని విధముల నాకు సర్వస్వమై నా వ్యాపకముల యందు నీడవలెనుండి, వ్రాయుట, చదువుట నేర్వని నాకు కన్నులు, చేతులు తానేయై, సర్వాంగ సుందరములుగా నా గ్రంథములు, రచనలు తీర్చిదిద్దుట యందు నిష్ణాతుడై యున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునిపై పద్మావతీ నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని కరుణాకటాక్షములు ఎల్లప్పుడును ప్రసరింపవలెనని ఆశీర్వదించుచున్నాను.

సర్వాంగ సుందరముగ తాళ్ళపాక వారి రచనలు స్వరసహితముగ ముద్రించుటకు పూనుకొనిన నా సంకల్పమును నిజము చేయుటకు అభయహస్తమిచ్చిన తి. తి. దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి.వి ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారికి ; తి. తి. దే. సంపాదకులకు, P. R. O. గారికి ఈ గ్రంథమును ఎంతో ఆకర్షణీయముగ ముద్రించి అందించుట యందు శ్రద్ధాభక్తులు చూపియు, వ్యాపార సరళిలో అడ్డువచ్చెడి ఆలస్యములను రాకుండ అతి తక్కువ సమయములో ముద్రణాకార్యమును పూర్తిచేసిన నాట్యకళ ప్రెస్ వారికి ఇటువంటి మహా కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని, పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక !

నా శక్త్యానుసార మీ గ్రంథమును రూపొందించితిని. అక్కడక్కడ దొసగులు ఉండ వచ్చును. తద్జ్ఞులు వానిని నాకెరింగించినచో, మలిముద్రణమున సవరించుకొన గలనని మనవి చేయుచూ, మీ నుండి సెలవు తీసికొనుచున్నాను.

భవదీయ

మంచాళ జగన్నాధరావు

శాస్త్రీయ సంగీత కార్యక్రమ ప్రయోక్త

ఆకాశవాణి–హైదరాబాదు–4

సంగీత ప్రశస్తి

15, 16 శతాబ్దులలో తిరుమల తిరుపతులందు స్వామి సన్నిధిని నివాస మేర్పరచుకొని దేశమంతయు తిరిగి వైష్ణవ మత ప్రచారము గావిస్తూ, సంగీత సాహిత్యములను సాధనములుగా గొని 32 వేలకు పైగా యోగ, వైరాగ్య, శృంగార సంకీర్తనలను వ్రాసిన తాళ్ళపాక వంశ ఖ్యాతికి మూలపురుషుడు అన్నమాచార్యులవారు. వారికీర్తనాచార్యుడు, పదకవితాపితామహుడు అయిన అన్నమాచార్యులవారు సంకీర్తనలను మాత్రమే కాక అనేక ఇతర గ్రంథాలను కూడా రచించినారు.

ఇన్ని వేల కీర్తనలను రచించి, పాడి, వాటిని రాగి రేకులపై వ్రాయించి భద్రపరచిన తాళ్ళపాక వారి కాలము నాటి సంగీత ఘనతలు, పాడే పద్ధతి, కనీసం ఆనాడు ప్రచారంలో వుండి వున్న రాగాల స్వరూపాలైనా మనకు ఈనాడు అందుబాటులో లేవంటే నిజంగా అది మన దురదృష్టమనే చెప్పుకోవాలి అట్లని "అన్నమయ్యవారి రచనలు సంగీత బద్ధములుకావు" అనగలమా ! ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితా మార్గదర్శి. తమ తరువాతి సంగీత సాహిత్య పరులకు నాలుగు స్తంభాలు దిద్దినట్లు విదితమవుతోంది. శృంగార సంకీర్తనల వరవడి క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలకు మార్గదర్శకమైనది. ఈయన అధ్యాత్మ సంకీర్తనల సరళి అధ్యాత్మ రామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాసు కీర్తనలకు మాత్రమేకాక అనేక సంగీత రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన చూపిన మార్గమునే కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు వీధినాటకము మాత్రముగా చూపబడుచున్న యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు రూపొందించనారంభించిరి. అట్లే లక్షణగ్రంథములను వ్రాయుటకు రామామాత్యులు, గోవింద దీక్షితులు, వేంకట మఖి వంటి ప్రముఖ లక్షణకారులకు వీరు మార్గదర్శకులైనారు. తాళ్ళపాక వారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములు, శిలాకుడ్య చిత్రములు, సాక్ష్యమిచ్చుచున్నవి.

అన్నమాచార్యుల వారి కీర్తనల సంఖ్య వేలలో నుండగా రాగిరేకులపై సూచించబడిన రాగాలు సుమారు 70 వరకు మాత్రమే కనిపిస్తున్నాయి. వీటిలో యీనాటికీ ప్రచారంలోవున్న భూపాళం, ధన్యాసి, ఆహిరి, మలహరి, వసంత, పాడి, బౌళి, నాదనామక్రియ, గుండక్రియ, సావేరి, గౌళ, సౌరాష్ట్ర, లలిత, భైరవి, వసంతవరాళి, నాగగాంధారి, హిందోళ వసంత, శ్రీ, కన్నడగౌళ, హిందోళ, రీతిగౌళ, మధ్యమావతి, ముఖారి, నారాయణి, కాంభోజి, శంకరాభరణం, కురంజి, ఆరభి, నీలాంబరి, సామ, బిలహరి, దేవగాంధారి, సాసుంతం, నాట, వరాళి, రామక్రియ వంటి రాగాలు చాలా వున్నాయి. ఇవికాక కొండమలహరి, తెనుగు కాంబోది, గుజ్జరి. పళవంజరగ (బహుళ ఫలమంజరి కావచ్చు) శుద్ధదేశి, శుద్ధవసంతం, సామవరాళి, బౌళి రామక్రియ వంటి అపురూప రాగాలలో కూడా యెన్నో కీర్తనలున్నాయి.

'అంతటి మహానుభావులైన అన్నమాచార్యుల వారిని ప్రతిభావంతులైన వాగ్గేయకారుల కోవకు చెందినవారుగా గుర్తించి వారి కీర్తనలను ప్రచారమునకు తీసుకు రావడానికి ఏ మార్గం అవలంభించాలి,' అన్నది యిప్పటి సమస్య. ఒక గొప్ప సుగుణం యేమిటంటే, ఆన్నివేల కీర్తనలను వ్రాసిన అన్నమాచార్యుల వారి రచనలలో వైవిధ్యం అపారం. ప్రచురితమైన సుమారు 14 వేల కీర్తనలను పరిశీలిస్తే, సామాన్యమైన సులభ సంగీత బాణీలను కూర్చుకొని, యిప్పుడు మనం వింటూన్న లలిత సంగీతంలాగ పాడుకోవడానికి అనువైనవీ, జానపద బాణీలలో స్వరపరచి పాడుకోడానికి అనువైనవీ, భజనకూటములలో బృందగానాలుగా పాడుకోడానికి అనువైనవీ, చిన్న చిన్న కీర్తనలుగా పాడుకోవడానికి వీలైనవీ, విలంబకాలములో తమ తమ సంగీత ప్రతిభను ప్రదర్శిస్తూ విశృంఖలంగా విన్యాసాలు చేస్తూ పాడుకోదగినవీ, పద సాంప్రదాయంలో విలంబంగా పాడుకోదగినవీ కోకొల్లలుగా ఉన్నాయి. అయితే సంగీత బాణీలు కూర్చేవారి సంగీతజ్ఞాన పరిపక్వతనుబట్టి ఆయా సంగీత రీతులకు అనువైన కీర్తనలను ఎంపిక చేసుకొని వరుసలు కట్టి పాడుకోవడం సమంజసం.

అన్నమాచార్యుల వారిని వాగ్గేయకారుల కోవలో గుర్తించడానికి, వారి కీర్తనలలో అనువైన సాహిత్యాలను ఎన్నుకొని, వాటికి ఉదాత్తమైన బాణీలను కూర్చి సంగీత విద్వాంసులకు, విద్యార్థులకు అందిస్తే ప్రచారంలోనికి తప్పకుండా వస్తాయి. షేత్రయ్య పదాలు, రామదాసు కీర్తనలు, ఆధ్యాత్మరామాయణ కీర్తనలు వంటి అమూల్యములైన గ్రంథాలను ఇది వరలో వెలువరించి, ఆనాడు ప్రచారంలోవున్న రాగ స్వరూపాలను, సంగీత పద్ధతులను క్షుణ్ణంగా పరిశోధించిన శ్రీ మంచాళ జగన్నాధరావుగారు యీ మహత్కార్యానికి పూనుకొనడం శ్లాఘనీయమైనది. వారు స్వరపరచిన పద్ధతి సులభగ్రాహ్యము. ప్రతికీర్తనకు అవతారిక ద్వారా ఆ కీర్తనలోని ప్రధానాంశాన్ని, అంతరార్థాన్ని చక్కగా వివరించడం పాడుకొనే వారికి యెంతో సహకరించే విధంగా వున్నది. రాగలక్షణాలను విపులంగా, నిష్కర్షగా చర్చించి సంగీత విద్యార్థులకు యెంతో మేలుకూర్చి, ఈ గ్రంథానికి ఒక విశిష్ట స్థానాన్ని ఆపాదించారు మంచాళవారు.

ఈ కీర్తనలను ప్రచారంచేయడానికి, ఇటువంటి ఆనేక గ్రంథాలను సకగీత ప్రపంచానికి అందించడానికి, శ్రీ మంచాళ వారికి అవకాశం, ఆయురారోగ్యములు ప్రసాదించమని ఆ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నాను.

ఈమని శంకరశాస్త్రి
MAHAMAHOPADHYAYA EMANI SANKARA SASTRY
Chief Producer, Music (Karnatic)
ALL INDIA RADIO

NEW DELHI
30-10-1980

ఒక మాట

మంచాళ వారితో నా పరిచయం రెండు దశాబ్దాల నాటిది. ఈ పరిచయం ఒకేచోట పనిచేయడం ద్వారా ఏర్పడింది కాదు. అంతకు మించిన అదృశ్య తంతువులేవో మమ్మల్ని ఆత్మీయులనుగా బంధించాయి. మంచాళ జగన్నాధరావుగారూ, వాడ్రేవు పురుషోత్తంగారూ, వరుసకు నాకు 'బావలు'. ఈ లెక్కన నేనూ వారుభయులకూ బావనే! ఆత్మవిశ్వాసమే తప్ప, అహంకారమూ, ఆడంబరమూ లేని వాళ్ళం గనకనే మా మధ్య ఈ బంధుత్వం ఏర్పడి ఇప్పటికీ నిలిచి ఉన్నదని నేననుకుంటూ వుంటాను. కాస్తంత వెసులు బాటు దొరికితే చాలు, ఏ సంగీత శాస్త్రవేత్తను గురించో, సాహిత్య సమారాధకుణ్ణి గురించో కబుర్లు, చర్చలు... వీటికి సమయ నిబంధనమంటూ లేదు. ఒక్కోసారి రాత్రి 2 గంటలు కూడా విని, మరి లేచేవాళ్ళం. చాలా సందర్భాలలో రాత్రి 10, 11 గంటలవడం మామూలైన మామూలు.

ఇదేదో ఒక రోజు, ఒకవారం, ఒకమాసం కాదు. దాదాపుగా 20 సంవత్సరాలపాటు అవిచ్ఛిన్నంగా జరిగింది- ఇప్పటికీ జరుగుతూనే ఉన్నది. ఈ చిన్నపైజు సాహిత్యగోష్ఠికి అప్పుడప్పుడూ, ఇతరులు కూడా హాజరవుతూ ఉండటం కద్దు !

ఓ రోజున—

"పద్యం మామూలుగా చదివి ఆనందించడం వేరు, ఛందస్సు తుణ్ణంగా తెలిసి ఆనందించడం వేరు" అన్నానా సాయంత్రం మాటల సందర్భంగా.

"ఈ సూత్రం సంగీతానికూడా వర్తిస్తుందే" అన్నారు మంచాళవారు. అవడమే కాదు-ఎలా వర్తిస్తుందో చెప్పారు. అంతకుముందు మద్రాసులో, వొకటి రెండు సార్లు అన్నమాచార్యుల కీర్తనలు విన్నా—అవి మనస్సులో ఎలాంటి ముద్రనూ వేయలేదు. ఆ కీర్తన—వారు పాడిన పద్ధతి నన్ను ముగ్ధుణ్ణి చేశాయి. అన్నమాచార్యుల కీర్తనలకు, మంచాళవారు సంగీతం సమకూరుస్తున్న సంగతి కూడా అప్పుడే తెలిసింది. 'అప్పుడే' అంటే 1964 వసంతకాలంలో నన్న మాట ! పదిహేను సంవత్సరాలు గడిచాయి. అన్నమయ్యవారి వేలాది రచనల్లోంచి ఎంపిక చేసిన కొన్నింటిని స్వరపరిచి మంచాళవారు వ్రాత ప్రతులు సిద్ధ పరచారు. వాటిని ముద్రించాలి. పదిమందికీ వాటిని అందజేయాలి.

నాకు తెలిసిన ప్రచురణకర్తలతో సంప్రదించాను. "నవలలయితే పోతాయి. కవిత్వం అమ్ముడు పోదు. అందులోనూ స్వర సహితంగా అచ్చువేయాలంటున్నారు. లాభం లేదు-" అన్నారు చాలామంది.

ఈ రకమైన ప్రయత్నాలతో ఒక సంవత్సరం గడచింది. శ్రమ తప్ప ఫలితమేమీ కన పడలేదు. స్వయంగా ముద్రించడం గురించి, ఆలోచించాం. ప్రెస్ నుంచి అంచనాలు అవీ తెప్పించాం. ఒక్కో సంపుటం వేయడానికి కనీసం, 30 వేల రూపాయలైనా కావాలి.

నాకు సన్నిహితులైన శాసన సభ్యులతోనూ, పార్లమెంటు సభ్యులతోనూ, మంత్రి వర్గ సభ్యులతోనూ, ఈ ప్రచురణను గురించి ప్రస్తావించినప్పుడు, అందరూ మాకృషిని అభినందించారు. కొంతమంది, ఆర్థికంగా కూడా సహాయ పడతామన్నారు. అయితే ఇలా చందాల మీద అన్నమాచార్యుల రచనలు స్వర సహితంగా అచ్చువేయడం ఆయనను అగౌరవ పరచినట్లవుతుందని, ఆ ప్రయత్నాన్ని విరమించాం.

కానీ - అన్నమయ్య ఊరుకోలేదు. ఆయన రచనలు నన్ను వెన్నాడుతూనే వున్నాయి. అనేక సందర్భాలలో ఆ మహాకవి చిత్రించిన వర్ణ చిత్రాలు, నన్ను స్థిమితంగా ఉండనీయడం లేదు. నావరకూ నేను వాటిని తనివితీరా చదువుకొన్నాను. కాని - నాచుట్టూ వున్నవారు కూడా ఆ రచనలు చదివి ఆనందించాలి గదా !

ఏమిటి చేయడం ?

1976 వ సంవత్సరంలో, ఖమ్మం జిల్లా వెళ్ళినప్పుడు, ఆ జిల్లా కలెక్టరును కలుసుకొన్నాను. శ్రీ పి. వి. ఆర్. కె ప్రసాద్‌గారు, నాకు మరీ క్రొత్తవారు కాదు. శ్రీ పి. వి. నరసింహారావుగారి వద్ద, అంతకు ముందే వారిని చూశాను. వారే ఖమ్మం జిల్లా కలెక్టరుగా ఉంటున్నారని అప్పటిదాకా నాకు తెలీదు. జిల్లాలో అమలు జరుగుతున్న కార్యక్రమాలను గురించి వారు వివరించారు.

ఆ ప్రసాద్‌గారు, తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వహణాధికారిగా ఉన్నారని తెలిసినప్పుడు - అన్నమాచార్యుల రచనలను, సంస్కరించి పుస్తకాలుగా ప్రచురిస్తున్న దేవస్థానం వారే, స్వర సహితమైన అన్నమయ్య రచనలను కూడా ప్రచురించడం సముచితంగా ఉంటుందని నాకు తోచింది.

అయితే 1979 మార్చి 4 వ తేదిదాకా, శ్రీ ప్రసాద్‌గారిని కలుసుకోవడమే సాధ్యం కాలేదు. ఆ రోజు అదివారం స్వామివారి దర్శనం చేసుకొని, కుటుంబ సభ్యులతో కింది తిరుపతికి వచ్చాం. శ్రీ ప్రసాద్‌గారిని ఇంటి వద్ద కలుసుకొన్నాను. పాత జ్ఞాపకాలతో కాసేపు కాలక్షేపం. ఆ తరువాత మంచాల వారి కృషిని గురించి వివరించాను.

''డబ్బుమీద ఆపేక్ష లేదు. మాకు అవసరంలేదు కూడా. జగన్నాధరావుగారి కృషి అలా మూలపడి వుండటం మంచిది కాదు. అన్నమయ్య రచనలు మీరు ప్రచురిస్తూనే ఉన్నారు.

స్వరసహితంగా వేయడంవల్ల రాబోయే తరాలవారికి గొప్ప ఉపకారం చేసిన వారవుతారు." అన్నాను వారి జవాబు కోసం బిక్కు బిక్కుగా చూస్తూ.

ఒక్క నిముషం ఆలోచించి, ఓ నిశ్చయానికొచ్చిన వారిలాగా తలపంకించా రాయన.

" మంచిది భరద్వాజగారూ ! ఒక్కో సంపుటానికయ్యే ఖర్చులో కొంతభాగం సబ్సిడీగా ఇవ్వడమో, లేదా దేవస్థానం వారే అచ్చువేయడమో... ఏదో ఒకటి తప్పకుండా చేద్దాం," అని నాకు మాట ఇచ్చారు ప్రసాద్ గారు.

ఈ సంగతులన్నీ, జగన్నాధరావు గారికి, పురుషోత్తంగారికి చెప్పినప్పుడు వారు పరమానంద భరితులయ్యారు. సంపుటాలను సిద్ధం చేయడంలో, మిగిలివున్న చిన్న చిన్న పనులు కూడా పూర్తిచేసుకొన్నాం. ఈ సంపుటాలను తీసుకొని 1979 మార్చి 26వ తేదీ సోమవారం నాడు, తిరుపతిలో శ్రీ ప్రసాద్ గారిని మేము ముగ్గురమూ కలిశాం. ప్రాత ప్రతులను ప్రసాద్ గారికి చూపించాం. అరగంటసేపు అన్ని వివరాలు మాట్లాడుకొన్న తరువాత ముద్రణా బాధ్యత తను దేవస్థానం వారే వహించడానికీ, అచ్చుపని మాత్రం హైదరాబాదులో జరపడానికి నిర్ణయం జరిగింది. అప్పటికప్పుడే అధికారులకు తగిన ఆదేశాలను, శ్రీ ప్రసాద్ గారు పంపించారు...

అప్పటిగ్గానీ ప్రాణం కుదుట పడ్డది కాదు. అన్నమాచార్యుల రచనలు, స్వర సహితంగా వెలువడాలని, ఎందుకనుకొన్నానో, ఎందుకంత తాపత్రయ పడ్డానో సంగ్రహంగా మనవి చేస్తాను.

సామాజిక జీవితం ఒక ప్రవాహం వంటిది. ఈ ప్రవాహ వేగం అన్ని దశల్లోనూ, ఒక్కలాగానే ఉండదు. ఒక దశలో కనులు మిరుమిట్లు గొలిపే ఉత్సుగ తరంగాలతో, దరులొరసి పారుతూ ఉండవచ్చు. మరొక దశలో సుడులతో సురుగులతో, పరుగులిడుతూ ఉండవచ్చు. ఇంకొక దశలో కదులుతున్నా, కదలనట్లే కనిపించవచ్చు. వేరొక దశలో బొత్తిగా కదలికే లేకపోవచ్చు. కానీ కదులుతున్న భ్రమ మాత్రం మనకు కలగనూ వచ్చు. ఈ చివరిదశ ప్రమాదకరమైనదని సాంఘిక శాస్త్ర వేత్తల అభిప్రాయం.

"కదలిక" చైతన్యానికి ప్రతీక. చైతన్యం జీవలక్షణం. సామాజిక జీవితవాహిని కదలికను కోల్పోయిందంటే, అది జీవ లక్షణాలను పోగొట్టుకొంటూ ఉన్నదన్నమాట. ఇలా పోగొట్టుకోవడం ఆరోగ్యకరమైన పరిణామం ఎంత మాత్రం కాదు.

అయితే ఈ పరిణామం ఎందుకొస్తుంది ? ఈ ప్రశ్నకు కొంత వివరంగా సమాధానం చెప్పుకోవలసి ఉన్నది.

చైతన్యం జీవలక్షణ మనుకొన్నాం. ఈ జీవలక్షణం పరిణామశీలమయింది. ఈ పరిణామం, అన్ని వేళలా మనకు కావలసినట్టుగానే ఉండదు. చాలా సందర్భాలలో మనకు అనుకూలంగా మలచుకోవడానికి ప్రయత్నిస్తాం. అది కష్ట సాధ్యమయినప్పుడు, మార్పుకు అనుగుణంగా మనల్ని మనం మలచుకోవడానికి ప్రయత్నిస్తాం. ఒక దశలో అదీ, ఇదీ కూడా సాధ్యం కాకపోవచ్చు.

సామాజిక జీవితంలోని మరొక ఉత్తమ లక్షణమేమిటంటే, మార్పుకు అనుకూలంగా తను మారడమే కాకుండా, ఆ మార్పును తనకు అనుకూలంగా మలుపుకొనేందుకు బృహత్తరమైన కృషి జరగడం. ఈ కృషి ఒక కొత్త ఊపును, తూగును, శక్తిని, వేగాన్ని సంఘజీవితానికి సంక్రమింప చేస్తుంది. 'ఇదంతా ఫలానా సమయంలో జరుగుతుంది' అని ఖచ్చితంగా చెప్పడం సాధ్యం కాదు. 'ఎప్పుడు అవసరమైతే అప్పుడు జరుగుతుంది' అని మాత్రం ఖచ్చితంగా చెప్పుకోవచ్చు. ప్రపంచ చరిత్రను పరిశీలించి చూస్తే మహామహుల అవతరణ ఎప్పుడెప్పుడు జరిగిందో ఎందువల్ల జరిగిందో సులువుగా తెలుస్తుంది.

ఒక కృష్ణుడు, ఒక బుద్ధుడు, ఒక ఏసుక్రీస్తు, ఒక శంకరాచార్యులు, రామానుజాచార్యులు తగిన తరుణంలో ఆవిర్భవించారు. ఆవిర్భవించి, తమ బాధ్యతను నిర్వహించారు.

తాళ్ళపాక కవుల, ఆవిర్భావానికి కూడా ఇటువంటి చారిత్రకమైన కారణాలే కనపడతాయి. 16వ శతాబ్దినాటికి దేశమంతటా మహమ్మదీయుల పరిపాలన అలముకొన్నది. ఒకటి రెండు చోట్ల 'స్వతంత్ర' ప్రభుత్వాలున్నా, ఆ స్వతంత్రం నామ మాత్రమయిందే! దేశ ప్రజల మీద–మహమ్మదీయ, సంస్కృతీ సంప్రదాయాల ప్రభావం గాఢంగా అవరించి ఉన్నది. దీనికి తోడుగా కుహీంభరులైన మత ప్రచారకుల కారణంగా నిరర్థకమైన, శుష్కమైన ఆడంబరాలు, ఆచారాలు మాత్రమే మిగిలి, మతం నిర్దేశించిన ఉన్నతోన్నత సిద్ధాంతాలు మరుగున పడిపోయాయి. 'మమాత్మా సర్వభూతాత్మా' అన్న ఆర్యోక్తి ఒక 'ఉక్తి' గా ఒక నినాద సదృశంగా మాత్రమే మిగిలిపోయింది 'సర్వే జనాస్సుఖినోభవంతు' అన్న మహాదాశయం కుంచించుకొని, మరీ కుంచించుకొని, ఇంకా ఇంకా కుంచించుకొని చివరకు 'సర్వజనుల' అంటే, 'తనూ తన బంధు వర్గమూ' అన్న అధమస్థాయికి చేరుకొన్నది. అంటే – వేరే ఋషులు, ఏ ఆశతో, ఏ ఆశయంతో, ఏ దూర దృష్టితో, ఏయే విషయాలను ప్రతిపాదించారో, ఏయే నియమ నిబంధనల్ని ఏర్పరచారో, అవన్నీ స్వార్థపరుల, సంఘ ద్రోహుల, కుహీంభరుల, దురహంకారుల, వికృతి నిర్వచనాలకు లొంగిపోయాయి. ప్రతిపాదకుల చిత్తశుద్ధినే శంకించవలసిన దుస్థితి కూడా సంభవించింది.

కులాల మధ్యా, మతాల మధ్యా అంతరాలు పెరిగిపోయాయి. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు విస్తరిల్లాయి. 'లోబతుకు' స్వచ్ఛంగా శుద్ధంగా ఉండాలన్న ఆలోచన అడుగున పడిపోయింది. స్వచ్ఛంగా శుద్ధంగా ఉన్నట్లు నటిస్తున్న వారికి గౌరవమూ ఆదరమూ లభిస్తు

న్నాయి. ఎన్ని పాపాలు, అన్యాయాలు, అధర్మాలు, అకృత్యాలు చేసినా, ఒక ఆరాధనతోనూ, అన్నదానంతోనూ, యజ్ఞంతోనూ, యాగంతోనూ, సమస్తపాపాల నుండి బయట పడవచ్చునన్న భ్రమను ఈ స్వార్థపరులు కల్పించారు. 'యజ్ఞం'–'యాగం' అన్న పదాలకు గల అర్థాలనే తమకు అనుకూలంగా మార్చివేశారు.

ఒక్కసారి - ఆనాటి సామాజిక వాతావరణాన్ని పరిశీలించుదాం. వేద ఋషులు ప్రతిపాదించిన 'సర్వమానవ సమానత్వ' సిద్ధాంతం, శుష్కించి, నినాద సదృశమయింది. 'దైవ చింతన'లో దైవమూ చింతనా కూడా లోపించి, అర్థరహితమైన ఆడంబరాలు, అట్టహాసాలూ మాత్రం మిగిలాయి. కులాల మధ్యా, మతాల మధ్యా అంతరాలు పెరిగిపోయాయి. మూఢ నమ్మకాల అంధ విశ్వాసాల ఊబిలో సమాజం కూరుకుపోయింది. ఈ ఊబిలోంచి, సమాజం వెలికి రావాలి. అలా వెలికి తీయవలసిన అవసరం ఉన్నది. ఉన్నది గనుకనే ఒక అన్నమయ్య, ఒక వీరబ్రహ్మేంద్రస్వామి ఆ తరుణంలో ఆవిర్భవించారు.

కొంచెం ఇంచుమించుగా ఈ ఉభయులూ 15–16 శతాబ్ది కాలంవారే. ఉభయుల లక్ష్యాలలో కన్నా, ఆ లక్ష్య సాధనకు వారు అవలంబించిన పద్ధతులలో మనకు పోలికలు, అగ్గలంగా అగపడుతాయి. ఉభయులకూ సామాజిక దుగ్మత ఏమిటో క్షుణ్ణంగానే తెలుసు.

వీర బ్రహ్మేంద్ర స్వామివారు, బోధించడమే కాదు; తమ బోధనలను, ఆచరించి మరీ చూపించారు. కుల మత, భేదాలను నిరసిస్తూ తమ తత్వాల ద్వారా ప్రచారం చేస్తున్న తరుణంలోనే, ఆ సిద్ధాంతాలను అక్షరాలా ఆయన పాటించారు. ఒక కక్కయ్యను, ఒక సిద్ధయ్యను మరెందరో వివిధ వర్గాల వారిని శిష్యులుగా స్వీకరించి, భగవదారాధనకు అందరూ అర్హులేనని రుజువు చేశారు. అంతవరకూ, సమాజం నడచి తీరును, సమగ్రంగా పరిశీలించి, ఇక ముందు ముందు మానవ సంఘం ఏ రీతిగా ఉండబోతుందో గూడా ఆయన ఖచ్చితంగా అంచనా వేశారు.

విద్యావంతుల శాతం, బహు తక్కువగా వున్న రోజులవి. రాకపోకల సదుపాయాలు కూడా అంతంత మాత్రంగానే ఉండి ఉండాలి. తను చెప్పదలచుకొన్న విషయాలకు విస్తృత ప్రచారం కావాలి. కావాలంటే అవి అందరూ సులువుగా గుర్తుంచుకొనే భాషలోనే ఉండాలి. వీర బ్రహ్మేంద్ర స్వామివారు–సరిగ్గా ఈ పనే చేశారు. అప్పటి ప్రజలు వాడుకొనే భాషలో, సులభంగా పాడుకొనగల రీతిలో స్వామివారు, కాలజ్ఞాన తత్వాలను రచించారు. వాటిని ఆయన స్వయంగా గానం చేశారు. తన శిష్యులకు బోధించారు. ఆ శిష్యులను, తెలుగు నేల నాలుగు చెరగులకూ పంపి ప్రచారం చేశారు. 'కావ్యభాష' స్వామి వారికి తెలియక కాదు. తాము చెప్పదలచుకొన్నది సామాన్య ప్రజలకు. ఆ ప్రజలేమో నిరక్షరాస్యులు. కనుక వారికి తెలిసే భాషలోనే చెప్పాలి. తెలిసే భాషలో, వారు అరిగించుకోగల భావాలనే చెప్పాలి. తమకు తెలిసిన దంతా వారికి చెప్పడం ముఖ్యమే. అంతకన్నా ముఖ్యం వారు తెలుసుకోవలసిన

దాన్ని వారు తెలుసుకోగల భాషలో చెప్పడం. ఈ ముఖ్యాంశాన్ని విస్మరించి, ఏమి చెప్పినా, నిరర్థకమేనని, వీర బ్రహ్మేంద్ర స్వామి వారికి స్పష్టంగా తెలుసు. కాబట్టే స్వామి వారు ప్రజల కోసం, ప్రజల భాషలో రచనలు చేశారు. ఇలా చెయ్యడం ఉత్తమ కవుల లక్షణం.

అన్నమాచార్యుల వారిలోనూ మనకీ లక్షణమే కనబడుతుంది. అయితే వీర బ్రహ్మేంద్ర స్వామివారి లక్ష్యం వేరు. అన్నమయ్య లక్ష్యం వేరు. బ్రహ్మం గారి లక్ష్యం 'మానవులందరూ సమానమే' నన్న సర్వ సమతా వాదాన్ని ప్రచారం చేయడం. నిర్జీవమూ, నిరర్థకమూ, నిష్ప్రయోజనమూ అయిన బాహిరాడంబరాలను పరిత్యజించమని, 'ఆత్మశుద్ధి'ని సాధించమని, స్వామివారు ఉద్బోధించారు. ఈ దృష్ట్యా వీర బ్రహ్మేంద్ర స్వామి వారిది సంస్కరణ మార్గం.

కాగా—

అన్నమయ్యది భక్తి మార్గం. ఆ భక్తిలోనూ శృంగార ఛాయలు ముద్దినుసు రంగుల్లోనూ మసకలాడడం మనం గమనించవచ్చు. అర్థరహితమైన ఆచారాలను ఆచార్యుల వారు కూడా నిరసించారు. భగవంతుడు, ఏదో ఒకవర్గం వారి స్వంతం కాదని, ఏదో ఒక దేవాలయంలో మాత్రమే ఉండడని, అన్నమయ్యవారు పునసారా విశ్వసించారు. ఈ చరా చర జగత్తంతా భగవంతుని మయమే నని అన్నమయ్య గారి ప్రగాఢ విశ్వాసం.

"హరి నీ మయమే అంతాను" వంటి రచనలు ఇందుకు ఉదాహరణలు. "మానవులందరూ సమానమే" నని వీర బ్రహ్మేంద్ర స్వామి వారు చెప్పగా, అందరిలోనూ భగవంతుడున్నాడని అన్నమయ్యవారు చెప్పారు. ఉభయులూ, బాహిరాడంబరాలను నిరసించిన వారే. ఉభయులూ ఆత్మశుద్ధికి అత్యధిక ప్రాముఖ్యమిచ్చిన వారే. ఉభయులూ తమ తమ లక్ష్యాలను సాధించడానికి, దాదాపుగా ఒకే తరహా మార్గాన్ని ఎన్నుకొన్నవారే.

ప్రస్తుతానికి అన్నమయ్య వారి రచనలను పరిశీలించుదాం-

సంగీత మథ సాహిత్యం సరస్వత్యాః స్తన్వనయమ్,
ఏక మా పాత మధురమ్, అన్య దాలోచనామృతమ్.

సంగీత సాహిత్యాలు రెండూ సరస్వతికి సమానాలంకారాలే! వినగానే వీనుల విందు చేసేది సంగీతమైతే ఆస్వాదించిన కొద్దీ అమృతాయ మానమయ్యేది సాహిత్యం. అయితే రెంటికి బాలా భేదం వుంది. మొదట సంగీతాన్నే తీసుకొందాం. సంగీత మంటే సమ్యక్ గీతం — 'చక్కగా పాడబడింది' అని అర్థం. చక్కగా పాటడం అనేది ఏకొందరికో సహజంగానే అబ్బినా సర్వసామాన్యంగా అది గురుశుశ్రూషతో రావలసిందే. అంతేకాదు సంగీతాన్నొక శాస్త్రంగా సాధించినా, సహజమూ, శ్రావ్యమూ ఐన కంఠస్వరం లేకపోతే ఆ సంగీతం రాణించదు. వాద్యాలతో కూడా సంగీతాన్ని సాధించవచ్చు. వాద్య సంగీతానికి కంఠస్వరం (గాత్రం)

ఎలా ఉందన్న ప్రసక్తే ఉండదు. అయినా వాద్య సంగీతం కూడా గాత్ర సంగీతపు అడుగ జాడల్లోనే నడుస్తుంది. కాబట్టి అదీ శాస్త్రోక్తంగా నేర్చుకోవలసిందే.

ఈ సంగీతాన్ని అధ్యయనం చేసి, శ్రావ్యంగా పాడినా వాద్యాలతో వినిపించినా జన తన్మయులౌతూ ఉంటారు. ఈ తన్మయత్వం అందరికీ అనుభవంలో ఉన్నా, అందులో శ్రోతల యోగ్యతలను బట్టి తారతమ్యం ఉండకతప్పదు. శ్రోత నాగరికుడై ఉండి, అతనిలో ఏమాత్రం సంస్కారం ఉన్నా సంగీతం అతడిని అలరించి తీరుతుంది. శ్రోతకూడా సంగీ విద్వాంసుడైతే ఇక సందేహమే లేదు.

ఇక సాహిత్యం సంగతి ఆలోచిద్దాం. ఇది రస స్ఫూర్తిని కలిగించే శబ్దార్థ సమ్మిశ్రణం. వివిధ పరిబంధాల్లో వివిధ రసానుభవం మనకు (సహృదయులకు) కలుగుతు ఉంటుంది.

సంగీతాన్ని విన్నట్లు అందరూ సాహిత్యాన్ని వినలేరు. విని ప్రయోజనం లే కూడా. దానికి ఇంతో అంతో 'యోగ్యత' ఉండి తీరాల్సిందే! ఇంక రసాస్వాదం అన్నా దానికి శ్రోతలో ఎంతో అనుభవం సహృదయత కావాలి. ఇంక సాహిత్య రూపాలైన కా నాటకాలు రచించాలంటే దానికి పీటన్నిటికి తోడు ప్రతిభ కావాలి. ఆ విధంగా సాహి మార్గం కొంత జటిలమనే చెప్పాలి.

ఈ అభిప్రాయాన్నే నీలకంఠ దీక్షితుడు భంగ్యంతరంగా ఇలా చెబుతాడు.

"కర్ణం గతం శుష్యతి కర్ణ ఏవ
సంగీతకం సైకతవాతి రీత్యా,
ఆనందయ త్యంత రనుప్రవిశ్య
సూక్తిః కవే రేవ సుధాసగంధా"

సంగీతం చెవిలో పడీ పడగానే ఇసకలో నీరులా ఇంకి పోతుంది. అదే కవి సూ అయితే చెవిగుండా అంతఃకరణంలో ప్రవేశించి అమృతాయమానమై ఆనందింపజేస్తుంది.

ఆయనే మళ్ళీ ఇలా అంటాడు. —

"గాయంతి వీణా ఆపి వేణవోఽపి
జానంతి బాలాః పశవోఽపి చేడమ్
కావ్యాని కర్తుం చ పరీక్షితుం చ
ద్వితాగ్రి భవేయు ర్నతు వా భవేయుః"

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
TIRUPATI.
1884

"అచేతనాలైన వీణ, మురళీ కూడా పాడగలవు. వివేకమే లేని శిశువులూ, పశువులూ కూడా పాటల్ని అర్థం చేసుకోగలవు. కాని కావ్యాలు రచించాలన్నా, అందులోని రసాన్ని ఆస్వాదించాలన్నా యోగ్యులిద్దరో ముగ్గురో ఉండవచ్చు. ఉండక పోవచ్చు" అంటాడాయన.

అది నిజమే. సంగీతానికి సాహిత్యం అండ ఉండాలి. లేకపోతే ఆ సంగీతానికి జీవం ఉండదు. కాబట్టే ప్రముఖనాద బ్రహ్మలుగా పేరు పొందిన వారంతా తమ సంగీతానికి, భగవంతునిపై తమకు కల భక్తి ప్రవత్తులకూ వాగ్రూపాన్నిచ్చి, సరస్వతీ సమారాధకులైనారు. వారి సంగీతానికి ఆధారంగా నిలిచిన వారి సూక్తులు శ్రోతల హృదయాలపై చెరగని ముద్ర వేశాయి. వారిని తరింప జేశాయి!

ఈ దృష్టితో ఆలోచించినప్పుడు మనకు తాళ్ళపాక కవుల పద సాహిత్యం అటు శ్రోతృప్తికరమైన సంగీతానికి, రసభరితమైన సాహిత్యానికి కూడా పెన్నిధి అనిపించక మానదు. అందునా అన్నమయ్య సాహిత్యం సంగతి సరేసరి. ఆయన తన కాలంలో జనులు మాటలాడు కొనే వాడుక భాషలోనే రచనలు చేశారు. అలాగని ఆయన సామాన్య జ్ఞానం కలవాడని మనం భ్రమ పడే పని కూడా లేదు. సంస్కృతంలో సైతం చాలా కీర్తనలు రచించాడు, సంస్కృతాంధ్రాల మేలికలయికతోనూ కొన్నిటిని కీర్తనలు వ్రాశాడాయన. పరిణతి నందిన అన్నమయ్య ప్రతిభ భక్తి భరితమై, ప్రజల భాషగా రూపొంది అభీష్ట దైవపు ఆరాధనంలో అంకితమైంది.

అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాక. ఇది ఇప్పటి కడపజిల్లా రాజంపేట తాలూకాలో ఉంది. లక్కమాంబ ఈయన తల్లి, నారాయణ సూరి ఇతని తండ్రి.

కారణ గుణాలు కార్యానికి సంక్రమిస్తాయంటారు అన్నమయ్య బాల్యం నుంచీ ఏడుకొండలవాని భక్తుడే. కవిత్వ శక్తి కూడా ఇతనికి పూర్వ సుకృతం కొద్ది బాల్యం లోనే కలిగింది. విద్యార్థిగా ఉన్నప్పుడే అతడు కవిత్వం కట్టి, పాట పాడితే జనం మెచ్చు కొనేవారు. అయితే ఈయన మనసెప్పుడూ భగవన్నిష్ఠమై ఉండేది. ఆయనకు వెంకటేశ్వరుడు ఆపద మొక్కులవాడు కాదు, ఆరాధ్య దైవం. ఈయన కూడా భగదనుగ్రహంతో తన కబ్బిన కవితను నరాంకితం చేసి వ్యర్థ పుచ్చక శ్రీనివాసుని సేవించి దానికీ, తనకూ కూడా సార్థకతను సంత రించుకొన్నాడు.

అన్నమయ్య వైష్ణవ మతావలంబి. ఈ విషయ మా యన కీర్తనలలో చాలా చోట్ల మనకు కనిపిస్తుంది. చూడండి—

1. సహజ వైష్ణవా చార వర్తనుల
సహ వాసమే మా సంధ్య
మతి రామానుజ మతమే మాకును

చతురత మెరసిన సంధ్య'

అనే కీర్తనా,

2. ఆకాళ మడ్డమా అవ్వలయు నడ్డమా
శ్రీకాంతు భజియించు సేవకులకు
పరమ పద మడ్డమా బ్రహ్మాండధరుడైన
ధర వెంకటేశ్వరుని దాసులకును
ఇరవైన లోకముల నన్నిటా భోగించి
వరుసలను విహరించు వర వైష్ణవులకు.

అనేదీ,

3. ఈతని కరుణనేకా యిల వైష్ణవుల మైతి
మీ తని వల్లనే కదా మీ తిరుమణి
ఈతడే కా వుపదేశ మిచ్చె నష్టాక్షర మంత్ర
మితడే రామానుజులు ఇహ పరదైవము

అనేదీ,

4. నిత్యులు ముక్తులు నిర్మల చిత్తులు
నిగమాంత విదులు వైష్ణవులు

ఇత్యాదులు ఈయన వైష్ణవ మతస్థుడనేందుకు పరమ నిదర్శనాలు.

భక్తి అంటే అనురాగం. భగవంతునియం దమిత ప్రేమతో ఆయన స్వరూపాన్ని నిరంతరం ధ్యానం చేయటం భక్తి. వివేక చూడామణిలో—

మోక్ష సాధన సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ
స్వస్వ రూపాను సంధానం భక్తి రిత్యభి ధీయతే

"మోక్షాన్ని సంపాదించటానికి కావలసిన సామగ్రిలో భక్తియే గొప్పది. పరమాత్మ స్వరూపాన్ని అనుసంధించటం (ధ్యానం చేయటం) భక్తి" అని చెప్పబడింది. ప్రతి వ్యక్తీ తానాచరించ వలసిన కర్మల్ని ఏమరక ఆచరించాలి. దానివల్ల మనస్సు నిర్మలమై ఇహ మనిత్యమని, పరమే నిత్యమని నిత్యా నిత్య వివేక రూపమైన జ్ఞానం కలుగుతుంది. అజ్ఞానం వల్ల తపస్సు, భగవద్ధ్యాన్నం, సంకీర్తనం మొదలైన పద్ధతులతో తన్మయీ భావం పొందటం భక్తి. ఈభక్తిపైన చెప్పినట్లు కర్మజ్ఞానాలు రెండూ పూర్వాంగాలు సనకసనందనాదులు తపోధ్యానాదుల చేతా నంద గోపికాదులు సంతత భగవన్నామ సంకీర్తనం చేతా తన్మయీ భావాన్ని సాధిస్తే అన్నమయ్య

అన్నమయ్య సంకీర్తనలు ఆధ్యాత్మిక — శృంగార సంకీర్తనలని మనకు రెండు విధాలైనవి కనబడతాయి. భగవంతుని తాత్త్విక రూపాన్ని దర్శించి అన్నమయ్య చేసినవి అధ్యాత్మ సంకీర్తనలు. వీటిలో కొన్ని జీవుల సంసార క్లేశాలను, వాటిని గడిచే భగవంతుని రక్షకునిగా భావించటమనే ఉపాయాన్ని తెలియ జేస్తాయి.

ఉదాహరణకు :

ఇంతే ఇంతే ఇంకా ఎంత చూచినా
చింతల చిగురు తొక్కి చేగదేరి నట్లు
x x x
అనిన సంసారమున నలయికలే పెక్కు
x x x
పూని హరి జేతులార బూజించు టొకటే
x x x
చనవై శ్రీ వేంకటేశు శరణను టొక్కటే
పని వడి చెరకున బండు పండినట్లు

కొన్ని సంకీర్తనలు స్వామి దివ్య స్వరూపాన్నిలా వర్ణిస్తాయి.

అరుదైన శంఖ చక్రాదు లిరుగడ గంటి
సరిలేసి యభయ హస్తము గంటిని
తిరు వేంకటా చలాధిపుని జూడగ గంటి
హరి గంటి, గురుగంటి, నంతట మేలుకంటి.

ఇది అన్నమయ్య కలలో దర్శించిన స్వామి రూపం. భగవంతుడెక్కడ వున్నదీ ఇదమిత్థమని తెలియక తికమకపడి చివరికి వెంకటాద్రిపై ఉన్నాడని తెలిసి సేవించి నాడట అన్నమయ్య.

ఇది కల్ల యనరాదు యిది నిశ్చయింపరాదు
పదిలాన గొలువగా ప్రత్యక్షమయ్యేవు
యెదలో నుండుదువని యివన్ని వేదాలు చెప్పగా
వెదకి ధ్యానము సేతు వెస గనుగొంటలేదు.
x x x
అంతటా నుందువని ప్రహ్లాదుడు చెప్పెననగా
చింతించి పట్టదలతు చేతికి చిక్కుట లేదు.
సంతత జ్ఞానాన నీ సాకారమున్నదందురు
మంతనాన బిల్తు నొక మాట వినబడదు.
x x x
యివల శ్రీ వేంకటాద్రి నిరవై నీ వున్నాడవు
తివిరి సేవించితిమి ద్రిష్టమాయ మాకు,

అన్నమయ్య భగవంతుని యందు నాయక భావాన్ని, తనయందు నాయికా భావాన్ని ఆరోపించుకొని చేసినవి శృంగార వర్ణనలు. ఇందులో వివిధ నాయికలు, వారికి – వెంకటేశునికీ కల ప్రేమ – ప్రణయకలహం మొదలైన శృంగారమంతా హృద్యంగా ముచ్చటించ బడింది.

ఆమె విరహోత్కంఠిత. స్వామి వచ్చునని వేచి వేసారినది. సమయానికి స్వామి రాలేదు. రాత్రి గడచి తెల్లవార నున్నది. అప్పటికి స్వామి వచ్చెనట.

ఉదయాద్రి తెలుపాయె నుడు రాజు కొలువీడె
అద నెరిగిరాడాయె నమ్మ నా విభుడు.
చన్నులపై ముత్యాల సరులెల్ల జల్లనాయె
కన్నులకు గప్పొదవె గాంత నాకివుడు
కన్నె కలువల జాతి కను మోడ్చినది మీద
వెన్నెల వేసంగి మొగ్గ వికసించేగదవె

X X X

పన్నిట జలకమార్చి పచ్చ కప్రము మెత్తి
చెన్నుగం గొప్పున విరులు చెరువం దుదిమి
ఎన్నంగల తిరువేంకటేశుం డిదెననుం గూడె
కన్నుల మనసునుం దనియం గరుణించె గదవె

'ముగ్ధ' ఐన నాయిక యొకతె స్వామితో ఇట్లా అంటున్నది–

ఊరకుండనీరా మమ్మ నుడికించకా
గారవించె నీ నవ్వు గాలమువో నాకు
చిరుత నవ్వు నవ్వగా చెక్కు నొక్కి యెత్తి నన్ను
కరిచేవు మరికొంత కారింపేకాదా
తరి నీ మనసునను దలచినట్లుండు
గురిగా నదివో నాకు గుండెలోని అమ్మ.

మంచము పై నుండగాను మచ్చిక నా వొద్ద బండి
ముంచి చేయి వేసే వది మోపే కాదా
యెంచే నీకు జూడ నది యిచ్చక మైనట్లుండు
తెంచ రాని పొద్దు పొద్దు దిగులువోనాకు

భ్రమసి నేనేండగాను పట్టి నన్ను గొగలించి
తమ కించే విది గొంత తగులే కాదా
అమర శ్రీ వేంక టేశ అదరించి కూడితివి
చెమటలు నీకుగాని సేసలు వో నాకు.

ఇట్లే ఒక ఖండిత నాయిక తన ప్రియుడు శ్రీ వెంక టేశ్వరుడు వచ్చుచుండగా తన చెలితో ఏమన్నదంటే—

ఆ మాట మీ రెరగ రాతడె కాని
తామసించినాడ నుండె తన కేలె వెరపు
విచ్చేయు మనవె విభుని నిక్కడికె
యిచ్చటనే విన్నవించె నేమి గల్లాను
ఘుచ్చట తీరదు తన మొగము చూచిన దాకా
తచ్చి వేసి నేనుండగ తన కేలే వెరపు
తప్పక చూడుమనవె తానిట్టె నా దిక్కు
యిప్పుడె మంచిది సేసె నేమి గల్లాను.
దప్పి వోదు నేడు నాకు తనతో మాటాడుదాకా
తప్పు లెల్లా వొప్పులయ్యా తన కేలె వెరపు
తలచు కొన్నునవె తన పొందు నా పొందు
యెలమి గాగిట దీర్చె నేమి గల్లాను
అలమె శ్రీ వెంక టేశు డందుకే మెచ్చినదాకా
తల వంచుకున్నాడు తన కేలే వెరపు.

మొదలైన శృంగార కీర్తనలు మధురంగా వుంటాయి.

ఈయన భాష చాల వరకు గ్రాంథిక–వ్యావహారిక భాషా సంకీర్ణం. సాధారణంగా గ్రంథాలలోని భాషకు, వ్యవహారభాషకు మధ్య చాలా భేదం ఉంటుంది. కాని ఆ అంతరానికి సడుమవారధిని నిర్మించాడన్నమయ్య! ఈతని కవిత్వంలో భక్తి పారవశ్యంతోబాటు, భాషా వైశిష్ట్యం కూడా మనకు కనిపిస్తుంది. ఈయన ప్రయోగాలు, సామెతలు నాటివ్యవహార భాషకు నిదర్శనాలు. ఉదాహరణకు -

చదురాలు, బాలులాల, తమ్ములాల, ఆయ, కూడుక, అప్పన, చింక, నిలచీను, టర్చీను, మొదలైనవి, దుర్భాషమాటలు, నిత్యకొత్తలు (ఇది ఇప్పుడు గోదావరి జిల్లాలో ప్రయోగంలో ఉండే సర్వకల్పవంటిది) వంటి పదాలు ప్రయోగాలు అన్నమయ్య కవితలో కోకొల్లలు. వు, వూ. వా. వోలతో మొదలయ్యే విధంగా వకార సంధి చేయటం ఈయన అలవాట్లు. ఇది కూడా ఉచ్చారణకు యథా తథమైన లిఖిత రూపమే.

ఇలాగే అన్నమయ్య సామెతలలో కూడా అందె వేసిన చేయి అని చెప్పవచ్చు. ఉదాహరణకు—

కోమలపు మగవాడు కొలదు లెరగునా
మరిగించి కలిసితే మరి చలి చాయదా
చివురు బలిసితేనే చేగలై నిలువనా
కూడు వండుట గంజి కొరకా

వంటివి చాలా ఉన్నాయి.

అన్నమయ్య వివిధాలాంకార రచనలో సిద్ధ హస్తుడు. అతని ఉపమకు ఒక్క ఉదాహరణ—

ఏమిగల దిందు నెంతగాలంబైన
పామరపు భోగ మాపదవంటి దరయ
కొండవంటిది యాస గోడ వంటిది తెగులు
బెండువంటిది లోని పెద్దతనము
పుండువంటిది మేను, పోలించినను మేడి
పండు వంటిది సరసభావ మింతయును
కంచు వంటిది మనసు కలిమి గల డింతయును
మంచు వంటిది రతి భ్రమత వంటిది
మించువంటిది రూపు మేలింతయును మట్టు
పెంచు వంటిది దీని ప్రియమేమి భ్రాంతి

మొదలైనవి ఎన్నెన్నో ఉన్నాయి.

అన్నమయ్య తెలుగులో ఎంత సుందరంగా రచించగలడో అంత హృద్యంగానూ సంస్కృతంలో కూడా కవిత చెప్పగల దిట్ట.

ఒక ఉదాహరణ-

దేవ దేవం భజే దివ్య ప్రభావం
రావణాసుర వైర రఘుపుంగవం
రాజవర శేఖరం రవికుల సుధాకరం
ఆజానుబాహుం నీలాభ్రకాయం
రాజాధి కోదండ రాజదీక్షా గురుం
రాజీవ లోచనం రామచంద్రం

నీల జీమూత సన్నిభ శరీరం ఘన వి
శాల వక్షసంవిమల జలజనాభం
కాలాహి నగహారం ధర్మ్ర సంస్థాపనం
భూలలనాధిపం భోగ శయనం
పంకజా సన వినుత పరమ నారాయణం
శంకరార్జిత జనక చాప దళనం
లంకా విశోషణం లాలిత విభీషణం
వేంకటేశం సాధువిబుధ వినుతం

ఇలాంటి సంస్కృత కీర్తనలు ఈయన కృతుల్లో అనేకం ఉన్నాయి. అన్నమయ్య అంతటా భగవంతునే దర్శింప గలిగిన దార్శనికుడు ఆయన ఇలా అంటాడొకచోట–

హరి నీమయమే అంటాను
ఆరసి నీకు శరణనియెదమ
X X X
యెవ్వరి బొగడిన యెక్కడ నుండిన
నివ్వటిల్లనది నీ రూపే
నెవ్వదీర నిదె నిను విశ్వరూపు
డెవ్వల నని శ్రుతు లెంచి గాన

తన పద సాహిత్యంలో భగవత్పద పద్మాలను భజించి తన జీవితాన్ని ధన్యం చేసి కొన్న మహనీయుడు అన్నమయ్య. ఆయన పద సాహిత్యంలో చాలా వరకు వెలుగొందనా వెలుగొందవలసిన నిధి తరగకుండా ఉండనే ఉన్నది.

నిజమే –

భూగర్భంలో నిక్షిప్తమై వున్న సంపదను వెలికి తీసి ప్రజలముందు ఉంచుతున్నాం నుంచిదే ! ప్రజా జీవనం, సుఖసంతోషాలతో కలకల లాడవలసిందే. అలాగే మరుగు పడిన సాహిత్య సంపదను కూడా మనం వెలికి తీయాలి. తీసి – భావితరాల వారికోసం భద్రపరచాలి. తాళ్ళపాక కవుల రచనల్లో నిఘంటువుల కెక్కని పద సంపద చాలానే ఉన్నది. ఇప్పుడు బృహద్దాంధ్ర నిఘంటునిర్మాణం జరుగుతూ ఉన్నది గదా ! అప్పుడీ పద సంచయాల్ని అందులోకి చేర్చాలి. అన్నమయ్యను గురించి ఇంకా జరగవలసింది చాలానే ఉన్నది. అందులో కొంత భాగాన్ని మా జగన్నాధరావుగారు విజయవంతంగా పూర్తిచేశారు. చేశారు గనుకనే వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

అన్నమాచార్యులవారి కీర్తనలు గాయనీ గాయకులకు చాలాకాలంగా తెలుసు. వారందరూ తమ తమ శక్త్యానుసారం ఆచార్యులవారి కీర్తనలను పాడుతున్నారు. రసహృదయులు ఆనందిస్తున్నారు.

కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు అన్వేషించి, శోధించి, మారుమూలగా పడివున్న అన్నమయ్య పదసంపదను వెలుగులోకి తీసుకొచ్చారు. ఆ కీర్తనలను సముచితంగా సంస్కరించి తిరుమల తిరుపతి దేవస్థానం వారు పుస్తకాలుగా ప్రకటిస్తున్నారు. కాని ఇవి 'స్వర'సహితం కావు.

ఒక కళలో విపులమైన ప్రవేశం వుండడం వేరు. ఆ కళకు సంబంధించిన 'శాస్త్రం' కూడా తెలిసిఉండడం వేరు. గొప్పగా కవిత్వం వ్రాసిన వారికి ఛందోవ్యాకరణాది శాస్త్రాలలో కూడా ఉన్నమైన ప్రవేశం ఉంటుందని అనుకోనవసరం లేదు. అలాగే గొప్పపండితులైన వారు కమ్మని కవితను అల్లగలరని కూడా అనుకోనవసరం లేదు.

కాని, కవులకు-అంతో యింతో పాండిత్యము, పండితులకు పద్యం వ్రాయగల నైపుణ్యము ఉండవచ్చు. అటు కవితారచనలోనూ, పాండిత్యంలోనూ, అసమానులనిపించుకొన్న వారి సంఖ్య స్వల్పం. ఇది సాహిత్యరంగానికే పరిమితం కావలసిన అవసరం లేదు. సంగీతం, చిత్రకళ, శిల్పకళ, వంటి వాటన్నిటికీ వర్తిస్తుంది. పరమాద్భుతంగా పాడేగాయకునికి, తను పాడుతున్న రాగంయొక్క ఆనుపానులన్నీ తెలుసునన లేము. కాని తెలియడం మంచిదే! అయితే అలా తెలియ జెప్పగల వారిసంఖ్య రానురాను తగ్గిపోతున్నది. నిజానికి ఇలా జరగకూడదు. ఇలా జరగడం జాతికి మంచిదికాదు.

అన్నమయ్య కీర్తనలను-మరీ విశృంఖలంగా స్వరపరుస్తున్నా రనడం అలిశయోక్తి అనిపిస్తే-ఒక క్రమ పద్ధతిలో, స్వరపరచడం లేదనైనా అనుకుందాం. ఎవరి స్థాయిని అనుసరించి వారు, ఎవరి అనుకూల్యాలను బట్టివారు, ఈ కీర్తనలను స్వరపరచి పాడుతున్నారని ఆ రంగానికి చెందిన పెద్దలంటున్నారు. దీన్ని క్రమపరచడం అవసరం! ఆ పనిని మంచాళవారు ప్రారంభించారు. అన్నమయ్య వారు సూచించిన అపురూపరాగాల నెన్నిటినో పరిశోధించి, వాటి స్వరూపాలను పునరుజ్జీవింపజేసి, ఆ రాగాలలోనే కీర్తనలను స్వరపరచారు. వ్రాతప్రతిని తయారు చేయించారు. ఒక్కొక్క కీర్తనను స్వరపరచడానికి, మూడు నాలుగు రోజులు మథనపడిన సందర్భాలున్నాయి. ఒకే రోజున రెండు మూడు కీర్తనలను స్వరపరచిన సందర్భాలూ ఉన్నాయి.

సంగీత సాహిత్యాలు, బహుజనామోదాలైన లలితకళలు. ఒక రంగంలో బాగా ప్రవేశమున్నవారికి రెండవరంగాన్ని గురించి ఎక్కువగా తెలిసే అవకాశం లేదు సరేకదా -

తక్కువగా తెలిసే అవకాశం కూడా తక్కువే! పరమరమణీయంగానూ పరమశాస్త్రోక్తంగానూ పాడుతున్న గాయకుడు ఆ పాటను, అసందర్భంగా విరిచి, మోరమైన ఉచ్చారణతో పాడినప్పుడు సాహిత్యారాధకుడు భరించలేడు.

శాస్త్రీయ సంగీతం విషయంలో ఇదే జరుగుతున్నది. గాయకుని గానంలో 'శాస్త్రీయ సంగీతం' ఉండవచ్చుగాక–సాహిత్యం చచ్చుబడి పోతున్నది. ఎందువల్లనంటే ఆ గాయకునికి, కీర్తనలలోని సాహిత్యంతో పరిచయంలేదు. కీర్తనకర్త, ఏ భావాన్ని అభివ్యక్తం చేయడానికి, ఏ పద సముచ్చయాన్ని వాడిందీ గాయకునికి పూర్తిగా తెలియాలి కాని అలా తెలిసినవారు చాలా కొద్దిమందే!

ఆ కొద్ది మందిలో మంచాళ జగన్నాధరావుగారొకరు. సంగీతంలోనూ, సాహిత్యంలోనూ, వారికి గల చిరకాల 'పరిచయం' వల్ల, ఈ పనిని వారు సులభంగా నిర్వహించగలిగారు. 'పరిచయం' అని మర్యాదకోసం అనడమే. ఈ రెండు రంగాలలోనూ, వారు చేసిన కృషికి నిదర్శనాలు ఈ మూడు సంపుటాలు!

కీర్తనలోని కవి హృదయం, పఠితకు సులభంగా బోధపడడానికి అవతారికలు తోడ్పడతాయి. ఈ అవతారికలను రూపొందించడంలో సాధ్యమైనంతవరకూ కీర్తనలలోని పదాలనే ఉపయోగించడం మరో విశేషం! ఆ పదాలతో ఆనాటి వచనాశైలికి సన్నిహితంగా వుండే రీతిలో 'అవతారిక'లను కూర్చడానికి మంచాళవారు కృషి చేశారు.

రాగలక్షణం గురించి వివరించడం మరో ప్రత్యేకత. ఇలా వివరిస్తున్నప్పుడు సంప్రదాయంగా వస్తున్నపద్ధతులేవో, ఔత్తరాహులు ఇదే రాగాన్ని ఏ పేరుతో పిలుస్తారో, ఎలా ఆలపిస్తారో చెప్పడమే కాకుండా, ఆ రాగానికి సన్నిహితంగా ఉండే రాగాలనుకూడా తెలియచేయడంవల్ల, కొత్తవారు ముందు జాగ్రత్త పడడానికి వీలవుతుంది!

'పద్మాలయ'
159/2R.T.
విజయనగర్ కాలనీ
హైదరాబాద్-500457

డాక్టర్ రావూరి భరద్వా
తెలుగు ప్రసంగ కార్యక్రమ ప్రయో
ఆకాశవాణి–హైదరాబాద్-4

విషయసూచిక

1.	ఏల వూరకున్నాడవు ఇంకా నీవు	తోడి	రూపకం	1
2.	ఇంతే యింతే యింకా నెంత చూచినా	తోడి	రూపకం	4
3.	ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా	భూపాళం	త్రిశ్రపక	7
4.	ఇప్పుడిటు కలగంటి నెల్ల లోకములకు	భూపాళం	ఝంపె	9
5.	మూలనున్న వారి నీపు ముంగిట వేసేవుగాక	భూపాళం	త్రిశ్రపక	11
6.	ఏలయ్య పరమాత్మ యేలికవు మాకునై	ధన్యాసి	ఝంపె	13
7.	చిత్తగింతువు రావయ్య చెలికడకు	ధన్యాసి	రూపకం	16
8.	ఒక్కటి విన్నపమే వున్నమాట లికనేల	ధన్యాసి	త్రిపుట	19
9.	ఇది కల్లయనరాదు యిది నిశ్చయింపరాదు	ధన్యాసి	త్రిపుట	22
10.	పుట్టినట్టె పున్నవాడ పోతేదు రాలేదు	ధన్యాసి	ఝంపె	25
11.	వేసవియెండ లుండున్నా వేరెవాన కాలానకు	ధన్యాసి	రూపకం	27
12.	రమణి భాగ్యము నేడు రచ్చల కెక్కె	ఆహిరి	ఝంపె	30
13.	ఏమిభాగ్యముననో యిటు విచ్చేసితి గాక	ఆహిరి	రూపకం	33
14.	ఇన్నియును దగ గలిగె నీ ఇంతికిదె ఇపుడు	ఆహిరి	ఝంపె	36
15.	ఎటువంటి వలపులో యిద్దరికిని	ఆహిరి	త్రిపుట	39
16.	ఆలాగు పొందులును నటువంటి కూటములు	ఆహిరి	ఝంపె	42
17.	పాయరాని పదివేలు పనులు నీకు యీ	ఆహిరి	రూపకం	44
18.	బిగిసి యీపై నీకు బెట్టని కోట	సోమ	త్రిపుట	47
19.	ఏమాయె నిందుకు నీ వెగ్గులేల పట్టేవు	మాళవి గౌళ	రూపకం	50
20.	నారాయణ నీ నామ మహిమలకు	మాళవి గౌళ	ఆది	58
21.	ఇందాకా మాపని యిక నీపని	మంగళ కైశిక	రూపకం	55
22.	ఆయలేరే యేమి చెప్పేరాతని సుద్దులునాకు	మలహరి	రూపకం	58
23.	సంకె లేక తలచిన జాణలకు	మలహరి	ఆది	61
24.	ఇన్నిటికి మూలం బీశ్వరు డాతని	మలహరి	ఆది	63
25.	అందుకు నిందుకు బతి ఆయ గదరా	పాడి	త్రిపుట	65
26.	జాజు జాజేకాక దిరిశపు పువ్వైనా	పాడి	త్రిపుట	67
27.	నమ్మిన దిదివో నాపితుర్జిత	పాడి	ఆది	70
28.	దేవర చిత్తం దివ్యనిధి	పాడి	ఆది	72

29.	కల్లసుమ్మి రమణుడ కలగీ నిందు కేమతి	బౌళి	రూపకం	74
30.	తెలిసిన వారికి తెవుపిది మరిలేదు	బౌళి	త్రిశ్రపక	76
31.	ఎట్టు చేసిన చేసె నేమి సేయగ వచ్చు	బౌళి	త్రిపుట	78
32.	ఎందును బోరాదీ సంసారము	బౌళి	ఆది	80
33.	ఎప్పటి జీవుడె యెప్పటి జగమే	బౌళి	ఆది	82
34.	ఆనంద నిలయ ప్రహ్లాద వరదా	బౌళి	ఝంపె	84
35.	గరుడ గమన గరుడ ధ్వజ -	బౌళి	చతురశ్రపక	86
36.	ఎంత మాత్రమున నెవ్వరు దలచిన	బౌళి	ఆది	88
37.	సకలు హే సఖి జానామితత	నాదనామక్రియ	ఆది	90
38.	కల్లగాదు యిది నీవు గన్నపనే	నాదనామక్రియ	రూపకం	92
39.	హేయ మేమీ లేదు జగమంతా రుచికరమే	గుజ్జరి	రూపకం	94
40.	మెచ్చెనొక రాగంబు మీద మీద కడు	సాపేరి	ఝంపె	97
41.	నేనెంత కోపినైన నీ కేల చలము	సాపేరి	రూపకం	10
42.	వద్దు వద్దు మీలోన వట్టి వాదులు	గౌళ	రూపకం	10
43.	అయమేవ అయమేవ ఆది పురుషో	సాళంగ నాట	ఝంపె	10
44.	ఒసగితి విన్నియు నొక మాత్రే	సాళంగ నాట	ఆది	10
45.	శోభనమే శోభనమే	సౌరాష్ట్ర	ఆది	11
46.	మంచిదాయ దానికేమి మాటలు పోట్లయ్యినా	సౌరాష్ట్ర	త్రిశ్రపక	11
47.	ఎట్టు గడియించె నమ్మ యీ వలపు	సౌరాష్ట్ర	త్రిపుట	1
48.	హరి నీమయమే అంతాను	లలిత	ఆది	1
49.	సోభాన బాడేము మేము సుదతులము	లలిత	ఝంపె	1
50.	ఆయనాయ చాలు జాలు అంతసేయకు	లలిత	రూపకం	1
51.	ఇతరుల నడుగము యితడే మాదాత	లలిత	ఆది	1
52.	ఏటికి నెగ్గులు వట్టే విందుకు నీవు	భైరవి	త్రిపుట	1
53.	మా మాట వినవె కొంత మన్నించినీవు	భైరవి	రూపకం	1
54.	ఎంత వేగిర కాడమ్మ ఇదివో తాను	వసంత వరాళి	రూపకం	1
55.	ఏమనేవే యీ తగవు లిందరూ నెఅగరా	హిందోళవసంతం	త్రిపుట	1
56.	లలితాంగియౌవనము లావణ్యముల ప్రోవు	హిందోళవసంతం	ఝంపె	1
57.	అమ్మవారు నయ్యవారు నండనె కూచున్నవారు	హిందోళవసంతం	రూపకం	

58.	యేడకేడ నాగుణ మెఱగని వాడవా	ఆనంద భైరవి	రూపకం	145
59.	యెడమాట లాడించే నెందాకాను	ఆనంద భైరవి	త్రిపుట	148
60.	ఎట్టు వలపించితివి యేమీ నెఱగని నన్ను	ఆనంద భైరవి	త్రిపుట	151
61.	ఏమిగల దించు నెంతగాలంబైన	(శీ)	త్రిపుట	154
62.	ఉదయాద్రి తెలుపాయె నుడురాజు కొలువీడె	(శీ)	ఝంపె	157
63.	ఎవ్వరి దలపడు నొల్లడు	(శీ)	ఆది	160
64.	రచనలన్నిట రసికుడవు	(శీ)	ఆది	162
65.	వెరపు దెలుపు నీవేగిరమే నీ	(శీ)	ఆది	164
66.	అది బ్రహ్మాండం బిది పిండాండం	(శీ)	ఆది	166
67.	అప్పటప్పటి వేళల నన్నియు వివేకించి	కన్నడ గౌళ	రూపకం	168
68.	మఱుపైవ నొక కొంత మాటు గాదా	కన్నడగౌళ	ఝంపె	170
69.	అతిరాజసపు దొరనైన నిన్నును	కర్నాటక దేవగాంధారి	ఝంపె	173
70.	మాయా మోహము మానదిది	కర్నాటక దేవగాంధారి	ఆది	175
71.	ఇందుకు ధృవాదు లిటు సాక్షి	కర్నాటక దేవగాంధారి	ఆది	177
72.	వనితకు బతికిదె వసంతము	హిందోళ	ఆది	179
73.	కరుణించవె నిజగతి బోధించవె	హిందోళ	ఆది	182
74.	విచ్చిచెప్పరాదు వింతలు యీ భావాలు	రీతిగౌళ	త్రిపుట	184
75.	నీటి నడు మడచితే నేడు రెండొనా	రీతిగౌళ	త్రిపుట	187
76.	చాలునమ్మ యిక నేమి సంగతి గాదు	రీతిగౌళ	ఆది	190
77.	హరి నీవే సర్వాత్మకుడవు	దేశి	ఆది	193
78.	ఆఅడి జెట్టక మాతో నానతీవయ్యా	దేశి	రూపకం	19
79.	అతని మన్ననే చూచేవప్పుడె నీవు	మధ్యమావతి	రూపకం	19
80.	ఆమాట మీరెరగ రాతడె కాని	మధ్యమావతి	ఝంపె	20
81.	ఊరకున్న వారితోడ వూరోపదన్నమాట	ముఖారి	ఆది	20
82.	ఎందు బొడమితిమో యెఱగము	ముఖారి	ఆది	20
83.	కప్పురము దిన్ననోట గారమేలే	ముఖారి	ఆది	21
84.	ఎందాక నీ చలమేమి గట్టుకొంటివి	వేళావళి	రూపకం	21
85.	నిజమరివి నీవని నేనుండుదును	వేళావళి	రూపకం	21
86.	ఏల సాకిరి గోరేవు యింతలో నన్ను	నట్టనారాయణి	రూపకం	2
87.	ఏణినయనల చూపులెంత సొబగై యుండు	నారాయణి	ఝంపె	2

88.	తుడుచుకొంచే బోదు తొడరి నివెంతై నా	నారాయణి	త్రిపుట	221
89.	ఎంతై నా నెఱుగవు యెమ్మెలు చూపేవు నీవు	నారాయణి	రూపకం	224
90.	ఎరవుల వారెవ్వరు యిందులో నీకు	నారాయణి	రూపకం	227
91.	నిత్యులు ముక్తులు నిర్మల చిత్తులు నిగమాంత విదులు వైష్ణవులు	మాళవి	ఆది	230
92.	తెలుపగరాదిది దేవుని మాయలు	మాళవి	ఆది	233
93.	ఎటువంటి రాజీకమే చెలియనేడు	కేదారగౌళ	ఝంపె	235
94.	అందుమీద మేలుదాన వాతనికి నీవుదొల్లె	కేదారగౌళ	రూపకం	238
95.	పమిసేతునమ్మలాల యిదివో నాకాపిరము	కాంభోజి	త్రిపుట	241
96.	నీ విన్నిటా ఘనుడవు నే నెఱుగనా	కాంభోజి	రూపకం	244
97.	ఇన్నాళ్ళు నందు నందు నేమిగంటిని	కాంభోజి	రూపకం	247
98.	రావే అతడు నిన్ను రంతునేసి పిలిచీని	కాంభోజి	రూపకం	250
99.	తను నేమి సేసితినే తానేల తమకించీనే	యదుకుల కాంభోజి	త్రిపుట	253
100.	మిక్కిలి జాణవు నీవు మేమేమి బాతి	బలహంస	రూపకం	256
101.	ఇందు గాక నెవ్వరు	ఆందోళిక	రూపకం	259
102.	దిట్టితాకినవి మాయయ్యకు తెరవెయ్యరే	శంకరాభరణం	చాపు	262
103.	పనిలేని ధనవాంఛబడి పొరలిన నిట్టి	శంకరాభరణం	ఝంపె	264
104.	పెనగే వూరకే ప్రియపడి నాతో	శంకరాభరణం	ఆది	266
105.	ఇంగిత మెఱుగ లేవాయింత జాణవు	శంకరాభరణం	త్రిపుట	268
106.	కుటిలా లేటికి కోమలి యెడనే	శంకరాభరణం	ఆది	271
107.	ఊరకుండనీరా మమ్ము నుడికించకా	శంకరాభరణం	రూపకం	274
108	అలివేణిని బెండ్లాడవయా	శంకరాభరణం	ఆది	277
109.	దనుజులు గనిరి తత్వమిది	శంకరాభరణం	ఆది	279
110.	నీడల చూపులు నీకేలే యీ	శంకరాభరణం	ఆది	281
111.	నీ చిత్తము నారాగ్యము నే నెంతటివాడను	శంకరాభరణం	రూపకం	283
112.	అంతరంగమెల్లా శ్రీహరి కొప్పించకుండితే	శుద్ధవసంతం	ఝంపె	286
113.	కాలము లారును గలిగి నీకు నిదె	శుద్ధవసంతం	ఆది	288
114.	ఇద్దరూ నెరిగించిరి ఇన్నిటికి మూలము	పూర్వగౌళ	రూపకం	290
115.	ఉన్న వేమి గుఱిగావు వొద్దనుండి నీవునాతో	నీలాంబరి	రూపకం	293
116	యేడనున్నదో యీ తరుణి	దేశాక్షి	ఆది	296

117.	ఎవ్వరి వాడో ఈ దేహి	దేశాక్షి	ఆది	298
118.	వట్టి సిగ్గులిక నేల వనితల యెదుటను	దేశాక్షి	రూపకం	300
119.	ఈ జీవునకు నేది గడపల తనకు	దేవగాంధారి	ఝంపె	302
120.	నమ్మితి జుమ్మి వో మనసా నాకే హితవయి మెలంగుమీ	దేవగాంధారి	ఆది	304
121.	తలచిన వన్నియుం దనకొరకే	దేవగాంధారి	త్రిపుట	306
122.	కలిగిన మతి వృథా గాకుండా	దేవగాంధారి	ఆది	308
123.	ఒరసి చూడబోతే నొకటీ నిజము లేదు	దేవగాంధారి	ఝంపె	310
124.	చిత్తగించి మాపై దయసేతువు గాక	దేవగాంధారి	రూపకం	312
125.	కలదు తిరుమంత్రము కల దిహపరము	దేవగాంధారి	ఝంపె	314
126.	సహజ వైష్ణవాచార వర్తనుల	కేదార	ఆది	316
127.	అరు దరు దీగతి యహో బలేశ్వరా	ఆహిరినాట	ఆది	319
128.	నీవేల లేదనేవు నీ సతితోను	ఆహిరినాట	రూపకం	321
129.	పాడైన యెరుకతో బంధమోక్షము లొక్క	సామంతం	ఝంపె	324
130.	నీ వనగ నొకచోట నిలిచివుండుట లేదు	సామంతం	ఝంపె	326
131.	పొదలిన వీడెపుం బుక్కిళ్ళో తమ	సామంతం	ఆది	328
132.	ఎరవు గడు సతమాయె నిదియె కదవె	సామంతం	ఝంపె	330
133.	వెన్న చేతబట్టుకొని వేడనేలే నేతికి	సామంతం	రూపకం	332
134.	వలదన నొరులకు వసమటవే	సామంతం	ఆది	334
135.	ఇన్నిటా జాణవై తే నేమాయను	సామంతం	రూపకం	336
136.	తానెరగడటవే యీ ఘోరకాణలెల్లాను	ఛాయానట	రూపకం	339
137.	ఎవ్వరెవ్వరివాడో యీ జీవుడు చూడు	నాట	ఝంపె	342
138.	దాసోహమను బుద్ధి దలచరు దానవులు	నాట	ఝంపె	344
139.	అందుకే పోని చేత నగడై తిమి	నాట	రూపకం	346
140.	వేంకట గిరి గోవిందుడా	వరాళి	ఆది	349
141.	ముందే తొలగ వలె మోసపోక సంగమెల్ల	రామక్రియ	ఏక	351
142.	ఇంతట నిట్టె విచ్చేసి యింతి గూడితే గనక	రామక్రియ	రూపకం	353
143.	అన్నిటికి మూలం బతడు	రామక్రియ	ఆది	356
144.	అన్నిటా ఘనుడు దాను అందు కేటిదే	బౌళి రామక్రియ	రూపకం	358
145.	అభయ దాయకుడ వదె నీవే గతి	బౌళి రామక్రియ	ఆది	361

146.	తొలు జాప పుణ్యాల తోడ బుట్టితివట	సారంగ (సాళంగం)	ఝంపె	363
147.	ఒక్కడే దైవం బున్నతు డితడే	సారంగ (సాళంగం)	ఆది	365
148.	విన్నపము సేయుమనె వేడుకతో నీకుమమ్మి	మోహన(అమరసింధు)	రూపకం	367
149.	ప్రలపనవచనైః ఫలమిహాకిం	మోహన	ఆది	370
150.	నందకధర నందగోప నందన	అసావేరి (భూపాళ)	ఆది	372
151.	మాధవా భూధవా మదన జనకా	భైరాగీ భైరవ్ (సాళంగ)	ఝంపె	374
152.	ఘుమ్మని యెడి కృతిగూడగను	భైరాగీ భైరవ్ (పాడి)	ఆది	376
153.	దేవ దేవంభజే దివ్యప్రభావం	భీంప్లాసి (ధన్యాసి)	ఝంపె	378
154.	నమామ్యహం మానవసింహం	మాళవశ్రీ (సాళంగనాట)	ఆది	381
155.	రామమిందీవర శ్యామం పరాత్పర	మణిరంగు (బౌళి)	చాపు	383
156.	ఏది చూచిన తమకు	మణిరంగు	ఝంపె	385
157.	తన కర్మవశంబించుక దైవకృతం బొకయించుక	మణిరంగు(కన్నడ గౌళ)	రూపకం	387
158.	నమిత దేవంభజే నారసింహం	భాగేశ్వరి(శంకరాభరణం)	ఝంపె	389
159.	చూడ జూడ మాణిక్యాలు	పూర్వకల్యాణి(వరాళి)	తిశ్రలఘువు	391
160.	అయమేవ అయమేవ ఆదిపురుషో	జోగియా (సాళంగనాట)	ఝంపె	393
161.	వందేహం జగద్వల్లభం దుర్లభం	బౌళి	ఝంపె	395
162.	పరమపురుష హరి పరమ పరాత్పర	కల్యాణి	ఆది	398
163.	జయ జయ నృసింహ సర్వేశ	నవరోజు (సాళంగ నాట)	ఆది	400
164.	సకలం హేసఖి జానామితత	కీరవాణి	ఆది	402
165.	లాలి శ్రీ కృష్ణయ్యా	ద్విజావంతి	ఆది	405
166.	జో అచ్యుతానంద జోజో ముకుందా	నవరోజు	ఝంపె	408
167.	శ్రీ వేంకటేశ్వరోదాహరణము	,,	,,	410
	అనుబంధము 1	రాగముల పట్టిక		421
	అనుబంధము 2	మూడు సంపుటములలోని కీర్తనల పట్టిక		423

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వాధీన పతిక. నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని కృప తనపై కలుగగా "ఏమయ్యా! మచ్చికతో మనము మాటలాడు కొనగా, ఇంకొకతె యెవరో తనలో తాను తిట్టు కొనినదట. ఆమెను వేడుకొని చన విచ్చి లాలించవయ్యా! ఆమె తన్నను కొనుట నిన్ననుట గాదా! మన మిద్దరమును ఏకాంతముగ నున్నప్పుడు చూచి ఆమె చెలులపై కోపగించు కొనుచున్నదట. ఆమెకు బుద్ధిచెప్పి చేరదీసి బుజ్జ గించవయ్యా! ఆమె పెద్దరికమును గౌరవించి ఏలుకొను వాడవు నీవేగదా! ఓ శ్రీ వేంకటేశ్వరుడా! నిజము చూడబోయిన ఆమెయు, నేనును ఒకటే! నీవు నీవే" అని చెప్పు చున్నట్లుగా అయ్యవారు పాడుకొన్నారు.

ఈ పదము నందలి ధోరణి గమనించినచో 'మధుర భక్తి పరమావధిని అన్నమయ్య మూడవ చరణము నందలి ఆఖరి రెండు పంక్తులలోను సూచించినారా' అనిపించుచున్నది. ఆపె ఆపెయట, అతడాతడట. అనగా 'జీవాత్మలన్నియు నీయురము నందుండు అలమేల్మంగనగు నా రూపములే! పరమ పురుషుడవగు నీవు నీవేయని తెలుసు కొనుటయే చరితార్థత' అని అయ్యవారి యూహా కావచ్చు.

రాగ లక్షణము :

తోడి ప్రాచీన రక్తి రాగములలో నొకటి- కొందరు లక్షణకారులు దీనిని దేశీయరాగ మని చెప్పియున్నారు. కాని ఇది కొన్నివందల యేండ్లనుండి కర్నాటక సంప్రదాయములలో ఇమిడిపోయి తనదేశీయ లక్షణములను పూర్తిగా వదలుకొనినట్లున్నది. మహాసముద్రమువంటి గంభీరసంచార సందర్భములు గల యీరాగమునందు తాళ్ళపాకవారినుండి నేటివరకు ఎందరో వాగ్గేయకారులు రచనలు చేసియున్నారు. ఇందలి గమక వరికాదులు, స్వరలిపి విధానములకు అతీతములై ఆహిరి, సైంధవి, హుస్సేని, నీలాంబ'వంటి రాగములవలె, గురుముఖమున అభ్యసించ వలసి యున్నది. ఇందుముఖ్యముగా క్షేత్రజ్ఞుల వారి పదములయందుగల రాగభావములు ప్రాచీన ములై తాళ్ళపాకవారి రచనలయందలి ఛాయలు ఇంకను కలవని తోచుచున్నది. ఇది యిప్పటి వాడుకప్రకారము 72 మేళకర్తలలో ఎనిమిదవదిగా గుర్తింపబడుచున్నది. సంపూర్ణ సంపూర్ణము. దీనిని 'హనుమత్తోడి'యని వ్యవహరించుటయు కలదు.

తోడి — రూపకం

ఏల వూరకున్నాడవు ఇంకా నీవు
పాలించి మన లోనివే పంతాలు గావా ! ॥పల్లవి॥

మచ్చికతో నీపు నేను మాటలాడి నందుకే
తచ్చి యాపె దిట్టునొని దానే తాను
విచ్చన విడి నందుకు వేడు కొనవయ్య నీవు
నెచ్చెలి తన్నును కొంచే నిను నంట గాదా ! ॥ఏల॥

ఇద్దరము నేక తాన ఇట్లనుండి నందుకే
కొద్దిమీర చెలులపై గోపగించీని
బుద్ధి చెప్పి చేయివట్టి బుజ్జగించవయ్య నీవు
పెద్దరిక మాపెది నీ పేరే యింతాగాదా ॥ఏల॥

మక్కువ శ్రీ వేంకటేశ మనము గూడి నందుకే
కక్కసించి వూరకైనా గాతాళించీని
వొక్కటే ఆపే నేను వొరసి కూడితి విదె
నిక్కము దెలసుకొంచే నీవు నిపే కావా ! ॥ఏల॥

శృం : 26—455

ప. - ప ద ప మా మ || గా ప మ గ రి రి స ||
- - ఏ ల వూ ర || కున్నా - - - డవు ||

1. స స రి స ని ధ ని || సా - - - స రి ||
- మా - ప ద ద సా సా |
- ఇ - న్ని టి కి మూ లం |

అవతారిక :

ఇది నాయిక ప్రౌఢ, జాణ, ఈమె "నీకు ఇష్టమున్నను లేకున్నను నేడు నా మగరువై నన్నేలుకోవలసి వచ్చెను. చిన్న నాడు బొమ్మల పెండ్లిండ్లు చేసుకొను వేళ, సఖులతో చెట్టా పట్టాలాడుకొను వేళ, నీవు నన్ను చూచి నవ్వితివి. అందుచేతనే నేనపుడు నీకిల్లాలినై తిని. నీవు శాంతె తనమునకే అట్టిచేష్టలు ఆనాడు చేసియుండవచ్చును. ఇప్పుడు నిన్ను చూచిన నాకు నవ్వు వచ్చుచున్నది." అని ఎక సెక్కెముగా నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని గోముగా హేళన చేయుచున్నది.

రాగ లక్షణము :

పాడి ప్రాచీన రాగము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 15వ మేళమగు మాయా మాళవ గౌళజన్యము.

ఆరోహణ : స రి మ ప ద ప ని స

అవరోహణ : స ని ప ద ప మ రి స ।

ఇందు ఆధునికుల రచనలు కానవచ్చుట లేదు. తాళ్ళపాక వారి రచన లనేకములు గలవు ఒకప్పుడిది బహుళ ప్రచారమున గల రక్తి రాగములలో నొకటియేమో !

పాడి – త్రిపుట

అందుకు నిందుకు బతి ఆయ గదరా
నందక ధరుడు నేడు నవ్వువచ్చి నాకు ! ॥పల్లవి॥

పిన్న దానవై బొమ్మలపెండ్లి నే జేయగాను
నన్ను జూచి నీవు నాడే నవ్వితివి గదరా
చెన్నుగ నాకిట్టె సన్న నేసి నీవు గూడ గాను
నన్ను నిన్ను జూచి నేడు నవ్వు వచ్చి నాకు ! ॥అందుకు॥

పడుచులు నేను చెట్టాపట్టాలు పట్టుకాడగా
నడుమనే నన్ను జూచి నవ్వితివి గదరా
చిడుముడి నీవు నన్ను జెట్టపట్టుకోగా నేడు

పొలసి గుజ్జన గూళ్ళు బువ్వాలాడే నన్ను జూచి
నలువంక నాడు నీవు నవ్వితివి గదరా
యెలమి శ్రీ వేంకటేశ యిటు నా మోవి బువ్వము
నలి నీ వంటి కూడగా నవ్వు వచ్చీ నాకు ! ॥అందుకు॥

కృం : 26-45

- - ప దా పా || మా - రీ సా || స రి సా నీ || స రీ మా - - ||
- - అం దు కు || నిం - దు కు || ప తి ఆ య || గ ద రా - - ||

- - ప దా పా || ని ని స రీ సా || సా ని ప ద పా || మా రి స రి మా ||
- - నం ద క || ధ రు డు నే డు || న - వ్వు - వ || చ్చీ - నా - కు ||

॥అందుకు॥

- - మ మా పా || ద ప ద పా మా || రీ స స రి స ని || ఫ ధ ఫ నీ సా ||
- - పి న్న దా || న - - వై బో || మ్మ పెండ్లి - నే - || నే - య గా ను ||

రి స రి మా మా || మ ప మ ద ప దా || ప మ ప ప ని స ని || ప దా పా - - ||
న - న్ను జూ చి || ని - వు నా - దే || న - వ్వి - తి వి - || గ ద రా - - ||

- - ప ప మ ప మ || స స ని సా సా || రిం స రిం మా ప మ రీ ||
- - చె న్ను గ నా - || కి ట్టె - స న్న || నే - సి గూ - - డ ||

రిం స ని సా సా ||
గా - - ను - ||

సా ని సా రీ || సా ని ప ద ప మ || రి మ ప దా ప మ || రి స రి మా - - ||
న న్ను ని వు || చూ చి నే - ఱు - || న - వ్వు వ చ్చే - || నా - - కు - - ||

॥అందుకు॥

అవతారిక :

ఈ పదమునందు ఉపమానముగా పువ్వులను అయ్యవారు వేర్కొనుచు నారు. "శ్రీవెంకటేశ్వరునకు నాయికపరముగా నీవు జాజిపూవువంటివాడివి. అతికోమలమగు దిరిశెనపూవెట్లగుదువు? నీ జాడలు, నీచర్యలు నీవుమానేవా! సంపెంగపూవుల వాసనలు వాటికేయుండును. పరికించిచూచితే వేరుకంపులుకలుగునా ! పొగడపూవులతావి, మాదకత పానియందు కలుగకుండునా! నిగిడిన నీచేతలు ఇతరులకబ్బునా ! నీకూటములకు చొక్కిన మాకు మీయందలి ఆశలు మానీనా ! నీగుణములు నీవును, మాగుణములు మేమును మానలేముగదా ! ఇవికొందరికి యింపులు, మరికొందరికి కంపులు పుట్టించినచో పుట్టించు గాక !" అని దక్షిణనాయకుడగు స్వామికి విన్నవించుచున్నారు.

పాడి – త్రిపుట

జాజు జాజేకాక దిరిశపు బువ్వోనా
నీ జాడెంతయిన నీవు మానేవా ! ॥పల్లవి॥

సంపెంగ పూవులలోన సారెకుజూచిన తన
కంపేకాక తనకాకమానీనా
యింపులు గొందరికి యీరసాలుగొందరికి
జంపుల నీగుణముల జూడమానేవా! ॥జాజు॥

పొగడ పూవులలోన పొందుగ జూచిన తావి
తగుగాక తామదము మానీనా
నిగిడిన నీచేత నీబోంట్లకే కాక
నుగిడి నీగుణములు మంచివయ్యానా ! ॥జాజు॥

కామించి కలువలు కన్నుల నద్దుకొనిన
కామునమ్ములునేడు గాక మానీనా
దీమనపు వెంకటేశ తెమలనికూటముల
ఆమని మాకోరికల ఆసమానీనా ! ॥జాజు॥

ప. -- ప ద | ప మ పా స ని స ప || ప ద ప మ ప ద | ప మ రి సా ||
-- జా - | జు - - జా - - - || బే - - - - - | కా - - క ||

-- స ని | ఫ ధ ఫా ని స రి స || రి మ ప ద ప ద | ప మ రి స ని స రి మ ||
-- ది రి | శ - - న - - - || పు - - - - - | చ్చా - - - నా - - - ||

పా ప మ | ప ని సా || స రి ప మ రీ | రి స ని సా ||
- నీ - | జా - డెం || తై - - - - | న - - - ||

-- రి మ | ప ని స రి స ని ప ద || ప మ దా | ప మ రి స ని స రి మ || పా
-- నీ - | వు - - - మా - - - || నే - - | వా - - - - - - - || -

॥జాజు॥

చ. -- స ప | ప మ పా దా || ప మ ప ద | పా - మ రి స ||
-- సం - | చెం - - గ || పూ - - వు | ల - - లో - ||

రి స ని | ఫ ధ ఫా ని స రి స || స రి ప మ రి స | రి మ ప ద ||
న సా - | రె - - కు - - - || జూ - - - చి - | న - త న ||

పా ప మ | ప ని స రి స ని ప ద || ప మ ప ద ప మ | రి రి సా ||
- కం - | చే - - - గా - - - || క - - - - - | త - న ||

-- స ద | ప ద ప మ ప ద || ప మ రి స | రి మ ప ద పా ||
-- కా - | క - మా - - - || సి - - - | నా - - - - ||

- ద ద | ప మ పా ప ని సా || రి రి స ని సా | ని స రి స రీ ||
- య్యి - | పు - - - లు - - || కొం - - - - | ద - రి - కి ||

సా స రిం | మా ప మ రీ || రిం స ని స రిం స | స ని పా ని ని ||
- యా - | ర - - సా || లు - - - - - | గొం - - ద రి ||

సా ప ని | స రిం స ని ప ద ప మ || రి మ ప | స ని సా ||
కి జం - | పు - - - ల - - - || నీ - గు | ణ ము ల ||

- - రిం రిం | స ని ప ద ప మ ప ద || ప మ పా - మ | రి స ని స రి మ ||
- - జా - | డ - - - మా - - - || నే - - - - | వా - - - - - |

అవతారిక :

"శ్రీహరి నామమే నాకు పిత్రార్జితము, నిలువుననిధి ఇదియే నాకు కలకాలము గాదెలలో దాచుకొన్న ధనము, శ్రీపతిని తలచుకొనుటయే మూయింటగల భాగ్యములు. వేంకటపతి సేవలు మాకుసంసార సుఖములు, సర్వభోగములు, అన్నియునవియే ! హరి నొల్లనివారికి ఇవి దొరకవు." అని అన్నమ్యవారు తమ విష్ణుభక్తిని యీకీర్తనమునందు చెప్పుకొనుచున్నారు.

పాడి –ఆది

నమ్మిన దిదివో నాపితు రార్జిత
మిమ్మహిజూడరో యిది మీదిగాదు ! ॥పల్లవి॥

నలినదళాతుని నామాంకిత మే
నిలువున బాతిన నిధానము
కలకాలమిదే గాదెలకొలుచులు
నలుగడ నిదియే నాలుకరుచులు ! ॥నమ్మిన॥

శ్రీపతిరూపమె చింతించు తలపె
పైపై మాయింట భాగ్యములు
పూపల మిత్రులు బుత్రాదులిది
వైపగు మాకిదె వ్యవసాయములు ! ॥నమ్మిన॥

శ్రీవేంకటపతి సేవిదియొకటే
భావించు నాయుష్యభౌష్యములు
కైవల్యపదవిదె కాయజసుఖమిదె
సావధానముల సంసారమిది (దే) ! ॥నమ్మిన॥

ప. పా ద ద ప ప ప మ | మా ప మ | మ రి రి స ||
న మ్మి న ది ది వో - | నా పి తు | రా - ర్జి త ||

స రి మ మ మ ప ప మ | ప ద ద ప | ప పా మ ||
మి - మ్మ హి జూ - డ రో | యి ది మీ - | ది గా దు || ॥నమి

చ. ప ప ద ద పా ప మ | మ రి మా | ప ద పా ||
న లి న ద ళా క్షు ని | నా - మాం | కి త మే ||

ప ద ప ని సా స ని | స రిం రిం రిం | సా - - ||
ని లు వు న ఱా తి న | ని ధా - న | ము - - ||

స రిం మ మ రిం రిం స స | స ని స రిం | రిం స స స ||
క ల కా - లమి దే - | గా - దె ల | కో లు చు లు ||

స ని ప ద ప మ రి స | స రి మ మ | మ ప ప మ ||
న లు గ డ ని ది యే - | నా - లు క | రు చు లు - || ॥నఁ

అవతారిక :

పైందు శ్రీనివాసుని వైభవములను వర్ణింపుచు "రంభాది అప్సరసలు నాట్యమాడుచును, గాన విశారదులగు సురకాంతలు కామకలతోను వేచియున్నారు, నీవుపర్యంకమున పవ్వళించెదవో యీవిభవముల ననుభవించెదవో పెలవియ్యవయ్యా ! స్థిరముగా తిరువేంకటగిరిపై నెలకొన్న ఓవేంకటనాథా" అని అయ్యవారు చెప్పుచున్నారు.

పాడి – ఆది

దేవరచిత్తం దివ్యనిధి
దేవ నిర్మిత విధి యవధానం ! ॥పల్లవి॥

అతివలు నాట్యంబాడెదమ నీ వు
న్నతిమెఅయుచు నున్నారిదివో
ప్రతినలతో రంభయు, మేనకయును
దృతి కరుణాంబుధి ధీయవధానం! ॥దేవర॥

గానవిద్య తమకంబున వినుమని
కానుకలివె సురకాంతలవి
కానుపించురో గంధర్వసతులను
ధీనత పంపును ధీయవధానం ! ॥దేవర॥

పరక్యంబునం బవళించెదవో
శిరుల విభవములం జెలంగెదవో
తిరువేంకటగిరి దేవయన్నిట
తిరమందితివిటు ధీయవధానం ! ॥దేవర॥

ప. - పమా పదా పమరి రి | సరిమమ | పా - - ||
- దే - వ రచి - త్తము | ది - వ్య ని | ధి - - ||

- పదా పనీ సా సనిప ద | పమప ద | పమరీ సరిమప || ద
- దే - వని - ర్మి - త వి | ధి - య వ | ధా - - నం - - - || - ॥దే

చ. - మా - పదా పమరి రి | - సనీ ఫధా | ఫని సా ||
- ప - ర్యం - కం - బున | - ప వళి - | చెద వో ||

- సరీ మమా పదపమ | దద పమ రిసరిమ | పా - ద పా ||
- సిరు ల వి భవము ల | జె - లం - గె - ద - | వో - - - ||

- పదా పనీ సరీ సని | సరీ మా రీ రీ | సని సా ||
- తి రు వేం - కట గి రి | దే - - వ య | - న్ని ట ||

- సరీ సనీ సనిప ద | పమప ద | పమరీ సరిమప || ద
- తి రమం - ది తి వి టు | ధీ - య వ | ధా - - నం - - - || - ॥ని

అవతారిక :

మొదటి నాయిక చతుర, ప్రౌఢ, జాణ. ఈమె వ్యంగ్యముగా నాయకుని తప్పులను తెలియజెప్పుచు "నేను నీ గురించి పదుగురిలో నేమైన ఆడితినా, నీ వెంట తిరిగి నీ పనులను నాకు చెప్పుటకు వేగులను నియమించితినా, నాతులందరును గల సభలయందు నీపై వ్యంగ్యములాడి నవ్వితినా, నిన్ను చురుకు చూపులతో గుండెనాటునట్లు చూచితినా, నాకేమైనను కావలసినచో నీకు ఆనతివ్వగలదాననేగాని, ఆడుకొనేదాననా! అందుకే నామనసు కష్టపడుచున్నది. ఎవ్వరు నీ గుణములను బయలుపరచి నిన్నాడుకొని వ్యంగ్యముగా నవ్వుకొని హేళనచేయుచున్నారో తెలియకున్నది." అని నాయకునితో చెప్పుచు ఆతని నడతలను తెలిసియు తెలియని దానివలె నటించును ఈర్ష్యాపగర్విత తనను ఆజ్ఞాపించు దానిగా చెప్పుచున్నది.

రాగ లక్షణము :

బౌళిరాగము ప్రాచీన రక్తిరాగములలో నొకటి. దీనిని పూర్వాచార్యులు ఘనరాగ ఉత్తరపంచకమున చేర్చియున్నారు. ఇది మాయామాళవగౌళజన్యముగా యిప్పటిగ్రంథకర్తలు పేర్కొనియున్నారు.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి స |

అని యుంకుటచే ఇది 51 వ మేళమయిన కామవర్ధని జన్యమనిదను అనవచ్చును. ఉత్తరదేశస్థులు ఇదే ఆరోహణావరోహణములు గలరాగమును 'త్రివేణి' యందురు. తాళ్లపాకవారి రచనలయందు యీరాగము కొంచెము అధికముగనే కనబడుచున్నది. దీనికి సన్నిహితములును మాయామాళవగౌళజన్యములును అగురాగములిప్పుడు వాడుకయందు లేనివి ఎన్నియో వీరిరచనలయందు కనబడుచున్నవి. మెంచబౌళి, మేచబౌళి, అనికూడ యీరాగమునకు పేర్లు ప్రచారమునగలవు.

బౌళి – రూపకం

కల్లసుమ్మి రమణుడ కలగీ నిందుకేమటి
తొల్లిటి నీగుణమెట్టు తోచెనో కాని ! ॥పల్లవి॥

ఆడజుమ్మి నిన్ను నేను అంతచులుకనిమాట
వాడికె నీకెట్టు నిందవచ్చెనో కాని
తోడవేగువెట్టసుమ్మి దొరవు నీమీదనేను
చేసి నిచ్చకంచె సందేహించెనో కాని ! ॥కల॥

నవ్వుజుమ్మినే నిన్ను నాతులయీసభలోన
అవ్వల నీమీదనెట్టు అంచెనోకాని
యెవ్వరితో చెప్పుజుమ్మి యిట్టునట్టు అని నిన్ను
దవ్వులనీ కాక యెట్టు తగిలెనోకాని ! ॥కల్ల॥

చూడజుమ్మి నిన్ను నేను చురుకన గుండెనాట
ఆడనే నివెట్టు గుజ్జియ్యెతివో కాని
వేడుక శ్రీవేంకటేశ వెలయ నన్ను గూడితి
వాడుకో లిదే సుమ్మి ఆనతిత్తుగాని ! ॥కల్ల॥

కృం : 26 – 81

ప. ప ద పా పా ॥ గ ప గ రి సా ॥ స రి సా స ని ధా ॥ స రి గ రి గా ॥
క ల్ల జు మ్మి ॥ ర మ ణు - డ ॥ క ల గీ నిం - - ॥ దు కే మ - తి ॥

గ ప దా సా ॥ స ని దా ని ద పా ॥ గ ప ద ప గ రి ॥ స రి గా - - ॥
తొ ల్లి టి నీ ॥ గు - ణ మె - ట్టు ॥ తో - చె - నో - ॥ గా - ని - - ॥కల్ల॥

చ. స రి గా పా ద ప ॥ గ ప గ రి సా ॥ స రి స ని ధ ధ ॥ స రి గా - - ॥
ఆ డ జు మ్మి - - ॥ నిన్ను నే - డు ॥ అం త చు ల క ని ॥ మా - ట - - ॥

గ ప దా సా ॥ స ని దా ని ద పా ॥ గ ప ద ప గ రి ॥ సా - - - - ॥
వా డి కె నీ ॥ కె - ట్టు నిం - ద ॥ వ చ్చె నో - గా - ॥ ని - - - - ॥

గ ప దా సా ॥ స రి గ రి గా ॥ గ ప గా రీ ॥ గ రి సా సా ॥
తో డ వే గు ॥ వె ట్ట సు - మ్మి ॥ దొ ర వు నీ ॥ మీ ద నే ను ॥

స గ రీ సా స ని దా ॥ ప ని ద పా ద గ ॥ గ ప ద ప గ రి ॥ సా - - - - ॥
యే - డ ని న్నె - వ్వ ॥ తే - - సం దే - ॥ హిం చె నో - కా - ॥ ని - - - - ॥

॥కల్ల॥

అవతారిక :

ఇందు హరిదాసుల పాదతీర్థముగొనుచు, వారిని సేవించుట యందు నిమగ్నులై, శరీరమునందు హరిముద్రలు ధరించి, శ్రీహరి పాదములను చింతించుచు, నామజపమును చేసికొను వారియందు ఆ స్వామి కటాక్షము అమృతమై, మోక్షమై అలరారునని అయ్యవారు వైష్ణవ సంప్రదాయములయందు తమకుగల నమ్మికను, స్వామియందు గల భక్తిని చెప్పుకొనుచున్నారు

బౌళి – తిశ్రఏక

తెలిసినవారికి తెరువిది మరి లేదు
నలినాక్షు బొగడెడి నామములో నున్నది ! ॥పల్లవి॥

ఆకసాన లేదు మోక్ష మటు పాతాళమున లే
దీకడ భూలోకమందు యెందులేదు
పైకొని ఆసలెల్ల పారదోలి వెదకితే
శ్రీకాంతు బొగడేటి చిత్తములో నున్నది ! ॥తెలిసిన॥

సురలవద్ద లేదు సోపంచ వమృతము
సరిదిక్కులందు లేదు జలధిలో లేదు
శరణాగతుల పాతజలములు చేర్చికొనే
హరిదాసుల బూజించే అరచేతనున్నది ! ॥తెలిసిన॥

రాజసాన సుఖమేది రాసి కర్మమందు నేది
వోజతోడ నియతుడై వుండేవానిది
సాజాని శ్రీవేంకటేశు సరిముద్రలు ధరించే
తేజముతో విజ్ఞానదేహములో వున్నది ! ॥తెలిసిన॥

అ : 21–60

(ఇది పెద తిరుమలాచార్యులవారి రచన)

ప. స రి గ గ పా | ప ప ద ప గ గ || గ ప గ రి సా | - - - - - - ||
తె లి సి న వా | రి కి తె రు వి దె || మ రి లే - దు | - - - - - - ||

స ధ ధ స స స | స స రి స స రి || గ ప గ గ రీ | సా రి స సా ||
న లి చా - ఱు ని | బొ గ డె డి - - || నా - మ ము లో | ను న్న ది - ||తెలిసిన॥

చ. గా ప గా రి | స స రి స స ధ || సా రి రి గ ప | గ గ రి రి స స ||
రా జ సా న | సు ఖ మే - ది - || రా సి క - ర్మ | మం - దు నే - ది ||

ప గ గ పా ప | ప ప ద ద ప ప || ప గ ప ప ప ద | పా పా - - ||
మో - జ తో డ | ని య తు డై - - || వుం - డే - వా - | ని ది - - ||

ప గ ప ప ప ద | ద స స స స స || స స రీ రీ స స | స స రీ రీ స స ||
సా - జా ని శ్రీ - | వేం క టే - - శు || స రి ము - ద్ర లు | ధ రి యిం - చీ - ||

స స రీ గ రీ స | స ని ద ప ద ప || గ గ ప ప ద ప | గ గ రి స స స ||
తే - జ ము తో - | వి - జ్ఞా - న - || దే - హా ము లో - | ను - న్న ది - - ||

॥తెలిసిన॥

అవతారిక :

మన్మథుని భ్రమయందు తగులుకున్న జీవుని గతి యెటువంటిదనగా, వెలికి దెలియక బాధించు రోగము వలెను, తడిపాతతో మెడకోయుట వలెను, నీడలోపలి యెండవలెను, తాడుపై తపసుచేయుట, పాడుపడిన యూరిలో కాపురముండుట వలెనుండునని చెప్పుచు, శ్రీవేంకటేశ్వరుని కొలువక, నీటియందు ప్రయాణించువారు ఓడనువదలి కేకలిడుటవంటిదని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

జీవునికి సహజములగు భ్రమ ప్రమాదములను చిన్న చిన్న ఉదాహరణలతో చెప్పుచు తనయందే నిలచియున్న పరమాత్ముడగు శ్రీవేంకటేశ్వరుని తెలిసికొనలేక సన్నిహితుని వలె భ్రమియింప జేయు సూత్రధారిని వలలయందు తగులుకొనుచున్నారని చింతించుచున్నారు.

బౌళి – త్రిపుట

ఎట్టు చేసిన చేసె నేమిసేయగ వచ్చు
చుట్టపు విరోధంబు సూత్రధారి చెలిమి ! ॥పల్లవి॥

ఒడలిలోపలి రోగ మొరర బరితాపంబు
కడుపులోపలిపుండు కడలేనియాస
తడిపాతమెడ గోత తలపు విషయాసక్తి
గుడిసిరి తరువు అలకులము (అలగులము) ప్రాణులకు ! ॥ఎట్టు॥

నీడలోపల యెండ నెలకొన్న బంధంబు
గోడపై సున్నంబు కొదలేని యెఱుక
పాడూరిలో బదుకు పాపకర్మపుబుద్ధి
తాడుపై తపసు తమధనము ప్రాణులకు ! ॥ఎట్టు॥

మంట జేసిన బొమ్మమనికి సంసారంబు
రెంటికిని గాని వీరిడి కొలువుబ్రదుకు
ఇంటివేలుపు వేంకటేశు గొలువకపరుల
వెంటదిరుగుట వోడవిడిచి వదరిడుట ! ॥ఎట్టు॥

ప. - - గ । పా పా ॥ ప దా । దా పా ॥ - - గ । పా ద ప ॥ ప పా । గ రి గా ॥
- - ఎ । ట్టు జే ॥ సి న । జే నె ॥ - - నే । మి నే - ॥ య గ । వ - చ్చు ॥

- - స రి । గా గ రి ॥ గ పా ద ప । గ రి సా ॥ - - స రి । సా స ని ॥ ప దా ।
- - చు - । ట్ట పు - ॥ వి రో - - । ధం - బు ॥ - - సూ - । నా స్త్రీ - ॥ చె లి ।

స రి గా - ॥
మి- - - ॥ ॥ఎట్టు॥

చ. - - ప ద । సా స ని ॥ ద ని । దా పా ॥ - - ప గ । పా ప ద ॥
- - ఒ డ । లి లో - ॥ ప ని । రో గ ॥ - - మొ న । ర ప రి ॥

ప దా । సా సా ॥ - - స రి । గా గా ॥ గ గా । గ రి రీ ॥
తా - । పం బు ॥ - - క డు । పు లో ॥ ప లి । పుం - డు ॥

- - స రి । గ ప గ రి ॥ రీ - । సా - - ॥ - - ప ద । సా - రి గ రి ॥
- - క డ । లే - ని - ॥ యా - । స - - ॥ - - త డి । పా - - - త ॥

స సా । స ని పా దా ॥ - - ప ద । పా వ గ ॥ పా ద । సా సా ॥
మె డ । గో - - త ॥ - - త ల । పు విష ॥ యా - । స ్త్రీ ॥

- - గ గ । పా - ద సా ॥ స ని దా । పా ద ప ॥ ప గా । పా ద ప ॥
- - గు డి । మీ - - ది ॥ త - రు । వు అ ల ॥ కు ల । ము ప్రా - ॥

గ రి । స రి గా - ॥ గ రి
ణు ల । కు - - - ॥ - - ॥ఎట్టు॥

అవతారిక :

"ఆకలిదప్పులకు లోనై అలమటించుట దేహధారులకు తప్పవుగదా ! యౌవన వార్ధక్యములయందలి వికారములను యెవరు తప్పించుకొనగలరు ! సంసారము నీమాయాకల్పిత మని తెలిసినను, దానిని పోద్రోయుటకు వశముగాకున్నది. సృష్టియందంతయు నిండియున్న నీ కరుణ మాయందొకింత కలిగించవే !" అని శ్రీవేంకటేశ్వరుని అన్నమయ్యవారు వేడుకొను చున్నారు.

శౌళి – ఆది

ఎందును బోరాదీ సంసారము
కందువ నీమాయ గడవగ వశమా ! ॥పల్లవి॥

కలిమే చిత్తవికార హేతువది
అలరలేమి దైన్యహేతువు
పలులంపటములు బంధహేతువులు
తలగిన నడవదు తను పోషణము ! ॥ఎందు॥

మదవికారమిదె మహితయౌవనము
తుదవార్ధకమే దురంతము
ఇదె యర్ధార్జన యాతాయాతన
అదియుమానితే నాకలిఘనము ! ॥ఎందు॥

ఎన్నిగడియించే వెన్నిటముంచే
విన్నిట శ్రీవేంకటేశ్వరుడ
అన్నిట నంతర్యామివి నీవే
కన్నుదనియ నను గావగదే ! ॥ఎందు॥

ప. ప గ ప ద ఽ ని ద ప | ప గ పా | గ రి రి స ||
ఎం - కు ను బో - రా - | దీ - సం | సా - ర ము ||

సా రి గ రీ - సా - రి | గ ప ద ని | ద ప ద గ ||
కం దు వ నీ - మా - య | గ డ వ గ | వ ళ మా - || ॥ఎందును॥

చ. రీ రి రి రీ ఱీ | రి స రి రి | గ రి రి స ||
ఎ న్ని గ డిం చే | వె - న్ని ట | ముం - చే - ||

సా రి గ పా ప ప | దా ని ద | పా - - ||
వి న్ని ట శ్రీ వేం క | టే శ్వ రు | డా - - ||

స ద స స రిం రిం రిం | సా రిం గ | గ రిం రిం రిం ||
అ - న్ని ట నం - త - | ర్యా మి వి | ని - మే - ||

స స రిం స స ని ద ప | ప గ ప ప | ప ద గా ||
క న్ను ల ని య - న ను | గా - వ గ | దే - - || ॥ఎందును॥

అవతారిక :

ఇందు జీవునకు అనేక జన్మములనుండి వచ్చుచున్న కర్మానుబంధములగు అనుభవములను జ్ఞాపకము చేయుచు, ఇంత అసహ్యమగు బ్రదుకులను బతికియు, పుట్టుట గిట్టుట యను సమయములయందు కలిగెడి రోతలను, బాధలను మరచి సంసారమునే కోరుచున్న జీవునికి తిరువేంకటనాథుని కృపావిశేషమును సంపాదించుకొని బాధలన్నిటిని తొలగింపజేసుకొనుమని అన్నమయ్యవారు బోధించుచున్నారు.

రాగం – ఆది

ఎప్పటిజీవుడె యెప్పటి జగమే యెంతగాలమును నీరితే
కప్పుక వచ్చితి వనాదినుండియు కర్మమ యింకా వేసరవా ! ॥పల్లవి॥

మఱచితివా తొలుజన్మంబుల మరణకాలముల దుఃఖపుఠాట్లు
మఱచితివా యమకింకరులయి మర్దించిన బహుతాడనలు
మఱచితివా నరకకూపముల మాటికి మాటికి బరచిన బాధలు
మఱియును సుఖమని భవమే కోరెడు మనసా ముందరగానవుగా ! ॥ఎప్పటి॥

తలచవుగా జననకాలమున దనువిదియేయిటుపుట్టిన రోతలు
తలచవుగా బాల్యంబున తల్లీదండ్రుల శిక్షలు వ్యాధులును
తలచవుగా సంసారమునకునుదై న్యంబున యాచించెటి యలమట
తలపుననిదియే వలెనని వోమెదు తనుఛాయింకా రోయవుగా ! ॥ఎప్పటి॥

కంటివిగా మలమూత్రాదులు కడుగగదీరని దినదినగండము
కంటివిగా కనురెప్పలనే కాలముగడచెటి కడత్రోవ
కంటివిగా శ్రీవేంకటపతి కరుణచేత నీవివేకభావము
అంటి యిటువలెనె సార్వకాలమును అంతరాత్మ నినుదలచవుగా ! ॥ఎప్పటి॥

ప. సా రి గ గ రి రి స | సా రి గ | గ రి రి స ||
ఎ ప్ప టి జీ - వు డె | యె ప్ప టి | జ గ మే - ||

సా రి గ గ ప ప ప | పా ద ప | పా - - ||
యెం త కా - ల ము ను | నీ రీ - | తే - - ||

పా ద ప ప ప ప గ | ప ప ద ప | పా ప గ ||
క ప్పు క వ - చ్చి తి | వ నా - ది | నుం డి యు ||

గ ప ప ప ద ప ప గ | గ ప గ రి | సా - - ||
క - ర్మ మ యిం - కా - | వే - స ర | వా - - || ॥ఎప్పటి॥

చ. స రి గ గ గా - - | గ ప గ రి | రి స స రి ||
మ అ చి తి వా - - | తో లి జ - | న్మం - బు ల ||

స స రి స స ని ధ ధ | ధా స స | రి స సా ||
మ ర ణ కా - ల ము ల | దుఃఖ పు | ఖా - ట్లు ||

స రి క గ పా - - | గ ప ప ప | ప ద ద ప ||
మ అ చి తి వా - - | య మ కిం - | క రు లై - ||

గ ప ప ద ద ప ప గ | గ ప ప ద | పా - - ||
మ - ర్డిం - చి న ప హు | తా - డ న | లు - - ||

గ ప ప ద ద సా - | స రిం రిం | రిం రిం రిం రిం ||
మ అ చి తి వా - - | న ర క కూ | - ప ము లు ||

స రిం రిం రిం రిం స స స | స రిం రిం రిం | రిం స స స ||
మా - టి కి మా - టి కి | ప ర చి న | ఖా - ధ లు ||

స రిం రిం గ గ గ గ రిం | స రిం రిం గ | గ రిం రిం రిం ||
మ రి యు ను సు ఖ మ ని | భ వ మే - | కో - రె దు ||

ప ద సా ని ద ద ప | ప గ గ రి | సా - - ||

అవతారిక :

ఈకీర్తనమునందు సకల కల్యాణగుణ సంపన్నుడును, భక్తజనులపాలిటి కల్పతరువును, బలివంశ సంరక్షకుడును, భవరోగధన్వంతరియు, నగు ప్రహ్లాదవరదుని కీర్తిని పొగడుచు, అచ్యుతుడవు, అనంతుడవు, నీవే. ఈ వేంకటగిరియందు వెలసిన శ్రీ వేంకటేశ్వరుడవును నీవేయని అయ్యవారు కొనియాడుచున్నారు.

ధనుర్మాసమునందలి తొలిఝాములలో గంభీరమైన గొళగాత్రముతో ఒకచేత కరతాళములును, వేరొకచేత తంబురయు ధరించి వెంకటనాథుని సన్నిధికి కాలిబాటవెంట నడచుచు గిరికంధరములు ప్రతిధ్వనించునట్లు యిట్టిగీతములను ఆలపించుచు పోవుచున్న ఒక వైష్ణవాచార్యుడు, ఈగీతమునకు స్వరరచన చేయుచున్నప్పుడు మనోనేత్రముల యెదుట గోచరించుచున్నారు.

బౌళి – ఝంపె

ఆనందనిలయ ప్రహ్లాదవరదా
భానుశశినేత్ర జయప్రహ్లాదవరదా ! ॥పల్లవి॥

పరమపురుష నిత్యప్రహ్లాదవరదా
హరియచ్యుతానంత ప్రహ్లాదవరదా
పరిపూర్ణ గోవింద ప్రహ్లాదవరదా
భరిత కల్యాణగుణ ప్రహ్లాదవరదా ! ॥ఆనంద॥

భవరోగ సంహరణ ప్రహ్లాదవరదా
అవిరళ కేశవ ప్రహ్లాదవరదా
పవమానసనుతకీర్తి ప్రహ్లాదవరదా
భవపితామహవంద్య ప్రహ్లాదవరదా ! ॥ఆనంద॥

బలయుక్తనరశింహ ప్రహ్లాదవరదా
లలిత శ్రీవెంకటాద్రిప్రహ్లాదవరదా
ఫలితకరుణారస ప్రహ్లాదవరదా
బలివంశకారణ ప్రహ్లాదవరదా ! ॥ఆనంద॥

ప. స రి గా గ | ప ద పా - || ప ద సా ని | ద ద పా - ||
ఆ - నం ద | ని ల య - || ప్ర - హ్లో ద | వ ర దా - ||

ప ద స స స | ని ద ప ప || గ గ ప ద ప | గ రి సా - ||
భా - ను శ శి | నే త్ర జ య || ప్ర - హ్లో - ద | వ ర దా - || ॥ఆనం౮

చ. ద ద ద ద ద | దా దా ద || గ ద పా గ | ప ద పా - ||
ప ర మ పు రు | ష ని త్య || ప్ర - హ్లో ద | వ ర దా - ||

ప గ పా ద | సా నీ ద || ప గ పా ద | స స సా - ||
హా రి య చ్యు | తా నం త || ప్ర - హ్లో ద | వ ర దా - ||

స రి గా రి | స రి గా రి || స రి గా ప | గ రి సా - ||
ప రి పూ ర్ణ | గో - విం ద || ప్ర - హ్లో ద | వ ర దా - ||

స రి స స ని | దా ద ప ప || ప గ ప ద ప | గ రి సా - ||
భ రి త క - | ల్యా ణ గు ణ || ప్ర - హ్లో - ద | వ ర దా - || ॥ఆనం

అవతారిక :

ఈకీర్తనమునందు అన్నమయ్యవారు భగవంతుడగు శ్రీవేంకటేశ్వరుని కీర్తించుచూ "నీవు కమలాపతివి. కమలనాభుడవు. కమలదళముల వంటి కన్నులు కలవాడవు. కమలజునికి తండ్రివి.అనియు, జలనిధిని బంధించినవాడవు, జలధి నయనుడవు, జలధికన్యకా రమణుడవు, జలనిధి గంభీరుడవు అనియు, ఘన నీల వర్ణుడవు, ఘనమగు దివ్వరూపము కలవాడవు, ఘన గంభీరుడవునై యొప్పుచున్నావు ఓశ్రీవేంకటేశ్వరుడా ! నీవు అనేకములగు అవతారముల నెత్తిన వాడవు–నీకు యివే నా నమస్సులు." అని చెప్పుకొనుచున్నాగు.

ఇందు గల మూడు చరణములయందును ఒక్కొక్క అందమగు పదమును గైకొని చిత్రవిచిత్రములుగా శ్రీనివాసునకు అన్వయించు నట్లు అయ్యవారు మాటలను అల్లుకొన్నారు. ఇది యొక సౌందర్యపూర్ణమగు కవితారీతి.

రాగం – చతురశ్రఏక

గరుడ గమన గరుడధ్వజ
నరహరి నమోనమో నమో ॥పల్లవి॥

కమలాపతి కమలనాభా
కమలజ జన్మకారణిక
కమలనయన కమలాప్తకుల
నమోనమో హరి నమో నమో ॥గరుడ॥

జలధి బంధన జలధిశయన
జలనిధి మధ్య జంతుకల
జలధిజామాత జలధిగంభీర
హాలధర నమో హరి నమో ! ॥గరుడ॥

ఘనదివ్యరూప ఘనమహిమాంక
ఘనఘనా ఘనకాయ వర్ణ
అనఘ శ్రీవెంకటాధిపతేహం
నమో నమోహరి నమో నమో ! ॥గరుడ॥

ప. స రి గ గ | ప ప ప ప || ద ప గ రి | స రి గ ప ||
గ రు డ గ | మ న గ రు || డ - ధ్వ జ | న ర హా రి ||

గ రీ రి | సా - - || పా ద ప | ద ప గ రి || గ ప గ రి | - రి సా ||
న మో న | మో - - || శ్రీ - - | - - - - || హా రి న మో | - న మో ||

॥గరుడ॥

చ. స రి గా | ప ప ప ప || ప ప ద ద | పా పా ||
క మ లా | - - ప తి || క మ ల నా | - భా ||

గ ప ప ద | ధా ని ద || ద ప ప గ | గ రి సా ||
క మ ల - | జ - న్మ || కా - - - | ర ణీ కా ||

గ ప ప ప | ద ద ద సం || సం రీం రీం గం | రీం రీం రీం సం ||
క మ ల న | యన క మ || లా - - - | - ప్త కు ల ||

రీం సా రీం | సా ద ప || ద పా ద | పా గ రి || రి సా రి | సా - - ||
న మో న | మో హా రి || న మో న | మో హా రి || న మో న | మో - - ||

॥గరుడ॥

అవతారిక :

ఈకీర్తనమునందు పరమాత్ముడగు శ్రీవేంకటేశ్వరుని మహిమలను కొనియాడుచు "విష్ణువని, శివుడని, ఆది భైరవుడని, శక్తిస్వరూపివని, అయామతముల వారు తమ బుద్ధికితోచిన విధముగా పిలుచుకొని పూజించుకొందురు. వేదాంతుల మనోవీధియందు నీవు పరబ్రహ్మస్వరూపుడవు. అల్పబుద్దులు నినుకొలిచి, వారికి ప్రాప్తించినంతయే పొందుదురు. ఘనులగువారు నిన్ను ఘనముగాదలచి, ఘనమగు ఫలమునే పొందుదురు. ఇదియెట్లున్నదనగా భాగీరథీతీరమున తీసిన నీరునంతటినీ యందును, ఆగంగయేవూటగా వూరినయట్లున్నదనుమా !" అని సర్వమత సామరస్యమును తెలియజేయుచు, ఏ పేరుతో పిలిచినను బ్రహ్మపదార్థమొక్కటేయని అయ్యనారు చెప్పుచున్నారు.

ఈకీర్తనము బౌళిరాగమునందు చెప్పియున్నారు. ఇది ఆదితాళమునకు వొదిగించుకున్నను, మాటలను వచనగానమునకు అనువగు విధముగా కూర్చియున్నారో యేమో ననిపించుచున్నది!

బౌళి – ఆది

ఎంతమాత్రమున నెవ్వరు దలచిన అంతమాత్రమేనీవు
అంతరాంతరములెంచిచూడ బిండంతేనిప్పటియన్నట్లు ! ॥పల్లవి॥

కొలుతురు మిమువైష్ణవులు కూరిమితో విష్ణుడని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మంబనుచు
తలతురు మిము శైవులు తగినభక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులు ఆదిభైరవుడనుచు ! ॥ఎంత॥

సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీ వనుచు
దరిశనములు మిము నానావిధులను తలపుల కొలదుల భజింతురు
సిరులమిమ్మునే యల్పబుద్ధి దలచిన వారికి నల్పంబవుదువు
గరిమల మిమునే ఘనమని తలచిన ఘనబుద్ధులకు ఘనుడవు ! ॥ఎంత॥

నీవలన గొరతేలేదు మరి నీరుకొలది తామెరవు
ఆవల భాగీరథిదరి జావుల ఆజలమేవూరినయట్లు
శ్రీవేంకటపతి నీవైతే మము జేకొని వున్నదైవమని
యీవలనే నీశరణని యెదను యిదియే పరతత్వమునాకు ! ॥ఎంత॥

ప. గా గ పా ప ద ప | గా ప ప | దా ప ప ||
ఎం త మా త్ర ము న | ఎ వ్వ రు | దల చి న ||

గా ప ప ద ప గ రి | స రి స రి | గా - రి ||
అం త మా - త్ర మే - | నీ - - - | వు - - ||

సా రి సా ధ ఫ ధ | సా రి గ | - రి స రి ||
అం త రాం త ర ము | లెం చి చూ | - డ బిం - ||

గా ప గ పా గ రి | గ ప గ రి | సా - - ||
డం తే - ని ప్ప టి | య న్న - - | ట్లు - - || ॥ఎంత॥

చ. రి రి రి రీ రి రీ | స రి గ ప | గ రి రీ ||
కో లు తు రు మి మ్ము | వై - ష్ణ వు | లు - - ||

స రి గ ప దా - - | పా ద గ | పా - - ||
కూ - రి మి తో - - | వి ష్ణు డ | ని - - ||

ద ద ద ద దా - - | ప ద ప గ | పా ద ద ||
ప లు కు దు రు - - | మి ము వే - | దాం తు లు ||

ప దా సా రి గ రి | సా - - | - - - - ||
ప ర బ్ర హ్మ మ ను | చు - - | - - - - ||

స రీ స రీ స రి స | రీ గా | రీ స రీ ||
త ల తు రు వై - వు | లు మి | మ్ము త గి ||

గ ప గ రీ రీ స స రీ | స ద సా | - - - - ||
న భ - క్తు ల ను శి వు | డ ను చు | - - - - ||

ప ద స రీ గ రీ స ద | ప ద ప గ | ప ప దా ||
అ ల రి పొ గ డు దు రు | కా - పా - | లి కు లు ||

గ ప ప ప ద ప గ రి | స రి సా | - - - - ||
ఆ - ది వై - ర వుం - | డ ను చు | - - - - ||

అవతారిక :

ప్రతి పదమునందలి నాయిక విరహార్త. ఈమెను చూచి 'ఓ చెలీ మేఘశ్యాముని యందు లగ్నమయి యున్న నీ మనసు తెలియుచునేయున్నది. చెంపను చెయ్యిబెట్టుకొని నీవు విచారించెడి వేడుకయు నాకు తెలిసినది. నీ వక్షమునందుగల చంద్రరేఖలు తెలియుచునే యున్నవి. శ్రీ వేంకటేశ్వరుని కృపాకటాక్షమును పొందినదానవుగదా'' అని అలమేలు మంగాదేవిని చెలి మేలమాడుచున్నది.

రాగ లక్షణము :

నాదనామ క్రియ రాగము ప్రాచీనము.

ఆరోహణ : స రి గ మ ప దా

అవరోహణ : ద ప మ గ రి స నీ ।

ఆరోహణావరోహణములు లిట్లుండినను మధ్యస్థాయి యందలి నిషాదము కొంచెముగా సోకెడి సంగతులు గలిగియున్నది. 'ప ని దా పా' అను ప్రయోగమున కొంచెముగా కైశికి నిషాదము కూడ చేర్చుకొనుట వైణికుల సంప్రదాయము గనుక దీనిని భాషాంగమనియే చెప్పుకొనవలెను. ఇది యిప్పటి మాయా మాళవగౌళ మేళజన్యము. వెంకటముఖి సంప్రదాయమున యీ రాగమును సంపూర్ణ సంపూర్ణముగా పేర్కొని మాయా మాళవగౌళ మేళమునకును, దీనికిని అంతగా భేదము లేదేమో ననిపించునట్లుగా చెప్పియున్నారు.

నాదనామక్రియ – ఆది

సకలం హేసఖి జానామి తత ।
ప్రకట విలాసం పరమం దధసే ॥ ॥పల్లవి॥

అలిక మృగమద మయమపి కలనో ।
జ్వలతాం హేసఖి జానామి ।
లలితం తవ పల్లవిత మనసి ని ।
శ్చలతర మేఘశ్యామం దధసే ॥ ॥సకలం॥

చారుకపోల స్థల కరాంచితవి ।
చారం హేసఖ జానామి ।
నారాయణ మహినాయక శయనం ।
శ్రీరమణం తవ చిత్తే దధసే ॥ ॥సకలం॥

ఘన కుచ శైలాగ్రస్థిత విధుమణి ।
జననం హేసఖ జానామి ।
కనదురసా వేంకటగిరిపతే ।
విన్నుత భోగ సుఖవిభవం దధసే ॥ ॥సకలం॥

కృం : 3–22

ప. స రి ప మ గా రి రి । స ని స రి । సా స ని ॥
స క లం - హే స ఖ । జా - నా - । మి త త ॥

స రి మ మ మా మా । గ మ ప ద । ప మ పా ॥
ప్ర క ట వి లా సం । ప ర మం - । ద ధ సే ॥ ॥సకలం॥

చ. ద ద ద ద దా దా । ప ద ని ని । ద ద ప ప ॥
ఘ న కు చ శై లా । గ్ర - స్థి త । వి ధు మ ణి ॥

మ మ మా మా గ మ । ప ద ప మ । పా - - ॥
జ న నం హే స ఖ । జా - నా - । మి - - ॥

గ గ గ గ గా మా । ప ద ప మ । ప ప ప మ ॥
ఘ న త ర యా వే । క ట గి రి । ప తి యే - ॥

గ గ మ మ ద ద ప మ । గ మ ప మ । గ రి సా ॥
వి ను త భో - గ సు ఖ । వి భ వం - । ద ధ సే ॥ ॥సకలం॥

అవతారిక :

ఇందలినాయిక స్వీయ. ఉత్తమనాయికయగు అలమేలుమంగయే ఈమె. గనుకనే నాయకుడగు శ్రీవేంకటేశ్వరునితో "నీమోహమెల్లనా మొక్కులలో కానవచ్చుటలేదా ? ఇంకను అద్దమువంటి నామనసునేల శోధించేవు ! మొగమిచ్చకపుపనులుచేసి నిన్ను భ్రమియింప వలెనా ? అట్టి టక్కరితనములు నాకు తెలియవు. నేను నీకు సమర్పించిన కానుకలే యీనిజమును చెప్పుచుండుటలేదా ! ఇంకను నాగుణమును ఏమివిమర్శించుకొనుచున్నావు ? నీదాసనగు నన్నిట్లు రవ్వసేయదగునా ? మచ్చరములకు నేరనిదానను. మన్నింపవయ్యా ! నాగుణములు మన కూటముల యందే నివెలిగితివిగదా ! నేను నిలమేల్మంగను నన్ను పాలించుకోవయ్యా!" అని స్వామి వారికి పొలయలుకలు తీర్చి తనను ప్రసన్నునిగా అమ్మవారు చేసుకొనుచున్నారు.

నాదనామక్రియ – రూపకం

కల్లగాదు యిది నీవు గన్నపనే
చెల్లునీకే యన్నియును చిత్తగించరాదా ! ॥పల్లవి॥

మొక్కిన నామొక్కులోనే మోహమెల్లా గానరాదా
చొక్కపు నామనసేమి సోదించేవు
యిక్కడనే భ్రమయించ యిదిగొంత వలెనా
తక్కరితనము నేర దయ జూడు మికను ! ॥కల్ల॥

యిచ్చిన కానుకలోనే యితవెల్లాదెలియదా
తచ్చి మాగుణములేమి తలపోసేవు
రచ్చబెట్టి నీవింత రవ్వసేయవలెనా
మచ్చరమెఱుగ నన్ను మన్నించుమికను ! ॥కల్ల॥

కూడిన నాకూటమిలో గుణమెల్ల గానరాదా
తోడనే మమ్మెంత నీవు తొరలించేవు
వేడుక మించితివి శ్రీవేంకటేశ నన్ననిట్లె
జూడ నలమేల్మంగను చనవులిమ్మికను ! ॥కల్ల॥

ప. - ప ప ప ప మ గ మా ।। ద ప ద మా ప ప ।।
- క ల్ల గా - - - దు ।। యి - - నీ - వు ।।

గ మ ప ద ప మ గ మ ప మ గ రి ।। స రి స రి గ రి గా ।।
క - - - న్న - - - ప - - - ।। నే - - - - - - ।।

- గ మ ప ద ని ద ।। ప మ ప గ మా ।।
- చె ల్లు ని - - కో ।। య - న్ని యు ను ।।

- గ రి గా మా ద ద పా ।। ప ప మా గ మ గ రి సా ।।
- చి - త్త గిం - - చ ।। రా - - - - - - దా ।। ॥క ల్ల॥

చ. - ప ప ద ప ప ప మా ।। గ మ ప ద పా గ మ ప ద ప మ ।।
- మ్రొ క్కి - న నా - - ।। మ్రొ - క్కు - - లో - నే - - - ।।

గ మ ప ద ని ని దా పా ।। ద ప ప మ గా ప మ గ రి సా ।।
మో - హా - మే - - ల్ల ।। గా - - - న రా - - - దా ।।

- స రి స రి ప నీ ।। స రి స రి గ రి గా ।।
- చూ క్కు పు నా - - ।। మ - న - నే - మి ।।

గ మ ప ద ప మ గ మ ప మ గ రి ।। సా - - - - ।।
సో - - - దిం - చే - - - - - ।। వు - - - - ।।

- స ప ప ప ప మ గ ।। గ మ ద ప ద ప ద ప దా ।।
- ఇ క్కు డ నే - - - ।। భ్ర - మ - - - యిం - చ ।।

- మ మ మా ప మ గ రి ।। స రి స రి గ రి గా ।।
- ఇ ది కొం త - - - ।। వ - లె - నా - - ।।

- గ మ ప ద ని ని దా ।। ప మ ప ద ప మ గ మ ।।

- త క్కి రి - - - - ।। త న ము - - - నే ర ।।

గ మ ద ద ప మ ప ప మ గ ।। మ మ గ రి స రి స రి గా ।।

ద య జూ - - - డు - - - ।। మి - - - - - క - ను ।।

ప ప ప ప మ గ మా ।। ద ప ద మా ప ప ।।

క ల్లి గా - - - దు ।। ఇ - ది నీ - వు ।।

T. T. D. GIFT BOOK

అవతారిక :

"బ్రిగన్నాటకసూత్రధారి నిర్మించిన యీ ప్రపంచమునందు అసహ్యించుకొన దగిన వేవియులేవట ! మాయామోహితమైన మనసునకు వేరెట్లుతోచును? కాంతలపొందులు, పుట్టుట గిట్టుటలు, తినుట త్రాగుటలు, చూచుటలు మొదలగునవి వారివారికి ఏర్పరుపబడి మనసునకు ఇష్టములైనచో అన్నిటియందును ఇంపేతోచును. పనులు, చేతలు, జాతులు, నీతులు, సొగసులు ఎవరివివారికి ఇంపుగాకుండునా ! ఇదియంతయు నీకల్పితమేకదా !" అని శ్రీవేంకటేశ్వరునికి అయ్యవారు విన్నవించుకొనుచున్నారు.

రాగ లక్షణము :

గుజ్జరి ప్రాచీనరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుకప్రకారము 15 వ మేళ మగు మాయామాళవగౌళ జన్యముగా చెప్పుకొనవలెను. కాని యీరాగస్వరూపమును గమనించి నచో మాళవగౌళకు పూర్వమే ఇది అత్యంతప్రధానరాగములలో నొకటిగా నున్నట్లు తోచు చున్నది. సంపూర్ణ సంపూర్ణములుగా నుండినను కొన్నివక్రసంచార ప్రయోగముల కారణ ముగా రాగములు వేరు వేరు పేర్లతో గుర్తింప బడుచున్నట్లు ప్రాచీనుల గ్రంథములవలన విశద మగుచున్నది.

ఆరోహణ : స రి గ మ ప ద ని స, అవరోహణ : స ద ని ప మ గ రి స అని ఒక రును అవరోహణము స ని స ద ని ప ద మ ప గ రి స అనియొకరును, ఇందుగల గీతకీర్తనాదు లను గమనించి ఆరోహణావరోహణములు తెలుసుకొనవలెనని వేరొకరు చెప్పియుండుటచే ఈ రాగమును అధ్యయనము చేయుట కొంత కష్టతరమగుచున్నది. ఐనను, మనకు దగ్గరివారగు త్యాగరాజస్వామివారి కీర్తనలు గమనించినచో రాగస్వరూపము కొంత విశదమగును.

గుజ్జరి – రూపకం

హేయమేమిలేదు జగమంతా రుచికరమే
మాయావికారమిది మలసెట్టురోసును ! ॥పల్లవి॥

కాయధారణములింపు కాంతల భోగములింపు
ఆయత్తమై వారి వారి యావారాలింపు
సోయగపు గన్నులను చూచేటి వేడుకలింపు
ఛాయ మనసొడబడి సమ్మతించితేను ! ॥హేయ॥

పలుకులెల్లానింపు భావములెల్లా నింపు
చెలరేగి తమ తమ చేతలింపు
జలమల సంగతుల సహజములవి యింపు
వొలిసి తమ మనసు వొడబడితేను ! ॥హేయ॥

తగిన జన్మములింపు తమచక్కదనాలింపు
జగతివారికి వారి జాతులింపు
నిగిడి శ్రీవేంకటేశ నీమహిమలేయవి
ఒగరులేక మనసొడబడివుంచేను ! ॥హేయ॥

అ : 11 (1)–178

ప గా మ పా మ । గ మ గ రీ - ।। స రి సా నీ । స రి గ రి గా ।।
హే య మే మి । లే - - దు - ।। జ గ మం తా । రు చి క ర మే ।।

మా పా - ప । పా ద ప మా ।। మ మ పా దా । పా ను గా - ।।
మా యా - వి । కా ర మి దీ ।। మ న సె ట్టు । రో సు నో - ।। ॥హేయ॥

చ. పా ద ద స ని । స స సా సా ।। స రీ ని స ద ని । ప ద మా పా ।।
కా య ధా - ర । ణ ము లిం పు ।। కాం - త ల భో - । గ ము లిం పు ।।

మా ప ద స ని । సా రీ సా ని ।। సా రీ రీ స ని । ని స సా - - ।।
ఆ య త మై - । వా రి వా రి ।। యా హా - ర ము । లిం - పు - - ।।

సా రీ గ మా । గా రీ రీ సా ।। సా రీ స స ని । ద ని ప ద మ ప ।।
సో య గ పు । క న్ను ల ను ।। చూ చే టి వే - । డు క లిం - పు - ।।

సా ని స దా । ని పా ద పా ।। మ గ మ పా ప । గా రి సా - ।।
ఛా య మ న । సొ డ బ డి ।। స - మ్మ్మ తిం చి । తే - ను - ।। ॥హేయ॥

చేసె నొక రాగంబు చెలియెదుట గన్నులనె
మూసె నొక రాగంబు ముదిత మతినె
పూసె నొక రాగంబు పొలితి పులకలమేన
వ్రాసె నొక రాగంబు వనిత నిను బాసి ! ॥మెచ్చె॥

పట్టె నొక రాగంబు ప్రాణములపై నలిగి
తిట్టె నొక రాగంబు తిరిగి తిరిగి
పుట్టె నొక రాగంబు పొలతి డెందమునకును
మెట్టె నొక రాగంబు మెరయుచునె కదలి ! ॥మెచ్చె॥

కురిసె నొక రాగంబు కొప్పు పువ్వులనె సతి
మురిసె నొక రాగంబు ముంచిమేన
తిరువేంకటేశ్వరుడ తెలుసు కోనిన బొంది
పొరసె నొక రాగంబు పొతి కుచములనె ! ॥మెచ్చె॥

కృం : 12-862

- ప ద ప మ | గా రి స స || - ప ద సా స రి ప మ | గా రి సా ||
- మె చ్చె నొ క | రా గం - బు || - మీ - ద మీ - - - | ద క డు ||

- రి మ ప ప | ద ప ప మ ద ప ద || ప ద స ని ద ప ప |
- ఇ చ్చె నొ క | రా - - - గం - బు || యి - - - తు ల కు |

ద ద ప మ గ రి గ రి స ||
నె - - - ల్ల - - - - ||

॥మెచ్చె॥

- ప ద ప మ | ద ద ప మ గ రి గ రి సా || - స రి మ మ మ |
- చే సె నొ క | రా - - - గం - - - బు || - చె లి యె దు ట |

పా ద ప ప మ ద ప ద ||

- ప మ ప ద స | సా రి స ని ప దా ద || స రి మ ప ద | సా - - - ||
- మూ - సె నొ క | రా - - - - గం బు || ము ది త మ తి | నే - - - ||

- ప ద స స స | స రి గా రి స రి || - స రి ప మ గ గ రీ |
- పూ - సె నొ క | రా - - గం - బు || - పొ ల తి - పు - ల |

స రి గా గ రి రీ సా ||
క - ల మే - - న ||

- ప ద స స | సా రి స ని ప ద ప మ || - రి మ ప ద ప | మ గ రి సా ||
- వ్రా సె నొ క | రా - - - - గం - బు || - వ ని త ని ను | బా - - సి ||

॥మెచ్చె॥

అవతారిక :

ఈపదమునందలి నాయిక స్వీయ, ప్రౌఢ, ధీర, ప్రేమగర్విత. ఈమెకు కోపము వచ్చినను నాయకుడగు శ్రీవేంకటేశ్వరుడు శాంత మూర్తియై, ఆమెను, నవ్వును ముందలించి, బుజ్జగించి యేలుకొనవలెనట ! ఈమె "ఏమయ్యా ! వీరములాడే వారికి విరుదులుండవచ్చునా ? తెగువ గలవారికి తిమ్మిరితనములు రేగవచ్చు, వాసులు వట్టువారికి వట్టిబోలి మించినను మించవచ్చును. నేరుపుగలవాడవు, తగవరివైనవాడవు. పూనెవట్టి నీకు బుద్ధి చెప్పవలదా ?" అని తప్పంతయు ఆతనిదే ఐనట్లు గద్దించి దండించు చున్నది,

సావేరి – రూపకం

నేనెంత కోపినైన నీకేల చలము
పూనిపట్టి నాకు నీవు బుద్ధి చెప్పరాదా ! ॥పల్లవి॥

వీరము లాడేవారికి విరుదులే యొక్కగాక
వోరుపు గలవారికి వొరటున్నదా
నేరుపు గలవాడవు నేనేమనిన నీవు
ఆరితేరి చుట్టమవై అండనే వుండరాదా ! ॥నేనెంత॥

తెగువ గలవారికి దిమ్మిల్లెపై రేగుగాక
మొగమోడే వారికి మోసమున్నదా
తగవరివట నీవు తత్తరించి నే మీరితే
నగుతా నన్ను బోదించి నమ్మించరాదా ! ॥నేనెంత॥

వాసులు వట్టేవారికి వట్టి జోలి మించుగాక
నేసవెట్టిన వారికి సిగ్గులున్నవా
ఆసతో శ్రీవేంకటేశ ఆయములు నే నంటితే
యీసులేక కూడితివి యిక మెచ్చరాదా ! ॥నేనెంత॥

శ్లం : 26–591

పా స ని దా పా || ప మ ప ద ధ ప ప మ ||
నే నెం - - త || కో - - పి నై - న - ||

పా ప మ గా రి || స రి ప మ మ ద సా దా ||
ని కే - - ల || చ - ల - ము - - - ||

స రి గ రి స ని దా ప || మ ప ద రి స ని ద ద ప మ గ రి ||
నే - - - నెం - - త || కో - - పి - నై - - - న - ||

స రి పా - మ గ రి || స రి ప మ మ ద పా దా ||
ని - కే - - ల - || చ - ల - ము - - - ||

పా ప మ గా రి స || స ని పా ధ సా రి ||
పూ - ని ప ట్టి - || బు - - ద్ధి చె ప్ప ||

మ ప దా ద ప ప మ పా || - ప మ గ రి స రి మ ప దా ||
రా - - - - - - - || - దా - - - - - - - - || ॥నే నెం॥

- ప ప ప మ గ గ రీ || స రి ప మ గా రి స ||
- బీ ర ము - లా - - || డే - - - వా రి కి ||

స ని పా ధ సా రి || మ ప దా ప మ గ గ రీ స ||
బి - రు దు లే - || యె - - క్కు - గా - - క ||

స రి మ మ మ మ || పా - మ ద ప ద ద ||
- వో - రు పు గ ల || వా - - - - రి కి ||

మ ష ద ఖీ స ని ద ఖీ పా ప మ || పా - - - - ||
వొ - ర - టు - - - - న్న - || దా - - - - ||

ప ద స స స స || స రి గా రి స రీ ||
నే - రు పు గ ల || వా - - డ - వు ||

రి ప మ గా రి రి || స రి ప మ గ గ రి స ||
- - - నే మ - || ని - న - నీ - వు - ||

ప ద స రి గ రి స || సా రి గ రి స స ని దా ||
ఆ - రి - తే - రి || చు - - ట్ట - ము - వై ||

ప ద గ గ రీ స || సా స రి మ ప దా || సా స ని దా పా ||
అం డ నే - వుం డ || దా దా - - - - || నే నెం - - త ||

అవతారిక :

ఈపదము నందు నాయికానాయకుల పొలయలుకలు గమనించి చెలులు చతురుడగు స్వామివారిని ఉద్దేశించి 'ఏమయ్యా పంతము లాడుకోరా ! తమలోతాము బలిమిచేసుకోరా ! గబ్బితనములు చూపుకొనరా ? గర్వములు చేసికొనరా ? కన్నులనదలించుకొనరా ? కొగిళుల నలముకొనరా ? యౌవనవంతులైన యువిదలకు మనసులు వింతలై యుండవా ? మీదొంతరవలపులు మీతోనే యున్నవిగదా ! నిండుజవ్వనియగు మాస్వామినికి తమకము లుండవా? నిబ్బరపుటాళ లుండవా? సన్నపు మోవితీపుల చవులుండవా! మాయింతి వింతలేని మనసుగలది సుమా ! శ్రీవేంకటేశ్వరుడా ! ఆమె చేతలను మన్నించుకొనవయ్యా ! అలవోకగా నాడిన సుద్దులకే యింత రాద్ధాంతములా" అని ముగ్ధయగు అమ్మవారిని గురించి నాయకుడగు శ్రీవేంకటరమణునికి నచ్చచెప్పుచున్నారు,

రాగ లక్షణము :

గౌళ ఘనరాగ పూర్వపంచకమునందు రెండవది. ఇది ప్రాచీన రాగములలో నొకటి ఇందలి స్వరసముదాయము శృంగార పదములకు ఒదుగునట్లు నప్పించుట అతికష్టము. మధ్యమకాల, దురితకాలములలో తప్ప ఈరాగమును ఇప్పుడు మనము వినుచుండుటలేదు. అభినయ ప్రధానములగు పదములు ఇందు విలంబకాలములో పాడినచో ఎట్లుండునో? ఇట్టి రసస్పష్టిచేసిన తాళ్ళపాకవారికి జేజేలు !

స రి గ మ రి మ ప ని స !

స ని ప మ రి గ మ రి స ! అనునవి ఆరోహణావరోహణములు. ఇది యిప్పటి వాడుకప్రకారము 15 వ మేళకర్త మాయామాళవగౌళ జన్యము.

గౌళ – రూపకం

వద్దు వద్దు ఓలోన వట్టివాదులు
సుద్దుల మాటలకే సూడువట్టేరా ! ॥పల్లవి॥

పంతములాడితేనేమి బలిమిచేసితేనేమి
వింతలేని మనసుల వెలదులకు
దొంతర వలపులెల్ల తోడుతనే వెంటరాగా
యింతమాత్రపు వలపులివి చెల్ల వా ! ॥వద్దు॥

గర్భితనమైన నేమి గర్వము చూపిననేమి
వుబ్బేటి జవ్వనముల వువిదలకు
నిబ్బరపు టాసలెల్లి నిండుకొని వుండగాను
అబ్బురపు దమకములవి మానీనా ! ॥నద్దు॥

కన్నుల కొక్కిన నేమి కౌగిలించుకొన్న నేమి
నిన్నుగూడి వుండినట్టి నెలతలకు
మన్నించు (శ్రీ) వేంకటేశ మరి నీ యానవుండగా
సన్నపు మోవితీపుల చవులెక్కవా ॥వద్దు॥

కృం . 14–54

- స స ని పా ప మ ॥ ప మ గ మ రి సా ॥
- వ ద్దు - వ ద్దు - ॥ మీ - - - లో న ॥

- స ని ధా ని స ॥ ప మ గ మ రి స రి మ పా ॥
- వ - ట్టి వా డు ॥ లు - - - - - - - ॥

- రి మ ప నీ ॥ స స ని స రి స రీ ॥
- సుద్దు ల మా ॥ ట ల కే - - - - ॥

ప మ గ మ రి గ రి స రి ప మా ॥ ప మ గ మ రి స ని స రి మ పా ॥
సూ - - - డు - వ - - - - ॥ ట్లే - - - - - రా - - - - ॥నద్దు॥

- రి మ ప నీ ॥ స మ ప మ గ మ రి ॥ - ఫ ని సా రి రి ॥
- వం తము లా ॥ డి తే నే - - - మి ॥ - బ లి మి చే సి ॥

ప మ గ మ రి సా ॥
తే - - - నే మి ॥

- స రి సా స ।। స ని ఫా ని స రి స రి ।। మ రి మా ప ని స ప మ గ మ ।।
- వింత లేని ।। మ - న సు - - - ల ।। వె - ల దు ల - టి - - - ।।

రి స రి మ పా - - ।।
- - - - - - - ।।

- రి మ పా స ని ।। ప ప ని స రి స రీ ।।
- ద్రొం త ర వ - ।। ల పు - - - - ల్లి ।।

రి గ మా రి రి సా ।। రి స ని ప ని సా స ।।
తో - - డు త నే ।। వెం - - - ట రా గా ।।

- ప ని సా స ।। ని స రి స రి రి రీ ।।
- యిం త మా త్ర ।। పు - - - వ ల పు ।।

ప మ గ మ రి స రి స ని ప మా ।। ప మ గ మ రి స ని స రి మ పా ।।
లి - వి - - - చె - - - ల్లి ।। పా - - - - - - - - - - ।।వద్దు

అవతారిక :

ఈ సంకీర్తన యందు 'వటపత్రశాయివై మహోర్ణవమున పవ్వళించిన వాడవు, భూమిపై ధర్మము నశించెడి సమయములలో నీవు అవతారముల నెత్తి శిష్టులను ఆదరించి, దుష్టులను శిక్షించెడివాడవు. సకల భూతముల యందును నిండియున్నవాడవు. భక్తులకు వరము లిచ్చెడి దాతవు. వేద వేదాంగముల వలన సూచింపబడుచున్నావు. శ్రీవేంకటగిరి యందు స్థిరముగా నెలకొనియున్నవాడవు, నీవు వైకుంఠపతియైన ఆదినారాయణుడవు'' అని అయ్య వారు వేంకటనాథుని వినుతించుచున్నారు

రాగ లక్షణము :

సాళంగనాట ప్రాచీన ఘన రాగములలో నొకటి. ఇందు శృంగారరస ప్రధానములగు పదములు చెప్పిన ఘనత తాళ్ళపాకవారిదే. ఘనరాగములు గంభీరములగు నడకలతో నుండి స్వర సంచారములయందు మహావేగముగా పరుగులిడు నెలయేళ్ళవలె నుండుట సహజము. అట్లే పెద్దలును చెప్పియున్నారు. ఇందు లలితములగు మనో భావములను వ్యక్తపరచుట కొంత కష్ట సాధ్యమగు పనియే. సాళంగనాట 15వ మేళమగు మాయా మాళవగౌళ జన్యము.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ని ప ద ప మ గ రి స ।

సావేరి మొదలగు సన్నిహితములగు రాగములనుండి దీనిని వేరుపరచుకొను గమక వరికాదుల ప్రయోగములు అధ్యయనము చేయవలసియుండుట వలననేమో ఇందు తరువాతి వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడుటలేదు.

సాళంగనాట – ఝంపె

అయమేవ అయమేవ ఆదిపురుషో
జయకరం తమహం శరణం భజామి ! ॥పల్లవి॥

అయమేవ శులుపురా అవనిధరస్తుసో
ప్యయమేవ వటదళాగ్రాదిశయనః
అయమేవ దశవిట్టరవతార రూపై చ్య
నయమార్గ భువిరక్షణంకరోతి ! ॥అయ॥

అయమేవ సతతం శ్రియఃపతిదేవేషు
అయమేవ దుష్టదైత్యాంతకస్తు
అయమేవ సకళ భూతాంతరేష్టుక్రమ్య
ప్రియభక్తపోషణం పిదృత్యనోతు ! ॥అయ॥

అయమేవ శ్రీవెంకటాద్రి విరాజితే
అయమేవ వరదోప్యాచకానా
అయమేవ వేద వేదాంతళ్చ సూచితో
అయమేవ వైకుంఠాధీశ్వరస్తు ! ॥అయ॥

అ : 11 (1)–17

ప. స రి మా మ | ప మ గా స || రి స ని స రి | సా - - - ||
అ య మే వ | అ య మే వ || ఆ - ది పు రు | ష - - - ||

స రి మ ప మ | ప ద సా - || స ని ప ద ప | మ గ రి సా ||
జ య క రం - | త మ హం - || శ ర ణం - భ | జా - మి - || ॥ఆయ॥

చ. మ మ పా ద | పా పా మ || గా గ రి రి | సా రి సా ||
అ య మే వ | శ్రీ వేం క || టా ద్రి - వి | రా జి తే ||

స రి మా మ | రి మ పా మ || ప ద ప స ని | సా - - - ||
అ య మే వ | వ ర దో పి || యా - చ కా - | నాం - - - ||

స రి మా మ | గా రి స ని || స రి మా మ | గా రి సా ||
అ య మే వ | వే ద వే - || దాం - త శ్చ | సూ చి తో ||

స ని స రి స | ద ప దా - || ప మ గా రి | సా సా - ||
అ య మే - వ | వై - కుం - || ఠా - ధీ శ్వ | ర స్తు - || ॥అయ॥

అవతారిక :

ధన్య కీర్తనమున "వేడినవారికి వరములిచ్చెడి ఓ తిరువేంగళ నాథా! నీ నామజపమును చేసిన వారిని భవసాగరమును దాటించ గలవాడవు. ఇట్టి సర్వజ్ఞుడవగు పరమాత్ముడవు నీవు. నిన్ను యేమి వరంబు కోరుకొందు. జీవులకు కలిగిన వన్నియు నీ విచ్చినవే. ఇంకను నిన్నేమి కోరుకొందును." అని అన్నమయ్యవారు జీవుల అల్పత్వమును, పరమాత్ముని అనంతత్వమును గానము చేయుచున్నారు.

సాళంగ నాట – ఆది

ఒసగితి విన్నియు నొకమాటే
వెసనిక జేసే విన్నపమేది ! ॥పల్లవి॥

నారాయణ నీనామము దలచిన
నీరానివరము లిచ్చితివి
చేరినిన్ను నిటు సేవించిననిక
గోరి పడయనిక గోరికలేవి ! ॥ఒసగితి॥

హరి నీకొకమరి యటుశరణంటే
గరిమల నన్నిటు గాచితివి
నిరతముగా నికనిను నుతియింపుచు
ఆరగొరతని నిను నడిగేదేదో ! ॥ఒసగితి॥

శ్రీవేంకటేశ్వర చేయెత్తిమొక్కిన
భావమె నీవై పరగితివి
యీవరుసల నీవింతటిదాతవు
ఆవలనిను గొనియాడెడి దేమి ! ॥ఒసగితి॥

ప. స రి మ మ ప ద ప మ | ద ప స ని | సా - - ||
ఒ స గి తి వి - న్ని యు | నొ క మా - | లే - - ||

స రీ ని స ప ద ప మ | ప ద ప మ | గ స రి స ||
వె స సి క జే - సే - | వి - న్న ప | మే - ది - || ॥ఒసగితి॥

చ. మా ప ద ప మ గ స | రి స ని స | స రి మ మ ||
నా రా - య ణ నీ - | నా - మ ము | త ల చి న ||

మా ప ద ప మ గ రి | మా ప ద | పా - - ||
యీ రా - ని వ ర ము | లి చ్చి తి | వి - - ||

పా ప ప స ని రీ స | స రీ మ గ | రీ స స ని ||
చే రి ని - న్ను ని టు | నే - విం - | చి న ని క ||

స రీ ని స ప ద ప మ | ప ద ప మ | గ స రి స ||
కో - రి ప డ య ని వి | కో - రి క | లే - వి - || ॥ఒసగితి॥

అవతారిక :

ఇందు వేంకటాచలపతిని కొనియాడుచు "ఈతడు నరకాసురుని వధించి పదియారువేల మంది కన్నియలను పెండ్లాడిన నాటి కృష్ణావతారుడే! శిశుపాలునికిచ్చి పెండ్లి చేయుటకు తనకు ఇష్టము లేకున్నను, అన్నయగు రుక్మి బలవంతము చేయుచుండగా ప్రార్థించిన రుక్మిణిని, విందులారగించిన చందము అలవోకగా గొనివచ్చి పెండ్లాడిన ఆ మదన గోపాలుడే యితడు! దేవదానవులు అమృతమునకై క్షీరసాగరమును మథియించు సమయమున వెలికివచ్చిన శ్రీ మహాలక్ష్మిని పెండ్లాడిన వైభవంత నాధుడితడే! ఇతనికి సమస్త శుభములును కలుగుగాక!" అని అయ్యవారు తిరువేంకటనాథునే ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణము :

సౌరాష్ట్రి రాగము ప్రాచీనము. ఇందు రెండు నిషాదములు వచ్చుచుండుటవలన ఇది భాషాంగము. 'ని సా ని' అనునప్పుడు కాకలి నిషాదము 'ద నీ ద పా' అనునప్పుడు కైశికి నిషాదమును పలికించుట సంప్రదాయము. ఇందుగల ధైవతములన్నియు చతుశ్రుతి ధైవతములే గనుక దీనిని వాడుకలో చక్రవాక జన్యమని చెప్పుట ఉచితము. వెంకటమఖి సంప్రదాయమున దీనిని మాయా మాళవగౌళ జన్యముగానే చెప్పియున్నారు.

ఆరోహణ : స రి గ మ ప మ ద ని స

అవరోహణ : స ని ద ని ద ప మ గ రి స ।

ఇది రక్తిరాగము. నిజమునకు సూర్యకాంతము (17) జన్యమా, చక్రవాకము (16) జన్యమా అనునది వివాదాస్పదమగు విషయము. మాయా మాళవగౌళ జన్యమనుటకు అవకాశమే ఇప్పుడు కనబడుచున్నది. ఏలనగా ఇందు చతుశ్రుతి ధైవతము మాత్రమే పలుకుచున్నది. రెండు నిషాదములు సమముగానే వచ్చుచున్నవి. గనుకదీనిని 16, 17 మేళకర్తలలో దేని జన్యమన్నను అనవచ్చును.

సౌరాష్ట్రి – ఆది

శోభనమే శోభనమే
వైభవముల పావనమూర్తికి ! ॥పల్లవి॥

అరుదుగ మును నరకాసురుడు
శిరులతో జీరలు దెచ్చిన సతులా
పరువపు వయసులం బదారువేలను
సొరిది పెండ్లాడిన సుముఖునికి ! ॥శోభ॥

చెందిన వేడుక శిశుపాలుండు
అకటి పెండ్లాడంగ నవగణించి
విందువలెనె తావిచ్చేసి రుక్మిణి
సందడిం బెండ్లాడిన సరసునికి ! ॥శోభ॥

దేవదానవులు ధీరతను
దావతి పడి వార్ధిన్ దరువంగను
శ్రీవనితామణిం జెలంగి పెండ్లాడిన
శ్రీ వేంకటగిరి శ్రీనిధికి ॥శోభ॥

శృం : 8-18

ప. ద ని స రీ సా - ని | ద ని ద ద | పా - మ ||
శో - భ న మే - - | శో - భ న | మే - - ||

గ మ ద ప ద ద ప మ | గ మ గ స | రి రి సా ||
వై - భ వ ము ల పా - | వ న మూ - | - ర్తి కి || ॥శోభ॥

చ. మా మ గా రి స రి | స ని ధ ని | సా - - ||
దే వ దా న వు లు | ధీ - ర త | ను - - ||

స రి గ మ ప మ గ మ | ప మ ద ప | దా దా ||
దా - వ తి ప డి వా - | ర్ధి త రు వం | గ ను ||

స రీ గ మ గా రీ రీ | స ని ద ద | సీ ని రీ స ||
శ్రీ - వ ని తా మ ణి | చె ల గి పెం | ల్లా - డి న ||

సా స ని ద ద ప మ | గ మ మ గ రీ | స రి గ మ ||
శ్రీ వె - ం క ట గి రి | శ్రీ - ని - - | ధి - కి - || ॥శోభ॥

అవతారిక :

స్త్రీ చలిసాయిక ఖండిత. ఈమెనాయకుని దండించి అడుగుటయందు సందేహములేదు. "చిన్నవి పెద్దపి అనునిమయములను నేనేపైన ఆడినచొ నీవు తిట్టితినని అందరికి చెప్పుకొందువా? నీకు సేమతో పూవులచెండిస్తగా నిన్ను నేనొకటి వేసితినని ఆడుకొందువా ! పాదములను ఒత్తుటకు నేను సేవింపగా నిన్ను కొట్టితినని యితరులకు చెప్పుదువా, పోనిమ్ము. ఇప్పటికైనను నన్ను కలిసితివి ఇట్టిచెప్పుకొనుటలే నీకు భక్షములైనచో కానిమ్ము. మంచిదాయ ; దానికేమి, మాట లేమైనా పోట్లవునా" అని ఎగసెక్కముగా దెప్పిపొడుచుచున్నది.

సౌరాష్ట్ర -- తిశ్రఏక

మంచిదాయ చానికేమి మాటలు పోట్లయ్యీనా
పెంచి యెంతసేసినా నీపెద్దరికి మింతేకా ! పల్లవి॥

మెల్ల నే మాటాడితే మించి ఇందరి తోడాను
తెల్లమిగా నాడేవు తిట్టితినంటా
బల్లిదుడ వౌదువయ్యా పని ఇదే కానవచ్చె
కల్లలాడేవా నీవు కలుగగబోటను ! ॥మంచి॥

పూవుల చెండిచ్చితేను పూచి ఇందరితోడాను
వేవేలుగా చెప్పేవు వేసితినంటా
దేవరవుగావా నీవు తెలిసె నిన్నియు మాకు
నీవల్ల నేరమున్నదా నిజముగా బోలును ! ॥మంచి॥

పాదాలు సేవసేసితే పైపై నిందరితోడాను
గోదాన జెప్పేవు బెట్టి గుద్దితినంటా
యీదెస శ్రీవేంకటేశ యెనసితి వికమీర
సాదవుగావా ఇవే చవులు గాబోలును ! ॥మంచి॥

కృం : 27–73

ప. సా రిం సా ని | దా ని దా ప | గ మ ద ప ప మ | గ స రి సా - ||
మం చి దా య | దా ని కే మి | మా - ట లు పో - | ట్ల య్యా - నా - ||

ధ ని స రి స రి | మ గ మ ద ద ప | మ గ మ మ ద ప | ద ద ని సా రిం
వ్రేం - చి యెం - త | చే - సి నా - నీ | పె - ద్ద రి - క | మిం తే - గా ఉ
||మం

చ. పా ప ప ప మ | గ మ ద ప ప మ మ గ రీ |
మె ల్ల న నే - | మా - టా - డి - తే - - |

సా రి స ని ధ ధ | ని స రి సా - రీ - ||
మిం చి ఇం - ద రి | తో - - డ - ను - ||

గా మ మ ప మ | గ మ గ రి స రి |
తె ల్లి మి గా - | వా - - డే - వు |

గ మ ద ప ద ని స రిం స ని | ద ని దా పా - ||
తి - ట్టి తి నం - - - - - | - - - టా - ||

స ని దా ద ని స రీ | గ మ గ రిం స రిం |
బ - - ల్లి - దు డ | వౌ - దు వ - య్య |

స ని సా రిం గ రిం స సా | స ని ద ద ని ద పా ప ||
ప ని యిం - - చే - - | కా - - న - - వ చ్చె ||

మా మ గ మ ద ప | ప దా ద ప ప ||
క ల్ల లా - డే - | వా - నీ - వు ||

గ మ ప ద ని ద ప మ గ మ గ రి | గ మ పా ప మ దా ని ||

అవతారిక :

ఇందు మన్మథుని లీలలను, చతురతలను చెప్పుచు ఆతని కుసుమశర పరిధులలోనికి పచ్చినవారి చేష్టలను అతిమధురముగా వర్ణించుచు మన్మథావిష్టలగు యువతుల ముద్దుమాటలు, వయ్యారపు నడతలు, భావగర్భితమగు చిరునవ్వులు, యివన్నియు శ్రీవేంకటేశ్వరునకు వేడుకలని తరుణుల చేష్టవై భవములను అయ్యవారు వర్ణించుచున్నారు.

సౌరాష్ట్ర – త్రిపుట

ఎట్టు గడియించె నమ్మ యీవలపు
పుట్టించి నటువంటి పూటకాపుమరుండు ! ॥పల్లవి॥

తడబాటు నాలికకు తలకు మానంబునకు
నొడబాటు మఱపులకు నుదుటు దఱపులకు
కడువేడుకలు కోరికలకు భయ మాసలకు
జెడిదంపు గోపంబు బిత్తరి చూపులకు ! ॥ఎట్టు॥

అతి ముదము చింతకును అలపు గర్వంబునకు
మితిలేని తాపంబు మెత్తని తనువునకు
రతి గమ్మ చెమటలకు రచన విరహంబునకు
ధృతి లేమి మనసునకు గతి గమనమునకు ! ॥ఎట్టు॥

కురులు నెన్నుదుటికిని గుఱుతు లధరంబునకు
మురిపెంపు జిఱునగవు ముద్దుమోమునకు
దిరమైన వేడుకలు తిరువేంకటేశునకు
భరిణాపు మాటలివి పడతు లిందఱికి ! ॥ఎట్టు॥

ప. - - స | చా ద ప || ప మ గ మా - | మ గ రీ సా ||
- - ఎ | ట్టు గ || డి - - - - | యిం - - చె ||

స ని ధా | ని స రి స రీ || - - గ మ | పా - మ మ గ రీ ||
న - - | - - - - మ్మా || - - యీ - | - - - వ - ల ||

సా ద ద | సా సా || ని స రీ స రీ | రీ స సా సా ||
పు పు - | ట్టిం చి || న - టు - - | మ - - టి ||

- - ద ని | సా స ని దా || ని ద పా - మ | మ గ ప మ మ గ రీ ||
- - పూ ట | కా పు - - || మ - రుం - - | డు - - - - - - || ||

చ. - - ప ప | ద ని ద ప పా - మ || గ మ పా - మ || మ గ రీ సా ||
- - కు రు | లు - - - నె - - || న్ను - దు - - || టి - కి ని ||

- - స రి | సా - ని ధ ఫ || ధా - ధ స ని | స రి రి స ||
- - గు ఱు | తు - ల ధ || ర ం - - - - | బు - న కు ||

- - స రి | గా మా || - - ప | పా ద ప ప మ ద ప ||
- - ము రి | వెం పు || - - చి | రు - - - - న గ ||

చా ద ని | సా రీ స ని స స ని దా || ద ద నీ ద | పా - - ||
పు ము - | ద్దు - - - - మో - - || మున - - | కు - - ||

- - గ మ | ద ప దా || ద ని సా - ని | రీ స రీ ||
- - ది ర | మై - న || వే - - - - | డు క లు ||

రీ స రీ | గ మ గ రీ సా ||

సా రి స స ని దా | సా ని సా || - - ద ని | సా స ని దా ||
చే - - - - - | ఱు న - కు || - - బ రి | ణా పు - - ||

ని స రి స రీ | రి స సా స || - - ద ని | సా స ని దా ||
మా - ట - - | లి - - వి || - - ప డ | తు లిం - - ||

ని ద పా - మ | మ గ ప మ మ గ రి || సా
ద - ఱి - - | కి - - - - - - || -

||ఎట్టు||

అవతారిక :

అక్షర స్వరూపుడును, నాదమయుడును, సర్వాంతర్యామియు నగు వారిని శ్రీవేంకటేశ్వరుని కొనియాడుచు వినువన్నియు నీనామములే, కనినవన్నియు నీరూపములే, సృష్టికిలోపలను వెలుపలను నిండియున్నావని వేదములు ఘోషించు చున్నవని అయ్యవారు వేంకటగిరినాథుని స్తుతించుచున్నారు.

రాగ లక్షణము :

లలితప్రాచీనములగు రాగములలో నొకటి. దీనిని 17వ మేళమగు సూర్యకాంతమునకు జన్యముగా పాడుట వాడుకలోనున్న పద్ధతి. ఒకేవిధమగు ఆరోహణావరోహణములు కలిగియుండుటవలన వసంత రాగమునుకూడ యీ 17వ మేళ జన్యముగానే చెప్పెడివారును కలరు. కాని శుద్ధధైవతముతో స్వతంత్రముగా ఒప్పుచుండెడి వసంత చతుశ్రుతి ధైవతముతో ప్రత్యేకముగా కనబడుచున్న లలితరాగములను వేఱువేరుగా పాడుకొని ఆనందించెడు యవకాశము పోగొట్టుకొనవలసిన యవసరము కానరాదు. ఈ రెండింటికిని ప్రాచీనసంప్రదాయము లుండనే యున్నవి. లలితకు ఆరోహణావరోహణములు స గ మ ద ని స ، స ని ద మ గ రి స ఇప్పుడు వాడుకయందుగల 72 మేళములలో 17వది యగు సూర్యకాంతమునకిది జన్యము. ఇట్లే స గ మ ద ని స ، స ని ద మ గ రి స అను ఆరోహణావరోహణములు గలిగి 15 వ మేళమగు మాయామాళవజన్యముగా వసంతయు నేడు ప్రచారము నందున్నది. అన్నమయ్యవారి రచనలు 17 వమేళమగు సూర్యకాంతజన్యముగా నుండెడి లలితయందేస్వరపరుపబడినవి.

లలిత — ఆది

వారి నీమయమే అంతాను
అరసి నీకు శరణని యొదను ! ॥పల్లవి॥

యెదుట నెవ్వరిక నేమాటాడిన
అది నీ ఘన నామాంకితమే
అదివో సకలశబ్దాఖ్యుడవని నిన్ను
పొదలి చదువులు పొగిడిగాన ! ॥వారి॥

యెవ్వరి బొగడని యొక్కడనుండిన
నివ్వటిల్ల నది నీరూపే
నెవ్వదీర నిదెనిను విశ్వరూపు
డెవ్వల ననిశ్రుతులెంచి గాన ! ॥వారి॥

భావన యిది నీ బ్రహ్మోత్సవమే
శ్రీ వేంకటేశ నాచింత యిదే
ఆవల నిను సర్వాంతర్యామని
దేవ శాస్త్రములు తెలిపీ గాన ॥హరి॥

అ : 11 (1)–123

ప. - గ మా ద మా మ గ సా రి స | స ని ధా ధ సా ని | సా - - ||
- హ రి నీ - నా - - మ మై | అం - - తా - - | ను - - ||

- స మా గ మా ద మ ద ని | స రీ స ని ద ని ద మ | గ మ గ రి సా ||
- అ ర సి నీ - కు ళ ర | ణ - ని - యై - ద - | ను - - - - ||హరి||

చ. - దా - ద దా ద మ మ మ | మ గ సా రి స | మ గ మ మ ||
- భా - వ న యి ది నీ - | బ్ర - - హ్మో - | త్స వ మే శ్రీ ||

మ గ మా ద మ ద ని ద మ | గ మ ద ని | సా - - ||
వేం - క టే - ళ - నా - | చిం - త యి | దే - - ||

- స మా గ రీ స ని సా | ద ని స రీ సా - ని | ద ని ద మ ||
- ఆ - వ ల ని ను స | ర్వాం - - - త - - | ర్యా - మ ని ||

- సా - ని దా ని ద మ | గ మ ద ని స ని ధ మ | గ మ గ రి సా ||
- దే - వ శా స్త్ర ము లు | తె - లి - పి - - - | గా - - - న ||హరి||

అవతారిక :

క్రొందు నూతన దంపతులవలె నొప్పుచున్న శ్రీవేంకటేశ్వరుని, అమ్మవారగు అలమేలు మంగను చూచి, ఆనందించుచున్న చెలిమికత్తెలు "ఓ దేవా ! చూపులతో కానుకలు బెట్టి, నవ్వులను తెరలువేసి, తరితీపుమాటలతో తలంబ్రాలుపోసి గొప్పవైన వలపులతో కొంగుముడులువేసి, కెమ్మోవితో బువ్వపువిందు బెట్టి అలమేలుమంగను ఆదరించితివి. మాచెలియు, నీవును శోభనములను పొందుదురుగాక !" అని పొగడుచున్నారు.

లలిత – ఝంపె

సోభాన బాడేము మేము సుదతులము
యీబుద్దులు మీకు చెల్లు నిద్దరికి నయ్యా ! ॥పల్లవి॥

చూపులనే వుంకువలు సుదతికి బెట్టితివి
పూపనవ్వులు మించే కప్పురవిడేలు
యేపుమీరి నవ్వులనే యెమరుతెర వేసితి
వీ పొద్దే పెండ్లాయను మీకిద్దరికి నయ్యా ॥సోభా॥

తరితీపుమాటలనే తలబాలు వోసితి
గరిమ సరసమనే కంకణాలు
గొరబైనపలవుల కొంగులు ముళ్ళువేసితి–
విరవాయ వేడుకలు ఇద్దరికి నయ్యా ! ॥సోభా॥

పొంచిన కెమ్మోవినే బువ్వపు విందు వెట్టితి
మంచముపై కాగిలే మంచివిచెకె
అంచల శ్రీవేంకటేశ అలమేలుమంగ నీవు
యెంచి కూడితిరి తగు నిద్దరికినయ్యా ! ॥సోభా॥

కృతి : 27–40

ప. స ని దా మ | గ మ గ గ రి || సా రి స ని | ధ ని సా ||
సో - భా న | బా - డే - ను || మే ము సు ద | తు ల ము ||

సా స మ గ | మ మ దా మ || దా ద స ని | స రి సా ||
యీ బు ద్దు బు | మీ కు చె ల్లు || ఇ ద్ద రి కి | న - య్యా || ॥సో భా॥

చ. మ మ గా రి | స రి స స ని || స ధ ని స ని | స రి స స స ||
చూ పు ల నె | వుం - కు వ లు || సు ద తి కి - | వె - ట్టి తి వి ||

స స స మ గ | మా ద ద మ || ద ని సా ని | ద ద మా ||
పూ ప న వ్వు లు | మిం చే ళ - || ప్పు ర పు వి | డే - లు ||

గ మ దా మ | ద ని స స ని || స మ గ రి రి | స ని స సా ||
యే పు మీ ర | న - వ్వు ల నె || యె దు రు తె ర | వే - సి తి ||

స రి స ని | ని స ని దా || మ ద మ గా | రీ సా - ||
వీ పొ ద్దె పో | డ్లా యె ను మీ || కి ద్ద రి కి | న య్యా - || ॥సో భా॥

అవతారిక :

ఉపపదమునందు అమ్మవారగు అలమేలుమంగ ఖండితనాయికవలె నుండియు, శాంత స్వభావమును కనబరచుచు నాయకుడగు శ్రీవేంకటేశ్వరునితో 'నిన్ను గిలిగింతలుపెట్టి నవ్వింప నేరని దాన నను కొనుచుంటివా ? నీమాటలను తలపోసికొనుచు చెక్కునచేయి డుకొని యున్న దాననేగాని దగ్గరకువచ్చి మచ్చు వలలు వేసి నిన్ను కైవసము చేసుకొనజాలని దాననుకొంటివా? నీకనులలో సారె సారెకు కానవచ్చుచున్న జాడలకు తారుకాణలవు దీయుటకు నాకు తడవుపట్టు ననుకొనుచున్నావా ? గౌరవముగల నీమోహమును కనుగొన గోరి వేచితిని గాని బీరములాడి నీతో పెనగుటకు చాలని దాన ననుకొంటివా ? నీచేతలకు నిండిన ఆశ్చర్యముతో నిలువబడియుంటిని గాని నీకలపులు తెలిసికొన చాలని దాన ననుచుంటివా? అలమేరు మంగనగు నన్నుగూడితివి. చాలు చాలు శ్రీవేంకటేశ్వరా నేను నేరనిదానను గాను !' అని స్వామివారి వివరములన్నియు చెప్పి, దెప్పి తిరిగి లాలించి ఆనందించుచున్నదని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

లలిత – రూపకం

ఆయనాయ చాలు జాలు అంతనేయకు
నాయముల బెట్టి నిన్ను నవ్వించజాలనా ! ॥పల్లవి॥

సిగ్గున నూరక చెక్కు చేతితో నుంటిగాక
దగ్గరి మాటాడ నిన్ను దడవా నాకు
వెగ్గళించి నీమాట వేలుచుకొనుచుంటిగాక
యెగ్గులెంచి వొలవేయ నెంతకైనా నేరనా ! ॥ఆయ॥

సారె సారె గన్నుల నీ సరిత చూచితిగాక
తారుకాణలకు దియ్య దడవా నాకు
గారవపు నీమోహము కన్నదాకా నుంటిగాక
బీరమాడి నీతో నింత పెనగ నోపనా ! ॥ఆయ॥

నిలుచుండి నీచేతకు నివ్వెరగందితి గాక
తలపెల్ల దెలియగ దడవా నాకు
బలిమి శ్రీవేంకటేశ పాయకిట్లె కూడితివి
అలమేలు మంగను నేనంత నేరనా ! ॥ఆయ॥

ప. ద ని సా స ని ద ని ద మ || గ మ దా మ గ మ గ రి స ||
ఆ - - య - నా - - య || చా - - లు జా - - - లు ||

ని స గ రి సా స ని ధ ని || సా - - - - ||
అం - - - తే - - య || ఖు - - - - ||

గ మ ద ద ద మ మ || దా ని సా స ||
నా - - య ము ల ను || బె ట్టి ని న్ను ||

స గ మ గ రి స ని ద ని || స రి స ని స ని ద ని ద మ ద మ ||
న - - - - వ్వం - - చ || జా - - - - - ల - నా - - - || ॥ఆయ॥

చ. - గ మ ద మ గా || మ గ రి స ని ధా నీ ||
- ని - గ్గు న మా || ర - క చె - - క్కు ||

స మ గ మ ద మ || ద ని సా స ని ద మ మ ||
గారవపు నాకొగిలి కారాలు పుట్టించీగానీ
వూరేటిమోవి తేనెలు వుట్టిపడీని
యీరీతి శ్రీవేంకటేశు డింతలో నన్ను గలసె
తేరేటి మోము కళలు తెలివిసేసీని ! ॥ఏమి॥

కృం : 27–184

ప. ప ద స స ని ని ద ద ప || పా ని ద ప మ గ మా పా ||
ఏ - మి సే - - - తు - || న - - - - మ్మ లా ల ||

ప ద ప దా సా || దా రి స ని ద పా - మ పా ||
యి ది వో నా - || కా - - - పి ర - - ము ||

ప మ గా - రి ప మ గ రి సా || స రి గ మ పా - మ పా ||
కా - - - - మిం - - - చి || వ - ల పు ప - - తి ||

గ మ రి గ పా దా సా - ప || దా రి ని ద దా ని ప పా ||
కా - - - గి లే కో - - || రి - - - - ని - - - ||

చ. - - స రి గ మ రి గ సా || సా స ని ఫా ధా సా - ||

T. T. D. GIFT BOOK

సా స రి గ స రి రి || గా మ గ రి గ సా సా ||
దీ కా - నీ - ర మ || ణు - - ని - ఖా సి ||

- - ధ స రీ - గ సా || స సా - ధ రి స ని ధ ద ప ||
- - పా - య - - మే || చి గు - - రిం - - - చి - ||

ఫ ధ ఫ ధా గా మ గ రి || సా - - - - - ||
పై - - పై - - - - - || నే - - - - - ||

- - స రి గ మ పా || ప ని ద ప మ గా మా పా ||
- - చే - యి - చే || కి - - టి - - మీ ద ||

- - గ మ ప ద సా స స ని ద || ద ప ద ని ధా పా పా ||
- - చిం - త - - లు - - - || రే - - చీ - గా ని ||

- - ప ద స రి గ మ గ రి గా || స గ రి ప గ మ రి గ సా సా ||
- - యే - యె - - - డ - - || క - ను - - - చూ - - పు ||

సా ద స రీ - గ సా || ప ద సా రి గ రి స స ని ధా దా ని ప || మా

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ఖండిత. ఈమె నాథునితో "నాతో నీవుండినను నీ మనసు ఎట్లున్నదో నాకు తెలుసును. నీ మాటలలో గల భావములను నేను తెలుసు కొంటిని. నా వలపుల యందలి వంకలు నాకు తెలిసినవి. ఇంతటి వాడవై యుండియు నా గుణములు గొప్పగా నేల చెప్పుకొందువు! నీ విద్య లన్నియు విచారించి తెలుసు కొంటిని. నీ వలె నుండవలెనని భావించితిని నీతో నవ్వుచు సంతోషముగా నుండుట యందలి ఓరుపును తెలుసుకొంటి. ఇంకను విడువక నీ నేర్పులు నాకేల చెప్పుకొన జూచేవు. ఐనను నేను నీతో కలిసి ఆనందముగా నుంటిని. నీకు అదియే గురుతు ఓ వేంకటేశ్వరుడా. ఇంకను ఇచ్చకములేల? నీ వన్నిటా ఘనుడవు నేనెరుగనా" అని నాథుని యందు తనకు గల ప్రేమను వెలి బుచ్చుచు ఆతని నడతలను తానెట్లు సహించు కొనుచున్నదో చెప్పుచున్నది.

కాంభోజి — రూపకం

నీ విన్నిటా ఘనుడవు నేనెఱుగనా
యీ వల నావల సుద్దులెల్ల నాకు జెప్పేవు! ॥పల్లవి॥

మంతనాన నేను నీ మనసెల్ల ననుగొంటి
వింతలై నీ మాటలెల్ల వేఱుచు కొంటి
వంతులు వెట్టుక నీ వలపెల్ల దెలిసితి
యెంత కెంత నీ గుణము యేల మాకు జెప్పేవు! ॥నీవి॥

కడల నీ విద్యలు ఇక్కడనే విచారించితి
బడి నుండి నీలాగు భావించితి
వుడుగక నీతో నవ్వి వోరుపు వహించితి
యెడలేక నీ నేరుపు తేల నాకు జెప్పేవు! ॥నీవి॥

నిన్ను గాగిటనే కూడిసెయ్య మెల్లా జేకొంటి
చన్నుల నొత్తి నిమోవి చవిగొంటిని
యిన్నిటా శ్రీ వేంకటేశ ఇచ్చకములు మెచ్చితి
యెన్నటి కిది గురుతు యేల నాకు జెప్పేవు! ॥నీవి॥

కృం: 27–186

ప. స రి గ మ గ రి గా స స || స ని ఫ్ ధా సా ||
నీ - - - వి - న్ని - ట || ఘ - ను డ వు ||

ప ద సా - ద రిం స ని ద || పా స మ గ రి సా ||
1. నే - - - - నె - ర గ || నా - - - - - - ||

2. స రి గ మ ప ద స రిం స ని దా || పా ని ద ద ఐ ప మ గ రి ||
నే - - - - - నె - ర - గ || నా - - - - - - - - ||

3. ప ద స రిం గ మ రిం గ హా ని ద || మ ప దా ి స ని ద పా మ గ గ రి ||
నే - - - - - నె - ర గ - || నా - - - - - - - - - - ||

మ గ మ ప ద దా || ని ద ద ప ద స నీ దా ||
యీ - - వ ల నా || వ - ల ను - - ద్దు ||

ప ద స రిం స ని ద ప || ని ద ద ప ప మ గ రి సా ||
లె - ల్ల - నా - - కు || చె - - - పో - - - వు || ||నీవి||

చ. ప ప ప ప మ గ మా || గ మ పా ద ప దా ||
మం త నా - - - న || నే - - ను - నీ ||

ప ద సా - రిం స ని దా || మ ప దా ని ద ద ప మ గ మా ||
మ న నె - - ల్ల - - || క - ను - - గొం - - - టి ||

ని స రి గ మ రి గ సా || స ని ఫ్ ధా సా ||
విం త - లై - - - నీ || మా - ట లె ల్ల ||

ని ప ప ప మ గ మ ప దా | ప ద సా స నీ ని ద ద ప ||
పే - లు - చు - కొం - - | - - - - - - - టి - ||

ద ప దా సా | స రి గ మ గ రి గా సా ||
వం తు లు వె | ట్టు - క - నీ - - - ||

ప ద గా మ గ రి సా || స ని పా దా సా ||
వ ల వె - - - ల్ల || దె - లి సి తి ||

ద స రీ గ రి రి స సా రి స ని ద || ద మ పా దా ని ద పా పా ద ప మ గ ||
ఎం త కెం - - - - త - - - - || నీ - - గు - - ణ ము - - - - ||

వ ద సా స ని దా ని ద పా || ని ద ద ప ప మ గ రి సా ||
యే - లా - - కు - - || చె - - - పై - - - వు || ||నివి||

ఉపోద్ఘాత :

ఈ కీర్తనము నందు హరి కల్పితమగు మాయ యందు దేహము నెత్తిన తాను అంగనలకు జిక్కి, బంగారమునకు జిక్కి, బంధు జనులకు జిక్కి వారి వరుసలకు జిక్కి భోగములకు జిక్కి ఎట్లు పాట్లు పడుచున్నదియు ముంగిట క్షేత్రముల యందు జిక్కియెట్లు వెట్టి చాకిరి చేయు చున్నదియు చదువులు చదివి మతముల భ్రమల యందు ఎట్లు అల్లాడినదియు చెప్పు కొనుచు చిత్తములో నీ పాదములను గని, నీ శరణు జొచ్చితినయ్యా అని అయ్యవారు జీవుల మాయామయగు బంధముల యందు ఎట్లు తన్నుకొనుచున్నారో శ్రీ వేంకటేశ్వరునకు విన్న వించుకొను చున్నారు.

కాంభోజి – రూపకం

ఇన్నాళ్ళు నందు నందు నేమి గంటిని
అన్నిటా శరణు చొచ్చి హరి నిను గంటిని ! ॥పల్లవి॥

అంగ నలపస జిక్కి అలయిక లే కంటి
బంగారు వెంట దగిలి భ్రమ గంటిని
ముంగిటి క్షేత్రా లంటి ముంచివెట్టి నేయ గంటి
అంగపు నన్నే చూచి అంతరాత్మ గంటి ! ॥ఇన్నా॥

చుట్టాల జేరి చూచి సుద్దుల వావులు గంటి
మట్టులేని వయసుతో మదము గంటి
వట్టి కామములు సేసి వరుస మాయలు గంటి
పట్టి నారాయణా యని భక్తి నిన్ను గంటిని ! ॥ఇన్నా॥

వింత చదువుల వల్ల వేవేలు మతాలు గంటి
సంత కర్మముల వల్ల సాము గంటిని
యింతట శ్రీ వెంకటేశ యిటు నా జీవ భావము
చింతించి అందులోన నీ శ్రీపాదాలు గంటి ! ॥ఇన్నా॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక కలహాంతరిత. ప్రేమ గర్విత ఈమెకు నాథుని యందు గల ప్రేమాతిశయములు తెలిసినదగు చెలి "ఏమమ్మా! మంచి ప్రాయములో నున్న దానవు పతితో యీ విధముగా పెరుగులాడ వచ్చునా? చనవులు చూపు కొనవలె, కైవశమైన వేడుకల కానందించవలె, నెఱవైన నేఱుపుతో గూడ వలె, గాని వలచిన వారితో వాదులు వేసుకొన వచ్చునా? ప్రియుడు చెప్పినట్లెల్ల చేయవలదా? అప్పుడే గదా విరిసిన పూవులవంటి నీ కోర్కెలు దీరును. సిగ్గు పడవచ్చునా నేసవెట్టిన మగని వద్ద. ఆతడు నిన్ను రంతుచేసి పిలుచు చున్నాడు, రావమ్మా! నీ నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని అలరించి యానందింప జేయుటయే నీ పరమావధి" అని నాయికయగు అమ్మవారిని లాలించి బుజ్జగించి సతీపతులకు సంధి చేయుచున్నది.

కాంభోజి – రూపకం

రావే అతడు నిన్ను రంతు సేసి పిలిచీని
తావులనే లోగుటే తగునేరుపు! ॥పల్లవి॥

బలిమి జెనగరాదు పాయపు వారికెల్ల
వలనైన చనవు చూపవలెగాని
కలిగిన వేడుకలు కైవాల కుండాను
నెలవున గూడుటే నెరవైన నేరపు! ॥రావే॥

వాదులడువగరాదు వలచిన వారికెల్ల
సేదదేరి చెప్పినట్లు చేసుటే కాని
పోదిగొన్న కోరికలు పొది విచ్చకుండాను
సాదు వలె లోనౌటె చక్కని నేరుపు! ॥రావే॥

సిగ్గులు వడగరాదు సేసపాల వారికెల్ల
నిగ్గుల గాగిట గూడి నిక్కుటే కాని
అగ్గమై శ్రీ వేంకటేశుడరసి నిన్ను గలసె
కగ్గులేక సుఖించుటే కడునేరుపు! ॥రావే॥

ప. పా ప ప మ గ మా ॥ గ రి ప మ గ రి గ రి గ రి సా ॥
రా వే - - - - ॥ అ - త - డు - ని - - - న్ను ॥

ప ద స రిం స ని ద ప ॥ ద ప మ గ మా పా ॥
రం - తు - సే - సి - ॥ పి - లి - చీ ని ॥

ధ ఫ ధ స సా ॥ రి స రి గ స రి ॥
తా - వు ల నే ॥ లో - గు చే - - ॥

ప మ గ రి సా రి ని ధ ఫా ॥ ద ప మ గ మా పా ॥
త - గు - - నే - - రు ॥ పు - - - - - ॥ ॥౨

చ. గా గ మ గ గ గ రి గ రి ॥ ప మ గ రి సా - - ॥
ఖ లి - మి పై న - గ - ॥ రా - - - దు - - ॥

ఫ ధ సా రి గ సా ॥ స ని ధా ధ స సా ॥
పా - య - - పు ॥ వా - - రి కె ల్ల ॥

స రి గా గా మ గ మా ॥ గ మ ప ద ని ద ద ప దా ॥
వ - ల నై - - న ॥ చ - న వు చూ - - - ప ॥

స రిం స ని దా ని ద దా ॥ పా - - - - ॥
వ - లె - గా - - - ॥ ని - - - - ॥

ప ద స సా - ॥ స ని పా ద ద సా ॥
క లి గి న - ॥ వే - - డు క లు ॥

స రిం గ స రీ రిం ॥ ఫ మ గా మ గ రీ సా ॥

ప ద మ గ రీ గ రి సా ।। రి స ని ద ప దా ।।
నె ల వు - - న - - ।। గూ - - డు - లే ।।

గ మ ప ద సా - రి స ని దా ।। ప మ గ రి సా స రి గ మ పా ।।
నె - ర - వై - - న - - ।। నే - - - - రు - - - పు ।।

పా ప ప మ గ మా ।। గ రి ప మ గ రి గ రి గ రి స ।।
రా వే - - - - ।। అ - త - డు - ని - - - న్ను ।।

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రేమోత్కంఠితయగు ముగ్ధ. ఈమె నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునిపై తనకు గల మక్కువలు తెలియజేయు చేతలనన్నియు గుట్టుగా గుంభనగా చేసి తన చెలులతో "అతనితో మాటలాడితిని, నా మొగమును అతడు ప్రియముతో చూచు వరకు నేను మౌనముగా నుండ నేరనైతిని, వాని కడకు పోయినదానను కొసరులు లేక సమ్మతితో నుంటిని మొగ మాటమున చెనకకయుంటిని. నన్నాతడాదరించి నప్పుడు ఖాస లిమ్మని పట్టి యకుగ నేరనైతిని, సమ్మతితో మైమరచి యుంటి నదేనా నేరము తన్నేమి చేసితినే ఓయమ్మా !" అని తన బేలతనమునకు వాపోవుచు చెప్పు కొనుచున్నది.

రాగ లక్షణము :

యదుకుల కాంభోజి ప్రాచీన రాగములలో నొకటి. స రి మ ప ద స | స ని ద ప మ గ రి స | అనునవి ఆరోహణావరోణములు ఇది భాషాంగము. "స ని ఫ ధ సా" 'స ని సా' అను నప్పుడు కాకలి నిషాదము పలుకును. పూర్వా చార్యుల రచన లెన్నియో యీ రాగము నందు గలవు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరి కాంభోజి జన్యము.

యదుకుల కాంభోజి (తెలుగు కాంబోది) – త్రిపుట

తను నేమి సేసితినే తానేల తమకించీనే
యెనయగా నూరకున్నదిదే నా నేరమా ॥పల్లవి॥

తగుల నాడిన దాన దల వంచు కుండ నైతి
నగితి నింతేసో నా నేరమీ
మొగము చూచిన దాన మోనము నైకొన నైతి
అగపడి లోనైన దదే నా నేరమీ ! ॥తను॥

యింటికి వచ్చిన దాన నే మైనా గొసరనైతి
నంటిన నే నుంటి నది నా నేరమీ
అంటిన దాన నేనట్టె చెనక నైతి
చొంటి మొగ మోటల నేనున్నదే నా నేరమీ ! ॥తను॥

సెమ్మది గూడిన చాన నిజకా సడుగ నై తి
నమ్మితి నేనిదయె కా నా నేరమి
వుమ్మడి శ్రీ వెంక టేశు డొగి నిట్టై నన్ను గూడె
సొమ్మల మై మఱచి నే జొక్కినదే నేరమి ! ॥తను॥

కృం: 17–528

ప. - - ప ద సా సా ॥ సా సా రి గ రి స స స ని ద ద ని పా ॥
- - త ను నే ని ॥ చే - - - - - సి - తి - నే - - ॥

మా రి మ ప ద సా ద ప ॥ ప మ ద ప మ గ గా మ రి రి మ రీ ॥
- ఱా - నే - - ల - ॥ త - - మ - - కిం - - చీ - - ॥

సా స స స ని పా ధా ॥ స రి గ స రి రి ॥
నే యె న య - - గా ॥ నూ - ర - కు న్న ॥

- - స రి మ ప దా పా ॥ ప ప మ గ గ రి రి మ రీ సా ॥
- - ది దె నా - - నే ॥ ర - - - మా - - - - - ॥ ॥తను॥

చ. - - ప ప పా పా ॥ ప ద స ద పా ప ప మ గ గా మ గ ॥
- - త గు ల నా ॥ డి - - న - చా - - - న - - ॥

రి స రి సా సా ॥ స ని ధ ధా - స రి గ స రి ॥
- త ల వం చు ॥ కుం - - డ - నై - - - తి ॥

- - రి మ పా ద స ద రి స స పా ॥ ప ప మ గ మ రి రి - - ॥
- - న గి తి - - - - - - నిం ॥ తే - - - - - పో - - ॥

- - స స ని ఫ్ పా || సా - - - - - ||
- - నా నే - - ర || ము - - - - - ||

- - స రి మా మా || గ మ ప దా ప పా ద ప మా ||
- - మొ గ ము చూ || చి - న - - దా న - - ||

పా రి మ ప ద సా || సా - సా - స ని పా దా ||
- మో - న - ము || గై - కో - న - - నై ||

సా ద ని సా స ద || ద ని సా రి స ద రి స స ని ద ద ప ||
తి ల గ ప డి - || లో - - - - - - నై - - - న - ||

పా రి మ పా ద స ద రి స స ద ప || ప ప మ గ మ రి రి మ రి సా ||
- ద దే నా - - - - - - - - - || నే - - - - - ర - - మీ || ||తను||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రౌఢ, ధీర, స్వాధీన పతిక. ఈమె తన చేతలను ఎంతో చమత్కారముగా చెప్పుచు యువిదల స్వభావము లిట్లుండునని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునికి విన్నవించుచు "మేము కూరిములు చల్లుచు కొసరు చుందుము. మించిన సరసములలో విరసము లను గూడ మేము చేయు చుందుము. చనువిచ్చి కూడుచున్నప్పుడు జంకించే గుణమును మాకున్నది. ఇట్టి మా గుణములను నీ వేల యనుకరింప జూచెదవు స్వామీ! ని చనవులకు ఇరవునైన అలమేలు మంగను నేను నీ జాణ తనములు చాలించి వ్యంగ్యపు నవ్వులు మాని నీ ప్రక్కన నన్నుండనీ" అని తన భావములను అతి మనోజ్ఞముగా వెల్లడించుచున్నది.

రాగ లక్షణము :

బలహంస మేళకర్తల ఆవిర్భావమునకు ముందు నుండియు వాడుక యందుగల రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. తాళ్లపాక వారి రచనల తరువాత ఇందు త్యాగరాజ స్వామివారు, దీక్షితులవారు మొదలగు ఇటీవలి వాగ్గేయ కారుల రచనలు మాత్రము కనబడుచున్నవి. 'మ రి మ గ స' అను ప్రయోగ మును వీరి రచనల యందు ప్రస్ఫుటముగా కనబడుచున్నది.

ఆరోహణ : స రి మ గ రి మ ప ద స

అవరోహణ : స ని ద ప మ రి మ గ స

బలహంస – రూపకం

మిక్కిలి జాణవు నీవు మే మేమి బాతి
పక్కన నీవన్నిటాను బదికితే జాలదా ! ॥పల్లవి॥

కూరిములు చల్లుతానె కొసరే గుణము మాది
నేరుపు మాకున్నదా నేరమేకాకా
మేరతోడి మమ్మేల మేకులు సేసేవు రతి

నించే సరసములోనె నిండు విరసము మాది
మంచితనమున్న దా మాటలేకాకా
యెంచనేల మమ్ము నీవు యిల జాణలలోనెల్ల
అంచె నూడి పడ్డ వాడవంత మాతోవలెనా ! ॥మిక్కిలి॥

చనవున గూఱుతానె జంకించేగుణము మాది
తనివి మాకున్న దా తమియే కాకా
అనుగు (శ్రీ) వెంకటేశ అలమేలుమంగ నేను
పెనగి కూడితి వింక బెట్టి నవ్వవలెనా ! ॥మిక్కిలి॥

కృం : 17–510

1 ప పా మ గ స రి గా || స రి సా ని ధ ఫా || ధ స రి మ గ స || రి మ పా - - ||
మి క్కి లి జా - - || ణ వు నీ వు - - || మే - మే - మి - || బా - తి - - ||

2 ప ద సా ని ద పా ద ప మ గ || స రి గా సా రి స ని ధ ఫా ||
మి - - క్కి - లి జా - - - || ణ - వు నీ - - వు - - ||

ద స రి మ గ స || రి మ పా - - ||
మే - మే - మి - || బా - తి - - ||

3. ప ద స రి గ స రి స ని ద || పా మ గ స రి గా సా ||
మి - - - క్కి లి జా - - - || ణ వు - నీ - - వు ||

4. ప ద సా స ని దా పా || మ గ స రి గా స రి స ||
ప - - క్క - న నీ || వ - - - న్ని టా - ను ||

సా రి స ని ధ ఫ ధా || స రి మ పా - ||
బ్ర తి - కి - తే - || చా - ల దా - ||

చ. ప ప ద ప మ గ రీ || మ గ సా రి స సా ||
కూ రి ము - - - లు || చ - ల్లు తా - ను ||

ధ స సా స స || రి స ని ధ ధ ఫ ధా సా ||
కొ స రే గు ణ || ము - - - మా - - ది ||

ఫ ధ సా రీ || మ గ స రీ - || రి మ ప ద సా ని ద ద ప దా || పా - - - - ||
నే రు పు మా || కు - న్న దా - || నే - - - ర మే - కా - - || క - - - - ||

ద స రీ మ గా || స రీ గా స రి సా || స రీ మ గ గ రీ గా సా ||
మే ర తో - డి || మ - - మ్మే - ల || మే - కు - లు - - నే ||

రీ స ని ద ద ప దా స స || ప ద సా రీ స ని ద || ద ప దా పా - - ||
నే - - - వు - - ర తి || ధీ రు డ వు - - - || ని - వు మా - - ||

రి మ పా ద సా - || ద ప మ గ స రి గా సా || ప ప ద ప మ గ రి స ||
తె - రు వు రా - || వ - లె - - - నా - || కూ రి ము - - - లు - ||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక చతుర. ఈమె చేతలను నాయకుడు తప్పు పట్టు చున్నాడో యేమోనని భావించిన చెలి "పలపుల వాడుకలు గలచోట ఒకరి నొకరు వ్యంగ్యము లగు మాటల ననుకొనుట, వూడిగములు చేయునప్పుడు హెచ్చుతగ్గుల నెంచక మేనుకు సోకించుట, సరసములాడు నప్పటి చనవులు మందె మేళము లందు చూపకుండుట, విడెమిచ్చేటి వేళల యందు చేతులు సోకించుట, నాయకుడు తనను కలయు నప్పుడు గర్వములు చూపుట మొదలగు నవి కాంతలందరకును సహజము. ఇందుకు ఎవరైన ఎగ్గులు పట్టుదురా, మా చెలినేల సాధించే వయ్యా, శ్రీ వేంకటేశ్వరుడా !" అని నాయకునికి చెప్పుచున్నది.

రాగ లక్షణము :

ఆందోళి ప్రాచీనరాగము. ఇప్పుడు దీనిని ఆందోళిక అనుచున్నారు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28 వ మేళమగు హరికాంభోజి జన్యముగా ప్రచారమునందున్నది. ఇందు త్యాగరాజస్వామివారి రచన ఒక్కటి మాత్రమే కనబడుచున్నది. ఇతర వాగ్గేయకారుల రచన లున్నవేమో తెలియుటలేదు.

ఆరోహణ : స రి మ ప ని స

అవరోహణ: స ని ద మ ప రి స

ఇంకను ఆందాళి అను పేరున వేరొక రాగము దీక్షితుల వారి సంప్రదాయమున వాడుక యందున్నది కాని అది భిన్నమగు లక్షణములుగల రాగము.

ఆందోళిక – రూపకం

ఇందుగాక నెవ్వరు యెగ్గులెంచరు
నందు కొని ఆపెనేల సాధించేవు నీవు ! ॥పల్లవి॥

వాడికగల చోటను వలచి వొకరొకరు
ఆడరాని మాటలైనా నాడుచుందురు
వూడిగము నేసేవారు వూసి వాసులెంచరు
జోడై తమ మేనులు సోకింతురు ! ॥ఇందు॥

సరస మాడే వేళ సమ్మతించి తమలోన
సరుగ మందె మేళాన జంకింతురు
వరుస విడె మిచ్చేవారు వింతసేయరు
అరిది దమచేతుల నంటింతురు ! ॥ఇందు॥

రతి గలసే యప్పుడు రాజసము విడువరు
తతి గూడ దమలోన దమకింతురు
యితడై శ్రీవేంకటేశ ఇంతి నీవూ గూడితిరి
చతురులైన వారు సతమే చింతింతురు ! ॥ఇందు॥

కృం : 27_801

ప. రి మ ప ని ద మ || పా ని స సా || స ని ని ద మ ప ని ద ||
ఇం - దు గా - క || నె వ రు ను || యె - - - గ్గు లెం - చ ||

మా ప మ రి రి సా ||
రు - - - - - ||

ని స రి మ రి స రి మా || ప ని స రి మా రి స ని ద ద మ ||
నం - - - దు - కొ ని || ఆ - - - పె నే - - - ల - ||

ప ని సా సా రి స ని ద మా || మ ప ని ద మా ప మ రి స ||
సా - - దిం - - - - - || చే - - - వు ని - - వు || ॥ఇందు॥

చ. పా ప మ ప ని ద మా || ప మ రి స రి మ మ || రి స ని ధ ధ ఫ ని స ||
వా డి క - - - - || గ - ల - చో ట ను || ప - ల - చి - - వో క ||

స రి మ రి మా || - మ రి మ ప ని స || సా రి స ని ద మా మ ||
రొ - క - రు || - ఆ - డ రా - ని || మా - - - ట లై న ||

రి మ ప ని దా మా ప మ రి || సా - - - - ||
నా - - - డు చుం - - దు || రు - - - - ||

- ప ని ద మా || ప మ రి స రి మ ప ||
- వూ డి గ ము || నే - నే - వా - రు ||

- రి మ ప ప ని ద మ || పా ని సా - ||
- వూ - సి వా - - సు || లెం చ రు - ||

- ప ని సా రి స || స రి మా రి సా || ని స రి మా - రి స ని ద మా ||
- జో - డై త ము || మే - ను - లు || సో - - - - కిం - - - తు ||

ప ని స రీ స ని ద మ రి సా ||
- - - - - రు - - - - ||

॥ఇందు॥

అవతారిక :

వేంకటాచలపతికి తెరకట్టి సేవలు చేయుచుందురు. ఇట్టివి వైష్ణవ దేవాలయములయందలి అభ్యంతరసేవా విధానములనుచు చమత్కారములగు మాటలతో అయ్యవారు చెప్పియున్నారు.

రాగ లక్షణము :

శంకరాభరణము ప్రాచీనమేళము. సర్వగమక వరికాదులతో నొప్పుచు అత్యంత మనోహరముగా నుండెడి రక్తిరాగములలో నొకటి ఇది సంపూర్ణ-సంపూర్ణము వెంకట ముఖ సంప్రదాయమునను యిదే విధముగ చెప్పియున్నారు. మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమునుండియే ప్రసిద్ధములగు రాగములలోనిది యొకటి. ప్రస్తుతము వాడుక ప్రకారము 29 వ మేళకర్త.

శంకరాభరణం – చాపు

దిష్టి తాకి నసీ మాయయ్యకు తెరవెయ్యరే
దిష్టించి యెవరినైనా తేరిచూడ నీకురే ! ॥పల్లవి॥

చప్పుడు సేయక యవసరామని చెప్పరే
అప్పుడు మజ్జనమ్మాడేనని చెప్పరే
కప్పురంపు సురటులా విసరే ననరే
అప్పుడు సతులు తాను ఆరగించే ననరే ! ॥దిష్టి॥

దంతపు చవికెతో యేకాంత మాడే ననరే
అంతరంగమున నృత్తమాడే ననరే
దొంతి వేడుక పూలతోటలో నున్నాడనరే
చెంతల కేళాకూళి చెంతనున్నాడనరే ! ॥దిష్టి॥

పట్టంపు రాణియు తాను పవ్వళించుచున్నా డనరే
రట్టుగా నెవ్వరినైనం రాకుమనరే
అట్ట యలమేల్మంగాధిపతి వేంకటేశ్వరు
నిట్టె ఒకరినొకరిని సేవించుమనరే ! ॥దిష్టి॥

ప. సా ని । సా గ రి ॥ స స ని । ద ప పా ॥ ప ప మ । గా రి ॥
ది ష్టి । తా కీ - ॥ న ని - । మా - య ॥ య్య కు - । తె ర ॥

గా మ । పా - - ॥ పా - । స ని ద ప ॥ ప ప మ । గ రి గా ॥
వె య్య । రే - - ॥ ది - । ష్టిం - చి - ॥ యె వ రి । నై - నా ॥

గా మ । ద ప ప మ ॥ గా రి । సా - - ॥
తే రి । చూ - డ - ॥ నీ కు । రే - - ॥ ॥దిష్టి॥

చ. మ గ మ । పా పా ॥ ద పా । పా పా ॥ ప స ని । ద ప పా ॥
చ - - । ప్పు డు ॥ నే - । య క ॥ య వ - । స - ర ॥

మ గ రి । గా మా ॥ పా - । - - - - ॥
మ ని - । చె ప్ప ॥ రే - । - - - - ॥

గా మ । పా దా ॥ ని స ని । సా రీ ॥ సా ని । ద ప ప మ ॥
అ - । ప్పు డు ॥ మ - - । జ్ఞ న ॥ మా - । డీ - న ని ॥

గా మ । పా ద ని ॥
చె ప్ప । రే - - ॥

మ గ మ । పా ద ప ॥ ద నీ । స ని సా ॥
క - ప్పు । రం పు - ॥ సు ద । టు - లా ॥

రీ గా । మ గ రీ స ॥ స ద ని । సా - - ॥
వి స । రే - న - ॥ న - - । రే - - ॥

సా ని । సా గ రీ ॥ సా ని । దా పా ॥
అ ప్పు । డు స తు ॥ లు - । తా సు ॥

గ సు ప । ప మ గ గ రి స ॥ రి గా । మ ప ద ని ॥
ఆ - ర । గిం - - చె - - ॥ న న । రే - - - ॥ ॥దిష్టి॥

అవతారిక :

ఈ కీర్తనమువందు ధనకనక వాంఛలచే తిరుగాడెడి ప్రాణుల నుద్దేశించి కాంతా కనకములు క్షణ భంగురములనియు, వాని యందలి వాంఛలు అతి చంచలములనియు, ఇట్టివి పరమయోగులగు వారు విడుతురనియు, అట్లు విడిచిననే వారికి పరమాత్ముడగు శ్రీవేంకటేశ్వరుని కృప కలుగుననియు అయ్యవారు వక్కాణించుచున్నారు.

శంకరాభరణం – ఝంపె

పనిలేని ధనవాంఛ బడి పొరలిన నిట్టి
కనుమాయలే కాక కడనేమి గలదు ! ॥పల్లవి॥

కనుచూపు కాకల గలయుటు వెడయాస
లనుభవింపుట గాక యందేమిగలదు
తనువల్లి సోకులు దగులుట మమతల
నెనయ గోరుట గాక యిందేమి గలదు ! ॥పని॥

యెలమిన ధర మాను యెఱిగి యెంగిలి నోర
నలముకొనుట గాక యందేమి గలదు
పలు లంపటములచే బడుట దుఃఖంబులు
తలజుట్టుచే కాక తనకేమిగలదు ! ॥పని॥

శ్రీవేంకటాద్రీశు జేరని పనులెల్ల
నేవగింతలె కాక యిందేమి గలదు
ఆవల సురత భోగ మనుభవింప బోయి
రావలయుట గాక రచనేమి గలదు ! ॥పని॥

ప. ప ప మ మ గ గ రి సా || రి గ మ గ గ రి సా ప ని ||
ప ని - లే - - - ని || ధ - న - వాం - - చ - ||

ప ద ని సి రిం || గ మ ప మ మ గ గ రి గ మ ||
బ డి చో ర లి || న - - - ని - - - ట్టి - ||

మ ప ద ని స || ద ద పా ప మ || గా గ రి స రి గ మ ద ప || గ రి సా - ||
క ను మా - య || లే - గా క - || క డ - నే - - - మి - || గ ల దు - ||

॥పని॥

చ. మ గ సా ప ని || స రి గ స రీ || మ గ మూ ద పా || గా మ ప గ మ రి స ||
క ను చూ పు - || కా - - క ల || గ - ల యు ట || వె డ - యా - - స ||

న ప ప ప ప మ గ || గ ప మ గ గా మ రి రి ||
ల ను భ విం - - - || పు - ట - గా - - క ||

రి గ మ ప ద ప || ప ద ని సా - ||
- యం - దే - మి || గ - ల దు - ||

ని స రిం స రిం || గా మ గా || గ మ గ రీ || రీ గ మ గ రిం సా ||
త ను వ - ల్లి || సో కు ల || ద గు లు ట || మ మ - త - ల ||

ప ద ని సా || స గ రీ స ని ద ప ||
వె న య గో || రు - ట గా - - క ||

మ ప ద ని స రిం స ని ద ప || స ని ద ప ప మ గ రి స ||
యిం - - - దే - - - మి - || గ - ల - దు - - - - || ॥పని॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ఖండిత. తనయందు ప్రియములు చూపుచు అనునయించి కలియుటకు వచ్చిన నాయకుని చూచి "నీ చిత్తము నందు గల తప్పులు బాపుకొనక నీవెన్నియో వినయయలు నటించినను, నీపై గల గోళ్ళనొక్కులు అట్లేయుండగా నాకు నీకొగిలి, సుఖము లిచ్చునా, నీ నవ్వులయందలి నలుసులు తెలియుచునే యున్నవి. కప్పిపుచ్చుకొను చేతలకు పని యేమి కలదు. నీవలపులలో గల వాసులు తెలియుచుండగా నాపై బలిమిచేయుట బాగగునా. ఓ శ్రీవేంకటేశ్వరుడా నన్ను విడువక పట్టుచున్నావు. ఆనందమునకు అంతులు చూడగలమా" అని ఆతని దుడుకు పనులను వివరించి వానిని చూచిన తనకు ఆనందమెట్లు కలుగునని పలుకు చున్నది.

శంకరాభరణం – ఆది

పెనగే వూరకే ప్రియపడి నాతో
నసుపు నటించక నయమౌనా ! ॥పల్లవి॥

చిత్తము లోపలి సిలుగులు వాయక
బత్తులు సేయగ బనిగలదా
వొత్తినగోళ్ళు వొళ్ళనే వుండగ
హత్తిన కొగిలి అనువౌనా ! ॥పెనగే॥

నగవులలోపలి నలుసులు దియ్యక
పగటులు సేయగ పనిగలదా
తగిలిన దండలు తతిమెడ నుండగ
వెగటుగ పెనగగ వేడుకలౌనా ! ॥పెనగే॥

వలపుల లోపలి వాసులు దోయక
బలుములు చూపగ బనిగలదా
యెలమిని శ్రీవేంకటేశ కూడితివి
కలసిన రతులకు గడమలు నౌనా ! ॥పెనగే॥

ప. - స స సా స ద స ని ద ప | - ద పా మ గా | మా పా ||
- పె న గే వూ - - - ర కే | - ప్రి య ప డి | నా తో ||

- స పా మ గా రి మ గ రి సా స ని |
- న ను పు న టిం - - - చ క - |

సా స రి గా గ మ | పా మ గ మ ప || ద ని
న య - మో - - | నా - - - - || - - ॥పెనగే॥

చ. - పా - ప పా పా ప మ గా | ప మ మ ద పా ప మ | గ మ రి స స ||
- చి - త్త ము లో ప - లి | సి - లు - గు టు - | పా - - య క ||

- సా - స ని స గ రి సా స ని | ధ ఫ ఫ ధ ని | సా - - ||
- బ - త్తు లు సే - - య గ - | ప ని గ - ల | దా - - ||

- సా - ప మా గ ప మ గ గా మ రి | మ గ మా ప ప | ప ద ని స స ||
- వో - త్తి న గో - - - - ళ్లు - | వో - - ళ్ళ నే | పుం - - డ గ ||

- సా - గ రీ సా - ని ద ప | స ని ద ప ప మ గ రి | సా రి గ మ ప || ద ని
- హా - త్తి న కా - - గి లి | అ - - - ను - - - | వో నా - - - || - -

అవతారిక :

ముగ్ధమనోహారియు, స్వాధీనపతికయు, సౌందర్యరాశియునగు నాయిక భావములను వివరింపుచు ఆమె చెలి "ఆమె నగవులలోను, నయములలోను నీపైగల ప్రియములు తెలియుచునే యున్నవికాదా. ఆమె తెగువతనమును దినదినమును చూచుచున్నావుకదా ! మాటాడ సిగ్గుపడుచున్నది. చిలిపిగా గ్రుచ్చి గ్రుచ్చి యేమి అడుగుచున్నావయ్యా ! నిన్నుపిలచుటలు, నీతో పెనగుటలు యిపి యన్నియు నీపైగల ప్రేమకు తార్కాణములు గావా ! గుట్టుతోనున్న మాచెలిని యేల సాధించేవయ్యా ! మానినులకు మౌనము భూషణము. అదియే నీపైగల మరులకు తార్కాణము. నిన్ను మనసార మరగిన మా అలమేలుమంగను ఓ శ్రీవేంకటేశ్వరుడా ఇంకను ఏల సాధించేవయ్యా" అని శ్రీనివాసునితో చెప్పుచున్నది.

శంకరాభరణం – త్రిపుట

ఇంగిత మెఱగ లేవా యింత జాణవు
వుంగిటిగా నాపెనేల వొరసేవు నీవు ! ॥పల్లవి॥

నగవె ననుపు నయమె ప్రియము
తెగువే తెలివి దిన దినమూ
మగువను జూడరాడా మాటాడ సిగ్గువఱీని
అగడునేసి యేల అడిగేవు నీవు ! ॥ఇంగి॥

పిలుపే నిలుపు పెనగుటే తగులు
చలిమే బలిమి సారె సారెకూ
కలదు యీ చెలియందే ; గక్కన గుట్టుతోనుంటే
సొలసి యాపెతో నేల సోదించేవు నీవు ! ॥ఇంగి॥

మరులే మచ్చికలూ మనమే మౌనము
కరగులే యితవులు కలకాలమూ
మరలి నిన్నలమేల్మంగ శ్రీవేంకటేశుడ
యిరవై సొలసె నీవింకా నేల సొలసేవు ! ॥ఇంగి॥

శృం : 27–263

ప. - - ప ప ప మ గ గా ప మ మ రి ।। రి మ గ మ పా ద మ పా ।।
- - ఇం గి - - - త - - - - ।। మె - అ గ లే - - వా ।।

- - మ ప ద ని సా సా - ని ।। ద ప మ ద ప మ గ మ ప మ ప మ గ రి ।।
- - ఇం - త - జా - - - ।। ణ - - - - - పు - - - - - - - - ।।

రీ మ గ స స సా ।। స ని స ధ ని ఫ ఫ ధ నీ సా ।।
- పుం - గి టి గా ।। నా - పె - - - నే - - ల ।।

- - స రి గ మ ద ప గ రి ।। సా ధ ధ నీ సా - - ।।
- - వొ ర నే - - - వు - ।। ని - - - వు - - ।। ।।ఇంగి।।

చ. - - గ మ పా - మ ।। గ రీ మ గ రి సా సా ।।
- - న గ పె - న ।। ము - - - - పు - ।।

సా గ రి సా - స ।। స ని స ధ నీ సా - - ।।
- న య మె - ప్రి ।। య - - - - ము - - ।।

- - స ప ప ప మ గ గ ప మ గ ।। మ గ మ గ మ రి రి రి ।।
- - తె గు బే - - - తె - - - ।। లి - - - - - - వి - ।।

- - మ గ మా పా - మ ।। మ ప ద ప పా - - ।।
- - ది న ది న - - ।। - - - - ము - - ।।

- - మ గ మా పా ।। మ ప ద ప ప ద ని సా ।।
- - ము గు వ ను ।। చూ - డ - రా - - దా ।।

- - స ని స రి గ స రీ ।। గ మ ప గ రీ సా సా ।।
- - మా - టా - - - డ ।। సి - - గ్గు - వ డి ।।

సా మ ప ద ని స రి గ మ గ రి ।। సా స ద చా పా ।।
సి అ గ డు - - - మే - - - ।। సి యే - - ల ।।

- - గ మ పా ద ని ద ని స ని ద ప ।। రి గ మా ద ప గ రి సా - రి గా - మ ।। పా
- - అ డి గే - - - - వు - - - ।। సి - - - - - - వు - - - - - - ।। -

।।ఇంగి।।

అవతారిక :

విరహోత్కంఠయగు నాయికను ఓదార్చుటకు చెలులు చేయు ఉపచారములను చెప్పుచు ''కప్పురపు కలపమఁదుట, పన్నీరు పూయుట – మొదఁగునవి చేసి ఆమె విరహమును సున్నపు రాళ్ళపై నీళ్ళు జల్లునట్లు, వేసిళ్ళకోర్వని వారిపై నిప్పులు జల్లినట్లు, దొరకని దైవముతో మాట్లాడుటకు శపథము చేసినట్లు బాధల నినుమడింప జేయునవిగా నున్నవేగాని ఉపశమించునవి గావే'' వని అన్నమ్యవారు చక్కటి ఉపమానములతో చెప్పుచున్నారు.

శంకరాభరణం – ఆది

కుటిలా లేటికి కోమలి యెడ నే
డిటువలె జేయగ నింపౌనా ! ॥పల్లవి॥

పుప్పొడి చల్లిన బొక్కెటి దేహము
కప్పుగ మేటికి గలవేరే
ఒప్పుగ వేనిళ్ళొల్లని దేహము
నిప్పులు చల్లగ నిలిచీనా ! ॥కుటి॥

వెన్నెల ఛాయట వేగెటిమేనికి
పన్నీరేటికి ఛామేలే
సున్నపు రాతికి జొబ్బిలి నుదళము
నున్నతి జల్లగ నోర్చీనా ! ॥కుటి॥

తిరువేంకటపతి తెప్పలదేలగ
తరుణికి నేటికి దాపములూ
దొరకని దైవముతో మాటలాడగ
పరికెలు వెట్టగ ఛాడౌనా ! ॥కుటి॥

ప. - ప మా గ రీ సా స స | - ని సా రి సా | స ని ధ ని ఫా ||
- కు టి లా - లే టి కి | - కో - మ లి | యె - డ - నే ||

- ఫ ధా ని సా రీ స ని సా | రీ గా | మ పా మ గ రి స రి ||
- డి టు వ లె జే య - గ | నిం పౌ | నా - - - - - - ||

॥కుటి॥

2 గ మ ప మా గ రీ స రి గ మ రి గ సా |
- - కు టి లా - లే - - - టి - కి |

స ని సా గ రి స ని | ధ రి స ని ధ ఫ ||
కో - - మ - లి - | యె - డ - నే - ||

- ఫ ధా ని సా రీ స ని సా | రి గ మ ప ద ని స రీ |
- డి టు వ లె జే య - గ | నిం - - - పౌ - - - |

స ని ద ప ప మ గ రి ||
నా - - - - - - - ||

॥కుటి॥

8 గ మ ప మా గ రీ ప మ గ రి స ని సా |
- - కు టి లా - లే - - - టి - కి |

స రి గ మ గ రి గ రి | స ని ధ రి స ని ధ ఫ ||
కో - - - మ - లి - | యె - డ - నే - - - ||

- ఫ ధా ని సా రి గ మ ప ద ని స రీ |
- డి టు వ లె నే - - - య - గ - |

గ మ గ రి స ని ద రీ | స ని ద ప ప మ గ రి || గ మ
నిం - - ఁ పౌ ఁ - - | నా - - - - - - - || - -

॥కుటి॥

చ. - గ మ గ గ రి మ రి స స | - ని సా రి సా | స ధ ని స స ||
- పు ప్పా డి చ - - - ల్లి న | - బో - క్కె టి | దే - - వా ము ||

- స మా గ మా గ ప మ గ మ రి | గా గ మ పా - మ | పా - - ||
- క - ప్పు ర మే - - - టి కి | గ ల - పే - - | రే - - ||

- పా - మ గా మా ప ప | ప ద ద ప | ద ప మ గ మ ప ||
- ఒ - ప్పు గ వే ని - | ల్లో - ల్ల ని | దే - - - వా ము ||

- ని సా రి సా స ని ద ని స స | గ రి స ని రి స ని ద |
- ని - ప్పు లు చ - - - ల్ల గ | ని - లి - చీ - - - |

స ని ద ప ప మ గ రి || గ మ
నా - - - - - - - || - - ॥కుటి॥

అవతారిక :

ఇందు నాయిక ముగ్ధ నాయకుని చేతలకు పరవశించి తాను ఓడినట్లు భావించి గురిగా నవ్వినది. "నన్ను ఉడికించకుము. గాలములవంటివగు నీనవ్వులు నీకెట్లున్నను నాకు గుండెయందు అమ్ములవలె నాటుకొనుచున్నవి. నే నేమరపాటున నుండగా నన్ను లాలించి కవ్వించి పలుకుచుంటివే" అని శ్రీవేంకటేశ్వరునితో చెప్పుచున్నది.

శంకరాభరణం – రూపకం

ఊరకుండనీరా మమ్ము నుడికించకా
గారవించే నీ నవ్వు గాలములో నాకు ! ॥పల్లవి॥

చిఱుతనవ్వు నవ్వగా చెక్కుగొక్కి యెత్తి నన్ను
కఱచేవు మరికొంత కారింపే కాదా
తఱి నీ మనసును దలచినట్లుండు
గుఱిగా నడివో నాకు గుండెలోని అమ్మ ! ॥ఊరకుండ॥

ముచముపై నుండగాను మచ్చిక నావొద్ద బండి
ముంచి చేయివేసే వది మోపేకాదా
యెంచి నీకు జూడనది యిచ్చకమైనట్లుండు
తెంచరాని పొద్దు వొద్దు దిగులువో నాకు ! ॥ఊరకుండ॥

భ్రమసి నేనుండగాను పట్టి నన్ను గాగిలించి
తమకించే విది గొంత తగులే కాదా
అమర శ్రీవేంకటేశ ఆదరించి కూడితివి
చెమటలు నీకు గాని సేసలవో నాకు ! ॥ఊరకుండ॥

కృం : 17–247

ప. - ప ప ప ప మ గ మ || పా పా ద ప || మ ప ద ని స ని || సా - - - - ||
- ఊ ర కుం - - - డ || నీ రా మ మ్మ || ఉ డి గిం - - చ || క - - - - ||

- స ని స రి స ని || స రి గ స రి ||
- గా - ర వి - చే || నీ - న - వ్వు ||

గా మ గ గ రి గ రి సా || గ రి స ని ద ని స రి స ని ద ప ||
గా - - ల - ము - వో || నా - - - - - - - కు - - - || ॥ఊర॥

చ. - గ మ ప పా ద || ద మ ద ప ప ప మ గ మా ||
- చి రు త న వ్వు || న - వ్వ - గ - - - - ||

- గ మ పా ద స ద ప మా - గ | రి మ గ రి స స ధ ని స ||
- చె క్కు నో - - - క్కి - - | యె - - - త్తి న - - న్ను ||

- ప ధ ని స రి || గ స రి గా ||
- క ర చే - వు || మ రి క్కొం త ||

మ ప ద ని స ని ద ప || గ మ రి సా - - ||
కా - రిం - - - పే - || కా - - దా - - ||

- ప ప ప ప మ గ గ మ రి || మ గ మ మ పా ||
- త ఱి ని - - - - - - || మ న సు న ను ||

- మ గ మ ప ద ప || ప ద ని సా - - ||
- త ళ చి న - - || ట్లుం - - ఢు - - ||

- స ని స రి స ని || స రి గ స రి ||
- గు టి గ న ది వో || నా - - - కు ||

- గ మ గా రి గ రి స ని || గ రి స ని ద ని స రి స ని ద ప ||
- గుం ం డె లో - - ని - || అ - - - - - - - మ్మో - - - || ॥ఊర॥

అవతారిక :

చెలులు నాయకుడగు శ్రీవేంకటేశ్వరునితో అలమేలుమంగను పెండ్లాడమని ఆమె అనురాగమును వర్ణించుచు గోముగా విన్నవించుచున్నారు ఇందు ముగ్ధయగు అలమేలుమంగ చేతలును చెలులు చెప్పుచున్న చేతలును అత్యంత మనోహరములై శృంగార రసమునకు మధురమగు రూపమును తీర్చిదిద్దుచున్నవి.

శంకరాభరణం – ఆది

అలివేణిని బెండ్లాడవయా
చెలుల విన్నపను చేకొనవయ్యా ! ॥పల్ల వి॥

సొలపుల దొలి తొలి చూపులు
కొలదిమీర నుంకువలాయ
చెలగి చేతులను సేసిన సన్నలు
తలపగ నలుగడ దలబాలాయ ! ॥అలి॥

ననుపున సెలవుల నవ్వినె నవ్వులు
గొనకొనగ బాలకూళ్ళాయ
అనువుగ ప్రియమున నాడిన మాటలు
మనసిజ తంత్రపు మంత్రములాయ ! ॥అలి॥

వేడుక కొగిటి వినయపు సేతలు
కూడిన కూటపు గురులాగు
యీడనె శ్రీవేంకటేశ యేలితివి
తో డలమేల్మంగ దోమట్లాయ ! ॥అలి॥

ప. - సనిదపపమగరి | గా - మపమ | పా - - ||
- అలిపే - ణిని పెం - | డ్లా - - డవ | యా - - ||

- గమాపపదనిసని | మపదనిసనిదప | పమగరిసా ||
- చెలులవి - న్నపము | చే - - - కొ - న - | వ - - - య్యా ||౨||

చ. - మదాపమాగపమగ | రిమగరి | పధస్నీసస ||
- సొలపులదొలితొలి | చూ - చిన | చూ - - పులు ||

- ససాపపపమగమారీ | మగమపదా | పా - - ||
- కొలదిమీ - ర - - నుం | కువలా - - | య - - ||

- పసానిసారిరిరిసా | సరిగమగరిసా | సదనీసస ||
- చెలగిచే - తులను | సే - - - సి - న | స - - న్నలు ||

- పసాదనీసాసనిదప | మపగమరిగసరి | పమగరసా ||
- తలపగానలు - గడ | ద - ల - బొ - - - | లా - - - యె ||

- సనిదపపమగరి |
- అలిపే - ణిని పెం - |

పరిచయము :

ఈ కీర్తనమునందు పరమాత్ముడు, "అనాది పురుషుడు అయిన హరి-సురలకు, నరు
కు సులభుడగు ఆరాధ్యదైవము. ఈతని కోపముతో నెవ్వరి వరములును సరికావు.
దముల పొగడెడి విష్ణువే రామ, కృష్ణాద్యవతారములనెత్తిన వాడు. ఇట్టి హరి కృప
గడుటకు తరమా ! సామాన్యులైనవారిని పొగడి సంపాదించుకొనెడి కొండలవంటి పుణ్య
లు వారిని తిట్టినను వచ్చిన పుణ్యమునకు సరికావు. ఇందిరా రమణుడగు శ్రీవేంకటేశ్వరుడే
ఓ చుటకు శిక్షించుటకు సమర్థుడు. ఈ విషయమును దనుజులు తెలిసికొనినట్లున్నారు. నిజము
స పూర్ణ దైవములు ఈతనికి సాటియా ?" అని శ్రీవేంకటనాథుని కటాక్ష వైభవములను
న్నమయ్యవారు కొనియాడుచున్నారు.

శంకరాభరణం – ఆది

దనుజు లగనిరి తత్వమిది
వనజాక్షుని కృప వసించనేలా ! ॥పల్లవి॥

హరి పరమాత్ముడనాది పురుషుడు
సురలకు నరులకు సులభుడు
హరి కోపముతో నన్యుల వరములు
సరిగా వెంచగ జగములలోన ! ॥దను॥

వేదాంత విదుడు విష్ణుడు కృష్ణుడు
శ్రీదేవికి బతి శేఖరుడు
పోది బరస్తుతి పుణ్యముకంటే
పాదుగ వారి దిట్టే పాపము మేలు ! ॥దను॥

నారాయణు డున్నతు డచ్యుతు డుప
కారుడు శ్రీవెంకటవిభుడు
చేరి యీతడే శిక్షించ రక్షించ
వూరదయివములు వొగి నితని సరా ! ॥దను॥

ప. - స నీ ద పా ద ని సా | మ వ ద ని స ని ద ప | మ గ మ ప ద ని స రి ||
- ద ను జు లు గ ని రి | త - - - త్వ - మి - | ది - - - - - - - ||

స స నీ ద పా పా ప మ గా గ రి | స పా మ | గ రి గ మ ప ద నీ ||
- వ న జా - తు ని - కృ ప - | వ సిం చ | నే - - - లా - - || ||దను||

2. స స గ రి స స ని ద ప మ ప ద ని సా |
- ద ను - జు లు - గ - ని - రి - - |

చ. - ద దా ద దా ప ద న స ద ప | ప మ దా పా ప మ | గ మ పా ||
- హ రి ప ర మా - - - త్మ్మ డు | నా - - ది పు - | రు షు డు ||

- రి గా మ పా ప ని దా పా ప మ | గా గ రి ప మ గ రి | సా - - ||
- సు ర ల కు న రు - ల కు - | సు ల - భు - - - | డు - - ||

- రి గా మ పా ప ద నీ సా - - | స రి గ మ గా గ రి | ప మ గ రి స స ||
- హ రి కో - ప - ము తో - - | న - న్యు ల వ ర - | ము - - - - లు ||

- స రీ గ సా స గ రీ సా స ని | ద ప ప మ గా | రి గ మ ప ద ని స రి ||
- ప రి గా - నెం - - చ గ - | జ గ ము - ల | లో - - - న - - - ||

- స నీ ద పా ద ని సా |
- ద ను జు లు గ ని రి |

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ముగ్ధ– బాల. ఈమె చేష్టలను గమనించి చెలి "నటనలు చేయుచున్నావు. వింత వింత చేష్టలను చేయుచున్నావు. ఆర్తితో కరగుచున్నావు. అంతలో సిగ్గులు పడుచున్నావు. కురులన్నియు చెదరి యున్నవి. ఇటువంటి చేష్టలన్నియు నీకేలనమ్మా ! నీస్వామియగు శ్రీవేంకటేశ్వరుడు నీకు దక్కునుగదా ! ఇకనైనను నీవు వాడిన పూవులెనుండి నీడలు చూచుకొనుట మానవే, ఓయమ్మా !" అనుచు తన చెలిని పూరడించుచున్నది

శంకరాభరణం – ఆది

నీడల చూపులు నీకేలే యీ
వాడక వాడెడి వడ నీకేలె ! ॥పల్లవి॥

నిలువుల నటనలు నీకేలే యీ
నిలుగుల నడపులు నీకేలే
నెలవుల కరగులు నీకేలే యీ
కులికెటి నునుసిగ్గులు నీకేలే ! ॥నీడల॥

నెఱుల చెదరులివి నీకేలే యీ
నెఱవగు చదురులు నీకేలే
నెఱతనపు నరులు నీకేలే యిదె
చెఱగున మూసెము చెలి నీకేలే ! ॥నీడల॥

నిక్కపు బోకులు నీకేలే యిదె
నిక్కలగంటివి నీకేలే
నిక్కితి వొరపుల నీకేలే యిదె
దక్కె వేంకటో త్తముడు నీకేలే ! ॥నీడల॥

శృం: 4–66

ప. గ మ ప మ గ మ గ రి । గ మ ప మ । పా పా ॥
నీ - డ ల చూ - పు లు । నీ - కే - । లే - ॥

ద ని స రి స ని ద ప । మ ద ప మ । గ రి స రి ॥
వా - డ క వా - డె డి । వ డ నీ - । కే - లె - ॥

ద ని స రి గ మ్ గ రి స ని దా ప । మ ప ద ని స ని ద ప ।
వా - డ - క - వా - డె - - డి । వ - డ - నీ - - - ।

మ ద ప మ గ రి స రి ॥
కే - - - లె - - - ॥ ॥నీడల॥

చ. స ప ప మ గా రి మ గ రి స స । గ రి స ని స ధ నీ । స రి రి స ॥
నీ లు వు - ల న - ట - న లు । నీ - - - కే - - । లే - యీ - ॥

స రి గ మ ప ద ద ప । మా ద ప మ గ మా । పా - మ పా ॥
నీ లు గు ల న డ పు లు । నీ - - - - కే । లే - - - ॥

ప ద నీ సా స రి స రి రి స । స రి గ మ గ రి మ గ । సా సా ॥
నె - ల వు - ల క ర గు లు । నీ - - - కే - - - । లే యీ ॥

గ మ పా ప ద నీ స గ రీ సా - ని । ద ప ప మ మ ద । పా - మ గా మ రి ॥
కు - ల కె - టి ను - ను ని - - । స్థు లు నీ - - - । కే - - లే - - ॥
॥నీడల॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "పట్టపుదేవియైన అలమేలు మంగాధిపా ! నీ భావములను తెలుసుకొనుట నావశమా, పలుకు పలుకులాడు నీ నోటిని నీపలుకులకే అంకితముచేయుట, పలువిషయములను చూచు కన్నులను, నీ రూపు చూచుటకే నియమించుకొనుట, వీనులవిందగు నీ కథలను వినుటకే చోటిచ్చుట, దేహమును నీపనులకై నియమించుట మొదలగునవి చేయగలిగినచో చాలదా! నేనెంతటివాడను? ఇట్టి భావములను నాయందు ప్రేరేపించుటకు నీదే భారము. అదియే నాభాగ్యము." అని అయ్యవారు మనోవాక్కాయ కర్మలచే పరమాత్ముడగు శ్రీవేంకటేశ్వరుని, పద్మావతీరమణుని, తాము ఎట్లు కొలుచుకొనుచున్నారో చెప్పుకొనుచున్నారు.

శంకరాభరణం – రూపకం

నీ చిత్తము నాభాగ్యము నేనెంతటి వాడను
యేచినీవు రక్షించేదే యెక్కుడు పుణ్యమింతే ! ॥పల్లవి॥

పాటించి నీ భావము పట్టవశమా తలచి
మేటి నామనసు నీకు మీదెత్తుటింతే
నూటికైన నీనామము నుడుగగ వశమా
మాటలు నీసెలవుగా మట్టు పెట్టుటింతే ! ॥నీచి॥

వేవేలైన నీకథలు వినగ నాతరమా
సోవగా వీనులు తావు చూపుట యింతే
దేవ నీ సాకారము ద్రిష్టించ నావశమా
పావనముగా నందులో బని గొను టింతే ! ॥నీచి॥

గట్టిగా నిన్ను బూజించ గమ్మటి నావశమా
నెట్టన నామేను నీకు నేమించు టింతే
పట్టపలమేల్మంగపతివి శ్రీ వెంకటేశ
జట్టిగొను కొరకు నీశరణను టింతే ! ॥నీచి॥

ప. సా - ని ద ప ప మ || మ ద పా ప మ గా గ మ రి ||
నీ - - చి - త్తము || నా - - భా - - గ్య - ము ||

సా స రి గా గ మ ప ప || ప మ పా ప ద నీ సా ||
నే - - నెం - - త టి || వా - - - - డ ను || ॥నీ చిత్తము॥

2. స రి గ మ గ రి స ని ద ప || మ ప ద ని స ని ద ప ప మ గ రి ||
నీ - - - చి - - - త్తము || నా - - - భా - - - గ్య - ము - ||

స రి గ మ పా గ మా రి గా || ప మ పా ప ద నీ సా ||
నే - - - - నెం - త టి || వా - - - - డ ను ||

స ని సా రీ రి || స రి గ మ రి గ సా స ||
ఏ - చి నీ వు || ర - క్షిం - - - చే దే ||

స రి నీ ని స దా ద ని పా || ద ప మ గ మ ప ద ని ||
యె - - క్కు - డు పు - - || ణ్య - ము - గా - క - ||

చ. - స సా సా || స ధ నీ స రి రి రి || - స రీ గ మ || పా - గ మ రి స ||
- పా టిం చి || నీ - - భా - వ ము || - ప ట్ట వ శ || మా - త - ల చి ||

- స పా ప ప మ గ || గ ప మ గ మ రి గ ||
- మే టి నా - - - || మ - న - సు నీ కు ||

- మ గ మా పా || ద ప మా పా - - ||
- మీ - దె త్తు || టిం - - తే - - ||

- మ గ మా పా ప || ద ప మ గ మ ప ప ద నీ ||
- నూ - టి కై న || నీ - - - నా - మ - ము ||

సా గ రి సా స ని స ద నీ || సా - - - ||
ము డు - వ గ - వ - ళ || మా - - - ||

- స ని స రీ రి || స రి గ మ రి గ సా స ||
- మా - టలు నీ || నె - ల - పు - గా క ||

స రీ నీ ని స దా ద ని పా || ద ప మ గ మ ప ద ని ||
మ - - ట్టు - వె - - ట్టు || టి - - - తే - - - || ॥నీ చి త్తము॥

అవతారిక :

మనోవాక్కాయ కర్మములచే ఎవ్వరు తమ్ము తాము నీకు సమర్పించు కొను చున్నారో వారికి గాక యెవరికి ముక్తి యలవడునని ప్రశ్నించుచు మానవ జన్మకు సాఫల్యము లగు జ్ఞానము, దానము, దయ, శాంతము, ప్రియవాక్కులు, భగవత్ చింతన. ధర్మపరాయ ణత్వము కలిగి నిన్ను దర్శించుట యను ఫలమును పొందుట తప్ప వేరేమియున్నవి ? ఇట్లు జీవులు సాధించుటకును నీదయాదృష్టియే కారణముగదా!" అని అన్నమయ్యవారు యీకీర్తన మున ఆధ్యాత్మిక చింతనము చేయుచున్నారు.

రాగ లక్షణము :

ప్రాచీన రాగములకు ఆరోహణావరోహణములు అంతనిర్దుష్టముగా కనబడవు. అట్టి రాగములలో శుద్ధవసంతమొకటి. దీనిని యిప్పటి వాడుక యందుగల మేళకర్తలలో 29 వ దగు శంకరాభరణ జన్యముగా చెప్పియున్నారు. కాని శంకరాభరణమునుండి దీనిని వేరు చేయుట కొంచెము కష్టసాధ్యమే ! ఇతరుల రచనలు యీరాగమున కానవచ్చుటలేదు. బహుశ: శంకరా భరణను నుండి దీనిని విడదీయుట అనావశ్యము, అసాధ్యము అని యితర వాగ్గేయకారులు తలచి యుండవచ్చునని తోచుచున్నది. వక్రములగు కొన్ని చాటు స్వరప్రయోగములను గమ నించి రాగ భావమును పోషించుకొనవలెను.

ఆరోహణ : స రి గ మ ప ద ని స

అవరోహణ : స ని ద మ ప మ గ రి స ।

శుద్ధవసంతం – రుంపె

అంతరంగమెల్లా శ్రీహరి కొప్పించ కుండితే
వింతవింత విధముల వీడునా బంధములు ! ॥పల్లవి॥

మనుజుడై ఫలమేది మతి జ్ఞానియౌదాకా
తనువెత్తి ఫలమేది దయ గలుగుదాకా
ధనికుడై ఫలమేది ధర్మము సేయుదాకా
పనిమాలి ముదిసితే పాసేనా భవము ! ॥అంత॥

చదివియు ఫలమేది శాంతము గలుగుదాకా
పెదవె త్తి ఫలమేది ప్రియ మాడుదాకను
మదిగల్గి ఫలమేది మాధవు దలచుదాకా
యెదుటతా రాజై తే నేలేనా పరము ! ॥అంత॥

పావనుడై ఫలము భ క్తి గలిగినదాకా
జీవించేటి ఫలమేది చింత దీరు దాకను
వేవేల ఫలమేది శ్రీ వేంకటేశు గన్నదాకా
భావించి తా దేవుడై తే ప్రత్యక్షమవునా ! ॥అంత॥

అ : 5–282

ప. గ మ ప పా । ద ని సా స ॥ స గ రి స ని । ద మ పా మ ॥
అం - త రం । గ - మె ల్ల ॥ శ్రీ - హా రి - । కొ - ప్పిం చ ॥

గా రి గా । మ గ రి స రీ - ॥ గా మ పా । ద ద మ గ రి ॥
కుం డి తే । - - - - - - ॥ విం త విం । త వి ధ ము ల ॥

గ మ ద మ ప । గ మ రి సా ॥
బం - ధ ము లు । వీ - డు నా ॥ ॥అంత॥

చ. రి గ మ గ రి । స ని సా స ॥ రి గ మ ప ద । మ గ మ ప ప ॥
మ ను జు డై - । ఫ ల మే ది ॥ మ రి జ్ఞా - ని । యౌ - దా - క ॥

గ మ పా ప । ద ద దా ద ॥ ప ద ని స ని । ద మ పా ప ॥
త ను వె త్తి । ఫ ల మే ది ॥ ద య క లు గు । దా - కా - ॥

ద ని స రీ । గ రి స స ని ॥ స రి గ మ గ । రి రి సా స ॥
ధ ని కు డై । ఫ ల మే - ది ॥ ధ - ర్మం - బు । సే యు దా క ॥

ప ద ద ద ద । ప ద ని స ని ॥ ద మ పా మ । గ రి సా - ॥
ఘ ని ఘ్నా - ళి । ఘ్ను ది సి తే - ॥ పా - సే న । భ వ ఘ్ను - ॥ ॥అంత॥

అవతారిక :

ఇందు నాయిక సౌందర్యమును సౌకుమార్యమును ఆమెతోడి పొందులయందలి ఆనందమును శ్రీవేంకటేశ్వరునకు చెప్పుచున్నారు. "ఆమె కొప్పునుండి విరులు వ్రాలుట వసంతమనియు ఆమె తనువల్లరియందలి తావులవలన కలుగు వేడి వేసవియనియు, ఆమె కొగిళులయందు నీపై వ్రాలెడి స్వేదబిందువులు తొలకరి జల్లులనియు, ఆమె చూపుల జల్లులు శరత్కాలపు వెన్నెలలనియు, ఆమెరతులయందు నింపెడి పులకలే హేమంతకాలమనియు, ఆమె వలపుల వంపులే శిశిరకాలమనియు" సఖి తన చెలియందు నిండియున్న ఋతు సంపదలను చెప్పుచు ఆతనికి ఆమెపై మోహము రెట్టించునట్లు చేయుచున్నది.

ఇందు అయ్యవారు ఉపమానములను చెప్పుటయందు తమకుగల నైపుణ్యమును అతి సున్నితముగా కనబరచుచున్నారేమో ననిపించుచున్నది.

శుద్ధవసంతం – ఆది

కాలములారును గలిగి నీకు నిదె
బాలకి యందే పైపై నీకు ! ॥పల్లవి॥

సతి కొప్పు విరులు జల జల రాలిన
లతల వసంతకాలము నీకు
కతగా దన మైకాకలు చూపిన
అతి వేసవికాల మప్పుడేనీకు ! ॥కాలము॥

కాగటి చెమటల కడునిను దడిపిన
కాగల తొలకరి కాలమది
వీగని చూపుల వెన్నెల చల్లిన
రాగిన మతికి శరత్కాలంబు ! ॥కాలము॥

లంచపు బులకల లలన నీరతుల
కంచపు హేమంత కాలమది
యెంచగ శ్రీవేంకటేశ వలపుసతి
పంచ శిశిరకాల వైభవ మాయ ! ॥కాలము॥

కృం : 26–88

ప. సనిదమ పమగరి । సగరిస । నిసధని ॥
కా - లము లా - రు ను । కలి గెనీ । - కు నిదె ॥

సరిగమ గరిగా । మపదని । సనిసా ॥
బా - ల కీయం - దే । పై - పై - । నీ - కు ॥ ॥కాలము॥

చ. సస దమప గమరి । పమగరి । సనిసస ॥
సతి కొ - ప్పువిరులు । జలజల । రా - లిన ॥

దనిసరి సనిసధ । నిసరిస । రిమగా ॥
లతలవసం - - త । కా - లము । నీ - కు ॥

గమపా దమపా । మపదని । సనిసస ॥
కతగా దనమై । కా - కలు । చూ - పిన ॥

సగరీ గగరీ సా । నిద మప । దనిసా ॥
అతిబే - సవి కా । లమప్పు డే । నీ - కు ॥ ॥కాలము॥

అవతారిక :

ఇందలి నాయిక స్వాధీనపతిక. ఈమె తన నాథునితో ప్రణయకలహములాడగా వారు ఇరువురు యెడమొగము పెడమొగములు కాగా అది చూచిన సఖులు "ఈమెయు నాతడును నవ్వుకొనుటలు, వారి సిగ్గులకే మూలములు, వారి కలికితనములు కాయపు కాకలను పెంపొందించుటకే మూలము" అనుచున్నారు.

రాగ లక్షణము :

పూర్వగౌళ ప్రాచీనరాగములలో నొకటి. కాని శంకరాభరణ జన్యమైనను, సంచార సందర్భములలో ఇతర రాగములలో కలసి పోవుచుండుట వలననేమో ఇది ప్రచారమునుండి తొలగిపోయినదని తోచుచున్నది. ఇట్లే ప్రాచీనరాగములయందు రసవంతములగు రచనలు రాగ స్వరూపమును కనబరచుటకును లేకుండుట వలన ఆరాగములిప్పుడు వాడుకయందు లేకుండ పోయినవి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 29 వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స గ రి గ స రి మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స

పూర్వగౌళ – రూపకం

ఇద్దరూ నెదిరించిరి ఇన్నిటికి మూలము
పొద్దు పొద్దుకు మనము బుద్ధి చెప్పనేటికే ! ॥పల్లవి॥

నెలవి నవ్విన నవ్వు సిగ్గులకు మూలము
కలికి తనము కాకల మూలము
పలుకులు లోలోనె పై కొనుటకు మూలము
వెలసె నన్నిపనులు వేగిరించనేటికే ! ॥ఇద్దరూ॥

కొనగోరి చెనకులు కోరికలకు మూలము
పెనగులాటలు కడు ప్రియమూలము
తనివోని కొసరులు తమకముల మూలము
యెనసె ధనంతధానె యెచ్చరించ నేటికే ! ॥ఇద్దరూ॥

మొగమొగాలు చూచుట మొక్కులకు మూలము
తగవులు కూటనికి చానెమూలము
నిగిడి శ్రీ వేంకటాద్రి నిలయుడు సతినేలె
పగటున నిక వేరే బాసడుగ నేటికే ! ॥ఇద్దరూ॥

కృం : 27–375

ప. - స రి మ గ ప ప ॥ ప మ గ గ రి రీ సా ॥
- ఇ - ద్ద రూ నెది ॥ రిం - - - - చి రి ॥

ప మ గా ప ద ప ద ని స ॥ రీ స ని ద పా ప మ గ రి సా ॥
ఇ - - న్ని టి కి - - - ॥ మూ - - - - ల - - - ము ॥

- గ ప పా ప ॥ ద ప మ గ మ రి గ పా ॥
- పొ ద్దు వొ ద్దు ॥ కు - - - మ - న ము ॥

- ద ద ప ద ని స ని ద ॥ పా - గ మ పా - ॥
- బు ద్ధి చె - - - ప్ప - ॥ నే - - టి కే - ॥ ॥ఇద్దరూ॥

చ. - ప ద ని స రీ ని స రీ ॥ స రి మ గ గ మ రీ సా ॥
- నె ల వి - - - న - ॥ వ్వి - న - న - - వ్వు ॥

- ని రి స ని స ద స ని ద ప ॥ ద ప మ గ ప ద నీ సా ॥
- సి - గ్గు - ల - కు - - - ॥ మూ - - - - - లము ॥

- ని స రి స రీ ॥ రి మ గా గ మ రీ రి గ సా ॥
- క లి కి - త ॥ - - - న - - ము - - ॥

స రి వ మ గ రి మ గ సా ॥ నీ రి స ని స స ద నీ సా ॥
ఖా - - - క - ల - కు ॥ మూ - - - - - - - లము ॥

- స స స సా - || ని స గ రీ స ని ద ని సా ||
- ప లు కు లు - || లో - - - లో - - - నె ||

- స రీ ని స ద ని || ప ద ని స ఎ స ని ద పా ||
- పై - కొ ను టకు || మూ - - - - - ల - ము ||

- ప ద ని ప ద ప || ప గ మా ప ద మ ప గ మ రి గ ||
- వె ల నె - న - || న్ని - - ప - ను - లు - - - ||

స రి రి రి మ గ మ || ప ద ని స ని ద ప మ గ రి సా ||
పే - గి రిం - - చ || నే - - - - - టి - శే - - || ||ఇద్దరూ||

అవతారిక :

ఈపదమునందలి నాయిక స్వాధీనపతిక, ప్రౌఢ. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని కృపాకటాక్షమునకు మురిసిపోవుచు " నీ సోయగము, నీమోవితీపులు, నీగోటి మదనరేఖలు, నీ చెట్టాపట్టాలు, నీచేసేటి సేతలు, యెడమెరుగని నీ కౌగిళులు, నీ మోహములు, నీ సరసములు, నామనసునకు తనువునకు పరవశమును కలిగించుచున్నవి. నీవు నాతో నాడిన మాటలు గురిగా నెల్లప్పుడును తలచుకొనుట తప్ప నాకేమియు వలదు." అని ప్రియునికి చెప్పుకొనుచు అమ్మవారగు అలమేలుమంగాదేవి ఆనందించుచున్నది.

రాగ లక్షణము :

నీలాంబరి ప్రాచీనరక్తిరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుకప్రకారము ఇరవై తొమ్మిదవ మేళమగు ధీరశంకరాభరణజన్యము. 'ప ని ద ని ప' అను ప్రయోగమున కైశికి నిషాదము పలుకుచున్నది. అదియే భాషాంగస్వరము. కొందరు లక్షణకారులు దీనిని 28వ మేళమగు హరికాంభోజి జన్యమనియూ, చెప్పియున్నారు. ఇదిన్యాయముకాదు. ఇందుకాకలి నిషాద ప్రయోగము ప్రధానముగానుండి సకృత్తుగా కైశికి నిషాదము పలుకుచుండుట వలన ఇది 29 వ మేళకర్త జన్యమనుటయే యుచితముగా తోచుచున్నది. విలంబకాలమున దీర్ఘములగు స్వరములను వొడుగులతో పలికించుకొనుచు ప్రస్తరించునప్పుడే యీ రాగచ్ఛాయలు బిప్పి నిండుదనము నిచ్చును.

ఆరోహణ : స రి గ మ ప ద ప ని స

అవరోహణ : స ని ద ని ప మ గ రి గ స ।

కొన్ని ప్రాచీనరాగములు ఆరోహణావరోహణములపైనను, జనకరాగములపైనను అంతగా ఆధారపడక కొన్నిస్వతంత్రములగు సంచార సందర్భములు గలిగి శోభించు చుండుట కర్నాటక సంగీతమునందు పరిపాటి. బేగడ, నీలాంబరి, ఆనందభైరవి, అఠాణా, దేవగాంధారి, మొదలగు రాగములిటువంటి కోవకు చెందినవి.

నీలాంబరి — రూపకం

ఉన్నవేమి గుఱిగావు వొద్దనుండి నీవునాతో
ఆన్నమాటలే గుఱుతు అప్పటికప్పటికి ! ॥పల్ల వి॥

చూపులకు గుఱుతు నీసోయగమైన మేను
తీపులకు గురి నీ తేనెమోవి
కోపములకు గుఱి నీగోరి మదన రేకలే
చేపట్లకు గుఱి నీ చెట్టాపట్టాలే ! ॥ఉన్న॥

చిత్తమునకు గుఱుతు నేసేటి నీచేతలే
హత్తి నాయాసకు గురి అంటుగాగిలి
మొత్తపు నవ్వుకు గురి ముంచిన నీసుద్దులే
గుత్తపు వలపులకు గురి నీమోహాములు ! ॥ఉన్న॥

పంతముల కెల్లా గురి పరచిన పానుపే
సంత సములకు గురి సరసములే
ఇంతలో (శ్రీ) వేంకటేశ ఇట్టె నన్ను గూడితివి
మంతనాల కెల్లా గురి మతి పరవశమే ! ॥ఉన్న॥

కృం: 26–302

ప. సా స ని ద ని స ని పా || ని ప ప మ మ గ రి ప మా ||
ఉ న్న - వే - - - మి || గు - ఱి - గా - - - వు ||

గ రి గా మ ప ద ప మ గ || రి గ మ ప మ గ గ రి గ స ||
వో - ద్ద నుం - డి - - - || నీ - వు - నా - - - తో - ||

స ప ప ప మ గ మ మ || రి గ మ ప మ గ మ గ మా ||
అన్న మా - - - ట లే || గు - ఱు - తు - - - - ||

మ గ మా పా స ని సా రీ గ || గ స సా - - ||
అ - ప్ప టి క - వ్వ టి - || కి - - - - || ॥ఉన్న॥

చ. ప ప పా ని ప ప ప మ గ || రి ప ప గ మా - - ||
చూ పు ల - - ఱు - - - || గు ఱు తు - నీ - - ||

రి గ మ ప ని ని̇ ద ప మ గ రి గ || మ ప మ గ సా - - ||
సో - య - గ - - - మై - న - || మే - - - ను - - ||

స స స ని̇ ధ ని̇ సా || స ప ప ప మ గ మా ||
తీ పు ల - - - కు || గు రి నీ - - - - ||

మ గ రి గ మ ప మ గ రి గ మ ప || మ గ గ రి గా సా ||
తే - - - నె - - - - - - - - || మో - - - - వి ||

మ గ మా ప ప ద ప మా || ప స స ని ద ని పా ||
కో - ప ము ల కు - - || గు జీ నీ - - - - ||

స ని సా రి రి గ స || స ని ద ని స రి స ని పా ||
గో - రి మ ద న - || రే - - - క - - - తే ||

మ గ మా పా ద ని ద ని స ద || ప ప ప ప మ గ మా ||
చే - - ప - - - - ట్లకు || గు జీ నీ - - - - ||

రి గ మ ప ద ప రి గ మ ప ద ప || మ గ గ రి గా సా ||
చె - ట్టా - - - ప - ట్టా - - - || లే - - - - - ||

||ఉన్న||

అవతారిక :

పద్మావతీ దేవిని తలచుకొనుచు విరహార్తుడైన శ్రీనివాసుడు ఆమె సౌందర్యమును ఊహించు కొనుచు తన చేతలయందు ఆమెకు వెగటు కలిగినదాయనియు, తన్ను విడచి యిప్పుడేడనున్నదో, యెట్లున్నదో యనియు పరితపించు చున్నా డని అయ్యవారు యీ పదము నందు నాయకుని విరహమును వర్ణించుచున్నారు.

రాగ లక్షణము :

దేశాక్షి ప్రాచీనములగు ప్రసిద్ధరాగములలో నొకటి. ఇప్పటి వాడుక ప్రకారముగా ఇది 29 వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి స ।

ప్రాచీనరాగములలో కొన్ని కాలక్రమమున మరుగునపడి వాటికి సన్నిహితములుగా నుండిన కొన్ని యితరరాగములు ప్రచారమునకు ఎక్కువగా వచ్చుట జరుగుచున్న ఒక సత్యము. ఉదాహరణకు స ని ద ని ద ప అను నప్పుడు కైశికినిషాదప్రయోగము గలిగి బిలహరి యనుపేరుతో భాషాంగముగా నుండిన రాగము దేశాక్షిని ప్రక్కకు నెట్టినది. ఇట్లే సామంతమును కేదారము, యీ కేదారమును నీలాంబరి ప్రక్కకు నెట్టివేయుట జరిగినది. ఇటువంటిరాగములు కర్నాటక సంగీతమునందెన్ని యో గలవు. ఇప్పటికిని దేశాక్షి రాగస్వరూపమును తెలియజేయుటకు మహోను భావుకులైన పురందరదాసులవారి గీతమొకటి ఆధారముగానున్నది. ఇంకను కొన్ని గ్రంథములయందు శైలదేశాక్షి నారాయణదేశాక్షి మొదలగు రాగములు కనబడుచున్నవి. కాని దేశాక్షికిని, వీటికిని అంతగా సంబంధము కనబడుటలేదు.

దేశాక్షి — ఆది

యేడనున్నదో యీతరుణి
చూడక చూచిన చూపులలోన ! ॥పల్ల వి॥

మేతల మరిగిన మీల పిల్లలకు
నింతలు నేరిపె యీతరుణి
కాంతాళించిన కన్నులనీళ్ళ
చెంతల నిండిన చెరువులలోన ! ॥యేడ॥

ముత్తెపు నవ్వుల మురిపెంబువ్వుల
యెత్తులేకట్టి యీతరుణి
లత్తిక మోవికి లంచముగాపై
మెత్తిన దంతపు మెరుగులలోన ! ॥యేడ॥

పసని చీకట్ల పలుమరుంద్రవ్వి
యిసుక పాతరలె యీతరుణి
కసిగాట్ల వేంకటపతి కౌంగిట
రసములొలుక నేరము లెన్నుచును ! ॥యేడ॥

కృం : 3–560

ప. సా రి గా ప మ గ | రి స రి గ | పా - - ||
యే డ ను న్న గో - | యీ - త రు | ణి - - ||

పా ద రీ స ని ద ప | ప ద ద ప | మ గ రి స ||
చూ డ క చూ - చి న | చూ - పు ల | లో - న - || ||యేడ||

చ. ద రీ స ని ద ద ప | ద రీ స ని | ద ద ద ప ||
మే - త ల మ ర గి న | మీ - ల పి | - ల్ల ల కు ||

ద రీ స ని చా ద ప | చా స స | సా - - ||
నిం - త లు నే రి పె | యీ త రు | ణి - - ||

ప ద స రీ గ మ గ రీ | సా గ రీ | స ని ద ప ||
కా - ళా - ళిం - చి న | క న్ను ల | నీ - - ళ్ల ||

ప ద ద రీ స ని ద ప | ప ప ద ప | మ గ రి స ||
చెం - త ల నిం - డి న | చె రు వు ల | లో - న - || ||యేడ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "అనేక జన్మముల నెత్తిన జీవునకు యీ దేహమెంతో ప్రియ మగుచున్నది ! వాని వరుసల నెన్నుకొనుచు భోగముల ననుభవింపుచు ఆశలకు లోనగుచు, తిరు వేంకటనాథుని కృపను గెలువక పంచేంద్రియములను గెలుచుట అసాధ్యమని యీదేహి తెలియ కున్నాడు" అని అయ్యవారు చెప్పుచున్నారు.

దేశాక్షి – ఆది

ఎవ్వరివాడో ఈ దేహి
యివ్వల నవ్వల నీ దేహి ! ॥పల్లవి॥

కామించు నూరకే కలవియు లేనివి
యేమిగట్టుకొనె నీదేహి
వాములాయ నిరువదియొక వావులు
యేమని తెలిసెనో యీదేహి ! ॥ఎవ్వరి॥

కందువ నిజములు గల్లలునడపి
యెందుకు నెక్కెనో యీదేహి
ముందర నున్నవి మొగిదసపాట్లు
యిందె భ్రమసీ నీదేహి ! ॥ఎవ్వరి॥

పంచేంద్రియముల పాలాయ జన్మము
యించుక యెఱుగడు యీదేహి
అంచెల శ్రీ వేంకటాధీశ నీకృప
వంచగ గెలిచెను వడి నీ దేహి ! ॥ఎవ్వరి॥

ప. దా స ని దా పా | మ గ ప ద | సా - - ||
ఎ వ్వ రి వా డో | యీ - డే - | హి - - ||

దా గ రీ స ని ద ప | ద ప మ గ | రి గ పా ||
య వ్వ ల న - వ్వ ల | నీ - దే - | హి - - || ||ఎవ్వరి||

చ. గ ప ద ద ద ప మ గ గ రి | స రి గ ప మ గ మ రి | గ స రి గ పా ||
కా - మిం చు నూ - - - ర కే | క - ల - వి - యు - | లే - - ని వి ||

- గ పా ద సా స ని ద ప | ప మ గా ప ద | సా - - ||
- యే - మి గ ట్టు - కొ నె | నీ - - దే - | హి - - ||

- స రి గ ప మ గ గ రి స ని ద ప | ద ప మ గ గ రి గా | ప ద స ని ద ప ||
- వా - ము - లా - - - య - నిరు | వ - ది - యొ - క | వా - - - వు లు ||

- గ పా ద రీ సా స ని ద ప | ద ప మ గ రి స రి గ | పా - - ||
- యే - మని తె లి - సె నో | యీ - - - దే - - - | హి - - || ఎవ్వరి||

అవతారిక :

జీవుడు వేరు వేరు జన్మముల నెత్తుచు ఆయాజన్మాలయందు తనచట్టునుండెడి ఇతరులతో తనయునిగా, తల్లిగా, తండ్రిగా, భార్యగా నుండుచు వేర్వేరు భాషలను మాట్లాడుచు అస్వతంత్రుడై యుండియు స్వతంత్రునివలె సంచరించుచు ఆపదలను పైనవేసికొని యెప్పటికో అప్పటికి కొండలరాయడగు తిరువేంకటనాథుని సన్నిధికి చేరవలెనని తన పుణ్యవశమున భావించుచున్నాడని అయ్యవారు గానము చేయుచున్నారు.

రాగ లక్షణము :

దేవగాంధారి ప్రాచీనరక్తిరాగము. భాషాంగము. ఈ రాగమునందు ని సా ని అనునప్పుడు కాకలి నిషాదము, ద ని ద అనునప్పుడు కైశికి నిషాదమును పలుకు చుండుటచేనిది 28వ మేళజన్యమా ? 29 వ మేళజన్యమా ? అను సందేహము లక్షణకారులకు కలుగుచునే యున్నది. ఇందు తరచుగా కాకలినిషాదమే పలుకుచుండుటవలన ధీరశంకరాభరణ జన్యముగా చెప్పి కైశికి నిషాదమును భాషాంగస్వరముగా నిర్ణయించుట న్యాయము. వెంకటముఖి సంప్రదాయమునను ఈ విధముగనే చెప్పియున్నారు.

ఆరోహణ : స రి గ రి మ ప ద ని స

అవరోహణ : స ని ద ని ద ప మ గ రి స

దేవగాంధారి – రుంపె

ఈ జీవునకు నేది గడపల తనకు
నేజాతియును లేక యిట్లున్నవాడు ! ॥పల్లవి॥

బహుదేహ కవచముల భారవేసినవాడు
బహుస్వతంత్రముల నాపదనొందినాడు
బహుకాలముల మింగి పరవశంబైనాడు
బహు యోనికూపములబడి వెడలినాడు ! ॥ఈ జీవునకు॥

పెక్కుబాసలు నేర్చి పెంపుమిగిలినవాడు
పెక్కునామములచే బిలువబడినాడు
పెక్కుకాంతలతోడ పెక్కుపురుషులతోడ
పెక్కులాగుల బెనగి చెండుపడినాడు ! ॥ఈ జీవునకు॥

ఉండనెన్నడు దనకు ఊరకున్నడులేక
యెండలను నీడలకు యెడతాకినాడు
కొండ(ల)లో నెలకొన్న కోనేటిరాయని
యండ జేరెదననుచు నాసపడినాడు ! ॥ఈజీవునకు॥

అ : 11(2)–56

ప. ని ద పా ప ॥ మ గ రీ రి ॥ రి స రి రి మ ॥ గ రి రి – ॥
ఈ – జీ వు ॥ న కు నే ది ॥ గ డ పల – ॥ త న కు – ॥

మ వ చా ని ॥ స ని చా ద ॥ ని ద పా మ గ ॥ రి మ పా – ॥
నే – జూ తి ॥ యును లే క ॥ ని – ట్లున్న – ॥ వా – డు – ॥ ॥ఈ జీవు॥

చ. రి రి రి రి ॥ రి మ గ రి రి ॥ రి స రి గ స ॥ రి స సా స ॥
బహు దే – హ ॥ క వ చ ము లు ॥ భా – ర వే – ॥ సి న వా డు ॥

స ని ధ ధ ధ ॥ ని స రి రి రి ॥ రి స రి మ మ ॥ గ రి రీ రి ॥
బహు స్వ తం – ॥ త్ర ము ల నా – ॥ ప ద నొం – – ॥ ది న నా డు ॥

మ గ రీ రి ॥ మ ప ద ద ద ॥ మ ప ద స స ॥ స ని ద ద ధ ॥
బ హు కా ల ॥ ము ల మ్రిం – గి ॥ ప ర వ శం – ॥ బై – నా – డు ॥

ని స రీ స రీ ॥ రీ మ గ రీ రీ ॥ రీ స స రీ గ ॥
బహు యో – ని ॥ కూ – ప ము ల ॥ బ డి వె డ లి ॥

సా రీ గ రీ గ రీ స సా ॥
నా – – – – డు – – ॥ ॥ఈ జీవు॥

అవతారిక :

ఇందు గురువుల ఆజ్ఞ మేరకు నడువుమని, తత్వజ్ఞానము మరువవలదని. శాంతగుణము వీడవలదని, వైరాగ్యంబున నుండుమని, తపస్సుచేయమని, గోవిందునితప్ప వేరొకరిని భజింపవలదని, దుర్జన సాంగత్యము చేయవలదని, తమ మనస్సునే అన్నమయ్యవారు వేడుకొను చున్నారు.

సంప్రదాయసిద్ధమైన యిట్టి భావములు శాళ్వపాకవారికి పూర్వులు యెవరైన గేయ రూపమున చెప్పినారో లేదోగాని అన్నమయ్యవారి యిట్టి రచనలు చూచినచో ద్రష్టలు తప్ప వేరొకరు చెప్పజాలరని తోచుచున్నది.

దేవగాంధారి – ఆది

నమ్మితి జుమ్మి వో మనసా నాకే హితవయి మెలంగుమీ
ముమ్మాటికి నేజెప్పితి జుమ్మి మురహరు నామమె జపించుమీ ! ॥పల్ల వి॥

తలచకుమీ యితర ధర్మములు తత్త్వజ్ఞానము మఱవకుమీ
కలగకుమీ యేపనికైనను కడు శాంతంబున నుండుమీ
వలవకుమీ వనితల కెప్పుడు వైరాగ్యంబున నుండుమీ
కొలువకుమీ యితర దైవముల గోవిందునినే భజించుమీ ! ॥నమ్మి॥

కోరకుమీ దేవ భోగములు గొనకొని తపమే చేకొనుమీ
మీరకుమీ గురువుల యానతి మెఱయ బురాణములే వినుమీ
చేరకుమీ దుర్జన సంగతి జితేంద్రియుడవై నిలువుమీ
దూరకుమీ కర్మ ఫలంబును ధ్రువవరదునినే నుతించుమీ ! ॥నమ్మి॥

వెఱవకుమీ పుట్టుగులకు మరి వివేకించి ధీరుడవగుమీ
మఱవకుమీ యలమేల్మంగకు మగడగు శ్రీ వేంకటపతిని
కెఱలకుమీ మాయాచారులను కేవల సాత్వికుడవు గమ్మి
తొఱలకుమీ నేరములను సింధు రక్షకునినె సేవించుమీ ! ॥నమ్మి॥

ప. రీ రి రిరీ రి స | రీ మ గ | గ రి రీ ||
న మ్మి లి జు మ్మి - | ఓ మ న | సా - - ||

రి మ పా ద ని స ని | ద ద ని ద | ద ప పా ||
నా - కే హి త వ యి | మె లం - గు | మీ - - ||

దా ని సా ని ద ద ద ప | పా - మ పా ద ప | మ గ గ రి ||
ము మ్మా - - టి కి నే - | చె - - ప్పి తి - | జు - మ్మి - ||

రి రి రి స రి మ గ రి | రి సా రి గ | రి స సా - ||
ము ర హా రి నా - మ మె | జ పిం చు - | మీ - - - || ||నమ్మితి||

చ. రి రి రి రి గ మ గ రి | రి స రి గ | స రి స స ||
త ల చ కు మీ - - - | యి త ర ధ | - ర్మ ము లు ||

స ని ధ ధ ని స రి స | రి రి రి | గ మ గ రి ||
త - త్త్వ - జ్ఞా - న ము | మ అ వ కు | మీ - - - ||

మ గ గ రి మ ప దా | మ ప ద ద | ద ని ద ప ప ||
క ల గ కు మీ - - | యే - ప ని | సై - - న ను ||

మ గ గ రి రి స రి రి | గ మ గ రి | రీ - - ||
క డు శాం - తం - బు న | ను ం - - డు | మీ - - ||

మ గ ద ద ని స ద ని | ని స రీ స | రీ రీ రీ రీ ||
వ ల వ కు మీ - - - | వ ని త ల | కె - ప్పు డు ||

రీ స రీ రీ గ మ గ రీ | స రీ గా స రీ | సా - - ||
సై - రా - గ్యం - బు న | ను ం - - - డు | మీ - - ||

ద ని స స స నీ ధా ని ద పా | మ ప ప మ | మ గ రి రి ||
కో లు వ కు మీ - - - - - | యి త ర సై | - వ ము ల ||

రి స రి రి రి గ మ | గ గ గ రి | సా - - ||
గో - విం - ధు ని నే - | భ జిం - చు | మీ - - || ||నమ్మితి||

అవతారిక :

అనుభవములు, ఆలోచనలు, పుట్టుటలు,గిట్టుటలు, చదువులు, మొదలగునవన్నియు పరమాత్ముడగు శ్రీ వేంకటేశ్వరుని చేరుటకొరకు, తెలియుటకొరకు జీవులుచేయు ప్రయత్నములే నని అయ్యవారు ఈకీర్తనమునందు చెప్పుచున్నారు.

దేవగాంధారి – త్రిపుట

తలచినవన్నియు దనకొరకే వెలిం
దెలియుట దనలో దెలియుట కొరకే ! ॥పల్లవి॥

ఉదయ మందుట భయముడుగుట కొరకే
చదువుట మేలు విచారించుట కొరకే
బ్రతుకుట పురుషార్థ వరుండౌట కొరకే
యెదిరింగనుట తన్నెరుంగుట కొరకే ! ॥**తలచిన**॥

తగులుట విడివడి దలంచుట కొరకే
నొగులుట కర్మమనుభవించుటకొరకే
చిగురౌట కొమ్మయి చెలంగుటకొరకే
బెగడుట దురితంబెడబాయుట కొరకే ! ॥**తలచిన**॥

యీవలం జేరుట **ఆవలి**కొరకే
ఆవలినుండుట యీవలికొరకే
ఈవలనావల నెనయందిరుగు చెల్లా
శ్రీ వేంకటేశ్వరుం జేరుటకొరకే ! ॥**తలచిన**॥

ఆ : 2–71

ప. ప ప॑ । ద॑ ని॑ ద పా ॥ మ మ గ । గ రి రీ ॥ రి రి స । రి మ గ రి ॥
త ల । చి - - న ॥ వ - - । న్ని - యు ॥ త న - । కొ - ర - ॥

రీ - । రీ సా ॥ స స ని॑ । ధా ధా ॥ ని॑ సా । రి స రీ ॥
కే - । వెలిం ॥ తెలి - । యు ట ॥ త న । లో - - ॥

రి రి మ । గ రి రి స ॥ రి రి మ । పా - - ॥
తెలి - । యు - ట - ॥ కొ ర - । కే - - ॥ ||తలచిన||

చ. ప ప మ । దా దా ॥ ని సా । స॑ ని॑ దా దా ॥
ఉ ద - । య మం ॥ దు ట । భ - - య ॥

ద॑ ని॑ సా । రీ॑ స రీ॑ ॥ రీ॑ మ గ । గ॑ రీ॑ రీ॑ ॥
ము - డు । గు - ట ॥ కొ ర - । కే - - ॥

ద ద ని । సా స॑ ని ॥ ద ని ద । ద ప ప ప ॥
చ దు - । వు ట - ॥ మే - - । లు - వి - ॥

పా ద॑ ప । మ గ రి స ॥ రి మ గ । రీ రీ ॥
చా - - । రిం - చు ట ॥ కొ ర - । కే - ॥

స స స॑ ని॑ । దా దా ॥ ని॑ సా । రి స రీ ॥
బ్రతు - - । కు ట ॥ పు రు । షా - ర్థ ॥

రి॑ మ॑ పా । ద॑ ని॑ ద॑ పా ॥ మ మ గ । గ రి రీ ॥
ప - రుం । డో - - ట ॥ కొ ర - । కే - - ॥

ద దా । గ॑ రీ॑ స స ॥ స॑ సా - ని॑ । ద॑ ని॑ ద॑ పా ॥
యె ది । రిం - గ ను ॥ ట - - - । త - - - ॥

ప ద॑ ని॑ ద॑ । పా మ గ ॥ రి రి స । రీ॑ - మ॑ పా ॥
న్నె రుం - - । గు ట - ॥ కొ ర - । కే - - - ॥ ||తలచిన||

అవతారిక :

జీవునికి జన్మసార్థకతను కలిగించునవి యేవి? బరువగు తనువును మోయుచు, ఆ గల చైతన్యమును తెలిసికొనుట, "అయ్యో! జీవితమంతయు వృథాయైనదే"యని విలపించక పరమాత్ముని యెరుంగుట యొక ఫలము. తిరువేంకటనాథుడు దేవదేవోత్తముడని తెలుసు ఆదేవుని ఆరాధించుట యొకఫలమని సులభశైలిలో అన్నమయ్యవారు ఈ కీర్తన చెప్పుచున్నారు.

దేవగాంధారి – ఆది

కలిగి(న)మతి పృథాగాకుండా
అలరుచు పుణ్యంబగుఫలము ! పల్లవి॥

ఒనరిన ఈ భవ ముసు రనకుండ
ఘనుడే జీవుడు గల ఫ(లము)
తనువుమోచి చైతన్యాత్ముని మతి
గనుచే వివేకముగల ఫలము ! ॥కలిగి॥

చేసిన పుణ్యము చెడిపోకుండ
శ్రీ సంపద మెరసిన ఫలము
ఈసుల లేసుల యితర దూషణల
బాసుచు అపురూపపు ఫలము ! ॥కలిగి॥

హరి గొలిచియు మిథ్యగాకుండ
విరసముడిచి చదివిన ఫలము
తిరువేంకటగిరి దేవుని సరిగా
పురుల గొలువనిదె బహుఫలము ! ॥కలిగి॥

ప. మ ప ద ని స స స ని | దా $\overline{\text{ద ని ద}}$ | పా - - ||
క లి గి న మ తి వృ థా | గా కుం - - | డ - - ||

మ గ రి రి రి స రి రి | గ స రి స | సా - - ||
అ ల రు చె వు - ణ్యం - | బ గు ఫ ల | ము - - || ||కలిగిన||

చ. స ని ద ద ని స రీ స | రీ మ గ రీ | రీ రీ ||
ఒ న రి న యీ - భ వ | ము సు ర న | కుం డ ||

రీ స రీ గ స రీ స ని | ద ద స ని | సా - - ||
ఘ ను డీ - జీ - వు ఁడు | గ ల ఫ ల | ము - - ||

ద ని స ని ద ని ద ప | ప మ పా | మ గ గ రి ||
త ను వు మో - చి చై - | త - న్యా | త్మ్ని మి తి ||

రి రి రి రి గ మ గ రి | స రి గ స | రి స సా ||
గ ను చె వి వే - క ము | గ ల ఫ ల | ము - - || ||కలిగిన||

అవతారిక :

ఈ కీర్తనమునందు చరాచర ప్రపంచము నందలి పరమాత్మని లీలలు అయ్యవారు ప్రత్యక్షములగునట్లు తాము దర్శించినది చెప్పుచున్నారు. "పాపములుకొన్ని, పుణ్యములుకొన్ని యని చెప్పుచున్నారు. ఇవి స్వర్గనరకములయందు జీవులకు కష్టసుఖములనిచ్చునట. దేహాముల నెత్తుచున్న జీవుడు సుఖములకు పోతరించి కష్టములకు అంగలార్చుచు పొరలాడు చున్నాడుకదా! జీవులను కొందరిని స్త్రీలుగను కొందరిని పురుషులుగను సృష్టించి చీకటి వెలుగులయందు వారికి అనుభవములను ఏర్పరచుచున్నావు. ఘనమగు సంసారపు టిరకాటములలో బడి కలవరించుటలు కొంత. జీవులకు యిట్టి సుఖ దుఃఖములలో పొరలాడుటకే పట్టుచున్నదిగదా సమయము. జ్ఞానము, కర్మము అనునవి యింకను విచిత్రముగా నున్నవి నీకు శరణని మ్రొక్కి నీదాసులై వెలసిన వారికి యీ పొరలాటము లేవియును ఉండవట. పట్టి చూచితే ఒక్కటియు నిజముగాదు జీవులు మాయామయములగు బ్రతుకులయందు పొరలుచున్నారు అను పరమసత్యములను అన్నమయ్య చిన్నచిన్న మాటలతో సామాన్యులకు సహితము అర్థమగు రీతివి చెప్పుచున్నారు.

దేవగాంధారి–ఝంపె

ఒరసి చూడబోతే నొకటీ నిజము లేదు
పొరల మేను ధరించి పొరలగ బట్టెను ! ॥పల్లవి॥

పాతకములటకొన్ని బలు పుణ్యాలట కొన్ని
యీతల స్వర్గనరకాలిచ్చేనట
యేతుల నందుగొన్నాళ్ళు యిందు గొన్నాళ్ళు దేహికి
పోతరించి కాతరించి పొరలనే పట్టెను ! ॥ఒరసి॥

పొలతులట కొందరు పురుషులట కొందరు
వెలుగును జీకట్లు వివారమట
కలవరింతలుగొంత ఘన సంసారము గొంత
పొలసి జీవులు రెంటా బొరలగ బట్టెను ! ॥ఒరసి॥

ఒక్కవంక జ్ఞానమట వొక్కవంక గర్మమట
మ్రొక్కి యిహపరాలకు మూల మిదట
తక్కక శ్రీ వెంకటేశు దాసులై గెలిచి రట
పుక్కిట నిన్నాళ్ళు రెంటా బొరలగ బట్టెను ! ॥ఒరసి॥

ప. - దనిసా సనిదా | నిదపా దపమగరి ||
- ఒరసిచూ - - | డ - - బో - - - తె ||

- సనిధా నిసరిస | రిమపదప ద ||
- ఒకటీ ని - జ - | ము లే - - - దు ||

- సనిదా నిసరిస | రిరిగమగరిరి ||
- బొర ల మే - - - | నుధరిం - - - చి ||

రిసరిగా సారిగరిగ || రిససా సనిదనిదప ||
- బొర ల గ - - - - || బ - - ట్టె - ను - - - || ||ఒరసి||

చ. - పపపాప | దపమగరిరిరి ||
- ఒక్కవంక | జ్ఞా - - - నమట ||

- మపదనిదపపా | దపమగరిరిస ||
- ఒక్కవం - - - క | క - - - ర్మమట ||

- సాసనిధధ | నిసరిసరిరి || - సరిగాసరి | సా - - - ||
- మొక్కి - యిహా | ప - రా - లకు || - మూ - లమిద | ట - - - ||

పపపా | దపమగరిరి || రిమపదాదపమ | దదనిసస ||
తక్కుక్రీ | వెం - క - టేశు || దా - సు లై - - - - | గె లి చి ర ట ||

రిరిరిగమ | గరిరిరిరి || సరిగసరిస | సనిదదనిదప ||
పుక్కిటని - | న్నా ళ్లు రెం - టా || బో - ర ల గా - | బ - - ట్టెను - - ||
||ఒరసి||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక స్త్రీయ. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని కృప తనపై కలుగగా "స్వామీ! నేను నీ పాదములే నమ్మియున్నదానను. ఎక్కువ తక్కువ మాటలాడెదు దాననుగాను. నీవు చెప్పినట్లు ఎల్లప్పుడును చేసెడిదానను. నాకడ దాపరికములు నీకేలా! నీ కౌగిటియందు అనవరతము అమరియున్న దానను. ఇంకను జాగులేల చేసెదవు? చెక్కులు నొక్కిన పరవశించెడి దానను. నీ సన్నలలో మసలెడి దానను. చిత్తగించి నాపై దయ యుంచుము. నా యందు ప్రేమగలవాడవు. యింత పచ్చి సేయనేలా?" అని అతనితో విన్న వించు కొనుచున్నది,

దేవగాంధారి–రూపకం

చిత్తగించి మాపై దయసేతువుగాక
బత్తిగలవాడవింత పచ్చిసేయనేల ! ॥పల్లవి॥

మక్కువ నీ పాదాలు మరిగిన దాన నేను
యెక్కువ తక్కువ మాట లికనేలా
చెక్కులు నీవు నొక్కగా నేద దేరినట్టిదాన
పక్కన నంతేసి వేరే పరాకులేలా ! ॥చిత్త॥

చేరి నీకు నే పొద్దు చెప్పినట్టు నేనేదాన
కూరిమినీలో వట్టి గుట్లేలా
మేరతో నీ సన్నలతో మెలగేటి యట్టిదాన
గారవించితివి నన్ను కడమ మరేలా ! ॥చిత్త॥

కందువ నీ కౌగిటికి గలిగిన యట్టిదాన
చందాలు సేసుక వట్టి జాగులేలా
యిందుకే శ్రీ వేంకటేశ యిట్టె నన్ను గూడితివి
చెందెను నీ దయ నాపై చింత లికనేలా ! ॥చిత్త॥

ప. - ఱ ని సా స || స ని ని ద ద ప ప మ మ ||
- చి త్త గిం చి || మా - - - పై - - - ద య ||

గ మ పా ని ద ద ప ప మ మ గ || గ రి రి సా - - || - ని స ని ధ ఫా ||
నే - - తు - - - వు - - - || గా - - క - - || - బ త్తి గ - ల ||

ని స గా మ || ప ని సా స స ని ని ద ద ప || ప మ మ గ గ రి రి సా ||
వా డ విం త || ప - - చ్చి నే - - - య - || నే - - - - - - - ల ||చి త్త||

చ. - స స స సా || ని స మ గ గ రి రి స ని || ని ధ ఫా ని సా - ||
- మ క్కు వ నీ || పా - - - దా - - - లు || మ - రి గి న - ||

స ని సా గ మా ప || - మ గ మా ప పా || ని ద ద ప ప మ మ గ గ రి రి స ||
దా - - న నే ను || - ఎ - క్కు వ శ ||క్కు - వ - మా - - - ట - - - ||

గ మ ప ని సా ని ద ద ప ప మ || పా - - - - || - ప ని స సా ||
లి - క - - నే - - - - - || లా - - - - || - చె క్కు లు ని ||

ని స మ గ గ రి రి సా || - ని స సా రి స స ని ని || ని ద ద ద పా ప ||
వు - న్నా - - - క్క గా || - నే ద దే - - - - రి || న - - ట్టి దా న ||

- ని స గా మ || మ గ గా గా గ రి రి స ||
- ప క్క న నం || తే - - సి వే - - రే ||

- ప ని స రి ని స ని || ని ద ద ప ప మ మ గ మా ||
- ప - రా - - - కు || లే - - - - - - - లా || ||చి త్త||

అవతారిక :

ఈ కీర్తనమునందు "చక్రాయుధుడవగు నీవు మాకు కలవు. ఈరసపు పగలు లేవు. మా కెదురునూ లేదు. నీనామము మానాలుకలయందు నిలిచియున్నది. పరులను వేడుటకు యిక చోటేది ? నీభక్తిగల మాయాత్మలయందు ఇహపరములు రెండింటికిని మమ్ములను నతీతులజేయగల తిరు మంత్రము మాకడనే యున్నదిగదా! మాకు కలిమిగాక గడములెట్లు కలుగును? ఓ తిరు వేంకటనాథా ! నీశరణాగతులమగు మాకు విచ్చిన విరివుటిదిగాక వేరువిధమగు భవమెట్లు గలు గును?" అని అయ్యవారు హరి సంకీర్తనామహత్మ్యమును గానముచేయుచున్నారు.

దేవగాంధారి – రుంపె

కలదు తిరుమంత్రము కలదివాము బరము
కలిమి గలుగు మాకు గడమే లేదు ! ॥పల్లవి॥

కమలాక్ష నీవు మాకు గలిగియుండగ భూమి
నమరలేని దొకటి నవ్వలలేదు
నెమకి నాలుకమీద నీనామము మెలగగ
తమితో బరుల వేడ చా జోటులేదు ! ॥కలదు॥

శౌరి నీ చక్రము నాభుజము మీవనుండగాను
ఘోరసపు బగ లేదు యెదురూ లేదు
చేరువ నీ సేవ నాచేతులపై నుండగాను
తీరని కర్మపు వెట్టిదినమూ లేదు ! ॥కలదు॥

అచ్యుత నీపై భక్తియాతుమలో నుండగాను
రచ్చల బుట్టిన యపరాధిమూ లేదు
నిచ్చలు శ్రీ వెంకటేశ నీశరణాగతుండగా
విచ్చిన విడే కాని విచారమే లేదు ! ॥కలదు॥

ప. ద రీ స స ని | దా ద పా || మ ప ద స ద ప మ గ | రి రి సా - ||
క ల దు తి రు | మం త్ర ము || క ల ది - హా - ము - | ప ర ము - ||

స ని ధ ధ రి స | రీ గ మ గ రి రి ||
క - లి మి గ లు | గు మా - - - కు ||

మ ప ద ని ద ప | ద ప మ గ రీ మ ప దా ||
గ డ మే - - - | లే - - - - - దు - - || ||కలదు||

2. ని స రీ గ గ రి సా స ని | దా ద పా ||
క - ల - దు - తి రు - | మం త్ర ము ||

మ ప ద రీ స ని ద ప మ గ | రి రి సా - ||
క - ల - ది - హా - ము - | ప ర ము - ||

చ - మ గ రీ రి | రి ని ద పా ప || - ప మ పా పా ద ప | మ గ రీ రి ||
- క మ లా క్ష | నీ - వు మా కు || - గ లి గి యుం - - | డ గ భూ మి ||

- స రి గా స రి | సా స ని ధ ధ || ధ ని సా రీ - | గ మ గ రి రీ - ||
- న మ ర లే - | ని దొ - క టి || న - వ్వ ల - | లే - - - దు - ||

- ద ని దా పా | ప ద ని ద మ ప ద ప మ గ || రి మ ప ద ప | ద ని స సా ||
- నె మ కి నా | లు - క - మీ - - - ద - || నీ - నా మ ము | మె ల గ గ ||

రీ రీ రీ రీ | గ మ గ రీ రీ || స రీ గా స రీ స | స ని ద ప మ గ రి మ ప ద ||
త మి తో ప | రు ల వే - డ || తా - - చో - టు | లే - - - - - దు - - - ||

ద రీ స స ని | దా ద పా ||
క ల దు తి రు | మం త్ర ము ||

అవతారిక :

సంధ్యావందనములు జరుపుకొనుచు, యజ్ఞయాగాదులను చేసికొనుచు, డాంబికములైన బహిరానములు అయ్యవారిని "నియమరహితులై శ్రీ వేంకటేశ్వరునిపై పాటలు పాడుకొనుచు తిరుగుచున్నారు. బ్రాహ్మణ్యమును చెడగొట్టినారు" అని విమర్శించిరోయేమో, వైష్ణవాచార్యులను సేవించుట, విష్ణుభక్తులను పూజించుట, వారితో సహవాసములనుండుట, సర్వకాల సర్వావస్థలయందును తిరుమంత్రమును జపించుట, కంతుగురుడగు వేంకటనాథుని సంతర్పణల యందు కాలముగడపుట, మొదలగు పనులే మాకు నిత్యవిధులు. రామానుజగురువుల మతమేయిది" యని అయ్యవారు ఈకీర్తనమునందు నిజమగు వైష్ణవులు నడచుకొను విధమును స్పష్టముగా వివరించియున్నారు.

ఇంతవరకు దొరకిన అన్నమాచార్యులవారి రచనలయందు కేదార రాగము కనబడుట లేదు. తాళ్ళపాకవారి కాలమునకు కేదారము కూడా బహుళ ప్రచారమున నుండియుండవలెను. ఏలనగా ఘనరాగ పూర్వపంచకమునందుగల నాట, ఆరభి, వరాళి, శ్రీరాగములను అతివిస్తృతముగా వీరు ఉపయోగించియున్నారు. ఇందు ఆరభి, గౌళ, కొంచెము సకృత్తుగా కనబడుచున్నను వాని యందు అధ్యాత్మ, శృంగార రచనలు కనబడుచున్నవి. అట్లే ఘనరాగ ఉత్తరపంచకమునగల సాళంగనాట, రీతిగౌళ, మేచబౌళి, నారాయణగౌళ, కేదార యీ రాగముల యందును రచనలుండియుండును. ఇందు సాళంగనాట, మేచబౌళి, రీతిగౌళల యందు రచన లెక్కువగానున్నను నారాయణగౌళ యందు మాత్రము పూర్వపంచకమునందలి ఆరభి వలెనే సకృత్తుగానున్నవి. కేదార దొరకనేలేదు. కనుక యీ కీర్తనమును కేదారయందు స్వరపరచు ప్రయత్నము జరిగినది. ఇంకను వెలుగు చూడవలసిన తాళ్ళపాకవారి రచనల యందెవటైనను యీరాగముండునేమో వేచి చూడవలసియున్నది.

రాగ లక్షణము :

ఇది ఘనరాగ ఉత్తరపంచకమునందలి రాగము.

ఆరోహణ : స మ గ మ ప ని స

అవరోహణ : స ని ప మ గ రి స ।

ఇది యిప్పటి వాడుకప్రకారము 28వ మేళమగు శంకరాభరణ జన్యము. గ మ ద ప మ గ రి స అనుప్రయోగము పూర్వాచార్యుల రచనలయందక్కడక్కడ కనబడుచున్నది. దీనిని నిజమునకు

సామంతమునుండి పేరు చేయుట కొంత కష్టమే. సామంతమునందుగల ప్రకృతిధై వతము కైశికి నిషాదముగా పరిణమించి నీలాంబరి అవతరించినది. ఈ రెండురాగములకు బహుసన్నిహితముగా నుండెడి కేదార తాళ్ళపాకవారి కాలమునకే లుప్తమై పోయినదా యను సందేహము కలుగు చున్నది. కాని త్యాగరాజస్వామి మొదలగు తదుపరి వాగ్గేయకారులు కేదారయందు రచనలు చెప్పియుండుట వలన రాగస్వరూపము నేటికిని మనకు నిలిచియున్నది.

కేదార – ఆది

సహజ వైష్ణవాచార వర్తనుల
సహవాసమె మా సంధ్య ! ॥పల్లవి॥

అతిశయమగు శ్రీహరి సంకీర్తన
సతతంబును మా సంధ్య
మతి రామానుజ మతమే మాకును
చతురత మెఱసెన సంధ్య ! ॥సహజ॥

పరమ భాగవత పదసేవనమే
సరవి నెన్న మా సంధ్య
సిరివరు మహిమలు చెలువొందగ వే
సరక వినుచె మా సంధ్య ! ॥సహజ॥

మంత్రకెక్క తిరుమంత్ర పఠనమే
సంతతమును మా సంధ్య
కంతుగురుడు వేంకటగిరి రాయని
సంతర్పణమే మా సంధ్య ! ॥సహజ॥

అ : 5-10

ప. స స ని సా ప ప మ | గా గ రి | స స స ని ||
స హ జ వై ష్ణ వా - | చా ర వ | - ర్త ను ల ||

స మ గ రి స రి రి గ | గ స సా | - - - - ||
స హ వా - స మె మా - | సం - ధ్యా | - - - - || ||సహజ||

చ. గ మ ప మ గ రి సా | ని స ని ఫ | నీ స స ||
అ తి శ య మ గు శ్రీ | హా రి సం - | కీ ర్త న ||

స మ గ మ ప ని స ని | ప మ పా | - - - - ||
స త తం - బు ను మా - | సం - ధ్యా | - - - - ||

ప మ గ మ ప స స ని | స మ గ రీ | స ని స స ||
మ తి రా - మా - సు జ | మ త మే - | నా - కు ను ||

ప స స ని ప ప ప మ | గ రి స ని | సా - - ||
చ తు ర త మె అ సి న | సం - - | ధ్యా - - || ||సహా జ||

అవతారిక :

ఈ రచనయందు అయ్యవారు అహోబలేశ్వరుని కీర్తించుచు "ఏమయ్యా పరస్పరము విరుద్ధముగా నున్నవి కదా నీచర్యలు ! హిరణ్యకశిపుని యురము చీల్చెడి వేళ ప్రహ్లాదుడెదుటనే యున్నాడుగదా ! తనువిచ్చిన తండ్రికన్న జగత్పితవు నీవే తనకెక్కువని అపరమభక్తుడు భావించినాడా ! దేవతలందరికి పూజనీయుడగు రుద్రునితో యుద్ధముచేసి జయించితివి. తమ దేవునిపై శత్రుత్వమునుచూపిన నిన్ను ఆదేవతలెట్లు కొలుచుచున్నారో కదా ! ఇట్లే నీవు ఏనుగునకు శత్రువైన సింహము రూపము ధరించితివి. ఆ ర్తియందున్న గజరాజునురక్షించితివి. ఇది యెట్లు పొసగినదయ్యా! మనుజులు నివసించెడి గృహములందుడెండి స్తంభమునుండి ఆవిర్భవించి ఇందు గలడందు లేడను సందేహమువలదు అను వాక్యమును రూఢిచేసితివి. పూజాగృహములందు నిన్ను పూజించి దూరముగా తొలగి నీదృష్టికి చాటుగానున్నామని దుష్కృత్యములు చేయు మానవులకు అంతటను నీవున్నావను భీతిని కలిగించిన నిన్నెవరుపూజింతురు? వెంకటగిరియందు వెలసి శృంగారమూర్తివై అమ్మవారగు ఆదిలక్ష్మిని అహోబలేశ్వరమున వెలసిన వోనరసింహా అమ్మవారగు శ్రీమహాలక్ష్మిని తొడపై కూర్చుండబెట్టుకొని యున్నావు. చిత్రముగానున్నవి సుమా నీ లీలలు" అని కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

అహిరినాట 29వ మేళమగు ధీర శంకరాభరణ జన్యము. వక్రషాడవము. ఇందు పూర్వుల రచనలు కానవచ్చుటలేదు. త్యాగరాజస్వామి కాలమున ప్రసిద్ధమై యుండవచ్చును.

ఆరోహణ : స మ గ మ ప ద ని స

అవరోహణ : స ని ప ద ని ప మ గ స

ఇందు స్వరములు సందర్భములు ఆరోహణావరోహణములను దృష్టియందుంచుకొని ప్రస్తుతించుకొనినచో, ఇదియు సొంపగు శంకరాభరణ జన్యరాగములలో నొకటిగా చేరును.

అహిరినాట – ఆది

అరు దరుదిగతి యహోబలేశ్వర
పొరిచొరి చాసులు పొగడుట యెట్లు ! ॥పల్ల వి॥

యెదుట జింతించితివి హిరణ్యకశిపుని
అదెప్రహ్లాదుడు బంటగుచెట్లు
కదిసిన రుద్రుని గర్వమడచితివి
గుదిగొని దివిజులు కొలుచుట యెట్లు ! ॥అరు॥

ఘనసింహాకృతి నైకొని వుంటివి
యెనయగ గరి గాచినదెట్లు
పవివడి కంబము పగుల వెడలితివి
మునుజులు పూజించి మరుగుట యెట్లు ! ॥అరు॥

సరవితో వీర రసమున మించితివి
అరయగ శృంగారి వౌచెట్టు
సిరివుర మెక్కెను శ్రీ వెంకటాద్రిని
యిరవుగ నీ తొడ యెక్కుట యెట్లు ! ॥అరు॥

అ: 8–286

ప. స మ గ మ ప మ గ మ | ప ప స ని | ప మ గ మ ||
అ రు ద రు దీ - గ తి | అ హో - బ | లే - శ్వ ర ||

ప ద ని స స ని ప మ | గ మ ప మ | గ మ గ స ||
పొ రి బొ రి దా - సు లు | పొ గ డు ట | యె - ట్టు - || ||అరు||

చ. ప ద ని పా ద ప మ | ప ప స ని | ద ని స స ||
యె దు ట చిం చి తి వి | హి ర - ణ్య | క శి పు ని ||

స మ గ మ ప మ గ మ | ప ద ని ని | ని ప పా ||
అ దె ప్ర - హ్లా - దు డు | బం - ట గు | చె - ట్లు ||

మ గ మ ప స ని స స | స మ గ మ | గ గ స స ||
క ద సి న రు - ద్రు ని | గ - ర్వ మ | డ చి తి వి ||

స స స ని ద ని స ని | ప ద ని ప | ద ప మ గ ||
గు ది గొ ని ది వి జు లు | కొ లు చు ట | యె - ట్లు - || ||అరు||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక జాణ, ప్రౌఢ. ఈమె తన చిడిముడులు చెలిమిక త్తెలకు చెప్పుకొనగా వారిలో ఒకతె '' ఏమయ్యా ! సతీపతుల నడుమ బాలయలుకలు కలుగవా ? మచ్చికలు చల్లుచు యాపె నీతో మాటాడలేదా? అటువంటి యాపెను నీవిట్లనవచ్చునా ? నీకు వీడెమిచ్చి నీతో వేడుకలు నెరపలేదా ? ఆపెనే తిట్టవలెనా ? నీకొగిళ్ళయందు కరగిన యాచెలిని యిఁత ఆగడముచేసి యిప్పుడు మాకే వంకలు దిద్దుచున్నావా? ఓ శ్రీవేంకటేశ్వరుడా ! మా యింతిని కాదనక యేలుకొనుమయ్యా !" అని స్వామికి మనవిచేయు చున్నది.

అహిరినాటు – రూపకం

నీవేల లేదనేవు నీ సతితోను
కావరించి పడుగాక కాదనకు మికను ! ॥పల్లవి॥

మచ్చికలు చల్లుచు నీతో మాటలాడి నీకు నేడు
ఇచ్ఛకము నెరపదా ఇందాకను
అచ్చమైన ఆపెనే పో అన్న సుద్దులెల్లా నేను
ముచ్చటగా మరియేల మూసి దాచే విపుడు ! ॥నీవేల॥

వీడెమిచ్చి నీతోను వేసాలు వేసుకొంటా
యీడ నిట్టే వుండదా యిందాకను
యేడనైనా గాని యాపె నిన్నిటా నే దిట్టితిబో
ఆడని (నీ) వాదు లేటికి అణచేవు యిపుడు ! ॥నీవేల॥

సరి నిన్ను గాగిలించి సరసములాడు కొంటా
యిరవుకొని వుండదా ఇందాకను
అరిది శ్రీవేంకటేశ ఆపెనే పో కొసరితి
గరిమ మమ్మేల వొక్కటినేనే విపుడు ! ॥నీవేల॥

కృతం : 26–501

ప. సా స ని నీ పా || గ మ ప ద ప ప మ గ మా ||
నీ వే - - ల || లే - ద - నే - - - పు ||

గ మ పా - మ గ గ స || స ని స మ గ మ ప మ గ మ పా ||
నీ - - - - - స తి || తో - - - - - - - - - ను ||

మ గ మా ప ద నీ పా || ప స నీ స మ గా సా ||
కా - వ రిం - - చి || ప - డు గా - - క ||

స ని ప ద నీ ప పా ప మ || ప మ మ గ గ స స మ గ మ పా ||
కా - - - ద న కు - - || మి - - - క - - - - - ను || ||నీవేల||

చ. ప మ మ గ గా గ స || స నీ ఫ ధ నీ ఫ నీ ||
మ చ్చి క - లు - చ || ల్లు - చు - నీ - తో ||

స ని సా స మ గా || గ మ ప మ మ గ గా సా ||
మా - ట లా - డి || నీ - కు - నే - - డు ||

స ప ప ప మ గ మా || గ మ ప ద ని ప ||
ఇచ్చ క - - - ము || నె ర ప దా - - ||

ప స స ని నీ పా - మ || పా - - - - ||
ఇం - దా - - క - - || ను - - - - ||

గ మ పా పా స ని సా || స మ గ మ ప మ మ గ గ స ||
ఆ - చ్చ మై - - న || ఆ - వె - నే - - - పో - ||

స మ గా గా గ స || స ని ప ద నీ పా ప ||
ఆ - న్న సు - ద్ధు || లె - ల్లా - - నే ఉ ||

ప ప సా సా || నిˇ సˇ నీˇ పదనీˇ పా ||
ము చ్చ టి గా || మ - రి యే - - ల ||

మ గ మా పా ద ప ప మ మా || మ గ స మ గ మ పా - ||
మూ - సి దా - - చే - - || వి - పు - - - డు - ||

సా సˇ నిˇ నీˇ పా || గ మ ప ద ప ప మ గ మా ||
నీ యే - - ల || లే - ద - నే - - - వు ||

అవతారిక :

'వేద వేదాంతములు నిన్ను విశ్వమున కధిపతివని చెప్పుచుండగా, క్షుద్ర దేవతలతో పాటు నిన్నూహించి కొలుచుట తెలివి లేని తనము కాదా! ఎందు చూచినను నీ చందము విశ్వాతీతమని, అవాఙ్మానసగోచరమని వినబడుచునే యున్నది. అట్టి నిన్నెరుంగక యుండెడి తెలివి యేటి తెలివి ? ఇది యెట్లున్నదనగా బంధమోక్షములను ఒక కాడికి కట్ట జూచెడి బుద్ధి హీనుని తలపువలె నున్నది. పాడైన యెరుకగాక యిదియేమి ?" అని అన్నమ్యవారు శ్రీ వేంకట గిరినాథునితో చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణము :

అతిప్రాచీనరాగములలో సామంతం ఒకటి. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 30వ మేళ మగు నాగాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని ద ని ప మ గ రి స ।

ఐనను 'ప ద ని స' అను ప్రయోగము అచ్చటచ్చట కానవచ్చుచున్నది. షట్‌శ్రుతి ధైవతమును చతుశ్శ్రుతి ధైవతమునందు అదిమిపట్టి పలుకుట వైణికుల సంప్రదాయము. నీలాంబరి రాగము నుండి దీనిని వేరుచేయుట కొంతకష్టమే. రచనయందలి సంచారములు గమనించి రాగస్వరూపమును తెలుసుకొనవలసి యున్నది. ఈసామంతము, కొండమలహరి, గుమ్మకాంభోజి, దేశాళి మొదలగు కొన్ని రాగములతోపాటు 18వ శతాబ్ది తరువాత మరుగు పడిపోయినట్లే తోచు చున్నది. పదకవితా పితామహులు తాళ్ళపాక అన్నమయ్యవారి రచనలు యీ రాగమున దెన్నియో కలవు.

సామంతం – ఝంపె

పాడైన యెరుకతో బంధమోక్షములొక్క
గాడి గట్టుట తెలివి గానకే కాదా ! ॥పల్లవి॥

భావించి నిను బరబ్రహ్మమని వేదములు
వేవేలు విధుల మొరవెట్టగాను
కేవలపు నిన్ను దక్కిన దైవములగూర్చి
సేవింపుటిది తప్పనేయుఁటే కాదా ! ॥పాడైన॥

సరిలేని నిను నుపనిషద్వాక్యము లెపరా
త్పరుడవని నలుగడల బలుకగాను
వరుసతో బెక్కుదైవములు సంగడినిన్ను
తొరల గొలుచుట మహాద్రోహమే కాదా ! ॥పాడైన॥

ఎందుజూచిన పురాణేతి హాసములు నీ
చందమే యధికమని చాటగాను
కందర్పజనక వేంకటగిరి స్వామి నీ
కందువెఱగనిది యజ్ఞానమే కాదా ! ॥పాడైన॥

11 (2)–16

ప. గ మ పా మ | ప స ని పా || గా మ ప ద ప | మ గ గ రి స ||
పా - డై న | యె రు క తో || ఖం ధ మో - - | ఱు ము లొ - క్క ||

ఫ స ని సా | ప మ గ గ రి || గా మ ప మ | మ ద పా - ||
గా - డి గొ | ట్టు ట తె లి వి || గా న కే - | కా - దా - || ॥పాడైన॥

చ. గ మ పా మ | గ గ రి సా || సా ని స ప | ప మ గ మ రి రి ||
భా - విం చి | నిను ప ర || బ్ర హ్మా మ ని | వే - - ద ము లు ||

గ మ పా మ | ప స ని ద ని || సా ని ద ని | సా - - - ||
వే - వే లు | వి ధు ల మొ ర || వె ట్ట గా - | ను - - - ||

స ని స రి గ | మ గ రి సా || స ని సా ని | ద ని సా స ||
కే - వ ల పు | ని - న్ను ద || క్కి న దై వ | ము ల గూ ర్చి ||

ప స సా ని | ద ని ని ప ప || పా మ గ రి | మ గ రి గ గ సా ||
నే - విం పు | టి ది త - ప్పు || నే యు చే - | కా - - - దా - ॥పాడైన॥

అవతారిక :

ఈ కీర్తనమునందు అన్నమయ్యవారు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుని గొని యాడుచు "నీవు ఇందుగలవు, అందులేవు అని సందేహమే లేదు. అన్నిటియందును, అందరి యందును నిన్ను కనుగొనెడి వారికి వారి ఆత్మలయందే నీవున్నావని తెలుసుకొనగలిగిన జ్ఞాన మును నీవొసగి జీవులను నడిపించుచున్నావు. ఇట్టివారే నిన్ను తెలుసుకొని అనుసరించి నీ యందు తాదాత్మ్యతను పొందగలుగుచున్నారు," అని జ్ఞానహీనులై తిరుగు జనుల నుద్బోధించు చున్నారు.

సామంతం – ఝంపె

నీవనగ నొక చోట నిలిచి వుండుట లేదు
నీవనుచు గనుగొన్న నిజమెల్ల నీవే ! ॥పల్లవి॥

తనయాత్మవలెనె భూతముల యాతుమ లెల్ల
ననయంబు గనుగొన్న యతడే నీవు
తనుగన్న తల్లిగా తగ నితర కాంతలను
అనఘుడై మది జూచు నతడే నీవు ! ॥నీవనగ॥

సతత సత్యవ్రతాచార సంపన్నుడై
అతిశయంబుగ మెలగునతడే నీవు
ధృతి దూలి ద్రవ్యంబు తృణముగా భావించు
హతకాముకుడైన యతడే నీవు ! ॥నీవనగ॥

మోదమున సుఖదుఃఖములు నొక్కరీతిగా
నాదరింపుచు నున్న యతడే నీవు
వేదోక్తమతియైన వేంకటాచలనాథ
ఆదియును నంత్యంబునంతయును నీవే ! ॥నీవనగ॥

ప. - ద ద ప ప మ | గ మ ప మ గ మ మ ||
- నీ - న న గ | నో - క - చో - ట ||

- రి గ మ పా | ని ప ప మ మ గ గ రి స ||
- ని లి చి వుం | డు - ట - లే - - - దు ||

- గ మ ప ద ప | ప ద నీ సా స ||
- నీ - వ ను చు | క - ను గొ న్న ||

స ని ద ని స ని పా ప మ | మ గ రి గ గా మ గ మ ||
ని - జ - మె - ల్ల - - | నీ - - - వే - - - || ||నీవనగ||

చ. - స స స స ని | స ధ నీ సా స || స ప ప ప మ గ మా | రి గ మా ||
- మో ద మున - | సు - ఖ దుఃఖ || ము లు నో - - - క్క | రీ తి గా ||

- రి గ మ సా | ద ద పా ద ద ప ప || ని స ని ప ద | పా - - - ||
- నా - ద రిం | పు - చు ను - - న్న || య త డే ని - | పు - - - ||

- గ మ ప ద ప | స ని ద ని సా స || - స ని సా రి గ | మ గ గ రి స ||
- వే - దో - క్త | మ - తి - యై న || - వెం - క టా - | చ ల నా - థ ||

- స స స స ని | ద ని స రి స ని ని ప ||
- ఆ ది యు ను - | అం - - - త్యం - - బు ||

- మ గ మా పా ద ప | ప ప మ గ రి గ మ ప మ గ || మ
- నం - త యు ను - | ని - - - వే - - - - - || - ||నీవనగ||

అవతారిక :

స్వాధీన పతిక యగు ప్రౌఢ నాయిక, అలమేలు మంగను స్వామి పలిన విధమును వర్ణింపుచు దంపతుల నెయ్యపుకయ్యపు విధములు, ఒకరి పై కొనునప్పటి యావేశపు టానవాళ్లు అన్నమయ్య యీ రచన యందు వర్ణించు చున్నారు.

సామంతం – ఆది

పొదలిన వీడెపుం బుక్కిళ్లో తమ
చొదుకుల చెమటల చొక్కిళ్లో ! ॥పల్లవి॥

ఆముకొనిన యధరామృత వేళల
మోముల మోముల మొక్కిళ్లో
కామినుల మకరికా పత్రమ్ముల
చిమక దొంతరల చెక్కిళ్లో ! ॥పొదలిన॥

కయ్యపు గొగిట కలికి రచనలను
వెయ్యపు బులకల నిక్కిళ్లో
ముయ్యని మోహపు ముచ్చట మురిపెపు
తొయ్యలి పాదపు దొక్కిళ్లో ! ॥పొదలిన॥

మొలక లే నగవు మోముల గోళ్ల
సులిమెటి వదనపు నుక్కిళ్లో
అలమేల్ మంగకు నా వేంకటపతి
తలపు లొసంగిన దక్కిళ్లో ! ॥పొదలిన॥

కృం : 3–31

ప. గ మ ప ని స ని ప మ | గ మ ప మ | గ రి స ని ||
పొ ద లి న పీ - డె పు | బు - క్కి - | శ్లో - త మ ||

స రి గ మ ప మ గ రి | స ని ధ ని | సా - - ||
చొ దు కు ల చె మ ట ల | చె - క్కి - | శ్రో - - ||

||పొదలిన||

చ. గ మ ప పా ద ప మ గ మ | ప స స ని | ద ద ని ప ||
మొ ల క లే - - న గ వు | మో - ము ల | గో - - ళ్ల ||

గ మ ప ప ప స స ని | ద ని స ని | సా - - ||
ను లి మె టి వ ద న పు | ను - క్కి - | శ్రో - - ||

స ని స రి గ మ గ రి | సా ని ద | ని ని ప ప ||
అ ల మే - ల్మం - గ కు | ఆ వే - | క ట ప తి ||

గ మ ప ప పా స ని ప మ | గ రి స ని | సా - - ||
త ల పు లొ సం - - గి న | ద - క్కి - | శ్రో - - ||

||పొదలిన||

అవతారిక :

నాయిక విరహోత్కంఠిత, ఈమెకు అగ్నియందు నీళ్ళు జనియించి నట్లు, విరహపు వేడిగల మేన చెమటలు పుట్టుచున్నవట. అనలమునకు తోడు గాలి యుండునట్లు ఈమెకు విరహాగ్నితో పాటు నిట్టూర్పులు తోడ్కువైనవి. ఎండ నీడలు కూడినట్లు వేంకట విభుని కూడిన యీమె సొబగు నేమన వచ్చునని చెలులు చెప్పుకొను చున్నారు.

ఇచ్చట నల్లని వాడగు స్వామియు, బంగారు కాంతిగల అమ్మవారును కలిసినప్పుడు ఎండ నీడల నుపమానములుగా చెప్పుటలో అన్నయ్య వారి సౌందర్యోపాసన యందలి ఔన్నత్యము 'ఆహా!' అనిపించుచున్నది.

సామంతం – రుంపె

ఎరవు గడు సత మాయె నిదియె కదవె
అరవీడులేని సొబగు లాయె దురుమునకు! ॥పల్లవి॥

నిక్కముగ ననలమున నీరు జనియించె నను
టిక్కడనె పొడగంటి మిదియు గదవె
పొక్కుచును విరహాగ్ని బొరలగా జెలి మేన
జక్కబై పై బొడమె జవ్వాది చెమట! ॥ఎరవు॥

కలుగు ననలంబు కడ గాలి యనగా నడయ
నెలమి నిచ్చట కలిగె నిదియె కదవె
చెలగేటి చెలిమేన జిత్త జాగ్నికి దోడు
నిలువ నియ్యక కలిగె నిట్టూర్పు గాలి! ॥ఎరవు॥

నీడలు నెండలును నెయ్యమలరగ గూడు
టీడనే పొడగంటి మిదియు గదవె
వేడు కలరంగ దిరు వేంకటేశ్వరు గూడి
వాడు దేరగ గలిగె వనిత పరవశము! ॥ఎరవు॥

కృం: 14–77

ప. - స ప మ గ రి | స స రి గ స || - స స ని ధ ని | సా - - - ||
- ఎ ర వు గ డు | స త మా - యె || - ని ది యె క - ద | వే - - - ||

- గ మ పా ప మ | ప స ని స స స || ద ని స ని ప మ గ | రి గ గ సా ||
- అ ర వీ డు - | లే - - పొ బ గు || లా - - - యె దు ను | మి న కు - ||
||ఎరవు||

చ. - ప ప ప మ గ | రి గ మ ప మ గ గ రి గా ||
- ని క్క ము గ - | న - న - ల - ము - న ||

స స స స స ని | స ధ ని స స స ||
- నీ రు జ ని - | యిం - - చె న ను ||

- స స సా స ని | స ప ప ప మ గ మా ||
- టి క్క డ నె - | పొ డ గు - - - టి ||

గ రి గ మ ప మ | పా - - - || - ప ని ప మ గ మా | ప ప ని సా స ||
మి ది యు గ ద - | వే - - - || - పొ క్కు - చు - ను | వి ర - హా గ్ని ||

- స ని స రీ | గ స సా స | - ప స స ని ద ని | స రీ స ని ప ప మ ||
- పొ ర లగా | చె లి మే న | - జ క్క పై - - - | పై - - - పొ డ మె ||

గ మ ప ద ద ప పా ప మ | గ రి గా గ సా ||
జ - - - వ్వా - - ది - | చె - మ ట - || ||ఎరవు||

అవతారిక :

ఇందు చెలికత్తె నాధునిపై నేరములు చెప్పుకొనుచున్న నాయికతో "వెన్నచేత పట్టుకొని నేయికై పోవువారి వలెనున్నావు. నాయకుడు నీకనుసన్నల మెలగువాడై యుండగా అతనిని గంప బోర్లించి కుక్కుటములు పట్టినట్లు పట్టక యేమేమో చెప్పుచున్నా వేలనమ్మా! నీ యురమునందలి హారమువలెనుండగా నాతని చేయి పట్టుకొని బాసలడిగేవిదెక్కడి వెట్టితన మమ్మా! అని ముగ్ధయగు ఆమెకు బుద్ధులు చెప్పుచున్నది.

సామంతం – రూపకం

వెన్నచేత బట్టుకొని వేడనేలే నేతికి
కన్నుచూపులనతని గంతగమ్మనేరవా ! ॥పల్లవి॥

చేరి చేయిచేత బట్టి సిగ్గున బాసడిగేవు
పోరచి నీవిభుడెందు వోయానేయింక
సారెకు నీపయ్యెదలో చన్నులు దాచినట్లు
తారసిల్లి రమణుని దాచనేరవా ! ॥వెన్న॥

వొంటి జిక్కించుక నీవు వొట్టుపెట్టుకొమ్మనేవు
చంటయై వేరొకతెను తగిలీనట్టే
గంటువేసి పోకముడి గట్టిగా గట్టినయట్టు
వొంటిగాకుండా నాతని వొడిగట్టనేరవా ! ॥వెన్న॥

మొక్కలాన గాగిలించి మోవిముద్రలు వెట్టేవు
వెక్కసా శ్రీ వేంకటగోవిందుడు నీకు
వొక్కమాటే కంఠహార మురమున గట్టినట్టు
చక్కని నీ మేని తోడ జంటనేయనేరవా ! ॥వెన్న॥

కృం : 14–97

ప. రి మ గ సా స || స ని స ధ ని || స రి గ మ పా || ద ద ప మ గ మ ||
వె - న్న చే త || ఒ - ట్టు కొ ని || వే డ నే - లే || నే - తి కి - - ||

మ గ మ పా ప || స ని ద ని సా || ప స ని ప ద ప || మ ప మ గ రి గ ||
క - న్ను చూ పు || ల - న త ని || గం - ప గ - మ్మ || నే - ర వా - - ||
||వెన్న||

చ. ప ప పా ద ప మా || గ రి గా మా ||
మొ క్క లా - - న || కా గి లిం చి ||

రి గ మా పా ద ప || మ గ గ రి సా ||
మో వి ము ద్ద లు - || తె - ల్చే - వు ||

స స స ని ఫా || ధ ఫ స ని సా || స రి గ మ ప మ || పా - - - ||
వె క్క సా - శి || వేం - క ట గో || విం - దు డు ని - || కు - - - ||

ప ప పా ద ప మా || గ రి గ మ ప ప ||
వో క్క మా - - టే || కం ఠ వో - ర ము ||

గ మ ప ప ద ప || స ని సా సా ||
ఉ ర ము న గ - || ట్టి న ట్టు - ||

స ని స రి గ మ గ || రి రి గ ప మ గ సా ||
చ క్క ని - - నీ - || మే ని తో - - - డ ||

స ని పా ద ప మా || ప మ మ గ గ రి సా ||
ఝం ట సే - - య || నే ర వా - - - - || ||వెన్న||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక సౌందర్యాతిశయమును వర్ణించుచు "యీమె వదనము తామర మొగ్గలవలెనున్నవి. అదివిచ్చి కమలములగునోయను భయముచేత నఖచంద్రికలుంచెను. ఈమె పున్నమచంద్రునివంటి వదనము వినువీధికి ఎగురునను భయమున నొత్తగుధమ్మిల్లమను రాహువును అమర్చియుంచెను. ఈమె తనులత పలపులవేడికి వాడునోయను భయమున ఘనుడగు శ్రీ వేంకటపతి కౌగిటియందుంచెను. ఇట్టి సౌభాగ్యము వలదనుటకు ఒరులకు వశమా? ఈమె తలచినట్లె దైవ మమర్చెను గదవే!" అని అమ్మవారి చెలికత్తె ముచ్చట లాడుచున్నట్లు అన్నమయ్యవారు వర్ణించుచున్నారు.

సామంతం – ఆది

వలదన నొరులకు వశమటవే
తలచినట్ల నిది దైవమె చేసె ! ॥పల్లవి॥

తరుచి కుచములను తామర మొగుడలు
విరిసెనోయని వెరపునను
సరగున బతి నఖచంద్ర శకలములు
దరులగలుగ నివి దైవమె చేసె ! ॥వల॥

పొలితి వదనమును పున్నమ చంద్రుడు
బలిమి నెగయునని భయమునను
మెలుత చికుర ధమ్మిల్లపు రాహువు
తల జెదరగనిది దైవమెసేసె ! ॥వల॥

వనితకు వాడునొ వలపు తాపమున
తనులతికయనుచు దమకమున
ఘన వేంకటపతి కౌగిట చెమటల
దనివి దీర్చనిది దైవమె సేసె ! ॥వల॥

ప. - స రి గ మా గ రి ప మ గ రి సా | - స నీ ధ నీ | సా స రి గ మ ||
- వ ల ద న నో - రు - ల - కు | - వ స మ ట | మే - - - - ||

ప స సా ని సా రి రి స | స రి గ మ గ రి స ని | ద ని స ని ప మ మ గ ||
- త ల చి న ట్లని ది | దై - - - వ - ము - | చే - - - నె - - - ||
||వల||

చ. - గ మా ప దా ద ప ప మ | - గ మా ప ప | ద ప ప మ ||
- వ ని త కు వా - డు నో | - వ ల పు తా | - ప ము న ||

- గ ర్ గ మా పా ద ప ప మ మ గ | రి గ మ ప మ గ గ రి | గా సా ||
- త ను ల తి క య - ను - చు - | త - మ - క - ము - | న - ||

- గ మా ప ద ప పా స ని స స | స రి గ మ గ రి సా | స ద ని స స ||
- ఘ న మే - - క ట - ప తి | కౌ - - - గి - ట | చె - మ ట ల ||

- స సా ని స రి రి రి స | స రి గ మ గ రి స ని | ద ని స ని ప మ మ గ ||
- త ని వి రీ - ర్చ ని ది | దై - - - వ - మె - | నే - - - నె - - - ||
||వల||

అవతారిక :

ఈ పదము నందలి నాయికస్వీయ ప్రౌఢ, చతుర. ఈమెకు తన నాథుడు దక్షిణ నాయకుడని తెలుసు తనయందు ఆతనికి గల మక్కువను యినుమడింప జేసికొనుటకు ఆతనితో "యీవన వతులు మురిపెములను నేర్చినవాడు. అంగన లెందరో నీ చుట్టు నుండిన నేమాయె? యుప్పాలికి యినుమడాయునట్లును, పాలునీరేక మైనట్లును, చిగురు తంగెటి జున్ను చేరినట్లును మన యిద్దరి అనురాగమును, ఆనందమును, పెంపొందుచున్నది. ఇది యెట్లున్నదనగా తీయనిదగు చెఱుకునకు పంట పండినట్లున్నది." అని తననాథునితో చెప్పుకొని ఆనందించు చున్నది.

సామంతం – రూపకం

ఇన్నిటా జాణవై తే నేమాయను
పన్ని చెఱుకున బండు వండి నట్టె ఆయను ! ॥పల్లవి॥

అందరును మనవారె అంగనలు నీకు నేడు
యెందరు చుట్టాల ఇన నేమాయను
అందుకుగా నిజాలేల అమర జెప్పగ నేల
ఇందులోనే వుప్పాలికి ఇనుమడి ఆయను ! ॥ఇన్నిటా॥

పనికి వచ్చిన వారె పాయపు వారెల్ల నీకు
యెనతురు గాక అందు కేమాయను
వెనక ముందెంచనేల వెఱపులు మరియేల
ఘనముగ బాలు నీరు గలసి నట్టాయను ! ॥ఇన్నిటా॥

తగినట్టి మేన వారే దండనున్న వారెల్ల
యెగ సక్కే లిందుకేల యేమాయను
నగుతా శ్రీ వేంకటేశ నన్ను గూడితి విప్పుడు
చిగురు తంగేటి జున్ను చేరినట్టె ఆయను ! ॥ఇన్నిటా॥

ప. పా ప మ మా గ గ రి స రి గా మ గ || స స స ని ధ ని సా ||
ఇ న్ని - టా - - - జా - - - - - || ణ - వై - - - తే ||

స రి గ స రి రి || గ మ పా మ ప దా పా ||
నే - - - మా యె || ను - - - - - - ||

నా స ని ద ని స రి స ని ద స || ం రి స స ద ని స స ప ప ||
ప న్ని - చె - అ - కు - - - || న - - - - - - - - పం డు ||

ద ప ప ప మ గ ప మ మ మ గ రి || మ గ గ రి స ని స రి గ మ పా ||
వం - డి - - - న - ట్లా - - - || యె - - - - - ను - - - - ||ఇన్ని టా|

చ ప ప ద ని స ని ప ప || ద ప ప మ మ గ రి గ మ గ మా ||
అం దరు - ను - మ న || వా - - - - - రె - - - - ||

ప ప ద ని స ని పా || ద ప ప మ మ గ రి గ మ గ మా ||
అం గ న - - - లు || నీ - కు - - - నే - - - డు ||

రి గ మా రి గ మ గ మా || రి గ మా రి గ మ గ మా ||
ఎం - ద రు - - - చు || ట్లా - - ల - యి - న ||

రి గ మ ప ద ప ప మ మ గ గ రి || గ సా - - ||
నే - - - మా - - - య - - - || ను - - - ||

స స స ని ద ని సా || స స స ని ద ని సా ||
అం దు కు - - - గా || ని జా లే - - - ల ||

స మ గా గ రి గ రి స స || స ని ద ని సా - - ||
ళ ఘు ర ణ - - - ప్ప గ || నే - - - ళ - - ||

సా స ని ద ని స రి స ని ద ని || స రి స ని ద ని స ని ని ప ||
ఇం - దు లో - - - నే - - - || వు - - - ప్పా - లి - కి - ||

ద ప ప మ మ గ ప మ మ మ గ రి || మ గ గ రి స ని స రి గ మ పా ||
ఇ - ను - - - మ - డి - ఆ - || య - - - - - ను - - - - ||

పా ప మ మ గ గ రి స రి గా మ గ || స
ఇ న్ని - టా - - - జా - - - - || ణ

అవతారిక :

"మనసులో మనకు ఇష్టములు కలిగితే మన చేతలన్నియును ఇంపుగానే యుండును. తాళిమి గలిగితే తమకములు హెచ్చి కూటములు తనువుల కింపుసేయును. ఒకరికొకరు ఎడ మొగము పెడమొగము పెట్టుకొన్నచో తగవులు హెచ్చునే కాని తగ్గవు గదా! కనుక నాయక డగు శ్రీ వెంకటేశ్వరునకు ఈ తారార్మాణములు తెలియవా, రానివే అతడు వచ్చినచో అన్నియు చక్కబడును." అని నాయిక చెలిక తోతో చెప్పుచున్నది.

రాగ లక్షణము :

భోగచ్ఛాయానాట అనునది ప్రాచీన రాగము. దీనిని ఛాయానాట అనుటయు కలదు. ఇది షాడవ వక్ర సంపూర్ణము. ఇప్పటి వాడుక ప్రకారము 64వ మేళమగు వాగధీశ్వరి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని స
అవరోహణ : స ని ద ని ప మ రి స

'ప స ని ప' అనునది విదేష ప్రయోగము. ఈ రాగమునందు ఒకటి రెండు త్యాగ రాజస్వామివారి రచనలు తప్ప మరి యెవ్వరి రచనలు కానవచ్చుట లేదు నిజమునకు చాలా రాగములకు చిన్న చిన్న మార్పులతో కొత్తకొత్త స్వరూపములేర్పడి అంతకు ముందున్న రాగములు నామావిశిష్టములై పోయినవేమోనని యనిపించుచున్నది. నీలాంబరి, సామంతు, కేదార యీమూడింటి యందును గల వ్యత్యాసమును ప్రాతయందు చూపుట అంత సులభము కాదు అట్లే దేశాక్షి బిలహరియను, రక్తి భాగమును పరిశీలించినచో రాగమునందు వివరించుట తెలియకనో యేమో మనకు కొన్ని రాగములు రక్తినివ్వవు. అంత మాత్రమున ఒకప్పుడెంతో ప్రచారములో నుండిన ఆ రాగములు రక్తిహీనము లనజాముగదా !

ఛాయానట – రూపకం

తానెరగడటవే యీ తారుకాణలెల్లాను
రానివే కాదనేనా గమణుని నీడకు ! ॥పల్లవి॥

తలపు సమ్మతించితే తనువు సమ్మతించును
వలపు గలిగితేనే వాడికె గలుగును
చలము విడువకున్న సాధించవచ్చు బనులు
ఫలుకులు మంచివైతే పంతమును మంచిదే ! ॥తానె॥

తగులు తప్పకుండితే తమకము తప్పదు
తెగువలు పుట్టితేను తెరకువా బుట్టును
నగవులు నిండితేను నయము దోడన నిండు
తగవులు నిలిపితే తాళిములు నిలుచు! ॥తా॥

చెనకలు మొనపితే సిగ్గులును మొనపును
ననుపులు మిగిలితే నమ్మికలు మిగులును
యెనసి శ్రీ వేంకటేశుడిడకే తావిచ్చేసీ
చనవు సతమై తేనే సరసమూ సతము! ॥తా॥

కృం : 19–59

ప. - సా స ని ద ని పా || మా మ రి ప మ రీ సా ||
- తా నె - ర - గ || డ ట - వే - - యీ ||

- గ మ పా ని ప ప మ గ మ || ప మ రి స రి గ మా ప ని ||
- తా - రు - - కా - - - || గా - - - లె - - ల్లా - ||

ప సా స ని ద ని పా || ని స రీ గా ||
ను రా నీ - - - వే || కా ద నే నా ||

మ మ మ రీ రీ రి స || సా - ని ద ని పా || ని సా స ని ద ని పా ||
ర మ ణు - - ని - || నీ - - - డ కు || - తా నె - రు - గ ||

చ. - గ మ ప పా మ || రీ ప మ రి స || - స స స స ని ధ ని || ఫా ని సా - ||
- త ల పు సమ్మ || తిం చి - తే - || - తను వు స - - మ్మ || తిం చు ను - ||

- ఫ ని స రి రి స || ని స రి స రీ గా || - గ మ ప ప ని స ని ద ని ||
- వ ల పు గ లి గి || తే - - - నే - || - వా - డి కె - - - - - ||

ప ప ప మ పా - ||
గ ల్లు గు - ను - ||

గ మ ప ప ని ప || స ని ద ని ప ని సా || స ని స రి రి స ||
- చ ల ము వి డు వ || ఈ - - న్న - - - || సా - దిం - చ - ||

స స ని స ద నీ సా ||
వ చ్చు - ప - ను లు ||

- ప ని స స రీ || రి స రీ గా || మా మ రి రి రి స || సా - ని ద ని పా ||
- ప లు కు లు మం || చి - వై తే || పం త - ము ను - || మం - - చి - దే ||

స సా స ని ద ని పా ||
- తా నె - ర - గ ||

అవతారిక :

"వెనుకటి జన్మములయందు ఎందరికి యెన్ని విధములగు చుట్టరికములతో గడిపినదో యీ జీవుడు - కొందరికి తోబుట్టువుగను, మరి కొందరికి సతీసుతులుగను, సుఖదుఃఖములు కలిగించు అశాశ్వతములగు రకరకముల దేహములను మోయుచు తిరిగిన యీజీవుడు ఎచటనుండి ఇచటికి వచ్చెనో, ఇచ్చట నుండి ఎచటకు పోవునో తిరువేంకటేశ్వరుని మాయలలో పడగిలిన వీనికి పదవులు కలుగుచునే యుండును గదా" అని శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిని అయ్యవారు చెప్పుకొను చున్నారు.

రాగ లక్షణము :

నాట రాగము ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము శివ మేళకర్త ఆదినాట అంత్యసురటి 'యనులోకోక్తి యెప్పటి నుండి వాడుకయైనదో తెలియదుగాని ప్రాచీనమగు యీ రాగామునందు రచనలు, ఈ రాగప్రశంస 5,6 శతాబ్దములనుండియు కానవచ్చు చున్నది.

పెద్దనామాత్యుని మనుచరిత్ర యందు నాట, దేశాక్షి రాగముల ప్రసక్తి కనబడు చున్నది. ఇట్లే ఘనరాగములలో సౌకర్యమగు నాట అన్నమాచార్యుల వారి కాలమున గూడ ఇప్పుడు వాడుక యందున్నట్లే యుండి యుండవచ్చునని భావించ వచ్చును, అంతర గాంధార కాకలినిషాదములు, షణ్మతిరిషభ ధైవతములు కలిగి ప్రతి స్వరమునకు సర్వ సందర్భముల ఆవర్తి కలిగి గంభీర ప్రకృతితో శోభించు రక్తి రాగములలో ఇది యొకటి.

నాట – రుంపె

యెవ్వరెవ్వరి వాడో యీ జీవుడుచూడ
నెవ్వరికి నేమౌనో యీజీవుండు ! ॥పల్ల వి॥

ఎందరికిం గొడుకుగా దీజీవుండు వెను
కెందరికి దోబుట్టుండీ జీవుండు
యెందరిని భ్రమయించండీ జీవుండు దుఃఖ
మెందరికి గావింపండీ జీవుండు ! ॥ఎవ్వ॥

యొక్కడెక్కడ దిరుగండీ జీవుండు వెను
కెక్కడో తన జన్మమీ జీవుండు
యొక్కడి చుట్టము దనకు నీజీవుండు యెప్పు
డెక్కడికి నేగునో యీ జీవుండు ! ॥ఎవ్వ॥

యెన్నడునుం జేటులేని జీవుండు వెను
కెన్నిదనువులు మోవండీ జీవుండు
యెన్నంగల తిరువేంకటేశు మాయలం దగిలి
యెన్నిపదములంబొందండీ జీవుండు ! ॥ఎవ్వ॥

ఆ : 2–97

ప. గా మ పా | ప ప పా మ || గ మ పా మ | రీ సా స ||
యొ వ్వ రె | వ్వ రి వా డో || యీ - జీ వుం | డు చూ డ ||

నీ స స స | రీ సా స || ని స రీ రి | సా - - - ||
ఎ వ్వ రి కి | ఏ మౌ నో || ఈ - జీ వుం | డు - - - || ॥ఎవ్వ॥

చ. మా మ మ మ | రి రి స సా || సా రీ గ | మా మ మ మ ||
ఎం ద రి కి | కొ డుకు గా || దీ జీ వుం | డు వె ను క ||

గా మ మ మ | పా పా ప || మా మ ద ద | పా - - - ||
నెం ద రి క | తో బుట్టు || డీ జీ - వుం | డు - - - ||

నీ స స స | రీ రీ సా స || నీ సా స | రీ స స స ||
ఎం ద రి ని | భ్రమ యిం చం || డీ జీ వుం | డు దుఃఖ ||

నీ స స ని | ధా పా మ || గ మ పా మ | రీ సా స ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "హరిని నమ్మని వారు అసురులై చెడుచున్నారు. తొల్లి నరకాసురుడు తానే దైవమనుకొని చెడినాడు. అట్లే హరి నామస్మరణమే పాపమన తప్పని తానే దైవమునని యనుకొని విర్రవీగిన హిరణ్య కశిపుడు చెడినాడు. సురలు, ముకుడాది గాగల మునులు వైష్ణవోత్తములై శ్రీ వెంకటగిరి యందు నెలసిన శ్రీనివాసుని కొలిచి, అతని కరుణ వలన కైవల్యము నందుచున్నారు. చిత్ర మేమనగా యిప్పటికిని హరినామము నొల్లని యసురులు కొందరు ఇంకను కనబడుచునే యున్నారు." అని అన్నమ్యవారు హరి యవతారమగు శ్రీ వెంకటనాథుని కొనియాడుచు అతని మహిమలను పొగడుచు, హరికి శత్రువులైన యసురులను తలచి జాలి నొందు చున్నారు.

నాట – రుంపె

దాసోహమను బుద్ధి దలచరు దానవులు
యీసులకే పెనగేరు యిప్పుడూ గొందరు ! ॥పల్లవి॥

హరి చక్రము దూషించే యట్టివారే యసురలు
అరయదా మై దైవమవ్న వారు నసురలే
ధర నర కాసురుడు తానే దైవమని చెడె
యిరవై యిది మానరు యిప్పుడూ గొందరు ! ॥దాసో॥

పురుషోత్తముని పూజ పొంత బోరు అసురలు
సరవి విష్ణుని జపించని వాు నసురలే
హిరణ్యకశిపుడు యీతని నొల్లక చెడె
యిరవై యీతని నొల్లరిప్పుడూ గొందరు ! ॥దాసో॥

సురలును మునులును శుకాది యోగులును
పరమము శ్రీ వెంకటపతి యనుచు
శరణని బ్రబికేరు సరినేడు వైష్ణవులు
యెర పరికాన బొయ్యేరిప్పుడూ గొందరు ! ॥దాసో॥

ప. గ మ పా మ | రి రి సా స || ని స ని ఫా | ధ ని సా స ||
దా - సో హా | మ ను బు ద్ధి || ద ల చ రు | దా న వు లు ||

గ మ ప ద ప | స ని పా మ || గ మ ప ద ప ప మ | గ మ ప మ రి సా ||
1. యీ - సు ల కే | పె న గే రు || యి - ప్పు డు - - - | గొం - - - ద రు ||

2. ,, ,, || గ మ పా ద ప ప మ | గ మ గ మ రి రి స ||
|| యి - ప్పు డు - - - | గొం - - - ద రు - ||
||దాసో||

చ. మ మ మ మ రి | రి స సా స || స ని ఫా ఫ | స ని సా స ||
హా రి చ క్ర ము | దూ - షిం చే || య ట్టి వా రే | య సు ర లు ||

రి గ మ రి గ | మా గా మ || గ మ పా ద ప | మ రి రి సా ||
అ ర య దా - ! మె ద్రై వ || మ న్న వా రు - | న సు ర లే ||

ద ప మ గ మ | ప ని స రి స || గ మ రి రి | స స ని సా ||
ధ ర న క - | కా - సు రు డు || తా నె ద్రై వ | మ ని చె డే ||

ప ని స స స | స ని ప ప ప మ || గ మ ప ద ప ప మ | గ మ ప మ రి స ||
యి ర ద్రై యి ది | మా - న రూ - - || యి - ప్పు డు - - - | గొం - ద - రు - ||
||దాసో||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రేమ గర్విత, రూప గర్విత, స్వాధీన పతిక. ఈమె తనకు నాథుని యందుగల చనవుచే అలుగుటలు, జంకించుటలు, చెలులపై కసరులు విసరులు బోవుటలు చేయుచున్నది ఈమెకు అత్యంత సన్నిహితురాలగు చెలి "నీవు పంతములకుపోయి వంతులకుపోయి వాదులు పెంచుకొను చుంటివి, నవ్వులాడుచు మొగము ముడుచు కొనుచు ఎగ దిగి పోతలకు పోవుచుంటివి. సిగ్గులు పోయెదవు. నీ స్వామిని కూడెదవు ఎక్కువ తక్కువ మాటలు మాతో నాడెదవు, స్వాధీనుడైన పతికి నీ సర్వసమూ సమర్పించుకొని సుఖమున నుండ వలె గాని యిట్టి వేషములు వేసి మా ప్రాణములు తీయుట తగునా! నేనేమి చేతునోయమ్మా!" అని అమ్మవారగు అలమేలు మంగా దేవికి బుద్ధులు చెప్పుచున్నదని అన్నమయ్యవారు పాడు చున్నారు.

నాట – రూపకం

అందుకే పోని చేత నగడైతిమి
యిందరిని మొఱగేవు యేడ చొచ్చేదే! ॥పల్లవి॥

పంతమే కావలె నొండె పతితో నిప్పటి వేళ
సంతమే కావలె గాక సటలేటిదే
వంతులకు బెనగేవు వాదూలకు వచ్చేవు
యింతలో రెడ్డూనైతే యేడ చొచ్చేదే! ॥అందు॥

నగవే కావలె నొండె నడుమ నీతని తోడి
తెగువ గావలెగాక తిట్టులేటిదే
మొగమును జూచేవు మోనాన తలవంచేవు
యెగదిగ పోతలైతే నేడ చొచ్చేదే! ॥అందు॥

సిగ్గులే కావలె నొండె శ్రీవేంకటేశు నిట్టె
దగ్గరి కూడుటే కాక తచ్చ నేటిదే
అగ్గమై కూడితివి అన్నిమాట లాడితివి
యెగ్గులు నెమ్మెలునైతే నేడ చొచ్చేదే! ॥అందు॥

ప. స గ మా పా ద ప ప మ మా || గ మ పా - మ రి రి స ||
అం - దు కే - - పో - · || నీ - - - - చే - త ||

గ మ పా ద ప స ని సా || స ని ప మ గ మ ప మ రీ - స ||
న - గ - - దై - - || తి - - - - - - - - మి - - ||

ప ని స రీ - || గ మ ప ద ప ప మ గ మా ||
యిం ద రి ని - || మొ - అ - గే - - - వు ||

గ మ ప ద పా ద ని సా || స ని ప మ గ మ ప మ రి రి సా ||
యే - - - డ చూ - - || చ్చే - - - - - - - దే - - || ||అందు||

చ. మా మ గ మా పా || ద ద ప మ ప ప మ గ మా ||
పం త - మే కా || వ - లె - నొం - - - డె ||

మ గ మా పా ద ప ప మ ప మ || మ గ రి గ మా రి స ||
ప - తి తో - - ని - - - || ప్ప - టి - - వే ళ ||

స ప ప ప మ గ మా || గ మ పా ద ప ప మ రి రి స ||
సం త మే - - - కా || వ - లె - - గా - - క - ||

స ని ఫా ని స రి స రి రి || రి స సా - - ||
స - టు లే - - - - టి || దే - - - - ||

పా ద ప ప ప మ గ మా || గ మ ప ద పా ద ని స స ||
వం తు - ల - - - కు || వె - న - - గే - - వు ||

ప ని సా రీ గా || గ మ ప మ గ మ రీ సా
వా - దు ల కు || వ - - - - - చ్చే వు ||

ప ని సా రీ రిం స || స ని ద ని స ని ప ద ప ||
యిం - - లో రెం - || డూ - - - - - నై - తే ||

గ మ ప ని స రిం ని సా ని పా || ద పా మ గ మ రి సా ||
యే - డ - - - చూ - - - || చ్చే - - - - దే - || ||అందు||

అవతారిక :

వేంకటా చలపతి యగు శ్రీనివాసుని దిగువ తిరుపతి యందలి గోవింద రాజస్వామిని చూచి వారి వైభవములను, అలంకారములను కొనియాడుచు "మీరిద్దరు ఒకటియా లేక వేరు వేరా చెప్పుడు" అని అయ్యవారు భక్తి పారవశ్యముతో ప్రార్థించుచున్నారు. ఇందు వరద రాజ స్వామి సవ్వళించి యుండుటయు, వెంకటా చలపతి నిలువబడి యుండుటయు, వారి వారి ఆభరణములను అయ్యవారు వర్ణించుటయు గమనార్హము.

రాగ లక్షణం :

వరాళి రాగము ప్రాచీనము ఘనరాగము. ఇప్పటి వాడుకలోగల మేళకర్తలయందు లేవ మేళముగా చెప్పియున్నారు. ఇందలి సర్వ సంచారములు గమనించిచూచో ఇది ప్రాచీన కాల మున నుండిన ఒక భాషాంగ రాగమని తోచుచున్నది. ఏలనగా 'స గ రి గ మ ప' అనునప్పుడు చతుశ్శృతిరిషభము పలుకుచున్నది తిరిగి అవరోహణము నందు 'ప మ గా రి స' అనునప్పుడు శుద్ధగాంధారముగా చతుశ్శ్రుతిరిషభస్థానమునందు కంపితముతో సాధారణ గాంధారమును స్పృశించుచు దిగుచున్నది అనుభవజ్ఞులైన చాలమంది పెద్దలకిది తెలియజేసినప్పుడు వారును ఇటువలెనే అభిప్రాయపడినారు. వెంకటముఖి సంప్రదాయమున చెప్పిన ధాలివరాళి రాగలక్షణములలో 'స గ రి గ మ పా', 'ప మ గా రి స'–అను ప్రయోగములు ముఖ్యములని చెప్పియున్నారు.

ఆరోహణ : స గ రి గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గా రి స

వరాళి – ఆది

వేంకటగిరి గోవిందుడా
యింకా నొకరో యిద్దరో మీరు ! ॥పల్లవి॥

పచ్చలు చాచిన బావులపురులతో
అచ్చపు గరముల అందముతో
అచ్చలు నిచ్చలు నలను(రు)దురిదివో
నిచ్చలు నివో నీవో కాని ! ॥వేంకట॥

నిలుచుండుటయును నెరి బవళింపుచు
నలరుటయును మీరటునిటును
జలజాతులు దొడ చరచగ నొరపుల
వెలయగ నిద్రో విభవమిదో ! ॥వేంకట॥

తిరువేంకటగిరి దిగువ తిరుపతిని
పరమానందపు బహుసిరులు
అరుదుగ బొందుచు అధికము లందుచు
ఉరగశయనుడవో వొడయడవో ! ॥వేంకట॥

అ : 11(2)–28

ప. ప మ ని ని ద ద ప మ | గా – రి | సా – – ||
వెం – క ట గి రి గో – | వి – దు | డా – – ||

స ని ప గ రి గ మ ప | ప ద ని స | రి స ని ద ప మ ||
యిం – కా – నొ క రో – | యి – ద్ద రొ | మీ – – – రు – || ||వెంకట||

చ. గ రి స గ మా మ మ || మ ద ప మ | మ ప గ మ ||
ప – చ్చ లు చా చి న || ఔ – హుపు | రు ల తో – ||

గా మ మ ని ని ద ద | పా మ గ | మా – – ||
అ చ్చ పు క ర ము ల | అం ద ము | తో – – ||

ని ని ద ద ని ని ద ద | ప ప మ గ | మ మ గా ||
ఆ – చ్చ లు ని – చ్చ లు | న ల రు దు | రి ది వో ||

స గ రి గ మా ని ద పా | ద ప మ గ మా | గ గ రి స గా ||
ని – చ్చ లు ఖీ – – వో | నీ – – – వో | కా – – – నీ || ||వెంకట||

అవతారిక :

ఇంద్రియముల యొక్క గుణములను తెలుసుకొని భగవంతుని యందు మనసును లగ్నము చేసి, అన్యవ్యాపారముల యందు చరించుట నిలువవలెను. అటుల ఆపుకొనని జీవుడు నీరు ప్రవహించి వెళుక అడ్డకట్ట కట్టిన తీరున చింతించ వలసి యుండును. నిప్పును చూచినచో మిడతలు తమకు పని లేకున్నను దగ్గరకు పోయి అందు పడి భస్మమగు చున్నట్లే బలవత్తరమగు మాయా క్రమ్ములో వలన స్త్రీ పురుషులు ఒకరి యందొకరు లగ్నములగు మనసులను పొందు చున్నారు. స్త్రీలను, ధనములను, భోగములను దూరముగా నుంచుకొని తనను తాను రక్షించు కొనవలెనే గాని, దగ్గరగా జరిగినచో అట్టివి త్యజించుట యింకను కష్టము గనుక హరిదాసులను సేవించి వారితో కలిసి యుండుట వలన శ్రీ వేంకటేశ్వరుని కృపా కటాక్షములను పొంది జీవులు సుఖింతురు" అని అయ్యవారు చెప్పుచున్నారు.

ఇది యెట్లున్నదనగా మృత్యపు చిప్పల యందు సామాన్యమగు నీటి బిందువు పడి నను, అది వెలగల ముత్యముగా కూరుట మనము గమనించుచునే యున్నాముగదా !

రాగ లక్షణము :

రామక్రియ ప్రాచీనములగు రక్తిరాగములలో నొకటి. మేళకర్తల యవతరణకు పూర్వము నుండి ప్రసిద్ధముగా నుండిన యీ రామక్రియను లాక్షణికులు 51వ మేళమునకు జన్యముగాను, కొందరు కాశీ రామక్రియ అను పేరుతో 51వ మేళముగను చెప్పియున్నారు. సంపూర్ణమగు కామవర్ధని మేళమునకు జన్యముగా అప్పుడు దీనిని గుర్తించి వక్రసంపూర్ణముగా పాడుట ప్రచారములో నున్నది. 'స గ రి గ మ ప ద ని స్ | స్ ని ద ని ద ప మ గ రి స' అని ఆరోహణావరోహణము లిట్లున్నను, దీనియందు సంపూర్ణ సంచారములు వచ్చుటయు కలదని కొందరు పెద్దల మతము. దీనిని కాశీరామక్రియ యని 51వ మేళముగా చెప్పియున్నను ఇందు గల వక్రసంచార చాటుస్వర ప్రయోగములను విశేషప్రయోగములుగాను రక్తిగల స్వర సందర్భములుగాను చెప్పియుండుట వలన ప్రాచీన రాగమగు రామక్రియనే కాశీరామక్రియగా చెప్పుకొన్నారేమోనని తోచుచున్నది. దీనినే కామవర్ధని, పంతువరాళి అను పేర్లతో పిలుచుటయు కలదు.

రామక్రియ – ఏక

ముందే తొలగవలె మోసపోక సంగమెల్ల
కందువ బోయిన నీళ్లు కట్టగట్ట వచ్చునా ! ॥పల్లవి॥

అనలము బొడగంటే నండనున్న నిడుతలు
పనిలేకున్నా నందు బడ కుండీనా
పొనిగి చెలుల గంటే పురుషుల చూపులెల్లా
ననిళము నందు మీద నంట బారకుండునా ! ॥ముందే॥

గాలపు పెట్టిల గంపే కమ్మి నీటిలో మీలు
జాలి నా పసల జిక్కి చావకుండినా
అలరి బంగారు గంపే నందరి మనసులూను
పోలిమి నాపస జిక్కి పుంగుడుగా కుండునా ! ॥ముందే॥

చేరి ముత్యపు జిప్పల చినుకులు నిలిచితే
మేర తేట ముత్యములై మించకుండినా
ధారుణి శ్రీ వెంకటేశ దాసుల సంగతి నుంటే
పోరచి నే జీవులైన బుణ్యులు గాకుందురా ! ॥ముందే॥

అ : 10–66

ప ద ద సా - - | ని ని ద ద పా || పా గ పా మ | పా ద పా మ ||
ముం - దే - - | తో ల గ వ లె || మో స పో క | సం గ మె ల్ల ||

ప మ గా మ ప దా | ద ని సా సా || సా రి సా ని | దా ప ని ద ప ||
కం - - దు వ పో | యి న నీ ళ్ళు || క ట్ట గ ట్ట | వ చ్చు నా - - ॥ముందే॥

చ. గ మ పా ప మ గ రి | గా గా గా || గ మ ప పా ప మ | గ రి గ గా - ||
అ న ల ము - పొ డ | గం చే - || అం - డ ను న్న - | మి డ త లు - ||

గ ప పా ద ని | సా ని ద పా || గ ప ప ద ని స ని ద | పా - - - - ||
ప ని లే కు - | న్నా నం - దు || ప డ కుం - డీ - - - | నా - - - - ||

ప ద ప ద ని స | స రి స రి గ గ గ రి ||
పొ ని గి చె లు ల | కం - - - చే - - - ||

స రి గ మ ప మ గ రి | స ని స స స స ||
పు రు షు - ల - చూ - | పు - లె - ల్ల - ||

ద ప ద ని సా | స ని ద ని దా ప ||
న నీ ళ ము నం | దు - మీ - - ద ||

ప మ గ మ ప ద ప | ని ద ప మ గ రి గ మ పా ||
నం - ట్ల - శా - ర | కుం - - - డు - - - నా || ॥ముందే॥

ప. పా ప మ గ మ ప మ గ రి || సా రి స నీ స ర స రి గా ||
ఇం త - ట - - - ని వై || ని - - - చే - - - సి ||

గ మ పా ద ప ద ని || స ని ద సి సి ని పా - ||
ఇం త గూ - - డి తే || గ - న - - - క - ||

ప గ మా పా ద ప ద ని సా || స గ రీ సా సా స సి ||
నం - తు కు - - ని - ను || జా - ణ దే వ ర - ||

ద రి స సి ద ని పా ద || ప మ గ మ మ రి గ మ పా ||
వ - న - - - వ - || చ్చు - - - - - - ను - - || ||ఇంత||

చ. పా ప మ గ మ గ రి సా || సా స ని స రి గ రి గా ||
త న - లో - - - నె || త ల - పో - - - సి ||

స రి గ మ ప మ గ రి || ప మ గ మ గ ర సా స ||
త ప్ప క - - - చూ - || చే - - - - - - వే ళ ||

స ని ప ద ప ద || ని స రిం గా ||
వ ని త ను దే ప || క న్య య న ||

మ ప ద ని సా - ని ద ద || పా - - - - ||
వ - - - - - - - - చ్చు || ను - - - - ||

స ని దా ని స రిం స రీ || స రిం గ మ ప మ గ రి సా ||
ఫ ని ఫి ని - - న్నొ || త - ల - - - - - - చి ||

ద ని స రి గ రి రి స ని || స రి గ రి స రి గా గ ||
పా ట లు - - - పా - - || డో - - - - - - వే ళ ||
స రి సా స ని దా ని || సా స ని దా పా ||
అ ను గు గం - - ధ || ర్వ కాం - - త ||
ప ద ని స రి స ని ద పా || ప ద ప మ గ రి ప మ గ రి సా ||
య - న - - - - - - || వ - - - - - చ్చు - - - ను ||
||ఇంత||

అవతారిక :

ఈ కీర్తనము నందు "పంచ భూతములకును, బ్రహ్మాదుల పుట్టుకలకును, సమస్త జీవుల యునికి మనుకులకును, వేదములకును, యజ్ఞయాగాదులకును, మునుల తపంబులకును, దేవతల యమృతత్వమునకును అన్నిటికి మూలంబగు వెన్నుడే శ్రీ వేంకటేశ్వరుడై యిచట వెంకటగిరి యందు వెలసి యున్నారు. ఈతని తత్వ మెరిగి సేవింపుడు. ఊర్ధ్వ లోకములకు నాదుడు యితడే సుమీ" అని అయ్యవారు తిరుపతి స్వామిని కీర్తించుచున్నారు.

ఈ కీర్తనమును చదువుచున్నప్పుడు పోతనగారి శ్రీ మద్భాగవతము నందలి గజేంద్ర మోక్షము నందు గల కొన్ని పద్యములు మనకు గుర్తునకు వచ్చును.

రామక్రియ – ఆది

అన్నిటికి మూలం బతడు
వెన్నుని కంటెను వేల్పులు లేరు ! ॥పల్లవి॥

పంచ భూతముల ప్రపంచ మూలము
ముంచిన బ్రహ్మకు మూలము
పొంచిన జీవుల పుట్టుగు మూలము
యెంచగ దైవము యితడే కాడా ! ॥అన్ని॥

వెనుకొని పొగడెటి వేదాల మూలము
మునుల తపములకు మూలము
ఘన యజ్ఞాదుల కర్మపు మూలము
యెనలేని దైవమితడే కాడా ! ॥అన్ని॥

అగపడి సురలకు నమృత మూలము
మిగురు మూర్తులకు మూలము
నగు శ్రీ వెంకట నాథుడె మూలము
యెగువ లోకపతి యితడే కాడా ! ॥అన్ని॥

ప. - పా - పమా గమ పమ గరి | సరిసరి గా | గరిగమ పా ||
1. - అ - న్ని టి కి - మూ - లం - | బ - త - డు | - - - - - ||

- పదా నిసా సనిదా పాపమ | పాదని ద పపమ |
- వె - న్ను ని కం - - లె ను - | వే - - ల్పు - లు - |

గమపమ గరిగమ ||
లే - - - రు - - - || ||అన్ని||

2. - సా ని ద ప పా మ గ మ గ రి |
- అ న్ని టి కి మూ - - - లం - | - - - - - - - -

చ. - ప ద పా పమ గరి గా | రిగమ పమ గరి | పమగరి సస ||
- పం చ భూ త - ము - లు | ప్ర పం చ - - - - | మూ - - - లము ||

- స ని ధ ధ గరి గ గ | గమ పద సని దా | పా - - ||
- ముం - చి న బ్ర - హ్మ కు | మూ - - - - - ల | ము - - ||

- పదా సనిసరీ సరి గ గ | గరిసరి గా పమ |
- పాం - చి న జీ - - - వు ల | పు - - - ట్టు గు - |

గరిగరి సస ||
మూ - - - లము ||

- సరీ నిసా దనిపద | పమగా సా - ని | దపామ గరిగమ ||
- యెం - చ గ దై - వ ము | యి - త డే - - | కా - - డా - - - ||అన్ని||

అవతారిక :

ఈమె నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునిపై అలిగి ముంగోపమున కాని వొట్టువెట్టు కొన్నదట. అందుచే తానే యాతని కడకు పోజాలదట. నాయకుడు చెలులచే లేఖలనంపి నాకు తాను మ్రొక్కితినని కబురంపినాడు. తానే ఇచ్చటికి రావచ్చునుకదా ! నిజముగ వలపులు కలిగి నచో ఏదినేసినను చెల్లునుగదా యని, స్వామియందలి మోహమును చెప్పుకొను చున్నది.

రాగ లక్షణము :

బౌళి రామక్రియ అనునది ప్రాచీన రాగములలో నొకటిగా తోచుచున్నది. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కాన రాకుండుట వలన ఇది యివ్వుడు లుప్తమై పోయినట్లే భావించవచ్చును కాని బౌళిరామక్రియ అను పేరునందు సూచింప బడినట్లు ఆరోహణమున బౌళి, అవరోహణమున రామక్రియ వుంచి ప్రయత్నించినచో ఇవి యొక అందమైన రెండు రాగముల మేళవింపువలె స్ఫురించుచున్నది.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని స ద ప మ గ రి గ రి స

ఇది 51వ మేళమగు కామవర్ధని జన్యముగా తీసికొనుట జరిగినది.

బౌళి రామక్రియ – రూపకం

అన్నిటా ఘనుడు దాను అందుకేటిదే
వున్నట్టె చెప్పగదరే వూరకుండనేలా ! ॥పల్లవి॥

చెలుల దా నంపినాడు చెంత నే రాకుండగాను
అలిగి వుందాన దొల్లె అందుకేటిదే
కలగి ముంగోపమున కాని వొట్టువెట్టుకొంటి
పిలిపించరాదు నాకు పిన్న దాననేను ! ॥అన్నిటా॥

ముంచి లేక లంపినాడు మొక్కితి నే ననాడు
యెంచితే నెంతయిన గద్దు యేమందునే
పంచుక యిందరిలోన బంతమెల్ల నాడుకొంటి
అంచల నాకు రారాదు ఆటదాననేను ! ॥అన్నిటా॥

సంగడి గూచున్నాడు చనవెల్ల నిచ్చినాడు
యెంగిలి మోవడిగీని యేమందునే
